# ఆర్థిక సిద్ధాంత పరిణామాలు

## ఎం.ఏ - ఎకనామిక్స్ - మొదటి సెమిస్టర్, పేపర్ - 4


*రచయితలు :*

**డాక్టర్ ఎ. లీలామోహనరావు,** ఎం.ఏ. పిహెచ్.డి.
పూర్వ రిజిస్ట్రార్,
విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, వడ్లమూడి గుంటూరు

**డా|| నంబూరు బాబు,**
M.A., MSW, M.Phil., Ph.D., UGC PDF, AP SET
ఫ్యాకల్టీ, ఎకనామిక్స్ విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

*సంపాదకులు*

**ఆచార్య ఎం. కోటేశ్వరరావు,** రిటైర్డ్, LL.M., M.Sc., MBA, M.A., M.A., M.A., Ph.D.
అర్థశాస్త్ర విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.గుంటూరు.

సమన్వయకర్త :

**డా|| కడిమి మధుబాబు,** M.A., M.Phil., Ph.D.,
అసోసియేట్ ప్రొఫెసర్, విభాగాధిపతి,
అర్థశాస్త్ర విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

డైరెక్టర్

**డా|| నాగరాజు బట్టు**
MBA, MHRM, LLM, M.Sc., (Psy), M.A. (Soc), M.Ed., M.Pil., Ph.D.
Head, Department of HRM



**దూర విద్యా కేంద్రము**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510

Ph : 0863 - 2293299, 2293356 (08645) 211023, 211024 (Study Material)
Cell : 98482 85518
e-mail : info@anucde.ac.in
Website : www.anucde.ac.in (or) www.anucde.info

**M.A., Economics**
**Edition :**
**No. of Copies :**

(C) Acharya Nagarjuna University
This book is exclusively prepared for the use of students of Distance Education
Acharya Nagarjuna University and this book is meant of limited circulation only.

Published by :
**Dr. NAGARAJU BATTU**
Director
Centre for Distance Education
Acharya Nagarjuna University

Printed at :

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి () చే () గ్రేడును సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుత గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉననత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో 2003–04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉ పయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి, మరియు పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి. ఎం.బి.ఏ., ఎల్.ఎల్.యమ్... కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా 'జీవన నైపుణ్యాలు" అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్లీత సమయంలో పాఠ్యాంశాలను తయారు చేశారు. ఈ పాఠ్యాంశాల పై విద్యార్థినీ, విద్యార్థులు, ఉ పాధ్యాయులు నిష్ణాతులైన వారు ఇచ్చే నలహాలు, సూచనలు నహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి ముమ్ముందు మరింత నిర్దిష్టంగా, అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే గాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది, ప్రజలందరికి అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో–ఆర్డినేటర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్,** M.A., M.Phil., Ph.D.

కులపతి (FAC)

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

M.A. ECONOMICS

**SEMESTER -I**

## PAPER IV: EVOLUTION OF ECONOMIC DOCTRINES

**1. The Early Period**

Ancient Doctrines: The Old Testament; Greek Philosophers; Plato and Aristotle; Roman Empire and Christianity; Middle Ages; The Doctrine of the Church; Modern Period; Mercantilism; Physiocracy

**2. The Classical Period**

The Classical School- Adam Smith; Ricardo; Mallthus; Say's Law of Markets; Muller; Socialists; Sismond; Marx; Other contributions; a) The Historical School and b) Say, Cournout, Thunen, Senior, J.S. Mill

**3. The Later Period**

Founders of Modern Economics: Gossen, Jevons, Menger Walras, other writers: Pareto, Fisher- Basic Doctrines of Marshall.

**4. Post Marshall Doctrines**

Pigou, Keynes and Schumpeter; Basic Doctrines; Veblen Institutionalism.

**5. The Indian Doctrines**

Ancient to Modern Periods: Kautilya; Viluvar; Medieval Thought — Nauroji, Ranade, R.C.Dutt; M.N. Roy (Democratic Decentralization); Gandhi: Sarvodaya, Full Employment, Khadi and Village Industries, Cooperation.

**Books Recommended**


1. Back House, R.(1985), A History of Modern Economic Analysis, Basil Blackwell, Oxford.
2. Blaug.M.(1978),Economic Theory in Retrospect, Cambridge University Press, Cambridge.
3. Dasgupta, A.K.(1985), Epochs of Economic Theory, Oxford university Press Delhi.
4. Ekelund, R.B. and R. Herbett (1983), A Hisotry Economic Theory and Method. Mc Graw Hill, London.
5. Gide, Cand G. Rst(1956)m, A History of Economics Doctrines George G,. Harrap and Co., London.
6. Hajela, T.N.(1980), History of Economic Thought Shivalal Agarwala and Co., Agra
7. Gray, A(1978), Development of Economic Doctrine, Longman Group, London
8. Rima, I.H.(1979)Development of Economic Analysis, Richard D Irvin, Homewood.
9. Roll E. (1973) A History of Economic Thought, Fabre, London.
10. Babatosh Datta, Indian Economic Though, Twentieth Century Perspectives, 199-50
11. Gandhi, K.K. (1938), Economics of village industries, , Navivan Publishing House Ahmedabad.
12. Gandhi, K.K. (1974) India of My Dreams, Navjivan Publishing House Ahmedabad.
13. Ganguli, B.N. (1977, Indian Economic thought a nineteenth century perspective, Tata, MacGraw- Hill, New Delhi.
14. Gupta, J.N.ed.,(1971), R.C.Dutt-Life and works, London.
15. Kautilya(1951), Arthagshastra tr. By R. Shayama Sastry, Rernond Priniting Press, Mysore
16. Roy, M.N. (1964), Memoirs, Allied Publisher, Bombay.

M.A DEGREE EXAMINATION,
OCTOBER / NOVEMBER 2020

First Semester
Economics
Paper IV - EVOLUTION OF ECONOMIC DOCTRINES

Time: Three hours Maximum: 70 marks

Answer Any-Five questions
All questions carry equal marks

1. Briefly outline the basic ideas propounded by Plato and Aristotle.

2 Analyse the importance of the contributions made by physiocrats for the growth of economic idealogy

3. Write about the different aspects relating to say's Law of markets.

4. Briefly outline the economic ideas contributed by N.W. Senior for the development of classical school

5. Assess the importance of the economic ideas developed by Walras with reference to his General equilibrium analysis

6. Outline the contributions made by Marshall for the development of Neo-classical school

7. Briefly analyse the economic theories developed by A.C. Pigou

8. Critically examine the Basic doctrines contributed by veblon.

9. Discuss the economic concepts developed by Nouroji, Ranade and MN Roy

10. Analyse the importance of Gandhiji's ideas of full employment and khadi and village industries.

# విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1. | ప్రాచీన ఆర్థిక చింతన | 1.1 - 1.16 |
| 2. | మధ్యయుగ ఆర్థిక చింతన | 2.1 - 2.9 |
| 3. | వాణిజ్య వాదం | 3.1 - 3.21 |
| 4. | ప్రకృతి ధర్మవాదం | 4.1 - 4.28 |
| 5. | సాంప్రదాయ ఆర్థిక వేత్తల యుగం : ఆడమ్ స్మిత్, రికార్డో | 5.1 - 5.21 |
| 6. | సాంప్రదాయ ఆర్థిక వేత్త - థామస్ రాబర్ట్ మాల్థస్ | 6.1 - 6.10 |
| 7. | సామ్యవాదం - సిస్మోండె మరియు కార్ల్‌మార్క్స్ | 7.1 - 7.17 |
| 8. | ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు - ఉపాంత వాదులు చేసిన కృషి, ఫిషర్ | 8.1 - 8.16 |
| 9. | మార్షల్ నవ్య సంప్రదాయ ఆర్థిక వాదము | 9.1 - 9.18 |
| 10. | పిగూ, వెబ్లన్, షుంపీటర్ ఆర్థిక విధానాలు | 10.1 - 10.13 |
| 11. | జె.యం. కీన్స్, ఆధునిక అర్థశాస్త్ర భావనలు | 11.1 - 11.21 |
| 12. | ప్రాచీన భారతీయ ఆర్థిక ఆలోచన - కౌటిల్యుడు, తిరువళ్ళువర్ | 12.1 - 12.11 |
| 13. | ఆధునిక భారతీయ ఆర్థిక ఆలోచన | 13.1 - 13.18 |
| 14. | మహాత్మాగాంధీ ఆర్థిక ఆలోచన | 14.1 - 14.15 |

## పాఠం – 1

# ప్రాచీన ఆర్థిక చింతన

**పాఠ్య నిర్మాణ క్రమం**

1.0 లక్ష్యాలు

1.1 ఉపోద్ఘాతం

1.2 ఆర్థిక చింతన చరిత్ర స్వభావం, అధ్యయన ప్రాధాన్యత

1.3 ప్రాచీన ఆర్థిక భావనలు

1.4 హిబ్రూల ఆర్థిక భావనలు

1.5 గ్రీకుల ఆర్థిక భావనలు

1.6 రోమనుల ఆర్థిక భావనలు

1.7 సారాంశం

1.8 ముఖ్యమైన పదాలు

1.9 స్వయం సమీక్ష ప్రశ్నలు

1.10 చదువవలసిన పుస్తకాలు

### 1.0 లక్ష్యాలు

ఈ పాఠం చదివిన తరువాత మీరు కింది అంశాలను తెలుసుకోగలరు

1) ఆర్థిక చింతన చరిత్ర అధ్యయనం యొక్క ప్రాముఖ్యత
2) ప్రాచీన ఆర్థిక చింతన లక్షణాలు
3) హిబ్రూల ఆర్థిక భావనల వివరణ
4) గ్రీకుల ఆర్థిక భావనల వివరణ
5) రోమనుల ఆర్థిక భవనాల వివరణ
6) ప్రాచీన కాలానికి సంబంధించి వివిధ తత్వవేత్తల ఆర్థిక భావనల మధ్య సారూప్యం, వ్యత్యాసాలు

### 1.1 ఉపోద్ఘాతం

ప్రాచీన కాలం నుంచి సమాజంలో ఆర్థికపరమైన కొన్ని అంశాలపై తత్వవేత్తలు, చింతనా పరులు తమ అభిప్రాయాలూ వెలిబుచ్చుతూనే ఉన్నారు. అయితే ఆ కాలంలో ప్రజల ఆర్థిక ప్రవర్తన గురించి శాస్త్రీయమైన విశ్లేషణ, సిద్ధాంతీకరణ జరగలేదు. సాంఘిక వ్యవస్థలపైన కేవలం మతపరమైన, రాజకీయ సంబంధమైన భావనల ప్రభావం మాత్రమే ఉంటూ వచ్చింది. మానవుల ఆర్థిక కార్యకలాపాలు కూడా మత, రాజకీయ లక్ష్యాలకు లోబడి ఉండేవి. నీతి శాస్త్రం ప్రభావం అధికంగా ఉండేది. 16 వ శతాబ్దంలో ఇంగ్లాండులో వాణిజ్యవాదం ముందుకు వచ్చింది. ఐరోపా దేశాలలో 16, 17వ శతాబ్దాలలో కొనసాగింది. 18వ శతాబ్దం మధ్యలో ఫ్రాన్సు దేశంలో ప్రకృతిధర్మ వాదం ప్రచారంలోకి వచ్చింది. అయితే అప్పటికి కూడా అర్థశాస్త్రం ఒక ప్రత్యేక శాస్త్రంగా అభివృద్ధి చెందలేదు. 1776లో ఆడమ్ స్మిత్ రచించిన “జాతుల సంపద” ప్రచురణతో అర్థశాస్త్రం ఒక ప్రత్యేక శాస్త్రంగా

ఆవిష్కరింపబడింది. ఒక స్వతంత్ర స్థాయి సంపాదించుకుంది. నాటినుండి అనేక దశలలో అనేక మార్పులతో అర్థశాస్త్రం అభివృద్ధి చెందుతూ వచ్చింది. సంప్రదాయవాదం , ఉపాంతవాదం, నవ్య సంప్రదాయవాదం, సామ్యవాదం, ఆస్ట్రియన్ వాదం, చారిత్రక వాదం, సంస్థాగతవాదం, కీనీషియన్ వాదం, ద్రవ్యవాదం మొదలైన అనేక వాదాలతో ఆర్థిక సిద్ధాంతం అనేక మార్పులు చెందుతూ వచ్చింది. పాత ఆర్థిక భావనలు మార్పు చెందుతూ కొత్త భావనలు ఆవిష్కరించబడుతూ నేడు అర్థ శాస్త్రం అత్యంత ప్రాధాన్యతగల , ప్రభావవంతమైన సాంఘిక శాస్త్రంగా రూపుదిద్దుకుంది. స్నాతకోత్తర స్థాయిలో అర్థశాస్త్రం అభ్యసించే విద్యార్థులు ఆర్థిక చింతన చరిత్ర కూడా అభ్యసించి తీరాలి.

## 1.2 ఆర్థిక చింతన చరిత్ర స్వభావం , అధ్యయన ప్రాముఖ్యత

ఆర్థిక చింతన చరిత్ర ఆర్థిక సిద్ధాంతాల మూలం, అభివృద్ధి పరిణామ క్రమం వివరిస్తుంది. వివిధకాలాలలో ఆర్థిక అవసరాలు, నాటి సమాజంలో నెలకొని ఉన్న సాంఘిక, ఆర్థిక, రాజకీయపరిస్థితులు, వాటివలన ఉత్పన్నమయిన ఆర్థిక సమస్యలు, వాటి పరిష్కారంకోసం అభివృద్ధిచేసిన భావనలు, సిద్ధాంతాలు, కాలక్రమంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంతాల పరిణామక్రమం గురించి ప్రతి విద్యార్థి అవగాహనకలిగి ఉండాలి. అప్పుడే వివిధ ఆర్థిక నియమాలు, సూత్రాలు, సిద్ధాంతాల ఆవశ్యకత, సాంఘిక జీవనంలోనూ, వ్యక్తిగత జీవనంలోనూ వాటి ఔచిత్యం, ప్రాముఖ్యత అర్థం అవుతుంది. అర్థశాస్త్ర స్వభావం, ఇతర సిద్ధాంతాలతో దానికి గల సంబంధం, శాస్త్రీయత అవగతం అవుతుంది. ప్రాచీనకాలంలో ప్రజల ఆర్థికపరమైన అలవాట్లకూ, నేటి సమాజంలో నెలకొని ఉన్న ఆర్థిక పరిస్థితులకు మధ్య నేటికి కూడా కొంత సాన్నిహిత్యం ఉందని తెలుస్తుంది. ఆనాటి ఆర్థిక పరమైన అలవాట్లూ ఆలోచనలే, ఈ నాడు అనుసరిస్తున్న అనేక ఆర్థిక సిద్ధాంతాలకు పునాది అంటే అతిశయోక్తి కాదు. అందుకే అలెగ్జాండర్ గ్రే అన్నాడు," ప్రాచీన సిద్ధాంతాలు ఎన్నటికీ నశించవు. తాత్కాలికంగా మరుగున పడతాయి గానీ సరియైన పరిసరాల్లో అద్భుతమైన శక్తితో తిరిగి ప్రత్యక్షమవుతాయి" అని. ఈ సందర్భంగా వాణిజ్యవాదం ఒక ఉదాహరణగా పేర్కొనవచ్చు.

కొంతమంది అర్థ శాస్త్రవేత్తలు ప్రకృతి ధర్మవాదుల కాలానికి ముందున్న ఆర్థిక చింతనను అధ్యయనం చేసినందువల్ల ప్రయోజనం ఏమీ ఉండదని వాదిస్తారు. ఆనాటి పలు భావనలు తరువాతి కాలంలో తప్పులుగా రుజువయ్యాయని వారి అభిప్రాయం. కానీ ఎక్కువ మంది ఆర్థికవేత్తలు ఆ అభిప్రాయంతో ఏకీభవించరు. తప్పులను తెలుసుకోవటం తప్పుకాదని, అలాంటి తప్పులు పునరావృత్తం కాకుండా జాగ్రత్తపడవచ్చని వారి వాదన. ఆర్థిక చింతన చరిత్ర చదివితే అందులో వివిధ కాలాల ఆర్థిక భావనలలో ఒక ఏకరూపత లేదా ఐక్యత కనబడుతుందని ఒక అభిప్రాయం. ఆర్థిక చింతన కొనసాగింపుకు మధ్యయుగం ఒక విరామం అనే కొందరి అభిప్రాయం. కానీ, ఆ కాలంలో కూడా ద్రవ్యం, వడ్డీ, వర్తకం, శ్రమ విభజన వంటి కొన్ని ఆర్థిక అంశాలు చర్చించబడ్డాయి అంటారు. గైడ్ అండ్ రిస్ట్ అభిప్రాయంలో ఏ సిద్ధాంతం అయినా సంపూర్ణంగా అర్థం కావాలంటే దాని చరిత్రకూడా తెలియాలి. ఏది ఏమైనా, ఆర్థిక చింతన చరిత్ర అధ్యయనం చేయటం వల్ల వివిధ ఆర్థిక భావనలు, సిద్ధాంతాల మూలం, వాటి అభివృద్ధి క్రమం, వివిధ కాలాల పరిస్థితులనుబట్టి వాటిలో మార్పు,

ఔచిత్యం, నేటి పరిస్థితులలో వాటి వర్తింపు పరిధి, పరిమితులు మొదలైన విషయాలు తెలుస్తాయి అనేది మాత్రం నిర్వివాద అంశం.

ఆర్థిక భావనలు సాపేక్షమైనవి. అవి కాలమాన, స్థాన, పరిస్థితులను బట్టి మార్పుచెందుతుంటాయి. ఆచరణ సానుకూలతను బట్టి వాటి ప్రాధాన్యత మారుతుంటుంది. సమకాలీన సాంఘిక, రాజకీయ వ్యవస్థల ప్రభావం వాటి మీద ఉంటుంది. ఉదాహరణకు గ్రీకుల కాలంలో బానిసత్వం ఒక సాంఘిక వ్యవస్థ. ఆ నాడు దానిని ఆరిస్టాటిల్ కూడా సమర్థించాడు. కానీ కాల క్రమేణా శ్రమకు గౌరవం పెరిగింది. శ్రామికుని సాంఘిక హోదా పెరిగింది. ఈ నాడు శ్రామికుల ఆర్థిక, సాంఘిక భద్రత కోసం అనేక చట్టాలు అమలులో ఉన్నాయి. వాణిజ్యవాదం, ప్రకృతి ధర్మవాదులు వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యత, రికార్డో భాటక సిద్ధాంతం ఈ నాటికీ చెల్లుబాటు అవుతున్నాయి. కొన్ని భావనలు సవరణలతో మరింత స్పష్టత, ఆచరణ ప్రాధాన్యత సంతరించుకుంటాయి. ఒకప్పుడు వర్తించని ఆలోచనలు మరొక కాలంలో వర్తించవచ్చు. ఆవిధంగా కాల క్రమేణా వివిధ భావనలలో కలిగిన మార్పులు, కొత్తగా ఏర్పడిన భావనలు, వివిధ సమస్యల పరిష్కారంలో వాటి సాపేక్ష ప్రాధాన్యత విశ్లేషించి వాటి గురించి ఒక సమగ్రమయిన, విశ్లేషణాత్మకమైన, సంతులన అభిప్రాయం ఏర్పరుచుకోవటానికి, వాటి ఆచరణ ఔచిత్యం నిర్ణయించటానికి చరిత్ర ఉపయోగపడుతుంది.

అంతే కాకుండా, ఆర్థిక చింతన చరిత్ర చదివినందువల్ల అనేక మంది ఆర్థిక చింతనా పరులు, సిద్ధాంతకర్తలు వివిధకాలాలలో సమకాలీన ఆర్థిక సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ, వాటి ప్రభావం, ఫలితాలు, విమర్శలు, భిన్న దృక్పథాలు, సారూప్యత మొదలైన అనేక విషయాలు కూడా తెలుస్తాయి. వివిధ ఆలోచనా ధోరణుల గురించి తెలుస్తుంది. కొంతమంది ఆర్థిక వేత్తలు అభౌతిక దృక్పథంతో, మరికొంత మంది భౌతిక దృక్పథంతో ఆర్థిక సమస్యల పరిష్కారానికి మార్గాలు అన్వేషించిన విధానం అర్థం అవుతుంది. అదేవిధంగా నిగమన పద్ధతిలో కొన్ని, ఆగమన పద్ధతిలో కొన్ని, గణాంక పద్ధతిలో మరికొన్ని సిద్ధాంతాలు ఏవిధంగా అభివృద్ధి చేయబడ్డాయో గ్రహించటానికి వీలు అవుతుంది.

## 1.3.0 ప్రాచీన ఆర్థిక భావనలు

చరిత్రకారుల ప్రకారం క్రీ.పూ 3600 నుండి క్రీ.శ 500 వరకు ప్రాచీన కాలంగా పరిగణిస్తారు. హిబ్రూలు, గ్రీకులు, రోమనులు ప్రాచీనులు. ప్రాచీన కాలంలో ఆర్థికపరమైన కోరికలు సాధారణమైనవిగాను పరిమిత సంఖ్యలోను ఉండేవి. ఈనాటి సమాజంలో ఉన్న సంక్లిష్టత ఉండేది కాదు. ఆహారం, దుస్తులు, నివాస వసతి మాత్రమే ప్రధానమైన ఆర్థిక కోర్కెలు. వస్తుమార్పిడిద్వారా ప్రజలు తమ కోర్కెలు తీర్చుకునేవారు. వ్యక్తులకు ఆస్తి హక్కు ఉండేది కాదు. సమాజమే ఆస్తికి యజమాని. సంప్రదాయాలు, అలవాట్లకు అనుగుణంగా జీవనం కొనసాగేదిగాని, ద్రవ్యపరమైన ఉద్దేశాలతో సంబంధం కలిగిఉండేది కాదు. అందువల్ల ఆర్థికకార్యకలాపాలు తక్కువ స్థాయిలోఉండేవి. వాటిలో స్తబ్ధత ఉండేది. క్రమంగా మార్పు వచ్చింది. కోర్కెలలో సంక్లిష్టత ఏర్పడటం మొదలయింది. ఆర్థిక కార్యకలాపాలలో స్తబ్ధత తొలగిపోయి చలనం వచ్చింది. ఉత్పత్తి వ్యవస్థీకృతం అయింది. అప్పటి వరకూ ఉన్న వ్యవస్థ విమర్శలకు గురి అయింది. ప్రాచీన కాలంలో, అక్కడక్కడా విఘటితంగా లేదా

చెదురు మొదురుగా, కొన్ని ఆర్థిక భావనలు వ్యక్తపరచబడుతూ వచ్చాయిగాని శాస్త్రీయంగా సిద్ధాంతీకరణ జరగలేదు. ఆ భావనలు ప్రధానంగా నీతి, మతం, రాజకీయాల నేపధ్యంలో వ్యక్తమైనవే తప్ప విడిగా ఆర్థికపరమైన ప్రత్యేకతతో వ్యక్తపరచినవి కాదు. అవి అంతకు పూర్వమే మేధావులు, రచయితలు వెలిబుచ్చిన కొన్ని అభిప్రాయాలు లేదా ఆచారాలు, అలవాట్లకు అనుగుణమైనవిగా ఉండేవి. ఉదాహరణకు వడ్డీ చట్టపరంగా నిషేధించబడింది. ధర నిర్ణయం, పడవల అద్దె, దర్జీలు ఇతర శ్రామికుల వేతన రేట్లు మొదలైనవి హమ్మురాబి రాజనిబంధనలలో నిర్దేశించబడి ఉన్నాయి. అంటే ఆనాటికే న్యాయమైన ధర, కనీస వేతనాలు వంటి ఆర్థిక భావనలు ఉనికిలో ఉన్నాయి అని చెప్పవచ్చు. అయితే అవి ఆర్థిక సూత్రాలుగా అభివృద్ధిచేయబడి లేవు అని గ్రహించాలి.

### 1.4.0 హిబ్రూస్ ఆర్థిక భావనలు

ప్రాచీనులలో హిబ్రూలు గ్రీకులకంటే ముందువారు. ప్రపంచంలో అతి పురాతన నాగరికతలలో హిబ్రూ నాగరికత ఒకటి. అది క్రీ.పూ 2500 నుంచి క్రీ.పూ 150 వరకూ కొనసాగిందని చరిత్రకారుల అంచనా. హిబ్రూ మతం ఇప్పుడు జూడాయిజంగా పిలవబడుతోంది. మతప్రవక్తల రచనల ద్వారా హిబ్రూ నాగరికత గురించి తెలుస్తుంది.

### 1.4.1 హిబ్రూ ఆర్థిక భావనల లక్షణాలు

హిబ్రూల ఆర్థిక చింతన కింది లక్షణాలు కలిగి ఉండేది.

1. హిబ్రూల సాంఘిక వ్యవస్థ క్లిష్టమైనది కాదు. సాధారణమైనది. ఆ వ్యవస్థలో ఆర్థిక సమస్యలకు ప్రత్యేక గుర్తింపు
   లేదు.
2. హిబ్రూల ఆర్థిక, రాజకీయ, నైతిక, వేదాంత విషయాలన్నీ కలిసిపోయి ఒక కలగూర గంపగా ఉండేవి. వారి రచనలలో మతం, నీతికి సంబంధించిన విషయాలకు అధిక ప్రాధాన్యత ఉండేది.
3. సాధారణ పౌర జీవితం పూజారి వ్యవస్థ నిర్ణయించిన ప్రవర్తన నియమావళికి లోబడి ఉండేది. నీతి, మత సంబంధ విషయాలు ఆర్థిక పురోగతికి ఆటంకంగా ఉండేవి.
4. వారి వేదాంత విషయాలలో వ్యక్తివాదం, భౌతిక వాదం ఎక్కువగా చోటుచేసుకునేవి.
5. హిబ్రూలు పారిశ్రామిక వ్యవస్థకు వ్యతిరేకులు. వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చేవారు. సంపద పట్ల ఉదాసీన వైఖరి కలిగి వుండేవారు.
6. నిష్క్రియాపూర్వక మనస్తత్వం (passivity) కలిగి ఉండి, అన్నిటికీ దైవం మీద భారంవేసేవారు. అదృష్టం నమ్ముకునే స్వభావం కలిగి ఉండేవారు(fatalism). పారిశ్రామిక నాగరికత అభివృద్ధి చెందటానికి ఈ వైఖరి ప్రతిబంధకంగా ఉండేది.
7. సామాజిక నియంత్రణ లక్ష్యంగా సామాజిక సంతులనం ఉండేది. చింతనాపరులు స్థిరమైన అభిప్రాయం కలిగి ఉండేవారు. వీటివల్ల కులవ్యవస్థ ఏర్పడింది. జాతీయ జీవనం ఏకాకిగా మారిపోయింది.

### 1.4.2 హిబ్రూ ఆర్థిక భావనలు

హిబ్రూల ఆర్థిక భావనలు ఒక సమగ్ర లేదా సంఘటిత శాస్త్రం రూపంలోకాకుండా, మత సంప్రదాయాలు, నైతిక సంప్రదాయాల ప్రభావంతో చెదురు మొదురుగా వ్యక్తపరిచిన అభిప్రాయాలుగా ఉండేవి. వాటిని కింది విధంగా వివరించవచ్చు.

**1) ఆస్తి , వారసత్వ హక్కు**

హిబ్రూల ముఖ్యమైన ఆస్తి భూ సంపద. భూమి, బానిసలు, వ్యక్తిత్వ ప్రజ్ఞ, పశువులు, వెండి బంగారు ఆభరణాల రూపంలో సంపద లెక్కించేవారు. భూమి పైన, లోపల ఉన్న అన్ని సంపదలకూ భూ యజమాని హక్కుదారుడు. భూమి వరసత్వంగా మాత్రమే సంక్రమిస్తుందిగాని మరొకరినుండి కొనుక్కున్నందువల్ల రాదు. ఆస్తి వంశపారంపర్యంగా పెద్దకొడుకుకు సంక్రమిస్తుంది. కొడుకులు లేకపోతే కూతురికి, కూతుళ్ళు కూడా లేకపోతే యజమాని తమ్ముడికి సంక్రమిస్తుంది. కుటుంబం సమ్మతి లేకుండా ఆస్తి అమ్మటానికి వీలు లేదు.

**2) ద్రవ్యం**

హిబ్రూ సమాజంలో బంగారం ద్రవ్యంగా చలామణీ అయ్యేది. "రింగ్ ఆకారంలో ఉన్న ద్రవ్యం అతి పురాతన ద్రవ్యం. యూదులు బంగారం, ఇనుప కడ్డీలను,రింగులను చెల్లింపులు చేయటానికి ఉపయోగించేవారు" అని బ్రేస్టెడ్ అన్నారు. అయితే ముద్రించబడిన ద్రవ్యం ఉండేది కాదు. నాణేల ముద్రణ క్రీ.పూ.700 లో మొదలయింది అని ఒక అంచనా.

**3) వడ్డీ (యూజరీ)**

ఇచ్చినదాని విలువ కన్నా, తీసుకున్న విలువ ఎక్కువ ఉంటే ఆ అదనపు విలువను "అన్యాయ వడ్డీ"**(Unjust interest)** లేదా "యూజరీ"**(Usuary)** అని పిలిచే వారు. హిబ్రూ మత ప్రవక్తలు యూజరీని తీవ్రంగా తప్పు పట్టారు. ఆ రోజుల్లో మొజాయిక్ చట్టం **(Mosaic Law)** అమలులో ఉండేది. అది దేవుడు మోజెస్ ద్వారా యూదులకు అందించిన నియమావళి అని నమ్మకం. దాని ప్రకారం ద్రవ్యం మీద, భోజన వస్తువులమీద**(victuals)**, అప్పుగా ఇవ్వబడిన మరి దేనిమీదనైనా వడ్డీని వసూలుచేయటం నిషేధించబడింది. అయితే ఆసక్తికరమైన విషయమేమంటే ఈ మొజాయిక్ చట్టాన్ని కేవలం హిబ్రూలకు మాత్రమే వర్తింపజేసేవారు. ఇతరులకు వడ్డీకి ద్రవ్యం అప్పుగా ఇవ్వటాన్ని అనుమతించారు. ఆరోజుల్లో ఎక్కువగా పేదవారు వినియోగ అవసరాలకు ద్రవ్యం అప్పుగా తీసుకునే వారు. పేదవారినుండి అధికవడ్డీ వసూలు చేయటం అనైతికం అని హిబ్రూలు భావించారు. భారతదేశంలో ప్రాచీన కాలంలో వడ్డీగురించి హిందూ పెద్దల అభిప్రాయాలకు హిబ్రూ అభిప్రాయాలు దగ్గరగా ఉండేవి.

**4) వ్యవసాయం, పారిశ్రామిక వ్యవస్థ**

హిబ్రూ నాగరికత మౌలికంగా గ్రామీణ, వ్యవసాయ నాగరికత. వ్యవసాయం, పరిశ్రమలు రెండింటిలో ప్రజలు ఆసక్తి కలిగి ఉన్నప్పటికీ వారి ప్రధాన వృత్తి మాత్రం వ్యవసాయం. భారతదేశంలో హిందువుల వలె వీరు కూడా వ్యవసాయాన్ని ఎక్కువ గౌరవించేవారు. వ్యాపారం వల్ల వచ్చే లాభాలు ఎక్కువగా ఉండవచ్చు గానీ, అవి క్షణంలోనే మాయమవుతాయని నమ్మేవారు. అందుకని వ్యవసాయాన్ని ఎక్కువ నమ్ముకునే వారు. "ఎవరైతే భూమిని దున్నుతారో వారికి ధారాళంగా రొట్టె దొరుకుతుంది" అని నానుడి ఉండేది. ఇజ్రాయీల జాతీయ జనజీవనం వ్యవసాయం మీద ఆధార పడి ఉందని యూదుల విజ్ఞాన సర్వస్వం తెలుపుతుంది. వారియొక్క రాజ్యం, చర్చి కూడా వ్యవసాయం మీద ఆధారపడి స్థాపించబడినవే. వాణిజ్యం, చేతివృత్తులపట్ల యూదులకు గౌరవం ఉండేది కాదు. అందువల్లనే వారు ఈ వృత్తులు ఎక్కువగా చేపట్టేవారు కాదు.

**5) శ్రమ**

హిబ్రూస్ శ్రమపట్ల గౌరవం కలిగి ఉండేవారు. అయితే వ్యవసాయానికి సంబంధించిన శ్రమపైన వీరికి ఆదరాభిమానాలు ఎక్కువ. వేతనానికి పనిచేసే శ్రామికులు ఎక్కువగానే ఉండేవారు. ఈ రోజుల్లో వలె యజమానులకు, శ్రామికులకు మధ్య సమస్యలు ఉండేవి కాదు. అందువల్ల యజమానులు, శ్రామికులకు మధ్య సంబంధాలను నియంత్రణ చేసే చట్టాలు ఉండేవి కాదు. శ్రామికుల ప్రయోజనాలు కాపాడటానికి కొన్ని చట్టాలు మాత్రం అమలులో ఉండేవి. వేతనాల చెల్లింపులు వస్తు రూపంలో ఉండేవి. అయితే క్రమంగా వ్యాపారం, వాణిజ్యం పెరిగే కొద్దీ శ్రామికుల సమస్యలు ఉత్పన్నం కావటం మొదలయింది.

**6) వర్తక వ్యాపారాలు, న్యాయమైన ధర**

బైబిల్ కు సంబంధించిన ప్రాచీన శాసనాలు (Old Testament) వ్యాపారాన్ని అనుమతించాయి. వినియోగ వస్తువుల్లో కల్తీ చేయకుండా, తూనికలు కొలతలలో మోసం చేయకుండా హిబ్రూ ప్రవక్తలు ఎన్నో చట్టాలు చేశారు. భారతదేశంలో కూడా ఇటువంటి చట్టాలు చేయటం జరిగింది. హిబ్రూలు అంచనా వ్యాపారాన్ని మరియు ఏకస్వామ్య అలవాట్లను రద్దుచేసే చట్టాన్ని కూడా ప్రవేశ పెట్టారు. ఏ వ్యాపారంలోను దళారులకుస్థానం లేదు. నిత్యావసర వస్తువుల ఎగుమతి నిషేధించబడింది. క్షామాలు, ఇతర ఆర్థిక కొరతలు ఏర్పడినప్పుడు ఆహార ధాన్యాలు నిల్వచేయటం నిషేధించబడింది. ధరలోకలిపి ఉండే లాభం శాతం మీద పరిమితి ఉండేది. దీనినే హిబ్రూల గిట్టుబాటు ధర లేదా న్యాయమైన ధర అని చెప్పవచ్చు. మిగులు ధాన్యాన్ని దాచిపెట్టేవారు దండించబడేవారు. ఈ చర్యలన్నీ పేదల స్థితిగతులను మెరుగుపరచటానికి తీసుకున్నవే. కెననైట్స్, ఫిలిస్టైన్స్, ఫోనేషియన్స్ వర్తక వ్యాపారాలు చేసేవారు. హిబ్రూ సమాజంలో మహిళలు చేతి వృత్తులలో నైపుణ్యత కలిగి ఉండేవారు. ఉన్నిని చరకా తిప్పి బట్టలు నేసే వారు. సొలమాన్ చక్రవర్తి కాలంలో వర్తక వ్యాపారాలు ఎంతో అభివృద్ధి చెందాయి. సుదూర తీర ప్రాంతాలకు కూడా వ్యాపారాన్ని సాగించేవారు. ఆ కాలంలో భారతదేశంలో కూడా వర్తక వ్యాపారాలు అభివృద్ధి చెందాయి.

**7) 7 వ సంవత్సరం (సబ్బాటికల్ సంవత్సరం)**

హిబ్రూస్, మొదటి 6 సంవత్సరాలు భూమిని దున్నుకుని పంటను పండించి, 7 వ సంవత్సరం పంట పండించకుండా భూమిని వదిలి భూసారాన్ని రక్షించుకునేవారు. ఆ 7వ సంవత్సరాన్ని సబ్బాటికల్ సంవత్సరం అనే వారు. ఈ సంవత్సరంలో బానిసలకు ఇచ్చిన అప్పులను రద్దు చేసేవారు. బానిసలకు వారి భార్యలతో కలిపి స్వతంత్రం ఇచ్చేవారు.

**8) జూబిలీ సంవత్సరం**

హిబ్రూస్ సంస్కృతి ప్రకారం, ఎవరికైనా భూమి అమ్మిఉన్నట్లయితే అది 50 సంవత్సరాల తరువాత అమ్మినవారికే దక్కుతుంది. ఇటువంటిది అమ్మకం కిందికి రాదు. భూమిని 50 సంవత్సరాలకు అద్దెకు ఇచ్చినట్లు భావించబడుతుంది. భూసంపద మొత్తం కొద్దిమంది చేతిలో కేంద్రీకృతం కాకుండా ఈ అలవాటు ఉపయోగపడుతుంది. సంపద పంపిణీలో అసమతౌల్యం లేకుండా ఇది ఒక జాగ్రత్త. దీని వల్ల కుటుంబం, తెగల ఆస్తులకు రక్షణ కల్పించబడుతుంది.

**9) సబ్బాత్ (sabbath)**

హిబ్రూ సంస్కృతిలో పని వారం ఆదివారంతో మొదలయ్యి శుక్రవారంతో అంతమవుతుంది. బైబిల్ లోని పది ఆజ్ఞలలో నాలుగవ ఆజ్ఞ ప్రకారం, వారాంతంలో ఒకరోజు విశ్రాంతి ఇవ్వబడుతుంది. ఆ విశ్రాంతిని సబ్బాత్ అంటారు. అది శనివారం ఉంటుంది. కుటుంబ యజమానులు, కుటుంబ సభ్యులు, బానిసలు, సేవకులు అందరూ పనినుండి విశ్రాంతి అనుభవిస్తారు. ఆ రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించటం, కుటుంబంతో సమయం గడపటం చేస్తారు. ఇటువంటి విశ్రాంతి ఒక్క హిబ్రూస్ సంస్కృతిలోనే కనపడుతుంది.

**10) పబ్లిక్ సహాయం, పన్ను విధానం**

పేదలపట్ల హిబ్రూ ప్రవక్తలు చాలా దయతో ప్రవర్తించేవారు. వారికి ఉపయోగపడే ఎన్నో చట్టాలు చేశారు. సామాజిక వ్యవస్థ ప్రజల పట్ల దయను చూపాలి అనేవారు. పంట పొలాల్లోనూ ద్రాక్షతోటల్లోనూ కొంత భాగాన్ని పేదలకు వదిలిపేయాలి అనేవారు. పంట మీద వసూలు చేసే శిస్తులో 1/10 భాగాన్ని పేదల సహాయానికి ఉపయోగించేవారు. హిబ్రూ నాగరికతలో పన్నులు లేవు. అయితే సొలమాన్ చక్రవర్తి శ్రామికుల చేత బలవంతంగా రహదార్లు, వంతెనల నిర్మాణం, ఇతర ప్రజా పనులు చేయించేవారు. ఈ నిర్బంధపు శ్రామిక సేవను క్వారి అనేవారు.. దేవాలయాలను కాపాడటం కోసం ప్రతి పురుషుడి నుంచి కప్పము వసూలు చేసేవారు. ఇలాంటివి ఆధునిక యుగంలో లేవు.

**1.5.0 గ్రీకు ఆర్థిక భావనలు**

క్రీ.పూ.1200 లో మైసీనియన్ నాగరికత ముగిసిన కాలంలో గ్రీకు నాగరికత మొదలయింది. క్రీ.పూ.323లో అలెగ్జాండర్ ది గ్రేట్ మరణం తర్వాత అంతమయింది. అతి పురాతన నాగరికతలలో ఒకటైన గ్రీకు నాగరికత ప్రపంచంలోని అన్ని నాగరికతలను ప్రభావితం చేసింది. గ్రీకు సంస్కృతితో సంబంధం లేనిదేదీ ప్రపంచంలో లేదని హెన్రీ మెయిన్ అభిప్రాయం. గ్రీకు తాత్వికత, రోమన్ చట్టాలు, క్రైస్తవ మతబోధనలు – ఈ మూడూ ఐరోపా సంస్కృతికి పునాది.

అనేక జ్ఞానశాఖలలో గ్రీకులు మార్గదర్శకులయినా, అర్థశాస్త్ర అభివృద్ధిలో వారి పాత్ర తక్కువే అని చెప్పవచ్చు. కానీ, అలెగ్జాండర్ గ్రే ఉద్దేశంలో ఆర్థికవిషయాలను మొదటగా సిద్ధాంతీకరించే ప్రయత్నం చేసిన వారు గ్రీకు తత్వవేత్తలు. అయితే నీతి శాస్త్రం, రాజకీయాలనుండి ఆర్థిక విషయాలను వారు వేరు చేయలేదు. అందువల్ల వారి కాలంలో ఆర్థిక భావనలు అర్థశాస్త్రంగా అభివృద్ధిచెందలేదు. గ్రీకు తత్వవేత్తలైన ప్లాటో, అరిస్టాటిల్ బోధనలు, వారి సమకాలీన చరిత్రకారులైన జీనోఫాన్, ఎపిక్యూరస్ రచనలద్వారా గ్రీకుల ఆర్థిక భావనలు తెలుస్తాయి. వారి ఆర్థిక భావనలు ఆ నాటి వ్యవస్థాపరమైన ఏర్పాట్లలో ఇమిడి ఉన్నాయి. 18వ, 19వ శతాబ్దములలో వచ్చిన ఎన్నో ఆర్థిక భావనలు వారి కాలంలోనే ఆవిష్కరించబడ్డాయి.

### 1.5.1 ప్లాటో (క్రీ.పూ.427-347)

సోక్రటీసు శిష్యుడైన ప్లాటో ప్రపంచ ప్రసిద్ధి గల గ్రీకు తత్వ వేత్త. ఏథెన్స్ అనరానికి చెందినవాడు. గ్రీసులో ఏథెన్స్ ప్రసిద్ధి చెందిన ఒక నగర రాజ్యం. ఎంతోమంది తత్వవేత్తలు, కళాకారులను ప్రపంచానికి అందించిన నగరం. ప్రజాస్వామ్య కేంద్రం. వ్యక్తివాదం ప్రోత్సహించిన నగరం. ఏథెన్స్ నగర రాజ్యంలో ప్రజాస్వామ్యం అంతరిస్తున్న రోజుల్లో ప్లాటో తన రచనలు చేశాడు. ప్లాటో ఉన్నత వర్గానికి చెందినవాడు. ప్లాటో ఎథీనియన్ అకాడమీ స్థాపించాడు. అందులో అధ్యాపకుడుగా. గణితం, వేదాంతం బోధించాడు. ప్లాటో రచనలు వేదాంత సంభాషణల రూపంలో ఉండేవి. ఆయన రచనలలో ముఖ్యమైనవి: 1) ది రిపబ్లిక్ (The Republic) 2. ది లాస్(The Laws). ఈ రెండు రచనలు ఆర్థిక పరంగా ఎంతో ముఖ్యమైనవి. సాంఘిక వ్యవస్థలకు సంబంధించిన ఆర్థిక అంశాలగురించి చర్చించాడు. ఆర్థిక అంశాలను నీతిశాస్త్రం, రాజాకీయశాస్త్రంలో భాగంగానే ప్లాటో పరిగణించాడు. ప్లాటో ఆర్థిక భావనలు కింద వివరించబడ్డాయి.

#### 1) రాజ్యం మూలం

నగర-రాజ్యం యొక్క మూలం ఆర్థిక అవసరాలలోనే ఉందని ప్లాటో భావించాడు. “మానవుడి అవసరాల మూలంగా రాజ్యం ఏర్పడింది. ఏ ఒక్కరూ సవ్యంగా సంవృద్ధి కలిగి ఉండరు. మనందరికీ ఎన్నో కోరికలు ఉంటాయని ఆయన తన రిపబ్లిక్ లో పేర్కొన్నాడు. ప్రజల కోరికలు ఎక్కువగా ఉంటే వాటిని తీర్చటానికి అధిక సంఖ్యలో వ్యక్తులు అవసరం అవుతారు. అలాంటి పరిస్థితులలో సహాయకులు, భాగస్తులు ఒక ప్రాంతంలో కలిసి మెలిసి జీవనం సాగిస్తుంటే అటువంటి సమూహం యొక్క నివాసయోగ్యమైన ప్రాంతాన్ని రాజ్యంగా భావించవచ్చు అని ఆయన అన్నారు. శ్రమ విభజన మీద రాజ్యం మూలం ఆధారపడి ఉందని ఆయన భావన.

**2)శ్రమ విభజన**

మానవుల అవసరాలు శ్రమ విభజనకు దారి తీశాయి. శ్రమ విభజన వల్ల నగరం ఏర్పడింది అని ప్లాటో వివరించాడు. ఆయన అభిప్రాయంలో ఆహారం, దుస్తులు, నివాస వసతి ప్రధానమైన మానవ కోర్కెలు. అందువల్ల నగరంలో ఒక రైతు, గృహ నిర్మాత, ఒక నేత పని వాడు ఉండాలని అన్నాడు. మానవులలోని ప్రకృతి సిద్ధమైన వ్యత్యాసాల కారణంగా శ్రమ విభజన ఏర్పడింది. రక రకాల వృత్తులకు అవకాశం ఏర్పడింది. శ్రమ విభజనవల్ల వస్తువులు సంవృద్ధిగాను, సునాయాసంగాను ఉత్పత్తి చేయటమే కాక అధిక నాణ్యత గల వస్తువులు ఉత్పత్తి అవుతాయి. ప్రత్యేకీకరణ జరుగుతుంది . శ్రమ విభజన, ప్రత్యేకీకరణ, వినిమయం వ్యక్తుల స్వభావసిద్ధ తేడాలు, వారి అభిరుచుల మీద ఆధారపడి ఉన్నాయని ప్లాటో వివరించాడు.

ప్లాటో సిద్ధాంతాలలో శ్రమ విభజన కేంద్ర బిందువు. అర్థ శాస్త్ర చరిత్రలో కూడా ఇది ఒక ముఖ్యమైన అంశం. ప్లాటో తర్వాత ఆడమ్ స్మిత్ వృద్ధి సిద్ధాంతంలో శ్రమ విభజన ప్రాధాన్యతగల అంశం.

**3) ఆదర్శ రాజ్యం, కమ్యూనిజం**

ప్లాటో యొక్క ఆదర్శ నగర రాజ్యం ఒక చిన్న నగరం. ఈ నగర ప్రజల సంఖ్య స్థిరంగా ఆదర్శ నగరంలోని ప్రజల సంఖ్య 5040 మందిగా ప్లేటో పేర్కొన్నాడు. అప్పుడు మాత్రమే పరిపాలన సులభంగా ఉంటుంది. జనాభాలాగే సంపద కూడా దాదాపు స్థిరంగా ఉంటుంది అని ప్లాటో భావన. అటువంటి నగర రాజ్య పరిపాలకుడు కూడా ఆదర్శవంతమైన వ్యక్తిగా ఉండాలి. అప్పుడు ఆర్థిక దోపిడీ ఉండదు. కఠినమైన ప్రవర్తనా నియమావళి ఉంటుంది. ఆయన యుద్ధాలను వ్యతిరేకించాడు. శాంతిని వాంఛించాడు.

నగర రాజ్యంలో రెండు వర్గాలు ఉంటాయి. ఒకటి పాలకులు రెండు పాలితులు. పాలకులలో రెండు వర్గాలు ఉంటాయి. ఒకటి పాలకులు, రెండు సహాయకులు. రెండవ వర్గానికి చెందినవారిలో చేతి వృత్తుల వారు ఉంటారు, వారు సంపదను ఉత్పత్తి చేయటం, వినిమయం చేయటం వారి విధి. వీరికి పరిపాలనకు అవసరమైన సామర్థ్యం ఉండదని నమ్మకం. పాలక వర్గానికి సంబంధించిన వారికి చిన్నతనం నుంచే శిక్షణ ఇప్పించి పరీక్ష పెట్టేవారు. ఉత్తీర్ణులైనవారు రాజ నీతిజ్ఞులు అవుతారు. కానివారు సైనికులు అవుతారు. ఉన్నత కులంలో పుట్టినవారే పరిపాలనకు అర్హులని ప్లాటో విశ్వాసం వీరు సమ సమాజ జీవన శైలి, పొదుపుగా జీవించటం అలవర్చుకోవాలని,సంపద పరిమితంగా ఉంచుకోవాలని బోధించేవాడు. వీరికి స్వంత ఆస్తిగాని, కుటుంబంగాని ఉండరాదని, వీరు సామూహిక భోజనం చేయాలని చెప్పాడు. స్త్రీలను కూడా పంచుకుంటారు. ప్లాటో కమ్యూనిజం వస్తుపరంగాను, స్త్రీల పరంగానూ ఉంది. ప్లేటో దృష్టిలో పాలకులు ఆదర్శ ప్రాయులుగా ఉండాలి. ప్రలోభాలకు, వాంఛలకు లోనూ కాకూడదు. ఆయన కమ్యూనిజం పాలకులకు వర్తిస్తుంది గాని పాలితులకు కాదు. పాలకులు కానివారికి ప్రైవేటు ఆస్తి వుండటాన్ని ఆయన ఆమోదించాడు.

**4) ద్రవ్యం, వడ్డీ, వ్యాపారం**

ప్లాటో అభిప్రాయంలో   ద్రవ్యం ఒక వినిమయ సాధనం. దాని విలువ దానిని తయారు చేసిన పదార్థం మీద ఆధారపడి ఉండదు.   ప్రజల దగ్గర వెండి,  బంగారు వస్తువులు ఉండరాదని కేవలం నాణెపు ద్రవ్యం ఉండాలని అన్నాడు. ప్రజలెవ్వరు చేతి వృత్తులుగాని, వ్యాపారం గాని చేయరాదని, అవి విదేశస్థులు చేసే పనులని అన్నాడు. దేశ ప్రజలకు అవసరంలేని వస్తువులను మాత్రమే ఎగుమతి చేయాలని, నిత్యావసర వస్తువులు మాత్రమే దిగుమతి చేసుకోవాలని ప్లాటో అభిప్రాయం. చిల్లర వర్తకం నిషేధించబడింది. వడ్డీకి రుణాలు ఇవ్వకూడదన్నాడు.  పరిమితులు  విధించటం ద్వారా సంపదలో వ్యత్యాసాలు తొలగించాలని  అన్నాడు.

గ్రీకుల కాలంలో వ్యాపార వాదం ఎక్కువగా ఉండేది. కొత్త వ్యాపార వర్గం పాలనలోకి వచ్చింది. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్లాటోకి నచ్చేది కాదు. కారణం అప్పటికే ఆ వ్యవస్థలో ప్రజాస్వామ్య లక్షణాలు నశించాయి. వాణిజ్యంపై ఆయనకున్న  అయిష్టత అత్యధిక మోతాదులో ఉన్న "వాణిజ్య వాదంపై ఒక తత్వ వేత్త తిరుగుబాటు" గా వర్ణించబడింది.

### 5) బానిసత్వం

ప్లేటో కాలంలో నగర రాజ్యంలోని ప్రజలలో మూడింత ఒక వంతు బానిసలు. వారు అనేక ఆర్థిక విధులు నిర్వర్తించేవారు. బానిస వ్యవస్థను  ప్లాటో ప్రశ్నించలేదు. ఆయనకు ఉన్నతవర్గాల పట్ల సానుభూతి ఉండేది. ఆయన రాజకీయ ఆలోచనలు స్వభావ సిద్ధంగా నిరంకుశమైనవి.

### 1.5.2 అరిస్టాటిల్

అరిస్టాటిల్ ప్లాటో విద్యార్థి. అలెగ్జాండర్ గురువు. గొప్ప జ్ఞాని. తత్వవేత్త. ఆయన పాఠశాలను పెరిపేటటిక్ అని పిలిచేవారు. ఆయన మొదటి ఆర్థిక విశ్లేషకుడుగా భావించబడుతాడు. అయితే ఆయన విశ్లేషణ నిరవధికమైనది కాదు. అవి చెదురుమొదురుగా వ్యక్తపరచిన భావాలు. అర్థశాస్త్రం మీద అరిస్టాటిల్ గ్రంథం ఏదీ రాయలేదు. కానీ మధ్యయుగ రచయితలు  వారి ప్రధాన భావనలను ఆయన నుంచే గ్రహించారు. రాజకీయాలమీద, నీతి శాస్త్రం మీద అర్థశాస్త్రం మీద విస్తృతంగా రచనలు చేశాడు. తన ఆర్థిక భావనలను సంభాషణల రూపంలో వివరించాడు. అవి ఎంతో శాస్త్రబద్ధంగా ఉండి ఆర్థిక భావనల  అభివృద్ధికి తోడ్పడ్డాయి. అరిస్టాటిల్ ఎన్నో విషయాలమీద ప్లాటోతో విభేదించాడు. ఉదాహరణకు రాజ్యం మూలం గురించి, ఆస్తిహక్కుల గురించి ప్లేటో భావనలను వ్యతిరేకించాడు. అరిస్టాటిల్ ఆర్థిక  భావనలు  కింది విధంగా ఉన్నాయి.

### 1) రాజ్యం యొక్క మూలం

మౌలిక జీవితావసరాలనుండే  రాజ్యం ఏర్పడిందని అరిస్టాటిల్ అభిప్రాయం. రాజ్యం అభివృద్ధిలో మూడు దశలు ఉన్నాయి. మొదటిది ప్రజలు ఒక కుటుంబ వ్యవస్థగా ఏర్పడటం.  దైనందిన కోర్కెలు తీర్చుకోవటానికి స్వతస్సిద్ధంగా ఏర్పడిన సంఘం కుటుంబం.  రెండవది గ్రామం. అనేక కుటుంబాలు కలిసి ఒక గ్రామం అవుతుంది. మూడవది రాజ్యం. అనేక గ్రామాలు కలిసివున్న సంఘం యొక్క సంపూర్ణ స్వరూపమే రాజ్యం. మనిషి సాంఘిక జంతువు. మనిషి తన సహచరులతో కలిసి ఉండాలనే సహజ ప్రవృత్తి నుంచి రాజ్యం  భావన ఉత్పన్నమయింది.

రాజ్యం సహజ వృద్ధి ఫలం. మంచి జీవితాన్ని ప్రోత్సహించటమే రాజ్యం యొక్క లక్ష్యం. ఆ విధంగా రాజ్యానికి ప్రాతిపదిక ఆర్థిక, రాజకీయ అవసరాలుగా ఆరిస్టాటిల్ వివరించాడు.

**2) ఆదర్శ రాజ్యం**

ఆదర్శ రాజ్యం విషయంలో ప్లాటో అభిప్రాయాలతో అరిస్టాటిల్ విభేదించాడు. ఆస్తితో పాటు భార్య, పిల్లలను కూడా కలిపిన ప్లాటో కమ్యూనిస్టు భావాలను తిరస్కరించాడు. కుటుంబవ్యవస్థ, ప్రైవేటు ఆస్తి హక్కును సమర్థించాడు. ఉమ్మడి యాజమాన్యం భావనను తిరస్కరించాడు. ప్లాటో ఆదర్శ రాజ్యంలో వలెనే ఆరిస్టాటిల్ ఆదర్శ రాజ్యంలో కూడా ప్రజలు పాలకులు, పాలితులు అని రెండు వర్గాలుగా ఉంటారు. పాలకులు సైనిక వర్గం, రాజా నీతిజ్ఞులు, న్యాయాధికారులు, పూజారులు అని నాలుగు వర్గాలుగా వుంటారు. వయసును బట్టి ప్రభుత్వవిధులు నిర్వహిస్తారు. యవ్వనంలో సైనికులుగా, మధ్యవయసులో రాజనీతిజ్ఞులుగా, ముదిమి వయస్సులో పూజారులుగా వ్యవహరిస్తారని అరిస్టాటిల్ అభిప్రాయం. రైతులు, హస్తకళాకారులు, శ్రామికులు పాలితులుగా ఉంటారు.

**3) ప్రైవేటు ఆస్తి**

ఆరిస్టాటిల్ ప్రైవేటు ఆస్తి వ్యవస్థను సమర్థించాడు. ఆస్తి సమాజ యాజమాన్యంలో ఉండాలనే ప్లాటో భావనకు ఇది పూర్తి వ్యతిరేకం. మనిషి దయా స్వభావం కలవాడని, అందువల్ల ప్రైవేటు ఆస్తిని ఉమ్మడి ప్రయోజనానికి దాని యజమానులు ఉపయోగించవచ్చని ఆయన అభిప్రాయం. వారు సామాజిక ట్రస్టీలుగా సాంఘిక బాధ్యత చేపట్టాలని ఆయన కోరిక. సమాజ ఆస్తికంటే ప్రైవేటు ఆస్తి ఉత్తమైనది అని సమర్థించటానికి ఆయన కింది కారణాలు పేర్కొన్నాడు.

**ఏ) పురోగతి**: ఉమ్మడి ఆస్తిమీద ఏ ఒక్కరూ శ్రద్ధ వహించారు, ప్రతివాడు మార్కది మీదికి బాధ్యతను తోసివేస్తాడు. అందువల్ల సమాజ ఆస్తి కన్నా ప్రైవేటు ఆస్తి ఎక్కువ ఉత్పాదకంగా ఉపయోగించబడుతుంది.

**బి) శాంతి**: సమాజ ఆస్తిని ఉపయోగించే సందర్భంలో పని, వేతనాల గురించి పోలికలు, తగాదాలు ఉత్పన్నమయ సమాజ శాంతికి భంగం కలుగుతుంది. ప్రైవేటు ఆస్తిలో ఆ అవకాశం ఉండదు.

**సి) ఆనందం**: స్వంత ఆస్తి మీద పనిచేసినప్పుడు తృప్తి, ఆనందం కలుగుతాయి. సమాజపు ఆస్తి విషయంలో ఆ

ఆనందం కలగదు.

**డి) ఆచరణ** : ఆచరణాత్మకంగా ప్రైవేటు ఆస్తి ఉత్తమమైనదని యుగాల అనుభవం రుజువు చేస్తున్నది.

**ఇ) దాతృత్వం:** ప్రైవేటు ఆస్తి వల్ల దాతృత్వానికి అవకాశం ఉంటుంది. ప్రైవేటు ఆస్తిగల వ్యక్తులు ట్రస్టీలుగా సాంఘిక బాధ్యతలను చేపట్టవచ్చు.

పై కారణాల వల్ల ప్రైవేటు ఆస్తి ఉత్తమమైనది కాబట్టి దానిమీద పరిమితులు విధించటాన్ని ఆరిస్టాటిల్ సమర్థించలేదు. అంతకంటే జనాభాను నియంత్రించటం మంచిదని ఆయన సూచించాడు. లేకపోతే పేదరికం ఏర్పడుతుందని అన్నాడు పేదరికం నేర ప్రవృత్తికి, విప్లవాలకు తండ్రిలాంటిదని ఆయన అభిప్రాయం. అది నేటి పరిస్థితులకు అద్దం పడుతుంది అని చెప్పవచ్చు.

### 3) బానిసత్వం

ప్లాటో లాగే అరిస్టాటిల్ కూడా బానిసత్వ వ్యవస్థను అంగీకరించాడు. ఆయన నివసించిన కాలంలో గ్రీకు సంస్కృతిలో బానిస వ్యవస్థ ఒక ప్రధాన భాగం. కొంతమంది స్వభావ సిద్ధంగా బానిసలే అని, బానిసత్వం స్వతస్సిద్ధంగా ఏర్పడినదే గాని సమాజం మీద బలవంతంగా రుద్దబడింది కాదు అని ఆయన అభిప్రాయం. కొంతమంది పుట్టుకతోనే బానిసలు, ఇతరులు పుట్టుకతోనే పాలకులు అన్నాడు. కానీ ఆయన కాలంలో కొంతమంది చట్టబద్ధంగా బానిసలు చేయబడ్డారు. వారిలో కొంతమంది గ్రీకులు కూడా ఉన్నారు. అందువల్ల గ్రీకులనెప్పుడూ బానిసలను చేయరాదని అరిస్టాటిల్ సూచించాడు.

### 4) ఆర్థిక విశ్లేషణ

అరిస్టాటిల్ విశ్లేషణను కేవలం ఆర్థికపరమైన దృష్టితో కిందివిధంగా మూడు అంశాల కింద అధ్యయనం చేయవచ్చు

**ఏ) అర్థశాస్త్రం పరిధి**

"ఎకనామిక్స్"అనే మాట గ్రీకు భాష నుండి ఏర్పడింది. ఆ మాటకు అర్థం కుటుంబ నిర్వహణ అని అరిస్టాటిల్ తన గ్రంథం "ది పాలిటిక్స్"లో వివరించాడు. అందులో రెండు అంశాలు ఉన్నాయి. మొదటిది మనిషి తన కోర్కెలు తీర్చుకోవటంలో సంపదను ఏవిధంగా వినియోగించుకోవాలే తెలిపే అర్థ శాస్త్రం. నగర-రాజ్యం గ్రామం, కుటుంబం నుండి ఉత్పన్నమైనదని ఇది తెలియజేస్తుంది. రెండవది సప్లయి శాస్త్రం. వినిమయం ద్వారా కుటుంబ అవసరాలు తీర్చుకోబడతాయి అని ఇది తెలియజేస్తుంది,

**బి) వినిమయం విశ్లేషణ:** సప్లయి శాస్త్రం లేదా సంపాదించుకునే కళను వినిమయంగా అరిస్టాటిల్ విశ్లేషణ చేశాడు ద్రవ్యం ద్వారాగానీ, వినిమయం ద్వారా నీ సంపద సంపాదించుకునే కళను తెలిపే "క్రిమాస్టిటిక్స్"

క్రిమాస్టిటిక్స్ రెండు రకాలు : మొదటిది వస్తుమార్పిడి. ఇది సహజమైనది. రెండవది ద్రవ్యంతో వినిమయం. ఇది వ్యాపారం. ఇది అస్వాభావికం. ఈ సందర్భంగా అరిస్టాటిల్ వస్తువు యొక్క విలువను రెండు రకాలుగా వివరించాడు. మొదటిది ఉపయోగపరంగా ఉండే విలువ. రెండవది వినిమయపరంగా ఉండే విలువ. ఈ భావనలు ఈ నాటికీ వాడుకలో ఉన్నాయి. దీనిని విలువ సిద్ధాంతంగా చెప్పవచ్చు. ఇందులో శ్రామిక వ్యయ విలువ సిద్ధాంతం అంతర్లీనంగా ఉంది. అరిస్టాటిల్ దీనిని స్పష్టంగా బహిర్గతం చేయలేదు. అయితే ఆయన "న్యాయబద్ధమైన ధర" గురించి ప్రస్తావించాడు. రెండు వస్తువులను ఇద్దరు వినిమయం చేసుకోవాలంటే, వాటి మధ్య విలువ సమానంగా ఉండాలి. ఆవిలువే న్యాయబద్ధమైన ధర. అరిస్టాటిల్ ఏకస్వామ్యం గురించి కూడా చర్చించాడు. దానిని గర్హించాడు.

**సి) ద్రవ్యం**

ద్రవ్యం వినిమయ మాధ్యంగానే కాక, విలువ నిధిగాను, విలువ కొలమానంగానూ, వాయిదాచెల్లింపుల ప్రమాణంగానూ కూడా  పనిచేస్తుందని అరిస్టాటిల్ అభిప్రాయపడ్డాడు. ఆరిస్టాటిల్ కమ్యూనిజం లేని వ్యవస్థను సమర్ధించాడు. అటువంటి సమాజంలో వస్తుమార్పిడి జరుగుతుంది. వస్తుమార్పిడిలో ఎదురయ్యే ఇబ్బందులవల్ల, ద్రవ్యం అవసరం ఏర్పడుతుంది. వర్తక లావాదేవీల సౌకర్యం  కోసం ద్రవ్యంఏర్పడిందని ఆరిస్టాటిల్ అభిప్రాయం.  ద్రవ్యం చట్టం ద్వారా వచ్చిందని నమ్మేవాడు. సంపదకు, ద్రవ్యానికి మధ్య వ్యత్యాసాన్ని ఆయన గుర్తించాడు. సంపన్నుడు కూడా ఆహారం లేని స్థితిలో ఉండవచ్చు. ఈ సందర్భంగా ఆయన మైదాస్ రాజు కథ ఉదహరించాడు.

### 6) వడ్డీ

ఆరిస్టాటిల్  వడ్డీని  వ్యతిరేకించాడు. ద్రవ్యాన్ని వినిమయం కోసం ఉపయోగించాలే తప్ప వడ్డీతో ద్రవ్యరాశి ని వృద్ధి చేసుకోవటం  సరి కాదని, అది అస్వాభావికమని ఆయన నిరసించాడు.  “ఒక చిన్న ద్రవ్యం తునక మరొక ద్రవ్యం తునకను సృష్టించలేదు” అన్నాడు. ఆ రోజుల్లో పేదవారు వారి వినియోగ అవసరాలకు రుణం తీసుకునే వారు. వారి నుండి వడ్డీ వసూలు చేయటాన్ని నీతి బాహ్యమైన చర్యగా ఆయన అభివర్ణించాడు. ఆ రోజుల్లో ద్రవ్యం పెట్టుబడిగా పెట్టి ఉత్పత్తికి ఉపయోగించేవారు కాదు. కాబట్టి పెట్టుబడి అవసరాలకు అప్పు తీసుకొని కాలంలో ఆరిస్టాటిల్ వడ్డీని గర్హించటం సబబే అని చెప్పవచ్చు.

### 8) విత్తం

ద్రవ్యాన్ని  ప్రవేశపెట్టటంతో విత్తానికి ప్రాముఖ్యత పెరిగిందని ఆరిస్టాటిల్ భావించాడు. విత్తం రెండు రకాలు. మొదటిది స్వభావ సిద్ధమైన విత్తం. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థలో ఒక భాగం. రెండవది అస్వాభావికమైన విత్తం. ఇది వినిమయం ద్వారా ఏర్పడుతుంది. మొదటిది జీవనభృతి పొందేదైతే , రెండవది ద్రవ్యాన్ని పెంపుదల చేసుకునే మార్గం. మొదటిది హర్షించదగినది. రెండవది గర్హించదగినది. స్వభావిక విత్తం వ్యవసాయం, తత్సంబంధ ఉత్పత్తుల ద్వారా వస్తుంది. రెండవది  వర్తక వ్యాపారాల ద్వారా వస్తుంది. రుణాలపై అధిక వడ్డీ, శ్రామికులను అద్దెకు ఇవ్వటం ద్వారా వస్తుంది. గనుల త్రవ్వకం , చెట్లు నరకటం ద్వారా లభించే విత్తాన్ని మూడవ రకంగా ఆరిస్టాటిల్ పేర్కొన్నాడు.

### 1.5.3 జీనోఫాస్ (క్రీ.పూ 440 నుండి 335)

జీనోఫాన్ సోక్రటీసు శిష్యుడు. గొప్ప గ్రీకు సైనికుడు, చరిత్రకారుడు, తాత్వికుడు.  ఎన్నో రచనలు చేశాడు. అవి: 1. ఏనాబాసిస్ (యుద్ధనీతి గురించి)  2. సైరోఫెడియా (వేదాంత ప్రణయ గాధ) 3. మెమరబిలియా (జ్ఞాపకాలు) 4. ఎకనామిక్స్ ( అర్ధశాస్త్రం) 5. ఏథెన్స్ యొక్క ఆదాయ పెంపు మార్గాలు.  వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చాడు. సైరోపీడియాలో శ్రమ విభజన గురించి చర్చించడం జరిగింది.

జీనోఫెన్ అభిప్రాయాలు  కింది విధంగా ఉన్నాయి.

### 1) వ్యవసాయం, ఉత్పాదక రంగం

అన్ని వృత్తులలో వ్యవసాయమే గొప్పదని జీనోఫెన్ అభిప్రాయం. వ్యవసాయం అభివృద్ధి చెందితే అన్ని రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని భావించాడు. వ్యవసాయం నిరుపయోగంగా ఉంటే అన్ని రంగాలు క్షీణిస్తాయని భావించాడు. వ్యవసాయమే అన్ని వస్తువులనిచ్చే ప్రదాత అన్నాడు. వ్యవసాయంతో పాటు గనుల పరిశ్రమకు కూడా జీనోఫెన్ ప్రాధాన్యతనిచ్చాడు. గనుల తవ్వకంలో వృద్ధిచెందుతున్న ఫలాలు (increasing returns) లభిస్తాయని భావించాడు. వెండి గనుల తవ్వకాన్ని అభిమానించాడు. వెండి విలువ ఎన్నటికీ తగ్గదనీ , వెండి గనుల త్రవ్వకంకోసం బానిసలను అద్దెకు తీసుకోవాలని సూచించాడు. దీనివల్ల రాజ్యం సుభిక్షం అవుతుందని ప్రజలకు వారికి కావలసిన వస్తువులను కొనుగోలు చేయగల సామర్థ్యం వస్తుందని అన్నాడు. కరువు కాటకాల కాలంలో వెండిని వినిమయం చేసి వస్తువులు కొనుగోలు చేయవచ్చు అన్నాడు.

వర్తక వ్యాపారాలు అభివృద్ధి చేసి విదేశస్థులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలన్నాడు. వినోదకార్యక్రమాలు అందించటానికి ప్రభుత్వ భవన సముదాయాన్ని నిర్మించాలన్నాడు. ఓడలు నిర్మించి వస్తువులను ఎగుమతి చేయాలన్నాడు. వ్యాపారస్తులకు, నావికులకు భవనాలు కట్టించి వారి వ్యాపారాభివృద్ధికి కృషి చేయాలని వివరించాడు. ఉమ్మడి వ్యాపార సంస్థలను స్థాపించి వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలని అన్నాడు. ఇవి వ్యక్తి సంస్థలకంటే ఎక్కువ లాభసాటిగా ఉంటాయని భావించాడు.

### 2) ఆదాయం, జనాభా

ఏథెన్స్ నగర ఆదాయం పెంచాలంటే విదేశస్థులు దేశంలో ప్రవేశించటానికి ఉన్న ఆంక్షలను రద్దు చేయాలని అన్నాడు. విదేశస్థులు పన్నులు కడతారు, సేవలు కోరరు వారి వల్ల రాజ్యానికి ఎంతో ఆదాయం సమకూరుతుంది. వారు రాజ్యంలోనే స్థిర నివాసం ఏర్పరుచుకోవటానికి ఏర్పాట్లు చేయాలని అన్నాడు. వర్తకులు, నౌకా యజమానులను అతి విలువైన పౌరులుగా జీనోఫెన్ భావించాడు. వారికి సంబంధించిన వివాదాలను సత్వరమే పరిగణించాలని అన్నాడు. ప్రజాకార్యాక్రమాలకో వారికి సముచిత గౌరవం ఇవ్వాలన్నాడు. శాంతిని పెంపొందించాలని అన్నాడు. శాంతి ఉంటేనే ఆదాయం పెరుగుతుంది. యుద్ధకాలంలో ఆదాయం తగ్గుతుంది అన్నాడు. జీనోఫెన్ జనాభా నియంత్రించమని చెప్పలేదు. శ్రమ విభజనకు అధిక జనాభా అవసరం అన్నాడు.

## 1.6.0 రోమస్ ఆర్థిక భావనల లక్షణాలు

ఆర్థిక భావనల అభివృద్ధికి రోమనులు చేసిన కృషి చాలా తక్కువ. వారు సొంతంగా ఏమీ అభివృద్ధి చేయలేదు. గ్రీకు తత్వవేత్తల ఆలోచనలనే వీరు కూడా అనుసరించారు. గ్రీకులు వేదాంతులు, చింతనాపరులు అయితే వీరు యుద్ధ కోవిదులు, సామ్రాజ్య నిర్మాతలు. అయినప్పటికీ శతాబ్దాలుగా ఆర్థిక చింతనలో కొనసాగింపును అవగాహన చేసుకోవటానికి వీరి ఆర్థిక, న్యాయసంబంధ భావనలను కూడా అధ్యయనం చేయటం అవసరం.

రోమ్ ఒక నగర రాజ్యం. వారి ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం పునాది. యుద్ధ నైపుణ్యత వల్ల క్రమంగా ఒక మహా సామ్రాజ్యం అయింది. యుద్ధాలవల్ల రోమ్ అనేక ఆర్థిక వ్యవస్థ గాడి తప్పి అనేక ఒడుదుడుకులు ఎదుర్కోవలసి వచ్చింది. రోమ్ సామ్రాజ్యం ప్రాథమిక దశలలో అనేక వ్యవసాయ పోరాటాలు చోటుచేసుకున్నాయి. ధనిక పేద వర్గాల మధ్య విభేదాలకు, పోరాటాలకు దారితీశాయి. అటువంటి పోరాటాలవల్ల సన్నకారు రైతులు అధికంగా దెబ్బతిన్నారు. అప్పటికే ధనికులుగా ఉన్న భూకామందులు, వడ్డీ వ్యాపారులు, వర్తకులు, అధికంగా లాభపడ్డారు. మరింత ధనికులయ్యారు. రోమన్ రాజ్య పతన కాలంలో కొంతమంది ఆర్థిక అంశాల మీద దృష్టి సారించారు. వారిలో వేదాంతులు, వ్యవసాయ రచయితలు, న్యాయకోవిదులు ఉన్నారు. ఆచరణకు సంబంధించిన ఆర్థిక అంశాలను వారు చర్చించారు. వారు ఎటువంటి సిద్ధాంతాలను ప్రతిపాదించలేదు. రోమన్ న్యాయకోవిదులు స్వతంత్ర ఆలోచనాపరులు. అందువల్ల రోమన్ చట్టాలు రోమనుల ఆర్థిక భావనలను తెలియజేస్తాయి.

### 1.6.1 రోమన్ తత్వ వేత్తలు

రోమన్ తత్వ వేత్తలలో ప్రముఖులు : మార్కస్ తుళ్ళియస్ శిశిరో (క్రీ.పూ 106-43), లూయిస్ ఎన్నాయియాస్ సెనేకా (క్రీ.పూ 4-65) , ప్లినీ తే ఎల్డర్ (క్రీ.పూ. 23-79), మార్కస్ పోర్కస్ కేతో (క్రీ.పూ 234-149), మార్కస్ తెరెన్సియాస్ వార్రో (క్రీ.పూ 116-27), లూసియాస్ జూనియస్ కాలుమెల్లా . వీరిలో సిసిరో , సెనేకాలను గురించి కింద వివరించబడింది.

#### 1) సిసిరో

రోమన్లకు పరంపరగా వచ్చిన లక్షణం ప్రజా సేవ. దీనిని సిసిరో ఎంతగానో అభినందించాడు. తనకంటూ అతనికి ప్రత్యేక భావనలు లేవు. అయితే ఆయన రచనలు ఐరోపా అంతా వ్యాపించాయి. అందరికీ ఒకేరకమైన చదువు లేకపోయినప్పటికీ, మంచి, చెడులు నిర్ణయించటంలో అందరూకూడా ఒకటే అని అన్నాడు. సమానత్వం ఒక ధార్మిక అవసరం, రాజ్యం ఒక ధార్మిక సంఘం అని సిసిరో అన్నాడు. రాజ్యం న్యాయబద్ధమైన ప్రభుత్వాన్ని ఏర్పరచాలి, ఒకరికొకరు సహాయపడే వ్యవస్థను అందించాలి అన్నాడు. ఈ విషయాలనుండి కింది మూడు భావనలను గ్రహించవచ్చు

1. రాజ్యం ప్రజలందరి సాధారణ ఆస్తి. అందువల్ల రాజ్యం యొక్క అధికారం ప్రజల యొక్క సామూహిక శక్తి మీద ఆధారపడి ఉంటుంది.
2. రాజ్యాధికారాన్ని మంచిగాను, న్యాయబద్ధంగానూ ఉపయోగిస్తే అది ప్రజలందరి యొక్క సాంఘిక బలం అవుతుంది.
3. రాజ్యం ఎల్లప్పుడు దైవ న్యాయానికి, ధర్మానికి లేదా ప్రకృతి ధర్మానికి కట్టుబడి ఉంటుంది.
4. వడ్డీ వ్యాపారులు , శ్రామికులు, చిల్లర వర్తకులు, మెకానిక్ లు, మత్స్య కారులు, కసాయిపనివారు, వంటవారు, నాట్యకారులు మొదలైనవారి వృత్తులు అతి హేయమైనవని అన్నాడు. పెద్దతరహాలో టోకువ్యాపారం హర్షించదగినదిగా , చిల్లరవర్తకం గర్హించదగినదిగా వ్యాఖ్యానించాడు. అన్ని వృత్తులలోకి

వ్యవసాయం గొప్పదని అంతకన్నా లాభసాటి వ్యాపారం గాని సంతోషదాయకమైనది గాని మరొకటి లేదని అన్నాడు. వ్యవసాయాన్ని చేపట్టిన వాడు సర్వ స్వతంత్రుడు అన్నాడు.

**2) సెనెక్కా**

అన్ని అనర్థాలకు ద్రవ్యమే మూలం అని సెనెక్కా అభిప్రాయం. తమకు లభించే తులనాత్మక ప్రయోజనం వల్ల వివిధ దేశాలు ఒకదానితో మరొకటి వ్యాపారం చేస్తాయనీ, ఆవిధంగా తమ పరస్పర అవసరాలు తీర్చుకుంటాయనీ సెనెక్కా వివరించాడు. కొన్ని వస్తువుల విలువ వాటి ధరకంటే ఎక్కువగా ఉంటుందనీ, ఉపయోగం ఉన్నప్పుడే ఈ వస్తువైనా వినిమయానికి పనికి వస్తుందనీ అన్నాడు. భూమి నాణ్యతలోవ్యత్యాసాలు ఉంటాయని, అందువల్ల భౌగోళికంగా కూడా శ్రమ విభజన ఉంటుందనీ వివరించాడు. ప్రతి వ్యక్తి ధార్మిక వాదాన్ని అనుసరించి కొంత ప్రజా సేవ చేయాలని సూచించాడు. రాజ్యం కన్నా సంఘం గొప్పది అన్నాడు. రాజకీయ అధికారం లేకపోయినప్పటికీ మంచి వ్యక్తి ప్రజాసేవ చేయగలుగుతాడని భావించాడు.

## 1.6.2 రోమనుల ఆర్థిక భావనలు

రోమనుల ఆర్థిక భావనలు కింది విధంగా ఉన్నాయి

### 1) వ్యవసాయం

రోమనుల ప్రధాన వృత్తి వ్యవసాయం. దాన్ని మెరుగుపరచటం మీద వారికి ఆసక్తి ఎక్కువ. వ్యవసాయంలో సాంకేతిక విషయాలమీద కేటో ఎక్కువగా రాశాడు. తోటలకు ఎంత విస్తీర్ణం ఆదర్శవంతమో తన అభిప్రాయం చెప్పాడు. మొక్కల సాగు ( పప్పు దినుసులు, కూరగాయలు, పండ్లు మొదలైనవి), పశు పెంపకాన్ని వార్రో సిఫార్సు చేశాడు. సేద్యానికి బానిసలను ఉపయోగించడం పెద్ద తప్పని ప్లినీ అన్నాడు. , కాలుమెల్లా, ప్లాయిడిస్ వ్యవసాయాన్ని మెచ్చుకున్నారు. వ్యవసాయపద్ధతులను మెరుగు పరచటంపై తమ ఇష్టాన్ని వ్యక్త పరిచారు. చిన్న తరహా వ్యవసాయాన్ని ప్రతిపాదించారు. అయితే ఆ రోజుల్లో పెద్ద వ్యవసాయ క్షేత్రాలు నిర్వహించబడుతూ ఉండేవి. వాటిలో కొన్నింటి నిర్వహణ అసమర్థంగా ఉండేది. పెద్ద క్షేత్రాలలో ఎక్కువగా బానిసలు పనిచేస్తారు. బానిసలు అసమర్థులనీ, క్షేత్రాల అసమర్థ నిర్వహణకు వారే కారణమనీ కొందరు రోమన్ రచయితల అభిప్రాయం. కాబట్టి పెద్ద తరహా క్షేత్రాలను వారు వ్యతిరేకించారు. అందరూ ప్రకృతికి దగ్గరగా ఉంటూ పంటను వృద్ధి చేయాలని అన్నారు. రోమన్లు వ్యవసాయాన్ని లాభంకోసం నిర్వహించే పరిశ్రమగా కాకుండా దేశీయ ఆర్థిక వ్యవస్థ సమస్యగా భావించారు.

### 2) ప్రైవేటు ఆస్తి

ఆస్తిపై సమాజ యాజమాన్యాన్ని రోమనులు తిరస్కరించారు. న్యాయాకోవిదులు ప్రైవేటు ఆస్తి హక్కును నిర్వచించారు. ప్రైవేటు ఆస్తిని అమ్ముకునే హక్కు వ్యక్తులకు ఉందని అన్నారు. ఆరిస్టాటిల్ ప్రైవేటు ఆస్తి హక్కుపై పరిమితి సూచించగా, రోమనులు ఏ విధమైన పరిమితులూ లేని ఆస్తి హక్కును సమర్థించారు.అదే

తరువాతి కాలంలో పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థకు ప్రాతిపదికగా పనిచేసింది. ప్రైవేటు ఆస్తి గురించి రోమనుల అభిప్రాయాలు ఆర్థిక చింతనను ఎక్కువ ప్రభావితం చేశాయి.

**3) విలువ**

వస్తువు వినిమయ విలువ దాని ప్రయోజనం  మీద ఆధారపడి ఉంటుందని, కొన్ని వస్తువుల విలువ వాటి ధరకన్న ఎక్కువగా ఉండవచ్చని  రోమన్లు భావించారు. వస్తువుల ధరను  వాటి డిమాండు., సప్లయిలు నిర్ణయిస్తాయని అన్నారు. అయితే విలువకు సంబంధించి మరింత ఎక్కువగా ఏమీ వివరించలేదు. తరువాతికాలంలో న్యాయబద్ధమైన ధర గురించి ప్రస్తావించారు. వీరు ధర్మానికి, న్యాయానికి ప్రాముఖ్యతనిచ్చారు.

**4) బానిసత్వం, శ్రమ**

గ్రీకులు బానిసత్వాన్ని సమర్థించారు. కానీ రోమన్లు బానిస వ్యవస్థను ప్రశ్నించారు. వారి దృష్టిలో బానిసలు  అసమర్థులు. వ్యవసాయంలో వారిని ఉపయోగించుకోవటం లాభదాయకం కాదు. రోమన్ యజమానులు వారి బానిసలను నిర్దయగా చూసేవారు. వారిని పశువులవలే పరిగణించేవారు. బానిసలు వయసు పైబడి పనిచేయలేకపోతే వారిని అమ్మేసేవారు.

బానిసలకంటే కూలీలకు (hired labour) రోమన్లు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవారు. అతి ప్రాధాన్యత గల ప్రాజెక్టు పనులలో బానిసల  స్థానంలో కూలీలను  నియమించుకొమ్మని సూచించారు.

**5) ద్రవ్యం, వడ్డీ**

రోమన్లకాలం తొలి దశలలో వస్తుమార్పిడి విధానం అమలులో ఉంది. క్రమంగా వెండి మరియు ఇత్తడి నాణేలు వాడుకలోకి వచ్చాయి. ప్లినీ, ఎల్బర్ట్ వస్తు మార్పిడి విధానం మంచిదని చెప్పారు. ప్లినీ అభిప్రాయంలో బంగారం మానవుని వినాశనానికి దారి తీస్తుంది. రోమన్ న్యాయాకోవిదులు వినిమయ మాధ్యంగా ద్రవ్యంయొక్క ప్రాధాన్యతను గుర్తించారు. ద్రవ్యం కూడా ఒక వస్తువులాంటిదేనని దాని విలువ దాని విధిని బట్టి మారుతూ ఉంటుందని భావించారు

రోమన్లు వడ్డీకి ద్రవ్యం అప్పుగా ఇవ్వటాన్ని తీవ్రంగా ఖండించారు. అయితే వడ్డీని (యూజరీ) నిషేధించే చట్టమేదీ చేయలేదు.  నష్ట భయాన్ని బట్టి వడ్డీరేటు ఉంటుందని వారు అన్నారు. రోమ్ నగరంలో సాధారణంగా వడ్డీ రేటు 4 నుండి  8 శాతంమధ్య ఉండేది.

**6)వర్తక, వ్యాపార నిబంధనలు**

రోమన్లు ఆర్థిక, వాణిజ్య  వ్యవహారాలలో  జోక్యం చేసుకునే  వారు. కష్టకాలంలో వర్తక నిబంధనలు విధించేవారు. అధిక ధరల కోసం ఆహార ధాన్యాలను నిల్వచేసే వర్తకులపై జరిమానాలు  విధించేవారు. అమ్మకం చేసే వస్తువులను తనిఖీ చేసేవారు. మోసం ఉంటే మొత్తం వస్తువులను  జప్తు చేసేవారు. విలువైన లోహాల

ఎగుమతులను నిషేధించారు. విత్త సంబంధమైన కష్టకాలంలో ప్రైవేటు బ్యాంకులను ఆదుకోవటానికి ప్రభుత్వ బ్యాంకును ఒకదానిని ఏర్పాటు చేశారు.

### 7) శ్రమ విభజన

శ్రమ విభజన వల్ల అనేక ప్రయోజనాలున్నాయని రోమన్లు గుర్తించారు. సిసిరో దానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చాడు. భౌగోళికమైన శ్రమ విభజనను వారు గుర్తించారు. శ్రమ విభజనకు సంబంధించిన చర్చల్లో హచ్ సన్, డేవిడ్ హ్యూమ్ రోమన్ రచయితలను ఉదహరించేవారు.

### 1.6.3 రోమన్ చట్టాలు

ప్రపంచానికి రోమన్లు అందించిన అత్యంత విలువైన పరంపర (legacy) వారి చట్టాలు. ఆర్థిక చరిత్ర విషయాలలో రోమన్ చట్టాలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఎన్నోదేశాలు వాటిని నమూనాగా తీసుకున్నాయి. రోమన్లు చట్టాలను రూపొందించతంలో ప్రవీణులు. తేలికగా, ఎక్కడైనా వారి చట్టాలను వర్తింపచేయవచ్చు. అవి న్యాయసమ్మతంగానూ, నిష్పక్షపాత దృష్టి కలిగినవిగాను ఉండేవి. మానవ విలువలను కాపాడుతాయి. క్రీ.పూ.450 లో న్యాయ సూత్రాలను క్రోడీకరించటం జరిగింది. వాటిని ది ట్వెల్వ్ టేబుల్స్ అంటారు. రోమన్ చట్టం ప్రైవేటు ఆస్తి గురించి ఒప్పందాల గురించి చర్చించింది. ప్రైవేటుఆస్తి హక్కును ఆమోదించింది. ఒప్పందాలను కుదుర్చుకోవటంలో స్వతంత్రాన్ని ప్రసాదించింది. ఆస్తిని అమ్ముకోవటానికి ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చింది. వ్యక్తిపరమైన విషయాలను, వ్యక్తేతర విషయాలను రోమన్ చట్టం వేరు చేసింది. ఉదాహరణకు ఉమ్మడి వాపార సంస్థ ఆస్తులు వేరు, దానిలో భాగస్వాముల ఆస్తులు వేరు. అటువంటి సంస్థల యజమానులు మారవచ్చు గాని వ్యాపార సంస్థ మారదు. ప్రైవేటు ఆస్తులకు సంబంధించిన నేటి చట్టాలకు మూలం రోమన్ చట్టాలే అంటే అతిశయోక్తి కాదు.

రోమన్ చట్టాలు మతానికి అతీతమైనవి. మతాన్ని చట్టాన్ని మొదటి సారిగా రోమనులు వేరు చేశారు. వీరి చట్టాలలో ధర, ద్రవ్యం, అమ్మకాలు, కొనుగోళ్ళు, అప్పుల గురించి వివరించారు. ఇది ఆర్థిక విశ్లేషణకు మొదటి మెట్టు. న్యాయ సిద్ధాంతాలకు రోమన్ చట్టాలు అత్యంత విలువైనవి. ఈ చట్టాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు ఉపకరించాయి.

### 1.7 సారాంశం

ఈ భూమి మీద మానవుడు అవతరించిన నాటి నుంచి ఆర్థిక భావనలు ఉంటూనే ఉన్నాయి. ఆర్థిక ప్రక్రియ చేపట్టే ప్రతి వ్యక్తికి ఆర్థిక భావనలు ఉంటాయి. అవి మానవుడి నిత్య జీవిత ప్రవర్తన ధోరణిని తెలియజేస్తాయి. మానవుడి కోర్కెల స్వభావం, పరిధి మారేకొద్దీ ఆర్థిక భావనలు కూడా మార్పు చెందుతాయి. వస్తు నాగరికతను బట్టి ఆర్థిక భావనలు మార్పు చెందుతూ వచ్చాయి. గ్రీకులు, రోమన్ల ఆలోచలకు ఎంతో తేడా ఉంటుంది. గడచిన 3500 సంవత్సరాలుగా వెలువడిన రచనల ద్వారా వచ్చిన పరంపరాగత విజ్ఞానం ఆర్థిక

భావనలు. ఆర్థిక భావనలు అర్థశాస్త్రం అనే ఒక నిర్దిష్ట శాస్త్రంగా మారింది ఆడం స్మిత్ 1776లో జాతుల సంపద గ్రంథం ప్రచురించిన తర్వాతనే.

ప్రాచీన ఆర్థిక చింతన చరిత్రలో హిబ్రూలు, గ్రీకులు, రోమనుల ఆర్థిక భావనలుప్రధానమైనవి. హిబ్రూల ప్రధాన వృత్తి వ్యవసాయం. ప్రాచీన భావనలన్నీ వ్యవసాయం చుట్టూనే పరిభ్రమించాయి. హిబ్రూస్, గ్రీకులు, రోమన్లు అందరూ వడ్డీని (యూజరే ని) నిరసించారు. గ్రీకు తత్వవేత్తలలో ప్రముఖులైన ప్లాటో, ఆరిస్టాటిల్ ఆర్థిక భావనలు ఈ నాటికీ వాడుకలో ఉన్నాయి. ప్లాటో కమ్యూనిజం, 2500 సంవత్సరాల తర్వాత తిరిగి మార్క్స్ చేతిలో పునరావృత్తం అయింది. ప్లాటో ప్రైవేటు ఆస్తి హక్కును వ్యతిరేకించాడు కానీ ఆరిస్టాటిల్ సమర్థించాడు. అయితే ఇద్దరూ యూజరీని అనైతికమైనదని నిరసించారు. బానిస వ్యవస్థను అంగీకరించారు. ఆర్థికపరంగా రోమనులు ఆరిస్టాటిల్ ను అనుసరించారు. వారు తాముగా ఏమీ అభివృద్ధి చేయలేదు.అయితే వారు బానిసవ్యవస్థను వ్యతిరేకించారు. రోమనుల చట్టాలు ప్రపంచానికి ఆదర్శప్రాయమైననాయి. ప్రాచీన ఆర్థిక భావనలలో మతం, ధార్మికత, నైతికతకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడింది.

## 1.8 ముఖ్యమైన పదాలు

1. సబ్బాటికల్ సంవత్సరం
2. సాబత్
3. కార్వీ
4. జూబిలీ సంవత్సరం
5. యూజరీ
6. నగర రాజ్యం
7. పెరిపేటటిక్
8. క్రిమాస్టిటిక్స్

## 1.9 స్వయం సమీక్ష ప్రశ్నలు

1. ఆర్థిక చరిత్ర స్వభావమును, ప్రాధాన్యతను వివరించుము
2. హిబ్రూల ఆర్థిక భావనలను విమర్శనాత్మకముగా పరిశీలింపుము
3. ప్లాటో, ఆరిస్టాటిల్ ఆర్థిక భావనల మధ్య సారూప్యతను, బేధాలను గురించి చర్చింపుము.
4. రోమనుల ఆర్థిక భావనలు గ్రీకుల ఆర్థిక భావనలకన్న ఏవిధముగా భిన్నమైనవో విశ్లేషించుము.
5. ప్రాచీన ఆర్థిక భావనలను విమర్శన పూర్వకముగా విపులీకరించుము.

### 1.10 చదువవలసిన పుస్తకాలు


1. Alexander Grey : The Development of Economic Doctrines

2. Eric Roll : A History of Economic Thought

3. L.H. Haney : The Development of Economic Doctrines

4. Robert Lekachmen : A History of Economic Ideas

5. S.K. Srivatsava : History of Economic Thought

6. T.N.Hajela : History of Economic Thought

7. V. Lokanathan : A History of Economic Thought

8. M.L.Jinghan, M.Girija,L.Sasikala: History of Economic Thought

# పాఠం -2
# మధ్యయుగ ఆర్థిక చింతన

## పాఠ్య నిర్మాణ క్రమం

2.0 ఉపోద్ఘాతం
2.1 మధ్యయుగ సమాజం లక్షణాలు
2.2 మధ్యయుగ ఆర్థిక భావనలు
2.3 సెయింట్ థామస్ అక్వినాస్
2.4 నికోలస్ ఒరస్మే
2.5 మధ్యయుగ ప్రాధాన్యత
2.6 సారాంశం
2.7 ముఖ్య పదాలు
2.8 స్వయం సమీక్ష ప్రశ్నలు
2.9 చదువవలసిన పుస్తకాలు

## 2.0 ఉపోద్ఘాతం

ఆర్థిక చింతన చరిత్రకు సంబంధించినంతవరకు మధ్య యుగం చాలా ముఖ్యమైనది. అయితే మధ్యయుగంగా భావించబడే కాలం గురించి అనేక భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఒక బలమైన అభిప్రాయం ప్రకారం క్రీ.శ 476 లో రోమన్ సామ్రాజ్యం పతనమయిన దశలో ప్రారంభమయింది. దీనిని ఎక్కువ మంది చరిత్రకారులు అంగీకరిస్తారు. అయితే మధ్యయుగం ఎప్పుడు ముగిసింది అనే అంశం మీద రెండు అభిప్రాయాలు ఉన్నాయి. డా.ఇంగ్రామ్, మరికొంతమంది చరిత్రకారుల ప్రకారం మధ్యయుగం క్రీ.శ.1473లో కాన్స్టాంటినోపిల్ తురుష్కుల వశమయిన దశలో అంతమయింది. అయితే నికోలస్ ఒరస్మే శిష్యుడు గేబ్రియల్ బీల్ మధ్యయుగ చరిత్రకారులలో చివరివాడు. అతనితో అంటే క్రీ.శ 1495 తో మధ్యయుగం అంతమయిందని మరొక అభిప్రాయం. ఆ విధంగా మధ్యయుగ కాలం క్రీ.శ 476 నుండి 1495 వరకు విస్తరించి ఉందనే అభిప్రాయం వాస్తవికతకు ఎక్కువ దగ్గరగా ఉందని చెప్పవచ్చు. షుమారు క్రీ.శ 1500లో ఆధునిక యుగం ప్రారంభం అయిందనటానికి అనేక సంఘటనలను ఉదహరించవచ్చు. క్రీ.శ.1498లో కొలంబస్ అమెరికాకు మార్గం కనుగొన్నాడు. ఆ నాడు వాడుకలో ఉండే నావికా దిక్సూచి, మందుగుండు ఆనాటి నాగరికతకు చిహ్నాలు. అమెరికా కనుగొన్న తరువాతనే వెండి సరఫరా పెరిగింది. ఆధునిక కాలానికి చెందిన వినిమయ ఆర్థిక వ్యవస్థ రూపు దిద్దుకొంది.

ఈ యుగంలో ఆర్థిక చింతన అభివృద్ధి అతి మందకొడిగా సాగిందని చెప్పబడుతుంది. మధ్యయుగం రెండుదశాలుగా విభజించబడుతుంది. మొదటి దశ క్రీ.శ.400 నుండి 1200 వరకు. 12, 15 శతాబ్దాల మధ్యకాలం మధ్యయుగం రెండవ దశ. మొదటి దశలో ఆర్థిక చింతన మందకొడిగా సాగిందన్న మాట వాస్తవమే. ఆ దశలో సంఘం మీద క్రైస్తవమతబోధనలు, జర్మన్ ఆచారాల ప్రభావం ఎక్కువగా ఉండేది. రెండవదశలో ఆర్థిక చింతన వేగంగా మార్పు చెందిింది. ఆర్థిక చింతన కొనసాగింపులో మధ్యయుగం ఒక పూర్తి విరామం అని కొంత మంది ఆర్థికవేత్తలు భావిస్తారు. మధ్య యుగాన్ని చీకటి యుగం అంటారు. అందుకు కారణం ఆ నాటి తత్వవేత్తలు సమాజంలోని చెడు లక్షణాలను ఎక్కువగా ఎత్తిచూపారు. కానీ మధ్యయుగంలో కూడా ద్రవ్యం, వడ్డీ, ధర వంటి ఆర్థికవిషయాల మీద కొంతమంది చింతనాపరులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. అవి గ్రీకు తత్వవేత్తల అభిప్రాయాలను పోలి ఉన్నాయి. గ్రీకుల చింతన వలె మధ్యయుగపు ఆలోచనాపరుల ఆర్థిక భావనలు కూడా నైతిక, రాజకీయచింతన నుండి వెలువడినవే. మధ్యయుగానికి సంబంధించిన ప్రధాన ఆర్థిక భావనలు ఈ పాఠ్యభాగంలో వివరించబడ్డాయి.

## 2.2 మధ్య యుగం సమాజం లక్షణాలు

మధ్యయుగ ఆర్థిక చింతన అర్థం చేసుకోవటానికి మధ్యయుగ సమాజం మౌలిక లక్షణాలు తెలియటం అవసరం. మధ్యయుగ జీవనవిధానం, చింతనా ధోరణి మీద చర్చి, క్రైస్తవమతం, ఆరిస్టాటిల్ ప్రభావం ఎక్కువగా ఉంది.

## 2.3 మధ్యయుగం ఆర్థిక భావనలు

మధ్యయుగం రెండు దశలుగా భావించబడింది. రెండు దశలలో ఆర్థిక చింతనలోని మార్పును ప్రధానమైన ఆర్థిక భావనలను కింది విధంగా వివరించవచ్చు.

## మొదటిదశ మధ్యయుగ ఆర్థిక చింతన (క్రీ.శ.476-1200)

మధ్య యుగపు తొలి దశలో ఆర్థిక భావనలను జర్మనీ తెగల ఆచారాలు, సంప్రదాయాలు అధికంగా ప్రభావితం చేశాయి.

### ఏ) ఆర్థిక యూనిట్

ఆనాటి ఆర్థిక యూనిట్ గ్రామం. గ్రామ సంఘంలో కుటుంబాలు ఆర్థికంగా స్వావలంబన కలిగి ఉండేవి. భావ ప్రకటన స్వేచ్ఛ గల ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండేది. సంఘంలో సౌభ్రాతృత్వవైఖరి పాటించబడేది. వస్తుమార్పిడి విధానం అమలులో ఉండేది. వినిమయం ద్వారా లాభాలు ఆర్జించడం నిషేధించబడింది.

### బి) ఆస్తి హక్కు

రోమన్ల వలె, జర్మన్లు వ్యక్తిత్వ ఆస్తి హక్కుకు ప్రాధాన్యత నివ్వలేదు. గ్రామ సమాజానికి అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆస్తి హక్కులు బదిలీ చేయవచ్చు. భూమి మీద వ్యక్తి హక్కులకు ప్రాధాన్యత ఇవ్వబడింది. అయితే గ్రామంలోని ప్రజలందరూ ఒకేవిధంగా వ్యవసాయం చేయవలసి ఉండేది. గ్రామ సమాజానికి ఆస్తి హక్కుగల భూమి నాలుగు రకాలు. అవి: నివేశ స్థలాలు, తోటలు, వ్యవసాయ యోగ్య భూములు, బంజరు భూములు. వీటిలో మొదటి రెండు రకాల భూములపై వ్యక్తిగత ఆస్తి హక్కు ఉండేది. వ్యవసాయ భూమి గ్రామ సంఘం అధీనంలో ఉంటుంది. బంజరు భూమి ఉమ్మడి భూమి. జర్మన్లు ఆస్తి హక్కుకంటే వ్యక్తిగత హక్కులకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. కానీ ఆ హక్కు వారికి గల భూమి ఆస్తి మీద ఆధారపడి ఉంటుంది.

### సి) చర్చి ప్రభావం

రోమన్ సామ్రాజ్యం పతనం అయిన తరువాత చర్చి బలపడింది. ఉత్తర ఐరోపాలో మత పెద్దలు ఒక్కరే అక్షరాస్యులు. రోమ్ యొక్క ఆధ్యాత్మిక, భౌతిక శక్తులను బలపరచి చర్చి ప్రధాన వ్యవస్థగా మారింది. ఆర్థిక సాంఘిక జీవనం పైన చర్చి పూర్తి ప్రభావం సంపాదించింది. ప్రజలు శాశ్వత మోక్షం గురించి ఆలోచించేవారు. ఆ యుగంలో జాతీయతా భావం లేదు.

### డి) క్రైస్తవ మతం ప్రభావం

మధ్యయుగం జీవితం మీద, ఆలోచనల మీద క్రైస్తవమతం ప్రగాఢమైన ప్రభావం కలిగి ఉంది. అందువల్ల అనేక ప్రాచీన వ్యవస్థలు ఛిన్నాభిన్నం అయ్యాయి. పేదలు, అణచివేయబడిన వర్గాల ప్రజలు కిందివిధమైన క్రైస్తవ మతబోధనల పట్ల విపరీతంగా ఆకర్షితులయ్యారు.

1) అందరూ విశ్వమానవ సౌభ్రాతృత్వ భావన కలిగి ఉండాలి. అందరి తండ్రి ఒకరే , కాబట్టి అందరూ సోదరులే.

సర్వమానవ సౌభ్రాతృత్వం. విశ్వమానవ ప్రేమ అనే భావనలు వర్గ వ్యత్యాసాల పునాదులను కదిలించాయి.

2) బానిసత్వం పాపపూరితమైన వ్యవస్థ. ఈ జీవితం మరో జీవితానికి సంసిద్ధపడటమే. దేవుడు అందరినీ

సమానంగా సృష్టించాడు కాబట్టి స్వర్గానికి బానిసకూడా చేరుకోవచ్చు అని బోధించబడింది.

3) మోక్షం జీవిత పరమావధి.

4) ప్రకృతి సిద్ధంగా ఆస్తి సమాజం చేతిలో ఉండాలి. మానవులందరికి ఆస్తిమీద ఉమ్మడి హక్కు ఉంటుంది.

5) ధనికులు పేదలపట్ల దయగలిగి ఉండాలి, దాతృత్వం బాధ్యతగా స్వీకరించాలి.

6) శ్రమను గౌరవించాలి. బానిసలు, అధమమైన పనులు చేసేవారు మాత్రమే శ్రమ చేయాలనే గ్రీకు తత్వవేత్తల

అభిప్రాయానికి ఇది భిన్నం. అయితే కొత్త నిబంధనలు మనుషులు అందరూ చేతులతో పని చేయాలని

సూచించింది.

7) కుటుంబ జీవనం పవిత్రంగా, పరిశుద్ధంగా ఉండాలి.

పై విధమైన బోధనల వల్ల మధ్యయుగ సమాజంలో వ్యక్తిత్వానికి గౌరవం లభించింది. శ్రమకు గౌరవం దక్కింది. బానిసత్వం నిరసించబడింది. బానిసలకు కూడా కొన్ని హక్కులు ఇవ్వబడ్డాయి. అవి భూస్వాముల బాధ్యతలుగా పరిగణించబడ్డాయి. అయితే బానిసత్వం ఆ కాలంలో పూర్తిగా రూపు

మాపబడలేదు. దాతృత్వ భావన పెరిగింది. అందువల్ల లాభం, వడ్డీ గర్హించబడేవి. వ్యవసాయానికి ప్రాముఖ్యత ఇవ్వబడింది. వాణిజ్యం కంటే తయారీకి ప్రాధాన్యత ఇవ్వబడింది.

## రెండవ దశ మధ్యయుగ ఆర్థిక చింతన (క్రీ.శ 1200-1500)

మధ్యయుగం రెండవ దశలో సమాజం యజమానులు, సేవకులుగా విభజింపబడింది. రోమన్ సామ్రాజ్యం పతనం కావటంతో భూకామందులకు పరిపాలనమీద పట్టు పెరిగింది.

### ఏ) భూస్వామ్య వ్యవస్థ

మధ్యయుగ సమాజంలో రాజులు, మతగురువులు, ప్రభువుల తర్వాత వర్గ శ్రేణిలో భూస్వాములు, సేవకులు ఉండేవారు. రాజు ప్రభువులకు భూమిని మాన్యాలుగా లేదా ఇనాములుగా ఇచ్చేవారు. ప్రభువులు ఆ మాన్యాలను కొంతమంది మధ్య పంచేవారు. వారే భూకామందులు లేదా భూస్వాములు. భూకామందు ఎస్టేటు ఆర్థిక, రాజకీయ యూనిట్ అయింది. భూస్వామ్య వ్యవస్థ అవతరించింది. ఆ భూములపై సేద్యం చేసి వ్యవసాయంపై ఆధారపడే కౌలు దార్లు, రైతులు, కూలీలు భూస్వామికి సేవకులు. ప్రజలలో 90 శాతం వరకూ సేద్యపు సేవకులు. భూస్వాములే స్థానిక పరిపాలకులుగా వ్యవహరించేవారు. వారి చట్టాలు, పరిపాలనా నిబంధనలు వారే రూపొందించుకునేవారు. భూస్వాములకు, సేవకులకు మధ్య శాశ్వత సంబంధం ఉండేది. కౌలుదార్లు భూమి దున్నే హక్కు కలిగి ఉండేవారు. దానిపై వారికి వంశపారంపర్య హక్కు ఉండేది. వారు భూస్వామికి వస్తురూపంలో పన్ను చెల్లించేవారు. బాధ్యతల పరంగా, సేవలపరంగా ప్రజలమధ్య పరస్పర సహకారం ఉండేది. ప్రజలు తమ తమ హోదాను బట్టి గౌరవం పొందేవారు.

### బి)వర్తకం

వర్తకం పరిమితమే అయినా ప్రాధాన్యత సంతరించుకుంది. భారతీయ నగరాల మధ్యయుగ వాణిజ్యానికి అది ప్రాతిపదిక అయింది. స్థానిక అవసరాలకు, మరియు దూర ప్రాంతాల వర్తకంలో అత్యధిక ప్రాధాన్యత గల వస్తువులకు పారిశ్రామిక ఉత్పత్తి పరిమితమయింది. సమాజం పరస్పర ఉపకారాలు, సేవల వలన ఒకటిగా ఉండేది. వర్తక సంఘాలు, చేతివృత్తులవారి సంఘాలు ఉండేవి. వర్తక సంఘాలు పరస్పర ప్రయోజనం కోసం, రక్షణ కోసం ఏర్పాటయినవి. వర్తకాన్ని నియంత్రించటం వర్తక సంఘాల ప్రధాన బాధ్యత. పరిశ్రమల మీద వర్తక సంఘాల నియంత్రణ ఉంటూ వచ్చింది. అయితే మధ్యయుగ కాలం ప్రజలు సహజ ఆర్థిక వ్యవస్థలో నివసించేవారని మనం గుర్తించాలి. వర్తకం గురించి, వర్తక సంఘాల గురించి మనం ఎక్కువగా మాట్లాడుకున్నప్పటికే వర్తక పరిమాణం చిన్నదిగా ఉండేది. కారణం ద్రవ్యం కొరత, రవాణాలో ఇబ్బందులు. మనుషులు ఎక్కువగా చిన్న, స్వావలంబన యూనిట్లలో నివసించేవారు

### సి) , విజ్ఞాన విషయిక వాదం(Scholasticism), ఏకీకరణ (Unification)

మధ్యయుగ సమాజం వర్గాలుగా విభజించబడినప్పటికీ, ఏకీకరణకు, సామాజిక వ్యవస్థ మృదువుగా నిర్వహింపబడటానికి విజ్ఞాన విషయిక వాదం తోడ్పడింది. చర్చి నియమావళి, క్రైస్తవ మత బోధనలు, అరిస్టాటిల్ వేదాంత ధోరణిని సమ్మిళితం చేసిన ఆలోచనాధోరణినే విజ్ఞానవిషయిక వాదం అంటారు. దీనిని సెయింట్ థామస్ ఆక్వినాస్ అభివృద్ధి చేశాడు. ఇది శాస్త్ర జ్ఞానం కాదు. ఇది ఆర్థిక విషయాల కార్యకారణ సంబంధాన్ని వివరించదు. మత మీమాంస, చర్చి నియమావళి నాటి పరిస్థితులకు అన్వయించబడింది. ఏకీకరణకు తోడ్పడిన అంశాలలో శ్రమ విభజన మొదటిది. శ్రమ విభజన సమాజానికి పునాది అనే విషయం గుర్తించటమే బలమైన ఏకీకరణ శక్తి అయింది. ప్రజలలో అసమానత అందరూ అంగీకరించారు, ప్రతి వర్గం, ప్రతి వ్యక్తి కార్యకలాపాలు అతని హోదాను బట్టి నియంత్రించబడ్డాయి. వైయక్తికత వారికి తెలీదు. అసమానత, నిర్బంధం ఆనాటి నియమం అయ్యాయి. చర్చి ఆధిపత్యము, అది నిర్వహించిన పాత్ర ఒక బలమైన ఏకీకరణ శక్తి అయింది.

## మధ్యయుగం ప్రధాన భావనలు

భూస్వామ్యం, చర్చి ఆధిపత్యం మధ్యయుగపు సామాజిక వ్యవస్త ప్రధాన లక్షణాలు. మధ్య యుగపు ఆర్థిక భావనలను ఈ రెండూ అధికంగా ప్రభావితం చేశాయి. ఆనాటి ఆర్థిక చింతన ప్రధాన భావనలు కింది విధంగా ఉన్నాయి.

1. శారీరక శ్రమ ఉన్నతమైనది, గౌరవప్రదమైనదిగా భావించబడింది. శ్రామికుడు బానిసగా కాక సేవకుడుగా పరిగణించబడ్డాడు. సిద్ధాంతరీత్యా శ్రామికుడి హోదా ఏమైనప్పటికీ అతని పరిస్థితి ఏమీ మెరుగుపడలేదు. అయితే, దీనివల్ల పరిశ్రమలు, వ్యాపారం అభివృద్ధి చెందాయి. పట్టణాలు అభివృద్ధి చెందాయి. ఇది ప్రయోజనకర ప్రభావం.
2. అరిస్టాటిల్ ను అనుసరించి అర్థ శాస్త్రం సూత్రాల నిర్మాణం అయింది. ఆర్థిక కార్యకలాపాలను సక్రమంగా పరిపాలించే నైతిక నియమాల శాస్త్రం అయింది. ఆచరణలో ఉన్న అర్థ శాస్త్రం

క్రైస్తవ వేదాంత శాస్త్రం పునాదిగా ఆరిస్టాటిల్ రూపొందించిన విధంగానే ఉంది. ఆర్థిక సమస్యలు. ఆచరణలు నైతిక, ఆధ్యాత్మిక పరిగణనల నేపధ్యంలోనే పరిగణించబడ్డాయి.

3. మధ్య యుగపు ఆర్థిక చింతన సారాంశం న్యాయ భావన మీద ఆధారపడి ఉంది. అది మానవ సంబంధాలను, జీవన ప్రవర్తనను ప్రభావితం చేసింది. ఆధ్యాత్మికంగా బాగుండటం అనేది లక్ష్యం. అందువల్ల చర్చి నియమాలను రూపొందించించి అమలు జరిపింది. అన్ని ఆర్థిక లావాదేవీలు ఆ నియమాలను అనుసరించే జరుపబడ్డాయి. వ్యవసాయం, హస్తకళలకు అత్యంత గౌరవం ఇవ్వబడింది. వర్తకం పట్ల చిన్నచూపు చూడబడింది. నిత్యాసర వస్తువుల వర్తకం చర్చి చేత నియంత్రించబడింది. వాటి నిజమైన విలువను బట్టి వాటి న్యాయమైన ధరను చర్చియే నిర్ణయించింది. యూజరీ కి సంబంధించిన లావాదేవీలన్నీ నిషేధించబడ్డాయి. ఆ విధంగా చర్చి యే ప్రధాన అధికారి.

మధ్య యుగానికి సంబంధించిన అధికారిక ఆర్థిక భావనలు సెయింట్ థామస్ ఆక్వినాస్ నికోల్ ఒరేస్మ్
రచనలలో లభిస్తాయి. అవి ఈ కింది విధంగా ఉన్నాయి.

## 2.3 **సెయింట్ థామస్ ఆక్వినాస్**

థామస్ ఆక్వినాస్ ఇటలీకి చెందిన ప్రసిద్ధ తత్వ వేత్త. ప్యారిస్ లో విద్య నభ్యసించాడు. ఆల్బర్ట్ ది గ్రేట్ శిష్యుడు. తత్వ, వేదాంత శాస్త్ర అధ్యాపకుడు. పండితుడు. రోమ్, పారిస్, లండన్, నేపుల్స్ లో బోధించాడు. మధ్యయుగం ఆర్థిక చింతనకు సరైన ప్రతినిధి. అనేక రచనలు చేశాడు.ఆదాపు 60 గ్రంధాలు రచించాడు. ఆయన ప్రసిద్ధ గ్రంథం సుమ్మా థియలాజియా.(Summa Theologia) . అది ఆనాటి ఆర్థిక చింతన సారాంశం.

## **ఆక్వినాస్ ఆర్థిక భావనలు, పాండిత్యం**

ఆయన పాండిత్యం క్రైస్తవ బోధనలు, చర్చి ఆదేశాలు, ఆరిస్టాటిల్ తత్వం యొక్క మేధో మిశ్రమం. అది ఆర్థిక భావనల కార్యకారణ సంబంధాన్ని వివరించే శాస్త్రం కాదు. అది అప్పటి వర్తమాన పరిస్థితులకు చర్చి నియమాలు, వేదాంత బోధనలు వర్తింపజేసే ఆలోచనా విధానం. ఆయన ఆలోచనలను కింది విధంగా తెలియజేయవచ్చు.

### **1) వ్యక్తి వాదం(Individualism)**

ఆర్థిక నిర్ణయాల విషయంలో మానవ వ్యక్తిత్వానికి ప్రాధాన్యతను ఇవ్వటాన్ని, వ్యక్తివాదాన్ని(individualism) ఆయన నిరసించాడు. వ్యక్తిగత ఎంపికలకన్నా సామాజిక ఏకరూపతకు(uniformity), నైరూప్య(abstract) సూత్రాలకు ప్రాధాన్యత నిచ్చాడు. అవే ఆ తరువాత అర్థ శాస్త్ర భావనల అభివృద్ధికి దోహద పడ్డాయి.

### **2) ప్రైవేటు ఆస్తి**

ప్రైవేటు ఆస్తి వ్యవస్థ ప్రకృతి ధర్మమని, సహజ న్యాయానికి అనుగుణంగా ఉందని ఆక్వినాస్ విశ్వసించాడు. అయితే ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వం దానిని నియంత్రించవచ్చని చెప్పాడు. తన ఆస్తి ప్రయోజనాలను ఇతరులతో పంచుకోవటం యజమాని విధి అని చెప్పాడు. పాత నిబంధనలలో సబ్బాటికల్ సంవత్సరం, జూబిలీ సంవత్సరం ద్వారా ప్రైవేటు ఆస్తిని నియంత్రించటాన్ని ఉదహరిస్తూ తన అభిప్రాయాన్ని సమర్థించుకున్నాడు. ఆ విధంగా, ఆరిస్టాటిల్ వలె, ఆస్తి యజమాన్యం మాత్రమే వ్యక్తిగతమనీ, దాని ఉపయోగం మాత్రం సమాజానికి చెందుతుందనీ ఆయన సూచించాడు.

పరిమితి లేని, ప్రత్యేక ప్రైవేటు ఆస్తి హక్కులను ఆక్వినస్ సమర్థించలేదు. ఈ విషయంలో పూర్తిగా ఆరిస్టాటిల్ ను అనుసరించాడు. ఆరిస్టాటిల్ అభిప్రాయంలో ప్రైవేటు ఆస్తికి సంబంధించి రెండు అంశాలు ఉన్నాయి. మొదటిది ఆస్తిని సంపాదించుకోవటం, నిర్వహించుకోవటం. రెండవది దానిని ఉపయోగించుకోవటం. ఆస్తి సంపాదించుకునే శక్తి వ్యక్తులకు హక్కు కలిగిస్తుంది. ప్రైవేటు ఆస్తి సంపద పెరుగుదలకు దోహదం చేస్తుంది. అది సమాజం ప్రశాంతంగా ఉండటానికి అవసరం. అది సహజం కూడా. అయితే ఆస్తి సంపాదించటం కంటే దానిని ఉపయోగించే తీరు ముఖ్యమైనది. దానిని బట్టే ప్రైవేటు ఆస్తి హక్కు మంచిదా చెడ్డదా అనే విషయం అర్థం అవుతుంది. ఆస్తి సమాజం బాగు కోసం ఉపయోగించబడితే ప్రైవేటు ఆస్తి హక్కు మంచిదే. లేకపోతే మంచిది కాదు. ఆక్వినాస్ అభిప్రాయంలో సంపద సహజమైనది కాదు. మంచిది కూడా కాదు. ఈ ఐహిక జీవితంలో అది ఒక అసంపూర్ణత, బలహీనత. దీనిని నివారించలేము కానీ వీలైనంత వరకు మంచిదిగా చేయవచ్చు. ఆక్వినాస్ అభిప్రాయంలో న్యాయబద్ధంగా సంపాదించిన ఆస్తి వీలైనంత ఎక్కువమందికి

పంచిపెట్టాలి. పేదవారిని ఆదుకోవటానికి ఉపయోగించాలి. ఆక్వినాస్ దాన ధర్మాలను సమర్ధించాడు. అయితే దాతృత్వం దాత సాంఘిక హోదానుగాని, అతని కుటుంబ హూదాకు గాని నష్టం కలిగించేదిగా ఉండకూడదని హెచ్చరించాడు. విపరీతమైన అవసరమైన పరిస్థితిలో దొంగతనం చేయటాన్ని కూడా ఆయన సమర్ధించాడు.

### 3) వర్తకం

వర్తకం గురించి ఆక్వినాస్ అభిప్రాయాలు ఆనాటి న్యాయ కోవిదుల అభిప్రాయాలను పోలి వాటికి దగ్గరగా ఉంటాయి. స్వీయ కుటుంబాన్ని పోషించుకోవటానికి, దాతృత్వానికి లాభాలు ఆర్జించటం తప్పు కాదని న్యాయకోవిదుల అభిప్రాయం. ప్రజలకు అవసరమైన వస్తువులలో వ్యాపారాన్ని కూడా వారు సమర్ధించారు. అదే విధంగా స్వీయ పోషకత్వానికి, దాతృత్వానికి, ప్రజా సేవకు పరిమితంగా లాభాలు ఆర్జించటాన్ని ఆక్వినాస్ కూడా సమర్ధించాడు. వర్తకం కూడా సహజమైనది కాదు, మంచిది కాదు అని ఆక్వినాస్ భావన. అయితే చట్ట సమ్మతమైనది. అది నివారించలేని ఒక అరిష్టం. ప్రపంచంలో వనరులు అన్నిదేశాల మధ్య పంచబడి ఉన్నాయి. కాబట్టి దేశాల మధ్య వర్తకం జరగటం దేవుడే అనుమతించాడు అని ఆక్వినాస్ అభిప్రాయం అయితే వర్తకం సమాజానికి ప్రయోజనకరమై ఉండాలి. వర్తకంలో మోసపూరితమైన పద్ధతులు అనుసరించకుండా వర్తక సంఘాలు కొన్ని నిబంధనలు రూపొందించాయి. వర్తకులు తాము కొనిన వస్తువులను అత్యధిక లాభాలకు అమ్మకూడదు. అంచనా వ్యాపారులను, మధ్యవర్తులను ఆక్వినాస్ ఖండించాడు. అమ్మకందారునికి, కొనుగోలుదారునికి ఇద్దరికీ న్యాయమైన ధర వద్ద వర్తకం జరిగితే దాన్ని అనుమతించవచ్చు అని ఆక్వినాస్ అభిప్రాయం. ఈ విషయంలో ఆక్వినస్ ఆరిస్టాటిల్ ఆలోచనలచేత ప్రభావితమయ్యాడు అని చెప్పవచ్చు. ఆయన ఆలోచనలు పూర్వ చింతనాపరుల ఆలోచల వలెనే ఉన్నాయి.

### 4) న్యాయమైన ధర (Just Price)

మధ్యయుగ వేదాంతవేత్తలు, తత్వవేత్తల (Schoolmen) ఆర్థిక భావనలలో ప్రధానమైనది న్యాయమైన ధర సిద్ధాంతం (Doctrine of justum pretium). ఈ సిద్ధాంతానికి ప్రాతిపదిక విలువ పట్ల వారికున్న భావన. ప్రతి వస్తువులోను వుండే స్వాభావికమైన పరాశ్రయ నాణ్యత దాని విలువ అని వారు భావించారు. ఆక్వినాస్ తన గ్రంధం "సుమ్మా థియలోజికా" లో న్యాయబద్ధమైన ధర గురించి చర్చించాడు. ఒక వస్తువు విలువే దాని న్యాయబద్ధమైన ధర అని ఆయన భావించాడు. శ్రమతో కూడిన ఉత్పత్తి వ్యయాన్ని అంచనా వేసే ప్రక్రియ మీద దాని కొలమానం ఆధారపడి ఉంటుంది. విలువలాగే, న్యాయమైన ధర కూడా నైరూప్యమైనది(abstract). వస్తువు యొక్క సాధారణ ప్రయోజనంతో సంబంధం కలిగి ఉంటుంది. న్యాయమైన ధర అనేది సంపూర్ణంగా ఒక ఖచ్చితమైన ధర కాదు. ఒక వస్తువును దాని విలువకన్నా ఎక్కువ ధరకు అమ్మినా, తక్కువ ధరకు కొన్నా అది అన్యాయం, చట్ట వ్యతిరేకము అని అక్వినాస్ పేర్కొన్నాడు. కాబట్టి వినిమయం అమ్మకం దారుకి , కొనుగోలు దారునికి ఉమ్మడి ప్రయోజనం కల్గించాలానే ఆరిస్టాటిల్ అభిప్రాయాన్ని ఆయన ఉదహరించాడు. మార్కెట్ ఒదుడుకులను బట్టి న్యాయమైన ధరలో కొంత తేడా ఉండటం అభిలషణీయమే అని భావించబడింది. ఆవిధంగా చర్చి పెద్దల అభిప్రాయంతో ఆయన కొంత విభేదించాడు. అమ్మకందారులు నష్టపోయే సందర్భంలో ఎక్కువ ధర వసూలు చేయటాన్ని ఆయన సమర్ధించాడు. వస్తువు నాణ్యత తాను మెరుగుపరచిన సందర్భంలోనూ, లేదా వస్తువును ఒకచోటి నుండి మరొక చోటికి రవాణా చేసినందువల్ల తనకు నష్టం వాటిల్లే సందర్భంలోను చట్టపరంగా అమ్మకందారుడు అధిక ధర వసూలు చేయవచ్చు ఒక వస్తువు విలువ, శ్రమ మీద చేసిన వ్యయంతోకూడా కలిసి, దాని ఉత్పత్తి వ్యయానికి సమానంగా ఉండాలి అని మధ్యయుగ వేదాంతవేత్తలు, తత్వవేత్తల వాదన. అయితే శ్రమ మీది వ్యయాన్ని లెక్కవేసేటప్పుడు శ్రామికుని సాంఘిక హోదాను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కాబట్టి ఈ సందర్భంగా హోదా అనే భావన అతి ప్రధానమైనది. శ్రమ వ్యయాన్ని అంచనావేయటం సౌకర్యంగా ఉండటం కోసం, వారు ప్రతి హోదాలోని శ్రామికుల జీవన ప్రమాణానికి సంబంధించి నియమాలు నిర్ణయించారు. ఆవిధంగా నిర్ణయించిన విలువ మార్కెట్ ధరతో సమానంగా ఉండనవసరం లేదు. అది న్యాయమైనది, చట్టబద్ధమైనది కావాలి. ధర నిర్ణయం ప్రక్రియద్వారా మార్కెట్ ధర నిర్ణయించబడుతుంది. ఆక్వినాస్ నాయమైన ధరకు , మార్కెట్ ధరకు మధ్య విచక్షణ చూపాడు. ఆ విధంగా మధ్యయుగ కాలంలో వస్తువు విలువ నైరూప్యమైనది. వ్యయం మీద ఆధారపడుతుంది అని చెప్పవచ్చు. మధ్యయుగంలో చాలా వస్తువుల ధరలను ప్రభుత్వ అధికారులు నియంత్రించే వారు. నియంత్రిత ధర చాలావరకు న్యాయమైన ధరకు దగ్గరగా ఉండేది.

### 5) వడ్డీ (యూజరీ), రుణాలు

సంపద సంపాదించటం కోసం రుణాలు ఇవ్వటం ఒక హేయమైన చర్యగా చర్చి పూజార్లు భావించారు. హిబ్రూలు కూడా వడ్డీ తీసుకోవటం నిషేధించారు. అయితే ద్రవ్య ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెంది, ద్రవ్యాన్ని లాభకరంగా ద్రవ్యాన్ని పెట్టుబడి పెట్టే అవకాశాలు విస్తరించిన కొద్దీ, విలువ భావన లాగే వడ్డీ (యూజరీ) )భావన కూడా మార్పు చెందింది. వడ్డీ తీసుకోవటాన్ని సాధారణంగా నిషేధించటం అవసరం లేకపోయింది. ఆక్వినాస్ యూజరీని అన్యాయంగా ప్రకటించాడు. ఆవిధంగా మధ్యయుగ ఉత్తరార్థంలో రెండు ప్రవృత్తులు వేగంగా అభివృద్ధి చెందుతూ వచ్చాయి. మొదటిది వడ్డీకి ద్రవ్యాన్ని అప్పుగా ఇవ్వటానికి పెరుగుతున్న సమర్థన, రెండవది వడ్డీ తీసుకోవటం గురించి చర్చి తీవ్ర ఖండన. మొదటిది వాణిజ్యం వృద్ధి, ద్రవ్య వినియోగం పెరుగుదల యొక్క ప్రత్యక్ష ఫలితం.

ఆరిస్టాటిల్ వాదనలు, మతగ్రంధాల ఆధారంగా ఆక్వినాస్ యూజరీకి వ్యతిరేకమైన తన వాదనలను వినిపించాడు. ద్రవ్యం అనుత్పాదకమైనదనే భావనతో ఆరిస్టాటిల్ యూజరీని ఖండించాడు. ఆక్వినాస్ రోమన్ చట్టం సిద్ధాంతాన్ని ఉపయోగించాడు. రోమన్ చట్టం ప్రకారం వస్తువులు రెండు రకాలు. ఒకటి వినియోగార్థమైనవి రెండు వినియోగార్థం కానివి. ఆక్వినాస్ ద్రవ్యాన్ని మొదటి తరగతిలో ఉంచాడు. రుణం తిరిగి తీసుకోవటమే కాకుండా దాని మీద వడ్డీ కూడా తీసుకోవటం అసహజమైన, అన్యాయమైన లాభాన్ని తీసుకోవటం అన్నాడు. అయితే ఇందుకు ఆయన కొన్ని మినహాయింపులు ఇచ్చాడు. రుణం వలన నష్టం కలిగినప్పుడు, లేదా లాభం సంపాదించనప్పుడు లేదా తిరిగి చెల్లించటం ఆలస్యం అయినప్పుడు రుణగ్రహీతనుండి అందుకు తగిన మొత్తం తీసుకోవచ్చు అన్నాడు. ఆర్థిక లావాదేవీలు విస్తరించేకొద్దీ వడ్డీ తీసుకోవటం అలవాటు అయింది. 14vవ శతాబ్దంలో గరిష్ఠ వడ్డీరేటు నిర్ణయించే ఆదేశాలు సాధారణమైపోయాయి. 16 వ శతాబ్దం వచ్చే సరికి, నష్టభయం లేని రుణాలపై వడ్డీ వసూలు చేయటం, అవసరంలో ఉన్న వారికి వినియోగ రుణాలు ఇవ్వటం మాత్రమే నిషేధించబడ్డాయి

### 6) శ్రమ విభజన

శ్రమవిభజన ఉపయోగకరంగా భావించటం జరిగింది. మధ్యయుగ వేదాంతులు, తత్వవేత్తలు గ్రీకుల వలె కొన్ని రకాల శ్రమగురించి అజ్ఞానాన్ని, వ్యవసాయేతర వృత్తుల అప్రతిష్ఠను అంగీకరించలేదు. ప్రతి వృత్తిని వారు అవసరమైనదిగా భావించారు. ప్రతి శ్రమ ప్రతిష్ఠకు దాని సేవా సామర్థ్యమే పరీక్షగా భావించారు. ప్రజా సేవకు దారితీసే ఈ చర్య అయినా, వృత్తి అయినా గౌరవప్రదమైనదే అన్నారు. ప్రజా సేవకు ఉపయోగపడే ప్రైవేటు లాభం కూడా మంచిదే అని భావించారు. ఆవిధంగా వారు ప్రయోజనం పొందటం కాకుండా ప్రయోజనం ఉపయోగపడేవిధానానికి ప్రాధాన్యత నిచ్చారు.

### 7) రాజ్యం ఆర్థిక విధులు

రాజ్యం ప్రైవేటు ఆర్థిక వ్యవస్థగాను, పాలకుని పదవి ప్రైవేటు ఆస్తిగానూ మధ్యయుగ తత్వవేత్తలు భావించారు. జనులను పాలించటం, పేదలకు నిధులు కేటాయించటం, భద్రత కలిగిన రహదార్లు నిర్మించటం, కొలతలు, తూనికల వ్యవస్థ, ప్రతెక నాణేల వ్యవస్థ ఏర్పాటు చేయటం రాజ్యం యొక్క విధులు అన్నారు. ఖచ్చితమైన, మార్పులేని నాణేల వ్యవస్థ ఏర్పాటుచేయటం పాలకుడి యొక్క ప్రధాన కర్తవ్యం అని భావించారు. యుద్ధ సమయంలో పాలితులకు ఆహారం కొనటానికి ద్రవ్యం ఉపయోగించాలని ఆక్వినాస్ విశ్వసించాడు. ఆవిధంగా రాజు ద్రవ్య వ్యవస్థను నియంత్రించే అధికారాన్ని కలిగి ఉన్నాడు. నకిలీ నాణేలను నివారించటానికి రాజు చట్టం చేయవచ్చు. కరెన్సీ పరిమాణంలో స్వల్ప పెరుగుదల కూడా ధరను ప్రభావితం చేయవచ్చు కాబట్టి కరెన్సీ నియంత్రణ అవసరం అని భావించబడింది.

## 2.4 నికోల్ ఒరేస్మె (క్రీ.శ1320-1382)

నికోల్ ఒరేస్మె మధ్యయుగానికి చెందిన ఫ్రెంచి తత్వవేత్త. ఆ నాటి సమాజంపై అత్యంత ప్రభావం చూపిన మత గురువు. ఫ్రెంచి రాజు చార్లెస్ V కు కౌన్సెలర్. లీజియాక్స్ కు బిషప్. అర్థశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రం, ఖగోళ శాస్త్రం మీద అనేక రచనలు చేశాడు. ఆరిస్టాటిల్ రచనలు అనేకం అనువదించాడు. ఆర్థిక అంశాలకు సంబంధించి "Ethics", "Politics and Economics " మీద వ్యాఖ్యానించాడు. 1360లో ఆయన రాసిన "Treatise on the First Invention of Money" అనే గ్రంథం చాలా ప్రముఖమైనది. ఆరిస్టాటిల్, బురిడన్ రచనలు ఆయన పై ఎక్కువ ప్రభావం చూపాయి.

## ఒరెస్మె ఆర్థిక భావనలు

ఒరేశ్మే ప్రధానంగా ద్రవ్య ఆవిర్భావం గురించి, విలువగల లోహాల గురించి తన అభిప్రాయాలను వెల్లడించాడు. ఆ సందర్భంగా వర్తకం గురించి కూడా చర్చించాడు.

## 1) ద్రవ్యం

మధ్యయుగంలో వస్తుమార్పిడి స్థానంలో ద్రవ్యవినిమయ వ్యవస్థ వచ్చింది. ఒరేశ్మే ద్రవ్యం మూలం మీద, విలువైన లోహాల మీద అధ్యయనం చేశాడు. "ఆన్ ది ఆరిజిన్ ఆఫ్ మనీ" అనే తన గ్రంధంలో ద్రవ్యం ఆవిర్భావం గురించి చాలా వివరంగా చర్చించాడు. ద్రవ్యం సంపదను వ్యాపింపజేసే సాధనమని, సులభతరమైన వినిమయమాధ్యమమనీ తెలియజేశాడు. మంచి ద్రవ్యం లక్షణాలను తన గ్రంథంలో వివరించాడు. వెండి, బంగారం రెండూ ద్రవ్యంగా ఉపయోగించాలంటూ "ద్విలోహ విధానం"(bi-mentalism) అనుసరించాలని వాదించాడు. ఆ రెండు లోహాల మార్కెట్ విలువ అనుపాతంలో వాటి ద్రవ్య విలువ నిష్పత్తిని నిర్ణయించటంపట్ల అనుకూలత వ్యక్త పరిచాడు. అంటే ద్రవ్యవిలువ ద్రవ్యానికి ఉపయోగించిన పదార్థం ఆధారంగా నిర్ణయించాలని భావించాడు. ఆ విషయంలో ఆయన తరువాత వచ్చిన ద్రవ్య సిద్ధాంతవాదులకు ఆద్యుడు.

నాణేల ముద్రణ హక్కు రాజుకు ఉండాలని అయితే రాజు సమాజం తరపున మాత్రమే ఆ హక్కు వినియోగించాలనీ ఒరెస్మే అభిప్రాయం. ద్రవ్యాని ఎక్కువగా దుర్వినియోగం చేయటంలో రాజుకున్న తిరుగులేని అధికారాలాను వివరించాడు. అయితే దేశంలో చలామణిలో ఉన్న ద్రవ్యానికి రాజు యజమాని కాదు. ద్రవ్యం సహజమైన సంపదలు వినిమయం చేసుకోవటానికి ఉపయోగించే ఒక చట్టబద్ధమైన సాధనం. కాబట్టి ఆ సహజమైన సంపదలు ఎవరు కలిగిఉంటారో ద్రవ్యం వారికి చెందుతుంది. ఆ విధంగా ద్రవ్యం ప్రజల సంపద అని, కాబట్టి రాజు దానిని తారుమారు చేయటానికి లేదని ఆయన భావించాడు. మిశ్రమ లోహాలద్వారా నాణేల విలువ తగ్గించినప్పుడు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ వాటి విలువ అధికంగా ఉన్న చోటికి అవి తరలి పోతాయిఅన్నాడు. ఆ విధంగా గ్రేషమ్స్ సూత్రం ముందుగా ఊహించిన వాడు ఒరెస్మే. అయితే నాణేలు ముద్రించినందుకుగాను, దానిలోని లోహానికి ద్రవ్యప్రయోజనం కల్గించినందుకుగాను ప్రభుత్వం స్వల్పంగా రుసుము తీసుకోవటాన్ని ఆయన అంగీకరించాడు. బంగారు, వెండితో ఇతర లోహములు కలిపి నాణెముల విలువ తగ్గించటానికి మాత్రం ఆయన వ్యతిరేకి. ఆ విధంగా విలువ తగ్గించటం ద్వారా లాభపడటం, దొంగతనం వంటిదని ఆయన అభిప్రాయం. వడ్డీ సంపాదించటం (యూజరీ) కన్నా చెడ్డ పని అని అన్నాడు. దానిని ద్రవ్య అవినీతిగా వర్ణించాడు. దీనివల్ల ప్రజల సంపద అంతా రాజుకు చేరుతుందనీ ప్రజలు పేదరికం పాలవుతారనీ అన్నాడు.

## 2) వర్తకం

ఒరెస్మే వర్తకాన్ని సమర్థించాడు. రాజు అణచివేత చర్యలనుండి వర్తకుణ్ణి రక్షించాలని వాదించాడు. ఆ విధంగా ఆయనకు ముందు ఎవ్వరూ ఆలోచించలేదు. ఒరెస్మ ఆలోచనలు ఆయన తర్వాత కాలంలో ఎక్కువ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వర్తకం దెబ్బతినటానికి చెందటానికి, పేదరికం పెరగటానికి అప్రకటిత పన్ను కారణం అని ఆయన అన్నాడు.

## 2.5 మధ్యయుగ ప్రాధాన్యత

చరిత్ర కారులు మధ్యయుగాన్ని చీకటి యుగంగా చిత్రించినప్పటికీ, ఆర్థిక చింతన పరిణామ క్రమంలో ఈ యుగానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. అది సర్దుబాటుకు, వివిధ భావనల సంలీనానికి సంబంధించిన యుగం. ఏ యుగంలో ప్రచారంలో ఉన్న తాత్విక ఆలోచనలు, ఆలోచనా విధానాల మధ్య ఎంతో వైరుధ్యం ఉంది. రోమన్ల వైయక్తిక లేదా వ్యక్తిత్వ వాదం, భౌతిక వాదం ఒకవైపు, క్రైస్తవుల ఆదర్శవాదం, జర్మనుల ప్రజాస్వామిక వైయక్తిక వాదం, ఆరిస్టాటిల్ ప్రోత్సహించిన పరిమిత వైయక్తిక వాదం మధ్య వైరుధ్యం ఉంది. వీటన్నిటిని మధ్యయుగ వేదాంతులు, తత్వవేత్తలు వివిధ వర్గాల ప్రజల హక్కులు, విధులుగాను, ప్రభుత్వ విధులుగాను హేతుబద్ధమైన అధికారిక నియమాలుగా సంలీనం చేశారు. సమాజం పరివర్తన చెందిన యుగమది. దేశీయ ఆర్థిక వ్యవస్థ సహజ ఆర్థిక వ్యవస్థగా మార్పు చెందింది. వ్యవసాయం స్థానంలో తయారీ, వాణిజ్యం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బానిసత్వం స్థానంలో సేవకుల వ్యవస్థ . స్వేచ్ఛా శ్రామిక వ్యవస్థ చోటు చేసుకున్నాయి. అసమానాత్వాన్ని నియమబద్ధంచేసే ఆలోచనా తీరు నుండి సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ ప్రోత్సహించే వైఖరికి సమాజం మారింది. తొలిదశలో ఆర్థిక చింతనపై చర్చి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ క్రమేణా నైతిక నియమాల నుండి ఆర్థిక చింతన వేరు చేయబడింది. తొలిదశలో పరిశ్రమలు, వాణిజ్యం పట్ల ఉన్న న్యూనత భావం మలిదశలో తొలగిపోయి వాటికి ప్రోత్సాహం లభించింది. మొదట నిర్లక్ష్యానికి గురి అయిన ద్రవ్యం ఆధిక్యత సంపాదించుకుంది. హేనీ మాటలో చెప్పాలంటే, "న్యాయబద్ధమైన ధర సిద్ధాంతంద్వారా మధ్యయుగపు తత్వం మొత్తం సారాంశాన్నివివరించవచ్చు. నైతికత ప్రాతిపదిక కింద ఆర్థిక లక్ష్యాలను అంచనావేసి, ధర నియంత్రణ పేరుతో చేసే దోపిడీనుండి కొనుగోలు దారులను, అమ్మకం దారులను రక్షించటం న్యాయబద్ధమైన ధర సిద్ధాంతం లక్ష్యం. చాలా వరకు

స్థానికమైన లేదా జాత్యహంకారపూరితమైన ఆచారాలు , అడపాదడపా ఏర్పడే రాజకీయ ఒడిదుడుకుల ప్రభావంతో మతాధికారులు, విద్యుక్త ధర్మంగా నిర్ణయించి అమలు చేసే ఆదర్శాలను సాధించటమే ఎక్కువగా ఆ నియంత్రణ లక్ష్యం అని హేనీ పేర్కొన్నాడు. ఆచారాలు, చర్చి, భూస్వామ్యం, వర్తక సంఘం మొదలైన కాఠిన్యతల వ్యక్తి స్వేచ్ఛ కొనసాగింది. వ్యక్తి స్వేచ్ఛ బీజాలు సాంఘిక క్రమత, చట్టబద్ధ పాలనలతో కలిపి సాంఘిక శాస్త్రంగా అభివృద్ధి చెందాయి.

**2.6 సారాంశం**

మధ్య యుగం క్రీ.శ476 తో ప్రారంబఃమయి క్రీ.శ1500 వరకూ కొనసాగింది. చరిత్రకారులు దీనిని చీకటి యుగంగా వర్ణించారు. ఆర్థిక చింతన కొనసాగింపులో ఈ యుగం ఒక విరామంగా భావించబడింది. కానీ ఆర్థిక చింతన పరిణామ క్రమంలో ఈ యుగానికి ప్రాధాన్యత ఉంది.మధ్య యుగాన్ని రెండు దశాలుగా పరిసీంచవచ్చు. క్రీ.శ.476 నుండి 1200 మొదటి దశ. క్రీ.1200 నుండి 1500 వరకు రెండవదశ. మొదటి దశలో మొదట జర్మన్ తెగల ప్రభావం ఎక్కువగా ఉంటూ వచ్చింది. తరువాత ఆ దశలో సమాజం మీద చర్చి, క్రైస్తవ మత బోధనలు, ఆరిస్టాటిల్ ఆలోచనల ప్రభావం అధికంగా ఉండింది. చర్చి, క్రైస్తవ మతం విశ్వమానవ సౌభ్రాతృత్వం, దాతృత్వం బోధించాయి. బానిసత్వ నిర్మూలన ప్రోత్సహించాయి. ఆర్థిక భావనలు ఎక్కువగా అభివృద్ధి చెందలేదు. ఆర్థిక చింతన కొంత మందకొడిగా నడిచింది. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవబడింది. వర్తకం గర్హించబడింది. ఆర్థిక ప్రక్రియ కూడా నైతిక విలువల ఆధారంగా నియంత్రించబడింది. రెండవదశలో భూస్వామ్య వ్యవస్థ బలపడింది. విజ్ఞాన విషయ వాదం ప్రబలింది. వర్తక, వాణిజ్యాల ప్రాధాన్యత పెరిగింది. వ్యక్తివాదం బలపడింది. శ్రమ పట్ల గౌరవం పెరిగింది. శ్రమ విభజన ఉపయోగకరంగా భావించటం జరిగింది. వర్తకం అబివృద్ధి చెందింది. న్యాయబద్ధతకు ప్రాధాన్యత ఇవ్వబడింది. నిత్యావసర వస్తువుల ధరలు న్యాయబద్ధంగా నియంత్రించబడ్డాయి. న్యాయబద్ధ ధర వస్తువు వాస్తవ విలువ మీద ఆధారపడి ఉంటుందని భావించబడింది. అన్యాయమైన వడ్డీ(యూజరీ) నిషేధించబడింది. మధ్యయుగ ఆర్థిక భావనలు ప్రధానంగా సెయింట్ థామస్ ఆక్వినాస్, నికోలస్ ఒరస్మే రచనల ద్వారా తెలుస్తాయి.

## 2.7 ముఖ్య పదాలు

1. గ్రామ సంఘం (Village Community)
2. భూస్వామ్యవ్యవస్థ ((Feudalism)
3. వ్యక్తి వాదం (Individualism)
4. సేద్యపు బానిసత్వం (Serfdom)
5.. వర్తక సంఘాలు (Merchant Guilds)
6.. ప్రాకృతిక ఆర్థిక వ్యవస్థ (Natural economy)
7. విజ్ఞాన విషయిక వాదం (Scholasticism)
8. న్యాయ ధర సిద్ధాంతం (Doctrine of Justum Pretium )
9. ద్విలోహ విధానం (Bi-metalism)
10. చీకటి యుగం (Dark Age)
11. నాణెముల విలువ తగ్గించుట(Debasement)
12. ప్రజాస్వామ్య వ్యక్తిత్వవాదం (Democratic Individualism)

## 2.8 స్వయం సమీక్ష ప్రశ్నలు

1. మధ్య యుగ లక్షణాలను వివరించుము.
2. మధ్యయుగ భూస్వామ్య వ్యవస్థ గురించి వ్రాయుము.
3. విజ్ఞాన విషయిక వాదమును వివరించుము.
4. సెయింట్ థామస్ ఆక్వినాస్ ఆర్థిక భావనలను విశ్లేషించుము.
5. నికోలాస్ ఒరేస్మే ద్రవ్య సిద్ధాంతాన్ని చర్చించుము.
6. ఆర్థిక చింతనలో మధ్యయుగ ప్రాధాన్యతను సమర్ధింపుము.

## 2.9 చదువవలసిన పుస్తకాలు

1. Alexander Grey : The Development of Economic Doctrines
2. Eric Roll : A History of Economic Thought
3. L.H. Haney : The Development of Economic Doctrines
4. Robert Lekachmen : A History of Economic Ideas
5. S.K. Srivatsava : History of Economic Thought

6. T.N.Hajela : History of Economic Thought
7. V. Lokanathan : A History of Economic Thought
8. M.L.Jinghan, M.Girija,L.Sasikala: History of Economic Thought

# పాఠం - 3
# వాణిజ్య వాదం

## పాఠ్య నిర్మాణ క్రమం

3.0 లక్ష్యాలు
3.1 ఉపోద్ఘాతం
3.2 వాణిజ్యవాదం కాలం
3.3 వాణిజ్యవాదం ఆవిర్భావానికి దోహదపడిన పరిస్థితులు
3.4 వాణిజ్యవాదం మౌలిక భావనలు
3.5. వాణిజ్యవాదం తత్వం
3.6. ప్రముఖ వాణిజ్యవాదులు, వారి భావనలు
3.7 వాణిజ్యవాదం – విమర్శలు
3.8 వాణిజ్యవాదం పతనం
3.9 వాణిజ్యవాదం పునరుద్ధరణ
3.10 సారాంశం
3.11 ముఖ్య పదాలు
3.12 స్వయం సమీక్ష ప్రశ్నలు
3.13 చదువ వలసిన పుస్తకాలు

## 3.0 లక్ష్యాలు

ఈ పాఠం చదివిన తరువాత మీరు కింది అంశాలు తెలుసుకోగలరు

1. వాణిజ్యవాదము ఆవిర్భవించిన కాలము, అందుకు దోహదపడిన అంశాల వివరణ
2. వాణిజ్యవాదం ముఖ్య భావనల వివరణ
3. వాణిజ్యవాద తత్వం విశ్లేషణ
4. వాణిజ్యవాదం గురించి విమర్శనాత్మక పరిశీలన

## 3.1 ఉపోద్ఘాతం

16 వ శతాబ్దం చివరి నుంచి 18 వ శతాబ్దం మధ్యకాలం వరకు ఇంగ్లండు, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్ లోనూ ఐరోపాలోని కొన్ని ఇతర ప్రాంతాలలోను ఆధిక్యత కలిగి ప్రచారంలో ఉన్న ఆర్థిక భావనలను, విధానాలను వాణిజ్య వాదం అనవచ్చు. వాణిజ్యవాదులు ఒకే ఖచ్చితమయిన సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ప్రచారం చేసిన ఒక సంఘటిత ఆర్థిక వేత్తల బృందం కాదు. వాణిజ్యవాదం ఓ క్రమబద్ధమైన, నిర్దిష్టమైన, శాస్త్రీయమైన సిద్ధాంతం కాదు. అది ఆ కాలంలో ఉమ్మడిగా ప్రచారంలో ఉన్న అనేక సైద్ధాంతిక ప్రవృత్తుల మిశ్రమం. రాజ్యం యొక్క శక్తినీ, సంపదను పెంచే సాధనంగా విదేశీ వ్యాపారానికి ఇవ్వబడిన ప్రాధాన్యతను వాణిజ్యవాదం సారాంశంగా పేర్కొనవచ్చు. ఆ విధమైన ఆర్థిక వ్యవస్థను ఆడమ్ స్మిత్ వాణిజ్యవాద వ్యవస్థ అన్నాడు. ఆ విధంగా వాణిజ్యవాదం అనే పదం ప్రచారంలోకి వచ్చింది. దీనిని ఇంగ్లాండులో బులియనిజం అన్నారు. బులియన్ అంటే బంగారం, వెండి. దేశ సంపద దేశంలో ఉన్న బంగారం, వెండి పరిమాణంపై ఆధారపడి ఉంటుందని మొదటి తరం వాణిజ్యవాదులు భావించారు. అందువల్ల వాణిజ్యవాదాన్ని ఇంగ్లాండులో బులియనిజం అని పిలిచారు. ఫ్రాన్సులో వాణిజ్యవాదం అభివృద్ధి చెందటానికి ఆ దేశ ఆర్థికమంత్రి కాల్బర్ట్ ప్రధాన కారకుడు. అందువల్ల ఆ దేశంలో వాణిజ్యవాదాన్ని ఆయన పేరుతో కాల్బర్టిజమ్ అని పిలిచారు. జర్మనీ, ఆస్ట్రియాలో దీనిని కామెరిలిజం అంటారు. మధ్యయుగంలో “కామెరా” అంటే ప్రభుత్వ రాబడిని దాచి ఉంచే స్థలం అని అర్థం.

కోల్ అభిప్రాయం ప్రకారం, “ ఆర్థిక క్షేత్రంలో పనిచేస్తూ జాతీయ రాజ్యం తన శక్తిని, సంపదను, సౌభాగ్యాన్ని పెంచుకోవటం కోసం ఆనాటి పరిస్థితులలో ఉత్పన్నమైన సిద్ధాంతాలు, విధానాలు, అలవాట్లను వాణిజ్యవాదంగా పిలవవచ్చు”. “మధ్యయుగపు ఆలోచనలు, అలవాట్లను వ్యతిరేకించే యుద్ధంగా” వాణిజ్యవాదాన్ని లకాచ్ మన్ వర్ణించాడు. ఎడ్మండ్ విట్టేకర్ దృష్టిలో “వాణిజ్యవాదం రాజకీయ జాతీయవాదం ప్రతిరూపం”

అసలైన వాణిజ్యవాదం 17 వ శతాబ్దంవరకూ మొదలు కాలేదని కన్నన్ అభిప్రాయం. పారిశ్రామిక విప్లవం వల్ల ఏర్పడిన పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం చేత అది ప్రభావితం అయింది. విదేశ వ్యాపారాన్ని ప్రోత్సహించింది. అయితే వాణిజ్యవాదం 15 వ శతాబ్దం ఆరంభంలోనే మొదలయిందని అలెగ్జాండర్ గ్రే భావించాడు. ఏది ఏమైనా మూడు దశాబ్దాలకాలంలో రాజకీయంగా విచ్ఛిన్నమవుతున్న ఐరోపాను సమైక్యపరచటానికి వాణిజ్యవాదం ఉపయోగపడింది.

ఆడం స్మిత్ తన "జాతుల సంపద" గ్రంధంలో వాణిజ్యవాదాన్ని తీవ్రంగా విమర్శించాడు.

### 3.3 వాణిజ్యవాదం అవతరించటానికి దోహదపడిన పరిస్థితులు

సమకాలీన ఐరోపా ఖండంలో చోటు చేసుకుంటున్న అనేక మార్పులనుండి వాణిజ్యవాదం పుట్టుకొచ్చింది. ఈ మార్పులు దాదాపు అన్ని రంగాలలో విస్తరించివున్నాయి.

### 1) ఆర్ధిక మార్పులు

స్థానిక స్వయం పోషకత్వానికి, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత, చిన్న తరహా తయారీ, వినిమయ ఆర్ధిక వ్యవస్థ లేకపోవటం, భూస్వాములు వ్యవసాయ శ్రామికులను దోపిడీ చేయటం మధ్యయుగం నాటి పరిస్థితులు. . 15 వ శతాబ్దం ముగిసేనాటికి, ఐరోపా సమాజపు ఆర్ధికవ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. అప్పటివరకూ స్థానిక స్వయంసంవృద్ధి, పరిమిత వినిమయం ప్రధాన లక్షణాలుగా ఉన్న దేశీయ ఆర్ధిక వ్యవస్థలో వినిమయం స్థానం, ప్రాధాన్యత పెరిగాయి. వ్యవసాయ ప్రాధాన్యత తగ్గి తయారీ వ్యవస్థ ప్రాధాన్యత పెరగటం ఆరంభించింది. దేశీయ వ్యాపారమే కాకుండా విదేశ వ్యాపారం కూడా విస్తరించడం మొదలయింది. ద్రవ్యం వాడకం అనూహ్యంగా పెరిగింది. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు ప్రవేశపెట్టటం వల్ల భూస్వామ్య వ్యవస్థ బలహీనపడింది. దానివల్ల భూస్వామ్య ప్రభువుల వ్యక్తిగత ఆర్ధికస్థితి దెబ్బతింటూ వచ్చింది. వారి ఆదాయం తగ్గటంతో వారు కూడా వ్యాపారం, తయారీ రంగాలవైపు వారు తమ దృష్టి మళ్లించారు. వర్తకం ప్రాధాన్యత పెరిగి స్థానిక గుత్తాధిపత్యం, వర్తక సంఘాల పెత్తనం క్షీణించాయి. తయారీ రంగం ప్రాధాన్యత పెరగటంతో శ్రామిక వర్గం అవతరించింది. శ్రామిక సమస్యలు ముందుకు వచ్చాయి. తయారీ రంగంలో పోటీ పెరిగింది. ప్రత్యేకీకరణ మొదలయింది. వినిమయం, వర్తకం పెరగటంతో ద్రవ్యం అవసరం పెరిగింది. అమెరికా కనుక్కోవటం, అక్కడ బంగారం, వెండి అధికంగా లభించటంతో ద్రవ్యంగా బంగారం, వెండి చెలామణీ మరింత పెరిగింది. ద్రవ్య సప్లయి పెరిగి ధరలు పెరిగాయి. ప్ర్రభుత్వాలకు, శ్రామిక వర్గాలకు కష్టమయింది. ప్రభుత్వ వ్యయం పెరిగి ఆదాయం సరిపోని పరిస్థితులు ఏర్పడ్డాయి. తయారీ రంగం, వ్యాపారం విస్తరించటం వల్ల ప్రభుత్వం వాటిపై పన్నులు విధించి ఆదాయం పెంచుకోవటానికి అవకాశం ఏర్పడింది. బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఏర్పాటు చేయబడింది. ద్రవ్య సప్లయి, వర్తకం పెరగటంతో చౌక రవాణా సౌకర్యం పెరిగింది. వ్యవసాయ పద్ధతులు మెరుగు పడ్డాయి. జనాభా పెరిగింది. ఈ ఆర్ధిక పరిస్థితులన్నీ వాణిజ్యవాదం ఆవిర్భావం, పెరుగుదలకు అనుకూలించాయి.

### 2) రాజకీయ మార్పులు

మధ్యయుగ కాలంలో గ్రామీణ ప్రాంతాలు భూస్వాములచేత పాలించబడేవి. భూస్వాములు వారిలో వారు ఘర్షణ పడుతూ ఉండేవారు. పట్టణాలు వర్తక సంఘాలు, పురపాలక సంఘాలచేత పాలించబడేవి. అవి నగరాల మధ్య వర్తకంపై అనేక ఆంక్షలు విధించేవి. రాజు తన విలాసవంతమైన జీవితంకోసం పన్నులు వసూలు చేసుకునే పెద్ద భూస్వామి వలె ఉండేవాడు. సమాజంలో పోట్లాడుకునే వర్గాలను నియంత్రించటానికి అతనికి రాజకీయ అధికారాలేవే ఉండేవి కావు.

వాణిజ్యవాదానికి అనుకూలించిన రాజకీయ పరిస్థితులలో భూస్వామ్యవిధానం స్థానంలో జాతీయ వాదం ప్రవేశించటం ప్రధానమైనది. జాతీయవాదం స్థానంలో సంపూర్ణ ఏకచ్ఛత్రాధిపత్యం వచ్చింది. ప్రభుత్వ వ్యవస్థ కేంద్రీకృతమైన జాతీయ రాజ్య భావన బలపడింది. వరినామంగా రెండు ప్రధాన సమస్యలు ఉత్పన్నమయ్యాయి. స్థానిక ఆర్ధికవ్యలకు, కేంద్ర ఆర్ధికవ్యవస్థకు మధ్య ఘర్షణ ఏర్పడింది. ఇది సంపూర్ణ ఏకచ్ఛత్రాధిపత్యానికి, సార్వభౌమాధికారం గల కేంద్రప్రభుత్వ రాజ్య వ్యవస్థకు దారితీసింది. రాజకీయ ఐక్యతకు ఆర్ధిక ఐక్యత అవసరమని గుర్తించబడింది. అప్పటికి అమలులో ఉన్న ప్రభువులు (nobles) , వర్తక సంఘాలు (guilds), పురపాలక సంఘాల వ్యవస్థల మధ్య అయోమయం, ఘర్షణ తొలగించటానికి నిరంకుశత్వం ఒక్కటే సరైన పరిష్కారం అని భావించబడింది. మరో వైపు భూస్వామ్య వవస్థ అంతరించటం, శ్రామిక వర్గం అవతరించటంతో రాజకీయ క్షేత్రంలో సహజంగానే వర్తకుల ప్రాధాన్యత పెరిగింది. ఏక చత్రాధిపతి శక్తిమంతుడైన సర్వాధికారి కావాలంటే ద్రవ్యం, సంపద ఎక్కువగా సమకూర్చుకోవాలని అందుకు వర్తకం, వాణిజ్య సంస్థలు బలపడాలని భావించబడింది. దేశీయంగా కూడా వర్తకుడు సంపదకు ముఖ్యమైన మూలం.

దేశం వెలుపల కూడా ప్రభవిస్తున్న ఇతర రాజ్యాలతో పోటీ సమస్య ఏర్పడింది. బలమైన జాతీయవాద భావన అందుకు ఒక కారణం. సంపదలోనే శక్తి, అధికారం ఉన్నాయనే భావన మరొక ముఖ్యమైన కారణం. బంగారం, వెండి అధికంగా సంపాదించటానికి రాజులు విదేశాలతో వర్తకం విస్తరింపజేశారు. అంతర్జాతీయ సంబంధాలు ఏర్పరచుకోవటంతో పాటు, బలమైన నౌకా దళాలు, నావికా చట్టాలద్వారా అంతర్జాతీయంగా ఆధిపత్యం సంపాదించటానికి పోటీ పెరిగింది. ఈ దిశలో ఉపయోగించుకున్న ప్రధాన సాధనాలు కస్టమ్స్ చాటాలు, నావికా చట్టాలు. సైనిక స్థావరాలు నిర్వహించటానికి రాజుకు ద్రవ్యం కావాలి అది సంపాదించటం వర్తక శేషం మిగులు ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. అందువల్లే ఆ కాలపు ముఖ్య చింతనాపరులంతా వర్ధకానికి ప్రాధాన్యతనిచ్చారు. రాజకీయ చింతనలో వచ్చిన ఈ మార్పువల్ల 17 వ శతాబ్దం ద్వితీయార్ధంలో ఇంగ్లాండు, పోర్చుగల్లు మధ్య విరోధం ఏర్పడింది. రాజకీయంగా, ప్రభుత్వ స్వభావం విషయంలో మాత్రమే కాకుండా, అంతర్జాతీయ సంబంధాల విషయంలో కూడా ఐరోపా ఒక సంక్షోభంలో చిక్కుకుంది. ఆ కాలపు వాణిజ్యవాదులరచనలకు ఈ పరిస్థితులే కారణం.

ఆర్థిక, రాజకీయ కారణాలు వాణిజ్యవాదం ఆవిర్భవించటానికి తక్షణ కారణాలు. అయితే రాజకీయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందటానికి మరికొన్ని సుదూర కారణాలు కూడా ఉన్నాయి. అవి మతపరమైనవి ( సంస్కరణ), సాంస్కృతికమైనవి ( పునరుజ్జీవనం) మరియు శాస్త్రీయమైనవి ( నవ కల్పనలు, ఆవిష్కరణలు)

### 3) మతపరమైన మార్పులు

1517లో జర్మనీలో సంస్కరణ ఉద్యమం(Reformation movement) మొదలయింది. దీనిని ప్రాటెస్టెంట్ ఉద్యమం అని కూడా అంటారు. అంతకు పూర్వం బోధించబడిన ఆధ్యాత్మిక ఆదర్శాలు ద్రవ్యంపట్ల, ఇతర భౌతిక వస్తువులపట్ల నిర్లిప్తవైఖరిని ప్రోత్సహించాయి. సంస్కరణోద్యమం రోమన్ కాథలిక్ చర్చి ఆధిపత్యాన్ని, అంతర్జాతీయ మత, రాజకీయ విషయాల్లో పోప్ అధికారాన్ని ఇది ప్రశ్నించింది.. క్రైస్తవ మతానికి జాతీయాతా దృక్పథాన్ని సమకూర్చింది. మతం యొక్క హేతుబద్ధమైన భావనను అభివృద్ధి చేసింది మానవ జీవితంలో ద్రవ్యం, ఆర్థిక ప్రయత్నాలు, పొదుపు ప్రాధాన్యతను ఎత్తిచూపింది. మనిషి భౌతిక విషయాలకు దూరంగా ఉండాలన్న కాథలిక్ చర్చి బోధనలకు ఇది విరుద్ధం. ప్రాటెస్టెంటు వాదం వ్యక్తి వాదం, వ్యక్తిగత స్వేచ్ఛ, బాధ్యతలను బోధించింది. ఈ భావనలు ఆస్తి హక్కును, ఒప్పంద హక్కుల అభివృద్ధికి తోడ్పడ్డాయి. వాణిజ్యం అఃభివృద్ధి చెందటానికి , వినిమయ ఆర్థిక వ్యవస్థ ఉద్భవించటానికి ఆ హక్కులు మౌలికంగా అవసరం.

ప్రాటెస్టెంట్లు కూడా బలమైన ప్రభుత్వాన్ని కోరుకున్నారు. ఐరోపాలో రాజు, వర్తకుడు ప్రాటెస్టెంట్ విధానాన్ని స్వీకరించారు. రోమన్ కాథలిక్ చర్చితో సంబంధాలను తెంచివేసుకున్నారు. ఇంగ్లాండులో హెన్రీ VIII రాజు ఇంగ్లాండు చర్చిని నెలకొల్పాడు. రాజకీయాలపై చర్చి ఆధిపత్యం తొలగించబడింది. మధ్యయుగంలో భూస్వామ్య వ్యవస్థ ఉంది. చర్చి అధీనంలో చాలా ఎక్కువ భూమి ఉండేది. భూస్వామ్య ప్రభువులు యుద్ధ సమయాల్లో రాజుకు అండగానిలిచి పోరాడేవారు. వారి నుండి రాజు రాబడి పొందేవాడు. అయితే మారిన పరిస్థితులలో రాజు వర్తకం మీద విధించే పన్నుల ద్వారా రాబడి పొందటం ప్రారంభించాడు. కిరాయి సైన్యాన్ని ఏర్పాటుచేసుకున్నాడు. దేశీయ ఆర్థిక వ్యవస్థకంటే విదేశీవ్యాపారం ద్వారా రాజుకు ఎక్కువ సంపద లభించేది. వర్తక, వాణిజ్యలనుండి రాబడి నేరుగా రాజుకే దక్కేది. మధ్యతరగతి పెరుగుదలకు రాజు ప్రోత్సాహం లభించింది. వారికి రక్షణ కల్పించేవాడు. వారినుండి పన్నుల రూపంలో రాబడి పొందటమే కాకుండా, భూస్వామ్య ప్రభువులు, చర్చి ఆధిపత్యానికి అడ్డుకట్ట వేయగలిగాడు.

### 4) సాంస్కృతిక మార్పులు

ఇహలోక జీవితంలో కష్టాల గురించి మనిషి దిగులు పడకూడదు, అందుకు పరిహారంగా స్వర్గంలో ఆనందం లభిస్తుంది అని మధ్యయుగంలో మత పెద్దలు, వేదాంతులు బోధించారు. అయితే ఐరోపాలో 14 వ శతాబ్దం నుంచి సంభవించిన సాంస్కృతిక పునరుజ్జీవనం మనిషి ఆలోచనలలో చాలా మార్పు తెచ్చింది. పరలోక జీవితంకంటే ఇహలోక జీవితం చాలా ప్రధానమైనదని నమ్మటం మొదలుపెట్టాడు. పునరుజ్జీవనం ప్రధాన లక్షణం మానవతా వైఖరి. అది ఐహిక ప్రపంచానికి సంబంధించిన భౌతిక తత్వంపై ఆధారపడి ఉంటుంది. పునరుజ్జీవనం ప్రభావంవల్ల, మానవ సంబంధాలలో ద్రవ్యం ప్రముఖ పాత్ర వహించటం ప్రారంభించింది. భౌతికవాదం బలపడింది.

### 5) ఆవిష్కరణలు, నవకల్పనలు

మధ్యయుగం తరువాత శాస్త్ర సాంకేతిక రంగంలో అనేక ఆవిష్కరణలు, నవకల్పనలు జరిగాయి. మారినర్ దిక్సూచి, ముద్రణా యంత్రం అత్యంత ప్రధానమైన ఆవిష్కరణలు. 1492లో కొలంబస్ అమెరికా కనుగొన్నాడు. బంగారు, వెండి గనులు కనుగొనబడ్డాయి. 1498లో భారతదేశానికి ఐరోపానుండి కొత్త సముద్ర మార్గం కనుగొనబడింది. వీటివల్ల అనేక రకాల ముడిపదార్థాలు ఉపయోగంలోకి వచ్చాయి. రవాణా వ్యయం తగ్గింది. దేశాల మధ్య వ్యాపారం పెరిగింది. ముద్రణ యంత్రం కనుగొనడం వల్ల కొత్త ఆలోచనలు, విజ్ఞానం విస్తృతంగా వ్యాప్తిలోకి వచ్చింది. గెలీలియో, కెప్లర్ మధ్యయుగపు చీకటిని, విషాదాన్ని తరిమివేశారు. క్రైస్తవ వేదాంతాన్ని బలహీన పరిచారు.

పైన వివరించిన విధంగా ఆర్థిక, రాజకీయ, మత సాంస్కృతిక, శాస్త్ర సాంకేతిక మార్పులు అనేకం వాణిజ్యవాదం ఆవిర్భావానికి, అభివృద్ధి చెందటానికి ఎంతగానో దోహద పడ్డాయి. వాణిజ్యవాదం మధ్యయుగంపై తిరుగుబాటుగా వృద్ధి చెందింది. జాతీయ రాజ్యాలు నిలదొక్కుకోవటానికి, బలపడటానికి వాణిజ్యవాదాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకున్నాయి. అందుకే స్క్మలర్ వాణిజ్యవాదాన్ని "రాజ్య కల్పన" (State-making)గా అభివర్ణించాడు. "స్థానిక , ప్రాంతీయ ఆర్థిక విధానం బదులు దేశం విధానాన్ని ప్రతిష్ఠాపన చేస్తూ, సమాజం దాని సంస్థాగత నిర్మాణం చేసిన సంపూర్ణ పునర్నిర్మాణం వాణిజ్యవాదం

### 3.4.0 వాణిజ్యవాదం – వివరణ

వాణిజ్యవాదం ఒక శాస్త్రీయమైన సిద్ధాంతం కాదు. ఆచరణలో ఆర్థిక పరమైన కొన్ని చర్యలకు సంబంధించిన భావనల కూర్పు. వాణిజ్యవాదులు ఒక రంగానికి చెందినవారు కారు. వాణిజ్యవాద రచయితలలో రాజనీతిజ్ఞులు, పౌర సేవకులు, వ్యాపార నాయకులు ఉన్నారు. వారి మనసులలో కలిగిన ఆచరణాత్మక భావనల మిశ్రమమే వాణిజ్యవాదం. కొన్ని భావనల విషయంలో వారి మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. అందువల్ల వారిలో ఏ ఒక్కరినీ పూర్తి వాణిజ్యవాదిగా భావించడానికి లేదు. అసలు వాణిజ్యవాదం అనే పదమే తప్పుదారి పట్టించే పదం అని కొంత మంది అభిప్రాయం.

మధ్యయుగంలో రచయితల దృష్టి ప్రధానంగా నైతిక , మతపరమైన అంశాలు, రాజకీయ అంశాలమీద కేంద్రీకృతమై ఉండేది. కానీ, 15, 16 వ శతాబ్దాలకు సంబంధించిన వివిధ రచయితల ఆలోచనలు క్రమంగా రాజకీయ, మతపరమైన ఆంశాలమీద నుంచి ఆర్థిక విషయాలపైకి మారాయి. అయితే వారు తమ ఆలోచనలను ఒక క్రమపద్ధతిలో శాస్త్రీయంగా సిద్ధాంతీకరించే ప్రయత్నం చేయలేదు. అవి అసంఘటితంగా మౌలిక దశలోనే ఉంటూ వచ్చాయి. 17వ శతాబ్దం నాటికి వాణిజ్యవాదం పరిపక్వత చెందినప్పటికీ ఒక క్రమబద్ధమైన ఆర్థిక సిద్ధాంతంగా పరిణామం మాత్రం పరిణామం చెందలేదు. అందువల్ల వాణిజ్యవాదాన్ని కొన్ని ఆర్థిక ఆలోచనల సమూహంగానే భావించాలి

### 3.4.1 వాణిజ్యవాదం లక్షణాలు

వాణిజ్యవాదుల ఆర్థిక భావనలు క్రింది లక్షణాలు కలిగి ఉన్నాయి.

1) వాణిజ్యవాదులు జాతీయ ప్రయోజనానికి మాత్రమే ప్రాధాన్యత నిచ్చారు. వారి అంతిమ లక్ష్యం శక్తివంతమైన రాజ్య
నిర్మాణం.

2) శక్తివంతమైన రాజ్యానికి సంపద మూలం వారు నమ్మారు.

3) బంగారం, వెండి వంటి విలువైన లోహాలను ముఖ్యమైన సంపదగా భావించారు.

4) సంపద పెంచటానికి వారు జాతీయ విధానాలపై ఎక్కువగా దృష్టి పెట్టారు. విదేశ వ్యాపారానికి ప్రాధాన్యతనిచ్చారు.

5) అనుకూల వ్యాపార శేషం ద్వారా సంపద పెంచుకోవచ్చని భావించారు. అందుకోసం ఎగుమతులను ప్రత్యక్షంగా
ప్రోత్సహించాలని, దిగుమతుల నియంత్రించాలని సూచించారు.

6) వారి లక్ష్యం ఎగుమతులను గరిష్ఠీకరించటం, దిగుమతులను కనిష్ఠీకరించటం

పైన సూచించిన విధంగా , వాణిజ్యవాదుల ప్రాథమిక లక్ష్యం తన దేశాన్ని బలోపేతం చేయడమే. వారి దృష్టిలో సంపదే దేశం బలం. ముఖ్యంగా బంగారం, వెండి వంటి విలువైన లోహాల రూపంలో ఉన్న సంపదకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆ రోజుల్లో బంగారం వెండి ద్రవ్యంగా చెలామణీ అయ్యేది. కాబట్టి ద్రవ్యాన్ని సంపదగా భావించారు. బంగారం, వెండిని బుల్లియన్ అంటారు. బులియన్ అత్యంత మన్నిక కలది, చాలా ఉపయోగకరమైనది, సంపదగా సాధారణంగా అందరూ ఆమోదించేది

కాబట్టి బులియన్ కు వ్యాపారవాదులు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. వారు ద్రవ్యాన్ని, బులియన్ నూ సంపదకు చిహ్నంగా భావించారు.

ఒక దేశంలో బంగారం, వెండి గనులు ఉంటే, సహజంగానే ఆదేశం ఆ విలువైన లోహాలను పొందవచ్చు, నిల్వ చేయవచ్చు. ద్రవ్యంగా చెలామణీ చేయవచ్చు. కానీ అన్ని దేశాలలోనూ అటువంటి గనులు వుండవు. ఆ గనులు లేని దేశాలు తమ సంపద పెంచుకోవాలంటే వాటికి అవకాశం ఉన్న మార్గం విదేశ వ్యాపారం. దిగుమతులకన్నా ఎక్కువగా వస్తువులను ఎగుమతి చేస్తే బంగారం, వెండి ఎక్కువ సంపాదించవచ్చు. అందువల్ల వ్యాపారశేషంలో మిగులు సాధించటానికి వాణిజ్యవాదులు అధిక ప్రాధాన్యతనిచ్చారు. అయితే ఆ లక్ష్యం సాధించాలంటే దిగుమతులను నియంత్రించాలి. ఎగుమతులను ప్రోత్సహించాలి. దేశంలో విదేశీ వస్తువుల వినియోగాన్ని పరిమితం చేయాలి. దేశంలో వస్తువుల ఉత్పత్తి పెంచాలి. ఇదంతా ప్రభుత్వ జోక్యంతోనే సాధ్యం. కాబట్టి ఆర్థిక కార్యకలాపాలపై రాజ్యం అధికారం కలిగి ఉండాలి. అందుకు అవసరమైన చట్టాలు చేయాలి. ఆ విధంగా రాజ్యం సర్వాధికారి కావాలి. అప్పుడే దేశం సౌభాగ్యవంతమవటానికి వీలు కలుగుతుంది. ఇదీ క్లుప్తంగా వాణిజ్యవాద సారాంశం.

అలెగ్జాండర్ గ్రే మాటల్లో చెప్పాలంటే, "దిగుమతులను కనిష్ట స్థాయిలో ఉంచుతూ ఎగుమతులను గరిష్టస్థాయికి పెంచటం సాధారణ వ్యాపారి యొక్క ప్రాథమిక సూత్రం."

వాణిజ్యవాదుల దృష్టిలో వర్తకం అత్యంత ముఖ్యమైన వృత్తి. ప్రాముఖ్యతలో పరిశ్రమ, తయారీ రెండవ స్థానంలో ఉన్నాయి. వ్యవసాయం అతి తక్కువ ప్రాధాన్యత కలది. వ్యవసాయం జనాభాను పోషించగలిగినప్పటికీ, అది దేశంలోకి బంగారం, వెండి రూపంలో ద్రవ్యాన్ని తీసుకురాలేదు. కాబట్టి వర్తకం, పరిశ్రమలకంటే వ్యవసాయానికి తక్కువ ప్రాధాన్యతనిచ్చారు. వాణిజ్యవాదుల క్రమంలో రాజ్యం పాత్ర ముఖ్యమైనది. వాణిజ్యవాదం శాశ్వత ప్రభుత్వ కార్యకలాపాల విధానం. ఆర్థిక జీవనాన్ని ప్రభుత్వం నియంత్రణ చేస్తుంది.

### 3.4.2. వాణిజ్యవాదం – ముఖ్యమైన భావనల వివరణ

వాణిజ్య వాదం ముఖ్యమైన భావనలను కింది విధంగా వివరించవచ్చు.

### 1. జాతీయవాదం

వాణిజ్యవాద భావనలన్నీ జాతీయవాదం అనే కేంద్రబిందువు చుట్టూ ఆవరించి ఉన్నాయి. రాజ్యాన్ని శక్తివంతం చేయటమే వాణిజ్యవాద అంతిమ లక్ష్యం. వ్యక్తి వాదానికి విరుద్ధంగా శక్తివంతమైన రాజ్యం, దేశ సంపద అనే భావనలకు ప్రాధాన్యత ఇవ్వబడింది. రాజకీయ ఐక్యత సాధించటానికి ఆర్థిక ఐక్యత అవసరం అని భావించబడింది. ప్రతి అంశమూ రాజు నియంత్రణ కిందికి తేవటం జరిగింది. వాణిజ్యవాదం అభివృద్ధిచెందుతున్న తొలిదశలో ఇంగ్లాండులో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటమే ఇందుకు ఒక నిదర్శనంగా ఇ. లిప్సన్ పేర్కొన్నాడు.

రాజకీయంగా యుద్ధాలలో విజయం సాధించటం, ఆర్థికపరంగా వర్తక వాణిజ్యాలను విస్తరించటం జాతీయ రాజ్యం లక్ష్యాలు. ఈ లక్ష్యాలు సాధించాలంటే శక్తివంతమైన నావికాదళం ఉండాలి. వాణిజ్యం విస్తరించాలంటే ఎగుమతులను గరిష్టం చేసుకుంటూ, దిగుమతులను కనిష్టం చేసుకోవాలి. ఇందుకోసం ప్రభుత్వాలు దిగుమతి సుంకాలు విధించేవి. ఎగుమతులను ప్రోత్సహించటానికి పన్నులో రాయితీలు ఇచ్చేవి. ధన సహాయం కూడా చేసేవి. ఉత్పత్తిని ప్రోత్సహించేవి. ఉత్పత్తి వ్యయం తగ్గించి ధరలు తగ్గించాలి. ఉత్పత్తి వ్యయం తగ్గించాలంటే వేతనాలు తగ్గించాలి. ఆహారం చౌకగా అందించాలి. యుద్ధాలు చేయటం ద్వారా రాజ్యాన్ని బలోపేతం చేయటం, నూతన దేశాల దోపిడీ ద్వారా సంపద పెంచుకోవటం వాణిజ్యవాదుల వ్యూహాలు

### 2) ద్రవ్యం, విలువైన లోహాలు

దేశం శక్తివంతంగా ఉండాలంటే ముఖ్యంగా కావలసింది ద్రవ్యం అని వాణిజ్యవాదుల భావన. ద్రవ్యం ప్రాముఖ్యతను వాణిజ్యావాదులు గుర్తించినంతగా మరెవరూ గుర్తించలేదు. ద్రవ్యం విలువైన లోహాల రూపంలో ఉంటుందని అన్నారు. బంగారం, వెండి వంటి లోహాల నిల్వలే ప్రధానమైన సంపద అని దాదాపు అందరు వాణిజ్య వాదులూ భావించారు. “బంగారం ఒక అద్భుతమైన వస్తువు. అది కలిగిఉన్నవాడు తన కోరికలన్నిటికీ యజమాని. బంగారంతో ఆత్మలను స్వర్గానికి తీసుకొని వెళ్లవచ్చు” అని కొలంబస్ అన్నాడు. “ప్రజలకూ, రాజుకూ కూడా బంగారం ముఖ్యమైనదే. దేశం నిండా బంగారం, వెండి పుష్కలంగా ఉండాలి” అని సెర్రా అన్నాడు. “ వర్తకం యొక్క గొప్ప, అంతిమ లక్ష్యం అధిక సంపద కాదు, ప్రత్యేకంగా బంగారం, వెండి, రత్నాలు...అవి నశించవు, ఇతర వస్తువులవలే మార్చటం

వీలు కాదు, ఎప్పటికీ సంపదగానే ఉంటాయి…" అని విలియం పెట్టీ అన్నాడు. సర్ థామస్ మన్ అభిప్రాయం ప్రకారం సొంతంగా బంగారం, వెండి గనులు లేని దేశాలు దిగుమతులకు మించి ఎగుమతులు చేసి బంగారం, వెండి సంపాందించి సంపన్నం కావాలి. అన్నాడు. ఈ విధంగా వాణిజ్యవాదులు బంగారం, వెండికి అధిక ప్రాధాన్యత ఇవ్వటానికి కారణాలను కింది విధంగా చెప్పవచ్చు

1) వినిమయ వ్యవస్థ విస్తరిస్తున్నది. ఆ నేపధ్యంలో దేశ, విదేశాలలో లావాదేవీల చెల్లింపులకు ద్రవ్యం అవసరం.

అందువల్ల ద్రవ్యం వాడకం పెరిగింది. ద్రవ్యంగా ఆ రోజుల్లో విశ్వవ్యాప్తంగా అంగీకరించబడినవి బంగారం, వెండి లోహాలే.

2) నిరంకుశ రాజరికాలు ఏర్పడ్డాక పన్నులు ప్రభుత్వ ప్రధాన రాబడి వనరుగా గుర్తించబడ్డాయి. పన్నువిధింపు కోసం

విలువ కొలమానంగా ద్రవ్యం వాడకం అవసరం అయింది. ఆవిధంగా రాజకీయ పరిపాలనలో ద్రవ్యం ఒక

ముఖ్య భాగమయింది.

3) ఆర్థికవ్యవస్థలలో వినిమయ మాధ్యంగా ద్రవ్యం పాత్ర పెరిగాక, భూస్వాముల సైన్యం మీద ఆధారపడకుండా రాజులు

చెల్లించి సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవటం ప్రారంభించారు. అందుకు రాజుకు ద్రవ్యం కావాలి. అంతకు

పూర్వం యుద్ధకాలంలో భూస్వాముల సేవకులు సైనికులుగా పనిచేసేవారు. రాజుకు స్వంత సైనిక వ్యవస్థ ఉండేది

కాదు.

4) తుపాకి మందు కనిపెట్టిన తర్వాత యుద్ధ స్వభావం మారింది. యుద్ధకాలం, వ్యయం పెరిగాయి. రాజదర్బారు

అట్టహాసం పెరిగి, ఖర్చులు పెరిగాయి. ధరల పెరుగుదల వల్ల కూడా ప్రభుత్వ ఖర్చులు పెరిగాయి. ఆ విధంగా

రాజుకు ద్రవ్యం అవసరం పెరిగింది. రాజ్యాధికారం ద్రవ్యంతో ముడిపడింది.

5) 16 వ శతాబ్దంలో ద్రవ్యం మదుపు పెట్టటానికి వాటాలు, సెక్యూరిటీల వంటి ద్రవ్య సాధనాలు లేవు. పెట్టుబడికి

అవకాశాలు లేవు. అందువల్ల సంపదను బంగారు వెండి రూపంలోనే నిల్వ చేసుకునేవారు.

ఆ విధంగా వాణిజ్యవాదులకు ద్రవ్యం ప్రాముఖ్యత పెరిగింది. సాధారణ వాణిజ్యవాదులు ద్రవ్యాన్ని మూలధనంగా భావించేవారు. రాజ్యాధికారానికి, దేశ సౌభాగ్యానికి సంపద మూలం అయింది. ద్రవ్యం సంపదగా భావించబడింది. అర్థిక వ్యవస్థలో ద్రవ్యం యొక విశిష్ట పాత్ర గుర్తించబడింది. ఆలోచనల పరంగా తమ కాలానికంటే వాణిజ్యవాదులు ముందున్నారని కీన్స్ అన్నాడు. వారు ధరల స్థాయి, ఉద్యోగితలపైన ద్రవ్యరాశి ప్రభావాన్ని అధ్యయనం చేశారు. వారిలో కొంతమంది వాణిజ్యవాదులు ద్రవ్యాన్ని దాచిపెట్టటాన్ని నిరసించారు, ద్రవ్యాన్ని స్వేచ్ఛగా ఖర్చుచేయాలని కోరారు. అయితే ద్రవ్యాన్ని దేశీయ వస్తువులు కొనటానికి ఉపయోగించాలని, విదేశీ వస్తువులమీద కాదని వారు సూచించారు. వారిలో చాలా కొద్దిమందికి పొదుపు, పెట్టుబడి, ఉద్యోగిత, జాతీయాదాయం మధ్య సంబంధం కూడా అర్థమయింది.

### 3) వ్యాపార శేషం

బంగారం, వెండి సంపాదించటానికి మార్గం విదేశ వ్యాపారం ఒక్కటే అని వాణిజ్యవాదులు భావించారు. బంగారం, వెండి గనులు లేని దేశాలు వర్తకం ద్వారా బంగారం వెండి సంపాదించి సంపన్నం కావచ్చని థామస్ మన్ అన్నాడు. దేశ సంపదను, ఐశ్వర్య నిధిని పెంచే సాధనం విదేశ వ్యాపారం. దానిని ప్రోత్సహించాలి. వర్తకం, రాజు ఆదాయం, గౌరవం కూడా విదేశ వ్యాపారం మీదనే ఆధారపడి ఉంటాయి అని వాణిజ్యవాదుల అభిప్రాయం.

అనుకూల వ్యాపార శేషం సిద్ధాంతం విషయంలో మాత్రం వాణిజ్యవాదులందరి మధ్య ఏకాభిప్రాయం లేదు. కొంతమంది మార్జిన్- శేషం సిద్ధాంతం ప్రతిపాదించారు. వారి ఉద్దేశం ప్రకారం ప్రతి వ్యాపార లావాదేవీ రాజ్యానికి ప్రయోజనం కలిగించేదిగా ఉండాలి. వ్యాపారశేషం అంటే ప్రతి దేశానికి సంబంధించి వ్యాపార శేషమా లేదా అన్నిదేశాలు కలిపి మొత్తం వ్యాపార శేషమా అనే విషయంలో వాణిజ్యవాదులందకీ స్పష్టత లేదు. థామస్ మన్ ఒక్కడికే ఆ విషయంలో స్పష్టత వుంది. అనుకూల

వ్యాపార శేషం సాధించాలనే ఆలోచన కొన్ని ఇతర భావనలకు దారి తీసింది. ఉదా. ఎగుమతుల విలువ వీలైనంత ఎక్కువ ఉండాలి. దిగుమతుల కన్నా ఎగుమతులు ఎక్కువగా వుంటే వ్యాపారశేషంలో మిగులు ఉంది అంటారు. ఆ వ్యాపార శేషాన్ని అనుకూల వ్యాపార శేషం అంటారు. వాణిజ్యవాదులు అనుకూల వ్యాపారశేషం సాధించాలని వాదించారు. అప్పుడు మాత్రమే బంగారం, వెండి దేశంలోకి ఎక్కువగా వస్తుందని అన్నారు. దేశ సంపద పెంచుకోవటానికి ఏదే మార్గం అని సూచించారు. అధిక వస్తువులను ఎగుమతి చేయటమే కాదు, అధిక విలువగల వస్తువులను ఎగుమతి చేయాలని కొందరు సూచించారు. ముడిపదార్థాల ఎగుమతి నిషేధించాలని, విలాస వస్తువుల దిగుమతి కనిష్ఠ స్థాయిలో ఉండాలని కొందరు సూచించారు. వ్యాపార శేషంలో అదృశ్యాంశాలైన రవాణా ఛార్జీలు, బీమా చెల్లింపులు, దౌత్యపరమైన, సైనిక పరమైన వ్యయాలు మొదలైన వాటి ప్రాధాన్యత గుర్తించారు. నౌకా రవాణా ఎక్కువగా ఉపయోగించే వర్తకం ప్రోత్సహించాలని చైల్డ్ సూచించాడు. ఆయన అభిప్రాయంలో కొన్ని సందర్భాలలో, వస్తువు విలువ కన్నా రవాణా ఛార్జీలు అధికంగా ఉంటాయని, అటువంటి ఎగుమతులు ఎక్కువ లాభదాయకమని అన్నాడు. థామస్ మన్ కూడా అదే అభిప్రాయం వెలిబుచ్చాడు.

వ్యాపారశేషంలో మిగులు సాధించటానికి వివక్షత (discrimination), నియంత్రణ (regulation), రక్షణ (protection) అనే మూడు సూత్రాలు పాటించాలని వాణిజ్యవాదులు సూచించారు. దిగుమతుల పరంగా దేశాల మధ్య వివక్షత చూపించబడింది. శ్రమ ఎక్కువగా ఉపయోగించి ఉత్పత్తిచేసిన వస్తువులను అధికంగా ఎగుమతి చేయాలని, దేశీయంగా ఉత్పత్తి చేయలేని వస్తువులను, ఎంతో అవసరమైన వస్తువులను మాత్రమే దిగుమతి చేసుకోవాలని, ముడిపదార్థాల ఎగుమతులను పరిమితం చేయాలని నిబంధనలు విధించటం ద్వారా, వాణిజ్యాన్ని నియంత్రించారు, దేశీయ పరిశ్రమలకు రక్షణ కల్పించారు. వ్యాపార శేషంలో అదృశ్యాంశాల ప్రాధాన్యతను గుర్తించారు. నౌకారవాణా సేవలు ఎక్కువగా ఉపయోగించే వ్యాపారాలను ప్రోత్సహించాలి అని చైల్డ్ అన్నాడు. నౌకా రవాణా సేవలు బాగుంటే వ్యాపారశేషం అనుకూలంగా ఉన్నట్లే అని కూడా అన్నాడు. "వస్తువులను ఎగుమతి చేయగా లభించే లాభంతో పాటుగా, వాటి రవాణా చార్జీల నుంచి లభించే ఆదాయం వస్తువుల విలువకన్న ఎక్కువగా ఉంటుందని అటువంటి చార్జీలు కూడా దేశానికి లాభమే" అన్నాడు. విదేశీ మారకపు రేటును గురించిగూడా ప్రస్తావించాడు. వ్యాపార శేషం దానిమీద కూడా ఆధారపడి ఉంటుందని చెప్పాడు.

### 4) పారిశ్రామిక, వ్యాపార నిబంధనలు

వాణిజ్యవాదుల ఆలోచనలు, విధానాలను అమలు జరపటానికి ప్రభుత్వాలు కింది విధంగా కొన్ని పారిశ్రామిక, వ్యాపార నిబంధనలను ఆమోదించి, అమలు చేయటం జరిగింది.

ఏ) విదేశస్థులకు పౌరసత్వం : దేశంలో వస్తు ఉత్పత్తిని పెంచటానికి శ్రామికులు అధికంగా కావాలి. అందుకోసం విదేశీయుల వలస కూడా ఆహ్వానించ బడింది. వలసదారులకు పౌరసత్వ హక్కులు కల్పించబడ్డాయి. పరమత సహనం పెంపొందించబడింది. శ్రామికుల నియామకం విషయంలో స్వేచ్ఛ ఇవ్వబడింది.

బి) నావిగేషన్ చట్టాలు, ఇతర చట్టాలు: నావిగేషన్ చట్టాలు, ఋణ సంబంధ బిల్లుల బదిలీకి సంబంధించిన చట్టాలు చేయబడ్డాయి. దేశీయ పరిశ్రమలకు సంబంధించి కొన్నిరక్షణ చాటళ్ళు చేయబడ్డాయి. ఇవన్నీ ఉత్పత్తిని పెంచటానికి వీలు కల్పించాయి. సెలవులను తగ్గించే అవకాశం కూడా ఇవ్వబడింది.

సి) ప్రత్యేక కోర్టులు, రక్షణ వ్యవస్థ: వర్తకం సులభ తరం చేయటమే కాకుండా అవసరం అన్న ఆలోచన కూడా కలుగచేయటం ద్వారా దేశం సమర్థత పెంచవచ్చని భావించబడింది. వ్యాపారసంబంధ ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయబడ్డాయి. నౌకా రవాణాకు రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయబడింది. వడ్డీ తగ్గించబడింది.

డి)

### 4 ) జనాభా

వాణిజ్య వాదులు అధిక జనాభాను, వేగంగా పెరుగుతున్న జనాభాను సమర్థించారు. అధిక జనాభా నుండి సైనికుల సంఖ్యను పెంచవచ్చు. సైనిక బలం పెరుగుతుంది. శ్రామికుల సంఖ్యను పెంచవచ్చు. దేశం ఉత్పాదక సామర్థ్యం పెరుగుతుంది. శ్రామిక శక్తి పుష్కలంగా ఉంటే ఉత్పత్తి పెంచవచ్చని, వేతనాలు తగ్గించి ఉత్పత్తి వ్యయం తగ్గించవచ్చనీ, ధరలు తగ్గుతాయనీ, తక్కువ ధరలతో అంతర్జాతీయ వాణిజ్యంలో ఇతర దేశాలతో పోటీపడటానికి వీలవుతుందని వారు భావించారు. జనాభాను పెంచటానికి వాణిజ్యవాదులు కొన్ని సూచనలు చేశారు: ఏ) మరణ రేటును తగ్గించటానికి

చర్యలు తీసుకోవాలి బి) వివాహ వయసు తగ్గించటానికి చర్యలు తీసుకోవాలి. సి) విదేశీయుల వలసను అనుమతించాలి. సి) ప్రజలు ఇతర దేశాలకు వలస పోకుండా కట్టడి చేయాలి.

దేవెనాంట్ అభిప్రాయం ప్రకారం దేశం యొక్క నిజమైన బలం జనాభాయే. చైల్డ్ అభిప్రాయం ప్రకారం, అధిక జనాభా, జనాభా పెరుగుదలలను ప్రోత్సహించే చట్టాలు దేశాన్ని సంపన్నవంతం చేస్తాయి. ఫోత్రే అయితే విదేశీయులకు దేశంలోకి వలస రావటానికి స్వేచ్ఛ ఉండాలని, వలసదారులకు సమాన హక్కులు ఇవ్వాలని వాదించాడు. వలసదారులు సంపద తెస్తారనీ, దేశాన్ని సంపన్నం చేస్తారని ఆయన భావన.

### 5) ఉత్పత్తి కారకాలు

ఉత్పత్తి కారకాలలో "శ్రమ" కు వాణిజ్యవాదులు అత్యధిక ప్రాముఖ్యతనిచ్చారు. తర్వాత భూమికి ఆ తర్వాత మూలధనానికి ప్రాధాన్యతనిచ్చారు. విలియం పెట్టీ శ్రమను తండ్రిగా, భూమిని తల్లిగా అభివర్ణించాడు. ఈ రెండూ లేకుండా సంపదను గరిష్ఠం చేసుకోలేము అని వారి అభిప్రాయం. "ఏ దేశం సంపదైనా పెరగటానికి ఆ దేశం ప్రజల యొక శ్రమయే కారణం" అని దేవెనాంట్ అన్నాడు. బార్బన్ భూమికి అధిక ప్రాధాన్యతనిచ్చాడు. "భూమి ఒక నిధి. అది ప్రభుతాన్ని ఆదుకుంటుంది" అన్నాడు. వాణిజ్యవాదులు శ్రమను రెండు రకాలుగా వర్గీకరించారు. మొదటిది ఉత్పాదక శ్రమ, రెండవది అనుత్పాదక శ్రమ. మొదటిది ఉత్పత్తిని పెంచుతుంది. దానివల్ల సంపదను వృద్ధి చేయవచ్చు. రెండవడానివల ఉత్పత్తి పెరగదు. అంటే సంపద పెరగదు. వర్తకులు, చేతి వృత్తులవారు, వ్యవసాయదారులు ఉత్పాదక శ్రామిక వర్గానికి చెందుతారు. వీరి శ్రమ ఉపయోగించుకొని దేశంవెలుపై నుండి దేశంలోపలికి సంపద తీసుకొని రావచ్చు అని వాణిజ్యవాదులు భావించారు. రెండవ వర్గానికి చెందినవారు ప్రభువులు (నోబుల్స్), కులీనులు, న్యాయవాదులు, వైద్యులు, విజ్ఞాన కోవిదులు, చిల్లర దుకాణా దారులు మొదలైన వారు. వీరివల్ల సంపద దేశంలో చేతులు మారుతుంది తప్ప దేశంలోకి సంపద రాదు. వీరు ఉత్పత్తి ప్రక్రియలో పాల్గోనరు. నిధిని సంపాదించటంలో వీరికి పాత్ర ఉండదు.

### 5) వేతనాలు, భాటకం

వాణిజ్యవాదుల ప్రాథమిక ఆసక్తి ఉత్పత్తికి సంబంధించిన సమస్యలు. అందువల్ల వారు పంపిణీకి సంబంధించిన సమస్యలపై ఎక్కువ శ్రద్ధ చూపించలేదు. ముఖ్యంగా వేతనాలు, భాటకం చెల్లింపులపై తమ దృష్టి కేంద్రీకరించలేదు. ఈ అంశాలమీద కొద్దిమంది రచయితలు యాధాలాపంగా వెలిబుచ్చిన ఆలోచనల్లను సిద్ధాంతాలుగా పరిగణించలేము. వేతనాలపై నియంత్రణ చైల్డ్ అంగీకరించలేదు. పెట్టీ అభిప్రాయంలో వేతనం ఉత్పత్తి చేసే వస్తువు మీద ఆధారపడి ఉంటుందన్నాడు. ఈ అభిప్రాయాలను వారి సాధారణ వ్యాఖ్యలుగానే తీసుకోవాలి తప్ప అభివృద్ధి చెందిన సిద్ధాంతాలుగా మాత్రం కాదు. అయితే సాధారణ వాణిజ్యవాదులు అల్ప వేతన విధానానికి అంగీకారం తెలిపారు. దీని వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని, ధరలు తగ్గుతాయని, అటువంటి వస్తువులను అధికంగా ఎగుమతి చేయవచ్చని వారి అభిప్రాయం. ఆ విధంగా ఉత్పత్తికి ప్రోత్సాహం లభిస్తుందని, ఉద్యోగిత కూడా పెరుగుతుందని వారు భావించారు.

### 6) వడ్డీ రేటు

వడ్డీ భావన మీద వాణిజ్యవాదులలో రెండు రకాల ఆలోచనలు ఉన్నాయి. వడ్డీని వసూలు చేయటం కొందరు సమర్థించారు. కొందరు సమర్థించలేదు. వడ్డీ వసూలు చేయాలనే బృందానికి నాయకుడు థామస్ మన్. ఆయన దృష్టిలో రుణం పేద రైతులకు మూలధనాన్ని సమకూరుస్తుంది. వితంతువులు, అనాథలు, ఇతరులు చేసే పొదుపు లాభదాయకంగా వర్తకంకోసం ఉపయోగించవచ్చు. థామస్ మాలే, జాన్ లొకే, డడ్లీ నార్త్ ఆ అభిప్రాయాన్ని బలపరిచారు. అయితే ఆ భావనను దేవెనాంట్ వ్యతిరేకించాడు. వడ్డీని, సంపాదించని ఆదాయంగా వర్ణించాడు. వడ్డీ వ్యాపారులను "డ్రోన్స్" గా వర్ణించాడు. వడ్డీ వ్యాపారస్తులమీద పన్ను విధించాలని సూచించాడు.

నిజానికి వడ్డీ వసూలు చేసే విషయంలో వాణిజ్యవాదుల మధ్య విభేదం లేదు. అందరూ వడ్డీ వసూలును సమర్థించారు. వారి అభిప్రాయ భేదాలు వడ్డీ రేటు గురించి. దేశం యొక్క పారిశ్రామిక పరిస్థితులను బట్టి వడ్డీ తక్కువగా గానీ, ఎక్కువగా గానీ ఉంటుందని థామస్ మన్ అంటాడు.మాన్ లీ, జాన్ లాకే అభిప్రాయంలో ద్రవ్యం కొరత వల్ల వడ్డీ రేటు ఎక్కువగా ఉంటుంది అంటారు. ద్రవ్యం పుష్కలంగా ఉంటే వడ్డీ రేటు తక్కువగా ఉంటుంది అన్నారు. ఎక్కువమంది వాణిజ్య వాదులు అధిక రేట్లుకు వ్యతిరేకులే. ఈ విషయంలో చైల్డ్, థామస్ కల్పపర్, నికోలాస్ బార్బన్ పేర్లు ప్రస్తావించాలి. వడ్డీరేటు తగ్గించటానికి చట్టం ఆమోదించాలని వారు సూచించారు. చైల్డ్ అభిప్రాయంలో తక్కువ వడ్డీ రేటు పొదుపును, కఠిన శ్రమను ప్రోత్సహిస్తుంది. సంపద పెరిగినప్పుడు, ద్రవ్యరాశి ఎక్కువగా

ఉంటుంది. వడ్డీరేటు తగ్గుతుంది. తక్కువ వడ్డీ రేటు ఉన్నప్పుడు పరపతికి డిమాండు పెరుగుతుంది. శ్రమ, మూలధనం పూర్తిగా ఉపయోగించుకోబడతాయి.

వాణిజ్యవాద రచయితలకు ద్రవ్యం. మూలధనం విధుల గురించి స్పష్టత లేదు. వారిలో చాలా మందికి మూలధన ఉత్పాదకతకు వడ్డీ కి మధ్య సంబంధం గురించి తెలియదు. ఇందుకు వారిని తప్పు పట్టకూడదు. ఆ రోజుల్లో మూలధనం చాలా కొరతగా ఉండేది. బాంకింగ్ వసతులు చాలా తక్కువ. మొత్తం వాతావరణం వర్తక తయారీ దారులు, వర్తక వడ్డీ వ్యాపారుల మధ్య ఘర్షణలతో నిండి ఉంది.

## 7) ఉత్పత్తి

ఉత్పత్తి గురించి వాణిజ్యవాదుల అభిప్రాయాలు చాలా పురాతనమైనవి. ప్రాథమిక దశలో ఉన్నాయి. వనరులపరంగా మానవ శ్రమను ఉపయోగించే ప్రక్రియగా ఉత్పత్తిగా వారు భావించారు. అందువల్ల శ్రమను, వనరులను పెంచాలని వారు కోరారు. అయితే కొంతమంది వాణిజ్యవాదులు ఉత్పత్తిని శ్రమ విభజనద్వారా , వృత్తి నైపుణ్యాల ప్రత్యేకీకరణ ద్వారా పెంచాలని భావించారు. ఆ రోజుల్లో శ్రామిక ఉత్పాదకత పెంచటానికి ప్రభుత్వాలు తీసుకున్న అనేక చర్యలు తిరోగమన ప్రభావం కలవి. పని చేయటానికి విముఖంగా ఉన్నవారిని శిక్షించారు. వేతనాలు తక్కువ స్థాయిలో ఉంచారు. దానివల్ల శ్రామికులు ఎక్కువ పనిచేస్తారని భావించారు. అదే విధంగా బిచ్చగాళ్ళు, దివాళా తీసినవాళ్లు, అనాధలచేత బలవంతంగా పనిచేయించారు. ఉత్పత్తి అధికం చేయటం వల్ల ఎగుమతులు పెరిగి బంగారం వెండి సంపాదించటం ద్వారా సంపద పెంచవచ్చని వారి భావన.

విదేశీ వ్యాపారం అన్నిటికన్నా గొప్ప వృత్తి అని వాణిజ్యవాదులు భావిచ్చారు. వ్యవసాయం అతి తక్కువ ప్రాధాన్యత కలదిగా భావించారు. వారి దృష్టిలో వర్తకుడు ఉత్తముడు. అతని వల్ల ఎక్కువ లాభం ఉంటుంది. వర్తకుని తర్వాత కళాకారుడు ముఖ్యమైన వాడు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా వ్యవసాయం కన్నా, తయారీ పరిశ్రమలు విదేశీ వ్యాపారంతో ఎక్కువ సంబంధం కలిగి ఉంటాయని భావించారు. అందువల్ల విదేశీ వ్యాపారంపై ప్రభుత్వం ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. అయితే వాణిజ్యవాదులు వ్యవసాయం పూర్తిగా అప్రధానమైనదని భావించలేదు. రాజ్య బలానికి, సౌభాగ్యానికి విదేశ వ్యాపారమంతగా వ్యవసాయం నేరుగా సహాయపడదని మాత్రమే భావించారు.

వారు ఉత్పాదక, అనుత్పాదక శ్రమ మధ్య తేడా గమనించారు. రైతులు, తయారీదారులు, వర్తకులు ఉత్పాదక వర్గానికి చెందుతారు. వైద్యులు, మతపెద్దలు, స్టాక్ బ్రోకర్లు, దుకాణదార్లు రెండవ వర్గానికి చెందుతారు. విలియం పెట్టీ, శ్రమను తండ్రితోను, వ్యవసాయాన్ని తల్లితోను పోల్చాడు. వర్తకానికి, భూమికి ఉన్న సంబంధం విడదీయలేనిదని చైల్డ్ అన్నాడు. దేవెనాంట్ అభిప్రాయం ప్రకారం దేశం సంపద అంతా శ్రమ నుండి, ప్రజల పరిశ్రమనుండి ఉత్పన్నమవుతుంది అన్నాడు. అయితే బార్బన్ భూమికి అత్యంత ప్రాధాన్యత నిచ్చాడు. ఆవిధంగా ఉత్పత్తి కారకాలుగా భూమి, శ్రమకు వాణిజ్యవాదులు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు.

## 8) పన్ను విధింపు

వాణిజ్యవాదుల ఆలోచనా విధానంలో ప్రత్యేకించి ప్రస్తావించదగినది పన్నుల విధానం. పన్ను విధింపు విధానం విషయంలో వాణిజ్యవాదులు చాలా శాస్త్రీయంగా ఆలోచించారు. నిజానికి వారి తరం కంటే ముందున్నారు. ముఖ్యంగా పెట్టీ, హాబ్స్ వంటి వాణిజ్యవాదులు పన్ను విధింపు విషయంలో, 18 వ శతాబ్దంలో ఆడమ్ స్మిత్ కి, 20 వ శతాబ్దంలో ఆచార్య కాల్డార్ కు స్ఫూర్తిదాతలుగా ఉన్నారు.

వాణిజ్యవాదులు బహుళ పన్నుల విధానాన్ని సమర్ధించారు. రాజ్యం అందించిన సేవలనుండి నుండి తాను పొందిన ప్రయోజనం ఆధారంగా ప్రతివ్యక్తి ప్రభుత్వానికి పన్ను చెల్లించాలని వారు సూచించారు. దీనినే ప్రయోజన పన్ను విధింపు సూత్రం అంటారు. ప్రయోజన సిద్ధాంతం "సాంఘిక ఒడంబడిక" కు అనుగుణంగా ఉంటుంది. అయితే ప్రయోజనాన్ని మదింపు చేయటం విషయంలో వాణిజ్యవాదుల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. రక్షణ రూపంలో పొందిన ప్రయోజనాన్ని బట్టి పన్ను చెల్లించాలని గ్రోటియస్ అన్నాడు. ప్రయోజనానికి, పన్ను భారం సరిపోవాలని అన్నాడు. వ్యక్తి చేసిన ఖర్చును బట్టి అతనిపై పన్ను విధించాలని హాబ్స్ అన్నాడు. ప్రయోజనానికి సూచిక వ్యయమే అని ఆయన అభిప్రాయం. ఆయన దృష్టిలో వ్యయంపై పన్ను ఎక్కువ సమానత్వం కలది. ఇంగ్లాండులో పన్ను విధింపు మీద పెట్టీ ఆలోచనలు ఎక్కువ శాస్త్రీయంగా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ పబ్లిక్ ప్లేస్ లో తనకున్న వాటా, ప్రయోజనం బట్టి, అంటే వారి ఆస్తిని బట్టి, సంపదను బట్టి పన్ను చెల్లించాలి అన్నాడు. వాణిజ్యవాదులు తక్కువ కస్టమ్స్ సుంకాలు, ఎక్సయిజు సుంకాలు, వడ్డీ మీద పన్నులు,

సమర్ధించారు. పన్ను విధింపు ప్రధాన నియమం సమానత్వం. తన భూమి, ఐశ్వర్యం బట్టి పన్ను చెల్లించాలి.

**9) విలువ**

విలువను గురించి వాణిజ్యవాదుల ఆలోచనల్లో మధ్యయుగం, అడునిక యుగం భావనల మిశ్రమం కనిపిస్తుంది. కొంతమంది ధార్మికతతో ముడి పెడితే, మరికొంత మంది భౌతికవాదంతో ముడి పెట్టారు. వాణిజ్యవాదుల భావనల ఆధారంగా ఆడమ్ స్మిత్, మరికొంతమంది ఆంగ్ల సంప్రదాయ ఆర్థికవేత్తలు విలువ సిద్ధాంతాలను అభివృద్ధి చేశారు. పుఫెండార్ఫ్ రచనలను హచ్ సన్ పాఠ్యగ్రంధంగా చదివితే, హచ్ సన్ రచనలనుండి ఆడమ్ స్మిత్ జ్ఞానం సంపాదించిన విషయం గమనిస్తే ఇది అంత ఆశ్చర్యం కలిగించదు. వాణిజ్యవాదుల తత్వము, విధానాలు ఆధిక్యత సంపాదించక పూర్వం, విలువ వస్తువుయొక్క అంతర్గత గుణంగా భావించబడింది. అది ఆ వస్తువు యొక్క ప్రయోజనం మీద ఆధార పడింది. ఆ విధంగా విలువ, ధర వేరు వేరు అంశాలుగా భావించబడ్డాయి. వినిమయ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాక న్యాయ బద్ధమైన ధర భావన బలహీనపడింది. న్యాయబద్ధమైన ధర మతపరమైన, నైతిక సూత్రాల ప్రభావం ఆధారంగా ఏర్పడిన భావన. వాణిజ్యవాదకాలం చివరకు వచ్చేసరికి, మార్కెట్ ధర భావన వినిమయం మీద ఆధారపడిన బాహ్య మార్కెట్ దృగ్విషయంగా గుర్తించబడింది.

వాణిజ్యవాద సాహిత్యంలో రెండు రకాల విలువ కనబడుతుంది. మానవుల అవసరాలు, కోరికలు, వాటిని సంతృప్తిపరచటానికి వస్తువులకున్న శక్తి మీద ఆధార పడిన అంతర్గత విలువ మొదటిది. పూర్వ రచయితలు విలువని వస్తువు యొక్క అంతర్గత గుణంగా భావించారు. ఆ విధంగా వారు ఆత్మాశ్రయ అంశాన్ని నొక్కి చెప్పారు. దానిని వారు ప్రయోజనం అన్నారు. తరువాతి రచయితలు విలువను బాహ్య దృగ్విషయంగా భావించారు. వారు దానిని కృత్రిమమైన లేదా వినిమయ విలువగా పేర్కొన్నారు. లాకే, ఫోర్త్రే సాధారణ (సహజ) విలువకు , మార్కెట్ విలువకు మధ్య తేడా చూపించారు. సాధారణ ధర ఉత్పత్తి వ్యయం మీద , మార్కెట్ ధర డిమాండు , సప్లయిల మీద ఆధారపడి ఉంటాయని వివరించారు. న్యాయబద్ధ ధర స్థానంలో పోటీ శక్తుల చేత నిర్ణయించబడే సహజ ధర ప్రతిస్థాపన కావటం అర్థశాస్త్ర అభివృద్ధిలో ఒక ప్రాముఖ్యతగల అడుగుగా భావించవచ్చు.

**3.5 వాణిజ్యవాద తత్వం (Philosophy of Mercantilism)**

వాణిజ్యవాదులలో చాలా మంది తాత్వికులు లేదా వేదాంతులు. వాణిజ్యవాద తత్వం మౌలికంగా భౌతికవాదం.

1) **మానవ నిర్వహణ**: ఆర్థిక అంశాలు మానవ నిర్వహణ, ఏర్పాట్ల ద్వారా నియంత్రించవచ్చని వారు భావించారు. పర్యావరణ పరిమితులను మానవుడు అధిగమించగలడని, పరిపూర్ణత సాధించగలడనీ నమ్మారు. "శారీరక, మానసిక శక్తుల విషయంలో మనిషిని ప్రకృతి సమానం చేసింది, అందువల్ల ఒక వ్యక్తికి మరోక వ్యక్తికీ తేడా లేదు" అనే హాబ్స్ మాటలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తాయి." అందువల్ల ఏ వ్యక్తి మరోక వ్యక్తిని కాదని ఎటువంటి ప్రయోజనాన్ని పొందలేడు. అంటే ప్రకృతి సిద్ధంగా మానవులందరికీ ఆర్థిక అవకాశాలు సమానం " అని హాబ్స్ అన్నాడు. అయితే లాకే మాత్రం మనిషిపై పరిసరాల ప్రభావాన్ని గుర్తించాడు. "మానవుడు తన ఆర్థిక జీవనంలో పరిస్థితుల ప్రభావానికి అనుగుణంగా " అని అన్నాడు.
2) **స్వప్రయోజనం**: వాణిజ్యవాదం ఆధారపడిన రెండవ అంశం స్వప్రయోజనం. (self- interest). మానవుడి చర్యలపైనా కనిష్ట త్యాగ నిరతి అనే సూత్ర ప్రభావం ఉంటుంది. మానవుడి ప్రతి చర్యకు ప్రేరణ స్వప్రయోజనం అని వాణిజ్యవాదులు నమ్మారు. "మానవుడు స్వప్రయోజనంకోసమే అన్ని పనులను చేస్తాడు"అని హాబ్స్ అన్నాడు. "హేతువు కంటే ప్రయోజనం సాధారణంగా మనిషి ఇష్టాలను ప్రభావితం చేస్తుంది. ప్రయోజనం పట్ల ఆశ ఎక్కువమంది మనుషులపై ఎక్కువ ప్రభావం కలిగి ఉంటుంది.అది ఒక్కటే ఎక్కువ మందిని గెలవటానికి సరిపోతుంది" అని ఫోర్త్రే అన్నాడు.

మనిషి ప్రవర్తనను స్వప్రయోజనం నియంత్రిస్తుందనే తమ నమ్మకం వల్ల వ్యక్తుల ప్రయోజనాలకు, రాజ్యం

ప్రయోజనాలకు మధ్య ఎల్లప్పుడూ సంఘర్షణ ఉంటుందని వాణిజ్యవాదులు అభిప్రాయపడ్డారు. హాబ్స్ మనుషులను చీమలతో పోల్చాడు. చీమలలో వ్యక్తిగత ప్రయోజనం, ఉమ్మడి ప్రయోజనం ఒక్కటే. కానీ మనిషి మాత్రం ఆత్మ ప్రతిష్ట గౌరవం, హోదా కోసం పోటీ పడతాడు. అంటాడు ఫోర్త్రే. "ప్రజా ప్రయోజనానికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎప్పుడూ అవరోధాలే" అంటాడు. చైల్డ్ అభిప్రాయంలో రాజు ప్రయోజనాలు, వర్తకుడి ప్రయోజనలు పరస్పర విరుద్ధంగా ఉంటాయి. ఆ

విధంగా వారి భావనలు నిరాశావాదంతో కూడుకొని ఉంటాయి. ఆ విధమైన వాణిజ్యవాద తత్వం రెండు శతాబ్దాల కాలం రాజ్యమేలింది. అయితే వారి తర్వాత వచ్చిన ఆర్థికవేత్తలు అభివృద్ధిచేసిన సామరస్యం భావనకు ఇది విరుద్ధం.

3) **రాజ్యం:** పౌరుల కార్యకలాపాలను, జీవన విధానాన్ని నియంత్రించటానికి అవసరమైన సర్వోత్తమమైన అధికార వ్యవస్థ రాజ్యమే అని వాణిజ్యవాదులు భావించారు. రాజ్యం యజమాని. పౌరుడు సేవకుడు. జాతీయ ఐక్యతకు వాణిజ్యవాదులు అత్యధిక ప్రాముఖ్యతనిచ్చారు. ఆర్థికవనరులను, భౌతిక వనరులను అన్నింటినీ రాజ్యాన్ని బలోపేతం చేయటానికి ఉపయోగించాలి. అందువల్ల అందరూ రాజ్యం మార్గదర్శకత్వం కింద పని చేయాలి. నైతికత, న్యాయంతో సహా అన్నింటినీ నిర్వహించే అధికారం రాజ్యానికి ఉంది. యుద్ధం ఒక అనివార్యమైన సంఘటన అని వారు నమ్మారు. యుద్ధంలో విజయం సాధించటానికి రాజ్యం శక్తివంతమైనదిగా ఉండాలి. అది ప్రధాన లక్ష్యం. అందువల్ల రాజ్యం అధికారం పెంచటానికి అనుకూలమైన ఆర్థిక విధానం రూపొందించాలని దాదాపు అందరు వాణిజ్యవాదులూ అంగీకరించారు. వ్యక్తుల సంక్షేమం పెంచటానికి కూడా రాజ్యం బలమైనదిగా ఉండాలి. దేశంలోపల రాజ్యంఅవసరాలకు, ప్రజల అవసరాలకు వాణిజ్యవాదులు ప్రాధాన్యతనిచ్చారు. అయితే వివిధ దేశాలకు అవసరమైన ఆర్థిక వనరులు ప్రపంచంలో పరిమితంగా ఉంటాయి. ఆ భావన వారిలో స్థిరంగా ఉండేది. అది పలు దేశాల మధ్య వైరుధ్యాలను సృష్టించింది. దేశాల మధ్య అంతులేని వాణిజ్య యుద్ధాలను ప్రేరేపించింది.

4) **ప్రభుత్వజోక్యం:** రాజ్యంలో వర్తకులు బలమైన వర్గం కాబట్టి వారి ప్రయోజనాలే రాజ్యం ప్రయోజనాలుగా భావించబడ్డాయి. దాని ఫలితంగా వాణిజ్యవాద యుగం అంతా అవినీతిమయం అయింది. మతం బలహీనపడింది. మూర్ఖత్వం ప్రబలింది. అందువల్లనే ఆదమ్ స్మిత్ వాణిజ్యవాదాన్ని అంతగా విమర్శించాడు. వాణిజ్యవాదుల కాలంలో జాతీయ ప్రయోజనం లక్ష్యంగా ఆర్థిక కార్యకలాపాలను నియంత్రిస్తూ, సూచనలిస్తూ అనేక చట్టాలు చేయబడ్డాయి. నిబంధనలు రూపొందించబడ్డాయి. నిజానికి చాలామంది వాణిజ్యవాదులు వ్యాపారులు, రాజు అభిప్రాయాలను ప్రతిబింబించే ప్రభుత్వ ఉద్యోగులు. మరికొంతమంది వృత్తి నిపుణులు. వారి ప్రయోజనాలు వారికుండేవి. రాజ్యానికి ఇవ్వబడిన ప్రాధాన్యత వల్ల సహజంగానే పరిస్థితులనుబట్టి వివిధ పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించటమో, వాటి వృద్ధిని నియంత్రించటమో చేయబడింది. అన్ని రంగాలలోను ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం చేసుకొంటూ వచ్చింది. ప్రభుత్వ విధానానికి విరుద్ధమైన ఏ ప్రైవేటు సంస్థ పనిలోనైనా ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చు. అదేవిధంగా వాణిజ్య రంగానికి సంబంధించి సుంకాలు విధించి అనవసరమైన విదేశీ వస్తువుల దిగుమతులను తగ్గించవచ్చు. ప్రోత్సాహకాలు ఇచ్చి దేశీయ ఉత్పత్తిదారుల ఎగుమతులను ప్రోత్సహించవచ్చు. దేశానికి ప్రయోజనకరమైన వస్తువుల ఎగుమతులపై ఆంక్షలు విధించవచ్చు. వ్యాపార సంస్థలను ప్రోత్సహించటం కోసం ఆ విధంగా రూపొందించిన నిబంధనలు, అమలు జరిపిన చర్యల జాబితాకు పరిమితి లేదు.

బలమైన రాజ్యం అంటే బలమైన జాతి అని వాణిజ్యవాదులు నమ్మారు. అలెగ్జాండర్ గ్రే మాటల్లో చెప్పాలంటే, వారి
విధానాలన్నింటిలోను జోక్యం చేసుకోగలిగిన దయగల పితృస్వామ్య ప్రభుత్వం కావాలని వాణిజ్యవాదులు ఎదురు చూశారు. వాణిజ్యవాదం సర్వ వ్యాప్తి చెందిన, శాశ్వతమైన ప్రభుత్వ కార్యకలాపం. ప్రభుత్వం చేయలేనిది ఏదీ లేదు. సాధారణ క్షేమాన్ని పెంపొందించే ఏ పనినైనా ప్రభుత్వం చేయవచ్చు.

### 3.6 ప్రముఖ వాణిజ్యవాదులు, వారి భావనలు

### 1. సర్ థామస్ మన్ (1571-1641)

ఇంగ్లాండుకు చెందిన సర్ థామస్ మన్ వృత్తిరీత్యా వర్తకుడు. అతని కాలంలో ఇంగ్లాండులో వాణిజ్యవిధానాలు రూపొందించటంలో అతనిది ప్రధాన పాత్ర. “England’s Treasure by Foreign Trade” అనే గ్రంథం రాశాడు. అందులో “వ్యాపార శేషం” సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. దిగుమతులకన్నా ఎగుమతులు ఎక్కువగా ఉండాలి అనేది విదేశ వ్యాపారంలో ప్రాథమిక సూత్రం అని ఆయన అభిప్రాయం. దేశాన్ని ఇతర దేశాల దాడి నుండి రక్షించాలన్నా, యుద్ధాన్ని నివారించాలన్నా

అవసరమైన శక్తి సమకూర్చుకోవటానికి ఐశ్వర్యం పోగుచేసుకోవటం అవసరం అని వాదించాడు. దిగుమతులకు మించి ఎగుమతులు చేయటంవల్ల మాత్రమే ఐశ్వర్యం పోగుచేయటానికి వీలవుతుందని ఆయన అభిప్రాయం. ఇందుకోసం మన్ కిందివిధంగా 12 చర్యలను సూచించాడు.

1) బంజరు భూములను సాగు చేయాలి. అందువల్ల జనపనార, అవిసె, పొగాకు దిగుమతులనుతగ్గించవచ్చు

2) విదేశీ వస్తువుల దేశీయ వినియోగం నియంత్రించాలి. ఆ విధంగా దిగుమతులను తగ్గించవచ్చు. అంతేకాదు ఫాషన్లను, అనవసరంగా మార్చుకోవడం మానుకోవాలి.

3) ఎగుమతులకు సంబంధించి, "మన పొరుగువారి అవసరాలను మనం తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. "

అంతే కాదు, ఎగుమతులను ప్రోత్సహించడానికి వస్తువుల ధరల విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలి.

విదేశీయులు వారికి అవసరమైన వస్తువులను మరి ఏ ఇతర దేశంనుండి వారు దిగుమతి

చేసుకోవటానికి వీలుకాని పరిస్థితి ఉంటే, వాటిని ఎక్కువ ధరకు ఎగుమతి చేయాలి. ఇతర వస్తువులను

మాత్రం మార్కెట్ పోగొట్టుకోకుండా చౌకగా అమ్మాలి.

4) ఎగుమతి వస్తువులను సొంత నౌకలమీద రవాణా చేయటం ద్వారా ఎగుమతుల విలువను పెంచాలి.

ఆ విధంగా వ్యాపార శేషంలో అదృశ్య అంశమైన నౌకా రవాణా సేవల ద్వారా లభించే ఆర్జనలకు అతను ప్రాధాన్యతనిచ్చాడు. మన్ తన గ్రంధం రాసేనాటికి విదేశీ నౌకాలను ఉపయోగించటంపై నిషేధ విధించిన నేవిగేషన్ చట్టం (1660) ఆమోదింపబడలేదు అనే విషయం ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి.

5) ఎగుమతులకోసం ఎక్కువ అందుబాటులో ఉండే విధంగా సహజ వనరులను దేశీయ అవసరాలకు పొదుపుగా వాడుకోవాలి.

6) సమీప సముద్ర జలాలలో చేపలవేట అభివృద్ధిపరచుకోవాలి.

తూర్పు ఇండియాతో వ్యాపారంలో ఇంగ్లాండుకు పోటీ దారులైన డచ్ వారు చేపలవేటమీద ఎక్కువగా ఆధారపడి ఉన్నారు. వారి చేపలవేట అంతరిస్తే, సముద్రం మీద , నేలమీద వారి సంపద, శక్తి నశించిపోతాయి అని మన్ అన్నాడు.

7) నౌకా రవాణా, వర్తకం, రాజు ఆదాయాలు పెంపొందే విధంగా ఇంగ్లాండును పంపిణీ కేంద్రం చేయాలి.

8) ఇంగ్లాండు యొక్క విదేశీ వ్యాపారాన్ని బాగా అభివృద్ధి చేయాలి.

9) కొన్ని సందర్భాలలో ద్రవ్యాన్ని కూడా ఎగుమతి చేయవచ్చు. ద్రవ్యం వ్యాపారాన్ని పెంచుతుంది. , వ్యాపారం ద్రవ్యాన్ని పెంచుతుంది. ద్రవ్యాన్ని కేవలం దేశంలో ఉంచుకున్నతమాత్రాన వ్యాపారం అభివృద్ధి చెందదు.

10) &11) వెల్వెట్లు, పట్టు వంటి విదేశీ వస్తువుల దేశీయంగా తయారుచేసి ఉచితంగా (సుంకం విధించకుండా) ఎగుమతి చేసేందుకు అనుమతించాలి. ఇది ఉపాధిని కల్పిస్తుంది . ఎగుమతులను పెంచుతుంది.

12) అధికంగా వస్తువులను దేశీయంగా తయారు చేసి ఎగుమతి చేయాలి

అందరు వాణిజ్యవాదుల వలెనే, మన్ కూడా పరిశ్రమను ప్రశంసించాడు. పనిలేకుండా ఉండటాన్ని, విలాసాన్ని ఖండించాడు. ద్రవ్యము వినిమయ సాధనము మాత్రమేనని, కొనుగోలు చేయటానికి వస్తుసేవలు లేకుండా ద్రవ్యం ఏమీ చేయలేదని మన్ అన్నాడు. బెల్ అభిప్రాయంలో, పెట్టీ రచనల్ పూర్తిగా క్రమబద్ధమైనవి కావు, అవి ఒక సంపూర్ణ ఆర్థిక తత్వానికి కూడా ప్రాతినిధ్యంన్ వహించవు. అయితే అవి అతని స్వతంత్ర ఆల్లోచనా విధానాని రుజువు పరిచే అనేక ఆలోచనలను తెలియజేస్తాయి. తాను సంప్రదాయ అర్థ శాస్త్ర వ్యవస్థాపకులలో ఒకడిగా చెప్పుకోవటానికి సమర్ధనగా ఉంటాయి.

## 2. సర్ విలియం పెట్టీ (1623-1687)

రాజకీయ అర్థశాస్త్రానికి పునాదులు వేసిన విలియం పెట్టీ ఆంగ్లేయుడు. హాబ్స్ శిష్యుడు. తన విధానాల రీత్యా వాణిజ్యవాది. అయినప్పటికీ వాణిజ్యవాదులందరిలోకి ఎక్కువ ఉదారుడు. రాజ్యం సార్వభౌమత్వంలో విశ్వాసం గలవాడు. రాజ్యము యొక్క ఆర్థిక స్వయంపోషకత్వం గురించి ఆయన

అభిప్రాయాలు చాలా శాస్త్రీయమైనవి, పురోగమన లక్షణాలు కలవి. ఎగుమతుల విలువ, అనుకూల వ్యాపార శేషం, విలువయిన లోహాలను అధిక పరిమాణంలో నిల్వ చేయటం వంటి అంశాలలో ఆయన పూర్తిగా వాణిజ్యవాదుల అభిప్రాయాలే కలిగి ఉన్నాడు. ఆచరణాత్మక విధానాలలో ఆయన పూర్తిగా వాణిజ్యవాది. అయినప్పటికీ, పెట్టీ రచనలలో చాలావరకు ఆయన స్వతంత్ర భావాలు కనిపిస్తాయి. అవి సంప్రదాయ వాదుల ఆలోచనలకు దగ్గరగా ఉంటాయి. కొన్ని వారి ఆలోచనలకంటే ఎక్కువ అభివృద్ధి చెందినవి. అందువల్లే పెట్టీ సంప్రదాయ అర్థశాస్త్రానికి పూర్వగామిగా భావించబడతాడు.

విలియం పెట్టీ ప్రభుత్వ విత్తం, పన్నులవిధానం విషయంలో ఎక్కువ ఆసక్తి కలవాడు. “Treatise of Taxes and Contributions” అనే గ్రంథం ప్రచురించాడు పన్నులు తప్పని సరి అని భావించాడు. యుద్ధ వ్యయాన్ని, దర్బారులో ఆడంబర వ్యయాన్ని వ్యతిరేకించాడు. వ్యక్తుల ఆస్తులను ప్రభుత్వం కాపాడుతుంది కాబట్టి రాజ్యాన్ని బలపరచటానికి వ్యక్తులు ఆస్తిపన్ను చెల్లించాల్సని అన్నాడు.

ఆర్థిక విశ్లేషణలో గణాంక పద్ధతులు ఉపయోగించిన మొదటివాడు పెట్టీ. అయితే అతని గణాంక దత్తాంశాన్ని, సాధారణ సగటు పద్ధతిని మాత్రమే ఉపయోగించాడు. అతను ఉపయోగించిన గణాంక పద్ధతులకంటే అతను తన గణాంక పరిశోధనల ద్వారా సాధించిన ఆర్థిక భావనలు అతనికి విశిష్టతను సంపాదించి పెట్టాయి. అతని కాలంలో ఇంగ్లాండులో ఉన్న వాస్తవిక సమస్యల మీద అతను చేసిన పరిశోధనల ఫలితమే అతని ఆర్థిక భావనలు. ఉత్పత్తి, విలువ, భాటకం, వడ్డీ, ద్రవ్యానికి సంబంధించిన ఆయన ఆలోచనలు వాణిజ్య వాదానికి భిన్నమైనవి. పెట్టీ ఆర్థిక సిద్ధాంతానికి అందించిన ప్రధాన అంశం అతని “సమాన సిద్ధాంతం”(Theory of Par). దానిలో భాటకం, విలువ మీద అతని అభిప్రాయాలూ ఇమిడి ఉన్నాయి. అతని సమాన సిద్ధాంతానికి సంబంధించి కింది విధంగా మూడు వైవిధ్యాలు ఉన్నాయి.

1. **భూమి , శ్రమల మధ్య ప్రాకృతిక తూకం:** భూమి, శ్రమ రెండూ ముఖ్యమైన ఉత్పత్తి కారకాలు. “శ్రమ సంపదకి తండ్రి అయితే భూమి తల్లి” అని పెట్టీ పేర్కొన్నాడు. సంపద పెరగాలంటే ఉత్పత్తి పెరగాలి. పెట్టి శ్రమ విలువని భూమి విలువతో సమానం చేశాడు. ఒక సగటు మనిషి యొక్క ఒక రోజు ఆహారం తయారు చేసిన భూమి యొక్క విలువ , ఆ ఆహారమ తయారు చేయటానికి అవసరమైన శ్రమ విలువకు సమానం అన్నాడు. ఇక్కడ “ఒక రోహు ఆహారం” అనేది కొలమానం. భూమి విలువను, శ్రమ విలువను ఈ కొలమానం సమానం చేస్తుంది. దీనినే శ్రమ, భూమి మధ్యన ఉండే సమతూకం అంటారు.
2. **భాటకం, ద్రవ్యం మధ్య సమతూకం:** అయితే ఒకరోజు ఆహారం ఒక కొలమానంగా అందరూ అంగీకరించరు. కొలమానంగా ద్రవ్యాన్ని అందరూ అంగీకరిస్తారు. మిగులు ఉత్పత్తి ద్రవ్య విలువ కనుక్కోవటానికి పెట్టీ ప్రయత్నించాడు. దీనిని భాటకం అంటారు. ప్రాకృతిక భాటకం అంటే పంటలో మిగులు. వ్యవసాయ వ్యయం నుంచి కుటుంబ అవసరాలు తీసివేస్తే వచ్చేడే ప్రాకృతుక మిగులు. దీనినే పెట్టీ ప్రాకృతిక భాటకం అని పేర్కొన్నాడు. భాటకం అంటే భూమి మొత్తం ఉత్పత్తి నుంచి మొత్తం ఉత్పత్తి వ్యయం తీసివేస్తే వచ్చే మిగులు. సంవత్సరంలో భాటకం యొక్క ద్రవ్య విలువ మిగులు యొక్క విలువకు సమానం. భాతక సిద్ధాంతం ద్వారా పెట్టె వస్తువు విలువను నిర్ధారించాడు. పెట్టీ తన విలువ సిద్ధాంతంలో భూమికి, శ్రమకు రెన్డెకీ ప్రాధాన్యతనిచ్చాడు. ఆ విధంగా చేయటం ద్వారా వస్తువుకున్న ప్రయోజన విలువను పెట్టీ పక్కన పెట్టాడు. వేరు వేరు భూముల నాణ్యతా గురించి పెట్టీ పట్టించుకోలేదు.
3. **భాటకం-వడ్డీ మధ్య ప్రాకృతిక తూకం:** పెట్టీ భాటకాన్ని వడ్డీ తో అనుసంధానం చేశాడు. రుణం ఇచ్చిన ద్రవ్యంతో కొన్న భూమి భాటకం ఎంతైతే ఉంటుందో ఆ మొత్తం ప్రాకృతిక వడ్డీకి సమానం అవుతుంది.

పెట్టీ వ్యయ పద్ధతిలో జాతీయాదాయాన్ని అంచనా వేశాడు. అయితే వినియోగ వ్యయాన్నే లెక్కించాడు గాని పెట్టుబడిని లెక్కించలేదు. భౌతిక సంపాదనే కాక మానవ సంపదను కూడా లెక్కించాడు. శ్రామికులపై పన్ను తక్కువగా విధించబడుతున్నది అన్నాడు. శ్రామికులు మరింత ఎక్కువగా పనిచేసి, ఆహార వ్యయం కొంత తగ్గించుకుంటే ఆదాయం పన్ను చెల్లించి మొత్తం పన్నుభారంలో తమ వాటా భరించగలుగుతారని అన్నాడు. అధిక వేతనాలు శ్రామిక సప్లయి పెంచుతాయనే భావనకు ఆయన అంగీకరించలేదు. జీవించి పనిచేయటానికి అవసరమైన మేరకే వేతనాలు చెల్లించాలని అన్నాడు. అధిక జనాభా మంచిదని స్పష్టంగా చెప్పాడు.

**3. ఆంటోనియో సెర్రా (1580-1650)**

ఆంటోనియో సెర్రా ఇటలీ దేశంలోని నేపుల్స్ నగరానికి చెందినవాడు. పరిపక్వత చెందిన వాణిజ్యవాదం తండ్రి అని అంటారు. మొదటి ఆర్థికవేత్తగా కూడా భావించబడ్డాడు. సెర్రా ప్రచురించిన కరపత్రం, "A Brief Treatise on the Causes which can make Gold and Silver abound in Kingdoms where there are no Mines" లో ఆయన వాణిజ్యవాద భావనలు తెలుస్తాయి. దేశాల సంపదకు కారణాలను ఆయన వివరించాడు. సహజ వనరులు అధికంగా లభించటం, భూసారం ఎక్కువగా ఉండటం, భౌగోళిక స్థానం మొదలైనవి దైవిక ఘటనలు. వాటిమీద మనకు నియంత్రణ లేదు. కానీ దైవిక ఘటనలు కానివి, మానవుడు మార్చగలవి అయిన కొన్ని కారణాలను ఆయన పేర్కొన్నాడు, అవి: ఏ) పరిశ్రమ ఉత్పాదకశక్తి బి) జనాభా నాణ్యత సి) వ్యాపార విస్తృతి డి) ప్రభుత్వ వివేకం

ఒకదేశంనుండి మరొక దేశానికి బంగారం, వెండి ప్రవాహం ఆయా దేశాల వ్యాపారశేషం మీద ఆధారపడిఉంటుంది. వ్యాపార శేషంలో లాభాలు, వడ్డీ చెల్లింపులు మొదలైన అదృశ్యాంశాలు కూడా కలిసి ఉంటాయని సెర్రా అభిప్రాయం. బహుశా వ్యాపార శేషంలో దృశ్యాంశాలు, అదృశ్యాంశాలు రెండింటి ప్రాధాన్యత గురించి తెలియజేసిన తొలి ఆర్థికవేత్తలలో సెర్రా ఒకడు అని చెప్పవచ్చు. నేపుల్స్ లో ద్రవ్యం (నాణేలు) కొరతకు కారణం మారక రేటు కాదు, ఎగుమతులు అల్పంగా ఉండటమే అని అన్నాడు. అధిక విలువ గల వస్తువుల ఉత్పత్తి, ఎగుమతుల ద్వారా వర్తక నిబంధనలను అనుకూలంగా మార్చుకొని, ద్రవ్యం దేశం వెలుపలికి పోవటాన్ని నియంత్రించవచ్చని సూచించాడు.

వాణిజ్యవాదులు వ్యవసాయానికంటే పరిశ్రమలకు ఎందుకు ప్రాధాన్యతనివ్వటానికి సెర్రా కింది కారణాలు పేర్కొన్నాడు.

ఏ) వ్యవసాయం కంటే పరిశ్రమలో ఎక్కువ భద్రత ఉంది. రైతు అనిశ్చితమైన వాతావరణం మీద ఆధారపడతాడు. సేద్యంలో అతను చేసిన ప్రయత్నంవల్ల నష్టం కూడా రావచ్చు. రైతు కంటే శ్రామికుడికి లాభం గురించి స్పష్టంగా తెలుసు. బి) పరిశ్రమలో వృద్ధిచెందుతున్న ప్రతిఫలాలు వస్తాయి. కానీ వ్యవసాయంలో రావు. సి) పరిశ్రమలకు ఖచ్చితమైన మార్కెట్ ఉంటుంది. డి) పరిశ్రమ వ్యవసాయంకన్నా ఎక్కువ లాభదాయకం.

మన్ చెప్పిన విధంగానే, సెర్రా కూడా, "కొన్ని సందర్భాలలో ద్రవ్యం ఎగుమతి చేయటం ప్రయోజనకరంగా ఉంటుంది" అని చెప్పాడు. "ద్రవ్యాన్ని ఏ ప్రయోజనం కోసం ఎగుమతి చేసినా సరే, అది ఎగుమతి చేసిన దేశంలోకి లాభంతో తిరిగి రావాలి"అన్నాడు.

**4) జీన్ బాప్టిస్ట్ కోల్బర్ట్ (1619-1683)**

జీన్ బాప్టిస్ట్ కోల్బర్ట్ ఫ్రాన్సు రాజు లూయిస్ XIV వద్ద 1661 నుండి 1683 వరకు ఆర్థికమంత్రిగా పనిచేశాడు. వాణిజ్యవాదులలో అత్యంత ప్రముఖుడు. ఫ్రాన్సు దేశపు ఆర్థిక విధానాలు రూపొందించటంలోను, రాజును శక్తిమంతుడు చేయటంలోను ఆయన పాత్ర ప్రముఖమైనది. ఫ్రాన్సు దేశంలో వాణిజ్యవాదాన్ని కోల్బర్టు పేరిట కోల్బర్టిజమ్ అని పిలిచారు. రాజ్యం సంపదకు విదేశీ వర్తకం విస్తరణ, వ్యాపార శేషం మిగులు కీలకమైనవి అని సూచించాడు. దేశీయ వర్తకం పట్ల ఎక్కువ ఆసక్తి చూపలేదు. ఎగుమతి పరిశ్రమలున్న ప్రదేశాలనుండి ఓడరేవులకు రహదార్లు, కాలువలు నిర్మించి రవాణాసౌకర్యాలు పెంచటం ద్వారా వర్తక విస్తరణను ప్రోత్సహించాడు. రహదార్ల నిర్వహణకు వేతనం చెల్లించని శ్రామికులను, రైతులు, లాగుడు జంతువుల సేవలను ఉపయోగించాడు. వాణిజ్య ఛాంబర్‌లను ఏర్పాటు చేశాడు, మూలధనాన్ని ఎగుమతి మరియు దిగుమతి-ప్రత్యామ్నాయ పరిశ్రమలకు మళ్లించాడు. సుంకాలు మరియు రక్షణ సుంకాల వ్యవస్థను ఏర్పాటు చేశాడు. ప్రాంతాల మధ్య వస్తువులు మరియు కార్మికుల తరలింపుపై పరిమితులు విధించాడు. వర్తక సంఘాలను రాజ్యం నియంత్రణ కిందికి తెచ్చాడు. అతను జాతీయవాది. ఫ్రాన్సులో విదేశీ వసువులకు స్థానం లేదని భావించాడు. ఆ ఉద్దేశంతోనే నిపుణులైన విదేశీ శ్రామికుల వలసను, తయారీదారులకు ప్రోత్సాహకాలను అనుమతించాడు. వర్తక నౌకాదళాలను ఏర్పాటు చేశాడు. ఫ్రాన్సును బలమైన నావికా శక్తిగా తయారుచేశాడు. ఫ్రాన్సు వలస రాజ్యంగా విస్తరించటానికి, బలమైన వ్యాపార కంపెనీలు అభివృద్ధి చెందటానికి కోల్బర్టే బాధ్యుడు. వ్యాపార అభివృద్ధికి, శక్తివంతమైన రాజ్య నిర్మాణానికి ద్రవ్యమే సరైన సాధనం అని భావించాడు.

తన విధానాల ద్వారా ఫ్రాన్సును విదేశాలమీద ఆధారపడని ఒక స్వతంత్రమైన, స్వయం సంవృద్ధి గలదేశంగా అభివృద్ధి చేయటమే కోల్బర్ట్ లక్ష్యం.

**5) ఫిలిప్ విల్హెమ్ వాన్ హార్నిక్ (1638-1712)**

వాన్ హార్నిక్ ఆస్ట్రియాకు చెందిన వాడు. వృత్తిరీత్యా న్యాయవాది. 1684లో అతను ప్రచురించిన గ్రంధం "Austria above All, if only She will" ద్వారా అతని భావనలు తెలుసుకోవచ్చు. ఆస్ట్రియా దేశం స్వావలంబన కలిగి ఉండటానికి ఆయన అనేక సూచనలు చేశాడు. ఆస్ట్రియాలో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని ఒక క్రమ పద్ధతిలో ఉపయోగించుకుంటూ, పొదుపు పాటిస్తూ, ఇతర దేశాల వస్తువులపై ఆధారపడకుండా ఉన్నప్పుడే ఇతర దేశాలకన్నా సంపన్నంగా, శక్తివంతంగా ఉంటుందని ఆయన సూచించాడు. అతని ప్రకారం, "ఒక దేశం యొక్క శక్తి మరియు ఔన్నత్యం దాని మిగులు బంగారం, వెండిలో ఉంటుంది. జీవనోపాధికి అవసరమైన లేదా అనుకూలమైన అన్ని ఇతర విషయాలు ఇతర దేశాలపై ఆధారపడకుండా దేశీయ వనరుల నుండి పొందాలి." సర్ థామస్ మన్ లాగా, హార్నిక్ కూడా బంగారం, వెండి కూడబెట్టుకోవడానికి కొన్ని నియమాలను నిర్దేశించాడు. అవి: (ఎ) దేశంలోని భూమిని గరిష్టంగా ఉపయోగించాలి. వీలైతే బంగారం, వెండి గనులను వెలికితీయాలన్నారు. (బి) ముడి పదార్థాలను ఉపయోగించి దేశంలోనే వస్తువులను ఉత్పత్తి చేయాలి. (సి) అధిక జనాభాను ప్రోత్సహించాలి. (డి) బంగారం, వెండి ఎగుమతులను అనుమతించకూడదు. బంగారం, వెండిని దాచకోడదు, చెలామణిలో ఉంచాలి. (ఇ) ప్రజలు దేశీయ ఉత్పత్తులవినియోగంతో సంతృప్తి చెందాలి. విదేశీ వినియోగ వస్తువుల దిగుమతులు నివారించాలి. (ఎఫ్) కొన్ని వస్తువుల దిగుమతి తప్పనిసరి అయితే , వాటికి బంగారం, వెండి చెల్లించకుండా ఎగుమతి వస్తువులరూపంలో చెల్లించాలి. జి) అంతిమవస్తువులను దిగుమతి చేసుకోకూడదు. ముడి పదార్థాలను దిగుమతి చేసుకొని, దేశంలో అంతిమ వస్తువును ఉత్పత్తి చేయాలి. (హెచ్) ఏదైనా వస్తువు దేశంలోనే తగినంత లభిస్తున్నప్పుడు, అది నాణ్యతలో తక్కువదైనా, దాని ధర అధికమైనా, దానినే వినియోగించుకోవాలిగాని, ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకోకూడదు.

హార్నిక్ దృష్టిలో సంపద, అధికారం రెండూ సాపేక్షమైన అంశాలు. ఒకదేశంలో అవి ఎంథెక్కువగా ఉన్నాయనేది ముఖ్యం కాదు. ఇతరదేశాలతో పోల్చినప్పుడు ఎక్కువా, తక్కువా అనేది ముఖ్యం. అదే విధంగా మనిషి జీవనోపాధికి రెండు రకాల వస్తువులు కావాలి. మొదటిది బంగారం, వెండి. రెండవది మనిషి పోషణకు, దుస్తులకు, నివాసానికి ఉపయోగపడే అన్ని ఇతర వస్తువులు. రెండూరకాల విలువ, ఒకటే ఉండవచ్చు, కానీ వాటి ఉపయోగంలో తేడాలు వాటిని వేరు చేస్తాయి అని అన్నాడు.

**6) సర్ జోసయ్య చైల్డ్ (1630-1699)**

సర్ జోసియా చైల్డ్ (1630-1699) ఇంగ్లండు దేశపు ఈస్ట్ ఇండియా కంపెనీ వర్తకుడు. ఆరోజుల్లో అత్యంత సంపన్నవంతుడు. 1668లో "Brief Observations" ప్రచురించాడు. అందులో డచ్ దేశం విజయానికి కారణాలను గురించి చర్చించాడు. అందుకు 15 కారణాలు చెప్పాడు. వాటిలో పొదుపు, ప్రతిభ గల వలసదారులను అనుమతించటంతోపాటు తక్కువ వడ్డీరేట్లు కూడా ఒక అంశం. మిగులు వ్యాపార శేషం వైపు మొగ్గుచూపాడు. దిగుమతులు పూర్తిగా నివారించటం సాధ్యం కాదన్నాడు. సర్ థామస్ మన్ లాగే చైల్డ్ కూడా ఒక దేశం తన దృష్టిని ఒక ప్రత్యేకమైన వ్యాపార శేషం వైపు కంటే సాధారణ వ్యాపార శేషం వైపు మళ్లించాలని పట్టుబట్టాడు. తక్కువ వడ్డీ రేటు వాణిజ్య విస్తరణను ప్రోత్సహిస్తుందని చైల్డ్ గట్టిగా వాదించాడు. హాలండ్ లో వడ్డీరేటు తక్కువగా ఉన్నందువల్లనే వాణిజ్యంలో ఇంగ్లాండ్ కంటే ఆ దేశం ముందుందని ఉదహరించాడు. వలస ఆర్థికవ్యవస్థ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. దానిని దేశీయ ఉపాధితో అనుసంధానించాడు. విదేశాలకు వలసవల్ల దేశీయవస్తువులకు వలసదేశాల్లో డిమాండు పెరగవచ్చని, అది స్వదేశంలో ఉద్యోగిత పెరగటానికి దోహదపడుతుందని వాదించాడు.. అయితే అది వలస దేశం స్వభావం మీద ఆధారపడి ఉంటుందని కూడా అన్నాడు. చివరలో మిగులు వ్యాపారశేషం వాదన వదిలివేశాడు. బంగారం వెండి ఇతరదేశాలలోకి బదిలీ అయినా, స్వేచ్ఛా వ్యాపారం ఎక్కువ విలువైనదిగా భావించాడు. ఆ విధంగా ఉదార వాణిజ్యవాదానికి నాంది పలికాడు. అయితే వలస వ్యాపారంపై గుత్తాధిపత్యం సాధించాలని సూచించాడు. తూర్పు ఇండియా కంపెనీ విధానాన్ని తీవ్రంగా సమర్థించాడు. అధిక జనాభా, స్వేచ్ఛా వలస, పేదలకు ఉద్యోగిత విధానాలను ప్రోత్సహించాడు

**7) చార్లెస్ దేవెనాంట్ (1656-1714)**

దేవెనాంట్ ఇంగ్లాండ్ కు చెందిన ఆర్థిక వేత్త, రాజకీయవేత్త. ప్రముఖ వాణిజ్యవాది. దిగుమతుల మీద పరిమితులు విధించాలని, దేశీయ వస్తువుల ఉత్పత్తి వ్యయం తగ్గించితే ఎగుమతులు పెంచవచ్చనీ సూచించాడు. ద్రవ్య విలువ దాని కొరత మీద ఆధార పడుతుందని పేర్కొన్నాడు. బంగారం, వెండిని సరియైన ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలని, లేకపోతే అవి పనికి రాకుండా పోతాయని హెచ్చరించాడు. జీవనాధారస్థాయి వేతనాల వద్ద అధిక జనాభాకు ఉద్యోగిత కల్పించవచ్చని

ఆ విధంగా దేశ సంపద వృద్ధి అవుతుందనీ అన్నాడు. ప్రభుత్వ వ్యయం కోసం దీర్ఘకాలిక రుణాలు స్వీకరించటాన్ని దేవేనాంట్ వ్యతిరేకించాడు.

### 8) జోచిమ్ జార్జ్ డేరీశ్

డేరీశ్ జెనా విశ్వవిద్యాలయం ఆచార్యుడు. ఫ్రాంక్ ఫర్ట్ విశ్వవిద్యాలయంలో కామెరల్ సైన్సెస్ ఆచార్యుడుగా కూడా పనిచేశాడు. రాయల్ అకాడమీ స్థాపించాడు. నైపుణ్యం కన్నా మూలధనం ఖచ్చితమైన ఆదాయవనరు అన్నాడు. డారీస్ కామేరలిజం ను గ్రామీణ కామేరలిజం అని, పట్టణ కామేరలిజం అని రెండుగా వర్గీకరించాడు. మొదటిది ప్రకృతి శక్తులను గురించి అధ్యయనం చేస్తుంది. దానిలో సేద్యం, పశు పెంపకం ఉంటుంది. రెండవది కార్యశాలలో , పరిశ్రమలలో ప్రకృతికి సహాయపడే కళను గురించి అధ్యయనం చేస్తుంది. మూడవ విభాగం పోలీస్ సైన్స్ లేదా పాలిటీ, ఇది జనాభా, విద్య మరియు పేదల సంరక్షణ మొదలైన విషయాలను పరిగణిస్తుంది. చివరగా, రాచరిక ఆర్థికవ్యవస్థ. ఇది రాజు ఆదాయానికి సంబంధించినది. ఉత్పత్తిదారులు వ్యయాలను క్షుణ్ణంగా పరిశీలించి, కొన్ని అంశాలను అనుమతించాలి అన్నాడు. (ఎ) ముడి పదార్థాలు; (బి) తుది ఉత్పత్తి విక్రయించబడే వరకు అటువంటి పదార్థాల విలువపై వడ్డీ; (స్) సాధనాల ధర; (డి) వాటి విలువ మరియు వాటి తరుగుదలపై వడ్డీ; (ఇ) శ్రమ; (ఎఫ్) వేతనాలపై వడ్డీ; (జి) ఉపయోగించిన భవనాల విలువపై వడ్డీ; మరియు (h) మార్కెటింగ్, అకౌంటింగ్ మొదలైనవాటికి సంబంధించిన ఖర్చులు. అంతిమ విశ్లేషణలో, "ఈ వస్తువులు మూలధనంగా స్థాపించబడినప్పుడు మరియు ఉత్పత్తికి వచ్చిన ధర ఈ మూలధనాన్ని వడ్డీతో భర్తీ చేసినప్పుడు, వ్యాపారం నిర్వహించబడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. లాభంతో కొనసాగుతుంది."

బంగారం,వెండి ఎగుమతులను సంపూర్ణంగా నిషేధించటాన్ని అతను వ్యతిరేకించాడు. దేశానికి ప్రయోజనకరం కానంతవరకే వాటి ఎగుమతులను నిరోధించవచ్చు అన్నాడు. దేశ శ్రేయస్సు పెంచటానికి ఉపయోగపడే సందర్భంలో బంగారం, వెండిని ఎగుమతి చేయటం రాజకీయ చతురతకు నిదర్శనం అన్నాడు. ఎగుమతుల వాణిజ్యంపై ఆంక్షలు విధించాలనే ఆలోచనను ఆయన వ్యతిరేకించాడు. డేరీస్ ప్రకారం విలువైన లోహాలతో వస్తువులను మార్పిడి చేసుకోవడం ఎల్లప్పుడూ లాభదాయకం కాదు. అతను కొన్ని పరిస్థితులలో మాత్రమే వస్తుమార్పిడి ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తాడు. అతని ప్రకారం, జనసాంద్రత దేశసంపదకు మూలం. అది ఆహార సరఫరా, వాణిజ్యం మరియు రాజు ఆదాయాన్ని పెంచుతుంది. రక్షణకు ముఖ్యమైనది.

### 10) జోహానెస్ నేజ్నరిచ్ గాట్లెబ్ వాన్ జస్టి

జర్మనీ వాణిజ్యవాదాన్ని కామెరలిజం అంటారు. అది పరిపాలనకు సంబంధించిన శాస్త్రం. వాన్ జస్టీ వియన్నా విశ్వవిద్యాలయంలో కామెరల్ శాస్త్రాల ఆచార్యుడు. నియో కామేరలిజానికి చెందిన అతను గొప్ప రచయిత. అతని అభిప్రాయాలు 1755లో ప్రచురించబడిన “Political Economy or a Systematic Treatise on all Economic and Kameral Sciences” అనే పుస్తకంలో ఉన్నాయి. ఈ పుస్తకంలో అతను కామెరలిస్టిక్ సిద్ధాంతాలను క్లుప్తీకరించాడు. జస్టి ప్రకారం, ఆర్థిక శాస్త్రం ప్రైవేట్ వ్యక్తుల వనరుల పెరుగుదల, నిర్వహణ గురించి వివరిస్తుంది. ప్రభుత్వానికి సంబంధించిన అదే విషయాలను గురించి కామెరల్ సైన్స్ వివరిస్తుంది. యువరాజు ఆదాయం, దాని పంపిణీ, నిర్వహణ, మరియు యువరాజు రాజకీయ వ్యవహారాల పరిపాలన గురించి అధ్యయనం చేస్తుంది.

మూడు మౌలిక అంశాలు రాష్ట్ర సౌభాగ్యానికి దారి తీస్తాయని వాన్ జస్టి చెప్పాడు. అవి: స్వేచ్ఛ, ఆస్తి హక్కుల భద్రత మరియు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ. మంచి ప్రభుత్వం, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ, అపరిమితమైన జనాభా పెరుగుదల రాష్ట్ర సంపదను ఏ మేరకునైనా పెంచవచ్చు. అతను వాణిజ్యానికి మరియు అనుకూల వ్యాపార శేషానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చినప్పటికీ, వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తగ్గించలేదు.

పన్నుల విధింపునకు జస్టి కొన్ని నిబంధనలను నిర్ణయించాడు. అవి: (ఎ) పన్నులు ఇష్టపూర్వకంగా చెల్లించే విధంగా విధించబడాలి. (బి) ప్రవర్తనా స్వేచ్ఛ, పరపతి మొదలైన అంశాలకు అడ్డుతగులుతూ పన్నులు పరిశ్రమ, వాణిజ్యం పురోగతిని అడ్డుకోకూడదు. (సి) వాటిని సాపేక్ష సమానత్వంతో విధించాలి. (iv) అవి నిశ్చితమైనవి, నిజమైనవిగా ఉండాలి, ఏ వస్తువుల మీద విధిస్తే ఖచ్చితంగా మరియు నిజాయితీగా వసూలుచేయటానికి వీలవుతుందో అటువంటి పన్నులు విధించాలి. (v) వసూలు చేయటానికి, కనిష్ట సంఖ్యలోమాత్రమే అధికారులు అవసరమయ్యే పన్నులను విధించాలి.

(vi) చెల్లింపు సమయం మరియు మొత్తం ప్రజలకు అత్యంత సౌకర్యవంతంగా ఉండే విధంగా వాటిని విధించాలి.

### 3.7 వాణిజ్యవాదం క్షీణత

పద్దెనిమిదవ శతాబ్దం ముగిసే నాటికి ఇంగ్లండ్, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో వాణిజ్యవాదం క్షీణించింది. అందుకు ప్రధాన కారణాలు కింది విధంగా ఉన్నాయి:

1. ఆడమ్ స్మిత్ ఆలోచనల ప్రభావంతో, 'అధికార విధానం' (Policy of Power)స్థానంలో 'పుష్కల విధానం' (Policy of Plenty) ప్రారంభమైంది.
2. దేశీయ మరియు అంతర్జాతీయ బ్యాంకింగ్ అభివృద్ధి, బులియన్ (బంగారం, వెండి), నాణేల ప్రాముఖ్యతను తగ్గించింది.
3. మార్కెట్ ఆర్థికవ్యవస్థ విస్తరణ వల్ల బంగారం, వెండి కంటే స్థిరాస్థి, కర్మాగారాలు, యంత్రాలు సంపద యొక్క చిహ్నాలుగా భావించబడ్డాయి.
4. పారిశ్రామిక విప్లవం సమయంలో జరిగిన ఆర్థికవృద్ధి, సమాజం గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహించడం, నియంత్రించడం కంటే పోటీ శక్తులు, స్వేచ్ఛా వ్యాపార విధానం మీద ఆధారపడటానికి వీలు కలుగచేసింది. .
5. శాస్త్ర, సాంకేతిక రంగాలలో సాధించిన గొప్ప పురోగతి వల్ల , ఒక దేశం తన పొరుగు దేశాన్ని పేదరికం పాలు చేయటం ద్వారా మాత్రమే కాకుండా, ప్రకృతి శక్తులను మరింత సమర్ధవంతంగా ఉపయోగించుకోవటం ద్వారా కూడా సంపన్నవంతం కావచ్చని బోధించింది. అన్ని దేశాల సంపదను ఏకకాలంలో పెంచవచ్చని కూడా గుర్తించబడింది.
6. వాణిజ్యవాద కాలంలో, ఆర్థికజీవితం ఎక్కువగా నియంత్రించబడింది. వస్తువుల నాణ్యతను రక్షించడానికి అనేక నిబంధనలు ఉన్నాయి. కానీ ఒకప్పుడు అవసరమైన ఈ నిబంధనలు చివరికి పురోగతికి అవరోధంగా మారాయి. కాబట్టి నిబంధనలను ఉపసంహరించుకున్నారు. కానీ ఇప్పటి కాలం నుండి వాణిజ్యవాద సిద్ధాం తాలు పూర్తిగా అదృశ్యం కాలేదని మనం గుర్తుంచుకోవాలి. ఇప్పుడు అమలులో ఉన్న ఆలోచనలు, విధానాలు కొన్ని వాణిజ్యవాదుల భావనలను పోలి ఉన్నాయి. నవ్య వాణిజ్యవాద అధ్యయనం ఈ విషయాన్ని వివరిస్తుంది.

### 3.8 నవ్య వాణిజ్యవాదం (Neo-mercantilism)

పద్దెనిమిదవ శతాబ్దం చివరి నాటికి, ఆడమ్ స్మిత్ బోధనల ప్రభావంతో, ఇంగ్లండ్ మరియుప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో వాణిజ్యవాదం క్షీణిం చింది. "పుష్కలంగా ఉన్న విధానం" "అధికార విధానం" స్థానంలో ప్రారంభమైంది. వ్యక్తివాదం, ఆంక్షలు లేని పోటీ, స్వేచ్ఛావాణిజ్యం ప్రధాన లక్షణాలుగా గల స్వేచ్ఛా వ్యాపార విధాన సూత్రాలు ఒక శతాబ్దానికి పైగా ఆధిపత్యం కలిగి ఉంది. గ్రేట్ బ్రిటన్లో స్వేచ్ఛావ్యాపారవిధానం నేపథ్యంలో పారిశ్రామిక విప్లవం ఏర్పడింది. కానీ 19వ శతాబ్దం చివరి నాటికి, స్వేచ్ఛా వ్యాపార విధానం ఆలోచనలు నెమ్మదిగా క్షీణించాయి. 20 వ శతాబ్దం ప్రారంభంలో, అభిప్రాయం ప్రబలంగా ఉంది పరిశ్రమ, వాణిజ్యాలకు ప్రభుత్వం తప్పనిసరిగా సహాయం చేయాలి వాటిని ప్రోత్సహించాలి అనే అభిప్రాయం బలపడింది. పరిశ్రమకు, ప్రభుత్వ ప్రోత్సాహం, సహాయం అందించే కొత్త విధానాన్ని నవ్య వాణిజ్యవాదం అంటారు.

నవ్య వాణిజ్యవాద విధానం వాణిజ్యవాదం తిరిగి రావడానికి జరిగిన ఉద్యమం కాదని గమనించాలి. వాణిజ్య వాదం రాజ్య నియంత్రణలో వర్తకం అభివృద్ధిపై నొక్కిచెప్పినప్పటికీ, నవ్య వాణిజ్య వాద విధానం నియంత్రణ కాకుండా సహాయం, మద్దతు, రక్షణ వంటి రాజ్య కార్యాచరణను ఊహించింది. మొదటి ప్రపంచయుద్ధం తర్వాత, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్లు సాధారణ వాణిజ్యవాద విధానాలను అనుసరించాయి. బంగారాన్ని కూడబెట్టుకోవడంపై వారు దృష్టి సారించారు. వారు అధిక సుంకాలు విధించారు, స్థిరమైన దిగుమతి కోటాలు, అనేక వినిమయ పరిమితులను రూపొందించారు. పై విధానాలు రాజకీయ ప్రయోజనాల ఆధారంగా రూపొందించినవి.. ఇంకా, వారు ఆర్థిక

ఇబ్బందుల నుండి ఆర్థిక వ్యవస్థను రక్షించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. జాతీయవాద స్ఫూర్తి బలపడింది. ఇరవయ్యవ, ముప్పయ్యవ దశాబ్దాల కాలంలో, వాణిజ్యవాద కాలంలో ఉన్న పరిస్థితులే ఉన్నాయి. ఉదాహరణకు, గొప్ప యుద్ధాలు, వేగవంతమైన పారిశ్రామిక, ఆర్థిక మార్పులు, కరెన్సీ, ధరల అస్థిరత, బంగారం కోసం అంతర్జాతీయ పోటీ, ప్రభుత్వంలో అధికారాన్ని కేంద్రీకరించే ధోరణి ఉన్నాయి. అయితే,యుద్ధానంతర కాలంలోని నవ్య వాణిజ్య వాదం పాత వాణిజ్య వాదం నుండి అనేక అంశాలలో విభిన్నంగా ఉందని మనం గమనించాలి. హనీ ప్రకారం, నవ్యవాణిజ్యవాదం " నియంతృత్వం కింద పూర్తి కేంద్రీకరణ ద్వారా లేదా 'ప్రజాస్వామ్య' రూపంలో 'రెజిమెంటేషన్' కింద సామూహిక చర్య ద్వారా ఆర్థికజీవితం యొక్క సమర్థవంతమైన 'సామాజిక ప్రణాళిక' పై ఎక్కువ ఆధారపడి ఉంటుంది.. ఇది చాలా గొప్ప మరియు మరింత ఖచ్చితమైన గణాంక సమాచారం ద్వారా మద్దతు పొందింది.

### 3.9 అభివృద్ధి చెందని దేశాలు - వాణిజ్యవాదం

వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ పాత్ర, ద్రవ్యం, మూలధనం, విదేశీ వాణిజ్యం, జనాభా వంటి ఆర్థికవృద్ధికి సంబంధించిన అనేక అంశాలను గురించి వాణిజ్యవాదులు ఆలోచించి తమ అభిప్రాయాలూ వ్యక్తం చేశారు. వారి ఆర్థికపరమైన ఆలోచనలు కొన్ని నేటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు వర్తిస్తాయి. కొన్ని వర్తించవు.

#### 1) ప్రభుత్వ జోక్యం

ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వజోక్యం అవసరమని వాణిజ్య వాదుల అభిప్రాయం. నేడు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కూడా ఈ సూత్రం వర్తిస్తుంది. ఆర్థికాభివృద్ధి జరగాలంటే ముందుగా కొన్ని వ్యవస్థాపూర్వక మార్పులు అవసరం అవుతాయి. అవి ప్రభుత్వ జోక్యం వల్ల మాత్రమే సాధ్యం అవుతాయి. ఉదాహరణకు భాతదేశంలో వ్యవసాయాభివృద్ధికి భూసంస్కరణలు అవసరమయ్యాయి. ప్రభుత్వం జమీందారీ పద్ధతి రద్దు చేసింది. కౌలు సంస్కరణలు ప్రవేశపెట్టింది. భూ గరిష్ఠ పరిమితి చట్టం తెచ్చింది. అదేవిధంగా ఆర్థిక సంస్కరణలుకూడా ప్రభుత్వ జోక్యమే.

#### 2) విదేశీ వ్యాపారం

దేశ సంపద పెంచుకోవటానికి విదేశీ వ్యాపారాన్ని ఒక తప్పని సరి సాధనంగా వాణిజ్యవాదులు భావించారు. విదేశ వ్యాపారం ద్వారా బంగారం, వెండి సంపాదించుకోవాలని సూచించారు. నేటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఎక్కువగా విదేశీ మారక ద్రవ్యం అవసరం. పారిశ్రామికీకరణకు అవసరమైన ఆధునిక యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవాలన్నా, కొరత ఉన్న ఆహార పదార్థాలను, రసాయనాలు, ఎరువులు మొదలైన ఉత్పాదక వస్తువులను దిగుమతి చేసుకోవాలన్నా విదేశీ మారక ద్రవ్యం కావాలి. విదేశీ పెట్టుబడులు కావాలి. ఇందుకోసం అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎగుమతులు పెంచుకోవాలి. దిగుమతులు తగ్గించుకోవాలి. భారతప్రభుత్వం కూడా ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇస్తుంది. దిగుమతులను నియంత్రిస్తుంది.

#### 3) పన్నుల విధానం

వాణిజ్యవాదులు

ఆవాణిజ్యవాదం బాగా వృద్ధి చెందిన దేశాలు, కొన్ని అంశాలలో, ఈ నాటి అభివృద్ధి చెందుతున్న దేశాలను పోలి ఉంటాయి. ఉదాహరణకు, ఇంగ్లండ్, పశ్చిమ ఐరోపాలు ఇప్పటి అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల కంటే, ముఖ్యంగా భారతదేశం వంటి అధిక జనాభా గల దేశాల కంటే మెరుగైన వనరులను కలిగి ఉన్నాయి. వాటిలో ఆర్థికాభివృద్ధికి జనాభా చాలా నెమ్మదిగా పెరుగుతోంది. మానవ-భూమి నిష్పత్తి అనుకూలంగా ఉంది. అంతర్జాతీయంగా రుణాలు ఎక్కువగా తీసుకోలేదు. అయితే ఈనాడు అభివృద్ధి చెందుతున్న దేశాలలో వలెనే నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత చాలా ఎక్కువ. గతంలో కంటే నేడు అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతర్జాతీయ బదిలీ సంబంధాలు మెరుగ్గా ఉన్నాయి.

"అరిష్టాలకు విరుగుడు అధికారిక జోక్యమే" నని వాణిజ్యవాదులు విశ్వసించారని హెక్స్చర్ అభిప్రాయం. నేటికీ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో, ఆర్థికవృద్ధి ప్రక్రియలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోంది. ఇంగ్లండ్, ఫ్రాన్స్ , జర్మనీల ఆర్థికార్థిభివృద్ధి ఆ ప్రభుత్వాల జోక్య రహిత (స్వేచ్ఛా వ్యాపార)) విధానంలో మిలియన్ల మంది ప్రైవేట్ వ్యవస్థాపకుల కార్యకలాపాల ద్వారా సాధ్యమైంది. కానీ ప్రైవేట్ వ్యవస్థాపక నైపుణ్యాల కొరతవల్ల , అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వమే ప్రధాన పాత్ర పోషించవలసి వస్తున్నది. అంతే కాదు. న్యాయంతో కూడిన వృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో ఉత్పత్తి, పంపిణీని ప్రభుత్వమే నియంత్రించవలసి ఉంది.

ఆర్థికవృద్ధి ప్రక్రియలో వ్యవసాయేతర రంగాలయిన విదేశీ వాణిజ్యం తయారీ రంగాల ప్రాత్రను వ్యూహాత్మకంగా వాణిజ్యవాదులు పరిగణించారు. ప్రభుత్వ నియంత్రణ, సహాయం ద్వారా విదేశీ

వాణిజ్యం, తయారీ రంగాలలో సాధించే అభివృద్ధి వల్ల వ్యవసాయం, ఇతర అల్ప వ్యూహాత్మక రంగాలలో కూడా అభివృద్ధి సాధించవచ్చని వారు భావించారు. కానీ భారతదేశం వంటి చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రధానంగా వ్యవసాయ ప్రాధాన్యత గల దేశాలు. ఉదాహరణకు, భారతదేశంలో, టీ, జనపనార, పత్తి, చక్కెర వంటి సంప్రదాయ ఎగుమతులు చాలా వరకు ప్రత్యక్షంగాగానీ లేదా పరోక్షంగా గానీ వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయి. వ్యవసాయం విఫలమైతే, ప్రణాళికలు విఫలమవుతాయి కాబట్టి వ్యవసాయ పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వాస్తవానికి, పెరుగుతున్న జనాభాకు వ్యవసాయం మాత్రమే మద్దతు ఇవ్వదు. పెట్టుబడికి అవసరమైన మిగులును ఉత్పత్తి చేయదు.

జనాభాకు సంబంధించి, భారత దేశం వాణిజ్యవాదుల విధానం కాకుండా మాల్థస్ బోధనలను అనుసరించాలి. భారత దేశంలో ఖచ్చితంగా జనాభా నియంత్రణ అవసరం. వాణిజ్యవాదులు అన్ని సమయాల్లో ఆర్థికార్థిభివృద్ధిలో ద్రవ్యానికి అత్యంత ముఖ్యమైన పాత్రను కేటాయించారు. ఆర్థికార్థిభివృద్ధికి డబ్బు అవసరమన్నది నిజం. కానీ ఆర్థికవ్యవస్థలో కొన్ని అడ్డంకులు ఏర్పడినప్పుడల్లా, అధిక ద్రవ్యం ధరల పెరుగుదలకు దారి తీస్తుంది. ద్రవ్యాన్ని మరింత పెంచడం వల్ల ఉద్యోగిత పెరగడానికి బదులు పెరిగే ధరలు పెరగటానికి కారణమయ్యే పరిస్థితులను వివరించడంలో వాణిజ్యవాదులు విఫలమయ్యారు. ఈ విధంగా వాణిజ్యవాదులు ఆర్థికార్థిభివృద్ధిలో ద్రవ్యం పాత్రను గుర్తించినప్పటికీ, ఈ పాత్రను అతిశయోక్తి చేసి "వాస్తవ " కారకాల పాత్రను తక్కువగా అంచనా వేశారు. ఎక్కువ ద్రవ్యం, ప్రత్యేకించి, కాగితం ద్రవ్యం కొన్నిసార్లు ద్రవ్యోల్బణ ఒత్తిడిని సృష్టించవచ్చు. భారతదేశమే ఇందుకు ఉదాహరణ.

అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రధాన సమస్యలలో మూలధన లోపం ఒకటి. విదేశీ సహాయం అనిశ్చితమైనది. ఎల్లప్పుడూ దాని మీద ఆధారపడ కూడదు. స్వయం సహాయమే ఉత్తమ సహాయం. ఎగుమతులను ప్రోత్సహించడం ద్వారా మూలధన సంచయనాన్ని ప్రోత్సహించవచ్చు. నేటికీ అంతర్జాతీయ ద్రవ్య లావాదేవీలలో బంగారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎగుమతులను ప్రోత్సహించడం ద్వారా మాత్రమే అభివృద్ధి చెందుతున్న దేశాలు తగినంత బంగారం, విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించగలవు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో, విదేశీ మారకద్రవ్యానికి చాలా కొరత ఉందని ఎవరూ కాదనలేరు. ఎగుమతులను పెంచడం, దిగుమతులను తగ్గించడం ద్వారా వాణిజ్యంలో అనుకూలమైన వ్యాపార శేషాన్ని సాధించవలసిన అవసరం ఉంది. వాణిజ్యవాద విధానంలోని ఈ భాగం చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించినది. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రభుత్వాలు ఎగుమతి రంగానికి ఆర్థిక, ఆర్థికేతర సహాయాన్ని అందిస్తాయి. విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయడానికి అనవసరమైన వస్తువుల దిగుమతులను పరిమితం చేయాలి. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి తమ దిగుమతుల పట్ల ఉదార వాణిజ్య నిబంధనలను కలిగి ఉండేలా ఒప్పించవచ్చు. కానీ దురదృష్టవష్ట శాత్తు, నేటి ధనిక దేశాలు కొన్ని పేద దేశాలతో తమ వాణిజ్య సంబంధాలలో ఏదో ఒక రూపంలో వ్యాపారవాద విధానాలను అనుసరిస్తున్నాయి. చాలా పేద దేశాల చెల్లింపులశేషంలో దీర్ఘకాలిక లోటుకు ఇది ఒక కారణం.

### 3.10 సారాంశము

16 వ శతాబ్దం చివరి నుంచి 18 వ శతాబ్దం మధ్యకాలం వరకు ఇంగ్లండు, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్ లోనూ ఐరోపాలోని కొన్ని ఇతర ప్రాంతాలలోను ఆధిక్యత కలిగి ప్రచారంలో ఉన్న ఆర్థిక భావనలను, విధానాలను వాణిజ్య వాదం అనవచ్చు. వాణిజ్యవాదం ఓ క్రమబద్ధమైన, నిర్దిష్టమైన, శాస్త్రీయమైన సిద్ధాంతం కాదు. అది ఆ కాలంలో ఉమ్మడిగా ప్రచారంలో ఉన్న అనేక సైద్ధాంతిక ప్రవృత్తుల మిశ్రమం. రాజ్యం యొక్క శక్తినీ, సంపదను పెంచే సాధనంగా విదేశీ వ్యాపారానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. బంగారం, వెండి నిల్వలు సంపదకు చిహ్నంగా బావించబడ్డాయి. అవి ద్రవ్యంగా చలామణీ అయ్యాయి. దిగుమతులను పరిమితం చేసి ఎగుమతులను పెంచటం ద్వారా అనుకూల వ్యాపార శేషం సాధించాలని వాణిజ్యవాదులు సూచించారు. ఇందుకు ప్రభుత్వజోక్యం అవసరమయింది. రాజును సర్వాధికారిగాభావించారు. దిగుమతులపై అధిక పన్నుల విధింపు, లేదా పరిమితులు ఎగుమతులకు పన్ను రాయితీలు, వ్యయంపై నియంత్రణలు, ముడిపదార్థాల ఎగుమతులపై ఆంక్షలు మొదలైన చర్యలను వాణిజ్యవాదం సారాంశంగా పేర్కొనవచ్చు. మొదటి తరం వాణిజ్యవాదులు దేశంలో ఉన్న బంగారం, వెండి పరిమాణంపై దేశ సంపద ఆధారపడి ఉంటుందని భావించి, . ద్రవ్యంగా బంగారం వెండికి ఇచ్చిన ప్రాధాన్యత దృష్ట్యా వాణిజ్యవాదాన్ని ఇంగ్లాండులో బులియనిజం అన్నారు. బులియన్ అంటే బంగారం, వెండి. ఫ్రాన్సులో వాణిజ్యవాదం అభివృద్ధి చెందటానికి ఆ దేశ ఆర్థికమంత్రి కాల్బర్ట్ ప్రధాన కారకుడు. అందువల్ల ఆ దేశంలో వాణిజ్యవాదాన్ని

ఆయన పేరుతో కాల్బర్టిజమ్  అని పిలుస్తారు. జర్మనీ, ఆస్ట్రియాలో కామెరిలిజం అని అంటారు. మధ్యయుగంలో "కామెరా" అంటే ప్రభుత్వ రాబడిని దాచి ఉంచే స్థలం అని అర్థం.

కోల్ అభిప్రాయం ప్రకారం, " ఆర్థిక క్షేత్రంలో పనిచేస్తూ జాతీయ రాజ్యం తన శక్తిని, సంపదను, సౌభాగ్యాన్ని పెంచుకోవటం కోసం ఆనాటి పరిస్థితులలో ఉత్పన్నమైన సిద్ధాంతాలు, విధానాలు, అలవాట్లను వాణిజ్యవాదంగా పిలవవచ్చు". "మధ్యయుగపు ఆలోచనలు, అలవాట్లను వ్యతిరేకించే యుద్ధంగా"  వాణిజ్యవాదాన్ని లకాచ్ మన్ వర్ణించాడు. ఎడ్మండ్ విట్టేకర్ దృష్టిలో "వాణిజ్యవాదం రాజకీయ జాతీయవాదం ప్రతిరూపం"

అసలైన వాణిజ్యవాదం 17 వ శతాబ్దంవరకూ మొదలు కాలేదని కన్నన్ అభిప్రాయం. పారిశ్రామిక విప్లవం వల్ల ఏర్పడిన పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం చేత అది ప్రభావితం అయింది. విదేశ వ్యాపారాన్ని ప్రోత్సహించింది. అయితే వాణిజ్యవాదం 15 వ శతాబ్దం ఆరంభంలోనే మొదలయిందని అలెగ్జాండర్ గ్రే భావించాడు. ఏది ఏమైనా మూడు దశాబ్దాల కాలంలో రాజకీయంగా విచ్ఛిన్నమవుతున్న ఐరోపాను సమైక్యపరచటానికి వాణిజ్యవాదం ఉపయోగపడింది. కానీ క్రమంగా వాణిజ్యవాదం క్షీణించింది. ప్రకృతి ధర్మ వాదం అవతరించింది. ఆదమ్ స్మిత్ , సంప్రదాయ ఆర్థిక వేత్తలు వాణిజ్యవాదాన్ని వ్యతిరేకించారు. స్వేచ్ఛా వ్యాపార విధానాన్ని సమర్థించే సంప్రదాయవాదులు ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యాన్ని నిరసించారు. మార్కెట్ ఆర్థికవ్యవస్థను సమర్థించారు, బంగారం, వెండి కంటే స్థిరాస్థి, కర్మాగారాలు, యంత్రాలు సంపద యొక్క చిహ్నాలుగా భావించబడ్డాయి. ఇరుగుపొరుగు దేశాలను దోపిడీ చేయకుండా స్వదేశంలో ఉన్న ఆర్థిక వనరులను సమర్థబతంగా ఉపయోగించుకోవడంద్వారా దేశాన్ని సంపన్నవంతం చేసుకో సూచించారు.

## 3.11 ముఖ్య పదాలు

1. బులియనిజం
2. కాల్బర్టిజమ్
3. కేమరలిజం
4. వాణిజ్యవాదం ( మర్కెంటైలిజం)
5. జాతీయవాదం
6. ప్రాకృతిక ఆర్థిక వ్యవస్థ
7. ద్రవ్య ఆర్థిక వ్యవస్థ
8. వినిమయ ఆర్థిక వ్యవస్థ
9. అనుకూల వ్యాపార శేషం
10. స్వేచ్ఛా వ్యాపార విధానం
11. నవ్య వాణిజ్య విధానం

**3.12** స్వయం సమీక్ష ప్రశ్నలు

1. వాణిజ్య వాదం అనగానేమి? వాణిజ్యవాదం ఆవిర్భవించటానికి తోడ్పడిన పరిస్థితులను విశదీకరించుము.
2. వాణిజ్యవాదం లక్షణాలను, మౌలిక భావనలను విపులీకరించుము,
3. వాణిజ్యవాదం ప్రధాన లక్ష్యం ఏది? దానిని సాధించటానికి వాణిజ్యవాదులు చేసిన సూచనలను విశ్లేషించుము.
4. వాణిజ్యవాదుల తత్వాన్ని విమర్శనాత్మకంగా వివరింపుము.
5. ఉత్పత్తి, విలువ, ధరకు సంబంధించి వాణిజ్యవాదుల ఆలోచనలను పరిశీలింపుము.
6. వాణిజ్యవాదంపై విమర్శలను గురించి చర్చించి, వాణిజ్యవాదానికంటే నవ్య-వాణిజ్యవాదం ఏవిధంగా భిన్నమైనదో వివరించుము.

## 3.13 చదువదగిన పుస్తకాలు

1. Alexander Grey : The Development of Economic Doctrines
2. Eric Roll : A History of Economic Thought
3. L.H. Haney : The Development of Economic Doctrines
4. Robert Lekachmen : A History of Economic Ideas

5. S.K. Srivatsava : History of Economic Thought
6. T.N.Hajela : History of Economic Thought
7. V. Lokanathan : A History of Economic Thought
8. M.L.Jinghan, M.Girija,L.Sasikala: History of Economic Thought

పాఠం 4

# ప్రకృతి ధర్మ వాదం

**పాఠ్య నిర్మాణ క్రమం**

4.0 లక్ష్యాలు

4.1 ఉపోద్ఘాతం

4.2 ప్రకృతిధర్మవాదం ఆవిర్భావానికి కారణాలు

4.3 ప్రకృతిధర్మవాదం – సాంఘిక తత్వం

4.4 ప్రకృతిధర్మవాదం – ఆర్థిక విశ్లేషణ

4.5 అనువర్తిత ఆర్థికశాస్త్రం పై (Applied Economics) ప్రకృతిధర్మవాదుల ప్రభావం

4.6 ప్రకృతి ధర్మవాదం- ఆర్థిక వృద్ధి

4.7 ప్రకృతిధర్మవాదులు – ప్రతినిధులు

4.8 ప్రకృతిధర్మవాదం – విమర్శ

4.9 ప్రకృతిధర్మవాదం – అభివృద్ధి చెందినదేశాలు

4.10 సారాంశం

4.11 ముఖ్యపదాలు

4.12 స్వయం సమీక్షా ప్రశ్నలు

4.13 చదువదగిన పుస్తకాలు

4.7 ముఖ్యపదాలు

4.8 స్వయం సమీక్ష ప్రశ్నలు

4.9 చదువవలసిన పుస్తకాలు

## 4.0 లక్ష్యాలు

ఈ పాఠ్యాంశం చదివిన తరువాత మీరు కింది సామర్థ్యాలు చూపగలరు.

1. ప్రకృతిధర్మవాదం ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు వివరించగలరు
2. పృకృత్తిధర్మవాదానికి ఆధారమైన ముఖ్య భావనలను విశ్లేషించగలరు.
3. ప్రకృతిధార్వాడ సిద్ధాంతాలను విమర్శనపూర్వకముగా చర్చించగలరు
4. ప్రకృతిధర్మవాదానికి ముఖ్య ప్రతినిధులైనవారి ఆలోచనలను సరిపోల్చి విపులీకరించగలరు.

## 4.1 ఉపోద్ఘాతం

పద్దెనిమిదవ శతాబ్దం మధ్యకాలంలో ఫ్రాన్సులో అభివృద్ధి చెందిన ఆర్థిక సూత్రాలు, సిద్ధాంతాలను కలిపి ఉమ్మడిగా ప్రకృతి ధర్మ వాదం(Physiocracy) అంటారు. ఆ సిద్ధాంతాలను అభివృద్ధిచేసిన రచయితల సమూహాన్ని ప్రకృతి ధర్మ వాదులు (Physiocrats) అని పిలుస్తారు. 'Physiocracy' అనే ఆంగ్ల పదానికి 'physiocratie' గ్రీకు పదం మూలం. దీనిని డ్యూపాంట్ డి నేమర్స్ అనే ఫ్రెంచి రచయిత 1768 లో తొలిసారి ఉపయోగించాడు. ఫిజియోక్రసీ అంటే ప్రాకృతిక నియమం అని అర్థం. ప్రకృతిధర్మవాదులు ప్రకృతికి ఉన్నత స్థానం ఇచ్చారు. ప్రకృతి ధర్మాలను గౌరవించారు. ఆర్థిక ప్రక్రియలలో అంతర్లీనంగా ఇమిడి ఉన్న సూత్రాలను తొలిసారిగా అవగాహన చేసుకొని సిద్ధాంతీకరణకు ప్రయత్నం చేసినవారు ప్రకృతిధర్మ వాదులు. అందువల్ల వారిని అర్థశాస్త్ర వ్యవస్థాపకులుగా పరిగణిస్తారు. "ప్రకృతి ధర్మ వాదులు అర్థశాస్త్రం యొక్క నిజమైన వ్యవస్థాపకులు" అని హేనీ అన్నాడు. ప్రకృతిధర్మవాదాన్ని ప్రథమ ఆర్థిక చింతన పాఠశాలగా (School of Economic Thought) భావిస్తారు. ఆర్థిక ఉదారవాదాన్ని ప్రకృతిధర్మవాదులే ప్రవేశపెట్టారని ఓ.హెచ్. టేలర్ అన్నాడు. నిజానికి, అర్థశాస్త్ర పితామహుడుగా వినుతికెక్కిన ఆడమ్ స్మిత్ ప్రకృతిధర్మవాదుల ఆర్థిక ఆలోచన వలన ఎక్కువగా ప్రభావితమయ్యాడు. ప్రకృతి ధర్మవాదం వాణిజ్యవాదంపై తిరుగుబాటుగా వర్ణించబడింది. వాణిజ్యవాదుల విధానాలు దేశాలకు మంచి చేయటంకంటే ఎక్కువ చెడు చేశాయని ప్రకృతిధర్మవాదులు విమర్శించారు.

ఒక ప్రాకృతిక క్రమం (natural order) ప్రకారం ఈ విశ్వం మొత్తం నడుస్తుందని ప్రకృతిధర్మవాదులు నమ్మారు. అందువల్ల ఆర్థికవ్యవస్థలో ప్రజల ఆర్థిక కార్యకలాపాలపై రాజ్య నియంత్రణ తగ్గించాలని, వారికి గరిష్టమైన ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలని వాదించారు. వారి ప్రధాన లక్ష్యం రాజుకు, దేశ ప్రజలకు ఉచ్ఛస్థితిలో సౌభాగ్యం అందించటం. ప్రకృతిధర్మవాదం వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యత దృష్ట్యా దానిని వ్యవసాయ పద్ధతి (Agricultural System) అని కూడా అంటారు. ఆడమ్ స్మిత్ దానిని వ్యవసాయ పాఠశాల (School of Agriculture) అని అన్నాడు.

సిద్ధాంతపరంగా ప్రకృతివాదం మూడు భావనల మీద ఆధారపడి అభివృద్ధి చేయబడింది. అవి:1) ప్రాకృతిక క్రమం 2) నికర ఉత్పత్తి 3) సంపద ప్రసరణ (చెలామణి)

ప్రకృతి ధర్మవాదులలో తత్వవేత్తలు, రాజ్యాధినేతలు, పరిపాలకులు, కవులు, వైద్యులు ఉన్నారు. వివిధవృత్తులకు చెందినవారైనా వారి ఆలోచనలలో ఏకీభావం ఉంది. ప్రకృతిధర్మవాదం ఉనికి రెండు దశాబ్దాల కాలం మాత్రమే. అయినప్పటికీ ప్రకృతిధర్మవాదుల ఆలోచనలు ఆర్థిక చింతనపైన అత్యంత ప్రభావం చూపించాయి.

### 4.1 ప్రకృతిధర్మవాద ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు

1750లలో ఫ్రాన్సులో నెలకొని ఉన్న అనేక ఆర్థిక,సాంఘిక, రాజకీయ పరిస్థితులు ప్రకృతి ధర్మవాదం ఆవిర్భావానికి దారితీశాయి. వాటిని కింది విధంగా వివరించవచ్చు.

#### 1) వాణిజ్యవాద విధానాలు

16వ , 17వ శతాబ్దాల కాలంలో ఫ్రాన్సులో అనుసరించబడిన వాణిజ్యవాద విధానాల ఫలితంగాను, ఆర్థిక మంత్రి కోల్బర్ట్ పదవీ కాలంలో అమలుచేయబడిన చర్యల ఫలితంగానూ 18వ శతాబ్దం ప్రారంభం నాటికి ఆ దేశ ఆర్థికవ్యవస్థ పరిస్థితి దిగజారింది. పరిశ్రమలకు, వర్తకానికీ ప్రాధాన్యత ఇవ్వబడింది. వ్యవసాయం నిర్లక్ష్యానికి గురి అయింది. పరిశ్రమపై ప్రభుత్వ

నియంత్రణ పెరిగింది. అయితే వాణిజ్యవాద విధానాలను అనుసరించడం దేశ ప్రగతికి, సంపదకు హానికరమని నిరూపించడానికి ఏదైనా ఆర్థిక సిద్ధాంతం అవసరం. సిద్ధాంత ప్రాతిపదికమీద కాకుండా వాణిజ్యవాదాన్ని ఎదుర్కోవటం సాధ్యం కాదు. అందువల్ల ప్రకృతిధర్మ వాదులు వాణిజ్యవాదంపై సైద్ధాంతిక ప్రాతిపదికన దాడి చేయటానికి ప్రయత్నించారు. అందులో వారు సఫలీకృతులయ్యారు.

**2) రాజదర్బారు దుబారా వ్యయం**

లూయిస్ XV, లూయిస్ VI చక్రవర్తులు తమ పరిపాలనా కాలంలో అనుసరించిన విధానాల వల్ల ఫ్రాన్సులో ఆర్థిక, సాంఘిక పరిస్థితులు దిగజారిపోయాయి. లూయిస్ IV చక్రవర్తి పాలనలో ఆర్థికమంత్రి కోల్బర్టు అమలు చేసిన విధానాలకన్నా ఎక్కువ దుష్ఫలితాలు కలుగచేశాయి. అవినీతి అంతులేకుండా పెరిగింది. రాజదర్బారు జీవితం క్షీణించింది. చక్రవర్తి ఆడంబరమైన, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడ్డాడు. దానివల్ల దుబారా వ్యయం పెరిగి, ప్రభుత్వ ఖజానా ఖాళీ అవటం మొదలయింది. రాబడికోసం అధికంగా పన్నులు విధించబడ్డాయి. వర్తకంపై పన్ను భారం పెరిగింది. అధికంగా పన్నులు చెల్లిస్తూ ఉన్న గ్రామీణ ప్రజల కష్టాలు మరింత పెరిగాయి. యుద్ధవ్యయం పెరిగింది. కోల్బర్టు కాలంలో మిగులు వ్యాపార శేషం ద్వారా సంపాదించిన సంపద అంతా కరిగిపోయింది. ఈ పరిస్థితులన్నీ 17 వ శతాబ్దపు మేధావులైన బోయస్ గిల్బర్ట్, వాబన్ లను కదిలించాయి. వారి నూతన ఆలోచనలు ప్రజలను ఆకర్షించాయి. ఆ విధమైన పరిస్థితులనుండి ప్రకృతిధర్మ వాదం అవతరించింది.

**3) పన్నులవిధానం**

ఫ్రాన్సు ఆర్థిక చరిత్రలో లూయిస్ XV, లూయిస్ XVI చక్రవర్తులు అనుసరించిన పన్నులవిధానం పరమ లోపభూయిష్టమైనది. ఆ రోజుల్లో ప్రత్యక్ష పన్నులవిధానం అమలులో వుండేది. కానీ అది తిరోగమన స్వభావం కలిగి ఉంది. దాదాపు మూడింట రెండు వంతుల భూమిని కలిగి ఉన్న ప్రభువులు, మతాధికారులు ప్రత్యక్ష పన్నుల నుండి మినహాయింపు అనుభవించారు. మరోవైపు పేదరైతులపై పన్నుల భారం పడింది. రైతులు తమ పంటలో అధికభాగం భూస్వాములకు చెల్లించటమే కాక , మిగిలిన పంటపై పన్ను కూడా చెల్లించేవారు. అంతేకాకుండా అనేక ఇతర పన్నులు కూడా చెల్లించేవారు. దానితో వారి విక్రయించగల మిగులు తగ్గిపోయేది. దక్షిణ ఫ్రాన్సులో వ్యవసాయ భూములమీద, గృహాలమీద పన్ను విధించబడేది. మిగిలిన ప్రాంతాలలో సంపద మీద పన్ను విధించబడేది. సంపద పరిమాణం నిరంకుశంగా నిర్ణయించబడింది. ప్రభువులు, భూస్వాములు పన్ను విధింపు నుంచి మినహాయించబడటంతో, పన్ను భారమంతా రైతుల మీద, చేతివృత్తులవారి మీద పడేది. ఉప్పు మీద కూడా పన్ను విధించబడింది. దానిని గాబల్లే అంటారు. ఉప్పు పై ప్రభుత్వ గుత్తాధిపత్యం ఉండేది. నిర్బంధంమీద ప్రజలు ఉప్పుకొనేవారు. అది ఆహారపదార్థాలో మాత్రమే ఉపయోగించాలి. మరి దేనికోసమైనా ఉపయోగిస్తే అధిక పన్ను చెల్లించాలి. వస్తువుల మీద బహుళ పన్నులు విధించబడేవి. అందువల్ల ధరలు అధికంగా ఉండేవి. రైతులు ప్రభుత్వ రహదారులపై ఉచితంగా పని చేయాలి. అంతేగాక రహదార్లు, వంతెనలు ఉపయోగించుకున్నందుకుగాను పన్నులు చెల్లించాలి. ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్ను కంటే ఎక్కువ మొత్తం వారి నుండి వసూలు చేయబడేది. వసూలు చేయబడిన మొత్తంలో మూడవ వంతు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించబడేది. ఈ పరిస్థితి వల్ల ప్రజలు ప్రకృతిధర్మ వాదుల ఆలోచనపట్ల ఆకర్షితులయ్యారు.

**4) యుద్ధాలు**

హాలెండుతో జరిగిన యుద్ధాలు చాలా ఎక్కువ కాలం కొనసాగాయి. యుద్ధవ్యయం చాలా ఎక్కువగా ఉండింది. వీటి వల్ల ఫ్రెంచి ఆర్థిక పరిస్థితి మరింత ఎక్కువగా దిగజారింది. పేదరికాన్ని ఇంకా పెంచింది.

**5) సాంఘిక పరిణామాలు**

లూయిస్ IV చక్రవర్తి పాలనలోనే ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలలో వ్యతిరేకత ప్రారంభమయింది. కానీ చక్రవర్తి తన సైనిక బలంతో విమర్శకులకు స్వేచ్ఛ ఇవ్వకుండా అణచివేశాడు. అతడు చనిపోయిన తరువాత ప్రజల వైఖరిలో మార్పు వచ్చింది. ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండే ధోరణి నుంచి విముక్తి పొందారు. వారిపై మతం, రాజకీయం ప్రభావం బలహీన పడింది. తత్వవేత్తలు, రచయితలు నిరాడంబరమైన న్యాయవ్యవస్థను ఆశించారు. సంపదకు బదులు వ్యక్తిని కేంద్రబిందువుగా పరిగణించటం ప్రారంభించారు. ఆర్థిక, సాంఘిక సమస్యలు పరిష్కరించటంలో శాస్త్రవిజ్ఞానాన్ని ఉపయోగించటం ప్రారంభించారు. ఆంగ్ల రచయితల గ్రంధాలు ఫ్రెంచి భాషలోకి తర్జుమా చేయబడ్డాయి. దానితో, ఫ్రాన్సు ప్రజల ఆలోచనా విధానంపై ఆంగ్ల రచనల ప్రభావం పడింది. న్యూటన్ పరిశోధనలకు ప్రచారం లభించింది. చట్టం గురించి అవగాహన పెరిగింది.

**6) ఆత్మాశ్రయాంశాలు**

ఆ సమయంలోనే ఇంగ్లాండులో వ్యవసాయ విప్లవం ఏర్పడింది. భారీ వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టబడ్డాయి. ప్రకృతిధర్మవాదుల ఆలోచనలను అవి ప్రభావితం చేశాయి. అదేవిధంగా ఫ్రెంచి వ్యవసాయరంగంలో సమర్థవంతమైన మార్పులను ప్రోత్సహించటంద్వారాను, పన్ను సంస్కరణలను ప్రవేశ పెట్టటం ద్వారాను ఫ్రెంచ్ ఆర్థికవ్యవస్థను పునర్వ్యవస్థీకరించటానికి వారు ప్రాధాన్యతనిచ్చారు. పురోగతి మార్పు కోసం ఇతర శక్తులు పని చేస్తున్నాయి. ఆ కాలంలోని రాజకీయ , నైతిక తత్వవేత్తలు తమ చర్చలలో వ్యక్తియొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తత్వశాస్త్రం రాజకీయాలకు మనిషి తప్పనిసరిగా కేంద్రంగా ఉండాలని వారు ఉద్ఘాటించారు. స్వేచ్ఛా శక్తులు పని చేస్తున్నా యి. ఆనాటి చింతనాపరులు పేదరికం, అణచివేత, అన్యాయం గురించి ఎక్కువగా చర్చించేవారు. నిరసించేవారు. మార్పుకోసం పనిచేసే ఈ విధమైన ఆత్మాశ్రయ శక్తులవల్ల కూడా ప్రకృతిధర్మవాదులు ప్రభావితులయ్యారు. అంతర్లీనంగా ఒక నిశ్శబ్ద విప్లవవాతావరణం విస్తరిస్తూ ఉంది.

పైన పేర్కొన్న పరిస్థితుల కారణంగా ఫ్రాన్సులో ప్రకృతి ధర్మ వాదుల ఆలోచనలను ప్రజలు ఆహ్వానించారు. క్రమంగా ప్రకృతిధర్మంవాదం బలపడింది

### 4.3 ప్రకృతిధర్మవాదం – సాంఘిక తత్వం

పై భావనలలో మూడింటి ఆధారంగా వారు ప్రకృతివాద తత్వానికి మూలస్తంభాల వంటివి మూడు: అవి :1) సహజ క్రమం 2) నికర ఉత్పత్తి 3) సంపద చలామణి. ఈ మూడు భావనలమీదే ప్రకృతిధర్మవాదం అభివృద్ధి చేయబడింది. వీటిని ప్రకృతిధర్మవాద సిద్ధాంతాలు అనికూడా అనవచ్చు. వీటిని గురించి విశ్లేషణాత్మకంగా తెలుసుకోవటం చాలా అవసరం.

#### 4.3.1 ప్రాకృతిక క్రమం లేదా సహజ క్రమం (Natural Order)

ప్రకృతిధర్మవాదులు 'ప్రాకృతిక క్రమం' లేదా 'సహజ క్రమం'అనే భావనను అభివృద్ధి చేశారు. డ్యూపాంట్ డీ నేమర్స్ ప్రకృతిధర్మవాదాన్ని "సహజ క్రమం యొక్క శాస్త్రం "గా పేర్కొన్నాడు. ప్రకృతిధర్మవాదుల తత్వం వారు ప్రతిపాదించిన

'ప్రాకృతిక క్రమం' లేదా ''సహజ క్రమం' అనే భావనలో ప్రతిబింబిస్తుంది. సహజక్రమం దేవునిచే నిర్ణయించబడిన ఆదర్శవంతమైన క్రమంగా వారు భావించారు.

**సానుకూల క్రమం (positive order)**

సహజ క్రమానికి భిన్నమైనది మనిషి రూపొందించిన సానుకూల క్రమం (positive order). మనిషి రూపొందించినది కాబట్టి దీనిని అనుసరించి చేసే ఏర్పాట్లు అసంపూర్ణమైనవిగా ఉంటాయి. ప్రభుత్వం రూపొందించిన సానుకూల చట్టాలచే పాలించబడే సమాజం అసంపూర్ణ సమాజం అని ప్రకృతిధర్మవాదుల భావన.

**ప్రాకృతిక లేక సహజ సూత్రాలు (Natural Laws)**

"సహజ క్రమం దైవము చేత భౌతికంగా తయారు చేయబడి ప్రపంచానికి అందజేయబడింది" అని క్వెశ్నే అన్నాడు. ఇది ప్రకృతి సూత్రాలకు అనుగుణంగా ఉంటుంది. క్వెస్నే మాటలలో చెప్పాలంటే, "సహజ క్రమం కేవలం విశ్వానికి భగవంతుడు ఇచ్చిన భౌతిక రాజ్యాంగం. అది మాత్రమే మానవజాతి ఆనందాన్ని పెంచుతుంది. దైవం దాని మూలం, విశ్వం దాని పరిధి." మానవ సమాజాలను ప్రాకృతిక లేదా సహజ సూత్రాలు నడుపుతాయి. సమాజంలో అంతర్లీనంగా ఉండి మానవ కార్యకలాపాళ్ళు నడిపిస్తాయి. ఆ సూత్రాలు పదార్ధ ధాతువుకు (essence of matter) సంబంధించినవి. అవి మానవజాతి ఆత్మ. ప్రాకృతిక సూత్రాలు సామరస్యకరమైనవి, ప్రయోజనకరమైనవి. ప్రాకృతిక లేక సహజ సూత్రాలు (Natural Laws) సహజ భౌతిక సూత్రాలు , సహజ నైతిక సూత్రాలు అని రెండు రకాలు.

**సహజ భౌతిక సూత్రాలు (Natural Physical Laws):** ఇవి విశ్వాన్ని నడిపిస్తాయి. వాటివల్ల మంచి, చెడూ రెండూ జరగవచ్చు. దీనికి క్వెశ్నే వర్షతుఫానును ఒక ఉదాహరణగా చెప్పాడు. "దాని వల్ల పొలాలకు నీరు లభిస్తుంది. మనిషి ప్రయాణానికి ఆటంకం కల్గిస్తుంది" అన్నాడు. అయితే ఈ సూత్రాల వల్ల చెడు ఫలితం కంటే ప్రయోజనమే ఎక్కువగా ఉంటుంది. సహజ భౌతిక సూత్రాలు నిర్ణయాత్మకమైనవి. సంఘటనల క్రమాన్ని నిర్ధారిస్తాయి. ఇవి ఖచ్చితంగా జరిగే ఘటనలను వివరిస్తాయి.

**సహజ నైతిక సూత్రాలు (Natural Moral Laws):** ఇవి స్వేచ్ఛగలిగిన మనిషి ప్రవర్తనకు సంబంధించినవి. ఆదర్శవంతమైన ప్రవర్తనకు ప్రమాణాలు నిర్ణయిస్తాయి. ఇవి వివేకవంతమైన వ్యక్తిగత ప్రవర్తనకు సంబంధించినవి. మనుషులందరూ సంతోషంగా ఉండాలంటే తమలో తాము అనుసరించవలసిన న్యాయ సూత్రాలు. అందరికీ ప్రయోజనకరమైనవి. వీటికి ప్రకృతిధర్మవాదులు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు.

**ప్రాకృతిక క్రమం (Natural order) - ప్రాకృతిక స్థితి (State of Nature)**

ప్రాకృతిక లేదా సహజ క్రమం (Natural Order), ప్రాకృతిక స్థితి ( State of Nature) ఒకటి కాదు అని గమనించాలి. ప్రాకృతిక స్థితిలో సహజ క్రమం కనపడదు. ప్రాకృతిక స్థితి ఒక అనాగరిక స్థితి. సహజ క్రమం ఒక నాగరిక స్థితి. ప్రకృతిధర్మవాదులందరూ నాగరిక సమాజానికి చెందినవారు. ప్రాకృతిక స్థితి నుండి నాగరిక స్థితికి మారటంవల్ల ప్రయోజనం కలిగిందని నమ్ముతారు. సహజ క్రమం కలిగిన నాగరిక సమాజంలో వ్యక్తి ప్రయోజనం సమాజ ప్రయోజనానికి దారి తీస్తుందని ప్రకృతిధర్మవాదులు నమ్మారు. అందువల్ల వ్యక్తి స్వేచ్ఛను నియంత్రించకూడదని వారు భావించారు. వ్యక్తి స్వేచ్ఛకు వారు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.

సంక్షిప్తంగా చెప్పాలంటే ప్రకృతిధర్మవాదుల దృష్టిలో సహజ క్రమం దైవికమైనది, మార్చలేనిది. ఉత్తమమైనది, అత్యంత ప్రయోజనకరమైనది. అయితే ఈ సహజ క్రమాన్ని, సహజ సూత్రాలను తెలుసుకోవాలంటే ముందు మనిషి వాటిని పాటించాలి. అవి బాహ్యంగా గోచరమయ్యేవి కావు. అంతరేక్షణ (Introspection) ద్వారా గ్రహించాలి. మేధావులకు ఇది స్పష్టంగా గోచరమవుతుంది. అయితే ప్రజలందరుకూడా వాటిని పాటించి దాని వల్లకలిగే ప్రయోజనాలు చూడగలిగితే వారు దానిని అతిక్రమించటానికి ప్రయత్నించరు. వ్యక్తిగత ఆస్తి , వ్యక్తి స్వేచ్ఛ ద్వారా ఇవి అందరికీ విదితమౌతాయి. సుదూర గతంలో కొంతకాలం సహజ క్రమం ఉనికిని గురించి కొంతమంది ప్రకృతిధర్మవాదులు నమ్ముతారు. వారు ప్రాచీనుల స్వర్ణయుగంతో దీనిని గుర్తించారు.

ప్రకృతివాదుల సాంఘిక క్రమానికి ఆస్తి, భద్రత , స్వేచ్ఛ ఆధారం. సమానత్వం అనే భావనపై వారికి ఆసక్తి లేదు. ప్రకృతిధర్మవాదులు అన్ని తరగతుల ప్రజలు ఒకరిపై మరొకరు ఆధారపడుతూ, చివరిగా ప్రకృతిపై ఆధారపడతారని విశ్వసించారు.

### 4.3.2 ఆస్తి (Property)

ప్రకృతిధర్మవాదులు వ్యక్తిగత ఆస్తి (Private property)లో ఎక్కువ నమ్మకం కలిగి ఉన్నవారు. వ్యక్తిగత ఆస్తిని సంపాదించుకోవటం ప్రాకృతిక సూత్రాల ప్రకారం మనిషికి ప్రసాదించబడిన సహజ హక్కుగా వారు భావించారు. దానిని దైవిక సంస్థగా ఆరాధించారని కూడా మనం చెప్పవచ్చు. క్వెస్నే ప్రకారం, " సమాజపు ఆర్థిక క్రమానికి వ్యక్తిగత ఆస్తి భద్రత నిజమైన ఆధారం." ప్రకృతిధర్మవాదులు ఆస్తిని " ఆస్తిహక్కును ఒక చెట్టుగా, అన్ని సామాజిక సంస్థలు దాని కాండము నుంచి పెంచి, పోషించే కొమ్మలు"గా పరిగణించారు. చెట్టునుంచి విడిపోయిన కొమ్మలు నశించిపోయినట్లే, వ్యక్తిగత ఆస్తి హక్కు పోతే ఇతర సామాజిక సంస్థలు కూడా నిర్వీర్యమవుతాయని వారి భావంగా గ్రహించాలి. ఆవిధంగా ఆస్తి ఒక సామాజికసంస్థగా మిగిలిన అన్ని సామాజిక సంస్థలూ దానిమీద ఆధారపడినవిగా వారు భావించారు. వ్యక్తిగత ఆస్తి శ్రమద్వారా సంపాదించుకోబడుతుంది. మనిషి ఆస్తి హక్కును వారు మూడు అంశాల ఆధారంగా సమర్థించారు:

ఏ) అది దైవ సంకల్పానికి ప్రతినిధ్యం వహిస్తుంది.

బి) అది ప్రాకృతిక లేదా సహజ క్రమం అనే తత్వాన్ని అనుసరించి ఏర్పడుతుంది.

సి) అది శ్రమను ఉపయోగించినదువల్ల ఉత్పన్నమవుతుంది.

పై విధంగా సహజ హక్కుగానే కాక కొన్ని ప్రయోజనకర అంశాల ఆధారంగా కూడా ప్రకృతి ధర్మవాదులు వ్యక్తిగత ఆస్తి హక్కును సమర్థించారు అవి:

1) వ్యక్తిగ్థ ప్రయోహ్జనాల సమ్మేళనమే సామాజిక ప్రయోజనం. కాబటి వ్యైతీగత ఆస్తి సంపాదించటం ద్వారా వ్యక్తి ప్రయోజనం సాధించబడితే, స్వయంచాలకంగా సమాజపు ప్రయోజనాలు కూడా సాధించబడతాయి.

2) ఆర్థిక అభివృద్ధి సాధించటానికి వ్యక్తిగత ఆస్తి ఒక సాధనం. అది సంపద సృష్టికి, సంచితం చేయటానికి ప్రేరణ కలిగిస్తుంది. ఒంకెన్ ఎత్తి చూపినట్లే, ఆస్తిపై శాశ్వత హక్కుకుకు భద్రత ఉన్నప్పుడే, పని చేయటానికి, భూమిని బాగు చేసి సాగు చేయటం కోసం, వ్యాపారం పరిశ్రమలకోసం సంపదని వినియోగించటానికి ప్రేరణ కలుగుతుంది.

వ్యక్తిగత ఆస్తికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి అని ప్రకృతిధర్మవాదులు వాదించారు. ఆ విధంగా ఆస్తి హక్కు విషయంలో ప్రకృతిధర్మవాదంలో ప్రభుత్వానికి చురుకైన పాత్ర ఇవబడింది. సమాజ ప్రయోజనాల మధ్య సామరస్యతకు

అనుకూలంగా, సంపద పెంచే విధంగా, ప్రజలను సంతోషంగా ఉంచే విధంగా ఆస్తి హక్కు స్వభావాన్ని లేదా నిర్మాణాన్ని ప్రభుత్వం మార్పు చేయటానికి ప్రకృతిధర్మవాదులు అనుకూలురు అని భావించాలి.

కానీ ప్రకృతిధర్మవాదులు యాజమాన్య తరగతిపై కొన్ని విధులు, బాధ్యతలను విధించారని కూడా మనం గమనించాలి. ఉదాహరణకు, వారు భూములను సాగులోకి తీసుకురావడాన్ని తప్పకుండా కొనసాగించాలి. సమాజం యొక్క సాధారణ ప్రయోజనాలను ప్రోత్సహించే విధంగా వారు సంపదను ఉపయోగించాలి. కార్మికులను దోపిడీ చేయకూడదు. వారు కౌలుదారులు, వ్యవసాయదారుల ప్రయోజనాలను కాపాడాలి. అన్నింటికంటే ముఖ్యంగా మొత్తం పన్ను భారాన్ని యాజమాన్య తరగతి భరించాలి.

**4.3.3 ప్రభుత్వ విధులు**

సహజ క్రమం మీద విశ్వాసం కలిగి, ఆర్థిక స్వేచ్ఛను సమర్థించేవారుగా ప్రకృతిధర్మవాదులు ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యాన్ని వ్యతిరేకించారు. ప్రభుత్వం చేసే చట్టాలు లేదా సానుకూల చట్టాలు (Positive Laws) అవి సహజ క్రమానికి విరుద్ధమైనవి, ఆటంకం కలిగిస్తాయి అని వారు భావించారు. పైగా నిర్బంధంగా అమలు చేసేవి కూడా. అందువల్ల వాటిని ప్రకృతిధర్మవాదులు వ్యతిరేకించారు. దైవవిజ్ఞతతో చట్టాలు రూపొందించగల సామర్థ్యం మనుషులకు, ప్రభుత్వాలకు లేదని వారి నమ్మకం. అందువల్ల శాసనీకరణ కనీస స్థాయిలో ఉండాలని, ప్రభుత్వం యొక్క ప్రథమ కర్తవ్యం అనవసరమైన, నిర్బంధకరమైన చట్టాలను నిషేధించటమే నని వారి అభిప్రాయం. " నిష్ప్రయోజనమైన, అన్యాయమైన, విరుద్ధస్వభావం కలిగిన, అసంబద్ధమైన చట్టాలను తొలగించండి, దాని తరువాత అధిక శాసన యంత్రాంగం మిగలదు" అని బ్రాడ్యూ అన్నాడు.

ప్రభుత్వ జోక్యాన్ని వ్యతిరేకించినంతమాత్రాన, ప్రకృతి ధర్మవాదులు అరాచకవాదులు కారు. కనీస చట్టాలతో గరిష్ట అధికారం మిళితం చేయబడాలని వారి అభిప్రాయం. రాజ్యం సార్వభౌమ అధిపతిగా వారసత్వ చక్రవర్తి గరిష్ట అధికారం కలిగి ఉండాలని వారు వాదించారు. వ్యక్తులందరి పైన ఏకపక్ష అధికారాలు గల నిరంకుశుడైన చక్రవర్తి రాజ్యాధిపతిగా ఉండాలని వారి ఉద్దేశం.

అయితే ఈ విషయంలో ప్రకృతిధర్మవాదుల ఆలోచలమధ్య వైరుధ్యం ఉందని అంగీకరించాలి. రాజు నిరంకుశుడైతే ప్రజలకు స్వేచ్ఛ ఏవిధంగా లభిస్తుంది అన్నది ప్రశ్న. అయితే నిరంకుశుడైన చక్రవర్తి సార్వభౌమాధికారం కలిగి ఉండటం అంటే, సహజ క్రమానికి సార్వభౌమ అధికారం ఉండటం అని వారి అవగాహన. చక్రవర్తి భూమి మీద దేవుని ప్రతినిధిగా ఉంటాడని తను తన సార్వభౌమ అధికారాన్ని ఏకపక్షంగా ఉపయోగించడని వారి నమ్మకం. ప్రజలపై సహజ క్రమాన్ని విధించి సహజ క్రమానికి అనుగుణంగా సమాజాన్ని తీర్చిదిద్దడమే అతని విధి అని వారి నమ్మకం. వారి దృష్టితో చూసినప్పుడు నిరంకుశ రాజరికానికి, ప్రజల స్వేచ్ఛకు మధ్య వైరుధ్యం లేదు అనుకోవాలి. దైవ సంకల్పాన్ని లేదా సహజ క్రమాన్ని ప్రజలు అనుసరించేలా చేయటమే నిరంకుశుడైన రాజు విధి అయినప్పుడు అతని ద్వారా స్వేచ్ఛ కాపాడబడుతుంది అని వారి విశ్వాసం.

పై విధంగా చూసినప్పుడు ప్రకృతిధర్మవాదుల అభిప్రాయం ప్రకారం ప్రభుత్వ విధులు కింది విధంగా చాలా పరిమితంగా ఉండాలి.

1) సహజ క్రమాన్ని సంరక్షించటం. దాని పునాదులను రక్షించటం అంటే ప్రైవేటు ఆస్తి హక్కును, ఆర్థిక స్వేచ్ఛను కాపాడటం

2 ) వ్యక్తుల స్వేచ్ఛాయుత ఆర్థిక కార్యకలపాలలో జోక్యం చేఉకునే అన్వసర చట్టాలను రద్దు చేయటం

3 ) వ్యవసాయాన్ని పెంపొందించే ప్రజా పనులను చేపట్టటం

4 ) అంతర్జాతీయ అవరోధాలను తొలగించటం

## 4.4. ప్రకృతివాదం – ఆర్థిక విశ్లేషణ

### 4.4.1 నికర ఉత్పత్తి (Net Product)

ఆర్థిక మిగులు అనే ఒక ప్రాథమిక భావనను ప్రకృతిధర్మవాదులు ప్రవేశపెట్టారు. దానిని వారు నికర ఉత్పత్తి అన్నారు. నికర ఉత్పత్తి అంటే సంపదను ఉత్పత్తి చేయటానికి వినియోగించబడిన సంపద కంటే ఉత్పత్తి చేయబడిన సంపద ఎక్కువగా ఉంటే ఆ మిగులే నికర ఉత్పత్తి. ఇది వ్యవసాయంలో మాత్రమే ఏర్పడుతుంది అని ప్రకృతిధర్మవాదులు భావించారు. అందువల్ల వారు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చారు.

ప్రకృతిధర్మవాద వ్యవస్థలో ఉత్పత్తి ప్రతినిధిగా భూమి ప్రధాన స్థానాన్ని ఆక్రమించింది. వ్యవసాయం మాత్రమే ఉత్పాదక వృత్తిగా వారు భావించారు. ఇది ప్రకృతిధర్మవాద వ్యవస్థ లక్షణాలలో ఒకటి. ప్రకృతిధర్మవాదులు పరిశ్రమ, వాణిజ్యం, ఇతర వృత్తులు ఉపయోగకరమైనవి అయినప్పటికీ నిస్సారమైనవిగా (sterile) భావించారు. అవి కేవలం ముడి పదార్థాలు, కార్మికులకు జీవనోపాధి రూపంలో వినియోగించే వస్తువుల విలువను పునరుత్పత్తి మాత్రమే చేస్తాయి. అంటే వ్యవసాయేతర వృత్తులు ఏవీ అదనపు లేదా మిగులు విలువను సృష్టించవు. "భూమిపై తప్ప మరెక్కడైన శ్రమను ఉపయోగించినప్పటికీ దానివలన అదనపు విలువ సృష్టించబడదు. ఎందుకంటే మనిషి సృష్టికర్త కాదు." (లే ట్రోశ్నే)

వ్యాపారంలో కొత్తగా ఏమీ సృష్టించబడదు. అంతకు ముందు ఉత్పత్తిచేయబడిన వస్తువు చేతులు మారుతుంది. పరిశ్రమలో అయితే చేతి వృత్తులవారు ముడిపదార్థాలను మిశ్రమం చేయటం కానీ, వాటి రూపు రేఖలు మార్చటం కానీ చేస్తారు. దానివలన అదనపు విలువ ఏమీ సృష్టించబడదు. తయారీ వస్తువుల ధర వాటి ఉత్పత్తి వ్యయానికికి సమానంగా అందుచేత వ్యాపారం కానే, పరిశ్రమగానీ నిస్సారమైనవి. వాటిని అనుత్పాదకమైనవిగా ప్రకృతిధర్మవాదులు పేర్కొన్నారు.

అయితే, ప్రకృతిధర్మవాదులు వ్యాపారాన్ని, పరిశ్రమను నిస్సారమైనవని (sterile) అభివర్ణించినప్పటికీ, అవి నిరుపయోగమైనవని వారు ఎప్పుడూ చెప్పలేదు. వాటివల్లనే మనిషి జీవితావసర వస్తువులతోపాటు, విలాస వస్తువులు కూడా తయారు చేయబడతాయి. ఉత్పాదకత అంటే అదనపు సంపదను ఉత్పత్తి చేయటం అనే అర్థంలో చూసినప్పుడు, పరిశ్రమ ఉత్పాకతలేని ఆర్థిక కార్యకలాపం. అయితే భూమి మాత్రమే ఉత్పాదకమనే ప్రకృతిధర్మవాదుల భావన మతప్రాతిపదికమీద ఏర్పరచుకున్న భావన. భూమియొక్క ఫలాలను దేవుడు ఇచ్చాడని, సృష్టిచేయలేని మనిషి నైపుణ్యం

వల్ల తయారీ వస్తువులు ఏర్పడతాయని వారు విశ్వసించారు. వ్యవసాయంలో, ప్రకృతి మనిషికి సహకరించింది. మిగులు, అంటే, నికర ఉత్పత్తిని సృష్టించడంలో సహాయపడింది. వ్యవసాయ కార్యకలాపాలలో నిమగ్నమైన శ్రమ మాత్రమే ఉత్పాదకమని అన్ని ఇతర వృత్తులలో (వాణిజ్యం , పరిశ్రమలు, వృత్తులు) నిమగ్నమై ఉన్న శ్రమ ఉత్పాదకత లేనిదని ప్రకృతిధర్మవాదుల అభిప్రాయంగా పై చర్చ నుండి అర్థం అవుతుంది.

ప్రకృతిధర్మవాదులు నికర ఉత్పత్తిని భౌతిక మిగులుగా భావించారు. స్వేచ్ఛామార్కెట్ ఆర్థికవ్యవస్థలో ఆ భౌతిక మిగులు విలువ మిగులుగా మారుతుంది. పోటీ మార్కెట్ లో వ్యవసాయ ఉత్పత్తి ధర ఉత్పత్తి వ్యయానికన్నా అధిక విలువను గడించిపెడుతుంది. అదే విలువ మిగులు లేదా నికర ఉత్పత్తి. సంపూర్ణపోటీలో తయారీ పరిశ్రమలు ఆవిధంగా విలువ మిగులును కల్గించలేవని ప్రకృతిధర్మవాదుల నిశ్చితాభిప్రాయం.

ఆ విధంగా నికర ఉత్పత్తి మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ వస్తువుల ధరలు ఎక్కువగా ఉంటే నికర ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ధర అధికంగా తగ్గిపోతే నికర ఉత్పత్తి లేకపోవచ్చు. అందువల్ల మార్కెట్ విస్తరించి, వ్యవసాయ ధరలు పెరగవలసిన అవసరం ఉంది. స్వేచ్ఛా మార్కెట్ పరిస్థితులలో పోటీ ఉన్నప్పుడే సహజ క్రమం పనిచేసి పోటీ ధర ఏర్పడుతుంది. అది అధికంగా ఉంటుంది.

ప్రకృతిధర్మవాదులు తమ రచనలు చేసిన కాలంలో ఫ్రాన్సు దేశంలో పరిశ్రమలు పెద్దగా ఏర్పడలేదు. తక్కువ స్థాయిలోనే నెలకొల్పబడి ఉన్నాయి. ప్రజలలో పరిశ్రమలలో పనిచేస్తున్నవారు తక్కువ. అటువంటి పరిస్థితులలో తయారీ వలన లభిస్తున్న ఆదాయం కూడా తక్కువే. సంపూర్ణపోటీ ఉన్నప్పటికీ పరిశ్రమలనుండి మిగులు విలువ ఏర్పడక పోవటం వలన వారు పరిశ్రమలను నిస్సారమైనవిగా భావించారు. పోటీ పరిస్థితులలో పరిశ్రమలు సహజంగానే నికర ఉత్పత్తిని అందించలేవు అని వారు ఒక నిర్ణయానికి వచ్చారు. వర్తమాన పరిస్థితులను శాస్త్రీయంగా, హేతుబద్ధంగా ఆలోచించారే తప్పితే భవిష్యత్తులో వచ్చే మార్పులగురించి వారు ఊహించలేకపోయారు. అందుకనే వారిని ఆర్.ఎల్. మీక్ "వారు సరిన శాస్త్రవేత్తలే గాని, సరైన ప్రవక్తలు కాదు" అన్నాడు.

అంతేకాదు. పోతే పరిస్థితులలో ధర తగ్గిపోతే తయారీ సంస్థలు ఎటువంటి మిగులు విలువను సృష్టించలేవు అని భావించారు. మరి అదేవిధంగా ధరలు తగ్గిపోయినప్పటికీ వ్యవసాయంలో మాత్రం ఎలా మిగులు ఏర్పడుతుందని వారు ఆలోచించలేదు. వారి దృష్టిలో భూమి అనన్యమైన శక్తి కలిగి ఉంది. నికర ఉత్పత్తికి అదే కారణం అని వారు భావించారు. కానీ భూమికిగల ప్రకృతిసిద్ధమైన శక్తివాళ్ళ భోతిక మిగులు ఏర్పడుతుంది కానీ, మిగులు వ్లువ ఏర్పడటానికి అది కారణం కాదనే ఆలోచన వారికి రాలేదు. వారు సరియన విలువ సిద్ధాంతాన్ని అభివృద్ధిచేయటంలో విఫలమయ్యారు. ఈ విధంగా చూచినప్పుడు వ్యవసాయం మాత్రమే ఉత్పాదకమైనది, పరిశ్రమ కాదని వారు భావించటం హేతుబద్ధంగా లేదని గ్రహించవచ్చు.

### 4.4.2 సంపద చలామణి (Circulation of Wealth)

జాతీయాదాయం అనే భావన, జాతీయాదాయపు కొలమానం ఆధునిక ఆర్థికశాస్త్రం సాధించిన ప్రధాన విజయాలలో ఒకటి. అపరిపక్వ రూపంలోనే అయినప్పటికీ, జాతీయ ఆదాయ విశ్లేషణను ప్రకృతిధర్మవాదులు ముందుగా ఊహించారు. సంపదకు మూలం నికర ఉత్పత్తి అని అది వ్యవసాయం నుంచి వస్తుందని సిద్ధాంతీకరించిన తర్వాత, ప్రకృతిధర్మవాదులు సంపద సమాజంలోని వివిధ తరగతులవారిమధ్య ఏవిధంగా పంపిణీ అవుతుందనే ప్రశ్న గురించి ఆలోచించారు. ఈ

విషయమై క్వెశ్నే ఒక "ఆర్థిక పట్టిక"ను రూపొందించాడు. దానిని ఫ్రెంచిలో "Tableau Economique" (The Economic Table) అంటారు. అది సంపద చెలామణి జరిగే విధానాన్ని చూపే చిత్రపటం. సమాజంలో ఆదాయ ప్రవాహం ఏవిధంగా జరుగుతుందో తెలియజేసే ఆ చిత్రపటం ద్వారా ప్రకృతిధర్మవాదుల ఆర్థిక ఆలోచనలు స్పష్టం అవుతాయి.

## సమాజం – తరగతులు

క్వెస్నే సమాజాన్ని మూడు తరగతులుగా విభజించాడు. ఈ విభజనపైనే ప్రకృతిధర్మ వ్యవస్థ ఆధారపడి ఉంటుంది.

**1. ఉత్పాదక తరగతి (The Productive Class) :** భూమిని దున్నే రైతులు, వ్యవసాయ శ్రామికులు ఈ తరగతికి చెందుతారు. రైతులు వ్యవసాయ ఖర్చులు భరిస్తారు. భూస్వాములకు అద్దె చెల్లిస్తారు. ఈ వర్గం వలన మిగులు లేదా నికర ఉత్పత్తి ఏర్పడుతుంది. అంటే సంపద పెరుగుతుంది. కాబట్టే ఈ వర్గాన్ని ఉత్పాదక వర్గం అని ప్రకృతిధర్మ వాదులు అన్నారు.

**2. యాజమాన్య తరగతి (The Proprietary Class) :** రాజు, భూస్వాములు ఈ వర్గానికి చెందుతారు. వీరు నికర ఉత్పత్తిని భాటకంగా తీసుకుంటారు. కాబట్టి వారు తమ జీవనోపాధికోసం గానీ, వాణిజ్య అవసరాలకు గానీ ఏ విధమైన ప్రత్యేక ఆర్థిక కార్యకలాపం నిర్వహించవలసిన అవసరం కలిగి ఉండకపోవచ్చు కానీ వారు ఈ పనీ నిర్వహించారని అనుకోకూడదు. వారు అనేక సాంఘిక-ఆర్థిక విధులు నిర్వహిస్తారని గమనించాలి. వారు భూమి మెరుగదలకోసం వ్యయం చేస్తారు. సంపద సమాజ ప్రయోజనాన్ని పెంచే విధంగా దానిని ఖర్చు చేయవలసి ఉంది. అదేవిధంగా వారి విశ్రాంతి సమయాన్ని వారు సమాజానికి అవసరమైన ఉచిత సేవలు నిర్వహించటానికి ఉపయోగించాలి. పన్నులను భరించాలి. తమ కౌలుదారుల ప్రయోజనాలను రక్షించాలి. వారినుంచి నికర ఉత్పత్తికి మించి అధికంగా వసూలు చేయకూడదు.

**3. ఫల విహీన తరగతి (The Sterile Class):** వ్యాపారులు, తయారీ దారులు, గృహ సేవకులు, ఉదారవాద వృత్తులలో పనిచేసేవారు ఆ విధంగా వ్యవసాయేతర వృత్తులలో నిమగ్నమైన వారందరూ ఈ వర్గం కిందికి వస్తారు. వీరివలన మిగులు ఏర్పడదు. కాబట్టే ప్రకృతి ధర్మవాదులు ఈ తరగతిని ఫలహీన తరగతి అన్నారు. వీరి వలన ఉపయోగం లేదని ప్రకృతివాదులు చెప్పలేదు. సమాజానికి వారి ఉపయోగం ఉందని చెప్పారు. ప్రజలకు కావలసిన అనేక ఇతర వస్తువులను ఈ తరగతివారే తయారు చేస్తారు.

**ఆర్థిక పట్టిక (Tableau Economique)** సమాజాన్ని పై మూడు తరగతులుగా వర్గీకరించిన తర్వాత, క్వెస్నే సమాజంలోని మూడు తరగతుల మధ్య ఆదాయ ప్రసరణను ఒక ఆర్థిక పట్టిక (Tableau Economique) ద్వారా




వివరించాడు. అది పటం 4-1 లో చూపబడింది.

మూలం : From Wikimedia Commons, the free media repository

క్వెశ్నే తన ఆర్థిక పట్టికలో సూచించిన ఉదాహరణను పట్టిక 4-1 ద్వారా వివరించవచ్చు

పట్టిక - 4.1 క్వెశ్నే ఆర్థిక పట్టిక ( సంక్షిప్త వివరణ )

| దశ | ఉత్పాదక వర్గం | యాజమాన్యవర్గం | ఫల విహీన వర్గం |
|---|---|---|---|
| మొదటి కాలం ఆరంభంలో | స్థూల ఉత్పత్తి : 2 మి<br>(స్వంత వినియోగం<br>+ ఉత్పత్తి వ్యయానికి : 2 మి<br>విక్రయానికి : 3 మి.)<br>ద్రవ్యం : 2 మి | శూన్యం | తయారీ వస్తువులు: 2 మి.<br>(యా.త కోసం : 1 మి.<br>ఉ.వ. కోసం : 1 మి.) |
| మొదటి దశ | (స్వంత వినియోగం<br>+ ఉత్పత్తి వ్యయానికి : 2 మి<br>విక్రయానికి : 3 మి.) | ద్రవ్యం : 2 మి ఉత్పాదక వర్గం చెల్లించిన భాటకం | తయారీ వస్తువులు: 2 మి. |
| రెండవ దశ | ఉత్పత్తి : 4 మి<br>(స్వం.వి + ఉ.వ్య : 2 మి<br>విక్రయానికి : 2 మి)<br>ద్రవ్యం: 1 మి. ( యా.వ నుంచి వచ్చినది) | ఆహారం : 1 మి. (ఉ.వ నుండి కొన్నది)<br>త.వ : 1 మి. ( ఫ.వి. త. నుండి కొన్నది) | ద్రవ్యం : 1 మి.(యా.త. నుంచి వచ్చినది)<br>త.వ. : 1 మి. |
| మూడవ దశ | ఉత్పత్తి : 4 మి.<br>(స్వం.వి + ఉ.వ్య : 2 మి<br>విక్రయానికి : 2 మి)<br>త.వ : 1 మి. ( ఫ.వి.త నుంచి కొన్నవి) | ఆహారం : 1 మి. (ఉ.వ నుండి కొన్నది)<br>త.వ : 1 మి. ( ఫ.వి. త. నుండి కొన్నది) | ద్రవ్యం : 2 మి.<br>(యా.త. నుంచి వచ్చినది: 1 .మి<br>ఉ.వ నుంచి . : 1 మి. ) |
| నాలుగవ దశ | ఉత్పత్తి : 4 మి.<br>(స్వం.వి + ఉ.వ్య : 2 మి<br>విక్రయానికి : 2 మి)<br>త.వ : 1 మి. ( ఫ.వి.త నుంచి కొన్నవి) | ఆహారం : 1 మి. (ఉ.వ నుండి కొన్నది)<br>త.వ : 1 మి. ( ఫ.వి. త. నుండి కొన్నది) | ఆ.వ : 1 మి. ( ఉ.వ.నుంచి కొన్నది)<br>ము.పదా.: 1 మి (ఉ.వ. నుంచి కొన్నది) |
| రెండవ కాలం ఆరంభంలో | స్థూల ఉత్పత్తి : 2 మి<br>(స్వంత వినియోగం<br>+ ఉత్పత్తి వ్యయానికి : 2 మి<br>విక్రయానికి : 3 మి.)<br>ద్రవ్యం : 2 మి | | తయారీ వస్తువులు: 2 మి.<br>(యా.త కోసం : 1 మి.<br>ఉ.వ. కోసం : 1 మి.) . |

Source: R.R.Paul, History of Economic Thought

పట్టిక - 4.2 సంపద సమాజంలో పంపిణీ అయ్యే విధానాన్ని క్వెశ్నే ఆర్థిక పట్టికద్వారా ప్రకృతివాదులు వివరించిన తీరును తెలుపుతుంది.

ఇందులో రెండు కాలాలు ఊహించబడ్డాయి. మొదటి కాలంలో ఆరంభంలో ఉన్న పరిస్థితి తో ప్రారంభించి రెండవ కలామ్ ఆరంభం వరకు సమాజంలోని వివిధ తరగతుల మధ్య సంపద ప్రసరణ ( ఆదాయ పంపిణీ ) ఏ విధంగా జరుగుతుందో దశల వారీగా ఇందులో చూపబడింది.

**మొదటి కాలం ఆరంభం:**

మొదటి కాలం ఆరంభంలో, సమాజంలోని ఉత్పాదకవర్గం వద్ద 5 మిలియర్డుల విలువగల మొత్తం వ్యవసాయ ఉత్పత్తి (వార్షిక పునరుత్పత్తి) ఉన్నదని భావించుబడింది. ఇది స్థూల సంపద. దీనిలో ఉత్పాదక తరగతి, జీవనోపాధికోసం, వ్యవసాయ వ్యయం కోసం 2 మిలియర్డులను తమ వద్దే ఉంచుకుంటుంది. మిగిలిన 3 మిలియర్డులను మాత్రం విక్రయిస్తుంది. ఈ స్థూల సంపద కాక ఉత్పాదక వర్గం వద్ద 2 మిలియర్డులు ద్రవ్యం ఉంది. యాజమాన్య తరగతి వద్ద ఏమీ ఉండదు. కానీ నికర ఉత్పత్తిమీద వారికి హక్కు ఉంటుంది. ఫలవిహీన తరగతి వద్ద మాత్రం 2 మిలియర్డుల విలువగల తయారీ వస్తువులు ఉంటాయి. ఈ స్థితిలో వినిమయ ప్రక్రియ మొదలవుతుంది. దీనిని దశలవారీగా వివరించవచ్చు.

**మొదటి దశ:**

ఈ దశలో ఉత్పాదక వర్గం తమదగ్గర ఉన్న 2 మిలియర్డుల మొత్తం ద్రవ్యాన్ని ద్రవ్యంగానే యాజమాన్య తరగతికి చెల్లిస్తుంది. ఇదే నికర ఉత్పత్తి. ఇది యాజమాన్య తరగతికి దక్కిన భాటకం. ఈ దశ చివరికి ఉత్పాదక తరగతి వద్ద స్థూల సంపద 5 మిలియర్డులు మాత్రమే ఉంటుంది. యాజమాన్యతరగతి వద్ద 2 మిల్యర్డుల ద్రవ్యం, ఫలవిహీన తరగతి వద్ద 2 మిలియర్డుల తయారీ వస్తువులు ఉంటాయి.

**రెండవ దశ:**

రెండవ దశలో యాజమాన్య తరగతి తన వద్ద ఉన్న 2 మిలియర్డుల ద్రవ్యంలో 1 మిలియర్డును ఉత్పాదక తరగతికి చెల్లించి ఆహారాన్ని కొనుగోలు చేస్తుంది. మిగిలిన 1 మిలియర్డు ద్రవ్యాన్ని ఫల విహీన తరగతికి చెల్లించి తయారీ వస్తువులనుకొంటుంది. ఆ విధంగా ఈ దశ చివరికి, ఉత్పాదక తరగతి వద్ద స్థూల సంపద 4 మిలియర్డులు, ద్రవ్యం 1 మిలియర్డు ఉంటుంది. యాజమాన్య తరగతి వద్ద 1 మిలియర్డు ఆహారం, 1 మిలియర్డు తయారీ వస్తువులు మాత్రం ఉంటాయి. ద్రవ్యం ఉండదు. ఫలహీన తరగతి వద్ద 1 మిలియర్డు ద్రవ్యం, 1 మిలియర్డు తయారీ వస్తువులు ఉంటాయి.

**మూడవ దశ:**

ఈ దశలో ఉత్పాదక తరగతి తన దగ్గర ఉన్న ద్రవ్యము నుంచి 1 మిలియర్డు ఫలహీన తరగతికి చెల్లించి వారినుండి తయారీ వస్తువులను కొనుగోలు చేస్తుంది. కాబట్టి ఈ దశ చివర, ఉత్పాదక తరగతి వద్ద స్థూల సంపద 4 మిలియర్డులు, 1 మిలియర్డు తయారీ వస్తువులు ఉంటాయి. ద్రవ్యం ఉండదు. యాజమాన్య తరగతి స్థితిలో మార్పు ఉండదు. కానీ ఫలహీన తరగతి దగ్గర మాత్రం 2 మిలియర్డుల ద్రవ్యం ఉంటుంది. వస్తువు ఏమీ ఉండదు.

**నాలుగవ దశ:**

నాలుగవ దశలో ఫల విహీన తరగతి తన వద్ద ఉన్న 2 మిలియర్డుల ద్రవ్యాన్ని ఉత్పాదక తరగతికి చెల్లించి 1 మిలియర్డు ఆహారాన్ని, 1 మిలియర్డు వ్యవసాయ ముడిపదార్థాలను కొనుగోలు చేస్తుంది. కాబట్టి ఈ దశ చివరకు, ఉత్పాదక తరగతి వద్ద 2 మిలియర్డుల స్థూల సంపద , 1 మిలియర్డు తయారీ వస్తువులు మొత్తం 3 మిలియర్డుల ఉత్పత్తి ఉంటుంది. దీనితో అది రెండవ కాలంకోసం 5 మిలియర్డుల స్థూల సంపద ఉత్పత్తి చేయగల సామర్థ్యం కలిగి ఉంది. అది కాక 2 మిలియర్డుల ద్రవ్యం కూడా ఉత్పాదక తరగతి వద్ద ఉంది. యాజమాన్య తరగతి వద్ద ఏమీ ఉండదు. స్ఫల హీన తరగతి వద్ద మాత్రం 1 మిలియర్డు ఆహారం, 1 మిలియార్డు వ్యవసాయ ముడి పదార్థాలు ఉంటాయి. అందులో ఆహారం 1 మిల్యర్డు వినియోగించుకోగా ముడి పదార్థం 1 మిలియర్డుతో 3 మిలియర్డు వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. అందులో 1 మిలియర్డు వినియోగించుకోగా, 2 మిలియర్డు తయారీ వస్తువులను రెండవ కాలానికి బదిలీ చేస్తుంది.

**2 వ కాలం ఆరంభం:**

2 వ కాలం ఆరంభం నాటికి ఉత్పాదక తరగతి వద్ద 5 మిలియర్డుల స్థూల సంపద ఉంటుంది. 2 మిలియర్డుల ద్రవ్యం ఉంటుంది. యాజమాన్య తరగతి వద్ద ఏమీ ఉండదు. ఫల హీన తరగతి వద్ద మాత్రం 2 మిలియర్డుల తయారీ వస్తువులు ఉంటాయి. అంటే మొదటి కాలం ఆరంభంలో పరిస్థితే రెండవ కాలం ఆరంభంలో కూడా ఉంది. చక్రం పూర్తయింది. ఆర్థిక వ్యవస్థ రెండవకాలంలో కొత్త వినిమయ చక్రం ప్రారంభించటానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రక్రియ నిరవధికంగా ఇదే విధంగా కొనసాగుతూ ఉంటుంది.

క్వెశ్నే ఆర్థిక పట్టికలో వాస్తవ చక్రీయ పంపిణీ, ద్రవ్య చక్రీయ పంపిణీ రెండూ ఇమిడి ఉన్నాయని గ్రహించాలి. ఈ సందర్భంగా మరొక విషయాని కూడా గమనించాలి. ఉత్పాదక వర్గం నుంచి యాజమాన్యవర్గానికి భాతకం రూపంలో నికర ఉత్పత్తి అందిన తర్వాతనే వినిమయ చక్రం లేదా ఆదాయ చక్రీయ పంపిణీ ప్రారంభం అవుతుంది. వారు ఉత్పత్తికి సంబంధించైనా ఏ విధమైన పని చేయకుండానే ఇడింట ఇడింట రెండువంతుల ఉత్పత్తి పొందుతున్నారు. దేనిని బట్టి రైతులు, కౌలుదార్లకే కాక భూయజమానులకు కూడా ప్రకృతి ధర్మవదులు అధిక ప్రాధాన్యతనిచ్చారు అని అర్థం చేసుకోవలసి ఉంటుంది.

భూ యజమానులకు నికర ఉత్పత్తి భాటకం రూపంలో దక్కుతుందని ప్రకృతి ధర్మవాదులు వివరించారు. దీనికి కారణం నికర ఉత్పత్తిని భూమి మీద పెట్టుబడికి ప్రతిఫలంగా వారు భావించటమే. ఆ విధంగా చూస్తే భూ యజమానులు పెట్టుబడి దారులు అవుతారు. భూ యజమానులను ఆ విధంగా ఫలితాన్ని అనుభవించనివ్వకపోతే వ్యవసాయం సాధ్యం కాదని రచయితలు గైడ్ , రిస్ట్ వ్యాఖ్యానించారు. అటువంటి స్థితిలో భూమి ఎడారిగా మారిపోతుందని వారి అభిప్రాయం.

ముందు చెప్పినవిధంగా భూ యజమానులు అంటే యాజమాన్య తరగతి ఉత్పత్తి ప్రక్రియలో ప్రత్యక్ష పాత్ర ఏదీ వహించక పోయినా వారికి సాంఘిక -ఆర్థిక బాధ్యతలు ఉన్నాయని క్వెశ్నే పేర్కొన్నాడు. భూమిని వ్యసాయ యోగ్యం చేయటం వారి బాధ్యతే. పన్ను భారం మోయటం కూడా వారి బాధ్యతే. అదే విధంగా రైతుల ప్రయోజనాలను కాపాడటం, వారి అవసరాలు చూడటం, సమాజానికి ప్రయోజనకరంగా సంపద పంపిణీ అయ్యేవిధంగా చూడటం ఆ తరగతి బాధ్యతగానీ ఆయన భావించాడు.

క్వెశ్నే ఆర్థిక పట్టిక (Tableau Economique) ప్రచురించబడిన సమయంలో, భౌతిక శాస్త్ర వేత్త మిరాబ్యూ, దీనిని మానవజాతి యొక్క మూడు గొప్ప ఆవిష్కరణలలో ఒకటిగా వర్ణించాడు. మొదటి ఆవిష్కరణ వ్రాత. రెండవది ద్రవ్యం. మూడవది ఆర్థిక పట్టిక (టేబుల్ ఎకనామిక్). క్వెస్నే యొక్క ఆర్థిక పట్టిక 'జాతీయ ఆదాయ విశ్లేషణ'లోనూ, "గణిత ఆర్థికశాస్త్రం "లోనూ మార్గదర్శక ప్రయత్నంగా పరిగణించబడుతుంది.

క్వెస్నేకు గణాంక సమాచారంపై ఆసక్తి ఎక్కువ. వాస్తవానికి వార్షిక ఉత్పత్తి, ఇతర సమిష్టి విలువలను అంచనా వేయడానికి ఆయన ప్రయత్నించారు. మన కాలంలో కూడా, ప్రసిద్ధ ఉత్పాదక-ఉత్పత్తి విశ్లేషణను అభివృద్ధి చేసిన లియోన్టిఫ్, క్వెస్నే తన ఆర్థిక పట్టికలో ఉపయోగించిన సూత్రాన్ని తన విశ్లేషణకోసం స్వీకరించారు. 19వ శతాబ్దపు ఆర్థికవేత్తగా క్వెస్నే యొక్క యోగ్యతను గుర్తించిన మొదటి శ్రేణి ఆర్థికవేత్త కార్ల్ మార్క్స్ మాత్రమే. నిజానికి, ఒక విధంగా క్వెస్నే యొక్క 'నికర ఉత్పత్తి' భావన మార్క్స్ యొక్క 'మిగులు విలువ' భావనను పోలి ఉంటుంది. షుంపీటర్ ఈ

విషయాన్ని స్పష్టంగా ఈవిధంగా పేర్కొన్నాడు," భూమి మాత్రమే మిగులు విలువను ఉత్పత్తి చేస్తుందని క్వెశ్నే చెప్పిన విధంగానే, మార్క్స్ శ్రమ మాత్రమే మిగులు విలువను ఉత్పత్తి చేస్తుంది అని చెప్పాడు "

మనం ఆర్థిక పట్టిక భావన అర్థం చేసుకోవాలంటే , అది పద్దెనిమిదవ శతాబ్దంలో ఫ్రాన్స్ పరిస్థితికి ప్రాతినిధ్యం వహిస్తుందనే వాస్తవాన్ని ముందుగా గుర్తుంచుకోవాలి . అదే విధంగా ధనవంతులైన రైతులు భూస్వామికి కౌలు చెల్లించి సాగుచేసే పద్ధతిపై ఆధారపడిన గొప్ప సంస్కృతి క్వెశ్నే కళ్ళముందు ఉంది. క్వెస్నే యొక్క ఆర్థిక సిద్ధాంతం 'వ్యవసాయ పక్షపాతాన్ని ' కలిగి ఉంది. వ్యవసాయం మాత్రమే ఉత్పాదక వృత్తి అనే తప్పు భావనపై ఆర్థిక పట్టిక ఆధారపడింది.

### 4.3.4 విలువ (Value)

ప్రకృతి ధర్మవాదులు “విలువ” సమస్యను ఒక క్రమపద్ధతిలో పరిగణించలేదు. వస్తువు విలువ దాని ప్రయోజనం పై ఆధారపడి ఉంటుందని వారి అభిప్రాయం. ఆ విధంగా వారు ప్రయోజన విలువ (Value -in- Use) ను గుర్తించారుఉపయోగితా విలువ(value in use), వినిమయ విలువ Value in exchange)మధ్య వ్యత్యాసం, విలువపై ఉత్పత్తి వ్యయం ప్రభావం, కొరత ప్రభావం అనే భావాల గురించి వారికి కొంత అస్పష్టమైన అవగాహన మాత్రం ఉంది. ధరకు, విలువకు మధ్య తేడాను వారు గుర్తించలేదు. “ఏదైతే ధర అవుతుందో అదే విలువ” అని ప్రకృతి ధర్మవాద పాఠశాల వ్యవస్థాపకుడైన క్వెశ్నే అన్నాడు.

వస్తువు విలువ దానిలోనే అంతర్లీనంగా ఉంటుందని ప్రకృతిధర్మవాదులు అంగీకరించలేదు. కానీ తయారీ వస్తువులకు సంబంధించినంతవరకు క్వెశ్నే ఉత్పత్తి వ్యయ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. ధర సగటు వ్యయం మీద ఆధారపడి ఉంటుందని ప్రకృతిధర్మవాదులు భావించారు. అయితే దీనికి సంబంధించిన వారి వివరణ సంపూర్ణంగా, స్పష్టంగా లేదు. మూలాధార ధర ( ప్రిక్స్ ఫండమెంటల్) పోటీ వలన ఏర్పడుతుందని అన్నారు. మార్కెట్లో ధర హెచ్చు తగ్గులకు కారణం గురించి విశ్లేషించారు. ఉత్పత్తి కొరత, డిమాండు ప్రభావాన్ని వారు గుర్తించారు. దీనిని డిమాండు సప్లయి సిద్ధాంతం అన్నారు. క్వెశ్నే అభిప్రాయంలో, "వినిమయ వస్తువుల విలువ శ్రమ విలువ మీద కాక, మార్కెట్ విస్తృతిమీద, ఆ వస్తువును కొంటున్న వారి సంఖ్యమీద ఆధారపడి ఉంటుంది. ఈ సందర్భంగా ప్రాకృతిక ధర గురించి ప్రస్తావించారు. పోటీ వల్ల మార్కెట్ ధర ప్రాకృతిక ధరకు సమానమవుతుందని అన్నారు. అయితే ప్రాకృతిక ధర నిర్ణయించబడే విధాన్ని గురించి వివరించలేదు.

వ్యవసాయ ఉత్పత్తి విషయంలో మిగులు విలువ (నికర ఉత్పత్తి) ఉత్పన్నమవుతుందని వివరించిన ప్రకృతి ధర్మవాదులు, తయారీ వస్తువుల విషయంలో మిగులు ఉత్పన్నం కాదని అన్నారు. వారి దృష్టిలో తయారీ వస్తువులను వినిమయం చేసుకున్నప్పుడు సమానమైన విలువగల వస్తువులు మాత్రమే మార్పిడి చేసుకోబడతాయి. లాభం (లేదా మిగులు విలువ) ఉత్పన్నం కాదు.

### 4.5 అనువర్తిత ఆర్థికశాస్త్రం పై (Applied Economics) ప్రకృతిధర్మవాదుల ప్రభావం

అనువర్తిత ఆర్థికశాస్త్రంపై ప్రకృతిధర్మ వాదులు చాలా ప్రభావం చూపారు. వాణిజ్యం, రాష్ట్ర విధులు, పన్నుల సమస్యలపై వారి ప్రభావాన్ని కిందివిధంగా అధ్యయనం చేయవచ్చు.

సహజ క్రమం భావన కొన్ని ముఖ్యమైన ఆచరణాత్మక ఫలితాలకు దారితీసింది. స్వేచ్ఛా పరిస్థితులలో మాత్రమే మనిషి గరిష్ట ఆనందాన్ని పొందగలడని, ఆర్థిక విషయాలలో గరిష్ట ప్రయోజనాన్ని పొందగలడని సహజ క్రమం సూచించింది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం కనీస స్థాయిలో మాత్రమే ఉండాలని, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడం వంటి

వాటికే ప్రభుత్వ విధులు పరిమితం కావాలని పేర్కొంది. ఆ విధంగా ప్రకృతిధర్మవాదులు స్వేచ్ఛా వ్యాపార విధానాన్ని (Laissez-faire) సమర్థించారు.

వ్యక్తిగత ప్రయోజనాలు సమాజ ప్రయోజనాలు ఒకేవిధంగా ఉంటాయని ప్రకృతిధర్మవాదులు విశ్వసించారు. ప్రతి మనిషి తనకు తానుగా గరిష్ట ప్రయోజనాన్ని పొందే ఉత్తమ మార్గాన్ని కనుగొనగలడని నమ్మాలి.

ప్రకృతిధర్మవాదుల సహజ క్రమం భావన అతి ఎక్కువగా సరళీకృతం చేయబడిన అంధవిశ్వాసం. ప్రకృతి ధర్మవాదం ఆశావాదంపై ఆధారపడింది. వ్యక్తి ప్రయోజనాలు అన్నివేళలా సామాజిక ప్రయోజనానికి దారి తీయవు అన్నది కూడా వాస్తవం. ఈ రెండింటిమధ్య కొన్ని సమయాలలో సామరస్యం ఉన్నట్లే అనేక సందర్భాలలో వైరుధ్యం కూడా మనం గమనించవచ్చు.

**1. స్వేచ్ఛావ్యాపార విధానం (Laissez-faire)**

స్వేచ్ఛావ్యాపారవిధానాన్ని మొదటిసారిగా ప్రాచుర్యంలోకి తెచ్చినవారు ప్రకృతిధర్మవాదులు. వారు దాదాపు అన్నిరకాల ప్రభుత్వ ఆంక్షలను వ్యతిరేకించారు. స్వేచ్ఛావ్యాపార విధానాన్ని సమర్థించారు. అంటే స్వదేశంలో వ్యాపారంలోగానీ, విదేశాలతో వ్యాపారంలోగానీ వ్యాపారులకు స్వేచ్ఛ వుండాలని అర్థం . ఈ సిద్ధాంతం ప్రకారం, జీవితం, స్వేచ్ఛ, ఆస్తిని రక్షించడం మాత్రమే ప్రభుత్వ విధి. ఈ విధానంలో వ్యక్తిగత ప్రయత్నాలకు ఎక్కువ ఆస్కారం ఉంటుంది.

**2. వాణిజ్యం (Trade)**

ప్రకృతిధర్మవాదులు రచనలు చేసే సమయానికి కోల్బర్టిజం కింద ఫ్రాన్సు దేశంలో దేశీయ వాణిజ్యం, పరిశ్రమలు కఠినమైన నిబంధనలకు లోబడి ఉన్నాయి. ప్రకృతిధర్మవాదులు స్వేచ్ఛావాణిజ్యం (free trade) వైపు మొగ్గు చూపారు. ప్రకృతి ధర్మవాదం స్వేచ్ఛా వ్యాపారం మొదటి పాఠశాలగా పరిగణించబడింది. ప్రకృతిధర్మవాదులను స్వేచ్ఛా వాణిజ్య వ్యవస్థాపకులుగా పరిగణించాలి. స్వేచ్ఛా వ్యాపారం ఆర్థిక వృద్ధికి అనుకూలమైనది. దేశీయ వాణిజ్యంలోనే కాదు, అంతర్జాతీయ వాణిజ్యం కోసం కూడా స్వేచ్ఛను సమర్థించారు. స్వేచ్ఛ వల్ల పోటీ, పోటీ వల్ల లాభసాటి సమతౌల్య ధర (బాన్ ప్రిక్స్), దాని వల్ల నికర ఉత్పత్తి లేదా సంపదలో పెరుగుదల ఉంటుందని వారి అభిప్రాయం. రైతులకు లాభాలు పెరుగుతాయి. వ్యవసాయం మీద పెట్టుబడులు పెరుగుతాయి.ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందుతుంది.

స్వేచ్ఛావాణిజ్యం గురించి వారి సమర్థన వారి ప్రాథమిక విధానమైన స్వేచ్ఛావ్యాపార విధానానికి అనుగుణంగా ఉంది. 'సహజ క్రమం' దేశం లోపలగానీ, వెలుపలగానీ ప్రతి ఒక్కరు తాను ఎంచుకున్న చోట కొనుగోలు చేయడానికి లేదా విక్రయించడానికి స్వేచ్ఛ కలిగి ఉండాలనేది "సహజ క్రమం" అనే భావనలో అంతర్లీనంగా ఉన్న అర్థం. విదేశీ వ్యాపారులతో స్వేచ్ఛాయుత పోటీ మాత్రమే ఉత్తమమైన ధర సాధించిపెట్టగలదని, వ్యవసాయం ద్వారా జనాభాను కొనసాగించడానికి వీలు కలుగుతుందనీ ప్రకృతిధర్మవాదులు నమ్మారు.

అయితే అన్ని వినిమయాలు అనుత్పాదకమేనని ప్రకృతిధర్మవాదులు పేర్కొన్నారు. వర్తకం ద్వారా సమాన విలువగల వస్తువులే వినిమయం అవుతాయి కాబట్టి వినిమయంద్వారా సంపద పెరగదు. కానీ వినిమయం వల్ల మానవుల కోర్కెలు సంతృప్తిపరచటం జరుగుతుంది. వారికి సంతోషం కలుగుతుంది.

విదేశవ్యాపారం పట్ల ప్రకృతిధర్మవాదులకు విరుద్ధభావం ఉంది. రివియర్, విదేశవ్యాప్రారం తప్పనిసరి అయిన దుస్థితి"అన్నాడు. దానిని అయినప్పటికీ దానిని వారు నిషేధించలేదు. దేశీయ అవసరాలు తీరిన తరువాత ఏ

వస్తువునయినా ఎగుమతి చేయవచ్చు అన్నారు. అందువల్లధరలు పెరుగుతాయి. అదేవిధంగా దేశీయంగా తయారుచేయలేని వస్తువును అది ఎంత పనికిమాలినది అయినా దానిని దిగుమతి చేసుకోవచ్చు అన్నారు.

### 3. పన్ను

ప్రకృతిధర్మవాదుల పన్నుల సిద్ధాంతం నికర ఉత్పత్తి సిద్ధాంతంతో ముడిపడి ఉంటుంది. భూమి యొక్క ఉత్పత్తి మాత్రమే మిగులును అందిస్తుందని వారు విశ్వసించారు. కాబట్టి నికర ఉత్పత్తి నుండి పన్నులు చెల్లించాలని వారు వాదించారు, ఎందుకంటే అది మిగులు. భూయజమానులు పన్నుల భారాన్ని భరించాలని వారు నిర్ధారించారు. మరో మాటలో చెప్పాలంటే, వారు ఒకే పన్ను విధానాన్ని సమర్థించారు. అయితే సంఘంలో తాము ఉన్నత స్థానం ఇచ్చి గౌరవించిన భూ యజమానులమీద వారు అధిక పన్ను భారంమోపటానికి ఇష్టపడలేదు అందువల్ల 'నికర ఉత్పత్తి'లో మూడో వంతు మాత్రమే పన్నుల రూపంలో చెల్లించాలని సూచించారు. అయితే ఈ రేటు కూడా ఎక్కువే, పైగా పన్ను మొత్తం ఒక తరగతి మీదనే మోపబడుతుంది, అది అన్యాయం అని అభ్యంతరం ఉన్నప్పటికీ "రాజనీతిజ్ఞుని ఆదర్శం సమాన పన్నులు కాదని, అన్ని పన్నులను పూర్తిగా రద్దు చేయడమేనని" ప్రకృతిధర్మవాదులు బదులిచ్చారు" (గిడ్ & రిస్ట్). వారి దృష్టిలో భూమి కేవల భూయజమానులదే కాదు, కొంతవరకు ప్రభుత్వానిది కూడా అని వారి అభిప్రాయం. ప్రభుత్వం రహదారులు నిర్మించటం, వంతెనలు నిర్మించటం వల్ల వ్యవసాయానికి కూడా ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వం భూమికి భూ యయామానితోపాటు సహ యజమాని. రాజు కూడా యాజమాన్యవర్గానికి చెందుతాడు. కాబట్టి నికర ఉత్పత్తిలో రాజుకు కూడా భాగం ఉంది. అది పన్ను రూపంలో వసూలు చేసుకుంటాడు అని వారు వివరించారు. అయితే ఒకే పన్ను విధించటం వల్ల, అది కేవలం భూ యజమానినుంచే వసూలు చేయటం వల్ల భూ యజమానిపై భారం ఎక్కువగా ఉంటుందనే వాదన వారు అంగీకరించలేదు. పన్ను కేవలం నికర ఉత్పత్తి నుంచే వసూలు చేయబడుతుంది. అది భూ ఆయజమానికి భారం కాదు అని వారి అభిప్రాయం. అంతేకాదు. పన్నును ఒకే తరగతినుంచి విధించటం సౌకర్యంగా ఉంటుంది. పన్ను ఎగవేత సాధ్యం కాదు. రైతుల మీద పన్ను విధించబడదు కాబట్టి వారి పై చెడు ప్రభావం ఉండదు. ఇది ప్రత్యక్ష పన్ను.

ప్రత్యక్ష పన్నులకు అనుకూల వాదనలు చాలా వరకు భౌతికవాదుల రచనల్లోనే ఉన్నాయి. పరోక్ష పన్నుల కంటే ప్రత్యక్ష పన్నులు శ్రేష్ఠమైనవని ప్రకృతిధర్మవాదుల పన్నుల సిద్ధాంతం ఒక అద్భుతమైన నిదర్శనం.

## 4.6 ప్రకృతి ధర్మవాదం- ఆర్థిక వృద్ధి

ప్రకృతిధర్మవాదులు ప్రాథమికంగా ఆర్థిక వృద్ధి పట్ల ఆసక్తి కలిగి ఉన్నారు. సంపద సృష్టి, పంపిణీ గురించి విశ్లేషణ చేశారు. వారి అభిప్రాయమో సంపద అంటే వాస్తవిక సంపద. ద్రవ్యం కాదు. వారి దృష్టిలో వాస్తవిక సంపద వినియోగవస్తువులు కలిగి ఉంటుంది గానీ, ద్రవ్యం లేదా ద్రవ్యంగా భావించబడే వెండి, బంగారం కాదు. సంపదకు ఏకైక మూలం భూమి. వ్యవసాయం మిగులు విలువను లేదా నికర ఉత్పత్తిని సృష్టించే ఏకైక ఉత్పాదక రంగం. ఆ నికర ఉత్పత్తే సంపద. సంపద పెరుగుదలమీదనే ఆర్థిక వృద్ధి ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఆర్థిక వృద్ధి జరగాలంటే, సంపదను గరిష్ఠస్థాయికి పెంచే ప్రయత్నం చేయాలి. వ్యవసాయాన్ని విస్తరించాలి. తయారీ రంగం, వ్యాపారం ప్రయోజనకరమైనవే అయినప్పటికీ మిగులు విలువను లేదా సంపదను సృష్టించలేవు. వ్యవసాయ రంగం సృష్టించిన సంపదే సమాజంలో వివిధ తరగతుల మధ్య పంపిణీ చేయబడుతుంది. క్వెశ్నే ఆర్థిక పట్టిక సంపద ప్రసరణ జరిగే పద్ధతిని తెలియజేస్తుంది.

వ్యవసాయరంగంలో ఏర్పడే నికర ఉత్పత్తి మూలధన సంచయనం మీద ఆధారపడుతుంది. వ్యవసాయానికి అవసరమయిన మూలధనాన్ని మూడు రకాలుగా ప్రకృతిధర్మవాదులు గుర్తించారు: 1) చర మూలధనం (*advances annuelles*). విత్తనాలు, ఎరువులు, శ్రామికులు మొదలియాన మాసాలపై చేయబడే వ్యయం దీనికిందికి వస్తుంది. 2) స్థిర మూలధనం (*advances primitives*) సెద్యానికి ఉపయోగించే పశువులు, యంత్రాలు, పనిముట్లు మొదలైన వానిమీద వ్యయం ఈ రకానికి చెందుతుంది. 3) పునరుద్ధరణ వ్యయం (*advances foncieres*) భూమిని సేద్యయోగ్యం చేయటానికి గతంలో చేసిన వ్యయం మూడవ రకం. దీని కింద భూమిపై రాళ్ళు రప్పలు, మొక్కలు మొదలైనవి లేకుండా చేయటం, నేలను, చదును చేయటం, మట్టిని సేద్యానికి అనువుగా సిద్ధం చేయటం మొదలైన అంశాలపై వ్యయం వస్తుంది. మొదటి రెండు రైతు భరిస్తే, మూడవది భూయజమాని భరించాలి.

నికర ఉత్పత్తి మార్కెట్ పరిస్థితులమీద ఆధార పడి ఉంటుంది. ధరలు అధికం అయ్యేకొద్దీ నికర ఉత్పత్తి కూడా అధికంగా ఉంటుంది. అధిక ధరలు రావాలంటే పరిమితులు విధించబడని వ్యాపార విస్తృతి ఉన్నప్పుడు అధిక ధరలు ఏర్పడతాయని వ్యాపారం విస్తరించాలి, దానిపై పరిమితులు ఉండకూడదు అని ప్రకృతిధర్మవాదులు భావించారు. వ్యవసాయంలో మెరుగైన సాంకేతిక పద్ధతుల ఆవశ్యకతను కూడా వారు గుర్తించారు.

సహజ క్రమం వల్ల ఆర్థిక వృద్ధికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడతాయి. అయితే ప్రభుత్వ చట్టాలు సహజ క్రమానికి అవరోధం కాకూడదు. ఆస్తి హక్కు, ఆర్థిక స్వేచ్ఛకు భద్రత కల్పించబడాలి. ప్రకృతి ధర్మవాదులు ఆ విధంగా ప్రవేటు రంగానికి వ్యవస్థాపనకు, సంపూర్ణ పోటీకి ప్రాధాన్యతనిచ్చారు. ఏకస్వామ్యాలను వ్యతిరేకించారు.స్వేచ్ఛా వ్యాపార విధానాన్ని సమర్థించారు. అనుకూల వ్యాపార శేషంకోసం ప్రభుత్వం విధించే ఆంక్షలను వ్యతిరేకించారు. తలసరి ఆదాయంపై శ్రద్ధ చూపారు. అధిక జనాభా వల్ల తలసరి ఉత్పత్తి తగ్గుతుందని అన్నారు. అందువల్ల అధిక జనాభాను వారు వాంఛించలేదు. ద్రవ్యాన్ని సంపదగా భావించలేదు. వినిమయమాధ్యంగానే పరిగణించారు. వ్యవసాయ పద్దతుల మెరుగుదల సందర్భంగా సాంకేతిక పరిజ్ఞానం ఆవశ్యకతను ప్రస్తావించారు గానీ సాధారణ సాంకేతిక పరిజ్ఞానం పట్ల వారు ఆసక్తి చూపలేదు. అన్నిటికంటే ముఖ్యంగా వ్యక్తి ప్రయోజనాలు, సమాజ ప్రయోజనాల మధ్య సామరస్యం ఉంటాయని వారు నమ్మారు.

### 4.7 ప్రకృతిధర్మవాద పాఠశాల (Physiocratic School) – ప్రతినిధులు

ఫ్రాంకోయిస్ క్వెస్నే (1694-1774), టర్గోట్ (1727-1781)లను ప్రకృతిధర్మవాద పాఠశాల ముఖ్య ప్రతినిధులుగా పరిగణిం చవచ్చు.

### 4.7.1 క్వెస్నే (Quesnay) (1694-1774)

క్వెస్నే వ్యవస్థాపక నాయకుడు. అతను లూయిస్ XV ఆస్థాన వైద్యుడు. 62 సంవత్సరాల వయస్సులో ఆర్థికశాస్త్రంలో ఆసక్తిని కనబరిచాడు. 64వ ఏట ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత సంతరించుకున్న “ఆర్థిక పట్టిక” (Tableau Economique) (1758) ప్రచురించాడు. "Évidence", "Fermiers" (1756), "Grains" (1757) అని అతని వ్యాసాలు మూడు Encylopèdie లో ప్రచురించబడ్డాయి. సంపద చెలామణికి సంబంధించి క్వెస్నే ఆలోచనలు అతని “టేబుల్ ఎకనామిక్”లో ఉన్నాయి. ప్రకృతివాద వ్యవస్థకు అది పునాదివంటిది. షుంపీటర్ మాటల్లో చెప్పాలంటే, “టేబుల్ ఎకనామిక్

ఆర్థిక సమతౌల్యం స్వభావాన్ని మొదటిసారిగా తెలియజేసిన పద్ధతి కింద గణుతికెక్కింది" కీన్సు అర్థ శాస్త్రంలో జాతీయ ఆర్థిక మొత్తాలు ఏ విధంగా సాధించబడతాయి అనే దానికి క్వెశ్నే టేబుల్ ఎకనామిక్ నాందీ ప్రస్తావన.

సంపదను పెంచడం కోసం, వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని, అభివృద్ధి చేయాలని క్వెస్నే అభిప్రాయం. రైతుల పేదరికానికి రాజ్యం యొక్క దుష్పరిణామాలు కారణమని అతను చెప్పా డు. "పేద రైతులు, పేద రాజ్యం , పేద రాజ్యం , పేద రాజు." అనేది క్వెశ్నే నానుడి. అతను వాణిజ్యం , పరిశ్రమల స్వేచ్ఛను సమర్థించాడు. అందువల్ల వ్యవసాయం బాగా అభివృద్ధి చెందుతుందని అతని అభిప్రాయం. విలియం పెట్టీ ప్రవేశపెట్టిన ఆర్థిక విశ్లేషణ పరిధిని క్వెశ్నే విస్తృత పరిచాడు. ప్రకృతిధర్మ వాదుల ప్రాథమిక ఆలోచనలైన సహజ క్రమం, నికర ఉత్పత్తి, సంపద చలామణి, ఒకే పన్ను విధానం వంటివన్నీ తప్పనిసరిగా క్వెస్నే ఆలోచనలు.

నికర ఉత్పత్తి సిద్ధాంతం ద్వారా భాటకం భావనను వివరించాడు. భూమికి, ఇతర ఉత్పత్తికారకాలకు మధ్య తేడాను విశదపరిచాడు. భూమి మాత్రమే ఉత్పత్తివ్యయం కన్నా అధిక రాబడిని ఇస్తుందని వివరించాడు. అదేవిధంగా వ్యవసాయం భారీ ఎత్తున చేపట్టటానికి, ఆధునికీకరించటానికి మూలధనం అవసరమని వక్కాణించి ఈ సందర్భంగా మూలధనాన్ని వర్గీకరించాడు. ఆర్థిక పట్టిక (టాబ్లూ ఎకనామిక్)ద్వారా చలన రహిత స్థితిలో ఆర్థిక విధానాన్ని వివరించాడు. సమాజాన్ని మూడు తరగతులుగా విభజించి వాటిమధ్య సంపదయొక్క చక్రీయ ప్రసరణాన్ని ఆర్థిక పట్టికద్వారా వివరించాడు. వ్యవసాయం ఒక్కటే ఉత్పాదక కార్యకలాపమనీ, వర్తకం, తయారీ, ఇతర ఆర్థిక కార్యకలాపాలన్నీ ఫలవిహీనమైనవని క్వెశ్నే వివరించాడు. మనిషి క్రియాశీలతను నిర్ణయించేది ప్రాకృతిక లేదా సహజ క్రమం అని నమ్మాడు. సహజ క్రమానికి, సానుకూల క్రమానికి మధ్య తేడాను స్పష్టపరిచిన మొదటి వ్యక్తి క్వెశ్నే అని చెప్పాలి. సహజ క్రమం పని చేయాలంటే స్వేచ్ఛా వ్యాపారవిధానం అమలు కావాలనీ, ప్రభుత్వజోక్యం కనిష్టస్థాయిలో ఉండాలని వాదించాడు.

క్వెశ్నే ఆలోచనల ప్రభావం ఆయన తరువాతి ఆర్థిక వేత్తలమీద ఉందనేది సుస్పష్టం. అతని ఆర్థిక పట్టిక ఆధారంగా 1941లో అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి లియోంటిఫ్ "ఉత్పాదక-ఉత్పత్తి మాత్రిక"ను రూపొందించాడు. కీన్స్ సార్వత్రికసిద్ధాంతంలో ఉపయోగించిన ఆర్థిక సమిష్టులకు ఆర్థిక పట్టిక నాందీ ప్రస్తావనగా భావించబడింది. మార్క్స్ కూడా తన మిగులు విలువ సిద్ధాంతానికి స్ఫూర్తిని ఆర్థిక పట్టికనుంచే గ్రహించాడు. షుంపీటర్ క్వెస్నేను మిక్కిలి తెలివైన, గొప్ప ఆర్థికవేత్తగా అభివర్ణించాడు.

### 4.7.2 ఎన్నే రాబర్ట్ జాక్వెస్ టర్గాట్ (1727-1781)

ప్రకృతి ధర్మ వాదులలో టర్గాట్ ఒకడు. క్వెశ్నే శిష్యుడు. లూయిస్ XVI ఆస్థానంలో ఆస్థానంలో కొంతకాలం నౌకదళ మంత్రిగా, ఆ తర్వాత విత్త మంత్రిగా పనిచేశాడు. పరిపాలకుడిగా (1761-74) గొప్ప విజయం సాధించాడు. ప్రకృతిధర్మ వాదులు అవతరించకముందే రచనలు చేశాడు. 21 సంవత్సరాల వయసులో ద్రవ్యం మీద పరిశోధన వ్యాసం రాశాడు. టర్గాట్ ప్రధాన ఆలోచనలు అతని "రిఫ్లెక్షన్స్" (1769)లో కనుగొనబడ్డాయి. టర్గాట్ పూర్తిగా ప్రకృతిధర్మవాద పాఠశాలను అనుసరించనప్పటికీ, శ్రమకు సంబంధించి అతని ఆలోచనలవల్ల అతను ప్రకృతిధర్మ వాదులలో ఒకడుగా స్థానం సంపాదించాడు. ప్రకృతిధర్మ వాదం అవధులు దాటి మరింత ముందుకు పురోగమించిన భావనలను ఆయన వ్యక్తపరిచాడు. షుంపీటర్ అతనిని "ప్రకృతిధర్మ వాద సానుభూతి కల ప్రకృతిధర్మ వాదేతరుడు' అని వర్ణించాడు. అతని ప్రసిద్ధగ్రంథం" Reflections on the Formation and Distribution of Riches"(1766). న్యాయ శాస్త్రం నుండి అర్థశాస్త్రాన్ని వేరు చేసి అర్థ

శాస్త్రానికి ప్రత్యేక స్థానాన్ని కల్పించాడు. Reflections గురించి కొస్సా, "సాంఘిక అర్థశాస్త్ర పరంగా ఈ గ్రంథం మొట్టమొదటి సిద్ధాంత గ్రంథం "అన్నాడు. "అర్థశాస్త్ర ఇతిహాసాలలో ఈ గ్రంథం ప్రముఖస్థానం పొందటం ఖాయం" అని జె.కె.ఇంగ్రామ్ అన్నాడు, ఆడమ్ స్మిత్ పై టర్గాట్ ప్రభావం చాలా ఉంది.

టర్గాట్ రచనలలో విలువ సిద్ధాంతం, పంపిణీ సిద్ధాంతం, మూలధన సిద్ధాంతం వివరించబడ్డాయి. మూలధనం అనే భావనను ప్రకృతిధర్మవాదంలో ప్రవేశపెట్టింది టర్గాట్. మిగులు భావనను స్పష్టపరిచాడు. మిగులుకు, వృద్ధికి మధ్య సంబంధాన్ని వివరించాడు. అదే విధంగా లాభం రేటుకు, వడ్డీ రేటుకు మధ్య సంబంధాన్ని వివరించాడు. వడ్డీ రేట్ల నియంత్రణ వ్యతిరేకించాడు.

"విలువకు సంబంధించిన అతని ఆలోచనలు చాలా శాస్త్రీయమైనవి" అన్నారు గైడ్, రిస్ట్. అతను విలువయొక్క ఆత్మాశ్రయ పాత్రను అర్థం చేసుకున్నాడు. ఒక వస్తువు విలువ దాని వలన కలిగే ప్రయోజనం గురించిన అంచనాల మీద ఆధారపడుతుందని అతని అభిప్రాయం. దీనే "ఆత్మాశ్రయ విలువ సిద్ధాంతం" అంటారు. వ్యక్తికీ వ్యక్తికీ అంచనాల మధ్య తేడా ఉంటుంది. మార్కెట్ ధరకు, సామాన్య ధరకు మధ్య తేడాను మొదటిసారి వివరించిన ఆర్థిక వేత్త టర్గాట్. మార్కెట్ ధర డిమాండు, సప్లయిల మీద ఆధారపడుతుంది. కానీ పోటీ మార్కెట్లో వనరుల కేటాయింపు మారే అవకాశం ఉన్నప్పుడు పోటీ వలన సామాన్యధర ఏర్పడుతుంది అన్నాడు.

శ్రమ విభజన ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని గుర్తించిన మొదటి ఆర్థికవేత్త. వ్యవసాయమే కాదు, పరిశ్రమ కూడా మిగులు సృష్టిస్తుందని చెప్పాడు. ఆ విధంగా ప్రకృతిధర్మవాదులతో విభేదించాడు. ఉపాంత భావనను గురించి ఉపాంత విప్లవానికి ముందే ప్రస్తావించినవాడు. డిమాండు ప్రేరిత ధర సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. ఎక్కువమంది వర్తకులు ఏ విధంగా వినిమయ అనిశ్చితిని తగ్గిస్తారో వివరించాడు. "Observations" అనే గ్రంథంలో ఉత్పత్తిలో ఉత్పాదకాల చరానుపాతాల గురించి వివరించాడు. ఉత్పత్తికారకాల క్షీణ ఉపాంత ఉత్పాదకత గురించి ప్రస్తావించాడు. ద్రవ్యం గురించి అతను చేసిన చర్చలలో వాస్తవిక వడ్డీ రేటు, నామ మాత్రపు వడ్డీ రేటు మధ్య తేడా వివరించాడు. అతనికి వ్యవసాయ ఉత్పాదకతలో నమ్మకం ఉంది. అయితే ఆస్తిని (భూమిని) దైవిక సంస్థగా పరిగణించలేదు. ఉత్పాదక, అనుత్పాదక రంగాల మధ్య తేడాను అంగీకరించాడు. అయితే అనుత్పాదక తరగతివారి సేవలను కూడా గుర్తించాడు.

టర్గోట్ స్వేచ్ఛావ్యాపారవాది. ప్రభుత్వ జోక్య రహిత విధానాన్ని సమర్థించాడు. "వ్యక్తులకు ఏది ఉత్తమమో అది వారికి తెలుస్తుంది" అని భావించాడు. అతను రుణాలు ఇచ్చే స్వేచ్ఛను, వడ్డీకి రుణాలు తీసుకునే స్వేచ్ఛను సమర్థించాడు. క్వెస్నే ఇష్టపడే రాజకీయ నిరంకుశ వ్యవస్థను అతను వ్యతిరేకించాడు. మంత్రిగా ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టాడు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించి ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తే పన్ను రాబడి పెరుగుతుందని భావించాడు. పన్నుల విధానాన్ని సులభతరం చేసి, పన్ను వసూళ్లు పెంచాడు. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఆహారధాన్యాల రవాణాపై విధించ చ బడుతున్న పన్ను రద్దుచేశాడు. పరిశ్రమలకు రక్షణ వ్యతిరేకించాడు. పోటీ, స్వేచ్ఛలను సమర్థించాడు. కొన్ని గుత్తాధిపత్యాలను రద్దు చేశాడు. రహదారులు, రవాణాను మెరుగు పరిచాడు.

హేనీ చెప్పినట్లుగా, "ఆదాయం, మూలధన సంచయనానికి మధ్య సంబంధం గురించి అతనికి మంచి అవగాహన ఉంది. రాజదర్బారు దుబారా వ్యయాన్ని నియంత్రించాడు.

### 4.7.3 మిరాబ్యూ (Mirabeau) (1715-1789)

మీరబ్యూ క్వెశ్నే కు ప్రాణ స్నేహితుడు. క్వెశ్నే మరణించిన తరువాత ప్రకృతిధర్మవాద పాఠశాలకు అతడే అధిపతి. Friend of the Mankind (1756), The Theory of Taxation (1760), Rural Philosophy (1768) అనే మూడు గ్రంధాలను రచించాడు.

ఆహార ధరలు తగ్గించటానికి ఆహారధాన్యాల దిగుమతులపై ఆంక్షలు సడలించాలని వాదించాడు. పెద్ద వ్యవసాయ క్షేత్రాలవల్ల అనుపస్థిత భూస్వాములు ఎక్కువగా ఉన్నారని అతని అభ్యంతరం. కానీ క్వెశ్నే పెద్ద క్షేత్రాలను ప్రోత్సహించాడు. ఆహార ధాన్యాల దిగుమతులను నిషేధిస్తే వాటి ధరలు పెరుగుతాయని, అధిక ధరల వాళ్ళ రైతులకు నికర ఉత్పత్తి ఏర్పడుతుందని క్వెశ్నే వాదన. క్వెశ్నే తన వాదనతో మీరాబ్యూను ఒప్పించాడు. క్వెశ్నే ఆర్థిక పట్టికను వివరించి ఎక్కువ ప్రభారంలోకి తెచ్చాడు.

ప్రకృతిధర్మవాదుల "ఒకే పన్ను" సిద్ధాంతకర్త మిరాబ్యూ. The Theory of Taxation గ్రంథంలో దానిని ప్రతిపాదించాడు. అది వివాదాస్పద గ్రంథం. నోబుల్స్ ప్రభుత్వ సేవకులుగా, న్యాయాధిపతులుగా సేవలందింస్తున్నాందున పన్ను విధింపు నుండి వారిని మినహాయించటాన్ని సమర్థించాడు. పన్ను విధుమ్ము ఎత్తేసి వచ్చిన ప్రభుత్వరాబడితో ప్రభుత్వ అధికారులను నియమించటాన్ని అతను వ్యతిరేకించాడు. అందువల్ల ఉత్పాదక పౌరులు వ్యవసాయం, వాణిజ్యం, తయారీ రంగాలనుండి ఉపాసింహరించబడతారని భావించాడు. ప్రభుత్వ కార్యాలయాలను వృత్తిగా మార్చినదువల్ల అవినీతి, అసమర్థత పెరిగిపోతుందని వాదించాడు. ప్రభుత్వ కొస వ్యవస్థను తీవ్రంగా విమర్శించాడు. రాజు అసమర్ధుదని, చక్రవార్థి పదవికి అనర్హుదని విమర్శించాడు.అందుకు జైలు శిక్షను అనుభవించాడు. రచనలు చేయకూడదని ఆంక్షలు విధించబడ్డాయి. కానీ డ్యూపాండ్ డే నేమోర్స్ కొస సంస్కరణలు సిఫార్సు చేసిన రచనలు ప్రచురించినతర్వాత మీరబ్యూ Rural Philosophy (1768) ప్రచురించాడు. క్వెశ్నే భావనలను కొన్నింటిని చర్చించాడు. ప్రకృతివాడ సిద్ధాంతం యొక్క ఉత్తమ ప్రకటనగా అది చాలా ప్రాచుర్యమ్ పొందింది. పారిస్ లోని అతని ఇల్లు ప్రకృతిధర్మవాదుల ప్రధాన కార్యాలయంగా మారింది.

స్వభావరీత్యా మీరాబ్యూ ఆవేశపరుడు. The Theory of Taxation గ్రంథంలో రాజును ఉద్దేశించి ఆవేశపూరితంగా"ఓ రాజా, నాకు షుమారు 20 మిలియన్లకు పైగా ప్రజలు ఉన్నారు. వారికి జీతభత్యాలిచ్చి వారి సేవలు వినియోగించుకోగలవు. అయితే వారి సేవలకు చెల్లించటానికి నీ దగ్గర అంత ద్రవ్యం లేదు." అని రాశాడు. దానివల్ల 8 రోజులు జైలు శిక్ష అనుభవించాడు. తరువాత దేశ బహిష్కరణకు గురి అయ్యాడు. క్వెశ్నే రూపొందించిన ఆర్థిక పట్టిక "తెనుల్ ఏకనామీకే" ను మీరాబ్యూ తన Friend of Mankind గ్రంథంలో వివరించాడు. ఆ సందర్భంగా ఇలా రాశాడు: " ప్రపంచంలో మూడు ఆవిష్కరణలు జరిగాయి. అవి:1.రాయడం నేర్చుకోవడం ద్వారా ఆలోచనా శక్తి స్థలాంతర మార్పునోండడం 2. నాగరిక ప్రపంచంలో అన్నీ సంబంధాలను కలిపి ఉంచే ద్రవ్యాన్ని కనుగొనడం 3. టేబుల్ ఎకనామికే- దీనిని కనుగొనటం ద్వారా భావి తరాలకు చాలా ప్రయోజనం అందించబడింది. "

### 4.7.4 కాండిలాక్

ఆర్థికసమస్యలపై ఇతర ప్రకృతిధర్మవాదుల ఆలోచనలకంటే కంటే కాండిలాక్ అభిప్రాయాలు చాలా అభివృద్ధి చెందినవి. ఆర్థిక శాస్త్రానికి విలువను పునాదిగా పరిగణించిన ఏకైక ప్రకృతిధర్మవాది కాండిలాక్. టర్గాట్ లాగే కాండిల్లాక్ కూడా విలువ వస్తువు ప్రయోజనంపై ఆధారపడి ఉంటుందని నొక్కి చెప్పాడు. "విలువ అనేది పదార్థం యొక్క లక్షణం కాదు,

కానీ దాని ఉపయోగం గురించి మన భావాన్ని సూచిస్తుంది. ఈ ప్రయోజనం మన అవసరాలతో సంబంధం కలిగి ఉంటుంది. ఇది మన అవసరాన్ని బట్టి పెరుగుతుంది లేదా తగ్గుతుంది." ఈ విధంగా విలువ యొక్క మానసిక సిద్ధాంతానికి కాండిలాక్ పునాది వేశాడు. కొరత వల్ల విలువ పెరుగుతుందనీ, సంవృద్ధి వల్ల తగ్గుతుందనీ ఆయనకు తెలుసు. ఇక్కడ ఉపాంత సిద్ధాంతాల పాఠశాల బీజం ఉంది.

కాండిలాక్ ఉత్పత్తిని ప్రకృతిధర్మవాదేతర పద్ధతిలో నిర్వచించారు. "ఉత్పత్తి అంటే పదార్థానికి కొత్త రూపం ఇవ్వడం." వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తికి మధ్య ఎటువంటి తేడా లేదని, ఎందుకంటే అవి రెండూ అప్పటికే ఉన్నదాన్ని మార్చుతాయని ఆయన అన్నారు.

వేతనాల ప్రశ్నపై కూడా, ఇతర ప్రకృతిధర్మవాదుల కంటే కాండిలాక్ అభిప్రాయాలు చాలా పురోగతి చెందినవి. ఇతర ప్రకృతిధర్మవాదులు వేతనాల ఉక్కు(కఠిన) చట్టాన్ని (Iron Law of Wages) విశ్వసించారు. ఉదాహరణకు, "కార్మికుని వేతనం అతని జీవనోపాధికి అవసరమైన దానికి మాత్రమే సమానంగా ఉంటుంది" అని ప్రకృతిధర్మవాదేతర పద్ధతిలో చెప్పాడు. కానీ కాండిలాక్ ప్రకారం, "వేతనాలు సహ భాగస్వాములుగా కార్మికులు ఉత్పత్తి నుంచి పొందవలసిన వాటాను సూచిస్తాయి" అతను వేతనాల ఉక్కు చట్టాన్ని సూచించలేదు. మరోవైపు, సరఫరా, డిమాండ్ శక్తుల ద్వారా వేతనాలు నిర్ణయించబడతాయని అతను నమ్మాడు. టర్గాట్ లాగే అతను వడ్డీ తీసుకోవడాన్ని సమర్థించాడు.

### 4.7.5 మెర్సియర్ డీ లా రివియర్ (1720-1794)

రివియర్ ఫ్రెంచి పార్లమెంటు సభ్యుడు. అతన్ని ప్రకృతివాదానికి మిరాబ్యూ పరిచయం చేశాడు. అతని ప్రకృతివాదం యొక్క రాజకీయ తత్వం మీద ఎక్కువ దృష్టిపెట్టాడు. స్వేచ్ఛా వ్యాపార విధానానికి అనుగుణమైన సహజ హక్కులు, విధుల నేపథ్యంలో రాజ్యం గురించి తన అభిప్రాయాలు వ్యక్తపరిచాడు. ప్రభుత్వానికి, వ్యక్తులకు మధ్య ఒక ఒప్పందం ఉందని దాని ప్రకారం ప్రభుత్వం వ్యక్తుల ఆస్తులకు భద్రత కల్పిస్తుందనీ అందుకు బదులుగా పన్నుల రూపంలో వికార ఉత్పత్తిలో తన వాటా వసూలు చేసుకుంటుందనీ అన్నాడు. ఆస్తి సహ యజమానిగ్గా ప్రభుత్వానికి దైవిక హక్కు ఉందని అందువల్ల దానికి వాటా పొందే అధికారం ఉందనీ అన్నాడు. అయితే ఆ వాటా ఏకపక్షంగా నిర్ణయించేది కాదని, ఆస్తికి భద్రత కల్పించటానికి అవసరమైనతవరకు మాత్రమే పరిమితం కావాలనీ పేర్కొన్నాడు. స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతం దేసీయ వర్థకానికే కాదు విదేశీ వ్యాపారానికి కూడా వర్తిస్తుందనీ అభిప్రాయపడ్డాడు. ఇతర దేశాలు రక్షణ విధానం పాటించినప్పటికీ ఫ్రాన్సు మాత్రం విదేశీ వ్యాపారంపై ఆంక్షలు విధించరాదని అన్నాడు. రివియర్ జ్ఞానపూరిత నిరంకుశత్వాన్ని (enlightened despotism) సమర్థించాడు. ప్రాకృతిక లేదా సహజ సూత్రాలకు అనుగుణమైన మానవా చట్టాలను మాత్రమే తయారు చేయటం ప్రభుత్వ విధిగా పేర్కొన్నాడు. సంపూర్ణ ఏకచ్ఛత్రాధిపత్యం గల రాజు సహజ సూత్రాలను నట్లయితే ఎన్నికైన ప్రభుత్వం కంటే మెరుగ్గా పరిపాలించగలడని అతని విశ్వాసం.

### 4.7.6 పియర్రే శామ్యూల్ డ్యూ పాంట్ డీ నేమర్స్ (1739-1817)

ప్రకృతిధర్మవాదం (Physiocracy) అనే పదాన్ని మొదట వాడిన వాడు డ్యూ పాంట్ డీ నేమర్స్. సైన్యంలో ఇంజనీరు కావాలనుకున్న డ్యూ పాంట్ డీ నేమర్స్ కోశ సంస్కరణలకు సంబంధించి వాబాన్ అబిపోరాయాల పట్ల ఆకర్షితుడై ఆర్థికరంగంలో ప్రవేశించాడు. పన్ను భారాన్ని బదిలీ చేయవచ్చని నిజంగా పన్ను చెల్లించేవారు పన్ను భారం మోయరానీ వాదించాడు. ప్రకృతిద్ధహర్మవాదం రీమ్ ఈ తైలియక్లముందే, వ్యవవస్సాయ శ్రామికులమీద విధించబడే పన్ను భారం

వాస్తవంగా భూస్వాములపైన పడుతుందని అన్నాడు. భూస్వాములమీద విధించబడే ప్రత్యక్షపన్ను సమర్ధవంతమైనదని పేర్కొన్నాడు. అతని అభిప్రాయాలు మెచ్చిన క్వెశ్నే, మీరాబ్యూ అతన్ని ప్రకృతిధర్మవాదుల బృందంలోకి ఆహ్వానించారు. ఆ తర్వాత నేమర్స్ ప్రకృతివాద సిద్ధాంతాలకు విస్తృత ప్రాచుర్యం కలిగించాడు. బ్రాడ్యూ నవ్య కోల్బరిజం సిద్ధాంతాలను తీవ్రంగా విమర్శిస్తూ నేమర్స్ రాసిన వ్యాసాలు చాలా ప్రముఖమైనవి. వాటి ప్రభావంతో బ్రాడ్యూ కూడా ప్రకృతివాదం వైపు మొగ్గాడు. “లా ఫిసియోక్రటీ “ అనే తన ప్రసిద్ధ గ్రంధంద్వారా క్వెశ్నే రచనల తన స్వంత వ్యాఖ్యానాలు రాశాడు. ప్రకృతివాద సిద్ధాంతాలను మరింత పొందికగా పునరుద్ఘాటించాడు.ఆ సందర్భంగానే మొదటిసారిగా “Physiocracy” అనే మాటను అతను ఉపయోగించాడు. ప్రకృతివాద సిద్ధాంతాలలో ఇమిడిఉన్న సాంఘిక సంక్షేమ ఫలితాల గురించి వివరించటంపై అతను ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడు.

### 4.8 ప్రకృతిధర్మవాదం - విమర్శ

ప్రకృతిధర్మవాదంలో వాణిజ్యవాదానికి వ్యతిరేకంగా ఫ్రెంచ్ తిరుగుబాటు అనేది సారాంశం. ఈ కోణం నుండి, ప్రకృతిధర్మవాదుల ఆర్థిక ఆలోచనలను అంచనా వేయాలి. వాణిజ్యవాదుల ఆలోచనలు బంగారంతో నిమగ్నమై ఉండగా, ప్రకృతిధర్మవాదులు ముడి ఉత్పత్తుల రూపంలో 'నిజమైన సంపద'పై దృష్టి పెట్టారు. వాణిజ్యవాదులు అనుకూల వ్యాపారశేషం సాధించటం లక్ష్యంగా ఎగుమతులను గరిష్టీకరించటం, , దిగుమతులను కనిష్టీకరించటం లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ ప్రకృతిధర్మవాదులు విదేశీ వాణిజ్యాన్ని అవసరమైన చెడుగా భావించారు. అనుకూల వ్యాపారశేషం అనే వాణిజ్యవాదుల ఆలోచనపై దాడి చేశారు. వాణిజ్యవాదులు వాణిజ్యం, పరిశ్రమల నియంత్రణను విశ్వసిస్తే, ప్రకృతిధర్మవాదులు వాణిజ్యం, పరిశ్రమల స్వేచ్ఛను సమర్థించారు.

వ్యవసాయాన్ని మాత్రమే ఉత్పాదక వృత్తిగా పరిగణించడంలో ప్రకృతిధర్మవాదులు తప్పు చేశారు. వాణిజ్యం, పరిశ్రమలు వ్యవసాయంతో సమానంగా ముఖ్యమైనవి, సమానంగా ఉత్పాదకమైనవి. వారి ఆర్థికశాస్త్రం లో ప్రాథమిక లోపం ఉంది. ఉత్పత్తి భావన విషయంలో వారికి సరైన అవగాహన లేదు. ఈ రోజు, 'ఉత్పత్తి' అంటే ప్రయోజనాల సృష్టి అని అర్థం . కానీ ప్రకృతిధర్మవాదులు ఈ సాధారణ సత్యాన్ని అర్థం చేసుకోలేదు. ఉత్పాదకత గురించి వారికి భౌతికపరమైన భావన ఉంది. ప్రకృతిధర్మవాదులు తయారీని ఉత్పాదకత లేనిదిగా భావించారు, అయితే ఇది ఉత్పత్తియొక్క ఒక రూపం అయిన రూప ప్రయోజనం సృష్టిస్తుంది. శ్రమ ఫలితంగా ఏర్పడిన ఉత్పత్తి భౌతిక వస్తువులా, అభౌతిక వస్తువులా అనే వాస్తవం ఆధారంగా శ్రమ ఉత్పాదక శ్రమ అని, అనుత్పాదక శ్రమఅనీ తప్పుగా వర్గీకరించడానికి ప్రకృతిధర్మవాదులు బాధ్యులు.

ప్రకృతిధర్మవాద సిద్ధాంతంలో గొప్ప లోపం దాదాపుగా విలువకు సంబంధించి ఎటువంటి సూచన లేకపోవడం. గైడ్, రిస్ట్ చెప్పినట్లుగా, “వారు చాలా అరుదుగా విలువను ప్రస్తావిస్తారు వారు ప్రస్తావించిన కొద్ది విషయం కూడా చాలా తరచుగా గందరగోళంగా ఉంటుంది. వినిమయం, పరిశ్రమల అనుత్పాదకత లక్షణానికి సంబంధించిన వారి పొరపాట్లకు మూలం ఇక్కడే ఉంది……”

ప్రకృతిధర్మవాదులు వాణిజ్యం, పరిశ్రమల పూర్తి స్వేచ్ఛను సమర్థించారు. కానీ వాణిజ్యం పరిశ్రమల సంపూర్ణ స్వేచ్ఛ మంచిది కాదు. స్వేచ్ఛావ్యాపార సిద్ధాంతాన్ని అనుసరిస్తే, సామాజిక చర్యకు తక్కువ అవకాశం ఉంటుంది.

వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే ప్రకృతిధర్మవాదుల లక్ష్యం. భూమికి మాత్రమే మిగులు (నికర ఉత్ప త్తి) అందిస్తుంది కాబట్టి, వారు భూమిని సంపదకు ఏకైక వనరుగా భావించారు. దానిని అనుసరించి, పన్నుల భారాన్ని

యజమానులు మాత్రమే భరించాలి అని చెప్పటం జరిగింది. ఫలితంగా వారి సారాంశాలు వ్యవసాయ తరగతి ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయి. పైగా , వారి జోక్యరాహిత్య విధానం వ్యవసాయం కంటే పరిశ్రమకు ఎక్కువగా సహాయపడింది. అయితే అది వారి ఉద్దేశం ఏమాత్రం కాదు అన్న విషయాన్ని గుర్తించాలి.

ప్రకృతివాద వ్యవస్థలో బలహీనమైన స్థానం దాని పంపిణీ సిద్ధాంతం. ప్రకృతిధర్మవాదుల ప్రకారం, భాటకం ప్రకృతి ఉచిత బహుమతి. కానీ "భాటకం ప్రకృతి ఔదార్యంవల్ల ఉత్పన్నం కాదు, ప్రకృతి లోభత్వం వల్ల ఉత్పన్నమవుతుంది"అని రికార్డో ఎత్తి చూపారు.

కానీ ప్రకృతిధర్మవాదులు ఆర్థిక చింతనకు కిందివిధంగా ముఖ్యమైన సహాయాలు(contributions) చేశారని గుర్తుంచుకోవాలి.

1) వారు శాస్త్రీయ పద్ధతులను వర్తింపజేయడం ద్వారా ఆర్థిక శాస్త్రాన్ని శాస్త్రీయ ప్రాతిపదిక మీద ఉంచారు. వారు రాజకీయ ఆర్థికశాస్త్ర వ్యవస్థాపకులుగా సరిగా పరిగణించబడ్డారు
2) ప్రకృతిధర్మవాదుల యొక్క ప్రధాన విచారం ఆర్థికార్థిభివృద్ధి. మూలధన సంచయనం కోసం మిగులును పొందడంలో వ్యవసాయంయొక్క ప్రాముఖ్యతను వారు గ్రహించారు. కాబట్టి ప్రకృతిధర్మవాదులు అధునాతన సాంకేతిక పద్ధతుల ఆధారంగా సాంప్రదాయ వ్యవసాయాన్ని భారీ తరహా వ్యవసాయంగా మార్చవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.
3) మూలధనాన్ని విశ్లేషించి, ఆర్థికాభివృద్ధిలో మూలధన నిర్మాణంయొక్క ప్రాముఖ్యతను గ్రహించిన ఆర్థికవేత్తల మొదటి పాఠశాల ప్రకృతిధర్మవాదులు.
4) ప్రకృతిధర్మవాదులు పన్నుల సిద్ధాంతానికి ముఖ్యమైన సహాయం చేశారు. తరచుగా, వ్యవసాయంపై ఒకే పన్నును వారు సమర్థించడం గేలిచేయబడింది. కానీ ప్రకృతిధర్మవాదులు వ్యవసాయ మిగులు అవసరాన్ని ఆర్థికాభివృద్ధి ప్రధాన అపేక్షితాలలో ఒకటిగా నొక్కిచెప్పారని గుర్తుంచుకోవాలి.
5) భౌతికవాదులు ఆర్థికవ్యవస్థలో వివిధ తరగతులు ఒకరిమీద మరొకరు ఆధారపడటాన్ని అర్థం చేసుకున్నారు. క్వెస్నే యొక్క "ఆర్థిక పట్టిక"' (టేబుల్ ఎకనామిక్) వివిధ తరగతుల మధ్య సంపద చలామణి వివరిస్తుంది, లియోంటిఫ్ ఆధునిక ఉత్పాదక-ఉత్పత్తి విశ్లేషణ , వాల్రాస్ సాధారణ సమతౌల్య విశ్లేషణకు ఒక నమూనాగా ఉంది.
6) ప్రకృతిధర్మవాదులు ప్రభుత్వం ప్రాణం, స్వేచ్ఛ, ఆస్తిని కాపాడుకునే కనీస విధులకు మాత్రమే పరిమితం కావాలని పట్టుబట్టారు. ఆధునిక ప్రభుత్వాలు తమ ప్రజల కోసం ఎన్నో పనులు చేస్తున్నట్లు నటిస్తున్నాయి. కానీ తన ప్రభుత్వం జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కు, ఆస్తి హక్కు అనే ప్రాథమిక హక్కులను రక్షించడంలో విజయం సాధించగలిగితే ఆధునిక మానవుడు సంతోషంగా ఉంటాడు.
7) స్వేచ్ఛావ్యాపార పద్ధతి సమర్థించడంలో, ప్రకృతిధర్మవాదులు పెట్టుబడిదారీ ఆర్థిక అభివృద్ధికి అవరోధాలన్నింటినీ వ్యతిరేకించారు.
8) వారు తమ కాలంలోని ఫ్రెంచ్ సమాజంలోని పేద వర్గాలను తీవ్రంగా చెడు ప్రభావాం కలిగించే పరోక్ష పన్నుల ను కాకుండా ప్రత్యక్ష పన్నులను సమర్థించారు.
9) సంపన్నుల వినియోగం తగ్గించడం ద్వారా మూలధన సంచయనం చేయటంకోసం వారు వాదించారు.
10) ఫ్రెంచ్ విప్లవానికి రంగం సిద్ధం చేసిన వారిలో ప్రకృతిధర్మవాదులకు ఉన్నత స్థానం ఇవ్వాలి.

### 4.9 అభివృద్ధి చెందుతున్న దేశాలు - ప్రకృతిధర్మవాదం

ప్రకృతిధర్మవాదం ముఖ్య లక్షణాలను విధంగా పేర్కొనవచ్చు

(i) ఆర్థిక అభివృద్ధికి మిగులును పొందేందుకు వ్యవసాయంపై వారి ప్రాధాన్యత;

(ii) దేశంలో , వెలుపలకూడా వాణిజ్యం, పరిశ్రమలకు స్వేచ్ఛ,

(iii) వ్యవసాయం మాత్రమే పన్నుల భారం

(iv) ప్రభుత్వానికి కనీస పాత్ర

ఆర్థికాభివృద్ధి ప్రధాన ఆందోళనగా ఉన్న అభివృద్ధి చెందని దేశాలకు ప్రకృతిధర్మవాదుల ఆలోచనలు ఎంతవరకు వర్తిస్తాయో చూద్దాం . చాలా అభివృద్ధి చెందని దేశాలు ప్రధానంగా వ్యవసాయ సమాజాలు. భారతదేశమే ఇందుకు ఉదాహరణ. భారతదేశంలో, గతంలో వ్యవసాయం మన జాతీయ ఆదాయంలో దాదాపు రెండు వంతుల వాటాను కలిగి ఉంది. మన పంచవర్ష ప్రణాళికల విజయం ప్రధానంగా మన పనితీరుపై ఆధారపడి ఉంటుంది. వ్యవసాయం. రాజధాని నిర్మాణానికి వ్యవసాయం మిగులును అందించాలని భౌతికవాదులు ఉద్ఘాటించారు.

ఆ విధంగా రికార్డో ప్రకారం, వేతనాలు మరియు లాభాలు ఒకదానికొకటి పూర్తిగా విరుద్ధంగా ఉంటాయి. దీర్ఘకాలంలో డబ్బు వేతనాలు పెరుగుతాయని మరియు లాభం రేటు తగ్గుతుందని రికార్డో నమ్మాడు. రికార్డో "భూస్వామి యొక్క ఆసక్తి ఎల్లప్పుడూ వినియోగదారు మరియు తయారీదారుల ఆసక్తికి వ్యతిరేకం" అని నమ్ముతున్నప్పటికీ ఇక్కడ గమనించడం ఆసక్తికరంగా ఉండవచ్చు. మరియు కార్మికులు మరియు యజమానుల ప్రయోజనాలు ఎల్లప్పుడూ వ్యతిరేకించబడతాయి, అతను ఆసక్తి సంఘర్షణలను తగ్గించడానికి రాష్ట్ర జోక్యాన్ని ఎప్పుడూ సూచించలేదు. రికార్డో వారి ఇబ్బందులకు మరియు నష్టానికి తగిన నష్టపరిహారాన్ని పొందేందుకు లాభాలు సరిపోతాయని నమ్మాడు, అందువల్ల లాభాలకు కనీస పరిమితి ఉండాలని అతను అంగీకరించాడు.

## 5.22. వృద్ధి చెందుచున్న ఆర్థిక వ్యవస్థలో కారకాల ధరలు మరియు నాటి ఆదాయ వాటాలు :

వృద్ధి చెందుచున్న ఆర్జిక వ్యవస్థలో బాటకం రేటు పెరుగుతుంది. వేతనరేటు స్థిరంగా ఉంటుంది. లాభాల రేటు తగ్గుతుంది. భూస్వాముల ఆదాయవాటా, (శ్రామికుల ఆదాయ వాటా "పెరుగుతుంది. పెట్టుబడిదారుల ఆదాయవాటా తగ్గుతుంది. ఈ సూత్రాలను 5,3 వ పటం ద్వారా విశదీకరిద్దాం.

**మొదట కారకాల ధరలు :**

వృద్ధి చెందు ఆర్థిక వ్యవస్థలో జనాభా పెరుగుతుంది. ఆహార ధాన్యాల డిమాండ్ పెరుగుతంది. క్షీణ 'ప్రతిఫల' సిద్ధాంతం వర్తిస్తుంది. కనుక మూలధన మరియు శ్రమ కారకాల ఉపాంత ఉత్పత్తి తగ్గుతుంది. కనుక $B^1M^1 < BM$ (**5.3** పటాన్ని చూడుము) వేతన రేటు స్టిరంగా ఉంటుంది. $KM = K^1M^1$ కనుక లాభ రేటు తగ్గుతుంది. **31 65** క్షీణ ప్రతిఫల సిద్ధాంతం వర్తిస్తుంది. కనుక AP మరియు MP రేఖల మధ్య అంతరం పెరుగుతంది. బాటకం రేటు పెరుగుతుంది. $C^1B^1 > CB$

**కారకాల వాటాలు :**

కారకాల వాటాలను గూర్చి.చర్చించునపుడు మొత్తం ఆదాయం లేక ఉత్పత్తి కారకాల వాటాలకు సమానమని గుర్తించాలి. అంటే $Y = W + P + R$

53 పటంలోని చతుర్భుజం (OMCD) మొత్తం ఆదాయయాన్ని సూచిస్తుంది = OMKW వేతనాల వాటాను సూచిస్తుంది. WKBA లాభాల వాటాను, ABCd బాటకం వాటాను సూచిస్తాయి.

$$\text{వేతనాల వాటా} = \frac{W}{Y} = \frac{OM.KM}{OM.CM} = \frac{K}{M}$$

KM స్థిరంగా ఉంటుంది $K(KM = K^1M^1)$ అయితే అభివృద్ధి జరిగే కొద్దీ అదనపు మోతాదులో మూలధనం మరియు శ్రమ, వినియోగిస్తారు. వాటి ఉపాంత ప్రతిఫలం క్షీణిస్తుంది. కనుక CM తగ్గుతూ $C^1M^1$ స్థాయికి చేరుతుంది. కనుక వేతనాల

వాటా $\left(\frac{W}{Y}\right)$ పెరుగుతుంది.

బాటకం వాటా

CB పెరుగుతంది. CM తరుగుతుంది.

కనుక $\frac{R}{Y}$ అంటే పెరుగుతంది.

లాభాలవాటా

BK మరియు CM తరుగుచున్నాయి.

CM = KM + BK + CB

CB పెరుగుతుంది. KM స్థిరంగా ఉంటుంది.

కనుక BK తగ్గుతుంది. అంతేకాదు BK CM కంటే శీఘ్రంగా తగ్గుతుంది. కనుక జాతీయాదాయంలో లాభాల వాటా $\frac{BK}{CM}$ లేక క్షీణిస్తుంది.

## 5.23. ఆర్థికాభివృద్ధిపై రికార్డో భావనలు :

రికార్డో తన దృష్టి ప్రధానంగా పంపిణీ సిద్ధాంతీకరణ వైపు మళ్ళించారు. ఆర్థికాభివృద్ధిని పూర్తిగ విస్మరించనప్పటికి దానిపై అతడు ఎక్కువ కృషిచేయలేదు. అంతమాత్రన అతడు ఆర్థికాభివృద్ధి భావనకు చేసిన ప్రయత్నాలు నిష్ప్రయోజనం కాలేదు. అతడు ప్రతిపాదించిన ఆర్థికాభివృద్ధి నమూనాను క్రింది పటం ద్వారా వివరిద్దాం.

రికార్డో ప్రకారం ఆర్థికాభివృద్ధి మూడు అంశాలు నిర్దేశిస్తాయి. అది (1) మూలధన సంచయనం (2) జనాభా సిద్ధాంతం. (3) క్షీణ 'ప్రతిఫల సిద్ధాంతం.

మూలధన సంచయనం, జనాభా పెరగుదల, క్షీణ ప్రతిఫల సిద్ధాంతం :

మూలధన సంచయనం జరగాలంటే పొదుపు చేయాలి. వ్యక్తుల అర్థికశక్తి మరియు సంసిద్ధత పొదుపును నిర్దేశిస్తాయి. మూలధనాన్ని రెండు విధాలుగా సంచయనం చేయవచ్చు. (A) రాబడి పెరుగుటవల్ల (B) ఉన్న రాబడిలో వినియోగాన్ని తగ్గించుట వల్ల పొదుపు పెరిగి మూలధన సంచయనం పెరుగుతుంది. పొదుపు చేయగల శక్తి నికర ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. పొదుపు చేసే సంసిద్ధత లేక సంకల్పం లాబాలరేటుపై ఆధారపడి ఉంటుంది. లాభాలరేటు అధికంగా ఉంటే పెట్టుబడిదారు వినియోగాన్ని తగ్గించి పొదుపు పెంచి పెట్టుబడిగా నూరుస్తారు. నికర ఆదాయం స్థిరంగా ఉంటే లాభాలరేటు పెరిగే కొద్దీ పొదుపు పెరుగుతుంది. లాభాల రేటులో మార్పులేకుంటే, నికర ఆదాయం పెరిగే కొద్దీ పొదుపు పెరుగుతంది. అంటే ఇతర అంశాలందు మార్పులేనపుడు పొదుసుకు లాభాలరేటుకు, మరియు నికర ఆదాయానికి ధనాత్మక సంబంధంగలదు.

**5.4.** పటం వైపు చూడుము. ఇందు X అక్షం జనాభాను Y అక్షం బాటకం తగ్గించిన ఉత్పత్తిని సూచిస్తాయి. OC రేఖ OQ రేఖ వేతనాలను, ఉత్పత్తిని సూచిస్తాయి. వేతనాలు స్థిరంగా ఉంటాయి గనుక OC సరళరేఖగా ఉంటుంది. క్షీణ ప్రతిఫల సిద్ధాంతం వర్తిస్తుంది. కనుక OQ రేఖ వాలు పెరుగుచున్న క్షీణింపురేటును సూచిస్తుంది. ఆరంభదశలో జనాభా OM కు సమానం. బాటకం లేని ఉత్పత్తి PM కు సమానం. వేతనాల బిల్లు WM కు సమానం వేతనరేటు WM ను OM తో భాగిస్తే లభిస్తుంది. మొత్తం లాభాలు PW కు సమానం. ఈ లాభాలు పొదుపును పెంచి మూలధన సంచయనానికి దారి తీస్తాయి. తద్వారా వేతనరేటు జీవనోపాది స్థాయికంటే పెరుగుతుంది. అందువల్ల జనాభా $OM_1$ స్థాయికి చేరుకుంటుంది. జనాభా పెరుగుదల వేతన స్థాయి కుదిస్తుంది. జీవనోపాది స్థాయికి అనగా $W_1M_1$ దశకు చేరుతాయి. ఇపుడు లాభాలస్థాయి, $P_1W_1$ కి వస్తుంది. $P_1W_1 < PW$ అని గమనించాలి. అంటే లాభాలు కృశించాయి. ఈ తగ్గిన లాభాలు కూడా పొదుపు పెంచి మూలధన సంకలనాన్ని ప్రేరేపిస్తాయి. ఎంతకాలం లాభాలు ధనాత్మకంగా ఉంటాయో అంటే OC మరియు OQ రేఖలను విరామం ఉంటుందో అంతకాలం మూలధన సంచయనం జరుగుతుంది. జనాభా పెరగుతుంది. శ్రామిక సంఖ్య పెరుగుతుంది. ఉపాంత ఉత్పత్తి క్షీణిస్తుంది. తద్వారా లాభాలు తగ్గుతాయి.

చివరకు OC మరియు OQ రేఖల అంతరం పూర్తిగా తొలగిపోతుంది. S బిందువు వద్ద ఇది సాధ్యపడుతుంది, దీన్నే "స్థబ్దత స్థితి" అంటారు. ఇలాంటి స్తితిలో మూలధన సంచయనం ఆగిపోతుంది. జనాభా గరిష్ట స్థాయికి చేరుతుంది. అచ్చటి స్థబ్దత స్థితికి చేరుకొంటుంది. వేతనాలు జీవనోపాది స్థాయిలో స్థిరపడతాయి. ఆర్థికాభివృద్ధి ఆగిపోతుంది.

## 5.24. రికార్డో ఆర్థికాభివృద్ధి నమూనాపై వ్యాఖ్యలు :

రికార్డో ప్రతిపాదించిన ఆర్థికాభివృద్ధి నమూనా చలన ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలంలో అన్వయిస్తుంది. స్వల్ప కాలిక ఒడుదుడుకులను పట్టించుకోదు. ఈ నమూనా సంపూర్ణమైనది కాదు. సంతృప్తికరమైనదికాదు. ఇందు మానవ మూలధన అంశాలు ప్రశంసించబడలేదు. ఇది నిరాశావాదాన్ని రేకెత్తించింది. ఆర్థికాభివృద్ధి నిరంతరం కొనసాగడం అసాధ్యం. దానికొక అంతిమ స్థితి ఉంది. అదే స్టబ్దత స్థితి అని నిరూపింపబడినది. అయితే ఈ విశ్లేషణ వాస్తవానికి దూరంగా ఉంది. ఆర్థికాభివృద్ధి నిరంతం నిర్విరామంగా ఎల్లప్పుడు కొనసాగే ప్రక్రియ దీనికి అంతం లేదు. పాశ్చాత్య దేశాల ఆర్థిక చరిత్ర ఇందుకు తార్కాణం.

పై పేర్కొన్న లోపాలు ఉన్నప్పటికి రికార్డో ప్రతిపాదించిన ఆర్జికాభివృద్ధి నమూనా అభివృద్ధి జెందుచున్న భారత్ లాంటి దేశాలకు చాలావరకు వర్తిస్తుందని గ్రహించాలి. వరమాన దేశాలు ఆర్థికాభివృద్ధి పథంలో ప్రయాణిస్తున్నాయి. అనేక అవరోధాలను ఎదుర్కొంటున్నాయి. "పేదరికం, తక్కువ ఆదాయం, తక్కువ పొదుపు, తక్కువ పెట్టుబడి, జనాభా పెరుగుదల, అనారోగ్యం మున్నగునవి విషవలయంలా పనిచేయుచున్నవి. ఈ వలయం నుండి బయట పడుటకు సరైన అభివృద్ధి వ్యూహం కావాలి. రికార్డో నుండి కొన్ని సూత్రాలను గ్రహించవచ్చు. జాతీయాదాయంలో లాభాల వాటా తగ్గించకుండా పెంచితే పొదుపు పెరిగి, మూలధన సంకలనం జరిగి ఆర్థికాభివృద్ధి పుంజుకొంటుంది. ఆనాటి జనాభా సిద్ధాంతం ఈనాటికి పనిచేయుచున్నది. దీనికి పరిష్కార మార్గం వారు సూచించలేదు. శాస్త్ర సాంకేతిక్ విజ్ఞానం ఈ సమస్యకు పరిష్కారాన్ని చేకూర్చవచ్చు. కనుక రికార్డో ప్రతిపాదించిన ఆర్థికాభివృద్ధి నమూనా నేటికి అనేక సవరణల్దతో వర్తిస్తుందని గమనించాలి.

## 5.25. యంత్రాల వినియోగంపై రికార్డో భావనలు :

యంత్రాంగాన్ని ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించడాన్ని రికార్డో మొట్టమొదట సమర్థించారు. యంత్రాంగాన్ని విరివిగా ఉపయోగించుట వల్ల శ్రమ పొదుపు జరుగుతుందని తద్యోరా ఆర్థిక ప్రగతి పుంజుకొంటుందని అతడు భావించారు. ఇది ఎలా

సాధ్యపడుతుంది. (a) యంత్రాల వినియోగం శ్రామిక ఉత్పాదకతను పెంచుతుంది. (b) తద్వారా లాభాలు పెరిగి, మూలధన సంకలనం ప్రేరేపింపంబడుతుంది. (c) క్షీణ,ప్రతిఫలాలు కల్లడాన్ని అవరోధిస్తుంది. (d) సమాజంలో అన్ని వర్గాలకు అనగా భూస్వాములకు, పెట్టుబడి దారులకు మరియు శ్రామికులకు మేలు జరుగుతంది. ఉత్పత్తి, ఉత్పాదకత పెరగటం వల్ల వస్తువుల ధరలు తగ్గుతాయి అందరూ లాభ పడతారు.

కానీ అతను తన గ్రంధాన్ని అంటే "Principles of Political Economy and Taxation" మూడవ సారి ముద్రవేసినపుడు తన భావాలను కొద్దిగా మార్చుకొన్నారు. యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం ద్వారా కార్మికుల శ్రేయస్సు దెబ్బతింటుందని అతడు అభిప్రాయపడ్డాడు. కార్మికులస్థానే యంత్రాలు ఉత్పత్తి ప్రక్రియలో అధికంగా పాల్గొంటే నిరుద్యోగిత ఏర్పడుతుంది. తద్వారా కార్మికులు ఉపాధిని కోల్పోయి దారిద్ర్యాన్ని దుఃఖాన్ని అనుభవించవలసి వస్తుంది. కనుక యాంత్రీకరణ కార్మిక శ్రేయస్సుకు భంగం కల్గిస్తుంది.

అయితే రికార్డో అదే అధ్యాయం చివరిలో మనస్సు మార్చుకొంటారు. నిరుద్యోగిత స్వల్పకాలికమైనది. దీర్ఘకాలంలో యాంత్రీకరణ కార్మికుల శ్రేయస్సు భంగం కానేరదని వాదిస్తారు. యాంత్రాంగం వినియోగంపై రికార్డో యొక్క నిజమైన అభిప్రాయమేమిటి ? యాంత్రీకరణను వేతనాల నిధినుండి పోషించినచో' కార్మికుల డిమాండ్ క్షీణిస్తుంది. సాంకేతిక పరమైన నిరుద్యోగిత ఏర్పడుతుంది. అలాకాకుండా నూతనంగా ఏర్పడిన పొదుపు ద్వారా యాంత్రీకరణ జరిగితే ఉత్పాదకత పెరిగి ఆర్థిక ప్రగతి పుంజుకొని కార్మిక శ్రేయస్సుకు భంగం వాటిల్లదు.

## 5.26. సారాంశము :

వాణిజ్య వాదుల, ప్రకృతి ధర్మవాదుల ఆడమ్ స్మిత్‌పై పక్కన ప్రభావిన్ని చూపారు. ఆడమ్ స్మిత్ ప్రకృతి వాదులతో అన్ని సూత్రాలతో అంగీకరించకపోయినప్పటికీ, సమాజవాదం, స్వేచ్ఛావాదం, స్వేచ్ఛా వాణిజ్య వాదంతో ఏకీభవించి, వానిని స్వీకరించారు. దానివల్ల ప్రభావితమైనారు. శ్రమ విభజన, ఉత్పాదక, శ్రమత్పాదక శ్రమలు, ఆర్థిక ప్రగతి, విలువ సిద్ధాంతలు, శ్రమ పూరిత సిద్ధాంతం, పంపినీ సిద్ధాంత అంశాలు ఈ యుగ వాదనలో బహియమైనవి. ఆడమ్ స్కిత్ వలే రికార్డో కూడా వస్తువు యొక్క వినియోగ విలువతో కాకుండా మారకపు విలువ తన దృష్టిని మళ్ళించాడు. మారకపు విలువ సిద్ధాంతాన్ని కలువరపరిచే అంశాలు, సంపిణీ సిద్ధాంతాలు ముఖ్యంగా భాటక సిద్ధాంతము, తులనాత్మక వ్యయ సిద్ధాంతము మొదలగు అంశంపనైట్క తన యొక్క నిర్దిష్ట ప్రజాభిప్రాయాలు వ్యక్తపరిచారు.

## 5.27. ముఖ్య పదాలు :

1. శ్రమ విభజన
2. ఉత్పాదక అనుత్పాదక శ్రమ
3. మార్కెట్ ధర - సహజ ధర

## 5.28. స్వయం సమీక్ష ప్రశ్నలు

(1) ఆడమ్ స్మిత్ ప్రతిపాదించిన విలువ మరియు ఆర్థిక ప్రగతి సిద్ధాంతమును వివరింపుము.

(2) ఆడమ్ స్మిత్ భావాలను క్రింది వానిపై పేర్కొనుము

(ఎ) పబ్లిక్ ఫాన్స్

(బి) ఉత్పాదక మరియు అనుత్పాదక శ్రమ

(సి) వాణిజ్య వాదం

(డి) వేతనాలు

(3) రికార్డో పంపిణీ సిద్ధాంతాన్ని వివరించి దానిపై వ్యాఖ్యానింపుము

(4) రికార్డో భావనలను క్రింది వానిపై పేర్కొనుము

ఎ. తులనాత్మక వ్యయ సిద్ధాంతం

బి. విలువ సిద్ధాంతం

సి. యాంత్రీకరణ

డి. ఆర్థికాభివృద్ధి

(5) ఆడమ్ స్మిత్ మరియు డేవిడ్ రికార్డో ఆర్థిక భావనలను వివరించి తులనాత్మక పరిశీలన చేయుము.

## 5.29. చదవవలసిన పుస్తకాలు

1. Gide and Rist A History of Economic Doctrines 1948 Chapters 2.3
2. Schanpeter JA. History of Economic Analysis 1954. Chapters 2 nd 3
3. R.R. Paul, Hisotry of Economic Thaughts 2002 Chapters 4 and 6
4. Gray A The Development of Economic Doctrine, 1933.

పాఠం - 6

# థామస్ రాబర్ట్ మాల్ధస్

## పాఠ్య నిర్మాణ క్రమం


6.0 ఉపోద్ఘాతం

6.1 మాల్ధస్ యొక్క రచనలు

6.2 మాల్ధస్ ఆలోచనలు

6.3 మాల్ధస్ జనాభా సిద్ధాంతం, విమర్శ

6.4 మాల్ధస్ యొక్క ఇతర ఆర్థిక అభిప్రాయాలు

6.5 విలువ

6.6 మాల్ధస్ యొక్క వస్తు సమృద్ధి సిద్ధాంతం

6.7. మాల్ధస్, రికార్డో మరియు ఆడమ్ స్మిత్ పోలిక

6.8 సారాంశము

6.9 ముఖ్యపదాలు

6.10 స్వయం సమీక్ష ప్రశ్నలు

6.11 చదవవలసిన పుస్తకాలు


## 6.0 ఉపోద్ఘాతము :

థామస్ రాబర్ట్ మాల్ధస్ (1766-1834) ఇంగ్లాండు దేశంలో రాకర్ అనే చోట జన్మించారు. అతని తండ్రి మహా మేధావి. అతని పేరు డేనియల్ మాల్ధస్ ప్రసిద్ధి జెందిన వేదాంతులైన హ్యూమ్ మరియు రూసో లాంటి వారితో స్నేహం గల్గినవారు. కుమారునకు చక్కని విద్యను నిప్పించారు. ప్రసిద్ధి చెందిన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంల పట్టాను థామస్ రాబర్ట్ మాల్తాస్ పొందారు (1788), 1804 వరకు కేంబ్రిడ్జిలో ఉన్నారు. 1807 లో తూర్పు ఇండియా కంపెనీ వారు నెలకొల్పిన కళాశాలలో చరిత్ర మరియు రాజకీయ అర్థశాస్త్ర ఆచార్యులుగా నియమింపబడ్డారు. చివరి దశ వరకు అదే పదవిలో కొనసాగారు. అనేక రచనలు చేసారు. అందులో ముఖ్యమైనవి జనాభా సిద్ధాంతానికి, బాటక సిద్ధాంతానికి సంబంధించినవి.

థామస్ రాబర్ట్ మాల్ధస్ 1766లో జన్మించాడు. అతను చాలా గౌరవప్రదమైన కుటుంబం నుండి వచ్చాడు. అతను కుటుంబం యొక్క చిన్న కుమారుడు. అతను అద్భుతమైన విద్యను పొందాడు. కేంబ్రిడ్జ్‌లో తత్వశాస్త్రం మరియు వేదాంత శాస్త్రం చదివిన తర్వాత, అతను 1788లో ఆనర్స్‌తో పట్టభద్రుడయ్యాడు మరియు త్వరలోనే జీసస్ కాలేజిలో ఫెలో అయ్యాడు. 1805లో ఇంగ్లండ్‌లోని ఈస్టిండియా కంపెనీ స్థాపించిన కళాశాలలో చరిత్ర రియు రాజకీయ ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు.

అతను 1834లో మరణించే వరకు ఈ పదవిలో ఉన్నాడు. మాల్థస్ తన జనాభా సిద్ధాంతానికి ప్రసిద్ధి చెందాడు. కానీ ఆర్థిక విశ్లేషణకు మాల్థస్ యొక్క మరొక ముఖ్యమైన సహకారం మార్కెట్ గ్లట్స్ సిద్ధాంతం, ఇక్కడ అతను మొత్తం డిమాండ్ యొక్క అసమర్థతకు సంబంధించిన సమస్యను చర్చిస్తాడు.

## 6.1. మాల్థస్ యొక్క ప్రధాన రచనలు:

జనాభా సూత్రంపై ఒక వ్యాసం

ది ప్రిన్సిపల్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ

## 6.2. మాల్థస్‌పై ముఖ్య ప్రభావాలు: మాల్థస్ ఆలోచనలు

ప్రధానంగా ఇంగ్లండ్ పరిస్థితి ద్వారా రూపొందించబడ్డాయి. (1) పద్దెనిమిదవ శతాబ్దపు మొదటి అర్థ భాగంలో ఇంగ్లండ్ వ్యవసాయ శ్రేయస్సును చూసింది. కానీ శతాబ్దం చివరిలో వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుంది. వారి అవసరాలకు భూమి తక్కువయ్యేంత జనాభా పెరిగినట్లు కనిపించింది. (2) పారిశ్రామిక విప్లవం దాని బాటలో నిరుద్యోగం, పేదరికం, వ్యాధులు, అల్లర్లు మొదలైన వాటిని కొనుగోలు చేసింది. ఈ దురాచారాల ఫలితంగా, ముఖ్యంగా ఫ్రాన్స్‌లో వివిధ సామ్యవాద పథకాలు పుట్టుకొచ్చారు. (3) ఆంగ్ల పేదల చట్టం జీవనోపాధి మరియు పరిపాలన పరంగా కూడా లోపభూయిష్టంగా ఉంది. అందువల్ల జనాభా పెరుగుదల సమస్యను పరిశోధించాల్సిన అవసరం ఏర్పడింది మరియు మాల్థస్ ఈ పనిని విజయవంతంగా చేసాడు. మాల్థాస్‌కు ముందు, వేగంగా పెరుగుతున్న జనాభా తప్పనిసరిగా శ్రేయస్సుకు దారితీస్తుందని మరియు సంపన్న మరియు బలమైన దేశాలు తరచుగా అత్యధిక జనాభా కలిగి ఉంటాయని సాధారణంగా నమ్మేవారు. మాల్థాస్ యొక్క స్వంత కాలంలో, ప్రభుత్వం మరియు యజమానులు సైన్యాలు మరియు కర్మాగారాలకు రిక్రూట్‌మెంట్ కోసం దట్టమైన జనాభాను ఇష్టపడతారు.

## 6.3. మాల్థస్ జనాభా సిద్ధాంతం

మనకు తెలిసినట్లుగా మర్కాంటిలిస్టులు మరియు మిరాబ్యూ ఎల్లప్పుడూ పెద్ద జనాభాను ప్రయోజనకరంగా భావించేవారు. అధిక జనాభా గురించి వారు ఎప్పుడూ భయపెట్టలేదు ఎందుకంటే జనాభా స్వయంచాలకంగా జీవనాధార సాధనాల ద్వారా నియంత్రించబడుతుందని వారు భావించారు. మాల్థస్ దీనికి అంగీకరించలేదు. తండ్రి మరియు కొడుకుల మధ్య ఈ అంశంపై జరిగిన చర్చ 1798లో అనామకంగా యాన్ ఎస్సే ఆన్ ది ప్రిన్సిపల్ ఆఫ్ పాపులేషన్ యొక్క మొదటి ఎడిషన్ ప్రచురణకు దారితీసింది. జనాభా యొక్క మాల్థుసియన్ సిద్ధాంతం జనాభా పెరుగుదల గురించి బాగా తెలిసిన సిద్ధాంతం. వ్యాసం యొక్క మొదటి ఎడిషన్ విస్తృత దృష్టిని ఆకర్షించింది.

జనాభా యొక్క మాల్థుసియన్ సిద్ధాంతం జనాభా మరియు ఆహార సరఫరా మధ్య సంబంధాన్ని చర్చిస్తుంది. సరళంగా చెప్పాలంటే, ఆహార సరఫరా కంటే జనాభా వేగంగా పెరుగుతుందని సిద్ధాంతం చెబుతున్నది. మాల్థుసియన్ నాభా సిద్ధాంతం క్రింది రెండు ప్రాథమిక అంచనాలపై ఆధారపడి ఉంది. మనిషి ఉనికికి ఆహారం అవసరం. లింగాల మధ్య అభిరుచి అవసరం మరియు దాదాపు ప్రస్తుత స్థితిలోనే ఉంటుంది.

మొదటి సంచికలో మాల్థస్ జనాభా పెరుగుదలపై రెండు రకాల తనిఖీల గురించి మాట్లాడారు.

1) ప్రివెంటివ్ తనిఖీలు జనాభా బీపెరుగుదలను తనిఖీ చేయడానికి పురుషులు వర్తించే తనిఖీలను నివారణ తనిఖీలు అంటారు. ప్రివెంటివ్ తనిఖీలు జనన రేటును నియంత్రించడానికి ప్రధాన తనిఖీలు. పిల్లలను పెంచే స్థోమత లేని వారు

పెళ్లిని వాయిదా వేయాలని లేదా పెళ్లి చేసుకోవద్దని మాల్థస్ సూచించారు. నివారణ తనిఖీగా వేస్‌ను మాల్థస్ ఆమోదించలేదు. వీటిలో వ్యభిచారం మరియు జనన నియంత్రణ ఉన్నాయి. ఈ రెండూ జనన రేటును తగ్గించాయి.

2) సానుకూల తనిఖీలు- యుద్ధం, కరువు, ఆకలి మరియు వ్యాధులు జనాభాపై సానుకూల తనిఖీలు. అవి మరణాల రేటును పెంచుతాయి. నివారణ పద్ధతుల ద్వారా జనాభాను తనిఖీ చేయకపోతే, అది కరువు, ఆకలి మరియు మరణం వంటి సహజ దృగ్విషయం ద్వారా తనిఖీ చేయబడుతుంది. ఆ విధంగా, మార్థస్ మానవజాతి భవిష్యత్తు గురించి చీకటి మరియు నిరాశావాద చిత్రాన్ని ప్రదర్శించాడు.

వ్యాసం యొక్క రెండవ ఎడిషన్‌లో మాల్ 'నైతిక నిగ్రహం' అనే కొత్త చెక్‌ను జోడించారు. నైతిక నిగ్రహం ద్వారా, మాల్టస్ అంటే కేవలం వివాహాన్ని వాయిదా వేయడం. నియో-మాల్టస్ బోధించిన జనన నియంత్రణ పద్ధతులను అతను ఆమోదించలేదు. 'చెక్స్' ద్వారా మాస్ జనాభా మరియు జీవనాధార సాధనాల మధ్య ఏర్పాటు మరియు సర్దుబాటు సాధనాలను కూడా ఉద్దేశించి ఉ ండవచ్చు. జనాభా యొక్క మాల్థుసియన్ సిద్ధాంతం దాదాపు ఒక శతాబ్దం పాటు ప్రజాదరణ పొందింది. ఇది అనేక ప్రభుత్వాలకు చర్యకు ఆధారం. వారి పేదరికం మరియు కష్టాలకు పేదలే పూర్తిగా బాధ్యులని మాల్డన్ భావిస్తాడు. పేద వర్గానికి పేదరికం మరియు కష్టాలు సహజమైన శిక్షలు ఎందుకంటే వారు వారి సంఖ్యను పరిమితం చేయడంలో విఫలమయ్యారు. "పేద చట్టాలు" ద్వారా ప్రభుత్వం పేదలకు ఉపశమనం కలిగించకూడదని పై అభిప్రాయం నుండి ఇది అనుసరిస్తుంది. పేదలకు సహాయం చేస్తే మరింత మంది పిల్లలు జీవించి ఆకలి మరియు కష్టాల సమస్యను రేకెత్తిస్తారు. కాబట్టి మాల్డస్ "పేద చట్టాలను" క్రమంగా రద్దు చేయాలని సూచించారు. మాల్థిస్ యొక్క ఆలోచనలు **1834** నాటి పేద చట్ట సవరణలో పొందుపరచబడ్డాయి. కొత్త పేద చట్టం వర్క్ హౌస్‌ల వెలుపల ఉన్న సామర్థ్యం ఉన్న వ్యక్తులకు అన్ని ఉపశమనాలను రద్దు చేసింది.

## విమర్శ:

మాస్ సిద్ధాంతం అనేక అంశాలపై విమర్శించబడింది. విమర్శ యొక్క ప్రధాన అంశాలు క్రిందివి:

1. మాల్డస్ ప్రకారం, జ్యామితీయ పురోగతిలో జనాభా. ప్రతి **25** ఏళ్లకు జనాభా రెట్టింపు అవుతుందని నిరూపించేందుకు ప్రయత్నించారు. దీనికి చారిత్రక ఆధారాలు లేకపోయినా. మాల్థస్ సూచించిన పద్ధతిలో జనాభా పెరగడం లేదు. అతని నిష్పత్తులు తప్పు అని చరిత్ర నిరూపించింది.

2. జీవనాధార సాధనాలు అంకగణిత పురోగతిలో పెరుగుతాయని అతని సిద్ధాంతం విమర&ఇశంచబడింది. మాల్థుసియన్ సిద్ధాంతం రాబడి తగ్గిపోయే చట్టంపై ఆధారపడి ఉంటుంది. అతను వ్యవసాయంలో శాస్త్రీయ మెరుగుదల యొక్క అవకాశాలను విస్మరించాడు, ఉదాహరణకు వ్యవసాయోత్పత్తుల ఉత్పత్తి మరియు ఆహార సరఫరాలో భారీ పెరుగుదలను తీసుకువచ్చిన పారిశ్రామిక విప్లవంతో పాటు వ్యవసాయ విప్లవం ఇంగ్లాండ్‌లో జరిగింది.

3. చాలా దేశాల్లో జనాభా వేగంగా పెరిగిందనేది నిజం. కానీ ఆహార సరఫరా కూడా పెరిగింది మరియు ఆ దేశాలలో ప్రజలు ఆకలితో చనిపోలేదు. నిజానికి, నేటి జీవన ప్రమాణం ఒక శతాబ్దం క్రితం కంటే చాలా ఎక్కువ.

4. మాల్థస్ జనాభా మరియు ఆహార సరఫరా మధ్య సంబంధాన్ని అతిగా నొక్కిచెప్పారు. మొత్తం జనాభా సమస్య పరిమాణానికి సంబంధించినది కాదు. సమర్థవంతమైన ఉత్పత్తి మరియు సమానమైన పంపిణీ అంటే ఇది సంఖ్యల సమస్యల కాదు సంపద

అధిక పారిశ్రామికీకరణ కలిగిన చాలా పాశ్చాత్య దేశాలకు జనాభాకు సంబంధించిన మాల్థూసియన్ సిద్ధాంతం వర్తించనప్పటికీ, వ్యవసాయం అధిపత్యంలో ఉన్న భారతదేశం మరియు చైనా వంటి చాలా అభివృద్ధి చెందని దేశాలకు ఇది వర్తిస్తుంది. ప్రపంచంలోని పేద దేశాలలో, అధిక జనాభా నిజమైన ప్రమాదం. అందుకే నేడు ప్రపంచంలోని అనేక దేశాలు జనన నియంత్రణ చర్యలు మరియు ఇతర కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అవలంబించాయి.

## 6.4. మాల్థస్ యొక్క ఇతర ఆర్థిక అభిప్రాయాలు:

మాల్ట్ అద్దెకు సంబంధించిన నిర్దిష్ట సిద్ధాంతాన్ని పేర్కొనలేదు. అయినప్పటికీ, అద్దెపై అతని అభిప్రాయాలను ప్రస్తావించకుండా ఆర్థిక ఆలోచన అభివృద్ధికి అతని సహకారం గురించి ఏ ఖాతా పూర్తి కాదు. అద్దెపై మాల్టస్ యొక్క అభిప్రాయాలు అద్దె స్వభావం మరియు పురోగతిపై విచారణలో కనుగొనబడ్డాయి. మాల్థస్ మొక్కజొన్న చట్టాలను సమర్థించారు మరియు ఆహారం యొక్క అధిక ధరలకు కారణం జనాభా పెరుగుదల మరియు పురోగతి అని గట్టిగా పేర్కొన్నాడు. జనాభా పెరుగుదల ఆహార కొరతకు దారితీస్తుంది, దీని ఉత్పత్తికి మంచి భూమి కొరత ఏర్పడింది. పర్యవసానంగా, కౌలు రేటు పెరగడం వల్ల ఇప్పటికే సాగు చేసిన భూమి నుండి సేకరించిన ఉత్పత్తుల ధర పెరుగుతుంది. ఆడమ్ స్మిత్ మరియు J.B. అద్దెను ఒక గుత్తాధిపత్య రాబడిగా పరిగణించారు. ధరల పెరుగుదలకు గుత్తాధిపత్యమే ఏకైక కారణమని వారు పేర్కొన్నారు.

ఆడమ్ స్మిత్ భూస్వాములను గుత్తాధిపత్యంగా అభివర్ణించాడు. వారు విత్తని వాటిని పండించటానికి ఇష్టపడతారు. ఈ విషయంలో అతను రికార్డోతో పూర్తిగా విబేదించాడు. మాల్థస్ ప్రకారం, కింది కారణాల వల్ల అద్దె రేటు పెరిగింది. (1) సారవంతమైన భూమి కొరత ఏర్పడింది. (2) ఇది తక్కువ సారవంతమైన భూములను సాగు చేయవలసిన అవసరం ఏర్పడింది. (3) ప్రతి సందర్భంలో ఉత్పత్తి సహజ ధరకు విక్రయించబడుతుంది. ప్రతి ప్రగతిశీల దేశంలో ఉత్పత్తి ధర వాస్తవానికి ఉపయోగంలో ఉన్న నాణ్యమైన భూమిపై ఉత్పత్తి ఖర్చుతో సమానంగా ఉంటుంది. సహజంగా, అధిక సంతానోత్పత్తి ఉన్న భూమికి అద్దె లభిస్తుంది. అందువల్ల, మాల్థస్ ఎక్కువ లేదా తక్కువ రికార్డియన్ రెంట్ సిద్ధాంతాన్ని ఊహించాడు.

## 6.5. విలువ:

విలువ సిద్ధాంతానికి మాల్థస్ యొక్క సహకారం చాలా తక్కువ. నిజానికి, అతను విలువ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేయలేదు. దాంతో అతను కాస్త కంగారు పడ్డాడు. ఒక సమయంలో అతను ఆడమ్ స్మిత్ యొక్క విలువ సిద్ధాంతాన్ని విమర్శించాడు మరియు అతని మునుపటి రచనలలో మరొక సమయంలో, అతను స్మిత్ యొక్క విలువ యొక్క నిర్వచనాన్ని ఉపయోగించాడు, అంటే, అతను శ్రమతో సహా ఇతర వస్తువులను ఆదేశించే శక్తిగా విలువను వర్ణించాడు. వస్తువుల ఉత్పత్తికి ఎంత శ్రమ అవసరమో వాటి విలువను నిర్ణయిస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. కానీ అతను తరువాత లాభంతో కూడిన ఉత్పత్తి వ్యయ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేశాడు. సరళంగా చెప్పాలంటే, మాల్టస్ విలువను (నిల్వ చేసిన మరియు ప్రస్తుత) శ్రమతో పాటు లాభంగా నిర్వచించాడు.

ఆర్థిక ఆలోచనకు మాల్టస్ యొక్క సహకారం ఆర్థిక ఆలోచన చరిత్రలో మాల్థస్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఆర్థిక ఆలోచనలో మాల్టస్ యొక్క సహకారం క్రింది విధంగా ఉంది

1. మితిమీరిన జనాభా ప్రమాదాల గురించి వెలుగులోకి తెచ్చిన మొదటి ఆర్థికవేత్త
2. జనాభా యొక్క మాల్థూసియన్ సిద్ధాంతం ఆర్థిక శాస్త్రంలో డైనమిక్ కారకాన్ని ప్రవేశపెట్టింది. మాల్థస్‌కు ముందు, చాలా వరకు ఆర్థిక విశ్లేషణలు, ఇతర విషయాలు సమానం అనే ఊహపై ఆధారపడి ఉన్నాయి. అయితే జనాభాకు సంబంధించిన మాల్థూసియన్ సిద్ధాంతం. దీనిని అవాస్తవ అంచనాగా మార్చింది.

3. జనాభా సూత్రాన్ని అధ్యయనం చేయడానికి మొత్తం పుస్తకాన్ని కేటాయించిన మొదటి ఆర్థికవేత్త మాల్థస్. జనాభా యొక్క మాల్థుసియన్ సిద్ధాంతం సమస్య యొక్క అన్ని ఆధునిక అధ్యయనాలకు ప్రారంభ బిందువుగా మారింది. అతను ఆధునకి జనాభా శాస్త్ర స్థాపకుడు అని సరిగ్గా వర్ణించబడ్డాడు.

4. మాల్థస్ తన సిద్ధాంతాన్ని వివరించడానికి చాలా చారిత్రక మరియు గణాంక సమాచారాన్ని సేకరించాడు. అతను తన గణిత శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించాడు మరియు తన వాదన యొక్క బలాన్ని నిరూపించుకోవాలనుకున్నాడు, చారిత్రక ఆర్థిక శాస్త్ర స్థాపకులలో తన వాదనలను సమర్థించాడు.

5. అధిక ఉత్పత్తికి కారణాలు మరియు సమర్థవంతమైన డిమాండ్ యొక్క సూత్రం యొక్క అతని మొత్తం విశ్లేషణ, అతను ఈ విషయాలపై ఇతరుల కంటే, ముఖ్యంగా రికార్డో కంటే గొప్ప అంతర్దృష్టిని కలిగి ఉన్నాడని చూపిస్తుంది. అతని అభిప్రాయాలు ఈ విషయంలో ఆధునిక ఆలోచనకు మరింత సారూప్యంగా ఉన్నాయి.

6. మాల్థస్ వాణిజ్య చక్రం యొక్క అనేక తక్కువ-వినియోగ సిద్ధాంతాలకు ఆద్యుడు.

7. అతని వ్యాసంలో అతను సామాజిక సంస్కరణ యొక్క సమస్యలను వారి నిజమైన దృక్కోణంలో అర్థం చేసుకోవడానికి ఒక క్లూని అందించాడు, ముఖ్యంగా వేతనాలు, పేద చట్టం మొదలైన వాటికి సంబంధించినవి. అతని వ్యాసం యొక్క ప్రాముఖ్యతను అది ఆధారాన్ని అందించిన వాస్తవం ద్వారా మరింత మెరుగుపడింది. డార్విన్ యొక్క 'లా ఆఫ్‌ది సర్వైవల్ ఆఫ్ ది ఫిటెస్ట్. డార్విన్ స్వయంగా తన సిద్ధాంతం మాల్దస్ సిద్ధాంతం మొత్తం జంతు రాజ్యానికి అనేక రెట్లు శక్తితో వర్తింపజేయబడిందని అంగీకరించినట్లుగా, లార్డ్ కీన్స్ యొక్క చిరస్మరణీయ వ్యాఖ్యలతో మనం ముగించవచ్చు. "ఒకవేళ మాల్దస్స్ రికార్డోకు బదులుగా, దాని నుండి మూలాధారంగా ఉండేవాడు. పంతొమ్మిదవ శతాబ్దపు ఆర్థికశాస్త్రం కొనసాగింది, ఈ రోజు ప్రపంచం ఎంత తెలివైన మరియు ధనిక ప్రదేశంగా ఉంటుంది

## 6.6. మాల్దస్ యొక్క వస్తు సమృద్ధి సిద్ధాంతం.

సంప్రదాయ వాదులు నమ్మిన 'జె.బి.సే సిద్ధాంతాన్ని మాల్దస్ ప్రశ్నించారు. దానిపై వివాదాన్ని లేపారు. వస్తువుల అధికోత్పత్తి కార్మికరంగంలో నిరుద్యోగిత ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాదించారు. ఐరపా ఖండంలో పారిశ్రామిక విప్లవానంతరం పెట్టుబడిదారి వ్యవస్థ ప్రగతి పథంలో నడిచింది. ఆశావాదం వెలసింది. అయితే నెపోలిన్ చేపట్టిన యుద్ధాలవల్ల పెట్టుబడి ఆర్థిక వ్యవస్థ ఒడుదుడుకులోను గాకుండా సక్రమ పద్దతిలో నిర్వర్తింపబడుతుందను నమ్మకం సన్నగిల్లింది. మాల్దస్ రచనలు ఇందుకు బలాన్నిచేకూర్చాయి. వస్తువుల ఉత్పత్తి వాటి డిమాండ్ అధిగమించే అవకాశంవల్ల వస్తు సమృద్ధి ఏర్పడుతుందని అతడు పేర్కొన్నారు. అంటే సార్ధక డిమాండ్ యొక్క కొరత ఏర్పడుతుంది. మాల్దస్ ప్రతిపాదించిన వస్తు సమృద్ధి లేక సార్ధక డిమాండ్ కొరత సిద్ధాంతం దీర్ఘకాలానికి సంబంధించినది స్వల్పకాలిక మార్పులను, వ్యాపార చక్రాలు దశలను అది వివరించదు. దీర్ఘకాలంలో ఆర్థిక మాంధ్యం ఏర్పడే అవకాశాలను అది వివరిస్తుంది.

వస్తుసమృద్ధి సిద్ధాంతంపై. మాల్దస్ రెండు రకాలైన వివరణలు ఇచ్చారు. ఈ రెండు వివరణలు అల్ప వినియోగ సిద్ధాంతానికి సంబంధించినవే, వాటిని మొరటువాదన మరియు మెరుగువాదనలుగా పేర్కొనవచ్చు. వాటిని వివరిద్దాం.

**1. మొరటువాదన :** ఈ వాదనకు ఆధారంగా ఆడమ స్మిత్ రూపొందించిన రెండు బావనలను మాలస్ స్వీకరించారు. అది (1) 'శ్రమ ఆజ్ఞాపన విలువ సిద్ధాంతం (2) ఉత్పాదక శ్రమ అయినప్పటికీ మాల్దస్ ఒక వస్తువు యొక్క విలువను వాటి డొమండ్ మరియ సరఫరా శక్తులు నిర్ణయిస్తాయని వాదించారు. అతడు శ్రమ ఆజ్ఞాపనలను విలువ కొలమానంగా అంగీకరించాడు.

ఆ విధంగా స్మిత్ ప్రతిపాదించిన 'శ్రమ ఆజ్ఞాపన విలువ సిద్ధాంతాన్ని విడనోడలేదు. ఉత్పాదక శ్రమ ఆర్థిక మిగులును సృష్టిస్తుంది. అంటే శ్రమ వ్యయం (వేతనాలు) కంటే ఎక్కువ విలువను కల్గజేస్తుంది. ఆ తేడాయే లాభాలు. మరో విధంగా చెప్పాలంటే ఉత్పాదక (శ్రమ వల్ల తయారగు వస్తువుల విలువ వాటిలో నిమగ్నమై ఉన్న విమర్శను అధిగమిస్తుంది. ఈ రెండు భావనల ఆధారంగా మాల్తస్ తన సార్థక డిమాండ్ సిద్ధాంతాన్ని రూపొందించారు. సార్థక డిమాడ్ ఉన్నప్పటి ఉత్పత్తి మార్కెట్‌లో అమ్ముడుపోతుంది. లాభాలు చేకూరే ధర లభిస్తుంది. లాభాలున్నప్పుడే ఉత్పత్తి కొనసాగుతుంది. ఉత్పాదక శ్రమ లాభాలకు మార్గాన్ని కల్గిస్తుంది. అయితే సార్థక డిమాండ్ తగినంత ఉన్నప్పుడే లాభాలు చేకూరుతాయి. కనుక సార్థక డిమాంట్స్ ఉన్నప్పుడే ఉత్పత్తి సాధ్యమౌతుంది. సార్థక డిమాండ్ కొరవడితే అధికొత్పత్తి ఏర్పడుతుంది.

ఉద్పాదక శ్రామికులు ఉత్పత్తి చేయు వస్తువులందు శ్రమ వ్యయానికంటె మించిన విలువ ఉంటుంది. శ్రామికులకు లభించేది వేతనాలు మాత్రమే వస్తువు దరలో వేతనాలు ఒక భాగం మాత్రమే. కనుక కార్మికులు తమ వేతనాలతో మార్కెట్‌లో వస్తువులనన్నింటినీ కొనలేరు. లాభాలు పెట్టుబడిదారులకు చెందుతాయి. వారు పిసినారులు. లాభాలలో అధిక భాగాన్ని పొదుపు చేస్తారు. ఖర్చుపెట్టరు. ఈ విధంగా అమ్మడుపోని వస్తువుల నిల్వ పెరుగుతుంది. ఇదంతా సార్థక డిమాండ్ కొరతవల్లే ఏర్పడుతుంది. సాధారణ అధికోత్పత్తికి దారి తీస్తుంది.

పైన పేర్కొన్న మాల్ట్ వాదనతో అతని సమకాలీయులైన రికార్డో మరియు మిల్ ఏకీబవించలేదు. వారు జె.బి.సే సిద్ధాంతాన్ని సమర్థించాడు. పెట్టుబడిదారులు చేయు పొదుపు పెట్టుబడిగా మరుతుంది. కాబట్టి సార్థక డిమాండ్ కొరత ఏర్పడదని వారు వాదించారు. అయితే మాల్దస్ వారి వాదనతో అంగీకరించలేదు. అతడు తన సిద్ధాంతాన్ని ఎలా సమర్థించుకొన్నారో వివరిద్దాం.

**2. మెరుగు వాదన :** అధిక పొదుపు భావన ద్వారా అల్ప వినియోగ సిద్ధాంతాన్ని మాల్దస్ సమర్జించారు. పొదుపు పెట్టుబడిగా మారుతుందను భావనను అతడు తిరస్కరించలేదు. పొదుపు రెండు ప్రభావాలను సృష్టిస్తుంది. ఈ రెండు ప్రభావాల వల్ల మార్కెట్లో వస్తువు సరఫరా మరియు డిమాండ్ మధ్య అసమతౌల్యత ఏర్పడుతుంది. ఇది ఎలా జరుగుతుంది. మొదట పొదుపు ద్వారా వస్తువు సార్థక డిమాండ్ తగ్గుతుంది. తర్వాత పొదుపును పెట్టుబడి చేసినప్పుడు వస్తువుల ఉత్పత్తి అధికమౌతుంది. పొదుపు మినహాయింపబడిన సార్థక డిమాండ్ అధిక ఉత్పత్తిని స్వీకరించలేదు. అధికపొదుపు పెట్టుబడిని లాభసాటి చేయదు. ఎందుకంటే సార్టక డిమాండ్ కొరత ఏర్పడుతుంది. తద్వారా అధికోత్పత్తి నిరుద్యోగిత సంభవిస్తాయి.

## రేఖా పద్ధతి ద్వారా వివరణ :

మాల్తస్ రూపొందించిన వస్తు సమృద్ధి సిద్ధాంతాన్ని రేఖా పద్ధతి ద్వారా వివరిద్దాం. **6.1** పటాన్ని పరిశీలించండి $O_1$ మరియు $O_2$ ఇవ్వబడిన మొత్తం శ్రమ శక్తిని పేర్కొంటాయి. ఎడమ వైపు నుండి ఉత్పాద శ్రమ, కుడివైపు నుండి అనుత్పాదక శ్రమ కొలువడమైనది. Z రేఖ $O_1$ స్టానం నుండి ప్రారంభమై ఉత్పాదక శ్రమ ఫలితంగా ఏర్పడే నికర ఉత్పత్తిని సూచిస్తుంది. X రేఖ $O_2$ నుండి ప్రారంభమై అనుత్పాదక శ్రమ వల్ల లభించే మొత్తం సేవలను సూచిస్తుంది X మరియు. Z సూచించు వానిని శ్రమ విలువ యూనిట్లలో పేర్కొనడం జరిగింది.

ఆర్థిక వ్యవస్థలోని మూలధన నిల్వలో మార్పులేదని, వేతనరేటు సమతౌల్య దశలో ఉంటుందని భావిద్దాం. $ON_1$ పరిమాణంలో గల ఉత్పాదక శ్రమ $N_1K$ స్థాయి నికర వస్తోత్పత్తిని చేకూర్తుంది. జె.బి.సే సిద్ధాంతం ప్రకారం వస్తువుల డిమాండ్ వస్తువుల సరఫరాకు యధాతథంగా సమానమవ్వాలి. మనము గీసిన పటంలో D రేఖ Z రేఖను K వద్ద ఖండించాలి. Z రేఖ డిమాండ్ పట్టికను, K రేఖ సరఫరా పట్టిక తెల్పుతాయి. అది **16** బిందువు వద్ద ఒకదాని కొకటి సమానమై ఉత్పాదక శ్రమ ఉద్యోగిత స్థాయిని సూచిస్తాయి.




అయితే జె.బి.సే. పేర్కొన్నట్లు సరిపోవు డిమాండ్ యధాతథంగా ఏర్పడదు. మనము గీసిన **6.1** వ పటంలో D రేఖ వినియోగ (C) మరియు పెట్టుబడుల (I) సమ్మూహాన్ని తెల్పుతుంది. అందువల్ల D = C+I అవుతుంది. ఆర్థిక వ్యవస్థలో సాధారణ సమతౌల్య దశ ఏర్పడాలంటే వినియోగ డిమాండ్ NT పెట్టుబడిదారుల డిమాండ్ TK పరిమాణంలో ఉత్పాక శ్రామికుల ఉ ద్యోగిత $ON_1$ పరిమాణంలో ఉత్పాదక శ్రామికుల ఉద్యోగత $O_2N_1$ పరిమాణంలో అనుత్పాదక శ్రామికుల ఉద్యోగిత నెలకొంటాయి. సంపూర్ణ ఉద్యోగిత నెలకొంటుంది. నిరుద్యోగిత ఏర్పడదు. ఈ పంథా యధాతథంగా కొనసాగుతుంది. ఏలాంటి బహిర్గత జోక్యం అవసరం లేదు.

మాల్తస్ పై పేర్కొన్న వివరణతో ఏకీభవించలేదు. వినియోగ వ్యయనిర్ణయాలు, పెట్టుబడి వ్యయ నిర్ణయాలు వేర్వేరు వర్గాల వ్యక్తులు లేక సంస్థలు తీసికొంటారు. వారి మధ్య సమన్వయం లోపిస్తుంది. తద్వారా వస్తు సంవృద్ది స్థితి ఏర్పడుతుంది. **6.1** వ పటం వాస్తవ వినియోగ డిమాండ్ NT మాత్రమే. దీన్ని $C_1$ రేఖ పేర్కొంటూంది. పెట్టుబడి డిమాండ్ $T_1K_1$ గా ఉంటుంది. ఈ పరిమాణం $D_1=C_1+1$ మరియు $C_1$ రేఖల మధ్యగల తేడా మాత్రమే. సమిష్టి డిమాండ్ $N_1K_1$ కు సమానం $D1=C_1+I$ దీన్ని సూచిస్తుంది. వస్తు సమృద్ది-పరిమాణం = నికర ఉత్పత్తి - సమిష్టి డిమాండ్. అంటే $KK_1 = N_1K_1 - N_1K_1$ సను కక వస్తు సమృద్ది పరిమాణాన్ని సూచిస్తుంది.

## వస్తు సమృద్ధి సమస్యకు పరిష్కారం

వస్తు సమృద్ది సమస్య ఎలా పరిష్కరించాలి ? లేక సార్థక డిమాండ్‌ను ఎలా పెంచాలి ? వినియోగ డిమాండ్ మరియు పెట్టుబడి డిమాండ్‌లను పెంచడం ద్వారా ఇది సాధ్యపడుతుంది. పెట్టుబడి డిమాండ్‌ను పెంచడం సమస్యకు పరిష్కారం కాదని మాల్థస్ భావించ్చారు. ఎందుకంటే పెట్టుబడి ఉత్పాదక శక్తిని పెంచి తద్వారా ఉత్పత్తిని మరింత అధికం చేస్తుంది. తద్వారా వస్తు-సమృద్ధి పెరుగుతుందే గానీ తరగదు. కనుక వినియోగ డిమాండ్‌ను పెంపొందించుటకు ప్రయత్నాలు జరగాలి. అందుకు నాల్గు మార్గాలు గలవు.

(1) పెట్టుబడి దారులు విలాస వస్తువుల డిమాండ్‌ను పెంచడం, ఈ విధానం ఎంతవరకు సఫలీకృతమౌతుందని మాల్థస్ సందేహపడ్డారు. ఎందుకంటే పెట్టుబడి దారులు పొదుపుకు అలవాటు పడ్డారు. విలాసాల మోజు పెంచుకోరు.

(2) కార్మికుల వేతనాలను పెంచడం వేతనాలను పెంచడం కూడా అనుమానాస్పద చర్యగానే మాల్థస్ అభిప్రాయపడ్డారు. వేతనాలు పెరిగితే కార్మికుల డిమాండ్‌ను పెట్టుబడిదారులు తగ్గిస్తారు. తద్వారా సమిష్టి డిమాండ్ తగ్గుతుందేగానీ పెరగదు. మరియు వేతనాలు పెరిగితే లాబాలుతరుగుతాయి.. పెట్టుబడిదారుల పెట్టుబడి తగ్గుతుంది. తద్వారా సమిష్టి డిమాండ్ తగ్గుతుంది. కనుక వేతనాల పెంచడం దీనికి పరిష్కారం కాదు.

(3) భూస్వాముల వినియోగాన్ని పెంచడం ఈ మార్గాన్ని మాల్తస్ పోత్సహించారు. బలపరచారు. ఎందుకంటే అనుత్పాదక వినియోగాన్ని భూస్వాములు చేస్తారు. భూస్వాముల ఆదాయం బాటకం ద్వారా లభిస్తుంది. ఇది ఆర్జిత ఆదాయం కాదు. భూస్వాముల అనేక సేవకులను నియమిస్తారు. వారి సేవలు ఎలాంటి ఉత్పాదకమైనవి కావు ఖర్చును పెంచుతాయి. కనుక వారి వినియోగ డిమాండ్‌ను పెంచితే సమిష్టి డిమాండ్ పెరుగుతుంది.

(4) ప్రభుత్వ వినియోగ వ్యయాన్ని పెంచడం, ప్రభుత్వాలు నికర వస్తోత్పత్తి పై పన్నులను విధించి, తద్వారాలభించిన రాబడిని అనుత్పాదక 'సేవలనందించు సైనికుల, నావికుల, న్యాయమూర్తులపై ఖర్చు పెట్టుట ద్వారా సమిష్టి డిమాండ్ పుంజుకుంటుంది.

వేరే మాటల్లో చెప్పాలంటే మాల్థస్ తృతీయ రంగాన్ని విస్తరింపచేయుట ద్వారా సమిష్టి డిమాండ్‌ను సృష్టించవచ్చునని అభిప్రాయపడ్డారు. అనాటి సామాజిక, ఆర్థిక రాజకీయ పరిస్థితులకు అలాంటి పరిష్కారం సమంజసం కావచ్చు. ఈ నాటి వర్థమాన దేశాల పరిస్టితులకు ఇలాంటి పరిష్కారం వర్తిస్తుందా ? పేదరికం, నిరుద్యోగిత, అనారోగ్యం నిరక్షరాశ్యత ప్రబలియున్న భారత్ లాంటి దేశాలకు మాల్థస్ సూచించిన పరిష్కారం ఆచరణ యోగ్యమా? ఈ ప్రశ్నకు సమాధానం శ్లష్టమైనది. ఉదాహరణకు భారతదేశ ఆహార సంస్త గిడ్డంగుల్లో 60 మిలియన్ టన్నుల తిండి గింజలు నిల్వ ఉన్నాయి. సమిష్టి డిమాండ్ లోపం వల్లె ఈ పరిస్థితి ఏర్పడింది. మరొక వైపు ఆకలిచావులు. ఒక వైపు సమృద్ధి మరొక వైపు ఆకలి చావులు పేదరికంలో మగ్గుచున్న వారికి ఆహార ధాన్యాలను కొనే శక్తిలేదు. ప్రభుత్వాలు పనికి ఆహార పథకాలను చేబడుచున్నవి... పేదరిక నిర్మూలనా చర్యలను ఉధృతం చేయుచున్నవి కనుక ఈ రంగం ప్రభుత్వ పాత్ర ప్రాముఖ్యతను గుర్తించాలి. .

## 6.7 మాల్థస్, రికార్డో మరియు ఆడమ్ స్మిత్ పోలిక :

మాల్థస్ సంప్రదాయ త్రిమూర్తులలో ఒకరు సంప్రదాయ వాదం అర్థశాస్త్రానికి పునాది. కనుక ఒకరి భావాలను మరొకరితో పోల్చి చూచిన మన అవగాహన పెరుగుతుంది. ప్రస్తుతం ఆడమ్ స్మిత్, రికార్డో మరియు మాల్థస్ లభావాలను సిద్దాంతాలను పోల్చిచ్చూద్దాం.

1. మొట్టమొదట నారు తమ అధ్యయనాలలో అవలంభించిన పద్ధతిని గూర్చి తెలుసుకొందార. మాల్థస్ తన రచనలలో నిగమన పద్ధతిని ప్రవేశ పెట్టారు. అతని జనాబా సిద్ధాంతం వెనుక సుధీర్ఘమైన పరిశోధన దాగియున్నది. అమెరికా దేశపు జనాభా గణాంకాలను అతడు సేకరించి విశ్లేషించి, సిద్దాంతీకరించారు. సహజవాదాన్ని ప్రాతిపదిక చేసుకొని మానవ నైజాన్ని అంచనావేసి జనాభా నియంత్ర మార్గాలను సూచించారు. వాటిని నిరోధక ధనాత్మక శక్తులుగా విభజించారు. చాలా వరకు శాస్త్రీయ ఫద్ధతి ఇందు నిఘూఢమైయున్నది. ఆడమ్ స్మిల్ కూడా నిగమన పద్ధతిని వినియోగించనప్పటికీ అతని వాదనలో ఆగమన పద్దతి అధికంగా గోచరిస్తుంది. రికార్డో ఆగమన పద్ధతిని విరివిగా వినియోగించితన తర్క-వాదాన్ని బలపరచినారు.

2. మాల్థస్ జనాభా సిద్ధాంతాన్ని రూపొందించి ప్రశిద్ది చెందారు. ఆడమ్ స్మిత్ శ్రమ విభజన సిద్ధాంతం ద్వారా పేరుపొందారు. రికార్డో పంపిణీ సిద్ధాంతం ద్వారా కీర్తి ప్రతిష్టలు సాధించారు.

3. మాల్థస్ జె.బి.సే మార్కెట్ల సిద్ధాంతాన్ని తిరస్కరించారు. ఆడమ్ స్మిత్ మరియు రికార్డో జె.బి.సే. సిద్ధాంతాన్ని స్వీకరించారు. సంపూర్ణద్యోగిత సాధారణంగా ఉంటుందని ప్రమేయాలు చేశారు.

4. మాల్థస్ వస్తు సంమృద్ధి సమస్యద్వారా ఆర్థికాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని భావంచారు. ఆడమ్ స్మిత్ ఆర్థికాభివృద్ధి నిరాటంకంగా కొనసాగుతుందని భావించారు. రికార్డో ఆర్థికాభివృద్ధి స్తబ్దత స్థితి ఏర్పడం ద్వారా ఆగిపోతందని వాదించారు. కనుక మాల్తస్ మరియు రికార్డో నిరాశావాదానికి ప్రతినిదులైనారు. ఆడమ్ స్మిత్ ఆశావాదిగా మిగిలారు.

5. మాల్తస్ మరియు రికార్డో తమ రచనలలో స్థూల అర్థశాస్త్ర పద్దతి అధికంగా గలదు ఆడమ్‌స్మిత్ విషయంలో సూక్ష్మ అర్థశాస్త్ర విధానాలకు ప్రాముఖ్యత లభించింది. ఈ రెండు పద్దతులు ఇటీవలకాలంలో అధిక ప్రాముఖ్యతను చేకూర్చుకొన్నాయి. అది మనకు తెలిసిన విషయమే.ః

6. మాల్తస్ మరియు రికార్డో ఆదాయ పంపిణీ పై తమ దృష్టని కేంద్రీకరించారు. అడ్ స్మిత్ తన దృష్టిని ఆర్థికాభివృద్ధి పై మళ్ళించారు. రికార్డో పెట్టుబడిదారుల శ్రేయస్సును కాంక్షించారు. లాభాలు పెరగాలని వాదించారు. సార్థక డిమాండ్‌ను పెంచుటకు భూస్వాముల వినియోగ వ్యయం తోడ్పడుతుందని పేర్కొన్నారు. తద్వారా వారి శ్రేయస్సును సమర్థించారు. ఆర్థికాభివృద్ధి పంథాలో మూలధనపు పాత్ర కీలకమైనది కాబట్టి పెట్టుబడిదారుల శ్రేయస్సును కాంక్షించినట్టు పేర్కొనవచ్చు. అయినప్పటికీ రికార్డో వాదించినట్టుగా వేతనాలు పెరిగితే లాభాలు క్షీణిస్తాయను వాదన ప్రత్యక్షంగోలేదు. .

7. ఈ ముగ్గురూ క్షీణ ప్రతిఫల సిద్ధాంతాన్ని, శ్రమ విలువ సిద్దొంచాన్ని. ఆర్థికొభివృద్ధిలో మూలధన ప్రాధన్యాన్ని, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతాన్ని పూర్తిగానో లేక కొన్ని సవరణలతోనో స్వీకరించారు. ప్రభుత్వాలు మార్కెట్. వ్యవహారాల్లో జోక్యం పుచ్చుకోరాదని వాదించారు. మనదేశంలాంటి అనేక వర్ధమాన దేశాల్లో అనుసరిస్తున్న ఉదారవాదం, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ లాంటి విధానాలు సంప్రదాయ వాదుల సిద్ధాంతాలనుండి స్వీకరించినవే.

## 6.8. సారాంశము

థామస్ రాబర్ట్ మార్థిస్ చేసిన రచనలో ముఖ్యమైనవి జనాభా సిద్ధాంతానికి, భాటక సిద్ధాంతానికి సంబంధించినవి. జనాభా రేఖాగణిత పద్దతిలో పెరుగుతుంది. ఆహార సరఫర సంఖ్యా గణిత పద్దతిలో పెరుగుతుంది. కనుక ప్రారంభం నుంచి పరిస్టితి ఏలా ఉన్నప్పటికీ, కాలక్రమేణా ఈ నిష్పత్తుల ప్రభావంవల్ల అధిక జనాభా ఏర్పడి సమస్యలు ఏర్పడతాయని వివరించుతూ తగు నివారణ పద్దతులను వివరించారు.

## 6.9. ముఖ్య పదాలు :

1. సంఖ్యా గణిత పద్దతి
2. రేఖా గణిత పద్దతి

## 6.10. స్వయం సమీక్షా ప్రశ్నలు

(1) మాల్థస్ జానాభా సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించడి.

(2) మాల్థస్ యొక్క వస్తు సమృద్ధి సిద్ధాంతాన్ని క్షుణ్ణంగా వివరించండి.

(3) సంప్రదాయ వాదులైన ఆడమ్-స్మిత, రికార్డో మరియు మాల్తస్ సిద్ధాంతాలపై తులనాత్మక వివరణ ఇవ్వండి,

బి) క్రింది అంశాలపై మాల్థస్ భావనలను క్లుప్తంగా పేర్కొనుము

(1) జనాభా పెరుగుదలను ఆటంకపరచు శక్తులు

(2) మాల్తస్ వస్తు సమృద్ధి సమస్యకు చేసిన పరిష్కారం

(3) సాహపూరిత వాదపు ప్రధాన సిద్ధాంతాలు

(4) మెల్లర్ రచనలపై అంచనా వేయండి ?

## 6.11. చదవవలసిన పుస్తకాలు

1. John Fred Bell, A Hostory of Economic Thought, 1967 Chapters 9, 13

2. R.R. Paul, Hisotry of Economic Thought, Kalyani Publishers, 2002 Chapter 5

3. James Bonar (Ed) Malthus and his work London macmillan, 1924

4. Griffith, G.T. Population Problems of the Age of Malthus, Cambridge 1926

5. N.W. Senior, Two Lectures on Population. London, J. Murray, 1831.

పాఠం - 7

# సామ్యవాదం - సిస్‌మోండె మరియు కార్ల్‌మార్క్స్

పాఠ్య నిర్మాణ క్రమం:

7.1 ఉపోద్ఘాతం

7.2 సాంప్రదాయవాదుల పై సిస్‌మోండె చేసిన విమర్శ

7.2.1 అర్థశాస్త్ర అధ్యయన పద్ధతి మరియు ధ్యేయం

7.2.2 అర్థశాస్త్ర పఠనాంశాలు

7.3. సంస్కరణలు - పథకాలు

7.4. సిస్‌మోండె - సామ్యవాదం

7.5. సిస్‌మోండె పై ఒక అంచనా

7.6 కార్ల్‌మార్క్స్

7.7 శ్రమ విలువ సిద్ధాంతం

7.8 వినిమయ విలువ నిర్ణయం

7.9 వస్తు విలువను కొలవడం ఎలా?

7.10 మార్క్స్ విలువ సిద్ధాంతం పై విమర్శ

7.11 మిగులు విలువ సిద్ధాంతం

7.11.1 మిగులు విలువ - పెంపొందించే మార్గాలు

7.11.2 మిగులు విలువ రేటు

7.11.3 మూలధన సంచయనం

7.11.4 మూలధన సంచయన పెరుగుదల

7.11.5 మూలధన సంచయన ప్రభావాలు

7.12. సంక్షోభాలు

7.12.1. ఆర్థిక సంక్షోభాలు

7.13. మార్క్స్ పై విమర్శ

7.14. మార్క్స్ ప్రభావం

7.15. సారాంశము

7.16. ముఖ్య పదాలు

7.17. స్వయం సమీక్ష ప్రశ్నలు

7.18. చదవవలసిన పుస్తకాలు

## 7.1 ఉపోద్ఘాతం:

**సిస్మోండే (1773 - 1843) -** మొదట సిస్‌మోండ్ గురించి వివరిద్దాం. సిస్‌మోండ్ జెనివా (స్విట్జర్‌లాండ్)లో క్రైస్తవ మత ప్రచారి కుటుంబంలో జన్మించారు. అతి స్వల్పకాలంలో చరిత్రకారుడుగా, వాస్తవిక ఆర్థిక శాస్త్రవేత్తగా పేరు పొందారు. ఒక యుగం అంతరించి, మరొక యుగం ఆరంభమయ్యేమార్గాలను అన్వేషించారు. కనుకనే అతనిని సామ్యవాద అర్థశాస్త్ర పితామహుడుగా పేర్కొంటారు. అతని ప్రధానమైన ఆర్థిక రచనలు రెండున్నాయి.

1. వాణిజ్య సంపద (1803)

2. రాజకీయ అర్థశాస్త్రపు నూతన సూత్రాలు (1819)

సిస్ మోండ్ సంప్రదాయ వాదాన్ని విమర్శించారు, సిస్‌మోండ్ సంప్రదాయవాదుల సిద్ధాంతపరమైన సూత్రాల పై గురిపెట్టలేదు. అయితే వారు అనుసరించిన పద్ధతిని, ఉద్దేశాలను, సిద్ధాంతీకరించిన ముగింపును ప్రశ్నించారు.

## 7.2 సంప్రదాయ వాదుల పై సిస్‌మోండ్ చేసిన విమర్శ:

సంప్రదాయ వాదం పై సిస్‌మోండ్ చేసిన విమర్శలను రెండు భాగాలుగా విభజింపవచ్చు. మొదటిది అర్థశాస్త్ర అధ్యయన పద్ధతికి మరియు ధ్యేయానికి సంబంధించినది. రెండవది అర్థశాస్త్ర పఠనాంశాలకు సంబంధించినది. మొదటి అంశాన్ని పరిశీలిద్దాం.

**7.2.1 అర్థశాస్త్ర అధ్యయన పద్ధతి మరియు ధ్యేయం:** రికార్డో అనుసరించిన అమూర్త పద్ధతిని సిస్‌మోండ్ తీవ్రంగా నిరసించాడు. అయితే ఆడమ్‌స్మిత్ మరియు మాల్థస్ అనుసరించిన పద్ధతి ఆగమన మరియు నిగమనాల సంతులిత సమ్మేళనమైనందున దానిని సమ్మతించారు, ప్రసంశించారు. అతని దృష్టిలో అర్థశాస్త్రాన్ని అనుభవ మరియు చారిత్రక విజ్ఞాన పునాదుల పై నిర్మించాలి. అతడు చారిత్రక పద్ధతిని ప్రవేశ పెట్టాలని గట్టిగా వాదించినందున, చారిత్రక పద్ధతి యొక్క వాదానికి మూల పురుషుడైనాడు.

అర్థశాస్త్ర ద్యేయాన్ని గురించి వాదనలు, ప్రతివాదనలు అనాది నుండి జరుగుచున్నవే. సంప్రదాయవాదులు అర్థశాస్త్రాన్ని సంపద శాస్త్రంగా భావించారు. సంపదను ఎలా పెంచాలి, ఎలా పంపిణీ చేయబడుతుంది అన్నవి వారి ప్రధాన సమస్యలు సంప్రదాయ వాదుల దృష్టిలో అర్థశాస్త్రం ధనాత్మక శాస్త్రం. కానీ సిస్‌మోండ్ దీన్ని నైతిక లేక సామాజిక శాస్త్రంగా భావించారు. మానవ శ్రేయస్సును పెంచడమే దీని ప్రధాన ధ్యేయం. మానవ శ్రేయస్సు పెంపొందించుటకు సంపదను సృష్టించాలి. మానవులను సంపద సృష్టించుటకు బలి చేయరాదు అని సిస్‌మోండ్ వాదించారు. సిస్‌మోండ్ సంపద పంపిణీని గూర్చి తద్వారా జరిగే మానవ శ్రేయస్సు గూర్చి విశ్లేషించారు. కనుక శ్రేయస్సు అర్థ శాస్త్రం తర్వాత కాలంలో ప్రసిద్ధి చెందడానికి కారణభూతులైనారు.

**7.2.2 అర్థ శాస్త్ర పఠనాంశాలు : సంప్రదాయవాదుల పై విమర్శ:** సంప్రదాయవాదుల అధ్యయన పద్ధతుల పై విమర్శనాస్త్రాలు కురిపించిన్దుకు వారు సిద్ధాంతీకరించి అనేక అంశాల పై కూడా సిస్మండ్ విమర్శలను చేశారు. వాటిలో కొన్నింటిని పేర్కొందాం.

**ఎ) అధికోత్పత్తి:** సంప్రదాయవాదులందు అధికోత్పత్తి స్థితిని విశ్లేషించిన వారు మాల్థస్ మాత్రమే. ఇతరులు జె.బి.సే. మార్కెట్లు సిద్ధాంతాన్ని స్వీకరించారు. ఈ సిద్ధాంతం ప్రకారం అధికోత్పత్తి అసాధ్యం ఎందువల్ల? ఉత్పత్తి ప్రక్రియ ద్వారా సంభవించే వ్యయం తగినంత సమిష్టి డిమాండ్‌ను సృష్టిస్తుంది. కనుక వస్తు సరఫరా మరియు

డిమాండ్ మధ్య సమతౌల్యమేర్పడుతుంది. స్వల్ప కాలంలో అసమతౌల్య మేర్పడినా మార్కెట్ శక్తులు దాన్ని సవరిస్తాయి. సరఫరా మరియు డిమాండ్ శక్తుల సమతౌల్య దిశలో పని చేస్తాయి. సరఫరా మరియు డిమాండ్ శక్తులు సమతౌల్య దిశలో పని చేస్తాయి.

అయితే ఈ వాదనతో సిస్‌మోండ్ ఏకీభవించలేదు. అతడు తన వాదనను చారిత్రాత్మక సత్యాలు మరియు అనుభవాల ఆధారంగా సాగించారు. ఒక వస్తువు యొక్క ఉత్పత్తి అధికంగా జరిగి దాని ధర తగ్గి నష్టాలు ఏర్పడతాయి అనుకొందాం. అలాంటప్పుడు పెట్టుబడిదారు వెంటనే ఆ సంస్థను మూసివేయలేడు. స్థిర మూలధనం వృధా అవుతుంది. కనుక నష్టంతోనైనా ఉత్పత్తిని కొనసాగిస్తాడు. అచట పని చేయు కార్మికులు అలాంటి పరిస్థితిలో తక్కువ వేతనాలకు సిద్ధపడతారు. ఉత్పత్తి కొనసాగుతుంటే అధికోత్పత్తికి దారి తీస్తుంది. ఈ ప్రక్రియ ఎంతో కాలం కొనసాగలేదు. యజమానులు నష్టాలను భరించలేరు. కార్మికులు తక్కువ వేతనాలతో జీవనాన్ని కొనసాగించలేరు. పారిశ్రామిక సంస్థలు మూత పడతాయి, కార్మికులు నిరుద్యోగులవుతారు. చావకనే నరకాన్ని అనుభవిస్తారు.

**(బి) యాంత్రీకరణ:** నూతన యంత్రాలను ప్రవేశపెట్టి ఉత్పత్తిని కొనసాగించే పద్ధతి సంప్రదాయవాదులు సమర్థించారు. రికార్డో మాత్రం కొన్ని అనుమానాలను లేవనెత్తారు. యాంత్రీకరణ ద్వారా ఉత్పత్తి పెరిగి, ఉత్పాదకత హెచ్చి, మూలధన సంచయనం, శ్రమ విభజన జరిగి ఆర్థికాభివృద్ధి జరిగి, నిరుద్యోగిత ఏర్పడినప్పటికీ స్వల్ప కాలంలో సమసిపోతుందని భావించారు. సిస్‌మోండ్ ఈ వాదనతో ఏకీభవించలేదు. యాంత్రీకరణ నిరుద్యోగానికి తప్పక దారితీసి, కార్మికుల శ్రేయస్సుకు గండి వేస్తుందని సిస్‌మోండ్ వాదించారు. నిరుద్యోగిత వినియోగ డిమాండ్‌ను తగ్గిస్తుంది. నిరుద్యోగ సమస్య మరింత జఠిలమౌతుంది.

**(సి) వర్గ సామరస్యత:** సంప్రదాయవాదులు సహజక్రమాన్ని స్వీకరించారు. రికార్డో మాత్రం దీనిపై అనుమానాలను వ్యక్తపరచారు. ప్రతి వ్యక్తి తన స్వప్రయోజనానికి అనుగుణంగా ప్రవర్తిస్తాడు. తద్వారా సమాజ శ్రేయస్సు గరిష్ట స్థాయికి చేరుతుందని సంప్రదాయవాదులు పేర్కొన్నారు. అయితే పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో వర్గ బేధాలు వైషమ్యాలు ఉంటాయని సిస్‌మోండ్ వాదించాడు. పెట్టుబడిదారి సమాజం రెండు వర్గాలుగా చీలి పోతుంది. మొదటిది ఆస్థిపరులు అంటే పెట్టుబడిదారులు తమ స్వీయ ప్రయోజనాలను పెంచుకొనుటకు కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తారు. అటువంటి పరిస్థితులే సమాజ మరియు వ్యక్తి ప్రయోజనాలు ఒక విధంగా ఉండలేవు. దీనికంతటికి కారణం శ్రామికులకు ఆస్తులు లేకుంటే, పెట్టుబడి సమాజం రూపొందక పూర్వం కార్మికులు వారి వారి యంత్ర వస్తు సామాగ్రిని కల్గి ఉండేవారు. వారే వస్తువులను ఉత్పత్తి చేసి విక్రయించేవారు. పెట్టుబడిదారులు కర్మాగారాల ద్వారా పెద్దతరహా ఉత్పత్తిని చేపట్టేకొలది వారు పోటీలో నిలబడలేకపోయారు. వారి శ్రామిక సంస్థల్లో కార్మికులుగా అవతారమెత్తారు. పెట్టుబడిదారుల దయాదాక్షిణ్యాలతో జీవన నౌకను కొనసాగించవలసి వచ్చింది. ఆస్తులు మరియు శ్రమ వేరు కావడమే ఇందుకు కారణం.

**(డి) మార్కెట్‌లో పోటీ:** పోటీ మార్కెట్ సమాజ శ్రేయస్సును పెంచుతుందని సంప్రదాయవాదుల వాదన. ఉత్పత్తిదారులు స్పర్థను ఎదుర్కొని సార్థక డిమాండ్‌కు తగిన్‌త ఉత్పత్తిని సాధించినప్పుడు సమాజ శ్రేయస్సు వాస్తవమౌతుంది. స్థిరమైన వినియోగ పరిస్థితిలో ఉత్పత్తిదారులు ధరలను తగ్గించి, వస్తువులను విక్రయించవలసి వస్తుంది. అలా జరగాలంటే ఉత్పత్తి వ్యయాలను తగ్గించాలి. వేతనాలను కత్తిరించాలి. తక్కువ వేతనాలకు బాల కార్మికులను, స్త్రీలను నియమించాలి. పని గంటలను పెంచాలి. సిస్‌మాండ్ పై పేర్కొన్న పరిస్థితులను వాస్తవ అనుభవం ద్వారా ధృవపరిచారు.

**(ఇ) సంక్షోభం:** పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో సంక్షోభం ఏర్పడడానికి మూడు కారణాలను పేర్కొన్నారు. అవి:

1. మార్కెట్ పని చేయు తీరును స్పష్టంగా పసిగట్టుట కష్టం

2. ఉత్పత్తిదారు తమ ఉత్పత్తి కార్యకలాపాలను డిమాండును దృష్టిలో పెట్టుకొని కాకుండా మూలధన పెట్టుబడిని దృష్టిలో పెట్టుకొని సాగిస్తారు.

3. పెట్టుబడిదారి సమాజంలో ఆదాయ పంపిణీ ఇరు వర్గాల మధ్య అసమానంగా ఉంటుంది. పెట్టుబడిదారుల వాటా హెచ్చుగాను, శ్రామికుల వాటా తక్కువగాను ఉంటుంది.

పై కారాణాలన్నింటిలోని చివర పేర్కొన్న కారణం ప్రధానమైనది. ఆర్థికాభివృద్ధి జరిగిన కొద్దీ ధనికుల మరియు పేదవారి మధ్య తేడా పెరిగి అఘాతం ఏర్పడుతుంది. తద్వారా రెండు ఫలితాలు సంభవిస్తాయి. కార్మికులు (పేదవారు) వినియోగించు నిత్యావసర వస్తువుల డిమాండ్ క్షీణిస్తుంది. క్రమేణా వాటి ఉత్పత్తి పడిపోతుంది. ధనికులు వినియోగించు విలాస వస్తువుల డిమాండ్ పుంజుకుంటుంది. విలాస వస్తువులు ఉత్పత్తి ద్విగుణీకృతమౌతుంది. అయినప్పటికీ విలాస వస్తువులు తయారు చేసే పరిశ్రమల విస్తరణ కంటే నిత్యావసర వస్తువుల తయారు చేయు పరిశ్రమల మూసివేత వేగంగా జరుగుతుంది. తద్వారా ఆర్థిక సంక్షోభం సంభవిస్తుంది.

## 7.3. సంస్కరణ పథకాలు:

సిస్మోండ్ శాస్త్రీయ విశ్లేషణ ద్వారా సిద్ధాంతీకరణ చేయు పంథాను ఎన్నుకొనలేదు. తన కళ్లెదురుగా ఉన్న కార్మిక సమస్యలను ముఖ్యంగా వారి పేదరికాన్ని తొలగించాలి. అనేక సంస్కరణలను ప్రతిపాదించారు. వాటిలో కొన్నింటిని పేర్కొందాం.

(ఎ) నూతన యంత్రాంగాలు ప్రవేశ పెట్టడం కనుగొనటం వల్ల ఉత్పత్తి అధికమౌతుంది. కార్మికులు ఉపాధిని కోల్పోతారు. కనుక ప్రభుత్వం వాటిని తగ్గించాలి. ఆచరణలో గల సాధ్యాసాధ్యాలే కాక ఈ పద్ధతి వల్ల కార్మికుల శ్రేయస్సుకు భంగం వాటిల్లుతుందని అతడు ఊహించలేకపోయాడు.

(బి) పెట్టుబడిదారి వ్యవస్థలో ఆస్థి శ్రమ నుండి వేరౌతుంది. తద్వారా ధనిక వర్గం, పేద వర్గం ఏర్పడతాయి. కనుక ఆస్థిని మరియు శ్రమను ఐక్య పరచాలని అతడు ప్రతిపాదించాడు. వ్యవసాయ రంగంలో దున్నే వానికే భూమి ఉండాలని, వ్యాపార రంగం ఆయా వృత్తులకు సంబంధించినవారే ఉత్పత్తిని సాగించాలని వారి పరికరాలను వారు కలిగి ఉండాలని తద్వారా వర్గ విభేదాలు నశిస్తాయని పేర్కొన్నారు.

(సి) సిస్మోండ్ కమ్యూనిస్టు తరహా సామన్యవాదాన్ని వ్యతిరేకించారు. ఆస్తుల మరియు శ్రమ మధ్య ఐక్యత ఏర్పడేవరకు సరళమైన సంస్కరణలను అతడు ప్రతిపాదించాడు. వాటిలో ముఖ్యమైనవి:

1. ఉత్పత్తిదారులు కార్మికులు సమాఖ్యలను ఏర్పరచుకొనే హక్కు ఉండాలి.

2. బాల కార్మిక వ్యవస్థను తగ్గించాలి.

3. ఆదివారం పని చేయటాన్ని నిషేధించాలి.

4. పని గంటలను తగ్గించాలి.

5. వృత్తులను కొనసాగించు అవకాశాలు పెంచాలి.

## 7.4. సిస్మాండ్ సామ్యవాదం:

సంప్రదాయవాదుల భావాలకు, సిద్ధాంతాలకు పూర్తిగా వ్యతిరేకత ప్రకటించకపోయినప్పటికీ అనేక కోణాల నుండి విమర్శలు చేశారు. సామ్యవాదానికి పునాది వేశారు. ఆ పునాదిలోని కొన్ని అంశాలను పరిశీలిద్దాం.

1. సంప్రదాయ వాదం స్వేచ్ఛా వాదంతో ముడిపడినది. వారు వ్యక్తి స్వాతంత్ర్యాన్ని స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతాన్ని సమర్థించారు. ప్రభుత్వ జోక్యాన్ని నిరసించారు. కాని సిస్మాండ్ ప్రభుత్వ జోక్యం ఆవశ్యకతను సంస్కరణల అవసరాన్ని ప్రబోధించారు.

2. సంప్రదాయవాదం పై సిస్మోండ్ క్రింద పేర్కొన్న ఆక్షేపణలను లేవనెత్తారు.

(ఎ) వ్యక్తుల మధ్య, వర్గాల మధ్య ఆస్తి అసమానంగా పంపిణీ అగుట వల్ల వ్యక్తిగత మరియు సామాజిక ప్రయోజనాల మధ్య వైరుధ్యం ఏర్పడుతుంది.

(బి) సిస్మోండ్ సమాజాన్ని రెండు వర్గాలుగా ధనికులు మరియు పేదవారు లేక పెట్టుబడిదారులు మరియు కార్మికులుగా విభజించారు. వీరి మధ్య వర్గ పోరాటం జరుగుతుందని చెప్పారు. ఇది జోష్యం కాదు. సామాజిక సత్యాల ఆధారంగా చేసిన విశ్లేషణ.

(సి) సంప్రదాయవాదుల ప్రకారం యధాతదంగా ఆర్థిక వ్యవస్థలో సమతౌల్యత ఏర్పడుతుంది. మార్కెట్ శక్తులు ఆ దిశగా పని చేస్తాయి కానీ, సిస్మోండ్ ఈ వాదాన్ని త్రోసిపుచ్చాడు. అధికోత్పత్తి, నిరుద్యోగత, పేదరికం లాంటి వాస్తవాలను విశ్లేషించి వాటిని పరిష్కరించు సంస్కరణలను ప్రతిపాదించారు.

## 7.5. సిస్మోండ్ పై ఒక అంచనా:

సిస్మోండ్ సంప్రదాయ వాదాన్ని వ్యతిరేకించడమే గాక అనేక నూతన భావాలను, సంస్కరణలను రూపొందించారు. అది సామ్యవాదాన్ని పటిష్టం చేశాయి. తర్వాత వెలుగులోనికొచ్చిన సామ్యవాదులు_ని భావాల వల్ల ప్రభావితులైనారు.

ఎ) లూయిస్ బ్లాంక్ సమాజంలోని అవినీతిని అరికట్టుటకు సిస్మోండ్ రచనలలోని వాదనలను స్వీకరించారు.

బి) రాడ్బర్టస్ సిస్మోండ్ నుండి ప్రభుత్వ జోక్యం అవసరాన్ని సామాజిక ప్రగతి ధనిక వర్గానికే మేలు చేస్తుందను భావనను, అధికోత్పత్తి జరుగుతుందని, సంక్షోభం సంభవిస్తుందని గ్రహించారు, ప్రచారం చేశారు.

సి) కార్ల్మార్క్స్, సిస్మోండ్ నుండి అనేక భావనలు స్వీకరించి, విశ్లేషించి, వివరించి ప్రసిద్ధి చెందారు. ఆ భావనలలో కొన్నింటిని పేర్కొందాం.

1. సంపద పెట్టుబడిదారు వర్గంలో కేంద్రీకృతమగుట
2. కార్మికులు తమ శ్రమను విక్రయించుట
3. కార్మిక డిమాండ్
4. మిగులు విలువ
5. వర్గ పోరాటం
6. 20వ శతాబ్దంలో మహాత్మాగాంధీ సిస్మోండ్ రచనలతో ప్రభావితుడైనారు.

యాంత్రీకరణను, అసమానతలను పెంచే సామాజిక ప్రగతిని, పేదరికాన్ని పెంచే విధానాలను గాంధీ వ్యతిరేకించారు. సామ్యవాదులు ఈ నాటికి సిన్‌మోండ్ రచనలు, ప్రబోధనలచే ప్రభావితులగుచున్నారు. అయినప్పటికీ సిన్‌మోండ్ వాదనలలో లోపాలు లేవని చెప్పలేము. అతడు తన సమకాలీన సమాజంలో సామాజిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనవలెనను తపనతో వాటిని శాస్త్రీయ పద్ధతి విశ్లేషించడాన్ని ప్రక్కకునెట్టారు. అందువల్ల కొన్ని శాస్త్రీయపరమైన లోటుపాట్లు కలవు.

# సామ్యవాదం - కార్ల్‌మార్క్స్

## 7.6 కార్ల్‌మార్క్స్ (1818 - 1883):

కార్ల్‌మార్క్స్ జర్మనీ దేశంలో ధనిక యూదుల కుటుంబములో జన్మించారు. తర్వాత క్రిస్టియన్ మతములో ప్రొటెస్టెంట్ తెగకు మార్పిడి కాబడినాడు. **1841**లో జెనా విశ్వ విద్యాలయం నుండి Ph.D. పట్టాను పొందారు. తిరుగుబాటు వాదాన్ని గూర్చి పత్రికల ద్వారా తన రచనలలో ప్రచారం చేశారు. ప్రభుత్వం ఈ రచనలను నిరసించాయి. మొదట జర్మనీ నుండి తర్వాత బెల్జియం, ఫ్రాన్స్ నుండి రాజ్య బహిష్కరణ పొందారు. చిట్టచివరగా **1849**లో లండన్‌లో స్థిరపడినాడు. న్యూయార్క్ ట్రిబ్యూన్ అను ఇంగ్లీషు పత్రిక ప్రతినిధిగా తన శేష జీవితాన్ని గడిపారు. ఆయన జీవితాంతం పేదరికం మరియు బాధల నడుమ గడిపినప్పటికీ అతని జీవితం ఫలప్రదమైనది. కేపిటల్ అను ఉద్గ్రంధాన్ని **1864**లో ప్రచురించారు. తద్వారా మార్క్సిజం నిర్మాణ కర్తగా పేరొందెను. మార్క్సిజం అనేది కేవలం ఆర్థిక భావనలకు మాత్రమే పరిమితం కాదు. అది సమగ్రమైన ఆలోచనా విధానాన్ని సూచించే సాంఘీక శాస్త్రం. ఇది తత్వశాస్త్రాన్ని మరియు రాజకీయ, ఆర్థిక చారిత్రక శాస్త్రాల అనుసంధానం చేస్తుంది. మార్క్సిజంలోని అంశాలు ఒక సాలిగూడు లాంటిది. వివిధ అంశాలను ఒకదాని నుండి మరొక దానిని విడదీయుటకు వీలుగాని రీతిలో అమర్చబడినవి. అందువల్ల మార్క్సిజాన్ని మార్క్సియన్ అర్థ శాస్త్రం నుండి వేరు చేయడం దుర్లభం అయినప్పటికీ మార్క్స్ ప్రవేశపెట్టిన ముఖ్యమైన సిద్ధాంతాలను, భావనలను పేర్కొందాం.

## 7.7 శ్రమ విలువ సిద్ధాంతం:

ఒక వస్తువును తయారు చేయుటకు ఏ మోతాదు శ్రమ అవసరమో దానిని బట్టి ఆ వస్తువు విలువ నిర్ణయించబడుతుంది. మార్క్స్ రెండు రకాలైన వస్తు విలువలను గూర్చి విశదీకరించాడు. మొదటిది వస్తు ప్రయోజన విలువ, రెండవది వస్తు వినిమయ విలువ. వస్తు ప్రయోజన విలువ సిద్ధాంతం ప్రకారం వస్తువులు గుణాత్మక తారతమ్యాన్ని కల్గి ఉంటాయి. ఎందుకంటే వివిధ రకాల ఉపయుక్తమైన శ్రమను వాటి ఉత్పత్తిలో వినియోగించడం జరుగుతుంది. ఉదాహరణకు దర్జీ దుస్తులు కుట్టడం, నేతవాడు నూలు వడకడం. అయితే వినిమయం విలువ సిద్ధాంతం ప్రకారం గుణాత్మకంగా వస్తువులన్నీ సమానమే. ఎందుకంటే అన్నింటిలోను సమానమైన అమూర్త మానవ శ్రమనే వాడడం జరుగుతుంది. అందువల్ల ఆ వస్తువులన్నీ పరిమాణాత్మకంగా మాత్రమే అసమానము సమానమైన అమూర్త మానవ శ్రమ గల్గిన వస్తువులు ఒక దానికి మరొకటి మార్పు చేయబడతాయి.

ఆడమ్‌స్మిత్, రికార్డో మరియు మాల్థస్ లాంటి సంప్రదాయవాదులు పై పేర్కొన్న రెండు సిద్ధాంతాల మధ్య ఒక నిర్దిష్టమైన సంబంధాన్ని ఏర్పరచడంలో విఫలమయ్యారు. కానీ పై రెండు సిద్ధాంతాల మధ్య నిర్ణీత సంబంధాన్ని ఏర్పరచిన ఘనత కార్ల్‌మార్క్స్‌కు దక్కుతుంది. పై రెండు సిద్ధాంతాల నుండి రూపాంతరం చెందినదే శ్రమ విలువ సిద్ధాంతం.

## 7.8 వినిమయ విలువ నిర్ణయం:

పెట్టుబడిదారి సమాజం ప్రతి ఉత్పత్తిదారు ఉత్పత్తి కారకాలను కలిగియుండి, తన అనంతమైన వాంఛలను వస్తు వినిమయం ద్వారా సంతృప్తి పొందుతాడు. అట్టి సమాజంలో ఉత్పత్తి కారకాల కలయిక వల్ల వస్తోత్పత్తి జరుగుతుంది. కనుక ప్రతి వస్తువు వినియోగం మరియు వినిమయ విలువలను కల్గి ఉంటుంది. వినియోగ విలువను కల్గి ఉన్నందున ఆ వస్తువు మానవుని కోరికలను తృప్తి పరుస్తుంది. అలాగే ప్రతి వస్తువు వినిమయ విలువ కూడా కల్గి ఉండుట వలన దానికి ఇతర వస్తువులతో పరిమాణాత్మక సంబంధం ఏర్పడుతుంది. ఈ పరిమాణాత్మక సంబంధం ఒక వస్తువు మరొక వస్తువుతో ఏ నిష్పత్తి వినిమయమౌతుందో నిర్ణయిస్తుంది. కనుక ఒక వస్తువుగా పరిగణింపబడాలంటే ఆ వస్తువు వినియోగ మరియు వినిమయ విలువలను కల్గి ఉండాలి. వస్తువు యొక్క వినిమయ విలువను సామాజిక ప్రయోజన విలువ అని కూడా అంటారు. అలాగే వస్తువు తన యజమాని నుండి వేరుకాగల గుణాన్ని పొందడమేకాక ఇతరుల అవసరాలకు ప్రయోజనకారిగా కూడా ఉండాలి.

వస్తువు ద్వంద లక్షణాలకు అనుగుణంగా శ్రమలో కూడా రెండు రకాలు గలవు. మొదటిది ఉపయుక్త శ్రమ, ఇది వినియోగ విలువను సృష్టిస్తుంది. రెండవది అమూర్తమానవ శ్రమ. ఇది వినిమయ విలువను సృష్టిస్తుంది. ఉపయుక్త శ్రమ నిర్దిష్టమైంది. వస్తువులకు భౌతిక స్వరూపాన్ని ప్రసాదిస్తుంది. గుణాత్మకమైన ప్రత్యేకతను కలిగి మానవ వాంథలను సంతృప్తి పరుస్తుంది. వివిధ రకాలైన మానవ కోర్కెలను తీర్చుటకు వివిధ రకాలైన ప్రయోజన విలువలు అవసరం. కనుక వివిధ రకాల శ్రమ అవసరమౌతుంది. అయితే శ్రమ మాత్రమే ప్రయోజన విలువను సృష్టించదు. శ్రమను ముడి పదార్థంతో అనుసంధానం చేయడం వల్ల విలువ ఏర్పడుతుంది. అయితే కొన్ని సందర్భాలందు శ్రమతో నిమిత్తం లేకుండా, వస్తువు ప్రయోజన విలువను కల్గి ఉంటుంది. ఉదాహరణకు గాలి, నీరు, భూమి మొదలైనవి.

పదారాఅథలను వస్తువులుగా పరిగణించాలంటే వాటికి వినిమయ విలువ ఉండాలి. వినిమయం విలువ చేకూరాలంటే సర్వత్రా ఆమోదయోగ్యమైన కొలమానంతో వాటిని కొలవగలగాలి. మార్క్స్ యొక్క అర్థ శాస్త్ర పరిధిలో సర్వత్రా ఆమోదయోగ్యమైన కొలమానమంటే ఆమూర్త మానవ శ్రమ అని అర్థం. ప్రతి వస్తువు నిర్ణీత పరిమాణంలో మానవ శ్రమ (మేధస్సు, నరాలు మరియు కండరాలు)ను కల్గి ఉంటుంది. దీన్నే విలువ సృష్టించు వస్తు పదార్థమంటారు.

## 7.9 వస్తు విలువను కొలవడమెలా?:

వస్తు విలువను దానిలో దాగియున్న అమూర్త శ్రమ పరిమాణాన్ని బట్టి కొలవడం జరుగుతుంది. అమూర్త శ్రమ పరిమాణాన్ని శ్రమ గంటలలో తెలియజేయవచ్చు. (గంటలు, రోజులు, వారాలు, నెలలు) ఇచ్చట రెండు రకాల ఇబ్బందులు ఏర్పడతాయి. మొదటి శ్రమ సాంద్రతకు సంబంధించినది. శ్రమ సాంద్రత వ్యక్తుల మధ్య మరియు పని గంటల మధ్య సమానంగా ఉండదు. రెండవది, శ్రామికుల నైపుణ్యతకు సంబంధించినది. శ్రామికుల నైపుణ్యత వారి శిక్షణ మరియు అనుభవం ఉంటుంది. పై ఇబ్బందులు ఎదుర్కొనడాన్ని మార్క్స్ సామాజిక అవసర శ్రమ భావనను ప్రవేశపెట్టారు. దీని అర్థమేమిటి? సగటు గుణాలు గల్గిన శ్రమ, కనిష్ట నైపుణ్యత గల శ్రమ నైపుణ్యం గల శ్రమ అంటే నైపుణ్యత లేని శ్రామికుల గుణకం. ఒక పారిశ్రామిక కార్మికుడు నలుగురు వ్యవసాయ కార్మికులకు సమానం. ఒక లారీ డ్రైవర్ ఇద్దరు క్లీనర్లకు సమానం. ఇది ఉదాహరణలు మాత్రమేనని గమనించాలి.

## 7.10 మార్క్స్ విలువ సిద్ధాంతం పై విమర్శ:

మార్క్స్ తన సిద్ధాంతాన్ని పరాశ్రయాంశాలు ఆధారంగా కొనసాగించారు. ఆడమ్‌స్మిత్ ప్రవేశపెట్టిన ఆత్మాస్రయ మూలకాలను విడనాడారు. రెండు విధాలుగా దీన్ని సాధించారు. (ఎ) శ్రమను అనుపయోగమని విశ్లేషణ నుండి తొలగించుట,

(బి) విలువను వివరించుటలో ప్రయోజన భావనను తొలగించుట.

ఆత్మాశ్రయ మూలకాలను విలువ సిద్ధాంతం నుండి తొలగించుటను విమర్శకులు ప్రశ్నించారు. ఈ మూలకాలు లేకుంటే శ్రమ సజాతీయతకి చెందినదని పేర్కొనలేము. శ్రామికుల సహజ శక్తి (Natural Ability) పుట్టుకతో, పెంపకంతో ఏర్పడుతుంది. శిక్షణతో అది మెరుగుపడుతుంది. మార్క్స్ ప్రతిపాదించిన నైపుణ్యత గల మరియు నైపుణ్యత లేని కార్మికుల గుణకం సహజశక్తిని పరిగణించదు. ఎందుకంటే అది మేధస్సు, శారీరక శక్తి మున్నగువానికి సంబంధించినది. కనుక అన్ని రకాల శ్రమను ఒక సాధారణ శ్రమ ప్రమాణానికి కుదించలేము. సజాతీయ శ్రమ భావనను నమ్మశక్యం గాదు.

మార్క్స్ వస్తు ప్రయోజనాన్ని విడినారు. దీర్ఘ కాలంలో స్థిర వ్యయ పరిస్థితులు నెలకొంటాయని ప్రమేయం చేశారు. అందుకు కారణాలేమైనప్పటికీ ఈ అంశాల పై విమర్శలు చెలరేగాయి మరియు మార్క్స్ విలువ సిద్ధాంతం సాపేక్ష ధరలను వివరించలేదు. ఈ సిద్ధాంతం పరిమితమై పరిస్థితులకు మాత్రమే వర్తిస్తుంది. అవి ఏమనగా (ఎ) శ్రమ ఒక్కటే ఉత్పత్తి కారకంగా ఉండాలి, (బి) శ్రమకు సజాతీయత కల్గి ఉండాలి, (సి) మార్కెట్ సంపూర్ణ స్పర్ధ ఉండాలి, (డి) స్థిర వ్యయ పరిస్థితులు నెలకొని ఉండాలి. ఈ పరిస్థితులు వాస్తవ ప్రపంచానికి దూరంగా ఉంటాయి.

## 7.11. మిగులు విలువ సిద్ధాంతం:

కార్ల్‌మార్క్స్ శ్రమ మరియు శ్రమ శక్తి మధ్య గల వ్యత్యాసాన్ని గుర్తించాడు. శ్రమ తనంతట తానే విలువను కలిగి ఉండదు. కానీ విలువ కొలువడానికి ఉపయోగపడుతుంది. శ్రమ శక్తి వస్తువుగా రూపాంతరం పొంది, విలువ ఆపాదించుకొంది. శ్రమ శక్తి యొక్క విలువ ఆవస్తువును తయారు చేయడానికి కావలసిన శ్రమ మోతాదు పై ఆధారపడి ఉంటుంది.

శ్రమ శక్తి యొక్క విలక్షణ గుణం ఏమిటంటే వస్తువు యొక్క ప్రయోజన విలువ దాని వినిమయ విలువ కంటే అధికంగా ఉంటుంది. శ్రామికుడు తాను జీవించుటకు అవసరమగు వేతన వస్తువుల తయారీకి కావలసిన వ్యవధి కంటే అధికంగా పని చేయటం జరుగుతుంది. తద్వారా ఉత్పత్తిలో మిగులు విలువ ఏర్పడుతుంది. కార్ల్‌మార్క్స్ ప్రకారం మిగులు విలువకు ఉత్పాదక రాబడి మూల కారణం.

మిగులు విలువ భావనకు పెట్టుబడిదారి వినిమయ విధానం ద్వారా విశదీకరించవచ్చు. దీన్ని ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

$$= M - C - M^1$$

ఇందులో C = వస్తువు = శ్రమ శక్తి. దీన్ని ద్రవ్యంతో కొంటారు (M). తర్వాత అదే వస్తువును ద్రవ్యానికి అమ్ముతారు ($M^1$). ఈ వినిమయ ప్రక్రియలో $M^1$ M కంటే అధికంగా ఉంటుంది ($M^1 > M$). ఈ అదనపు విలువనే $M^1 - M$ మిగులు విలువ అంటారు. ఈ ప్రక్రియను రెండు దశలుగా విభజించవచ్చు. మొదటి దశలో (M - C) ద్రవ్యరాశి పెరుగుతుంది. ఈ పెరుగుదల వస్తువు యొక్క ప్రయోజన విలువ వల్ల ఏర్పడుతుంది. రెండవ దశలో ద్రవ్యరాశిలో ఎలాంటి మార్పు రాదు ($C - M^1$). ఎందువల్ల? ఈ దశలో తన సహజ సిద్ధమైన రూపం నుండి ద్రవ్య రూపంలోనికి మారుతుంది. శ్రమ శక్తి వినిమయ విలువకు మూలాధారమైన ప్రత్యేక గుణాన్ని కలిగి ఉండటం వల్ల మిగులు విలువను కల్గజేస్తుంది.

**7.11.1 మిగులు విలువ - పెంపొందించే మార్గాలు:** మిగులు విలువను రెండు మార్గాల ద్వారా పెంపొందించవచ్చు. అవి:

1. పని గంటల వ్యవధిని పెంచడం ద్వారా - ఈ విధంగా ఏర్పడిన మిగులు విలువను నిరపేక్ష మిగులు విలువ అంటారు.

2. వేతనాల తగ్గింపు ద్వారా - అంటే కార్మికునికి జీవనాధార వేతనం మాత్రమే చెల్లించి, తక్కిన అవశేషాన్ని పెట్టుబడి ఆధీనంలోనికి చేర్చుకోవడం. దీన్నే సాపేక్ష మిగులు విలువ అంటారు.

సాపేక్ష మిగులు విలువను పెంచాలంటే శ్రామికుని ఉత్పాదక స్థాయిని పెంచాలి. సాపేక్ష మిగులు విలువ వల్ల పెట్టుబడిదారుడు సాంకేతికాభివృద్ధిని ప్రవేశపెట్టి, తద్వారా శ్రామికుడి ఉత్పాదకతను పెంచి, తన సహజ ఉత్పత్తిదారుల కంటే మిగులు విలువను అనుభవిస్తాడు.

**7.11.2 మిగులు విలువ రేటు:** మార్క్స్ మిగులు సిద్ధాంతాన్ని పెట్టుబడిదారి వ్యవస్థ తీరును విశ్లేషించుటకు ఉపయోగించటం జరిగింది. మార్క్సిజం పదజాలాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకొన్నట్లయితే ఈ వ్యవస్థను సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఒక దేశంలో ఒక నిర్ణీత కాల వ్యవధిలో ఉత్పత్తి కాబడిన వస్తు సేవల విలువల మొత్తాన్ని స్థూల జాతీయోత్పత్తి అంటారు. స్థూల జాతీయోత్పత్తిని కింద కనపరచిన విధంగా కూడా పేర్కొంటారు.

GNP = C + V + S

ఇందులో C అంటే స్థిర మూలధనము (కర్మాగారపు మరియు ముడి సరుకుల వాడిన విలువ), V అంటే చర మూలధనం. అంటే శ్రమ శక్తి విలువ లేక వేతన మూల్యం. S అంటే మిగులు విలువ అంటే లాభం, వడ్డీ మరియు భాటకం. నికర జాతీయోత్పత్తిని NNP అంటారు. NNP = V + S. ఇందులో అంటే NNP లెక్కింపులో C విలువ పరిగణింపబడదు, ఎందుకంటే అది వస్తువు విలువను పెంచకపోగా ఉత్పత్తి ప్రక్రియలో C విలువ తగ్గుతుంది. వస్తువు విలువ మొత్తాన్ని శ్రమ శక్తి (V) సృష్టిస్తుంది. స్థూల జాతీయోత్పత్తిలోని మూడు భాగాలను, మూడు నిష్పత్తులను వెలికి తీశారు. అవి:

$(tq) = \frac{CS}{CV + V}$

1. మిగులు విలువ రేటు $(\delta) = \frac{S}{V}$

2. లాభాల రేటు

3. మూలధన ఆర్గానిక్ మిశ్రమం

ఈ సమీకరణాల సంబంధానికి క్రింది నిష్పత్తి రూపంలో పేర్కొనడం జరుగుతుంది.

$$r = \frac{\delta}{Q+1}$$

ఈ సమీకరణం ద్వారా లాభాల రేటుకు మిగులు రేటుకు మధ్య ప్రత్యక్ష అనుపాతం కలదు. అయితే లాభాల రేటుకు మూలధన ఆర్గానిక్ మిశ్రమానికి విలోమానుపాతం గలదు.

శ్రమ విలువ సిద్ధాంతం ప్రకారం మిగులు విలువ రేటు స్థిరంగా ఉంటుంది. అయితే ఆర్గానిక్ మిశ్రమ కాలాగుణంగా పెరుగుతుంది. పెట్టుబడిదారులు తమకు లభించు మిగులును తిరిగి స్థిర పెట్టుబడి రూపంలో అధికభాగాన్ని వినియోగించడం ద్వారా ఈ పరిణామం వాటిల్లుతుంది. తద్వారా లాభాల రేటు మరింత క్షీణిస్తుంది. దీన్ని ఎదుర్కొనడానికి మరింత స్థిర మూలధన పెట్టుబడి జరుగుతుంది. ఈ క్రమంలో పెట్టుబడి మిశ్రమంలోని స్థిర మూలధన వాటా పెరిగి లాభాల రేటు క్షీణింపు కొనసాగుతుంది.

**7.11.3 మూలధన సంచయనం:** పెట్టుబడిదారి వ్యవస్థలో ఆర్థికాభివృద్ధి మూలధన సంచయనం పై ఆధారపడి ఉంటుంది. మూలధన సంచయనం ఉత్తరోత్తర మిగులు విలువ పై ఆధారపడి ఉంటుంది. మార్క్స్ ప్రకారం మిగులు విలువ మూలధనంగా మార్చబడుతుంది. తద్వారా మూలధన సంచయనం ఏర్పడుతుంది. మార్క్స్ సిద్ధాంతరీత్యా పెట్టుబడి ఉత్ప్రేరణకు డోకాలేదు. లాభాలున్నంత వరకు ప్రతి ఒక్కరు పెట్టుబడి పెడతారు. వారికి మూలధన ఉపాంత సామర్థ్యంతో నిమిత్తం లేదు. వడ్డీరేటును పరిగణనలోకి తీసుకోరు, పొదుపే పెట్టుబడి.

పెట్టుబడి సంచయనాన్ని ఏ శక్తులు ప్రేరేపిస్తాయి? స్థిర ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడిదారులు సంచయనానికి తప్పని సరిగా పూనుకోవడానికి రెండు కారణాలున్నాయి.

(ఎ) పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ ఉత్పత్తి ప్రక్రియ ద్వారా మిగులు ఏర్పడుతుంది. ఆ మిగులు పెట్టుబడిదారుని సంతయనం వైపు మళ్లిస్తుంది. తద్వారా పునఃపెట్టుబడి జరుగుతుంది, ఉత్పత్తి పెరుగుతుంది. ఈ ప్రక్రియ ద్వారా ఎక్కువ మిగులు మరియు ఎక్కువ లాభాలు సమపార్జించుటకు అవకాశమేర్పడుతుంది.

(బి) సర్వత్రా ఉత్పత్తి పెరగడం కార్మికులకు డిమాండ్ పెరుగుతుంది. వేతనాలు పెరుగుతాయి. తద్వారా మిగులు విలువ తగ్గుతుంది. ఈ పరిణామాల పర్యవసానంగా ప్రతి ఉత్పత్తిదారు మూలధన సంచయనం వైపు దృష్టిని కేంద్రీకరిస్తారు.

గతిశీల ఆర్థిక వ్యవస్థలో ఎవరైతే ఆధునిక మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్పత్తి ప్రక్రియలో ప్రవేశపెడతారో వారికి అధిక మిగులు విలువ దక్కుతుంది. మార్క్స్ దృష్టిలో సాంకేతిక ప్రగతి అంటే మూలధన సాంద్రతను పెంచడమే. ఈ రకంగా మూలధన సంచయన పోటీ పెట్టుబడిదారుల మధ్య పెరుగుతుంది.

**7.11.4 మూలధన సంచయన పెరుగుదల:** మూలధన సంచయనం పెరుగుదల పెట్టుబడిదారుల మిగులు విలువను పెంచే సామర్థ్యం పై ఆధారపడి ఉంటుంది. మిగులు విలువను మూడు రకాలుగా పెంచవచ్చును.

ఎ) వేతన రేటును తగ్గించడం ద్వారా

బి) పని గంటలను పెంచడం ద్వారా

సి) శ్రామికుల ఉత్పాదకతను పెంచడం ద్వారా

మొదటి పద్ధతి ద్వారా ఎక్కువ కాలం మూలధన సంచయనం చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే ఈ పద్ధతి శ్రమ సరఫరాను తగ్గిస్తుంది. రెండవ పద్ధతి ద్వారా మూలధన సంచయనం తాత్కాలికంగా మాత్రమే సాధ్యపడుతుంది. ఎందుకంటే పని గంటలు పెరుగుట వల్ల శ్రామికునికి అలసట పెరిగి, సామర్థ్యం తగ్గుతుంది.

కనుక మార్క్స్ మూలధన సంచయనం కోసం మూడవ పద్ధతిని ఎంచుకొన్నాడు. ఈ పద్ధతి సాంకేతిక ప్రగతి పై ఆధారపడి ఉంటుంది. మూలధన సాంద్రత ద్వారా మొత్తం ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా మిగులు విలువ పెరుగుతుంది. మిగులు విలువను పెంచుకొనుటకు పెట్టుబడిదారులు తమ విలాస వినియగాన్ని తగ్గించుకొంటారు. మిగులు విలువలోని అధిక భాగాన్ని పొదుపు చేస్తారు. దాన్ని పెట్టుబడికి వినియోగిస్తారు. తద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞాన ఫలాలను పొందుతారు. సాంకేతిక విజ్ఞానం శ్రామిక ఉత్పాదకతను పెంచడానికి సహకరిస్తుంది. పెట్టుబడి మరియు సాంకేతిక ప్రగతి మధ్య ధనాత్మక సంబంధం ఏర్పడుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుటకు పెట్టుబడి అవసరం. అదే విధంగా లాభాపేక్ష పెట్టుబడికి సాంకేతిక ప్రగతి కూడా సమాన స్థాయిలో అవసరం. సాంకేతిక ప్రగతి పెట్టుబడిని వినియోగించడమే కాకుండా పెట్టుబడి స్థాయిని పెంచుతుంది. దీన్నంతటినీ సంక్షిప్తంగా చెప్పాలంటే కేవలం మూలధనమే గాక మూలధనంతో కూడిన సాంకేతిక ప్రగతి తప్పని సరి.

## 7.11.5. మూలధన సంచయన ప్రభావాలు:

మూలధన సంచయనం మరియు సాంకేతిక ప్రగతి క్రింద మూడు ధోరణులు ఏర్పడడానికి దోహదపడతాయి.

ఎ) మూలధన కేంద్రీకరణ

బి) పెరిగే శ్రామిక వర్గ కష్టాలు

సి) క్షీణించు లాభాల రేటు

పై వాటిని క్లుప్తంగా వివరిద్దాం.

**ఎ) మూలధన కేంద్రీకరణ:**

పెట్టుబడి వ్యవస్థలోని పోటీతత్వం వస్తువుల ధర తగ్గుదలకు దారి తీస్తుంది. ఈ పోటీ నిలిచిన పెట్టుబడిదారులు తట్టుకోలేక ఉత్పత్తి ప్రక్రియను తొలగింపబడతారు. వారు శ్రమ జీవన స్రవంతిలో కలసిపోతారు. తద్వారా పెద్ద పెట్టుబడిదారులు మాత్రమే రాణించ గలుగుతారు. ఈ విధంగా మూలధన కేంద్రీకరణ జరుగుతుంది. తత్ఫలితంగా మూడు ప్రభావాలు ఏర్పడుతాయి.

1. వస్తోత్పత్తి తరహా పెరుగుతుంది.
2. పెట్టుబడిదారి మరియు కార్మిక వర్గాల మధ్య ఆ ఘతాన్ని పెంచుతుంది.
3. ఆస్తిపరమైన సంబంధాలు ప్రైవేటు వ్యవహారాలుగా పరిగణింపబడినప్పటికీ ఉత్పత్తి సామాజిక తరహాకు పరివర్తనమౌతాయి.

**బి) పెరిగే శ్రామిక వర్గ కష్టాలు:**

మూలధన సంచయనం ద్వారా కార్మికులు నరకయాతన అనుభవిస్తారు. ఇది రెండు విధాలుగా సంభవిస్తుంది.

1. పెట్టుబడిదారి ఉత్పత్తి ప్రక్రియ ద్వారా నిరుద్యోగిత ప్రబలుతుంది. నిరుద్యోగ సేన పెరుగుతుంది. పనిలో చేరే వారి కంటే పని నుండి నిష్క్రమించే వారి సంఖ్య పెరుగుతుంది. పనిలో చేరే వారి కంటే పని నుండి నిష్క్రమించే వారి సంఖ్య పెరుగుతుంది. సాంకేతిక ప్రగతి శీఘ్రంగా జరుగు గతిశీల ఆర్థిక వ్యవస్థలో సాంకేతికపరమైన నిరుద్యోగిత పెరుగుతుంది.

2. మూలధన కేంద్రీకరణ ద్వారా పెద్దతరహా పెట్టుబడిదారులు చిన్న పెట్టుబడిదారు వ్యాపారాన్ని దెబ్బతీసి తమ వ్యాపారాన్ని పెంచుకొంటారు. అలాంటి పరిస్థితులలో చిన్న పెట్టుబడిదారు రిజర్వు సేనతో కలిసిపోతారు. ఇది డార్విన్ సిద్ధాంతాన్ని పోలి యున్నది.

పై పేర్కొన్న పరిణామాల ద్వారా ఉద్యోగితను కోల్పోయినటువంటి శ్రామికులకు కూడా అనేక కష్టనష్టాలకు గురికాబడతారు. నిరుద్యోగిత ప్రబలంగా వ్యాపించటం వల్ల వేతనాలు జీవనోపాధి దశకు చేరుకుంటాయి. పెట్టుబడిదారులు వేతనాలను తగ్గించటమే కాకుండా పని గంటలను పెంచుతూ ఎక్కువ మోతాదులో శ్రామికులను పీడించి మిగులు విలువను పెంచుకుంటారు. స్త్రీ మరియు బాల కార్మికులను పనిలోనికి దింపి తద్వారా వేతన స్థాయిని తగ్గిస్తారు.

**సి) క్షీణించు లాభాల రేటు:**

మూలధన సంచయనం కూడిన సాంకేతిక ప్రగతి ద్వారా శ్రామికులు నరకయాతనకు గురి కావడమే కాక పెట్టుబడిదారులు క్షీణించు లాభాల రేటు చవి చూడవలసి వస్తుంది. ఇది రెండు విధాలుగా జరుగుతుంది. అవి:

1. మూలధన ఆర్గానిక్ మిశ్రమం పెరుగుట వలన
2. మార్క్స్ స్థిర మిగులు విలువ రేటు ప్రమేయం చేయుట వలన

ఈ రెండు ప్రభావాల వల్ల మూడవ ప్రభావం ఏర్పడుతుంది. అదే క్షీణించు లాభాల రేటు. ఈ క్రింది సమీకరణం

అంటే దీన్ని పేర్కొంటుంది.

## 7.12 సంక్షోభాలు:

మూలధన సంచయన ప్రభావాలలో ముఖ్యమైనది సంక్షోభం. దీర్ఘకాలంలో పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ ఆర్థికంగా అభివృద్ధి చెంది చివరకు కూలిపోతుందని మార్క్స్ వాదించారు. ఈ పర్యవసానానికి అనేక కదలిక శక్తుల సిద్ధాంతాలు (Laws of Motion) పని చేస్తాయి. వాటిని ఇది వరకే వివరించాం ఈ సందర్భంలో క్లుప్తంగా పేర్కొందాం.

దీర్ఘకాలంలో మార్క్స్ ప్రకారం ఆర్థిక వ్యవస్థ తనలోని అంతర్గత వైరుధ్యాల వల్ల పరిణామం చెందుతుంది. మొదటి దశ అధిక వాసులది (Primitive Econamy) దీన్నే ఆదిమ కమ్యూనిజం అని కూడా అంటారు. రెండవది బానిసత్వం. మూడవది భూస్వామ్య పెత్తందారి వ్యవస్థ నాల్గవది పెట్టుబడిదారి వ్యవస్థ, ఐదవ దశ సామ్యవాద ఆర్థిక వ్యవస్థ చిట్టచివరది కమ్యూనిస్టు ఆర్థిక వ్యవస్థ. ఇవి సమాజంలోని తేడాల వల్ల, వర్గ పోరాటం వల్ల కాలక్రమేణా రూపాంతరాన్ని పొందుతాయి.

పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ నుండి సామ్యవాద వ్యవస్థ అవతరించడానికి అనేక అంతర్గత శక్తులు పని చేయుట. ఘర్షణపడుట జరుగుతుంది. మొదటగా మూలధన సంచయనం జరుగుతుంది. తద్వారా యాంత్రీకరణ, సాంకేతిక విజ్ఞాన అనుసరణ పుంజుకొంటాయి. ఈ పంథా పెట్టుబడిదారి వ్యవస్థ ఆర్థికంగా పెరగడానికి దారి తీస్తుంది. చివరకు ఆ వ్యవస్థే కూలిపోతుంది. ఎలా? వివరిద్దాం.

1. పెద్ద తరహాలో వస్తోత్పత్తి జరుగుతుంది.
2. శ్రమ శక్తిని ఆదాచేయు పద్ధతులను ప్రవేశపెడతారు.
3. చిన్న తరహా ఉత్పత్తిదారులు పోటీని ఎదుర్కొన లేక శ్రామిక వర్గంలో కలుస్తారు.
4. మూలధన కేంద్రీకరణ జరుగుతుంది. చిన్న తరహా ఉత్పత్తిదారుల ఆస్తులు పెద్ద తరహా ఉత్పత్తిదారుల స్వాధీనంలోనికి చేరుతాయి.
5. శ్రామికులు కష్టనష్టాలకు గురికాబడి నరకాన్ని అనుభవిస్తారు.
6. లాభాల రేటు కూడా క్షీణిస్తుంది.
7. కార్మిక వర్గం సంఘటితమై వర్గ యుద్ధం ప్రారంభమౌతుంది.
8. ఈ యుద్ధంలో విజయం కార్మికులను వరిస్తుంది. తద్వారా సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుంది. ఇదంతా దీర్ఘకాల ప్రక్రియ.

**7.12.1 ఆర్థిక సంక్షోభాలు:** స్వల్పకాలిక పరిస్థితులకు సంబంధించినవి. వీటినే వ్యాపార ఒడిదుడుకులు లేక వ్యాపార చక్రాల దశలంటారు. ఆర్థిక సంక్షోభాలు సంభవించడానికి మార్క్స్ ప్రధానంగా మూడు వివరనలను ఇచ్చారు. వాటిని తెలుసుకుందాం.

(ఎ) ఉత్పత్తి స్థాయి అసమానుపాతంగా ఉండటం పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ ప్రణాళికాబద్ధంగా ఉండదు. వివిధ రంగాలందు ఉత్పత్తి అనుపాతంగా చేయబడుతుంది. వివిధ ఉత్పత్తిదారుల మధ్య సమన్వయం లేనందున ఆర్థికమాంద్య కాలంలో ఉత్పత్తి తక్కువగాను పుష్కల (Boom) కాలంలో అధికోత్పత్తి జరుగుతాయి. వ్యాపార చక్రంలోని పుష్కల మరియు మాంద్య దశలను క్రింది పటం ద్వారా పేర్కొందాం.



(బి) ఆర్థిక సంక్షోభానికి రెండవ కారణం అల్పమైన వినియోగం పుష్కల కాలంలో పెట్టుబడిదారి వ్యవస్థ పెరిగిన ఉత్పత్తికి తగినంత కొనుగోలు శక్తిని విడుదల చేయదు. ఇందుకు రెండు కారణాలు కలవు. (1) కార్మికుల పేదరికం, (2) పెట్టుబడిదారుల పొదుపు అలవాట్లు. ఈ రెండు కారణాల వల్ల ఉత్పత్తి చేయబడిన వస్తువులకు సార్థక డిమాండ్ కొరత ఏర్పడుతుంది. ఈ క్రమంలో ఆర్థిక మాంద్యం ప్రవేశిస్తుంది.

(సి) మూడవ కారణం క్షీణించు లాభాల రేటు ఆర్థిక పుష్కల కాలంలో ఉద్యోగిత పెరుగుతుంది. సంపూర్ణ ఉద్యోగిత తాత్కాలికంగా ఏర్పడుతుంది. వేతనాలు పెంచబడతాయి. లాభాలు తగ్గుతాయి. తద్వారా లాభాల రేటు క్షీణిస్తుంది. నూతన పెట్టుబడి తగ్గుతుంది. ఆర్థిక మాంద్యం అవతరిస్తుంది.

మార్క్స్ దృష్టిలో ఆర్థిక సంక్షోభాలు మాంద్యం యొక్క సాంద్రతను లోటు పరుస్తాయి. మాంధ్య కాలం కూడా పొడగించబడుతుంది. పుష్కల కాలం తాత్కాలికమైనదిగా ఉంటుంది. ఆర్థిక మాంద్యం నిరుద్యోగితను పెంచుతుంది. లాభాల రేటు పడిపోతుంది. పెట్టుబడిదారు నిరాశా నిస్పృహలకు గురి కాబడతారు. పారిశ్రామిక (Industrial Reserve Army) పెరుగుతుంది. వర్గపోరాటం తప్ప కార్మికులకు ప్రత్యామ్నాయం లేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విధంగా ఆర్థిక సంక్షోభం (పుష్కలం మరియు మాంద్యం) చివరకు పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ పతనానికి దారి తీస్తుంది.

**విలువ సిద్ధాంతం:**

మార్క్స్ రూపొందించిన విలువ సిద్ధాంతం డేవిడ్ రికార్డో నుండి గ్రహించినదే. మార్క్స్ ప్రతిపాదించిన విలువ సిద్ధాంతానికీ, రికార్డో విలువ సిద్ధాంతానికి గల పోలికలను షుంపీటర్ అను మహాపండితుడు వివరించాడు.

మిగులు విలువ పెరిగితే లాభాలు పెరుగుతాయి. కాని వేతనాలు అదే అనుపాతంలో పెరిగితే లాభాలు పెరగవు. ఈ వివరణ రికార్డో పంథాలోనే మార్క్స్ కూడా చేశారు. ఈ వైరుధ్యం వల్లే వర్గ పోరాటం ఏర్పడుతుందని ఇద్దరూ పేర్కొన్నారు. వేతనాల మరియు లాభాల మధ్య విలోమానుపాత సంబంధం ఇందుకు మూలం.

**ఆర్థికాభివృద్ధి:**

పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో ఆర్థికాభివృద్ధిని ప్రేరేపించే శక్తులను సంప్రదాయాలు, మార్క్స్ విశ్లేషించారు. ఇందులో మూలధన పాత్రను గూర్చి అందరూ పేర్కొన్నారు. ఈ అంశాన్ని మార్క్స్ కూలంకుషంగా పరిశోధించారు. ఆయన రచించిన ఉద్గ్రంధం పేరే మూలధనం (1867). మూలధనాన్ని ఎలా పెంచుతారు? ఎవరు పెంచుతారు? దాని ప్రభావాలేమిటి? ఇది ఎంత కాలం కొనసాగుతుంది? ఆర్థికాభివృద్ధికి హద్దు లేదా? అన్న ప్రశ్నలను సంప్రదాయవాదులు మరియు మార్క్స్ ఎదుర్కొన్నారు. ఆడమ్ స్మిత్ ఆశావాది. రికార్డో, మాల్థస్ వలే మార్క్స్ నిరాశావాదే. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ పెరిగే కొద్దీ ఆర్థికాభివృద్ధి జరిగినప్పటికీ సార్థక డిమాండ్ కొరత ఏర్పడి అధిక సమృద్ధి పరిస్థితి ఏర్పడి అభివృద్ధిని ఆటంకపరుస్తుందని మాల్థస్ విశ్లేషించారు. రికార్డో కూడా ఆర్థికాభివృద్ధి స్తబ్ధత స్థితికి చేరే అభివృద్ధి ఆగిపోతుందని విశ్లేషించారు. కార్ల్‌మార్క్స్ ఆర్థికాభివృద్ధి అనేక సంక్షోభాలకు దారి తీస్తుందని వర్గపోరాటం పెరుగుతుందని చివరకు ఆర్థిక వ్యవస్థ పతనమై రూపాంతరం చెందుతుందని విశ్లేషించి, వివరించారు.

**యాంత్రీకరణ, సాంకేతిక విజ్ఞాన ప్రగతి:**

సంప్రదాయవాదులు యాంత్రీకరణకు, సాంకేతిక విజ్ఞాన ప్రగతికి సముచిత స్థానాన్ని కల్పించారు. ఆర్థికాభివృద్ధికి ఇవి దోహదకారులని వారు విశ్లేషించారు. ఆడమ్‌స్మిత్ శ్రమ విభజన మరియు ప్రత్యేకీకరణ సూత్రాలు మనకు తెలిసినదే. అదే విధంగా యాంత్రీకరణ ఆర్థికాభివృద్ధికి అవసరమని రికార్డో వివరించారు. కార్ల్‌మార్క్స్ విశ్లేషణలో మూలధన సంచయనానికి కీలక పాత్ర కలదు. మూలధన సంచయనం సాంకేతిక విజ్ఞాన ప్రగతిని జీర్ణించుకొంటుంది. తద్వారానే మూలధన సాంద్రత విస్తరిస్తుంది. అధికమౌతుంది. ఈ ప్రక్రియ ద్వారా అనేక సామాజిక మార్పులు సంభవిస్తాయి. వర్గవైష్యమాలకు దారి తీస్తాయి.

పైన పేర్కొన్న పోలికలు ఉన్నప్పటికీ మార్క్స్ సంప్రదాయ వాదం పై అనేక విమర్శలు చేశారు.

## 7.13. మార్క్స్ పై విమర్శ:

(ఎ) మార్క్స్ ప్రతిపాదించిన కదలిక శక్తుల సిద్ధాంతాలు సూచన ప్రాయమైనవి, ఖచ్చితమైనవి కావు. ఉదాహరణకు సాంకేతిక విజ్ఞాన ప్రగతి పారిశ్రామిక నిలవల సేనకు దారి తీయడం లేక క్షీణించు లాభాల రేటు ఏర్పడుట. సాంకేతిక ప్రగతి అధికంగా జరుగు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఇతర ఐరోపా దేశాలందు ఈ పరిణామాలు ఏర్పడలేదు.

(బి) మిగులు విలువ రేటు స్థిరంగా ఉంటుందని మార్క్స్ ప్రమేయం. అదే కాలంలో మూలధన ఆర్గానిక్ మిశ్రమం పెరుగుతుంది. ఈ మిశ్రమం పెరుగుట వల్ల శ్రామిక ఉత్పాదకత పెరుగుతుంది. పెరిగిన ఉత్పాదకత ద్వారా మిగులు విలువ రేటు పెరుగుతుంది. స్థిరంగా ఉండదు.

(సి) మార్క్స్ కదలిక శక్తుల విశ్లేషణ ఆధారంగా చేసిన ముగింపు (Conclusion) వాస్తవం కాలేదు. ఉదాహరణకు పారిశ్రామిక నిలవల సేన సాంకేతిక విజ్ఞాన ప్రగతి వల్ల పెరగలేదు. సాంకేతిక విజ్ఞానపరమైన నిరుద్యోగిత స్థాయి కూడా పాశ్చాత్య దేశాలందు పెరగలేదు. శ్రామికుల జీవన స్థాయి ఆ దేశాలందు గణనీయంగా పెరిగింది. పేదరికం తగ్గింది. జాతీయాదాయంలో శ్రామికుల వాటా తగ్గలేదు. పని గంటలు తగ్గాయి. పని వాతావరణం మెరుగుపడింది. వ్యాపార చక్రాల ఒరవడి తగ్గింది, పెరగలేదు. సంక్షోభాల తీవ్రత తగ్గింది. కనుక పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ సంప్రదాయవాదుల అవగాహన ప్రకారం స్థిరంగా పని చేయుచున్నది.

(డి) వర్గ పోరాటం ద్వారా పెట్టుబడి ఆర్థిక వ్యవస్థ కూల్చి వేయబడుతుందని మార్క్స్ విశ్లేషించారు. కానీ ఇలాంటి పరిణామము పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలందు వర్గపోరాటం ద్వారా విప్లవం సంభవించలేదు. ఎందువల్ల? దీనికి సమాధానాన్ని అమెరికా అర్థ శాస్త్రవేత్త గాల్‌బ్రెత్ ఇచ్చారు. దాన్ని ప్రతికూల శక్తి సిద్ధాంతమని పేర్కొంటారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక శక్తి తన ప్రతి శక్తిని సృష్టిస్తుంది. పెట్టుబడిదారి సమాజంలో ఆర్థిక శక్తి పెట్టుబడిదారుల హస్తాల్లో కేంద్రీకృతమౌతుంది. కార్మికులు ఆ శక్తి తిరుగుబాటు చేసి, పోరాటం సాగించి వ్యవస్థను కూలదోస్తారను వాదనను గాల్‌బ్రెత్ తిరస్కరించారు. అతని విశ్లేషణ ప్రకారం శక్తి ప్రతి శక్తిని సృష్టిస్తుంది. కనుక శ్రామికులు సంఘటితమై తమ నాయకుల ద్వారా పెట్టుబడిదారులతో సంప్రదింపులు, బేరసారాలు జరిపి తమ వేతన, వేతనేతర సమస్యను పరిష్కరించుకొని ఉత్పత్తి ప్రక్రియ కొనసాగిస్తారు. లాభాలలో వాటాలను కూడా బోనస్ మరియు ఇతర సదుపాయాల ద్వారా పొందుతారు. ఈ విధంగా ఒక వైపు ఏర్పడే శక్తి తన ప్రతిశక్తి సృష్టించి సామాజిక సుస్థిరతను, సమతౌల్యాన్ని కాపాడుతాయని గాల్‌బ్రెత్ విశ్లేషించారు.

(ఇ) మార్క్స్ విశ్లేషణ అల్పాభివృద్ధి చెందిన దేశాలకు వర్తిస్తుందా? మార్క్స్ విశ్లేషణ పారిశ్రామిక విప్లవం జరిగిన పాశ్చాత్య దేశాల అనుభవం ఆధారంగా చేయబడినది. అల్పాభివృద్ధి చెందిన దేశాలకు ఈ విశ్లేషణ వర్తించదు. కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం.

(1) మిగులు విలువ సిద్ధాంతాన్ని గమనిద్దాం. మార్క్స్ విశ్లేషణ ప్రకారం మిగులు విలువ పరిమాణం (అంటే లాభాలు) ఉత్పత్తి ప్రక్రియలో నియమింపబడిన శ్రామికుల సంఖ్య ఆధారపడి ఉంటుంది. అనగా చర మలధనం మిగులు పరిమాణాన్ని నిర్ణయిస్తుంది. మూలధన ఆర్గానిక్ మిశ్రణం తక్కువగా ఉన్న దేశాలందు హెచ్చు లాభాలు వాటిల్లాలి. కాని భారత్ బ్రిటీష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు వారికే అధిక లాభాలు వాటిల్లేవి. భారతదేశంకు తక్కువ లాభాలు వాటిల్లేవి. కనుక లాభ స్థాయి కార్మికుల ఉద్యోగితా స్థాయిని, మూలధన సమ్మేళనాన్ని బట్టి ఉండదు. ధరల స్థాయిని బట్టి ఉంటుంది. ధరలు స్వదేశీయ శక్తుల పై గాక సామ్రాజ్య పాలక శక్తుల పై నిర్ణయింపబడతాయి.

(2) అత్యల్ప వినియోగం: పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో అత్యల్ప వినియోగం. అధికోత్పత్తి ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ఉత్పత్తి ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ఉత్పత్తిని సాధించగల (Production Potential) శక్తి అధికంగా ఉంటుంది. కాని అల్పాభివృద్ధి చేందిన దేశాల యందు ఉత్పత్తిని సాధించగల శక్తి తక్కువగా ఉన్నందున ఉత్పాదన కూడా తక్కువగా ఉండి, పేదరికం అధికంగా ప్రబలి ఉండి అత్యల్ప వినియోగ పరిస్థితి ఏర్పడుతుంది.

(3) పారిశ్రామిక నిల్వల సేన సిద్ధాంతం: ఈ సిద్ధాంతం కూడా అల్పాభివృద్ధి చెందిన దేశాలకు వర్తించదు. ఈ భావన సాంకేతిక విజ్ఞానాన్ని ఉత్పత్తి రంగంలో ప్రవేశపెట్టడం ద్వారా శ్రామికుల ఉపాధిని కోల్పోయి ఏర్పడే నిరుద్యోగితకు వర్తిస్తుంది. కాని అల్పాభివృద్ధి చెందిన ఈ నిరుద్యోగ సమస్య జనాభా పెరుగుదల వలన ఏర్పడుచున్నది. గ్రామీణ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత అధికంగా నెలకొని ఉన్నది. కావున మార్క్స్ రూపొందించిన పారిశ్రామిక నిల్వల సేన భావనకు అల్పాభివృద్ధి దశలలో ఆర్థిక వ్యవస్థలందు గల ప్రచ్ఛన్న నిరుద్యోగితకు పొంతన లేదు.

(4) మార్క్స్ అర్థ శాస్త్రం ద్వారా సూక్ష్మ అర్థ శాస్త్ర పరిధిలోని సమస్యలకు పరిష్కారాలు లేవు. ఉదాహరణకు ఏకస్వామ్యపు ధర నిర్ణయం, ద్రవ్య, పరపతి విధానం, పన్నుల అంతిమ భారం, ఆర్థిక వ్యవస్థలో వనరుల కేటాయింపు సంప్రదాయ వాదం ద్వారా ఈ ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి.

## 7.14 మార్క్స్ ప్రభావం:

కార్ల్‌మార్క్స్ బహుముఖ ప్రజ్ఞాశీలి, తత్వశాస్త్రవేత్త, చరిత్రకారుడు, విప్లవకారుడు, సామ్యవాది. అతని రచనలు అనేకం శాస్త్రీయ సామ్యవాదానికి మూలము. అతడు జర్మన్ తత్వశాస్త్రాన్ని (ముఖ్యంగా హెగలే తత్వశాస్త్రాన్ని0 పెంచి సామ్యవాదాన్ని బ్రిటీష్ సంప్రదాయ అర్థ శాస్త్రాన్ని మిళితం చేసి, తన నిరంతర పఠనా పరిశోధనా ప్రక్రియను కొనసాగించారు. ఆ శతాబ్దపు మహోన్నత శాస్త్రవేత్తగా పేరు, ప్రఖ్యాతులు పొందారు. అతని ప్రభావాన్ని అంచనా వేయడం కష్టం. అతని సామ్యవాద సిద్ధాంతాలు అనేక విప్లవాలకు ఆధారభూతమైనాయి. అనేక సంస్కరణలను ప్రభావితం చేశాయి. ఈ నాటికీ చేస్తున్నాయి. కమ్యూనిస్టు రాజ్యాలు వెలిశాయి. కొన్ని తిరిగి పెట్టుబడిదారి వ్యవస్థ వైపు పయనిస్తున్నాయి. ఈ మార్పులన్నింటిలోను మార్క్స్ ప్రభావం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కనిపిస్తుంది.

మార్క్స్ రష్యాలో విప్లవం సంభవిస్తుందని ఊహించలేదు. అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశాలందు విపల్వం రావచ్చని అతడు ఊహించాడు. ఇంగ్లండు మరియు జర్మనీ కూడా విప్లవానికి అనుకూల దేశాలని అతడు భావించాడు. అంతేగాదు విప్లవం తర్వాత రాజ్యం కూలిపోతుందని అతడు పేర్కొన్నారు. శ్రామికుల నియంతృత్వ పాలన వస్తుందని ఊహించారు. రష్యాలో విప్లవం తర్వాత అలా జరగలేదు. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ తన స్మశాన గోతిని తానే తవ్వుకుంటుందను మార్క్స్ ఊహ వాస్తవం కాలేదు. సామ్యవాద దేశాలు కూడా పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ వైపు మరులుతున్నాయి.

## 7.15 సారాంశము:

కార్ల్‌మార్క్స్ తన విలువ సిద్ధాంతంలో ప్రధానంగా రెండు రకాలైన విలువలను విసదీకరించడం జరిగింది.

1. వస్తు ప్రయోజన విలువ
2. వస్తు వినిమయ విలువ.

మూలధన సంచయనము, ఆర్థిక సంక్షోభాలు మున్నగున్నవి అతని సిద్ధాంతాలలో ముఖ్యమైన గ్రంథాలు.

## 7.16 ముఖ్య పదాలు:

1. అధికారులు
2. యాంత్రీకరణ
3. వర్గ సామరస్యత
4. సంక్షోభం
5. మిగులు విలువ

## 7.17 స్వయం సమీక్షా ప్రశ్నలు:

1. సామ్యవాదానికి సిస్‌మోండి చేసిన సేవలను వివరింపుము.
2. కార్ల్‌మార్క్స్ మిగులు విలువ సిద్ధాంతాన్ని వివరించి, దాని ప్రాముఖ్యతను పేర్కొనుము.

**ఈ క్రింది వానికి క్లుప్తంగా వివరింపుము.**

1. మూలధన సంచయన ప్రభావాలు
2. ఆర్థిక సంక్షోభానికి గల కారణాలు
3. ఉత్పత్తి విధానంలోని అంశాలు
4. మార్క్స్ సిద్ధాంతాల పై వెలసిన విమర్శ
5. మార్క్స్ విలువ సిద్ధాంతం

## 7.18 చదువవలసిన పుస్తకాలు:


1. J.F. Bell, A History of Economic Thought, Ronald, 1967 Chapter 15.
2. R.R. Paul, History of Economic Thought, Kalyani 2002, chapter 10.
3. Roll, E.A. History of Economic Thought Chapter 6
4. Robinson, J An Essay on Maxican Economics, 1942.
5. Schumpeter J.A. The Great Economists 1951 Chapter 1
6. Blaugh M. Economic Theory is Retrospect, 1968, Chapter 7.

పాఠం - 8

# ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు - ఉపాంత వాదులు చేసిన కృషి

## పాఠ్య నిర్మాణక్రమం:

8.1. ఉపోద్ఘాతం

8.2. ఉపాంతవాద ముఖ్యాంశాలు - సాంప్రదాయవాదముతో గల సంబంధాలు

8.3. తొలి తరం ఉపాంతవాదుల భావనలు

8.4. ఉపాంత త్రయపు ఆలోచనా సరళి

8.5. ఉపాంత త్రయం ప్రముఖ సిద్ధాంతాలు

8.6. తరువాత తరం ఉపాంత వాదులు

8.7. ఫిషర్ ద్రవ్యరాశి సిద్ధాంతం

8.8. మూలధనం మరియు వడ్డీ సిద్ధాంతం

8.9. ద్రవ్యరాశి సిద్ధాంతం

8.10. సారాంశము

8.11. స్వయం సమీక్షా ప్రశ్నలు

8.12. చదువవలసిన పుస్తకాలు

## ఉద్దేశ్యము:

ఈ పాఠ్యాంశము చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

ఎ) ఉపాంతవాద ముఖ్యాంశాలు

బి) తొలితరం ఉపాంతవాదులు

సి) మలి తరం ఉపాంతవాదులు

## 8.1. ఉపోద్ఘాతము:

19వ శతాబ్దం ద్వితీయార్ధానికి సాంప్రదాయ సిద్ధాంతాలన్నీ చారిత్రకవాదులు సామ్యవాదుల విమర్శల ప్రభావం వల్ల వాని ప్రాభవాన్ని కోల్పోయాయి. అదే కాలంలో కొంతమంది ఐరోపా ఆర్థికవేత్తలు ఆత్మాశ్రయ, మానసిక అంశాలను చొప్పించటం ద్వారా సాంప్రదాయ వాదానికి పూర్వ వైభవాన్ని కల్పించడానికి కృషి చేశారు. మానవుని కోరికలు, సంతృప్తి

ప్రయోజనము, త్యాగము మున్నగు ఆత్మాశ్రయ అంశాలను తీసుకుని సంప్రదాయవాదుల ఉత్పత్తి, పంపిణీలకు ఎక్కువ
( ఎ ా ద , ా న ్య వి ు వ ్వ ∩ ా
ఉపాంతవాదులు వినియోగానికి, విలువకు అతి ప్రాధాన్యమిచ్చారు. ఆత్మాశ్రయ అంశాలను ఆధారం చేసుకొని రూపొందిన ఉపాంతవాదము రెండు విభిన్న మార్గాలలో పయనించింది. కౌర్నట్, గాసన్, జేవాక్స్, వాల్రాస్ మొదలగు వారు గణిత శాస్త్ర సూత్రాలలో ఉపాంత సిద్ధాంతాలను రూపొందించి, గణిత శాస్త్ర వాదులుగా పిలువబడ్డారు. మరో ప్రక్క మెండర్, వైజరో, బామ్ బవర్క్ మొదలగు శాస్త్రవేత్తలు పూర్తి మానసిక అంశాల ఆధారంగా ఉపాంత సిద్ధా×ఘంతాలు రూపొందించి, మానసిక వాదులుగా గుర్తింపు పొందారు. 19వ శతాబ్దం ద్వితీయార్థంలో వెబర్ వంటి మానసిక వేత్తలు సంతృప్తినీ, ప్రయోజనాన్ని నిర్దిష్టంగా కొలవగలమని ఉపాంతవాదులు కార్డినల్ ప్రయోజన విశ్లేషణను వృధా చేసి, వారి ఉపాంత భావనను అన్ని ఆర్థిక కార్యకలాపాలకు అనగా వినియోగ, విలువ అంశాలే కాక ఉత్పత్తి మరియు పంపిణీ సిద్ధాంతాలకు కూడా విస్తరింపజేసి మార్షల్ మున్నగువారు నవ్య సంప్రదాయ వాదాన్ని, ఆధునిక అర్థ శాస్త్రాన్ని రూపొందించుటకు బాటలు వేశారని చెప్పవచ్చును. 1930 దశకంలో ఆర్థికమాంద్య పరిస్థితులలో కీన్స్ మహాశయుడు ఖండించే వరకూ ఉపాంతవాదము ఆర్థికశాస్త్రంలో ప్రముఖంగా వెలుగొందినది.

## 8.2. ఉపాంతవాద ముఖ్య లక్షణాలు:

ఈ దిగువ పేర్కొన్న ముఖ్యాంశాలను ఉపాంతవాదుల ప్రాథమిక భావనలుగా వివరించవచ్చును.

1. ఉపాంతవాదులు ప్రధానముగా 'ఉపాంత' భావనను కేంద్ర బిందువుగా తీసుకుని వారి సిద్ధాంతాలను ఆ భావన చుట్టూ ఉపాంతవాదులు ప్రధానముగా ఉపాంత భావనను కేంద్రబిందుగా తీసుకుని వారి సిద్ధాంతాలను ఆ భావన చుట్టూ అల్లుకొనినారు. ముఖ్యంగా వినియోగము, వినిమయములకు చెందిన నిర్ధాయక అంశాలలో ఈ ఉపాంత భావనను ప్రవేస పెట్టారు.

2. ఉపాంతవాదుల సిద్ధాంతాలన్నీ సూక్ష్మ అర్థశాస్త్ర స్వభావాన్నే కలిగి ఉన్నాయి. అనగా ఒక వ్యక్తినో, సంస్థనో ఆధారంగా చేసుకొని వీరి సిద్ధాంతాలు రూపకల్పన చెయ్యబడ్డాయి.

3. వివిధ సిద్ధాంతాలను రూపొందించుటకై ఉపాంతవాదులు సంప్రదాయ అర్థశాస్త్రవేత్తలు అనుసరించిన నిగమన పద్ధతినే అనుసరించారు.

4. అదే విధంగా సాంప్రదాయవాదులు అనుసరించిన పరిపూర్ణ పోటీ మార్కెట్ శుద్ధ ఏకస్వామ్య మార్కెట్ పరిస్థితులు ప్రమేయాలను ఉపాంతవాదులు స్వీకరించి వాని ఆధారంగా సిద్ధాంతాలను రూపొందించిరి.

5. కాని ఉపాంతవాదుల ధర నిర్ణయ సిద్ధాంతాలలో డిమాండ్ ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఈ విషయంలో వీరు సాంప్రదాయ వాదులను విభేదించారు. సంప్రదాయవాదులు ఉత్పత్తి వ్యయాలు ధర నిర్ణయంలో ప్రధాన అంశం కాగా ఉపాంతవాదులు ఆర్థిక ప్రవర్తనకు సంబంధించిన మానసిక అంశాలకు ముఖ్యంగా డిమాండు ఉపాంత ప్రయోజనాల పై ఆధారపడి నిర్ణయింపబడుతుందని వీరు భావించారు. అదే విధంగా ఉత్పత్తి వ్యయాలను లెక్కించేటప్పుడు ఉత్పత్తిదారుడు చేసేటటువంటి అనేక త్యాగాలను ఉత్పత్తి నిర్వహణలో అతను ఎదుర్కొనే అనేక క్లిష్ట, నష్ట భయ పరిస్థితులు మున్నగు అంశాలను పరిగణనలోకి తీసుకొన్నారు.

6. ఉపాంతవాదులు ఆర్థిక వ్యవస్థలోని వివిధ విరుద్ధ శక్తులు కాల పరిణామ క్రమంలో వ్యవస్థను సమతౌల్య స్థితిలోనికి తీసుకొని వెళతాయని విశ్వసించారు. స్వల్పకాలంలో ఆర్థిక వ్యవస్థలో తరచూ మార్పులు, ఆటుపోట్లు, ఒడిదుడుకులు

ఎదురైనప్పటికీ ఆ పరిస్థితులన్నీ దీర్ఘ కాలంలో సమతౌల్య స్థితికి దారి తీస్తాయని ఉపాంతవాదులు భావించారు.

7. ఉపాంతవాద సిద్ధాంతాలు రికార్డో భాటక సిద్ధాంత ప్రాభవాన్ని తగ్గించడానికి వారు భూమిని మానవ నిర్మిత మూలధనంలో ఒక భాగంగా భావించారు.

8. ఉపాంతవాదులు మానవులందరూ హేతువాద ప్రవర్తన కలిగి ఉంటారని, వివిధ వస్తు సేవలు కొనుగోలు చేసేటప్పుడు వారు పొందే ప్రయోజనాన్ని, ధరను చెల్లించేటప్పుడు వారు చేసే త్యాగాలను సమతుల్యం చేసుకోగలుగుతారని వివిధ వస్తువుల నుండి వారు పొందే ఉపాంత ప్రయోజనాలను వారు సమానం చేసుకొనగలుగుతారని వారు భావించారు.

9. సాంప్రదాయ వాదానికి మూల సిద్ధాంతంగా పరిగణింపబడే ఆర్థిక స్వేచ్ఛా భావనను ప్రాతిపదికగా తీసుకుని ఉపాంతవాదులు వారి వివిధ సిద్ధాంతాలను రూపొందించటంలో ఉపాంతవాదము స్మిత్ ఆర్థిక సిద్ధాంతాలు వెలుగులోనికి వచ్చిన 100 సంవత్సరముల తరువాత సంప్రదాయ అర్థశాస్త్ర పరిధిలోనికి చొచ్చుకొని వచ్చినట్లు అయినది.

ఈ ముఖ్యాంశాలను పరిశీలించిన మీదట తెలియినదేమనగా అనేక ప్రాథమిక భావనల విషయంలో ఉపాంతవాదులు, సంప్రదాయవాదులను అనుసరించారు. సంప్రదాయవాదుల మధ్య ప్రమేయాలన్నీ ఉపాంతవాదుల ప్రామాణికంగా తీసుకొనుట జరిగినది. ఆత్మాశ్రయ, మానసిక అంశాలను వినియోగ, వినిమయ కార్యకలాపాలలో చొప్పించటం ద్వారా ఉపాంతవాదులు సంప్రదాయ సిద్ధాంతాల బాణీలో విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చి, సంప్రదాయ వాదం నవ్య సంప్రదాయ వాదానికి రూపాంతరం చెందుటకు ఎంతో ఉపకరించారు. అందువల్లనే సంప్రదాయానికి ఆధునిక అర్థశాస్త్ర సిద్ధాంతాలకు మధ్య గల హద్దు రేఖగా ఉపాంత వాదాన్ని పరిగణిస్తున్నారు. సంప్రదాయ సిద్ధాంతాల పునః నిర్మాణానికి, పునః వైభవానికి ఆధునిక అరశాస్త్ర సిద్ధాంతాల ఆవిర్భావానికి ఉపాంతవాదులు అవిరళ కృషి సలిపారు.

## 8.3. తొలి తరం ఉపాంతవాదుల భావనలు:

ఉపాంత భావనలను కార్నట్ మరియు గాసన్‌లచే ప్రతిపాదించబడినది. కార్నట్ (1801 - 1877) ఒక ఫ్రెంచి తత్వవేత్త "Application of Mathematical Principles to Theories of Wealth" అనే గ్రంథంలో తొలిసారిగా కార్నట్ గణితశాస్త్ర సూత్రాల ఆధారంగా ఆర్థిక సిద్ధాంతాలను ఏ విధంగా వివరించవచ్చునో తెలియపరిచారు. కాని ఆయన ప్రయత్నం 50 సంవత్సరాల తరువాత కాని వెలుగులోకి రాలేకపోయింది. ఈయన ప్రయత్నాన్ని జేవాన్స్, వాల్రాస్‌లు అనుసరించి ఖ్యాతిని పొందారు. ధర నిర్ణయాన్ని డిమాండ్, సప్లయి రేఖా పటం ద్వారా కార్నట్ చిత్రించి తొలిసారిగా చూపెను.

హెర్మన్ హిరిన్రిచ్ గాసన్ (1810 - 1858) జర్మనీ ఆర్థికవేత్త. ఈయన తను జీవించి ఉన్న కాలములో గుర్తింపు పొందలేకపోయిన దురదృష్టవంతుడు. 1854వ సంవత్సరములో "Development of the laws of exchange among men" అనే గ్రంథాన్ని రచించి కొన్ని ప్రాథమిక సూత్రాలను అందు ప్రతిపాదించారు. ఆ గ్రంథం పై ఆయన పెట్టుకున్న ఆశలు వమ్ముకావటంతో గాసన్ ఆ గ్రంథ ప్రతులన్నీ సేకరించి దగ్ధము చేసెను. అనుకోకుండా ఆ గ్రంథ ప్రతి ఒకటి బ్రిటీషు సెంట్రల్ లైబ్రరీలో మాంచెస్టర్ ఆచార్యుడు ఆడమ్సన్‌కు లభించగా ఆయన ఆ గ్రంథాన్ని 1879లో జేవాన్స్‌కు అందజేసెను. జేవాన్స్ ఆ గ్రంథ వైశిష్ట్యతను గుర్తించి, దానిని పునర్ముద్రించి గాసన్ ఖ్యాతిని పయిరునరుజ్జీవింపజేసెను.

గాసన్ తన గ్రంథంలో ప్రథమంగా మానవుని హేతువాద ప్రవర్తనను కేంద్ర బిందువుగా చేసుకొని మూడు ప్రాథమిక సూత్రాలను రూపొందించెను. అందు మొదటిది క్రమాక్షీణోపాంత ప్రయోజన సూత్రము, రెండవది సమోపాంత ప్రయోజన సూత్రము (ఈ రెండు సూత్రాలు ఇదే పాఠంలో తరువాత వివరించబడతాయి). మానవ కోరికల స్థిరీకరణ సూత్రము

విలాసవాదిగా తెలుపబడినది. ఇందు గాసన్ మానవ ఆర్థిక కార్యకలాపాల వలన ఏ వస్తువుల ఆవశ్యకతో పోల్చినప్పుడు కొరత ఉంటుందో దీర్ఘకాలంలో ఆ వస్తువుల కొరకు డిమాండు పూర్తిగా సంతృప్తి చెందబడుతుందని తెలిపెను. ఈ మూడు సూత్రాలు ఉపాంతత్రయ ఆర్థికవేత్తలకు ఎంతో స్ఫూర్తినిచ్చినది. కార్నట్ వలనే గాసన్ కూడా గణిత శాస్త్ర సూత్రాల ఆధారంతో ఆర్థిక సిద్ధాంతాలను రూపొందించారు. ఈ ప్రక్రియ తరువాత తరం వారికి ఎంతో ఉపయోగపడి వారి ప్రాచుర్యం పొందినది.

## 8.4. ఉపాంత-త్రయం ఆర్థికవేత్తల ఆలోచనా సరళి:

ఉపాంతవాదులలో ప్రముఖులు ముగ్గురు కలరు. వారు :

1. ఇంగ్లాండుకు చెందిన విలియమ్స్ స్టాన్లీ జేవాన్స్
2. ఆస్ట్రియాకు చెందిన కారల్‌మెంజర్
3. స్విట్జర్లాండుకు చెందిన లియాన్ వాల్రాస్

వీరిని ఉపాత త్రముగా పరిగణించుదు.

1. **విలియన్ స్టాన్లీ జేవాన్స్ (1835-1882):** ఈయన ఆంగ్లన్ తత్వవేత్త, గణాంక శాస్త్రము, ఆర్థిక శాస్త్రములను బాగా తెలుసుకొనెను. ఈయన ఆత్మాశ్రయ అర్థశాస్త్ర రూపకల్పనలో మూలస్థంభము వంటివాడు. ప్రయోజన విశ్లేషణను గణిత శాస్త్ర విధానమున వివరించెను. కార్కెట్, గాసన్‌ల ప్రక్రియ గూర్చి తెలియకుండగనే ఈయన గణితశాస్త్ర వాదమును రూపొందించెను. తొలుత మాంచెస్టర్, తదుపరి లండన్ స్కూల్‌లో పొలిటికల్ ఎకానమీ ఆచార్యునిగా పని చేసెను. 1872లో Theory of Political Economy అనే ప్రముఖ గ్రంథాన్ని రచించి ప్రసిద్ధి చెందెను. 1882లో అతని ఆకస్మిక మరణము వలన అతను ఉజ్జ్వల భవిష్యత్తును కోల్పోయెను.

జేవాన్స్ సంప్రదాయ ఉత్పత్తి వ్యయాల విలువ సిద్ధాంతాన్ని పూర్తిగా ఖండించెను. సంప్రదాయ విలువ సిద్ధాంతం ప్రకారం ఉత్పత్తి వ్యయాలు సరఫరాను ఆ వస్తు అంతిమ ప్రయోజనాన్ని అది విలువను నిర్ణయిస్తాయి. జేవాన్స్ ప్రకారం శ్రమ విలువ ఉత్పత్తి విలువచే నిర్ణయింపబడుతుందని జేవాన్స్ భావించారు. రెండు వస్తువుల మధ్య వినిమయ నిష్పత్తి ఆ రెండు వస్తువుల అంతిమ ప్రయోజనకాల విలోమ నిష్పత్తి పై ఆధారపడి ఉంటుందని, ఒక వ్యక్తి వివిధ విస్తువుల నుండి పొందే ప్రయోజనాన్ని అది కొనటానికి చేసే త్యాగాన్ని తులనాత్మకంగా ఉపాంత స్థాయిలో నిర్ధారించుకోగలుగుతాడని జేవాన్స్ అభిప్రాయము. అనగా క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని ఆధారంగా చేసుకుని అతను ఆదాయ పునఃపంపిణీ చేసుకుంటాడని జేవాన్స్ వాదన, తన ఉపాంత ప్రయోజన సిద్ధాంతాన్ని ప్రచురించినప్పుడు జేవాన్స్‌కు కేవలం 24 సంవత్సరముల వయస్సు కలిగి ఉండి లండన్ విశ్వ విద్యాలయంలో గ్రాడ్యుయేట్‌గా ఉన్నారు. అనగా 1850 నాటికే జేవాన్స్‌కు ఉపాంత ప్రయోజన భావన కలదు. కానీ సంప్రదాయవాద సిద్ధాంతాల ప్రాబల్యం వలన ఉపాంత ప్రయోజన భావన. అంతా నిర్దిష్టంగా రూపు కట్టుకోలేకపోయింది. సంప్రదాయ వాద ప్రభంజనం వలన జేవాన్స్ ఎక్కువ మంది అనుచరులను ఆకర్షించలేకపోయారు.

జేవాన్స్ ఉత్పత్తి పంపిణీ సిద్ధాంతాలు సాంప్రదాయ బాణీలోనే సాగాయి. ఉపాంత ఉత్పాదకత సూత్రం ఆధారంగా ఉత్పత్తి, పంపిణీ సిద్ధాంతాలను జేవాన్స్ రూపొందించలేకపోయారు. వ్యాపార చక్రాల సమస్య జేవాన్స్‌ను ఎంతో ఆకర్షించింది. కాల పరిణామ క్రమంలో వాతావరణాంశాలలో వచ్చే చక్రీయ మార్పులు ఉత్పత్తిని, ధరను ప్రభావితం చేయుట వలన వ్యాపార చక్రాలు ఏర్పడతాయనే సన్‌స్పాట్ వ్యాపార చక్రాల సిద్ధాంతాన్ని రూపొందించారు.

వివిధ రకాలైన ప్రజోపయోగ, ప్రజా సంక్షేమ విధానాలను జేవాన్స్ సూచించారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ చట్టాలు రావాలని కార్మిక సంఘాలు సంఘటితంగా పోరాడాలని, పారిశ్రామిక స్వేచ్ఛ ఉండాలని జేవాన్స్ భావించారు.

2. **కారల్ మెంజర్ (1840 - 1921):** ఉపాంత త్రయ వ్యక్తిత్వాలను పరిశీలించిన మీదట తెలియున్నదేమనగా ఆస్ట్రియాకు చెందిన కారల్‌మెంజర్ జేవాన్స్ కన్నా తన సిద్ధాంతాలను ప్రగాఢంగా విశ్వసించి రూపొందించారు. జేవాన్స్‌తో పోల్చినప్పుడు మెంజర్ తన సిద్ధాంతంతో ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందగలిగారు. అంతేకాక ఆయన అనుచరులందరూ ఆస్ట్రియన్ స్కూలుగా ఏర్పడి మెంజర్ సిద్ధాంతాలను మరింత వృద్ధిపరిచారు. అందువలన ఆస్ట్రియన్ స్కూలుకు ఆద్యులుగా మెంజర్‌ను పిలుస్తారు. మెంజర్ జీవిత ప్రథమాంకాన్ని ప్రభుత్వ ఉద్యోగిగా ప్రారంభించి, తరువాత వియన్నా విశ్వ విద్యాలయంలో అర్థశాస్త్ర ఆచార్యునిగా చేరారు. ఈయన కృషి వలన వియన్నా ప్రపంచ ప్రసిద్ధి చెందినది. మెంజర్ చారిత్రకవాదుల సిద్ధాంతాలను పూర్తిగా విభేధించారు. 1871లో ఆయన Foundations of Economic Theory అనే గ్రంథాన్ని రచించారు. సంప్రదాయ సిద్ధాంతాలకు పూర్వ వైభవాన్ని తీసుకురావటానికి ఈ గ్రంథంలో విశేషకృషి చేశారు. కానీ తన Principles of Economics అనే గ్రంథాన్ని అసంపూర్ణంగా మిగిల్చారు.

**ఎ) ఉపాంత ప్రయోజనము:** వినియోగ ప్రయోజనములను గురించి మెంజర్ వివరించెను. ఉపాంత ప్రయోజన భావనలో సప్లయి వైపు నుండి డిమాండ్ విశ్లేషణ వైపునకు వ్యయాల నుండి ప్రయోజనం వైపున గల దృష్టిని మళ్ళించి విలువ సిద్ధాంతమును వివరించారు. నిర్ణయాలు తీసుకొనుట అనే అంశం పై ఉపాంతవాదము ఆధారపడి ఉన్నది. నిర్ణయం తీసుకొనుట అనగా ఒక చర్యను చేపట్టుట, ఈ చర్య ఎప్పుడు తీసుకొందామంటే దాని మీద ఉపయోగించే శక్తుల కంటే దాని నుండి లభించే ప్రయోజనం అధికంగా ఉన్నప్పుడు పొరలుగా ఉన్న వనరులను అభిలషణీయంగా కేటాయించుటకు అవసరమైన నిబంధనలను అందించుటలో ఉపాంత విశ్లేషణ తోడ్పడుతుందని మెంజర్ భావించెను.

ఉపాంత ప్రయోజనము అనగా స్టాకు పెరిగే కొలదీ వచ్చే అదనపు ప్రయోజనము. ఒక అదనపు యూనిట్ వినియోగించినందున వచ్చే అదనపు ప్రయోజనాన్ని ఉపాంత ప్రయోజనంగా మఎంజర్ వివరించెను. అనగా ఒక వ్యక్తి వద్ద నున్న ఒక వస్తువు స్టాక్‌లో చివరి యూనిట్ ప్రయోజనంను ఉపాంత ప్రయోజనం భావించినచో ఆ వస్తు ధర దాని ఉపాంత ప్రయోజనంచే నిర్ణయింపబడుతుందని మెంజర్ భావన.

**బి. క్షీణోపాంత ప్రయోజన సూత్రము:** గాసన్ ప్రథమ సూత్రమైన క్షీణోపాంత ప్రయోజనాన్ని మెంజర్ మరింత రూపుదిద్దారు. ప్రతి కోరికకూ ఒక పరిమితి ఉందనే భావం మీద ఈ సూత్రం ఆధారపడి ఉంది. ఏ వస్తువైనా మనకు అధిక పరిమాణంలో లభిస్తే ఆ వస్తువు కావలెననే కోరిక పూర్తిగా తృప్తి చెందుతుంది. వినియోగంలో ఒక వస్తువు పరిమాణం ఎక్కువయ్యే కొద్దీ ప్రతి అదనపు యూనిట్ నుంచి వచ్చే ప్రయోజనం తగ్గిపోతుంది. వస్తువు పరిమాణానికి, ప్రయోజనానికి ఉన్న సంబంధాన్ని ఈ సూత్రం తెలియజేస్తుంది. ఒక వస్తువు పరిమాణం పెరిగే కొద్దీ మొత్తం ప్రయోజనం పెరుగుతుంది. కాని మొత్తం ప్రయోజనం పెరుగుదల రేటు తగ్గుతుంది. అంటే వస్తువు పరిమాణం పెరిగిన కొద్దీ దాని ఉపాంత ప్రయోజనం తగ్గుతుంది. అదనంగా లభించే ప్రతి యూనిట్ ఒక దానికన్నా ఒకటి తక్కువ ప్రయోజనాన్ని ఇస్తుంది. దీనినే క్షీణోపాంత ప్రయోజన సూత్రమని అంటారు.

**సి. ఉత్పత్తి కారకాల ధరల సిద్ధాంతము:** మెంజర్ ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతం ద్వారా వివిధ ఉత్పత్తి కారకాల ధరల నిర్ణయం ఏ విధంగా చేయవచ్చునో సూత్రపాయంగా తెలియపరిచాడు. తరువాత మెంజర్ అనుచరుడు విక్షెడ్ వంటివారు ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతాన్ని మరింత వృద్ధి చేశారు. అదే విధంగా ఏకస్వామ్య మార్కెట్ వ్యవస్థ పై ప్రత్యేక అభిప్రాయాలను తెలియపరిచారు. ఏకస్వామ్య మార్కెట్‌లో వినియోగదారునికి ఏకపక్ష దర వలన

కలిగే అసౌకర్యాన్ని గుర్తించి వివరించారు. ఏకస్వామ్య మార్కెట్ వినియోగదారునికి ఏ కోణంలోనూ మేలు చెయ్యలేదని మెంజర్ భావించారు.

3. **లియాన్ వాల్రాస్ (1834 - 1910):** వాల్రాస్ ఫ్రాన్స్ అర్థ శాస్త్రవేత్త. ఆయన జీవితాన్ని ఇంజనీరుగా ప్రారంభించి తరువాత ఆర్థికవేత్తగా మారారు. స్విట్జర్లాండులోని లాసెన్స్‌లో ఆచారత్వాన్నీ పొందారు. 1874లో ఆయన Elements of Pure Political Economy అనే గ్రంథాన్ని రచించారు. ఆ గ్రంథంలో అర్థశాస్త్ర సిద్ధాంతాలన్నింటికీ గణితశాస్త్ర పద్ధతులలో వివరణనిచ్చారు. గణితశాస్త్ర స్కూలును వాల్రాస్ వృద్ధి చేశారు. అంతేకాక అతని తండ్రిఆగస్ట్ వాల్రాస్ ప్రారంభించిన అనేక సాంఘీక సంస్కరణ కార్యకలాపాలలో వాల్రాస్ పాల్గొనెను.

**సాధారణ సమతౌల్య విశ్లేషణ:** వాల్రాస్ ప్రవచించిన సాధారణ సమతౌల్య విశ్లేషణ రూపొందించబడింది. ఈ అంశాన్ని ప్రథమంగా కార్నెట్ ప్రతిపాదించారు. కార్నెట్ ఈ విషయంలో మొత్తం ఆర్థిక వ్యవస్థను ఒక యూనిట్‌గా తీసుకోవాలని భావించారు. కాని వాల్రాస్ గణాంక ఫలాలలో సాధారణ సమతౌల్య నమూనాను రూపొందించారు.

ఉత్పత్తి కారకాల సప్లయి ఫలము, ఉత్పత్తి కారకాలకు గల డిమాండు ఫలము నికర ఆదాయాల సరఫరా ఫలము, ఉత్పత్తి కారకాల సేవల డిమాండు మరియు సప్లయిల సమానతా ఫలము, వినియోగ వస్తువుల ఉత్పత్తి వ్యయాలు మరియు ధరల సమానతా ఫలము, క్రొత్త మూలధన వస్తువుల ఉత్పత్తి వ్యయాలు మరియు ధరల సమానతా ఫలము, క్రొత్త మూలధన వస్తువులు మరియు నికర పొదుపుల సమిష్టి ధరల సమానత ఫలము మరియు క్రొత్త మూలధన వస్తువుల పై వచ్చు నికర ప్రతి ఫలరేట్ల సమానత ఫలాలను ప్రాతిపదికగా తీసుకుని వాల్రాస్ సాధారణ సమతౌల్య నమూనాను రూపొందించారు.

ఈ పై చెప్పిన గణాంక ఫలాల సహాయంతో వాల్రాస్ ఒక వస్తు మార్కెట్‌లో వస్తువుల వినిమయంలో కలిగే సమతౌల్యాన్ని ఏక కాలంలో అన్ని వస్తు మార్కెట్‌లలోనూ మరియు ఉత్పత్తి కారకాల మార్కెట్‌లలోను సమతౌల్య పరిస్థితులు ఎలా వస్తాయో వివరించారు. ఈ సమతౌల్యం ఆర్థిక వ్యవస్థ మొత్తం నేపథ్యంలో వివిధ ఫలాల స్వతంత్ర చలాంకాల గణాంక విలువల నిర్ణయాన్ని మరియు నిబంధనలకు సంబంధించిన కరణల ద్వారా వివరించబడ్డాయి. కావున వాల్రాస్ సాధారణ సమతౌల్య సిద్ధాంతాన్నీ జాతీయ స్థాయి ధరల నిర్ణయ సిద్ధాంతమును వర్ణిస్తారు.

**ఉత్పత్తి కారకాల ధరలు:** భాటకము కేవలము ఒక యాజమాన్యపు ధరగా వాల్రాస్ తెలిపెను. భూమి పై భూస్వామికున్న హక్కుల వలననే అతడు భాటకాన్ని డిమాండ్ చేయగలుగుతున్నాడని ఆయన అభిప్రాయము. అదే విధముగా మూలధన వస్తువుల యాజమాన్యమునకు ఆ మూలధన వస్తువుల సేవలను వినియోగించుకొనుటకు గాను చెల్లించే ధరగా వడ్డీ రేటును వాల్రాస్ అభివర్ణించెను. ఈ వడ్డీ రేటుల నికర పొదుపు మొత్తాల పైనను, నికర మూలధన సంచయనంపైన ఆధారపడి ఉంటాయని వివిధ వినియోగ వస్తువుల ఉత్పత్తికై వినియోగించబడే మూలధన వస్తువులు ఏ విధంగా పంపిణీ కాబడతాయో కూడా వాల్రాస్ వివరించడం జరిగిందని 1896 సంవత్సరంలో వాల్రాస్ ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతాన్ని వివరించెను.

**వ్యాపార చక్రాల సిద్ధాంతం:** వాల్రాస్ వ్యాపార చక్రాల సిద్ధాంతం స్వల్పకాలంలో పెట్టుబడి రేట్లలో వచ్చే ఒడిదుడుకులు ద్రవ్యపరమైన ఆటుపోట్ల వల్ల వ్యాపార చక్రాలు ఏర్పడతాయని భావించారు. ఆ దీర్ఘకాల ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఇవన్నీ సర్దుబాటు కాబడతాయని వాల్రాస్ అభిప్రాయము.

గణిత సంఖ్యాశాస్త్ర ప్రక్రియల ఆధారంగా రూపొందించబడిన వాల్రాస్ సాధారణ సమతౌల్యా సిద్ధాంతం ప్రపంచ ప్రఖ్యాతిని గాంచింది. షుంపీటర్ ఈ సాధారణ సమతౌల్య సిద్ధాంతాన్ని ఒక ప్రసిద్ధ సిద్ధాంతముగా అభివర్ణించారు.

వా(్రలాస్ తన వారసునిగా పారిటో అనే ఒక యువ ఇటాలియన్ ఆర్థికవేత్తను ఆహ్వానించారు. పారిటో నిశ్చల పరిస్థితులను అభివర్ణిస్తూ ఆ పరిస్థితులలో ఉండవలసిన అభిలషణీయ అంశాలను వివరించడం జరిగింది.

## 8.5. ఉపాంత త్రయం రూపొందించిన ప్రముఖ సిద్ధాంతాలు:

ఉపాంత త్రయం రూపొందించిన సిద్ధాంతాలలో అత్యంత ప్రధానమైనదిగా విలువ సిద్ధాంతమును పేర్కొనవచ్చును. జేవాన్, మెంజర్, వాల్రాస్‌లు వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు వినిమయ విలువ సిద్ధాంతాన్ని క్షీణ ప్రయోజన సూత్రం ఆధారంగా రూపొందించారు. 1971లో జేవాన్స్, మెంజర్ ఒకరికి తెలియకుండా ఒకరు 1974లో వాల్రాసేలు విలువ సిద్ధాంతాన్ని ప్రవచించారు.

1. **వినియోగ ప్రవృత్తి భావనలు:** వస్తు సేవలను వినియోగించటం ద్వారా వినియోగదారులు తమ కోరికలను తీర్చుకుంటారు. అవసరం తీర్చగల శక్తి ఉన్నది. ఏదైనా వస్తువు అని నిర్వచించవచ్చును. వస్తువులకున్న కోరికలను తృప్తిపరచగల శక్తిని అర్థశాస్త్రవేత్తలు ప్రయోజనం అని అన్నారు. ఒక వినియోగదారుడు వస్తువును కొన్నప్పుడు అతడు ఆశించేది ఆ వస్తువును కాదు, ఆ వస్తువు వలన అతడు పొందే ప్రయోజనమును కానీ వస్తువుకు అదే లక్షణం అంతర్భాగంగా ఉండదు. అలాంటి గుణాన్ని వినియోగదారులు ఆపాదిస్తారు. ఒక నిర్దిష్టమైన వస్తువు కొందరి దృష్టిలో ఎంతో ప్రయోజనకరమైనది కావచ్చును. మరి కొందరికి అంత ప్రయోజనమున్నది కాకపోవచ్చును. అంతేకాక ఆ వస్తువు వల్ల లభించే ప్రయోజనం దాన్ని తీసుకున్న పరిమాణాన్ని బట్టి కూడా ఉంటుంది. వినియోగిస్తున్న మొత్తాన్ని బట్టి వస్తు సేవల ప్రయోజనం మారుతూ ఉంటుంది. మనం వినియోగిస్తున్న వస్తువు యొక్క ప్రతి యూనిట్‌లకు ప్రత్యేకత ఉండి అదే వస్తువుల ఇతర యూనిట్‌లతో బేధం ఉంటుంది. ఈ విధంగా ఉపాంతవాదులు ప్రయోజనమేది వినియోగదారునికి సంతోషమునిచ్చు ఒక శక్తిగా బాధింపబడినది. ఒక వస్తువును ఒక యూనిట్ అధికంగా పొందుటలోగాని లేక వదిలివేయుటలో గాని ఆ వ్యక్తి సంతోషము లేక తృప్తిని పొందవలెనే గాని బాధను పొందరాదు. ఆ పరిస్థితిలోనే ప్రయోజన సూత్రము వర్తిస్తుంది.

    వినియోగదారుని ప్రవర్తనను అధ్యయనం చెయ్యడానికి అనేక పద్ధతులు వాడుకలో ఉన్నాయి. వానిలో ఉపాంత ప్రయోజన విశ్లేషణ ఒకటి. ఇది ప్రాచీనమైన విశ్లేషణగా చెప్పవచ్చును. వస్తువు ప్రయోజనం ఆ వస్తువు సర్వత్రా ఉపయోగం అవునా కాదా అనే విషయం మీద ఆధారపడి ఉండును. ఆ వస్తువు ఉపయోగకారి కావచ్చును లేదా హానికరమైనది కావచ్చును. కావున ప్రయోజనము ఉపయోగము ఒకటి కాదని తెలుసుకోవాలి.

    ప్రయోజనాన్ని అనేక రకాలుగా వర్గీకరించవచ్చును. ఒక వస్తువు ఒక విధమైన రూపంలో ఉన్నప్పుడేదానికి ఒకానొక కోర్కెను తృప్తిపరచగల శక్తి ఉంటుంది. దానికి రూప ప్రయోజనముంటుంది. వస్తువును అది కావలసిన చోటుకు చేర్చుట వలన స్థాన ప్రయోజనము వస్తుంది. వ్యాపార వస్తువులకు కాల ప్రయోజనాన్ని సృష్టిస్తారు. పంటల కాలంలో పంటలు నిల్వచేసి తరువాత కాలంలో అమ్ముతారు.

2. **ఆత్మాశ్రయ విలువ:** ఇందు ఒక వ్యక్తి అనుభూతిని ఇతర వ్యక్తులకు వర్తింపబడుతుంది. సాధారణంగా ఒక వస్తువు వినియోగం పెరిగే కొలది దాని ఉపాంత ప్రయోజనం క్షీణిస్తుందని ఒక వ్యక్తి అనుభూతిని పొందవచ్చును. ఇది సర్వత్రా నిజమని భావింపబడుతుంది. ప్రయోజనము మానసిక స్వభావమైన అంశమగుట వలన ఉపాంత ప్రయోజన ఆర్థికవేత్తలు వస్తువుల అంతర్గత ప్రయోజనం గురించి పరిశీలించారు. హల్రాస్ మాత్రము దానిని విలువకు మొదటి మెట్టుగా గుర్తించడం లేదు కాని వినిమయపు విలువ తరువాత అంశంగా ప్రస్తావించారు. జేవాన్స్ ప్రయోజన విశ్లేషణ గూర్చిన మానసిక అంశాలు చాలా ఆవశ్యకంగా భావించారు. మెంజర్, జీవాన్స్ కన్నా మరో ముందడుగు వేసి కోరికలను వాని పుట్టుపూర్వోత్తరాలను వివరించే కోరికలు లేనిదే ఆర్థిక కార్యకలాపాలు ఉండవని వినియోగదారుడు

తన కోరికలను తృప్తిపరచుకొనే విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటాడని వివరించారు. జీవాక్స్ వాల్రాస్ లిరువురూ వస్తూ వినియోగం పెరుగుతున్నప్పుడు ఉపాంత ప్రయోజనాన్ని క్షీణిస్తున్న ఫలంగా పేర్కొన్నారు.

3. **వినిమయపు విలువ:** జేవాన్స్ వినిమయపు విలువ భావన గూర్చి ఎక్కువ పరిశీలన జరిపినాడు. వినిమయపు విలువ కొన్ని ప్రమేయాల పై ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొనెను వానిలో ముఖ్యమైనది. వినియోగదారులు హేతువాద ప్రవర్తన కలిగి ఉండి తన ఆదాయ పరిమితికి లోబడి తన ప్రయోజనాన్ని గరిష్టం చేసుకోవటానికి ఆరాటపడతారు. అదే విధంగా ఒక యూనిట్ వస్తువును పొందడానికి వినియోగదారుడు చెల్లించే ద్రవ్యం యూనిట్ల రూపంలో ప్రయోజనాన్ని కొలవటం జరుగుతుంది. ద్రవ్యానికి ఉపాంత ప్రయోజనం స్థిరంగా ఉంటుంది. వస్తు వినియోగం ప్రక్రియలో వాని ఉపాంత ప్రయోజనాలు క్షీణిస్తాయి. వస్తు సముదాయం నుంచి లభించే మొత్తం ప్రయోజనాలు ఆ వస్తువు పరిమాణం పై ఆధారపడి ఉంటుంది.

ఒక వస్తువు ప్రయోజనం కొలవవచ్చుననే ప్రమేయం చేసినప్పుడల్లా ఆ ప్రయోజనం రెండు రకాలుగా ఉంటుందని చెప్పవచ్చును. అది మొత్తం ప్రయోజనము. ఉపాంత ప్రయోజనము, ఒక వస్తువు మొత్తం పరిమాణం లేక మొత్తం యూనిట్ల నుంచి లభించే ప్రయోజనాన్ని మొత్తం ప్రయోజనం అంటారు. వస్తు పరిమాణంలో ఒక యూనిట్ పెరుగుదల వల్ల మొత్తం ప్రయోజనంతో కలిగే పెరుగుదలను ఉపాంత ప్రయోజనమని అంటారు. ఒక వస్తువు పరిమాణం పెరిగిన కొద్దీ దాని అదనపు యూనిట్ల నుంచి లభించే ఉపాంత ప్రయోజనం క్షీణిస్తుంది. ఒక దశ వరకు మొత్తం ప్రయోజనం పెరిగి తరువాత తగ్గుతుంది. మొత్తం ప్రయోజనం గరిష్టంగా ఉన్నప్పుడు ఉపాంత ప్రయోజనం సున్నా ఔతుంది. మొత్తం ప్రయోజనం క్షీణిస్తున్నప్పుడు ఉపాంత ప్రయోజనం ఋణాత్మకమౌతుంది.

4. **వినియోగదారుని సమతౌల్యం:** ఉపాంత ప్రయోజన విశ్లేషణననుసరించి వినియోగదారుని సమతౌల్యం ఈ క్రింది విధంగా వివరించవచ్చును. X అనే ఒక వస్తువును తీసుకొందాం. వినియోగదారుడు X అనే వస్తువును కొనవచ్చును లేదా తన ఆదాయం Yని అట్టే పెట్టుకోవచ్చు. ఇట్లాంటి పరిస్థితుల్లో X వస్తువు ఉపాంత ప్రయోజనం మార్కెట్ ధరకు (px) కు సమానమైనప్పుడు వినియోగదారుడు సమతౌల్య స్థితిలో ఉంటాడు. దీన్ని సంకేతాల రూపంలో క్రింది విధంగా చూపవచ్చును.

$$MU_x = P_x$$

X వస్తువు ఉపాంత ప్రయోజనం దాని ధర కంటే ఎక్కువగా ఉన్నప్పుడే ఆ వస్తువును వినియోగదారుడు ఎక్కువగా కొని తన సంక్షేమాన్ని పంచుకోవడానికి వీలుంటుంది. అట్లాగే X వస్తువు ఉపాంత ప్రయోజనం దాని ధర కంటే తక్కువగా ఉన్నప్పుడు ఆ వస్తువును వినియోగదారుడు తక్కువ పరిమాణంలో కొని తన మొత్తం సంతృప్తిని పెంచుకోవచ్చును. తన ఆదాయంలోని ఎక్కువ భాగాన్ని ఖర్చు చేయకుండా అట్టి పెట్టుకోవచ్చును. దీన్నిబట్టి చూస్తే $MU_x = P_x$గా ఉన్నప్పుడే వినియోగదారు గరిష్ట సంతృప్తిని పొందగలడని తెలుస్తుంది. వినియోగదారుడు కొనదలుచుకున్న వస్తువుల సంఖ్య ఒకటి కంటే ఎక్కువగా ఉన్నప్పుడు వివిధ వస్తువుల నుండి లభించే ఉపాంత ప్రయోజనాలు ఆ వస్తువుల ధరల నిష్పత్తికి సమానమైనప్పుడు వినియోగదారు సమతౌల్యం పొందుతాడు. దీనిని సంకేతాల రూపంలో క్రింది విధంగా చూపవచ్చును.

$$\frac{MU_x}{P_x} = \frac{MU_y}{P_y} = \ldots\ldots\ldots\ldots = \frac{MU_n}{P_n}$$

ప్రతి అదనపు యూనిట్ పై ఖర్చు చేసిన ద్రవ్యం నుండి లభించే ప్రయోజనం అన్ని వస్తువులకు సమానంగా

ఉండాలి. అట్లా కాకుండా వినియోగదారుడు ఒక వస్తువు నుండి లభించే ప్రయోజనం మిగతా వాటి కంటే ఎక్కువగా ఉంటే ఆ వస్తువు పైననే ఎక్కువగా వ్యయం చేసి తన సంక్షేమాన్ని పంచుకోవడం, ఇతర వస్తువుల పై వ్యయాన్ని తగ్గించడం జరుగుతుంది. ఈ విధానం సమతౌల్య స్థితి చేరుకునే వరకూ జరుగుతుంది.

4. **ఉపాంత ప్రయోజనము - డిమాండ్ సూత్రాల మధ్య గల సంబంధాలు:** తనకున్న ఆదాయాలను వివిధ వస్తువుల కొనుగోలు విషయాన్ని అభిలషణీయంగా ఉపయోగించే సూత్రం నుండి వ్యక్తిగత డిమాండ్ రేఖను రూపొందించవచ్చునని ఉపాంతవాదులు భావించారు. కార్నట్ ప్రయోజన భావన ఆధారం లేకుండానే వ్యక్తిగత డిమాండు రేఖను రూపొందించారు. అదే విధంగా మెంజర్ కూడా డిమాండు ప్రయోజనాల మధ్య గల సంబంధాన్ని వివరించలేదు. కాని డిమాండ్, ధరలు ఉపాంత ప్రయోజనాలను ప్రతిబింబిస్తాయని పేర్కొనినాడు. జేవాన్స్ వ్యక్తిగత ప్రయోజన రేఖల నుండి డిమాండ్ రేఖలను ఏ విధంగా రూపకల్పన చేయవచ్చునో తెలిపినాడు. ద్రవ్య ఉపాంత ప్రయోజనం స్థిరంగా ఉంటుందనే ప్రమేయం ఆధారంగా ఆయన ఈ సంబంధాన్ని వివరించాడు. కాని వాల్రాస్ మాత్రం సమతౌల్య మార్కెట్ పరిస్థితులలో ఉపాంత ప్రయోజనం డిమాండును ఏ విధంగా నిర్దేశించేది. ఆ రెండు అంశాల మధ్య గల పరస్పర సంబంధాలను వివరించారు.

డిమాండు సూత్రం ప్రకారం ఒక వస్తువు ధర తగ్గితే దానికి డిమాండు పెరుగుతుంది. ధర పెరిగితే డిమాండు తగ్గుతుంది. ఇతర పరిస్థితులు నిలకడగా ఉన్న యెడల ఈ సూత్రమును ప్రయోజన విశ్లేషణలో రెండు విధములుగా సాధించవచ్చును. క్షీణోపాంత ప్రయోజన సూత్రం ద్వారాను సమోపాంత సూత్రం ద్వారాను సాధించవచ్చును. క్షీణోపాంత ప్రయోజన సూత్రం ప్రకారం వినియోగదారుని దగ్గర ఒక వస్తువు పరిమాణం పెరిగే కొలదీ దాని ఉపాంత ప్రయోజనం తగ్గుతుంది. కాబట్టి వినియోగదారుడు ఆ వస్తువు ధర మరియు ఉపాంత ప్రయోజనం సమానమగునంత వరకు దాని వినియోగం పరిమాణమును పెంచుతాడు. అనగా ఉపాంత ప్రయోజనం ధర సమానమైనప్పుడు వినియోగదారుడు ఆ వస్తువు వినియోగంలో సమతౌల్య పరిస్థితిలో ఉంటాడు. ఆ వస్తువు ధర తగ్గినదనుకొనుము. మరలా ఉపాంత ప్రయోజనం ధర సమతౌల్యం వచ్చుటకు ఆ వస్తువును అధికంగా కొనవలెను.

సమోపాంత సూత్రం ప్రకారం వినియోగదారుడు తన పరిమిత ఆదాయాన్ని వివిధ కోర్కెల పై సమోపాంత ప్రయోజనం వచ్చునట్లుగా ఖర్చు పెడతాడు. అతడు కొనిన వస్తువుల ధరలు ఉపాంత ప్రయోజనం నిష్పత్తులు సమానంగా ఉండవలెను. అప్పుడు గరిష్ట తృప్తిని పొంది సమతౌల్యంలో ఉంటాడు.

6. **ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతము:** మొట్టమొదట ఉపాంత ఉత్పాదకత అనే భావనను రికార్డో, ఎన్వర్డ్‌వెస్ట్ అనే ఆర్థికవేత్తలు వ్రాసిన గ్రంథాలలో ప్రస్తావించారు. వీరి భావనను భూమికి మాత్రమే వర్తించేటట్లు వారు వ్యాఖ్యానించారు. 19వ శతాబ్దపు చివరి భాగంలో ఈ భావనను జేవాన్, వాల్రాస్‌లు అభివృద్ధి చేశారు. ఈ సిద్ధాంతం విషయంలో ఆర్థికవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు. అనేకమంది ఆర్థికవేత్తలు ఉపాంత ఉత్పాదకత అన్న భావనను అనేక విధాలుగా ప్రతిపాదించారు.

ఈ సిద్ధాంత సారాంశమేమంటే ఉత్పత్తి కారకం యొక్క ధర దాని యొక్క ఉపాంత ఉత్పాదకత మీద ఆధారపడుతుంది. ఈ సిద్ధాంతాన్ని శ్రమ యొక్క ధర నిర్ణయం విషయంలో అనువర్తింపజేశారు. తరువాత అన్ని ఉత్పత్తి కారకాల ధర నిర్ణయానికి కూడా ఇది అనువర్తింపబడింది. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక ఉత్పత్తి కారకానికి గల డిమాండ్ దాని ఉపాంత ప్రయోజనాన్ని బట్టి ఉన్నట్లుగానే ఉపాంత ఉత్పాదకతను బట్టి ఉత్పత్తి కారకం యొక్క ధర ఉంటుంది. ఉత్పత్తి కారకం యొక్క ఉపాంత ఉత్పాదకతను మిచి ధర చెల్లించబడుతుంది. అదే విధంగా కారకాల

మార్కెట్‌లో పోటీ ఉంటుంది. కాబట్టి ఏ సాధనం సప్లయి కూడా ఉపాంత ఉత్పాదకత కన్నా తక్కువ ధర ఇస్తే అంగీకరించడు. ఈ విధంగా ఉత్పత్తి కారకం ధర దాని ఉత్పాదకతను బట్టి ఉంటుంది. ఉత్పత్తి కారకం ధర దీర్ఘ కాలంలో దాని ఉపాంత ఉత్పాదకతకే కాక సగటు ఉత్పాదకతకు కూడా సమానంగా ఉంటుంది. అంతేకాక ఉపాంత ఉత్పాదకత ఆ ఉత్పత్తి కారకం ఉపయోగపడే అన్ని రంగాలలో సమానంగా ఉంటుంది. వివిధ ఉత్పత్తి కారకాల ఉపాంత ఉత్పాదకత సమానంగా ఉంటుంది. వివిధ ఉత్పత్తి కారకాల ఉపాంత ఉత్పాదకత సమానంగా ఉంటుంది. ఉత్పత్తి కారకం ధర ఉపాంత నికర ఉత్పాదకతకు సమానంగా ఉంటుంది.

7. **సాధారణ సమతౌల్యము:** మొత్తము ఆర్థిక వ్యవస్థలలో వస్తు సేవల మార్కెట్‌తోను ఉత్పత్తి కారకాల మార్కెట్‌లోను ఒకేసారి సమతౌల్య పరిస్థితి, వస్తు ఉత్పత్తిని వనరుల కేటాయింపును ఆ వస్తువులు సమాజంలోని సభ్యుల మధ్య పంపిణీ జరిగే విధానాన్ని వివరించును. ఆర్థికవేత్తలందరికీ సాధారణ సమతౌల్య విశ్లేషణ పైననే ఎక్కువ మక్కువ. ఎందువలనంటే మార్కెట్లన్నీ స్వతంత్రమైనవి కావు. కనుక వైయుక్తిక సమతౌల్య ప్రవర్తనలతో పోటీపడుతూ ఉంటాయి. వాల్రాస్ వివరించిన సాధారణ లేదా సమగ్ర సమతౌల్య విశ్లేషణ ఆర్థికవ్యవస్థ మొత్తంగా సమతౌల్యంలో ఉండి, అన్ని రంగాల డిమాండులు మరియు సప్లయిలు సమానంగా ఉన్నప్పుడు విలువ సమస్య పరిష్కరింపబడుతుంది. పాక్షిక సమతౌల్యం ఒక ప్రత్యేక వస్తువు లేదా సేవకు సంబంధించిన ధర నిర్ణయమును విశ్లేషించును. అయితే ఇది విభిన్న వర్కెట్లు మధ్య గల సంబంధాలను పరిగణనలోనికి తీసుకొనదు. సమగ్ర సమతౌల్యం ఆర్థిక వ్యవస్థలోని వివిధ చలాంకాల మధ్య గల సంబంధాలను పరిగణనలోనికి తీసుకొనదు. సమగ్ర సమతౌల్యం ఆర్థిక వ్యవస్థలోని వివిధ చలాంకాల మధ్య గల సంబంధాలను విశ్లేషించును. అంతేగాక సాధారణ వ్యవస్థల స్వతంత్రత, ధరలు, డిమాండు, సప్లయిలను స్వతంత్రతను కూడా వివరించును.

అయితే వాల్రాస్ వివరించిన సమగ్ర సమతౌల్య విశ్లేషణ అనేక సందర్భాలలో విమర్శలకు గురి అయినది. సాధారణ సమతౌల్యం ఒక నిశ్చల భావన. కాలానుగుణంగా వచ్చే మార్పులను ఇది పరిగణించదు. ఆర్థికాభివృద్ధి సమస్యను అర్థము చేసుకొనుటకు ఇది తోడ్పడదు. సమగ్ర సమతౌల్య విశ్లేషణ కేవలం ఊహాజనితమైంది. వాస్తవ ధరల నిర్ణయానికి ఇది ఎటువంటి సాధనాలను అందించదు.

## 8.6 తరువాత తరం ఉపాంతవాదులు:

ఉపాంత త్రయ ఆర్థికవేత్తల సిద్ధాంతాలు ఎంతోమంది అనుచరులను ప్రభావితం చేశాయి. వారిలో ప్రముఖులుగా పారిటో, వైజర్ మరియు బామ్ బవర్క్‌లను పేర్కొనవచ్చును. ఈ తరువాతి తరంలోని ప్రముఖ ఆర్థికవేత్తల సిద్ధాంతాలను సంక్షిప్తంగా తెలుసుకొందాము.

1. **విల్‌ఫ్రెడో పారిటో (1848 - 1923):** పారిటో టటలీకి చెందిన అర్థశాస్త్రవేత్త మరియు సామాజిక శాస్త్రవేత్త. వాల్రాస్ సిద్ధాంతాలలో ఎక్కువ ప్రభావితుడైనవాడు పారిటో. లాగున్స్‌లో వాల్రాస్ తరువాత పారిటో ఆచార్యత్వమును ఆయన వారసునిగా పొందెను. 1896లో A Course of Pure Political Economy అనే గ్రంథాన్ని రచించారు. ఆ గ్రంథంలో సాధారణ సమతౌల్య సిద్ధాంతాన్ని వివిధ మార్కెట్ పరిస్థితులలో ఏ విధంగా ఉంటుందో వివరించెను. ఉత్పత్తి మరియు పంపిణీ సూత్రాలను పునర్నిర్వచించెను. సమగ్ర సమతౌల్య పరిస్థితులలో ఉత్పత్తి, వినియోగం, వినిమయము, పంపిణీ వంటి అన్ని ముఖ్య ఆర్థికాంశాల విషయంలో అభిలషణీయ పరిస్థితులు ఏ విధంగా వచ్చేవి పారిటో వివరించారు. ఈ సూత్రాలను పారిటో అభిలషణీయ సూత్రాలుగా పిలుస్తారు. జీవిత చరమాంకంలో పారిటో సామాజిక శాస్త్రం అధ్యయనం పై దృష్టి సారించి 1961లో Treatise of General Sociology అనే గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథంలో సమాజ

సంక్షేమము, శ్రేయస్సును గరిష్టం కావించడానికి ఆర్థికవ్యవస్థలో ఉండాల్సిన పరిస్థితులు గురించి అధ్యయనం చేసి, సంక్షేమ అర్థశాస్త్రానికి బీజాలు వేశారు.

2. **ఫ్రెడరిక్ వాన్ వైజర్ (1851 - 1926):** వైజర్ ఉపాంత త్రయంలో ఒకరైన మెంజర్‌కు అల్లుడు అవుతారు. ఈయన వియన్నా విశ్వ విద్యాలయంలో మెంజర్‌కు వారసునిగా ఆచార్యత్వాన్ని పొందారు. మెంజర్ భావాలను ప్రాతిపదికగా చేసుకుని వైజర్ ఆస్ట్రియన్ స్కూలును వృద్ధి చేసెను. వైజర్ 1899లో Natural Value అనే గ్రంథాన్ని 1914లో Theoryof Social Economics గ్రంథాన్ని రచించారు.

వైజర్ వృద్ధి చేసిన సిద్ధాంతాలలో ముఖ్యమైనదిగా ఉపాంత ప్రయోజన సిద్ధాంతమును చెప్పవచ్చును. మెంజర్ ఉపాంత ప్రయోజన సిద్ధాంతానికి వైజర్ మరింత మెరుగులుదిద్దెను. మెంజర్ కేవలము వినియోగ వస్తువుల విలువ గూర్చి వివరించగా వైజర్ ఉత్పాదక వస్తువుల విలువ నిర్ణయాన్ని కూడా వివరించెను. వైజర్ ప్రకారం ఉత్పాదక వస్తువులు వాని విలువను వానినుపయోగించి తయారు చేసే వినియోగ వస్తువుల ద్వారా నిర్ణయింపబడతాయని మెంబర్ తెలిపెను. అదే అంశం విషయంలో వైజర్ ఉత్పాదక వస్తువుల విలువ వానిని ఉపయోగించి చేసే అతి తక్కువ విలువ గల వస్తువుల నుండి లభిస్తుందని వివరించెను. అన్ని వస్తువుల విలువ దాకా అంతిమ యూనిట్ ఇచ్చే ప్రయోజనం పై ఆధారపడి నిర్ణయము కాబడుతుందని వైజర్ తెలిపెను.

3. **ఈగన్ వాన్ బామ్ బవర్క్ (1851 - 1914):** ఆస్ట్రియా స్కూలుకు చెందిన ఆర్థికవేత్తలలో ముఖ్యమైన మూడవ ఆర్థికవేత్తగా బామ్ బవర్క్‌ను పేర్కొనవచ్చును. బామ్ బవర్క్ వైజర్‌కు వరుసకు బావమరిది. వియన్నా విశ్వ విద్యాలయంలో వైజర్‌కు వారసునిగా ఆచార్యత్వమును పొందెను. ఈయన స్వతంత్రమైన, స్పష్టమైన ఆలోచనలను కలిగి ఉన్నవాడు. ఒక సంక్షిప్తమైన విలువ సిద్ధాంతమును రూపొందించుటే కాక ఆత్మాశ్రయ అంశాలను మూలధనము మరింత వడ్డీలకు కూడా అనువర్తింప చేసెను. 1884 సంవత్సరంలో The Positive Theory of Capital అనే గ్రంథాన్ని 1886లో Out lines of the Theory of Commodity Value అనే గ్రంథాన్ని రచించెను. బవార్క్ తన సిద్ధాంతములతో కార్ల్‌మార్క్స్ సిద్ధాంతముల ప్రభావము వ్యాప్తి చెందకుండా ఉండుటకు ప్రయత్నించెను.

బవార్క్ మెంజర్ ప్రతిపాదించిన ఆత్మాశ్రయ వాద ప్రాతిపదికగా ఒక క్రొత్త విలువ సిద్ధాంతమును రూపొందించెను. ఈ సిద్ధాంతమును ఉపాంత జతల విశ్లేషణ (Marjinal Pairs)గా పరిగణిస్తారు. అనగా మార్కెట్‌లో ఒక అమ్మకందారు ఒక కొనుగోలుదారుల జంటను తీసుకొని ప్రత్యేక వినిమయ స్థితిని వివరించెను. కొనుగోలుదారు తనకెంత ప్రయోజనం విలువ కలుగ చేస్తుందో అంతకన్నా ధరని చెల్లించడు. అదే విధంగా ఉత్పత్తిదారుడు తనకు ఆ వస్తువు ఎంతకు గిట్టుబాటు కాబడుతుందో అంతకన్నా తక్కువకు అమ్మడు. అందువలన ధర ఈ రెండు హద్దు రేఖల మధ్య ధర నిర్ణయింపబడుతుందని ఆ ఇరు పార్టీల బేరమాడు శక్తులను బట్టి స్పష్టమైన ధర నిర్ణయింపబడుతుందని బవార్క్ తెలిపెను.

మరో పరిస్థితిలో కొనుగోలుదారుల మధ్య మాత్రమే పోటీ ఉన్నచో ధర నిర్ణయ స్థితి వేరే విధముగా ఉంటుందని బవార్క్ అభిప్రాయపడెను. ఆ పరిస్థితులలో వివిధ వినియోగదారుల బేరమాడు శక్తిని బట్టి ధర ఏ విధముగా ఉంటుందని అలాకాక ఎక్కువ మంది వినియోగదారులు అమ్మకందారులు ఉన్నప్పుడు ఇతర ఆత్మాస్రయ అంశాలు కూడా ఎక్కువ ప్రాధాన్యతని పొందుతాయని బవార్క్ తెలిపెను.

అదే విధంగా వడ్డీ రేటు నిర్ణయం వి,యంలో కూడా ఆత్మాస్రయ అంశాలు ప్రాధాన్యతని కలిగి ఉన్నాయని బవార్క్ అభిప్రాయము. వడ్డీ రేటు ప్రధానంగా మూడు అంశాలు ఆధారంగా నిర్ణయింపబడుతుందని అందు

మొదటి రెండు అంశాలు ఆత్మాశ్రయమైనవని, మూడవది సాంకేతికపరమైన అంశముగా అతను గుర్తించెను. ప్రాథమికంగా ప్రతి మానవుడూ వర్తమానంతో పోల్చినప్పుడు తన భవిష్యత్ ఉజ్జ్వలంగా ఉంటుందని భావిస్తాడు. అందువలన ప్రస్తుతం తన వద్ద ఉన్న ద్రవ్య ఉపాంత ప్రయోజనం భవిష్యత్‌లో పొందే ధనం కన్నా ఎక్కువ ఉంటుందని అందువలన వడ్డీ వర్తమాన భవిష్యత్ మూలధన ఉపాంత ప్రయోజనాల వారధిగా ఆ రెండింటికి తులనాత్మక డిస్కౌంట్‌గా భావింపబడుతుందని బావార్క్ వాదన. అదే విధంగా ఒక్కొసారి భవిష్యత్ కోరికలను గురించి తక్కువ అంచనా వేయటం జరుగుతుంది. భవిష్యత్తు గురించి పూర్తి అవగాహన సరిగా లేక ఇలా జరుగుతుందని ఇటువంటి ఏమానసిక తప్పిదాలను వడ్డీరేటు సర్దుబాటు చేస్తుందని బవార్క్ అభిప్రాయము. పెట్టుబడీదారి ఉత్పత్తి ప్రక్రియలో ఉన్నత శ్రేణి సాంకేతిక పరిజ్ఞానము ఎక్కువగా ఉండుట వలన భవిష్యత్తులో ఉత్పత్తి వ్యయాలు తగ్గవచ్చును. అటువంటి పరిస్థితులలో వర్తమాన పెట్టుబడులకు వడ్డీ ఎక్కువ రావలసి ఉంటుందని బవార్క్ తెలిపెను.

ఈ విధంగా తరువాత తరం ఉపాంతవాదులు ఉపాంత భావనను వినిమయము, వినిమయములతోపాటు ఉత్పత్తి , పంపిణీ ఆర్థిక సిద్ధాంతాలకు కూడా అనువర్తింప చేసిరి.

# ఫిషర్

## 8.7 ఫిషర్ ద్రవ్యరాశి సిద్ధాంతం:

ఇర్వింగ్ ఫిషర్ (1867 - 1947) గణిత వాదాన్ని అభివృద్ధిపరచిన వారిలో ప్రముఖులు షుంపీటరు ఇతనిని తన Ten Great Economests గ్రంథంలో సుప్రసిద్ధ అమెరికా అర్థ శాస్త్రవేత్తగా పరిగణించెను. ఈయన ఎక్కువ కాలం యాలి విశ్వ విద్యాలయంలో విద్యాభ్యాసం చేసాడు. ఈయన తన జీవితమున వివిధ సామాజిక అంశముల పై పోరాటం చేసెను. ఇతను ప్రసిద్ధమైన గణిత వాదిగా అర్థశాస్త్ర మందు అనేక సిద్ధాంతములను గణిత సూత్రాలలో రూపొందించెను. ఆయన తన Ph.D. పట్టా కోసం Mathematical Integation in The Theory of Value and Price అను సిద్ధాంత గ్రంథమును (1892) రచించి ప్రచురించెను, ఆ గ్రంథమఎదు సాధారణ సమతౌల్యం గూర్చి విశ్లేషణ చేసెను. వాల్రస్ విశ్లేషణ తెలియకుండానే ఈయన సమగ్ర సమతౌల్యాన్ని వివరించెను. ఈయన విశ్లేషణ యందు ఒక వ్యక్తి ఒక వస్తువు నందు పొందు ప్రయోజనం మరియు ఇతర వ్యక్తులు అన్ని వస్తువుల నుండి పొందిన ప్రయోజనానికి గల సంబంధాన్ని వివరించెను. దీనిని కూడా సంక్షేమ సమీకరణంలో చెప్పించెను.

ఫిషర్ డిమాండు సిద్ధాంతమునకు కొన్ని మార్పులు, చేర్పులు చేసెను. ఈయన పరిశోధన కార్డినల్ ప్రయోజన సిద్ధాంతం ఆధారంగా చేసెను. ఈ సిద్ధాంతము నందు ఒక యూనిట్ ప్రయోజనాన్ని కొలుచుటకు ఆ ప్రత్యక్ష వస్తువు A యొక్క ఉపాంత ఉత్పాదకతను కూడా పరిగణనలోకి తీసుకొనవలెను. B యొక్క ఉపాంత ప్రయోజనం ఒక యూనిట్ A స్థానంలో ఎంత మొత్తంలో Bని పరిగననలోకి తీసుకుంటాడో B యొక్క ఉపాంత ప్రయోజనం కొలవబడుతుంది. ఫిషర్ కూడా ఎడ్జ్‌వర్త్ వలనే ఉదాశీనతా వక్రరేఖల గురించి కార్డినల్ పద్ధతి ప్రయోజనాన్ని కొలవవచ్చుననే భావనతో విశ్లేషణ చేశాడు. ఈయన విశ్లేషణను మిగిలిన అర్థ శాస్త్రవేత్తల విశ్లేషణతో పోల్చితే ప్రత్యేకంగా ఉంటుంది. ఆయన ధర మరియు ఆదాయ రేఖలు తీసుకున్నాడు. అంతేకాక, మేలురకం, నాసిరకం వస్తువుల మధ్య తేడాలు తెల్పుతూ వాటి మధ్య ప్రతిస్థాపన మరియు పరిపూర్వకత్వాన్ని తెలియజేశారు. ఆయన దృష్టిలో రెండు వస్తువుల మధ్య పూర్తి ప్రతిస్థాపన కలిగినప్పుడు ఉ దాసీన వక్రరేఖలు ఒక దానికొకటి నిలువుగా ఉండి ఒకదానికొకటి సమాంతరంగా ఉంటుంది.

## 8.8 మూలధనం మరియు వడ్డీ సిద్ధాంతం:

The Nature and Capital Income అనే గ్రంథంలో ఫిషర్ ఈ సిద్ధాంతాలను పొందుపరిచారు. ఈ మూలధనం మరియు వడ్డీలను ఆయన వాస్తవ పద్ధతులలో వివరించాడు అని ఆర్థిక జీవనంలో వాస్తవిక అంశాలని తెలిపాడు. మూలధన ఒక నిధిగాను, ఆదాయమును ఒక ప్రవాహంగాను భావించాడు. ఆయన అనుసారం మూలధన ప్రస్తుత సమతౌల్య విలువ మూలధన నిధి నుండి లభించే భవిష్యత్ ఆదాయ ప్రవాహాల డిస్కౌంట్ విలువతో సమానంగా ఉంటుంది. ఈ విధమైన మూలధనం ప్రస్తుత విలువను మదింప చేయడం సిద్ధాంతరీత్యా వాస్తవరీత్యా ఎంతో ఉపయోగకరమని చెప్పవచ్చు. కీన్స్ మహాశయుని భావనలో కూడా మూలధన ఉపాంత సామర్థ్యం ఈ రకంగానే తెల్పుతుంది. ప్రాజెక్టును మదింపు చేసినప్పుడు కూడా భవిష్యత్ ఆదాయ వ్యయాలను Discount చేయుట ద్వారా పెట్టుబడి లాభదాయకతను గుణిస్తారు. ప్రణాళిక రచనలో సామాజిక ప్రాజెక్టు వ్యయ లాభ విశ్లేషణలో వాణిజ్యేతర లాభనష్టాలను మదింపు చేసేటప్పుడు కూడా ఈ రకమైన మదింపు విధానాన్ని వాడుతారు. ముఖ్యంగా వివిధ ప్రాజెక్టులను మదింపు చేసేటప్పుడు అంతర్గత ప్రతిఫల రేటును మరియు లాభ వ్యయ నిష్పత్తిని ఈ అంశాల ప్రాతిపదకిగా గాని మదింపు చేస్తారు. అలాగే ఆర్థిక విశ్లేషణలో కూడా ఈ మదింపు ఎంతో ఆచరణాత్మకంగా ఉపయోగపడును.

ఫిషర్ వడ్డీ రేటు సిద్ధాంతమందు ఆయన కాల వ్యవధి విశ్లేషణ మరియు ఉత్పాదకతా సిద్ధాంతమును రెండింటిని పరిగణనలోకి తీసుకొని సిద్ధీకరణ చేశాడు. అందువల్ల ఆ సిద్ధాంతం ఒక ద్రవ్యేతర సిద్ధాంతంగా పరిగణించబడింది. అయినప్పటికీ ఆ సిద్ధాంతమందు వాస్తవ ద్రవ్య వడ్డీ రేట్ల మధ్య తేడా పరిగణనలోకి తీసుకొనబడుతుంది. వాస్తవ వడ్డీ రేటును మదింపు చేయుటకు ధర నిష్పత్తి సహాయంతో ద్రవ్య రేటును డీఫ్లేట్ చేయవలసి ఉంది అదే విధంగా వాస్తవ ద్రవ్య వడ్డీ రేటు మధ్య తేడా సహజ మార్కెట్ వడ్డీ రేట్లతో పోల్చినప్పుడు విభిన్నంగా ఉంటుంది. ఈ మార్కెట్ సహజ వడ్డీ రేటు విశ్లేషణగాను ఉపాంత మూలధన సామర్థ్యం మదింపు విషయంలో ఎక్కువ ఉపకరిస్తుంది. ఫిషర్ కీన్స్ ద్రవ్య వడ్డీ రేటు సిద్ధాంతం (ద్రవ్యత్వాభిరుచి)కి వ్యతిరేకంగా ద్రవ్యేతరమైన వడ్డీ సిద్ధాంతాన్ని తెలిసినప్పటికీ ఈ సిద్ధాంతం కేవలం ద్రవ్య కొనుగోలు శక్తి నిలకడగా ఉన్నప్పుడు వరించబడుతుంది. ద్రవ్య కొనుగోలు శక్తి నిలకడగా ఉన్నప్పుడు మాత్రమే వర్తింపబడుతుంది. ఆ పరిస్థితులు నెలకొనినప్పుడు ఫిషర్ సిద్ధాంతం అనువదింపబడదు. అదే విధంగా కాల వ్యయ మరియు మూలధన ఉత్పాదకత అంశాల విషయంలో చెప్పవలసినంత పటిష్టంగా వాటి మధ్య సంబంధాన్ని వివరించలేదు.

## 8.9 ద్రవ్యరాశి సిద్ధాంతం:

ఫిషర్ 1911 సంవత్సరంలో Purchasing Power of Money అనే గ్రంథంలో తన కిష్టమైన ప్రసిద్దిగాంచిన ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని తెలిపాడు. ఈ భావన కొత్తది కానప్పటికీ న్యూకాంబ్స్ ఆల్జీబ్రా స్టేట్‌మెంట్ అనుసరించి చెక్కని సమీకరణ రూపంలో ఈ సిద్ధాంతాన్ని వివరించారు.

సాధారణంగా ధరల స్థాయి నిలకడగా ఉండదు. తరచూ మారుచూ ఉంటుంది. ధరల స్థాయి పెరిగినప్పుడు ద్రవ్య విలువ తగ్గుతుంది. ధరల స్థాయి తగ్గితే ద్రవ్యం విలువ పెరుగుతుంది. ద్రవ్యరాశి సిద్ధాంతాలు ఈ విషయాన్ని తెలియజేస్తున్నాయి. అర్థ శాస్త్ర సిద్ధాంతాలన్నింటిలోనూ ద్రవ్యరాశి సిద్ధాంతం అతి పురాతనమైనదిగా గౌరవింపబడే జన బాహుళ్య సిద్ధాంతం ఇది చాలా సాధారణ సిద్ధాంతంగా ఉన్నప్పటికీ ఈ స్వభావమే దీని లోపము మిరయు శక్తిగా పరిగణించబడుతుంది. ద్రవ్యం విలువ ద్రవ్య వ్యవహారాల పై ఆధారపడి ఉంటుందని ఫిషర్ ఈ భావనను సంఘములో ఒక క్రమమైన పద్ధతిగా సిద్ధాంతీకరించారు. ఫిషర్ గణాంకవేత్త కూడా కాబట్టి సిద్ధాంతాన్ని సమీకరణం ద్వారా తెలిపాడు. దీనినే వినిమయ సమీకరణ అంటారు.

ఫిషర్ సిద్ధాంతం ప్రకారం ఒక వస్తు విలువ ఏ విధంగా నిర్ణయించడం జరుగుతుందో అదే విధంగా ద్రవ్య విలువ

కూడా నిర్ణయించడం జరుగుతుంది. అంటే ద్రవ్యం విలువ ద్రవ్య డిమాండు సప్లయి వల్ల నిర్ణయమవుతుంది. ద్రవ్యం సరఫరా నిలకడగా ఉండి ద్రవ్య డిమాండ్ పెరిగితే ద్రవ్య విలువ పెరుగుతుంది. ద్రవ్య డిమాండు తగ్గితే ద్రవ్య విలువ తగ్గుతుంది. ద్రవ్యం డిమాండు నిలకడగా ఉండి ద్రవ్యం సప్లయి పెరిగితే ద్రవ్యం విలువ తగ్గుతుంది. ద్రవ్య సర్లయి తగ్గితే ద్రవ్య విలువ పెరుగుతుంది. ఏదైనా ఒక నిర్ణీత సమయంలో ఉన్న మొత్తం ద్రవ్యాన్ని ద్రవ్య సప్లయి అంటారు. ద్రవ్యం చలామణిలో ఉంటుంది. కాబట్టి ఒక నిర్ణీత కాలంలో ద్రవ్య సప్లయి చలామణి వేగం పై కూడా ఆధారపడి ఉంటుంది.

చలామణిలో మద్య ద్రవ్య పరిమాణం (m), దాని చలన వేగం (v) అయితే ఒక నిర్ణీత కాలంలో ద్రవ్య సప్లయి ఈ రెండింటి లబ్ధం (mv) అదే విధంగా ఎవరూ ద్రవ్యాన్ని ద్రవ్యం కోసం కోరరు. అవి ద్రవ్యం ద్వారా నిర్వహించబడి వ్యవహారాల కోసం అనగా వినిమయం మాద్యంగా కోరడం జరుగుతుంది. అందువల్ల ద్రవ్య డిమాండ్ మొత్తం వ్యాపార వ్యవహారాలలోని వస్తు సేవల పరిమాణం, వాటి ధరలు స్థాయి పైన ఆధారపడి ఉంటుంది. మొత్తం వస్తు సేవల పరిమాణం (T), ధరల స్థాయి (P) అయితే ద్రవ్య కోసం డిమాండు ఈ రెఇండింటి లబ్ధం (PT) ద్రవ్య విలువను లేదా ధరల స్థాయి విశ్లేషించడానికి ఫిషర్ ద్రవ్యం యొక్క వినిమయ విధికి ప్రాముఖ్యతనిచ్చాడు. అనగా ప్రజల ద్రవ్య డిమాండు వ్యాపార వ్యవహారాల కోసం మాత్రమేనని ఆయన ఉద్దేశం అనగా ద్రవ్యం ద్వారా వ్యవహారాలు కొనసాగించడానికి ద్రవ్యాన్ని డిమాండు చేస్తారు ద్రవ్య విలువ లేదా ధరల స్థాయి ద్రవ్య సప్లయి మరియు డిమాండు ద్వారా నిర్ణయింపబడుతుంది.

ఫిషర్ సిద్ధాంతం కొన్ని ముఖ్య ప్రమేయాల పై ఆధారపడి ఉంది. V.T.లు స్వతంత్ర చలాంకాలు. వాటి పైన ధరల స్థాయి $P_1$ ద్రవ్య పరిమాణం M లోని మార్పుల ప్రభావం ఉండదు. Vని ప్రభావితం చేసే అంశాలన్నీ నిలకడగా ఉంటాయి. అదే విధంగా స్వతంత్ర చలాకం కాదు. అది తనంతట అదే మారదు. ఇతర చలాంకాల మీద దాని ప్రభావం ఉండదు. అయితే అది ఇతర చలాంకాల వల్ల మారుతుంది. అలాగే షుంపీటర్ దీర్ఘకాలాన్ని దృష్టిలో ఉంచుకున్నది. స్వల్పకాలంలో M మారితే ఇతర చలాంకాలు కూడా మారవచ్చు. దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థకు సంపూర్ణ ఉద్యోగిత చేకూరుతుందని భావించాడు.

ఈ అంశాలన్నీ సమన్వయపరచి ఫిషర్ తన సిద్ధాంతాన్ని ఈ దిగువ సమీకరణాల ద్వారా వివరించెను.

PT = MV ఇందు PT ద్రవ్య కోసం డిమాండు లేదా వస్తు సప్లయి కాగా, MV ద్రవ్య సప్లయి లేదా వస్తు డిమాండును సూచిస్తుంది. ఆధునిక కాలంలో చాలా వ్యవహారాలు వాణిజ్య బ్యాంకులు సృష్టించబడిన ద్రవ్యం ద్వారా జరుగుచున్నాయి. కాబట్టి బ్యాంకు ద్రవ్యం కూడా ద్రవ్య సప్లయిలో భాగంగా పరిగణించవచ్చునని తర్వాత వచ్చిన ఆర్థికవేత్తలు తెలిపారు. అనగా n చట్టబద్ధ ద్రవ్యము + బ్యాంకు డిపాజిట్లు ద్రవ్యాన్ని సూచిస్తుంది. అదే విధంగా V ఈ రెండు రకాల ద్రవ్యాల సగటు చలామణి వేగాన్ని సూచిస్తుంది.

## ముగింపు:

మొత్తం మీద ద్రవ్యరాశి ధరల స్థాయి ఏ విధంగా ప్రభావితం చేస్తుందో ఈ సిద్ధాంతంలో తెల్పబడింది. ఇతర విశ్లేషణలతో పోల్చినప్పుడు ఫిషర్ విశ్లేషణ ఆదాయ పెరుగుదలకు కూడా అనువర్తించే విధంగా కూడా తెలుపబడినది. ఫిషర్ ప్రవచించిన ద్రవ్య సంస్కరణలు ఆయన కాలమునకు మాత్రమే తగినవి. కాని ఆధునిక కాలానికి అంతగా సరిపోలేదు. అర్థ శాస్త్రాభివృద్ధికి గణాంక శాస్త్రాభివృద్ధికి చేసిన సేవలు మాత్రం చిరస్మరణీయం ప్రధానంగా సూచీ సంఖ్యలు లాస్పేయర్స్ మొదలగు స్క్వేర్ రూట్‌గా తర్వాత వారు తీసుకోబడినవి ఫిషర్ తీసుకొనిన ఆదర్శ సంఖ్యలన్నీ సూచి సంఖ్యలకు, గణాంక పరీక్షలను నిలబడింది. అలాగే సూచీ సంఖ్యలు ఆర్థిక వివరణ అంతగా చెప్పలేదు. ఏది ఏమైనా అర్థ శాస్త్ర అభివృద్ధిలో ఫిషర్ పాత్రను త్రోసి వేయలేము.

## 8.10. సారాంశము:

ఆర్థిక శాస్త్ర సిద్ధాంతాల అభివృద్ధిలో ఉపాంతవాదులు ప్రముఖమైన కృషి చేసిరి. ముఖ్యంగా వినియోగ వినిమయ సిద్ధాంతాలకు సంబంధించి పోటీ మార్కెట్‌లలో వివిధ వస్తు ఉపాంత ప్రయోజనాల ఆధారంగా వినిమయపు నిష్పత్తుల ననుసరించి వినియోగదారుని సంతులిత ప్రవర్తనను తెలియ చేయుటను చెప్పవచ్చును. ఆ ప్రక్రియలో వీరు వస్తు వినియోగపు విలువ, వినిమయపు విలువల మధ్య గల సౌమ్యమును సాధించుటలో సాంప్రదాయవాదులు మరియు మార్క్స్‌లతో పోల్చినప్పుడు విజయం సాధించారని చెప్పవచ్చును. ఉపాంత ప్రయోజన విలువ సిద్ధాంత పరివృద్ధిలో వీరు శ్రమ విలువ సిద్ధాంతాన్ని పరిగణనలోనికి తీసుకొనిన తరువాత ఆ సిద్ధాంతమును బలహీనమైనదిగా వారు భావించారు. శ్రమ మీద ఓక్కువ ఖర్చు పెట్టినంత మాత్రమున వస్తు విలువ పెరగదని ఆ వస్తువు వినియోగదారునికి కలుగజేసే ప్రయోజనంలో పెరుగుదలే డిమాండును పెంచుట ద్వారా విలువను పెంచుతుందని వివరించారు. ఉపాంత ప్రయోజన విలువ సిద్ధాంతం పరివ్యాప్తిలో వాల్రాస్ కన్నా మెంజర్ జేవాన్స్‌లు ఎక్కువ కృషి చేశారు. వాల్రాస్ సాధారణ సమతౌల్య సిద్ధాంతం పై ఎక్కువ దృష్టి సారించుటతో ఉపాంత ప్రయోజనాన్ని డిమాండు ఫలానికి ప్రాతిపదికగా తీసుకున్నారు. వినిమయపు విలువ నిర్ధారణలో ఉపాంత ప్రయోజన భావనను అనుసరించుట ద్వారా వినియోగదారుడు గరిష్ట ప్రయోజనాన్ని ఏ విధంగా పొందుతారో ప్రత్యేకంగా వివరించటమేగాక ఉపాంత సూత్రాన్ని ఉత్పత్తి పంపిణీ ప్రక్రియలకు కూడా అనువర్తింప చేశారు. ఉపాంత మరియు మొత్తము భావనలు వినియోగ వస్తువుల యెడల మాత్రమే కాక మూలధన వస్తు ఉత్పత్తిలోకూడా ప్రాముఖ్యాన్ని కలిగి ఉన్నాయి. మూలధన వస్తువులు ప్రత్యక్షంగా వినియోగదారునికి ప్రయోజనాన్ని కలుగ చెయ్యనప్పటికీ ఉత్పత్తి ప్రక్రియలో ఉత్పత్తిదారుల ప్రయోజనాన్ని అవి పరిరక్షిస్తాయి. కావున మెంజర్ మూలధన వస్తువులను వినియోగ వస్తువుల కన్నా ఉన్నత స్రేణికి చెందిన వస్తువులుగా అభివర్ణించారు. మూలధన వస్తువుల విలువ ఏ వస్తు ఉత్పత్తిలో అవి వినియోగించబడుతున్నాయో ఆ వస్తువులు కలుగచేసే ఉపాంత ప్రయోజనము పై ఆధారపడి ఉంటాయని వీరు భావించారు. మెంజర్ మహాశయుడు ఎక్కువ ఆత్మాశ్రయ అంశాల ఆధారంగా వ్యక్తుల అనుభూతులు ప్రాతిపదికగా చేసుకొని వస్తు శ్రేణులను, ఆదాయ పునః పంపిణీలను, ఉత్పత్తి కారకాలను వివిధ శ్రేణులుగా విభాగించారు. కాని ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతమును మాత్రమే ఎక్కువ ఆత్మాశ్రయ విలువ అంశాల ఆధారంగా రూపొందించలేకపోయారు. ఉపాంత ప్రయోజన విలువ సిద్ధాంతం రూపొందించిన 20 సంవత్సరాలకు గాని ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతము పరివ్యాప్తి కాలేకపోయినది.

ఏమైనప్పటికీ ఉపాంతవాదులు రూపొందించిన పైన పేర్కొన్న వివిధ సిద్ధాంతాలు చాలా నెమ్మదిగా ప్రాచుర్యాన్ని పొంది సంప్రదాయ సిద్ధాంతాలకు ఒక ప్రత్యామ్నాయంగా మారటం జరిగింది. ఉపాంతవాదులు ఉపాంత భావనను అన్ని ఆర్థికాంశాలకు చెప్పించి అన్ని ఆర్థికాంశాలను ఏకీకరణ చేయగల శక్తిగా ఉపాంత వాదాన్ని రూపొందిచారు. ఉపాంతవాద సిద్ధాంతాలు ఓక్కువ సాంప్రదాయ ప్రమేయాల పైన రూపొందుట వలన కాలగతిలో ఉపాంత సిద్ధాంతాలన్నీ సంప్రదాయ ఆర్థిక సిద్ధాంతాలలో సమ్మిళితం కాబడినాయి. ఈ కారణంగా ఉపాంతవాదాన్ని సంప్రదాయ ఆర్థిక భావనలకు ఆధునిక అర్థశాస్త్ర భావనలకు సరిహద్దు రేఖగా అర్థశాస్త్ర ఆలోచనా సరళిలో నిలచినది.

మార్షల్ నవ్య సంప్రదాయ వాదాన్ని రూపొందించుటకు ఉపాంతవాదులు బాటను వేసి ఆధునిక అర్థ శాస్త్ర భావాలు రూపొందించబడటానికి ప్రేరకులు అయ్యారు. ఉపాంతవాదులు ఆర్థిక సిద్ధాంతాలన్నింటిని మార్షల్ తన నవ్య సంప్రదాయ వాదంలోనికి చొప్పించి దానిని మరింత స్పష్టంగా రూపుదిద్దారు.

## 8.11. స్వయం సమీక్షా ప్రశ్నలు:

1. ఉపాంతవాదము స్వభావమును వివరించి, దానికి సంప్రదాయ వాదమునకు మధ్య గల సారూప్యాలను వివరించుము.
2. ఉపాంతత్రయం ఉమ్మడి ఆర్థిక ఆలోచనలను విశ్లేషించుము.
3. ఆస్ట్రియా ఆర్థికవేత్తల సిద్ధాంతాలను విశదీకరింపుము.
4. వాల్రాస్ రూపొందించిన సమగ్ర సమతౌల్య నమూనా ప్రాముఖ్యాన్ని తెలుపుము.
5. ఆధునిక అర్థశాస్త్ర సిద్ధాంతాల అభివృద్ధికి ఉపాంతవాదులు చేసిన కృషిని వ్రాయుము.

## 8.12. చదవవలసిన గ్రంథాలు:


1. Mark Blay : Economic Theory in Retr
2. Leo Rosin : The Meaning and Vallidity of Economic Theory
3. I.A. Rima : Development of Economic Analysis
4. Gide & Rest : Attistory of Economic Doctnes
5. L.H. Haney : History of Economic Thought
6. Eric Roll : A History of Economic Thought

పాఠం : 9

# మార్షల్ - నవ్య సంప్రదాయ ఆర్థిక వాదము

## పాఠ్య నిర్మాణ క్రమం:


9.1. ఉపోద్ఘాతము
9.2. మార్షల్ ఆర్థిక సిద్ధాంతాలు
9.3. అర్థ శాస్త్ర పద్ధతుల సమన్వయము
9.4. వినియోగ భావనలు
9.4.1 వినియోగదారుని మిగులు సిద్ధాంతము
9.4.2 డిమాండు వ్యాకోచత్వం
9.5. విలువ - కాల వ్యవధి విశ్లేషణ
9.6. ఉత్పత్తి సిద్ధాంతములు
9.6.1 ప్రాతినిధ్య సంస్థ
9.6.2 ఉత్పత్తి కారకాల నిర్వహణలో ఉద్యమదారుని పాత్ర
9.6.3 వ్యయ విశ్లేషణ
9.6.4 అంతర్గత ఆదాలు
9.7. పంపిణీ సిద్ధాంతములు
9.7.1 ఉపాంత ఉత్పత్తి సిద్ధాంతం
9.7.2 కృత్రిమ భాటకం
9.7.3 లాభాల స్వభావం
9.8. సారాంశము
9.9. స్వయం సమీక్షా ప్రశ్నలు
9.10. చదువవలసిన గ్రంథాలు


## ఉద్దేశ్యం:

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు క్రింది అంశాలను తెలుసుకోగలరు.

ఎ) వివిధ ఆర్థిక వాదనలను మార్షల్ ఏ విధంగా అనుసంధానం చేశారు?

బి) నవ్య సాంప్రదాయ ఆర్థిక వాద ముఖ్య లక్షణాలు.

సి) నవ్య సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థకు స్పష్టమైన రూపం ఏలా ఇచ్చారు?

డి) నవ్య సాంప్రదాయ వినియోగ సిద్ధాంతాలు

ఇ) నవ్య సాంప్రదాయ విలువ నిర్ణయ సిద్ధాంతాలు

ఎఫ్) నవ్య సాంప్రదాయ ఉత్పత్తి సిద్ధాంతాలు

జి) నవ్య సాంప్రదాయ పంపిణీ సిద్ధాంతాలు

హెచ్) నవ్య సాంప్రదాయ ఆర్థిక వాద వైశిష్ట్యము

## 9.1 ఉపోద్ఘాతము:

మార్షల్ 1879లో Economics of industry అనే గ్రంథాన్ని 1893లో Principles of Economics అనే గ్రంథాన్ని 1919లో Industry and Trade అనే గ్రంథాన్ని 1923లో Money Credit and Commerce అనే ప్రముఖ గ్రంథాన్ని రచించారు. 20వ సతాబ్దపు ఆరంభంలో వివిధ ఆర్థిక సిద్ధాంతాలలో ఉన్న వైవిధ్యాలను అన్రసంధానం చేసి మొత్తం ఆర్థిక సిద్ధాంతాలను లక క్రొత్త వ్యవస్థగా రూపు దిద్దడానికి మార్షల్ కృషి చేశారు. బ్రిటీషు సంప్రదాయవాదం ప్రాథమిక సూత్రానుసారం చాలా విశిష్టమైనదిగా భావించిన మార్షల్ సంప్రదాయ వాదముల సూత్రాలను ప్రాతిపదికగా తీసుకొని వివిధ సాంప్రదాయ సిద్ధాంతాలలో ఉన్న వైవిధ్యాలను తొలగించి సంప్రదాయ సిద్ధాంతాలు ంవైతే మారిన ఆర్థిక వాతావరణానికి సరిపోవో దానిని అదే విధంగా ఏవైతే పెక్కు విమర్శలకు లోనైనవో, బలహీనంగా ఉన్నాయో వాటిని తీసివేసి చారిత్రక వాదం, సామ్రాజ్య వాదం, ఉపాంత వాదం మరియు ఇతర వాదాలలో వృద్ధిపరచబడి నూతన పరిస్థితులకు అనుగుణంగా ఉన్న సిద్ధాంతాలన్నింటిని సాంప్రదాయ వాదముల సూత్రాలలో మిళితం చేయుట ద్వారా నూతన పరిస్థితులకు అనుగుణమైన నవ్య సంప్రదాయ వాదాన్ని మార్షల్ అనుసంధాన ప్రక్రియ ద్వారా రూపొందించగలిగారు. వివిధ ఆర్థిక వాదనలలోని విశిష్టతను సిద్ధాంతాలకు అనుసంధానం చేయుట ద్వారా మార్షల్ ఆధునిక అర్థ శాస్త్ర సూత్రాల అభివృద్ధికి బాటవేశారని చెప్పవచ్చు.

మార్షల్ నవ్య సాంప్రదాయ ఆర్థిక ఆలోచనా విధానానికి పితామహుడని చెప్పవచ్చు. ఇటాలియన్ల దుర్భర జీవన పరిస్థితులను, దారిద్ర్యమును స్వయంగా పరిశీలించిన అనుభవం మార్షల్‌ది. దారిద్ర్య విమోచనానికి అసలు అవకాశం ఉన్నదా అని మార్షల్ ఆలోచించేవాడు. దారిద్ర్యమునకు, బాధలకు గల కారణాలను మార్షల్ అన్వేషించాడు. 1870వ సం॥ ఆర్థిక తత్వ విచారణములో ఒక నూతన మలుపుకు నాంది పలికినది. ఆ సంప్రదాయం ఆర్థిక వేత్తల యుగానికి ముగింపు పలికి నూతన ఆర్థిక వాదములు రూపు దిద్దుకొనుట ప్రారంభించినవి. దీనిలో మొదటిది నవ్య సాంప్రదాయ ఆర్థిక వాదముగా పిలువబడినది. దీని లక్షణము స్వభావము సూక్ష్మ మరియు స్థూల అర్థశాస్త్రాల మధ్య సన్నిహిత బంధంగా చెప్పబడినది. రెండవది ఉపాంత వాదము. ఇంగ్లండ్, ఆస్ట్రియా, ఫ్రాన్సులలో ఆత్మాశ్రయ వాదులు సంప్రదాయవాద ప్రమేయాల ఆధారంగా ఉపాంత వాదము రూపొందినది. ఉపాంత వాదానికి చెందిన కొందరు ఆస్ట్రియా ఆర్థికవేత్తలు గణిత శాస్త్ర సూత్రాల ఆధారంగా ఆర్థిక సిద్ధాంతాల నిర్మాణము గావించిరి. ఉపాంతవాదుల ఆత్మాశ్రయ వాదాన్ని, ఆస్ట్రియా ఆర్థికవేత్తల గణిత వాదనలను సనాతన సంప్రదాయ ఆర్థిక సిద్ధాంతాలతో మిళితం చేసి, మార్షల్ ఒక నవ్య సాంప్రదాయ ఆర్థిక వాదనను రూపుదిద్దెను.

## 9.2. మార్షల్ - ఆర్థిక సిద్ధాంతాలు:

అర్థ శాస్త్రానికి విశిష్టమైన నిర్వచనాన్ని పరిధిని, అధ్యయన పద్ధతుల గురించి సమన్వయ భావనలను మార్షల్ ప్రతిపాదించారు. ఆర్థిక వ్యవస్థ సమగ్ర స్వరూపాన్ని ఆర్థిక వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య గల సంబంధాలను శాస్త్రీయంగా తెలియపర్చుట ద్వారా ఒక సమస్యాత్మక అర్థ శాస్త్రాన్ని నూతన దృక్కోణంలో ప్రపంచానికి అందించాడు. మార్షల్ అనుసరించిన అర్థశాస్త్రం మానవాది ఆర్థిక కార్యకలాపాల గురించి వివరిస్తూ అతని ఆర్థిక ప్రవర్తన పై ఇతర సామాజిక అంశాల ప్రభావాన్ని

తెలియపరుస్తూ మానవుడు తన శ్రేయస్సును ఏ విధముగా గరిష్టం చేసుకుంటాడో తెలియపరిచెను. ప్రధానంగా మార్షల్ రెండు విభిన్న ఆర్థిక అంశాల మధ్య సమన్వయం ఎలా జరుపబడుతుందో వివరించెను. ఉదాహరణకు సంపద, శ్రేయస్సు అంశాలు విభిన్నమయినవి. ఈ రెండూ మానవుడు భౌతిక సంపదను తన శ్రేయస్సును పెంపొందించుటకు ఏ మార్గాల ద్వారా ప్రయత్నిస్తాడో వివరంగా తెలియజేశాడు. అదే విధంగా మానవుని ఆర్థిక ప్రవర్తన అతని సాధారణ ప్రవర్తన పై ఎలాంటి ప్రభావాలను చూపుతుందో కూడా మార్షల్ వివరించారు.

అర్థ శాస్త్రానికి విశిష్టమైన నిర్వచనాన్ని, పరిధిని అధ్యయన పద్ధతుల గురించి సమన్వయ భావనలను మార్షల్ ప్రతిపాదించారు. ఆర్థిక వ్యవస్థ సమగ్ర స్వరూపాన్ని ఆర్థిక వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య గల సంబంధాలను శాస్త్రీయంగా తెలియపర్చుట ద్వారా ఒక సమస్యాత్మక అర్థ శాస్త్రాన్ని నూతన దృక్కోణంలో ప్రపంచానికి అందించాడు. మార్షల్ అనుసరించిన అర్థశాస్త్రం మానవాది ఆర్థిక కార్యకలాపాల గురించి వివరిస్తూ, అతని ఆర్థిక ప్రవర్తన పై ఇతర సామాజిక అంశాల ప్రభావాన్ని తెలియపరుస్తూ మానవుడు తన శ్రేయస్సును ఏ విధముగా గరిష్టం చేసుకుంటాడో తెలియపరిచెను. ప్రధానంగా మార్షల్ రెండు విభిన్న ఆర్థిక అంశాల మధ్య సమన్వయం ఎలా జరుపబడుతుందో వివరించెను. ఉదాహరణకు సంపద, శ్రేయస్సు అంశాలు విభిన్నమయినవి. ఈ రెండూ మానవుడు భౌతిక సంపదను తన శ్రేయస్సును పెంపొందించుటకు ఏ మార్గాల ద్వారా ప్రయత్నిస్తాడో వివరంగా తెలియజేశాడు. అదే విధంగా మానవుని ఆర్థిక ప్రవర్తన అతని సాధారణ ప్రవర్తన పై ఎలాంటి ప్రభావాలను చూపుతుందో కూడా మార్షల్ వివరించారు.

మార్షల్ తన 'అర్థశాస్త్ర సూత్రాలు' అనే గ్రంథంను ఆరు భాగాలుగా వివరించారు. మొదటి రెండు విభాగాలలో అర్థశాస్త్ర నిర్వచనము, పరిధి సూత్రాలు స్వభావం, అర్థ శాస్త్ర పద్ధతులు, ఇతర సామాజిక శాస్త్రాలతో గల సంబంధం మొదలగు ప్రాథమిక అంశాలు తెలియపరిచారు. మూడవ భాగంలో వినియోగమునకు సంబంధించిన అంశాలను, నాల్గవ భాగంలో ఉత్పత్తి సిద్ధాంతాలను, ఐదవ భాగంలో విలువ సిద్ధాంతమును, పంపిణీ సిద్ధాంతము మరియు జాతీయ ఆదాయ అంశాలను ఆరవ భాగంలో వివరించారు. ఈ విధంగా అర్థశాస్త్ర సమగ్ర స్వరూపాన్ని తన గ్రంథంలో ఆవిష్కరించెను. అర్థ శాస్త్రాన్ని నియమాల సిద్ధాంత సూత్రాల సంగమంగా వర్ణిస్తూ అదే సమయంలో దానిని మానవ ప్రవర్తనకు సంబంధించినదిగా అభివర్ణించెను.

మార్షల్ తన నిర్వచనంలో సంపద కంటే సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. సంపదే మానవ లక్ష్యం కాదని, అది లక్ష్య సాధనకు ఉపకరించే సాధనం మాత్రమేనని వనవ సంక్షేమం సాధించాల్సిన లక్ష్యమని మార్షల్ ప్రకటించాడు. "సామాన్య జీవితంలో వనవ ప్రవర్తన అధ్యయనమే అర్థ శాస్త్రమని మానవ సంక్షేమం సాధించడానికి, దాన్ని సంపాదించడానికి అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చే ప్రయత్నంలో వైయుక్తిక సామాజిక ప్రవర్తన తీరును అర్థశాస్త్రం పరిశీలిస్తుంది. అనగా సంపదను వ్యక్తి ఎట్లా ఉత్పత్తి చేస్తాడు, ఎట్లా వ్యయం చేస్తాడు, అది సాజంలోని వివిధ మార్గాల మధ్య ఎట్లా వినిమయం, పంపిణీ చేస్తుందనే విషయాన్ని అర్థ శాస్త్రం అధ్యయనం చేస్తుందని మార్షల్ భావన. అదే విధంగా అర్థ శాస్త్ర పద్ధతుల విషయంలో మార్షల్ నిగమన, ఆగమన పద్ధతులలో వివిధ సిద్ధాంతాల విశ్లేషణ జరిపారు. అర్థ శాస్త్రాన్ని ప్రతిపాదనాత్మక అర్థ శాస్త్రంగాను, నిర్దేశాత్మక అర్థశాస్త్రంగా కూడా ప్రతిపాదించారు. ఆర్థిక విశ్లేషణలోని రెండు శాఖలను అనగా సూక్ష్మ మరియు స్థూల ఆర్థిక విశ్లేషణలను రెండింటిని మార్షల్ ప్రతిపాదించి, సిద్ధాంతాలను రూపొందించెను. అదే విధంగా రెండు కారకాల మధ్య గల సంబంధాన్ని వివరించే పాక్షిక సమతౌల్యాన్ని మొత్తం వ్యవస్థ పై పరిశీలన జరిపే సమగ్ర సమతౌల్య విస్లేషణను వివరించెను. అలాగే అర్థశాస్త్రాన్ని నిర్దిష్ట కాలంలో వివరించబడే నిశ్చల మరియు కాలానుగుణంగా కలిగే మార్పులను వివరించు చలన అర్థ శాస్త్రంగాను వివరించెను. వినియోగదారుని ప్రవర్తనా సిద్ధాంతంననుసరించి కార్డినల్ ప్రయోజన విశ్లేషణననుసరించి, డిమాండ్ సిద్ధాంతాన్ని, డిమాండ్ వ్యాకోచత్వాన్ని సమగ్రంగా వివరించెను. నవ్య సంప్రదాయ ఉత్పత్తి ఫల భావనను, స్థాయి ప్రతిఫల సూత్రాలను, వ్యయ రాబడుల విశ్లేషణను, ప్రతి సంస్థ మరియు పరిశ్రమ వివిధ రీతులలో సమతౌల్య స్థితి, పరిస్థితులను,

వివిధ మార్కెటులు ముఖ్యంగా సంపూర్ణ పోటీ మార్కెటు, ఏకస్వామ్య మార్కెటు పరిస్థితులను మరియు ఉత్పత్తి కారకం ఉపాంత ఉత్పాదకతా సూత్రాలననుసరించి వివిధ ఉత్పత్తి కారకం ధర నిర్ణయ సిద్ధాంతాలను కృత్రిమ భాటక భఆవనను, లాభాలు స్వభావాలను సమన్వయాత్మకముగా వివరించెను. ఈ అంశాల ప్రాతిపదికగా మార్షల్ ఒక సమన్వయాత్మకమన దృక్పథం గల ఆధునిక అర్థ శాస్త్ర విశ్లేషణకు ఆద్యులు కాగలిగారని చెప్పవచ్చు.

## 9.3 అర్థ శాస్త్ర పద్ధతుల సమన్వయము:

అర్థ శాస్త్ర విశ్లేషణకు రెండు పద్ధతులను మార్షల్ వివరించారు. ్వట నిగమన మరియు అగమన పద్ధతులు. ఏదో ఒక ప్రమేయాన్ని ఆధారంగా చేసుకొని తన్మూలంగా వచ్చే ఫలితాలను తెలుసుకొని సిద్ధీకరించడాన్ని నిగమన పద్ధతిగా పేర్కొన్నారు. ఇందులో గల ప్రమేయాలు, తార్కి, మానసిక విశ్లేషణ ద్వారా నిజమైనవిగా భావించడం జరుగుతుంది. ఉదాహరణకు గరిష్ట లాభార్జనే వ్యాపారస్తుని ధ్యేయంగా ప్రమేయం తీసుకుంటే ధర ఉపాంత వ్యయానికి సమానమవుతుందనే సిద్ధాంతం వస్తుంది. అలాగే క్షీణోపాంత ప్రయోజనాన్ని ప్రమేయంగా తీసుకొని ధర తగ్గితే డిమాండు పెరుగుతుందనే సిద్ధాంతం ప్రతిపాదించబడినది. ఇలా ప్రమేయాల ఆధారంగా సిద్ధాంతాలను రూపొందించు పద్ధతే నిగమన పద్ధతి. ఇందులో ఆలోచనాత్మక మరియు ఎనలిటికల్ విధానం ఉంటుంది. అందువల్ల దీనిని ఆలోచనాత్మక మరియు ఎనలిటికల్ పద్ధతని కూడా అంటారు. ఈ నిగమన పద్ధతిని క్లిష్టమైన విశ్లేషణకు చాలా ఉపయోగపడుతుంది. ఖచ్ఛితమైన నిర్ణయాలను తర్కము, గణితము రెండు పద్ధతులను ఉపయోగించి నిర్ణయాలు రాబట్టవచ్చు. అయితే ఇందులో గల ప్రమేయాలు వాస్తవం కాకపోవచ్చు. మారుచున్న పరిస్థితులు ప్రమేయాలకు సంబంధం లేకపోవచ్చు. సార్వజనీన సూత్రాలను దీని ద్వారా నిర్మించడం సాధ్యపడదు. ఎందుకంటే నిర్ణయాలను పరీక్షించుట అంత సులభం కాదు.

అర్థ శాస్త్ర విశ్లేషణలో ఉపయోగించే రెండవ పద్ధతి ఆగమన పద్ధతి. ఈ పద్ధతిలో విషయ పరిశీలన నుండి సిద్ధాంతాలు రూపొందిస్తారు. ఒక సమస్యకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, కారణాలను కనుగొని వాటిని క్రోడీకరించి, దానిని సమగ్రంగా పరిశీలించి సూత్రాన్ని రూపొందిస్తారు. ఉదాహరణకు డిమాండ్ ఈ సమస్యకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి కారణాలను కనుగొని డిమాండు సిద్ధాంతాన్ని రూపొందించారు. దీనినే చారిత్రక పద్ధతని కూడా అంటారు. ఈ పద్ధతి వాస్తవానికి సన్నిహితంగా ఉంటుంది. మారుచున్న పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంతాన్ని రూపొందించవచ్చు. భవిష్యత్ పరిశీలనకు ఉపయోగపడుతుంది. అంతేకాక నిగమన పద్ధతి నిర్ణయాలకు ఇది అవసరం. అయితే సేకరించిన విషయాలు, వివరాలు సమగ్రమైనవిగా, చాలినంతగా లేకపోతే ఈ పద్ధతి ఉపయోగించలేము. అటువంటి సమయాల్లో సంపూర్ణమైన అర్థవంతమైన సిద్ధాంతాన్ని రూపొందించలేకపోవచ్చు. గతంలో ఈ పద్ధతులలో దేనిని అనుసరించాలనే విషయమై బేధాభిప్రాయాలుండేవి. ప్రస్తుతం ఈ రెండూ పరస్పర ఆధారాలుగా భావించటం జరుగుతుంది. కొన్నింటికి నిగమన పద్ధతి, కొన్నింటికి ఆగమన పద్ధతి అవసరముంటుంది. అంతేగాక ఆగమన పద్ధతి వల్ల వచ్చిన నిర్ణయాలను నిగమన పద్ధతి వల్లనే ఋజువు చేయాలి. మనిషికి కుడి, ఎడమ కాళ్ళు రెండూ ఎలా అవసరమో అర్థ శాస్త్రానికి రెండు పద్ధతులూ అవసరఎమే! ఈ రెండింటిని పరిగణిస్తేనే ఆర్థిక సమస్యకు పరిష్కారముంటుందని మార్షల్ అంటాడు. ఈ విషయంలో నిజం లేకపోలేదు. యదార్థాలు లేకుండా సిద్ధాంతాలు నిరుపయోగం, అలాగే సిద్ధాంతాలు లేకుండా యదార్థాలు అర్థ రహితం. అందువల్ల ఆర్థిక సమస్యల విశ్లేషణకు ఈ రెండు పద్ధతులూ అవసరమే!

## 9.4. వినియోగ భావనలు:

మార్షల్ పేర్కొనిన భావనలో వినియోగదారుని మిగులు భావన మరియు డిమాండ్ వ్యాకోచత్వ భావనచాలా ప్రముఖమైనవి. నిజ జీవితంలో వినియోగదారుడు ఈ రెండు భావనలకు సన్నిహితంగా ఉంటాడు. ధర ప్రభావం వల్ల వస్తు

డిమాండ్ చేయటంలోను, చెల్లించే ధర ద్వారా మిగులును పొందాలని భావిస్తాడు. ఈ అంశాల విశ్లేషణఏ వినియోగదారుని మిగులు. ఈ అంశాన్ని సవివరంగా చదువుకుందాం.

**9.4.1 వినియోగదారుని మిగులు సిద్ధాంతం:** వినియోగదారుని మిగులు భావనను డూపిట్ అనే ఆర్థికవేత్త 1874లో ప్రతిపాదించినప్పటికీ మార్షల్ అభివృద్ధిపరచి వెలుగులోకి తెచ్చాడు. నిజ జీవితంలో చాలా వస్తువుల విషయంలో వినియోగదారుడు వాస్తవంగా చెల్లించే ధర. అతడు చెల్లించడానికి ఇష్టపడే ధర కన్నా తక్కువగా ఉంటుంది. ఈ రెండింటికీ మధ్య గల వ్యత్యాసం వినియోగదారుని మిగులుగా చెప్పవచ్చు. మార్షల్ ఈ విషయాన్ని ఇలా వివరించాడు. ఒక వస్తువును కొనుట, మానుటకన్నా దానికి ఇచ్చి ఉండే ధరకు వాస్తవంగా ఇచ్చు ధరకు గల తేడా వినియోగదారుని మిగులు. ఈ విషయంలో అనేక వస్తువులను ఉదాహరణగా చెప్పవచ్చు. ఉప్పు, అగ్గిపెట్టె, వార్తా పత్రికలు మొదలైన వస్తువులకు కొరతగా ఉంది. ప్రస్తుతం ఉన్న ధర కన్నా ఎక్కువ ఇవ్వడానికి వినియోగదారుడు ఇష్టపడతాడు. అగ్గిపెట్టె ధర 0.50 పైసలు ఉంటే కొరత కాలంలో దానిని రూ. 1.00 ఇవ్వడానికి వెనుకాడరు. అందుచేత 0.50 పైసలు (1.00-0.50) మిగులుగా చెప్పవచ్చు. దీనిని క్షీణోపాంత ప్రయోజన సిద్ధాంతం సహాయంతో వివరించవచ్చు. ఒక వస్తువు పరిమాణం పెరిగే కొలది ఉపాంత ప్రయోజనం తగ్గిపోతుంది. అందువల్ల అదనపు యూనిట్ల కోసం తక్కువ ధర చెల్లిస్తారు. ఈ విషయాన్ని క్రింది పటంలో చూడవచ్చు.

| ఆపిల్ పండ్ల సంఖ్య | ఉపాంత ప్రయోజనం (యూనిట్లు) | ధర |
|---|---|---|
| 1 | 10 | 1.00 |
| 2 | 5 | 0.50 |
| 3 | 2 | 0.20 |
| 4 | 1 | 0.10 |

పై పట్టికలో అదనపు ఆపిల్ కోసం చెల్లించే ధర తగ్గడాన్ని గమనించవచ్చు. దీనికి కారణం అదనంగా తీసుకునే వస్తువు నుండి వచ్చే ప్రయోజనం క్షీణిస్తుందని భావించడమే. ఒక్కొక్క పండును వేర్వేరుగా కొంటే మొత్తం రూ. 1.80 పైసలు ఇవ్వాలి. (1.00 + 0.50 + 0.20 + 0.10). కాని నాలుగు పండ్లు ఒకేసారి కొన్న ధర ఒక్కొక్క పండు ధర 4వ పండు ఉపాంత ప్రయోజనమునకు మాత్రమే సమానంగా ఉంటుంది. అనగా 10 పైసలు, నాలుగు పండ్లకు రూ. 0.40 పైసలు మాత్రమే చెల్లిస్తడు. అందువల్ల మిగులును 1.80 - 0.40 = 140గా చెప్పవచ్చు.



పై పటంలో DD డిమాండ్ రేఖ. OM వస్తు పరిమాణాన్ని, OP ధర వద్ద కొనడం జరిగింది. ఈ స్థాయిలో చెల్లించే ధర మొత్తం (OP x OM), OMSP కాని, OM వస్తు పరిమాణానికి, OMSD చెల్లించి ఉండేవారు. అందుచేత OMSD - OMSD = PDSను మిగులుగా చెప్పవచ్చు. వస్తువు ధర పెరిగితే మిగులు తగ్గుతుంది. ధర తగ్గితే మిగులు పెరుగుతుంది. ఆర్థిక పురోగతి, సాంకేతిక పరిజ్ఞానం వల్ల వస్తువులు చౌకగా లభ్యమవుతుండుటం వల్ల మిగులు ఎక్కువగా ఉంటుందని చెప్పవచ్చు. ఈ మిగులు భావనలో ఏకస్వామ్యదారుడు ధర నిర్ణయిస్తాడు. వినియోగదారుడు ఎక్కువ ధరను చెల్లించడానికి ఇష్టపడే వస్తువు పైనే ధర ఎక్కువగా నిర్ణయిస్తాడు. పన్నులు విధింపు, అంతర్జాతీయ వర్తకం నుండి వచ్చు లాభాలను కొలుచుటకు ధర తగ్గుట వల్ల వచ్చే ఆర్థిక శ్రేయస్సు కొలుచుటకు ఈ సిద్ధాంతం చాలా ఉపయోగపడుతుంది.

ఈ సిద్ధాంతము అనేక ప్రమేయాలు ఆధారంగా చేయబడింది. ద్రవ్య ఉపాంత ప్రయోజనం, వినియోగదారుని అభిరుచులు, అలవాట్లు మారవని, అలాగే ప్రయోజనాన్ని కొలవవచ్చని, వస్తువు ప్రయోజనం ఆ వస్తువు పరిమాణం పైనే ఆధారపడి ప్రతి వస్తువు స్వతంత్ర వస్తువని చెప్పబడింది. ఊహించిన ప్రయోజనం వాస్తవంగా ప్రయోజనం సమానంగా ఉంటుందని, మార్కెటు వినియోగదారుని మిగులు లెక్క కట్టేటప్పుడు వివిధ వినియోగదారులలో తేడాలు విస్మరించబడాలని మరో ప్రమేయం. అయితే ఈ సిద్ధాంతంలో వివరించిన ప్రమేయాలన్నీ నిజం కాకపోవచ్చు. ప్రయోజనాన్ని కొలవలేము. ద్రవ్య ఉపాంత ప్రయోజనం స్థిరంగా ఉంటే సిద్ధాంతం వాస్తవం కావచ్చు. కాని ద్రవ్య ఉపాంత ప్రయోజనం వస్తువుల పై ఖర్చు పెరిగే కొలదీ డబ్బు తగ్గడం వల్ల పెరగవచ్చు. అంతేకాక వస్తువులు ప్రత్యామ్నాయ వస్తువులను కలిగి ఉంటాయి. దాంతో అదే వస్తువును ఉపయోగిస్తాడని ధర తగ్గుతుందని భావించడం సాధ్యం కాదు. వివిధ వినియోగదారుల ఆదాయంలో, అభిరుచులు అలవాట్లలో తేడాలుంటాయి. అందుచేత మార్కెటు వినియోగదారుని మిగులును కనుగొనుట కష్టంతో కూడిన పని. అందువల్ల ఈ సిద్ధాంతం ఊహాజనితమైనదని, అవాస్తవికమైనదని విమర్శ ఉంది. అయినప్పటికీ పరిసరాల అవకాశం వల్ల వినియోగదారుని మిగులు లభఅయమవుతున్న విషయం నిర్వివాదాంశము.

**9.4.2 డిమాండ్ వ్యాకోచత్వం:** అర్థ శాస్త్రానికి మార్షల్ అందించిన మరొక ముఖ్య భావన జిమాండ్ వ్యాకోచత్వం, వస్తువు డిమాండ్‌కు, వస్తువు ధరకు మధ్య గల సంచలనాత్మక సంబంధమును డిమాండు వ్యాకోచత్వం అంటారు. ధర కొంత తగ్గినపుడు డిమాండు పరిమాణంలో మార్పు పెరిగిందా, తగ్గిందా మరియు ధర పెరిగితే డిమాండు ఎంత తగ్గింది లేక ఎంత పెరిగింది అనే విషయం పై డిమాండు వ్యాకోచత్వం ఆధారపడి ఉంటుంది. దీనిని ఇలా కనుగొనవచ్చు.

$$\text{డిమాండు వ్యాకోచత్వం} = \frac{\text{డిమాండులో వచ్చిన అనుపాతపు మార్పు}}{\text{ధరలో వచ్చిన అనుపాతపు మార్పు}}$$

వ్యాకోచత్వాన్ని మూడు కారకాలుగా విభజించడం జరిగింది. అవి:

1. ధర డిమాండ్ వ్యాకోచత్వం
2. ఆదాయ డిమాండ్ వ్యాకోచత్వం
3. జాత్యంతర డిమాండ్ వ్యాకోచత్వం

ధర డిమాండ్ వ్యాకోచత్వాన్ని పై సూత్రం ద్వారా కనుగొనవచ్చు. అలాగే ఆదాయంలో వచ్చిన అనుపాతపు మార్పు వల్ల డిమాండ్‌లో వచ్చిన మార్పు ఆదాయ డిమాండ్ వ్యాకోచత్వం వివరిస్తుంది. ఇతర వస్తువుల ధరలలోని మార్పులకు ప్రతిస్పందన వల్ల ఒక వస్తు డిమాండ్‌లో ఏర్పడే మార్పు జాత్యంతర డిమాండ్. దీని వ్యాకోచత్వాన్ని

$$\frac{\text{X వస్తువు డిమాండ్‌లో వచ్చిన మార్పు శాతం}}{\text{X వస్తువు ధరలో మార్పు శాతం}}$$ ద్వారా కనుగొనవచ్చు.

డిమాండ్ వ్యాకోచత్వం కనుగొనుట ద్వారా వచ్చిన విలువలు ఆధారంగా వ్యాకోచత్వాన్ని ఐదు రకాలుగా పేర్కొన్నారు. అవి:

1. ధరలో ఏర్పడిన మార్పు వల్ల వస్తువు డిమాండ్‌లో మార్పు రాకపోవడాన్ని పూర్తి అవ్యాకోచత్వ డిమాండ్ అంటారు. దీని విలువ 0 (సున్నా)గా ఉంటుంది. దీనిని సూచించే డిమాండ్ రేఖ Y అక్షానికి సమాంతరంగా ఉంటుంది.

2. ధరలో వచ్చిన మార్పు కన్నా డిమాండ్‌లో వచ్చే మార్పు చాలా తక్కువగా ఉంటే దానిని అవ్యాకోచత్వ డిమాండ్ అని చెప్పవచ్చు. దీని విలువ 1 కంటే తక్కువగా ఉంటుంది.

3. ధరలో వచ్చిన అనుపాతపు మార్పు డిమాండ్‌లో వచ్చిన అనుపాతపు మార్పు ఒకేలా ఉంటే దాని విలువ 1 కి సమానంగా ఉంటుంది. దీనిని ఏకత్వ వ్యాకోచత్వ డిమాండ్ అంటారు.

4. ధరలో కొద్ది మార్పు ఏర్పడినా వస్తు డిమాండ్‌లో చాలా మార్పు వస్తే దానిని సాపేక్ష వ్యాకోచత్వం అంటారు.

5. కొనుగోలుదార్లు నిర్ణీత ధర వద్ద వస్తువులు కొంటారు. ధరలో ఏ మాత్రం మార్పు వచ్చినా ఆ వస్తువులు కొనకపోవడాన్ని పూర్తి అవ్యాకోచ డిమాండ్‌గా పేర్కొంటారు. అనగా ధరలో ఏ మాత్రం మార్పు వచ్చినా డిమాండ్ అదృశ్యమవుతుంది. దీని వ్యాకోచత్వ విలువ అనంతంగా పేర్కొనవచ్చు.

డిమాండ్ వ్యాకోచత్వాన్ని కొలవడానికి సాధారణంగా ఐదు పద్ధతులు ఉపయోగిస్తారు. అవి:

1. మొత్తం ఖర్చు పద్ధతి
2. బిందు పద్ధతి
3. ఆర్క్ పద్ధతి
4. శాతముల పద్ధతి
5. విలువ పద్ధతి

అయితే మార్షల్ ప్రధానంగా మొత్తం ఖర్చు పద్ధతి మరియు బిందు పద్ధతిని పేర్కొన్నారు. మొత్తం ఖర్చులో ఏర్పడే మార్పు ధర పెరిగితే మొత్తం పెరుగుతుంది. అలాగే ధర తగ్గితే మొత్తం ఖర్చు తగ్గుతుంది. ఇలా ధరలో మార్పు వల్ల మొత్తం ఖర్చులో వచ్చే మార్పును బట్టి వ్యాకోచత్వాన్ని చెప్పవచ్చును. ధరలో మార్పు వల్ల మొత్తం ఖర్చు స్థిరంగా ఉంటే ఏకత్వ వ్యాకోచత్వంగా పేర్కొంటారు. ఈ విధంగా మొత్తం ఖర్చులో మార్పును బట్టి డిమాండ్ వ్యాకోచత్వాన్ని వివరించవచ్చు. అయితే అంకెలతో చెప్పడానికి ఈ పద్ధతి అంతగా సహాయపడదు. ఈ పద్ధతి కేవలం వ్యాకోచత్వం 1కి సమానమని లేదా 1 కంటే తక్కువ, 1 కంటే ఎక్కువ అని మాత్రమే తెలియజేస్తుంది. బిందు పద్ధతిలో డిమాండు రేఖను రెండు అక్షాలను కలుపుతూ గీస్తారు. ఈ రేఖ పై ఏ బిందువు వద్ద వ్యాకోచత్వం కావాలో తెలుసుకొని దిగువ చాపం విలువతో ఎగువ చాపం విలువను భాగిస్తే విలువను తెలుసుకోవచ్చు.

$$\text{బిందు వ్యాకోత్వం} = \frac{\text{దిగువ చాపం}}{\text{ఎగువ చాపం}}$$

అను సూత్రం ద్వారా వ్యాకోచత్వాన్ని కనుగొనవచ్చు. సమీకరణ ద్వారా ప్రతి బిందువు వద్ద విలువను తెలుసుకోవచ్చు.




పై పటంలో ప్రతి బిందువు వద్ద విలువ కావాలంటే పై సూత్రం ద్వారా రాబట్టవచ్చు. C బిందువు వద్ద విలువ కావాలంటే $=\frac{ce}{cd}$ ద్వారా కనుగొనవచ్చు. డిమాండు వ్యాకోచత్వాలన్నీ సాధారణంగా కొనే వస్తువుల స్వభావం బట్టి ఉంటుంది. నిత్యావసర వస్తువులకు, బహుళ ప్రయోజనాలున్న వస్తువుల అవ్యాకోచ డిమాండు ఉంటుంది. వాయిదా వీలున్న వస్తువులకు వ్యాకోచ డిమాండు ఉంటుంది. అర్థశాస్త్రంలో వ్యాకోచత్వ భావనకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. పన్నుల విధింపులో ఏకస్వామ్యదారుడు వస్తు ధర నిర్ణయంలో, అంతర్జాతీయ వ్యాపారంలోను ఈ భావన ఎంతో ఉపయోగపడుతుంది.

## 9.5. విలువ - కాల వ్యవధి విశ్లేషణ:

వస్తువు తయారీకి ఉపయోగించిన శ్రమ పరిమాణమును బట్టి ఆ వస్తువు విలువ నిర్ణయమగునని, శ్రమే విలువకు ఆధారమని, శ్రమే విలువకు కొలమానమని స్మిత్ లాంటి ఆర్థికవేత్తలు ప్రతిపాదించిన శ్రమజన్య మూల్య సిద్ధాంతము వివరిస్తుంది. అయితే శ్రమ ఒకటే వస్తువును తయారు చేయజాలదు. శ్రమతోపాటు అనేక ఇతర ఉత్పత్తి కారకాలైన భూమి, మూలధనం, వ్యవస్థాపన వంటి కారకాల సమిష్టి కృషి వలన మాత్రమే వస్తువులు తయారు అగును అనే అంశాన్ని అనగా ఉత్పత్తి వ్యయాన్ని స్మిత్ శ్రమ విలువ సిద్ధాంతం విస్మరించింది. వస్తువు విలువ లేదా ధర ఆ వస్తువు ఉత్పత్తి వ్యయం పైన ఆధారపడి ఉంటుందని జె.యం. మిల్ రూపొందించిన ఉత్పత్తి వ్యయ సిద్ధాంతం వివరిస్తుంది.

అయితే వస్తువు విలువను నిర్ణయించడంలో దాని ప్రయోజనం కూడా ప్రముఖ పాత్ర వహించుననే విషయాన్ని ఉత్పత్తి వ్యయ సిద్ధాంతం విస్మరించింది. జె.బి. సే విలువ సిద్ధాంతం విలువను నిర్ణయించుటలో ప్రయోజనంనకు ప్రాధాన్యత నిచ్చింది. వస్తువుకు ప్రయోజనం అధికంగా ఉంటే దాని విలువ / ధర కూడా అధికంగానే ఉంటుంది. జీవన్సు మొదలైనవారు ప్రయోజన విలువ సిద్ధాంతమును మెరుగుపరచి, వస్తువు విలువ దాని ఉపాంత ప్రయోజనం పై ఆధారపడి ఉంటుందని

చెప్పారు. అయితే వస్తువు విలువ దాని ప్రయోజనం పైనే కాక దాని ఉత్పత్తి వ్యయం పై కూడా ఆధారపడి ఉంటుంది. పై వివరణను బట్టి వస్తు విలువ కేవలం ప్రయోజనం లేదా కేవలం ఉత్పత్తి వ్యయంగానే నిర్ణయించలేవు. వాస్తవానికి విలువ లేదా ధరకు ఆ వస్తువు యొక్క ప్రయోజనం మరియు ఉత్పత్తి వ్యయం రెండింటి పై ఆధారపడి ఉంటుందని మార్షల్ పేర్కొన్నాడు. జీవన్సు మరియు జె.ఎస్. మిల్‌ల ఆలోచనలను మిళితం చేసి మార్షల్ డిమాండు ప్రయోజనం మరియు సప్లయి (వ్యయ) ఉత్పత్తి సిద్ధాంతమును రూపొందించాడు. డిమాండు సప్లయి (ప్రయోజనం ఉత్పత్తి వ్యయం) శక్తులు రెండు పరస్పరం ఒకదానిపై ఒకటి ప్రభావమును చూపుకొనుట ద్వారా వస్తువు విలువను నిర్ణయించునని మార్షల్ వివరించాడు. డిమాండు సప్లయిలు సమతౌల్యమునకు చేరిన చోట వస్తువు ధర నిర్ణయమగును. అయితే విలువ నిర్ణయంలో ప్రయోజనం పాత్ర ఎంతో ఉత్పత్తి వ్యయం పాత్ర ఎంతో తెలుసుకొనుట కష్టము. వస్తువును కత్తిరించుటకు కత్తెరలోని రెండు కత్తులు అవసరమైనట్లే విలువ నిర్ణయంలో సప్లయి డిమాండ్ రెండూ అవసరమని మార్షల్ అభిప్రాయం. విలువ నిర్ణయ సిద్ధాంతంలో కాల వ్యవధిని ప్రవేశపెట్టిన కీర్తి ఈయనదే. కాలాన్ని అతి స్వల్ప, స్వల్పకాల, దీర్ఘ కాల మరియు అతి దీర్ఘ కాల వ్యవధి అను తరగతులుగా విభజించాడు. అతి స్వల్ప కాలము మరియు స్వల్ప కాల వ్యవధులలో ధర నిర్ణయంలో ప్రయోజనం అనగా డిమాండు ప్రభావం అధికంగా ఉండును. కాల వ్యవధి తక్కువ అయ్యే కొలదీ విలువ పై ప్రయోజనం లేదా డిమాండు ప్రభావం, కాల వ్యవధి పెరిగే కొలదీ సప్లయి లేదా ఉత్పత్తి వ్యయం ప్రభావం విలువ పై అధికంగా ఉంటుందని మార్షల్ అంటాడు. అంటే దీర్ఘకాలంలో సప్లయి మరియు డిమాండులు రెండూ సమతౌల్యమునకు చేరి ధర నిర్ణయమగునని, అసమతౌల్య ధర వద్ద వస్తువు విక్రయించబడునని ఈయన అభిప్రాయం. దీర్ఘ కాలంలో వస్తువు విలువ దాని ఉత్పత్తి వ్యయానికి సమానంగా ఉంటుందని వివరించారు.

వస్తువుల విలువ నిర్ణయించబడిన విధంగానే ఉత్పత్తి కారకాల ధరలు కూడా వాటి డిమాండు మరియు సప్లయిలచే నిర్ణయించబడుతుందని ఈయన భావన. పైన వివరించిన విధంగా విలువను నిర్ణయించు సిద్ధాంతమును రూపొందించుటలో మార్షల్ విశేషమైన కృషి చేయడంలో అతి శయోక్తి ఎంత మాత్రము లేదు. డిమాండు మరియు సప్లయి విలువ సిద్ధాంతమును రూపొందించుటలో ఈయన పై ఫ్రెంచి తత్వవేత్తలు ఆంటోని, ఆగస్టిన్ కార్నట్‌ల ప్రభావం అధికంగా ఉంది. కార్నట్ డిమాండు సప్లయి అంశాలు రెండింటిని గణాంక విశ్లేషణ ద్వారా వివరించాడు. ఈయన వినియోగం లేదా డిమాండు అంశాన్ని ఉపాంత ప్రయోజన విశ్లేషణ సహాయంతో వివరించుటకు గణాంక విశ్లేషణను ఉపయోగించాడు.

సప్లయి అంశం అధ్యయనంలో మార్షల్ సాంప్రదాయ వాదులతో విభేధించాడు. వస్తువు ఉత్పత్తి వ్యయం అంటే ఆ వస్తువు తయారీలో ఉపయోగించిన శ్రమ పరిమాణమే అనే దృక్పధాన్నే సాంప్రదాయ వేత్తలు కలిగి ఉండేవారు. అయితే మార్షల్ శ్రమతో కూడి సహజ వ్యయాలకు అన్ని వ్యయాలతో కూడిన సహజ వ్యయాలకు మధ్య గల తేడాను వివరించాడు.

## 9.6. ఉత్పత్తి సిద్ధాంతము:

అర్థ శాస్త్ర విశ్లేషణలో మార్షల్ వివరించిన సిద్ధాంతాల్లో ఉత్పత్తి సిద్ధాంతాలు ఆచరణీయమనవిగా పేరొందాయి. సంస్థల మధ్య పోటీ ఉన్నప్పుడు సహజ వాతావరణ స్థితి పరిశ్రమలో ఉండటానికి ప్రాతినిధ్య సంస్థ విశ్లేషణ అందులో ఒకటి. అలాగే ఉత్పత్తి నిర్వహణలో ఉత్పత్తి కారకాల నిర్వహణ, ఉత్పత్తిలో వ్యయ విశ్లేషణ, ఆదాలు ఈ సిద్ధాంతాల్లో ముఖ్యాంశాలుగా పేర్కొనవచ్చు.

**9.6.1 ప్రాతినిధ్య సంస్థ:** అర్థ శాస్త్ర వాఙ్మయంలోకి మార్షల్ చే ప్రవేశ పెట్టబడిన మరొక భావన ప్రాతినిధ్య సంస్థ. పరిశ్రమలోని ఒకే వస్తువును అనేక సంస్థలు తయారు చేయుచూ ఉంటాయి. వాటి ఉత్పత్తి వ్యయాలు అనేక రకాలుగా ఉంటాయి. కాబట్టి దీర్గ కాలంలో ఏ సంస్థ ఉత్పత్తి వ్యయం ఆధారంగా ధర నిర్ణయించబడుతుందనేది ప్రధాన సమస్య. ఈ సమస్యను పరిష్కరించుటకు మార్షల్ ఈ భావనను రూపొందించాడు. ఈ ప్రతినిధి సంస్థ ఉపాంత

వ్యయం ఆధారంగా నిర్ణయించబడుతుందని అంటారు. ప్రతినిధి సంస్థను సామాన్య సామర్థ్యంలో నిర్వహించబడుచూ అంతర్గత, బహిర్గత ఆదాలను పొందుచూ దీర్ఘ కాలంగా ఆ పరిశ్రమలో కొనసాగుచూ చెప్పుకోదగిన విజయాన్ని సాధించిన సంస్థగా ఈ సంస్థను మార్షల్ పేర్కొన్నాడు. ప్రాతినిధ్య సంస్థ భావన ఎక్కువగా అపరిపూర్ణ మార్కెట్‌లో ఉంటుంది. అనుభవం మరియు ధర నిర్ణయంలో కీలక పాత్ర వహించే సంస్థ కావడం వల్ల ఆ సంస్థ నిర్ణయ ధర అన్ని సంస్థలు పాటిస్తాయి. సంస్థలు ఒకదానికొకటి పోటీ పడటం వల్ల నష్టాలను గురించి అవన్నీ అనేక విషయాల్లో ఒక ఒప్పందం కుదుర్చుకుంటాయి. ఈ విధంగా సమీప ఏకజాతి వస్తువులై ఉండుట వల్ల ప్రాతినిధ్య సంస్థ నిర్ణయించిన ధరను దాటి మిగతా సంస్థలు పెంచలేవు. ఈ రీతిలో సంస్థలు సాధారణ లాభాలు మాత్రమే పొందే అవకాశం ఉంటుంది. ఏకస్వామ్యం వివరించే రేఖలనే ఇక్కడ కూడా ఉపయోగించి సంస్థ సమతౌల్యాన్ని వివరించవచ్చు. AR రేఖ సంస్థ డిమాండు రేఖ. ఏ సంస్థయినా సమతౌల్య ధరను మించి పెంచితే ఆ సంస్థ అమ్మకాలు పడిపోతాయి. ఒకవేళ ధర తగ్గితే మిగతా సంస్థలు ప్రతిఘటిస్తాయి. అందువల్ల డిమాండ్ రేఖలో వంపు (కింక్) ఏర్పడుతుంది. అందువల్ల ప్రాతినిధ్య సంస్థ యొక్క సమతౌల్య ధరనే అన్ని సంస్థలు పాటిస్తాయి. అయితే రాబిన్స్, రాబర్ట్సన్, కాల్టర్ మొదలగు ఆర్థికవేత్తలు ప్రతినిధి సంస్థ కేవలం ఊహాజనితమైనదని, వాస్తవికంగా ఉండేది కాదని విలువ సిద్ధాంతానికి ఈ భావన అవసరమని విమర్శించారు.

**9.6.2 ఉత్పత్తి కారకాల నిర్వహణలో ఉద్యమదారుని పాత్ర:** ప్రకృతి సృష్టిలో లభించిన వస్తువులకు లేదా పదార్థానికి ప్రయోజనాన్ని కలుగజేయడాన్ని ఉత్పత్తి అంటారు. మానవుడు వస్తువులను సృష్టించలేడు. పదార్థాలను అవసరమైన రీతిలో మార్చుకొని రూప ప్రయోజనాన్ని, స్థాన ప్రయోజనాన్ని, కాల ప్రయోజనాన్ని ఏర్పరచుకొని తృప్తిని పొందుతారు. ఇలా పదార్థాన్ని వస్తువులుగా మార్చడాన్ని ఉత్పత్తి అనవచ్చు ఇలా ఉత్పత్తి చేయడానికి కొందరు వ్యక్తులు లేదా ముడిపదార్థాలు అవసరమౌతుంటాయి. వీటిని ఉత్పత్తి కారకాలంటారు, సాంప్రదాయ ఆర్థికవేత్తల ప్రకారం ఇవి నాలుగు రకాలు. భూమి, శ్రమ, మూలధనం మరియు వ్యవస్థాపన. ఇందులో రెండు కారకాలు శ్రమకు సంబంధించినవి కాగా, మిగతావి వస్తుపరమైనవి. కాలానుగుణంగా ఈ కారకాలకు ఒక్కొక్క సమయంలో ఒకొక్క కారకానికి విలువ ఉంటుంది. మార్క్స్ కాలంలో శ్రమకు ప్రాధాన్యాతనిస్తే ఆధునికవేత్తలు మూలధనానికి ప్రాధాన్యతనిచ్చారు. ఈ కారకాల ఉత్పత్తి ప్రక్రియలో ఉద్యమదారుడు పాత్ర గణనీయమైనది. ఉత్పత్తి నిర్వహణలో ప్రతి కారకంలో గల యూనిట్లన్నీ ఒకేలా ఉండవు. ఉదాహరణకు శ్రమ అనేది శ్రామికులందరి మధ్య ఒకేలా ఉండదు. వారి మధ్య నైపుణ్యం తెలివితేటలు, పద్ధతులు లకేలా ఉండక మారతాయి. భూమి ఒక ప్రాంతంలో ఒక విధమైన సారముంటే మరో ప్రాంతంలో ఇంకో విధంగా ఉంటుంది. అలాగే అన్ని కారకాలు ఇదే విధమైన స్వభావం కలిగి ఉంటుంది. ఉత్పత్తి ప్రక్రియలో లక కారకం నుండి వచ్చే ఉపాంత ఉత్పత్తి మరొక కారకం ఉపయోగించడం వల్ల వచ్చిన ఉపాంత ఉత్పత్తి ఎక్కవగా ఉంటే ఉత్పత్తినిచ్చు కారకానికి బదులుగా ఎక్కువ ఉత్పత్తినిచ్చు కారకాన్ని ఉపయోగిస్తాడు. అనగా ఎక్కువ ఉత్పత్తినిచ్చు కారకాన్ని తక్కువ ఉత్పత్తినిచ్చు కారకానికి బదులుగా ప్రతిస్థాపన చేస్తాడు. ఈ రెండు కారకాల నుండి సమాన ఉత్పత్తి వచ్చే వరకు ప్రతిస్థాపన చేస్తాడు. తద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి రాబడులను పెంచుకుంటాడు.

ఉత్పత్తి కారకాలతో ఎంత ఉత్పత్తి వచ్చింది, ఉత్పత్తి ఫలం ద్వారా తెలుసుకోవచ్చు. అనగా కారకాల వినియోగం వల్ల ఎంత ఉత్పత్తి వస్తుందో దానిని ఉత్పత్తి ఫలంగా పేర్కొనవచ్చు.

$Q = f(a, b, c, d, \ldots\ldots\ldots, n)$ ఈ సమీకరణలో Q అనేది ఉత్పత్తి, a, b, c, d, ............., n అనే కారకాలను ఉపయోగించడం ద్వారా ఇది వస్తుంది. ఈ ఉత్పత్తి ఫలం ఒక నిర్ణీత కాలానికి సంబంధించినది. అందుబాటులో ఉన్న నిర్ణీత సాంకేతిక పరిజ్ఞానం వద్ద తెల్పబడుతుంది. లేకుంటే పరిజ్ఞానంలో మార్పు వల్ల ఉత్పత్తి

ఫలం మారవచ్చు. ఈ ఫలం ద్వారా వచ్చిన విలువలు అనగా ఉపయోగించిన కారకాల అనుపాతంలోనే ఉత్పత్తి వస్తే మొదటి డిగ్రీగా పేర్కొంటారు. కాబ్ డగ్లస్ సజాతి ఉత్పత్తి ఫల సిద్ధాంతం ఇటువంటిదే! ఈ ఉత్పత్తి కారకాలను దీర్ఘ కాలంలో లకలాగా, స్వల్ప కాలంలో ఇంకోలా ఉపయోగిస్తారు. స్వల్పకాలంలో అన్ని కారకాలను ఉపయోగించ వీలుకాదు. ఎందుకంటే భారీ స్థాయిలో ప్లాంటును పెంచడం జరగదు. అందువల్ల కయరొన్ని కారకాలను స్థిరంగా ఉంచి అవసరమైన కారకాల్ని పెంచడం ద్వారా ఉత్పత్తిని కొనసాగిస్తారు. ఇలా చేయడం వల్ల ఉత్పత్తి ఫలం ఏ విధంగా ఉంటుందో చరానుపాత సూత్రం వివరిస్తుంది. ఇలా ఉత్పత్తి కొనసాగించినపుడు ఉత్పత్తిలో వృద్ధి, స్థిర, క్షీణ ప్రతిఫలాలను ఉత్పత్తిదారుడు పొందుతాడని మార్షల్ అంటాడు. అన్ని ఉత్పత్తి కారకాలను దీర్ఘకాలంలో మార్చుకోవచ్చు లేదా ఉపయోగించుకోవచ్చు. కావలసిన పెట్టుబడి మరియు ఇతర అవసరాలను సమ కూర్చుకోవడానికి దీర్ఘకాలంలో అవకాశం ఉంటుంది. దీని వల్ల తరహానుసరించి ప్రతిఫలాలను సంస్థ పొందుతుంది. ఉత్పత్తి కారకాలు మారితే ఆ మార్పు వల్ల వస్తు ఉత్పత్తిలో వచ్చే మార్పులను తరహానుసరించి ప్రతిఫలాలు అంటారు. అన్ని ఉత్పత్తి కారకాలను ఒకే నిష్పత్తిలో పెంచినపుడు ఉత్పత్తి కూడా అదే నిష్పత్తిలో పెరిగితే దానిని తరహానుసరించి స్థిర ప్రతిఫలాలని, అలాగే కారకాలను పెంచినపుడు ఉత్పత్తి ఎక్కువగా వస్తే పెరిగే ప్రతిఫలాలని, అలాగే ఉత్పత్తికారకాలు పెంచిన స్థాయి కన్నా ఉత్పత్తి తక్కువగా వస్తే దానిని క్షీణ ప్రతిఫలాలని అంటారు. ఈ విధంగా ఉత్పత్తి కారకాల నిర్వహణ ఆధారంగా ఉత్పత్తి ఎలా ఉంటుందో తెలుసుకోవచ్చు. ఉత్పత్తి కారకాలను సరైన పంథాలో ఉపయోగించి గరిష్ట ఉత్పత్తిని సాధించుటలో ప్రధాన పాత్ర వహించేది ఉద్యమదారుడే.

**9.6.3 వ్యయ విశ్లేషణ:** ధరల సిద్ధాంతాల్లో ఉత్పత్తి వ్యయాలు ప్రధాన పాత్రను కలిగి ఉంటాయి. ఉత్పత్తి కారకాలను పెంచాలన్నా - ఉత్పత్తి పెంచాలన్నా వ్యయాల స్థాయి పైనే ఆధారపడి ఉంటుంది. వస్తు సేవల సప్లయి వాటి ఉత్పత్తి వ్యయాల పైనే ఆధారపడి ఉంటుంది అనేది సాధారణ విషయం. వస్తువు యొక్క ధర నిర్ణయంలోను, వ్యయాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వ్యయాల్లో మార్పు వల్ల ధరలు, ధరల మార్పు వల్ల డిమాండు, తద్వారా సప్లయి ఒక దానిపై మరొకటి ప్రభావం చూపుతాయి. అందువల్ల ఉత్పత్తి ధరల సిద్ధాంతాల్లో వ్యయాల గురించి తెలుసుకోవడం అవసరం. అర్థ శాస్త్రంలో వ్యయాలను ద్రవ్య వ్యయం, నిజ వ్యయం, అవకాశ వ్యయం, ప్రకటిత - అప్రకటిత వ్యయం మరియు కాలాధారంగా చేసుకొని స్వల్ప కాల వ్యయాలు మరియు దీర్ఘకాలిక వ్యయాలు అని విభజించారు. అలాగే మొత్తం వ్యయాలను చర మరియు స్థిర వ్యయాలుగా విభజించారు. ద్రవ్య వ్యయాన్ని వివిధ ఉత్పత్తి కారకాలను కనుగొని చేయుటకు ఉపయోగిస్తారు. కార్మికులకు చెల్లించు వేతనాలు, ముడి పదార్థాల కొనుగోలు వ్యయాలు, రవాణ, ఇంధన ఖర్చు మొదలగు ద్రవ్య వ్యయాలు, ద్రవ్య వ్యయాలే కాక మానసికమైన, శారీరకమైన శ్రమ, ఒత్తిడి, అవసట, త్యాగాలు, వినియోగం తగ్గించుటలో త్యాగాలు మొలగున్నవిగా మార్షల్ పేర్కొన్నారు. ద్రవ్య వ్యయాలు నిజ వ్యయాలు సాధారణంగా సమంగా ఉండవు. ఉదాహరణకు ఉపాధ్యాయునికి ఇచ్చే వేతనం, కూలీలకు ఇచ్చే వేతనం వారి త్యాగాలను, ప్రయత్నాలను సమం చేసేవిగా ఉండవు. అటువంటి పరిస్థితుల్లో వ్యయ భావన అనేక అసందర్భాలకు దారి తీయవచ్చు. అవకాశ వ్యయం అనగా - పరిమితంగా ఉన్న వనరులకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలుంటాయి. ఒక ఉపయోగంలో దానిని వదులుకుంటే మరొక ఉపయోగం నుండి దానిని ఆకర్షింపవలె. (అందువల్ల ఉత్పత్తి సాధనం యొక్క అవకాశ వ్యయం దానికి ఉండే తరువాత అత్యుత్తమ ప్రత్యామ్నాయ ఉపయోగంలో దాని ఆర్జన). ఈ వ్యయ భావన ఆదాయ పంపిణీ, విలువ నిర్ణయ సిద్ధాంతాల్లో విరివిగా ఉపయోగిస్తారు. అయినప్పటికీ దీనిని నిర్ణయించడం కష్టం. మార్కెటు అసమానతలు, యజమానులకు సరైన పరిజ్ఞానం లేకపోవడం వల్ల అవకాశ వ్యయాన్ని నిర్ణయించడంలో అడ్డంకిగా మారుతాయి. ప్రత్యామ్నాయ ఉపయోగాలు ఆ కారకానికి లేకపోతే అవకాశ వ్యయాలుండవు. ఉత్పత్తి సాధనాలకు గమనశీలత, పరిపూర్ణ పోటీ ఉంటేనే ఈ వ్యయాలుంటాయి.

వ్యయ భావనలో ఉత్పత్తికి అయ్యే వ్యయాలను ప్రకటిత, అప్రకటిత వ్యయాలుగా పేర్కొన్నారు. ఒక సంస్థ

వినియోగించిన కారకాలకు చెల్లించే అద్దెలు, వేతనాలు మొదలైనవి ప్రత్యక్షంగా చెల్లిస్తారు. ఇవే ప్రకటిత వ్యయాలు. అయితే సొంత కారకాలను శ్రమను ఉత్పత్తిలో వ్యయం లేకుండా ఉపయోగిస్తాడు. వాటిని మరొక సంస్థ ఉపయోగిస్తే వేతనాలు, అద్దె రూపంలో ప్రతిఫలం వస్తుంది. అందువల్ల సొంత ఉత్పత్తి ప్రక్రియలో వీటిని ఉపయోగించడం వల్ల అప్రకటిత వ్యయాలంటారు. వ్యయాల మదింపులో ఈ రెండు రకాల వ్యయాలను పరిగణనలోకి తీసుకోవాలి. కాలాన్ని ఆధారంగా చేసుకొని వ్యయాలను స్వల్పకాల మరియు దీర్ఘకాలం వ్యయాలుగా విభజించారు. కాల ప్రభావం ఉత్పత్తి పై ఎక్కువగా ఉంటుంది. స్వల్ప కాలంలో ఉత్పత్తిదారుడు ఎక్కువగా అన్ని కారకాలను ఉపయోగించడం కాని, మార్చడం కాని చేయలేడు. అన్ని మార్చడానికి వీలుపడని కాలమే స్వల్ప కాలం. ఈ కాలంలో చేసే వ్యయాలే స్వల్ప కాలిక వ్యయాలు, స్వల్ప కాలంలో ఒక్కటి లేదా రెండు కారకాలను మాత్రమే మార్చడానికి వీలుంటుంది. స్వల్ప కాలంలో వ్యయాలను స్థిర వ్యయం మరియు చర వ్యయంగా విభజిస్తారు. ప్లాంటు, యంత్రాలు ఇతర సిఅథరముల ధనం యంత్ర తరుగుదల, భీమా ఖర్చులు, శాశ్వత సిబ్బంది జీతాలు మొదలైనవి ఉత్పత్తి తగ్గించినపుడు గాని, పెంచినపుడు గాని స్వల్పకాలంలో వీటి మార్పు జరగదు. అందువల్ల వీటిని స్థిర వ్యయాలు అంటారు. ఉత్పత్తి ఉన్నా లేకపోయినా ఈ వ్యయాలు తప్పనిసరిగా ఉంటాయి. ఈ వ్యయాలనే మార్షల్ అనుబంధ వ్యయాలని, వ్యవస్థాన వ్యయాలని అంటారు. చర వ్యయాలు అనగా చర ఉత్పత్తికి అయ్యే ఖర్చు. చర మూలధనం శ్రామిక వేతనాలు, విద్యుచ్ఛక్తి మొదలైనవి చర వ్యయాల ఉత్పత్తిని పెంచితే వీటిని పెంచాలి. ఉత్పత్తిని తగ్గిస్తే ఇవి తగ్గుతాయి. ఉత్పత్తితోపాటు మారే వ్యయాలు కాబట్టి వీటిని చర వ్యయాలు అంటారు. ఉత్పత్తి చేసే యూనిట్లన్నీ ప్రత్యక్షంగా వీటి మీద ఆధారపడి ఉంటాయి. అందువల్ల వీటిని ప్రత్యక్ష వ్యయాలుగా మార్షల్ పేర్కొన్నాడు. ఉత్పత్తి ప్రక్రియ సగటు చర వ్యయం మొదట్లో తగ్గుతుంది. కాని క్షీణ ప్రతిఫల దశ చేరుకోగానే సగటు ఉత్పత్తి తగ్గి చర వ్యయం పెరుగుతుంది. అయితే సగటు స్థిర వ్యయం మాత్రం ఉత్పత్తి పెరిగే కొద్దీ తగ్గుతూ ఉంటుంది. దీర్ఘ కాలంలో అన్ని వ్యయాలు చర వ్యయాలే, అన్ని ఉత్పత్తి కారకాలను మార్చుకోవడానికి లేదా పెంచుకోడానికి అవకాశం ఉన్న సమయం దీర్ఘ కాలం. అందువల్ల అన్ని కారకాలను వస్తు డిమాండు ఆధారంగా చేసుకొని మార్చుతూ ఉత్పత్తిని సాగిస్తాడు. పాత యంత్రాల స్థానంలో కొత్త యంత్రాలను, అలాగే ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్చుతూ లేదా పెంచుతూ ఉంటాడు. అన్ని వ్యయాలను కలపగా (చర + స్థిర వ్యయాలు) మొత్తం వ్యయం వస్తుంది. (దీర్ఘ కాలంలో చేసే వ్యయాలే దీర్ఘకాలిక వ్యయాలు) ఈ మొత్తం వ్యయాన్ని ఉత్పత్తి చేయుటలో ఉపయోగించిన కారకాలతో గాని, ఉత్పత్తితో గాని భాగిస్తే సగటు వ్యయం వస్తుంది. అధనంగా ఉత్పత్తి కారకం పై చేసే వ్యయం ఉపాంత వ్యయం. మొత్తం వ్యయం = మొత్తం చర వ్యయం + స్థిర వ్యయం.

ఉత్పత్తి కారకం పెరిగిన మొత్తం స్థిర వ్యయంలో మార్పు లేకపోవడాన్ని మొత్తం స్థిర వ్యయం అంటారు. కాని మొత్తం చర వ్యయం మారడం వల్ల మొత్తం వ్యయం మారుతుంది. ఈ చర వ్యయం ఒక దశ దాటాక ఎక్కువ పెరుగుతుంది. ఈ వ్యయాలను సూచించే రేఖలు ఈ క్రింది పటంలో చూడవచ్చు.




చర వ్యయం మొదట తక్కువ రేటులోను, ఆ తర్వాత ఎక్కువ రేటులోను పెరగటం వల్ల ఈ రేఖ కొంత వరకు వక్ర రేఖ మాదిరిగా ప్రారంభంలో పుటాకారం తర్వాత కుంభాకారాన్ని కలిగి ఉంటుంది. TFC రేఖ X - అక్షానికి సమాంతరంగాను, మొత్తం వ్యయ రేఖ (TC) TVC + TFC కలయికతో TVC రేఖకు సమాంతరంగా పైకి పోతుంది. TVC రేఖ మూలం నుండి పెరుగుతుంది. కారణం ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభం నుండి ఈ వ్యయాలుంటాయి. సగటు వ్యయ రేఖలు ధర నిర్ణయంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇవి U ఆకారాన్ని కలిగి ఉంటాయి. సగటు వ్యయం = సగటు స్థిర మరియు చర వ్యయాల మొత్తం. వస్తు ఉత్పత్తికయ్యే మొత్తం వ్యయాన్ని ఉత్పాధిక యూనిట్ల చేత భాగిస్తే సగటు వ్యయం వస్తుంది. సగటు వ్యయం దీర్ఘ కాలంలో కూడా వివరిస్తారు. దీర్ఘ కాలంలో అన్ని చర వ్యయాలే. దీర్ఘ కాలంలో మౌలికమైన మార్పుల వల్ల వ్యయ స్వరూపాలు మారిపోయి స్థిర వ్యయాలు, చర వ్యయాలుగా మారిపోతాయి. ఉన్న యంత్రాల అరుగుదల స్థానంలో కొత్త యంత్రాలు స్థాపించడం, క్రొత్త భవనాల నిర్మాణం, ప్లాంటు కెపాసిటిని పూర్తి స్థాయిలో ఉపయోగించడం మొదలగు మార్పులు చేసుకొని ఉత్పత్తిని పెద్ద ఎత్తున కొనసాగించవచ్చు. ఈ కాలంలో సంస్థ పరిమాణం మార్చి ఉత్పత్తి తరహా మారవచ్చు. విభజించడానికి వీలులేని ఉత్పత్తి కారకాలను విభజించుటకు వీలుపడుతుంది. తరహానుసరించి ప్రతి ఫలాలు ఏర్పడతాయి. ఈ ప్రతిఫలాల ఆధారంగా సగటు వ్యయ రేఖను గీస్తే ఆకారంలో స్వల్పకాల వ్యయ రేఖ కన్నా కొంత మార్పు కనిపిస్తుంది. ఈ రేఖ U ఆకారంగా చిన్న పడవ ఆకారంగా లేదా కప్పే రేఖ (envlop) గా ఉంటుంది. ఈ రేఖ వివిధ సంస్థల స్వల్ప కాల వ్యయ రేఖల స్వభావాలను సూచించే బిందువులను కలపగా ఏర్పడుతుంది. అందువల్ల స్వల్ప కాల వ్యయ రేఖలను కప్పే రేఖగా ఉంటుంది. క్రింది పటం చూడండి.




పై పటంలో $SAC_1$ a బిందువు వద్ద తక్కువ వ్యయాన్ని $SAC_2$ రేఖ పై b బిందువు కనీస వ్యయాన్ని $SAC_3$ మరియు $SAC_4$ పెరుగుచున్న వ్యయాలను (C, D బిందువలు) తెల్పుతున్నాయి. ఈ బిందువులను కలపగా ఏర్పడే రేఖ దీర్ఘకాలిక వ్యయ రేఖ. ఈ రేఖ ఆధారంగా పరిశ్రమలో వ్యయ ప్రక్రియను తెల్పవచ్చు. కనీస వ్యయంతో ఉత్పత్తి దీర్ఘ కాలంలో ఉత్పత్తిని కొనసాగిస్తాయి. $SAC_1$ , $SAC_2$, $SAC_3$ & $SAC_4$ ల వ్యయాలలో $SAC_2$ వద్ద గలల కనీస వ్యయాలతో ఉత్పత్తి సాగుతుంది. ఈ రేఖ మొదట వ్యయం తగ్గి, కనిష్టమై, తర్వాత పెరగడం జరుగుతుంది. ఉత్పత్తి ప్రక్రియలో వ్యయ మరియు ఉత్పత్తి దశలను ఈ రేఖ ద్వారా తెలుసుకోవచ్చు. అందువల్ల ఈ రేఖను ఉత్పత్తిదారుని ప్రణాళిక రేఖ అని కూడా అంటారు.

**9.6.4 అంతర్గత ఆదాలు:** ఉత్పత్తి సంస్థ గాని, పరిశ్రమ గాని పెట్టుబడి ద్వారా లాభాలను పొందాలనేది ప్రధాన ధ్యేయం. ఉత్పత్తిలో ఉండే ప్రయోజనాన్ని పొందటం కోసం ఉత్పత్తి స్థాయిలను పెంచడం జరుగుతుంది. కాలానుగుణంగా ఉత్పత్తి ప్రక్రియలో వినూత్నమైన మార్పులు వచ్చాయి. భఆరీ యంత్రాలు, నూతన పరిజ్ఞానం, ఉత్పత్తి కారకాల్లో మార్పుల ద్వారా ఆదాలను అనుభవించడం జరుగుతుంది. ఈ ఆదాలు అంతర్గతంగా ఉత్పాదిత్వాన్ని విస్తరించడం ద్వారా గాని బహిర్గతంగా గాని ఒకే ప్రాంతంలో అనేక సంస్థలు కేంద్రీకృతం కావడం వల్ల గాని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని ఆదాలు పొందుతారి. వీటినే అంతర్గత మరియు బహిర్గత ఆదాలని అంటారు.

అంతర్గత ఆదాలు అనేవి ఏ ఉత్పత్తి సంస్థయినా తన ఉత్పాదిత స్థాయిని పెంచినపుడు వస్తాయి. ఇవి ఒక సంస్థకు మాత్రమే వస్తాయి. ఈ ఆదాలు సాంకేతికమైనవిగాను, నిర్వహణపరమైనవి, వాణిజ్యపరమైనవి, ద్రవ్య సంబంధమైనవి గాను మరియు నష్టాన్ని భరించగల సంస్థిత వల్ల కలిగే వాటి గాను ఉంటాయి. సాధారణంగా సాంకేతిక ఆదాలను సాంకేతికంగా ఉత్పన్నమయిన ఉత్పత్తి పద్ధతిని వినియోగించడం ద్వారా గాని, సరైన ధరకు యంత్రాలను కొనడం ద్వారా గాని ప్రత్యేకీకరణ ద్వారా గాని వీలవుతుంది. నిర్వహణను విధుల రీత్యా విభిన్న భాగాలుగా విభజించడం అనగా ప్రత్యేకీకరణ వల్ల నిర్వహణ ఆదాలు వస్తాయి. ఉత్పత్తిలో ఉపయోగపడే వస్తు ధరలను కొనడం ద్వారా మరియు అమ్మడం ద్వారా వాణిజ్యపరమన ఆదాలు వస్తాయి. పెద్ద పెద్ద సంస్థలు ఉత్పాధితాన్ని సంస్థ ఇతర రంగాల్లోకి మళ్ళించి, నష్టాలు రాకుండా ఆదాలు పొందేలా చేస్తారు. ఆ రకం ఆదాలను నష్టం భరించే సంస్థిత ద్వారా పొందుతారు. ఇవన్నీ సంస్థ అంతర్గత విస్తరణ లేదా ఇతర మార్పుల వల్ల వస్తాయి.

పరిశ్రమ గాని, సంస్థలు గాని ఒకే ప్రాంతంలో కేంద్రీకరించబడుట వల్ల కలిగే ఆదాలను బహిర్గత ఆదాలు అంటారు. ఒక పరిశ్రమలో మొత్తం ఉత్పత్తి స్థాయి పెరగడం వల్ల, ఆ పరిశ్రమలో భాగమైన ప్రతి సంస్థకు వ్యయం తగ్గినపుడు ఈ రకమైన ఆదాలు వస్తాయి. ఉత్పత్తి సంస్థ కార్యకలాపాల వల్ల కాక దాని బయటి మొత్తం పరిశ్రమలో స్థాయి పెరగడం వల్ల ఇవి సాధ్యమవుతాయి. ఒకే ప్రాంతంలో పరిశ్రమ కేంద్రీకరణ వల్ల ఋణ సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు, నైపుణ్యం గల శ్రామికుల సరఫరా స్థానికంగా లభ్యం కావడం వల్ల అన్ని అనుబంధ సంస్థల్లోనూ వ్యయం తగ్గి ఆదాలను పొందటానికి వీలుంటుంది. ఆ పరిశ్రమకు సంబంధించిన సమాచారం, వాణిజ్య పత్రికల్లోనూ, పరిశోధనా సంస్థల యందు లభ్యమైనపుడు ఖర్చులు తగ్గి, ఆదాలు పెరుగుతాయి. ఈ విధంగా బహిర్గత ఆదాలను సంస్థలు పరిశ్రమలు పొందుతాయి. ఇవన్నీ దీర్ఘకాలంలోనే సాధ్యమవుతాయి. స్వల్ప కాలంలో సంస్థ స్థాయిలో మార్పులు చేయడం కష్టం. అందువల్ల స్వల్ప కాలంలో బహిర్గత ఆదాలు వచ్చే అవకాశం లేదు.

## 9.7. పంపిణీ సిద్ధాంతాలు:

మార్షల్ విలువ సిద్ధాంతం పంపిణీ సిద్ధాంతంతో సంబంధం కల్పించాడు. ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతంలో ఉత్పత్తి కారకం యొక్క విలువను వివరించాడు. ఉత్పత్తి కారకంలో ఒకటైన భూమికి భాటకం ఇవ్వడం జరుగుతుంది. అయితే ఇతర మానవ నిర్మిత కారకాలకు భాటకం ఉంటుందని దీనిని కృత్రిమ భాటకమని అంటాడు. కారకాల ద్వారా వచ్చిన ఉత్పత్తి నుండి లాభాల స్వభావాన్ని కూడా విశ్లేషించడం మరో అంశం. ఇవన్నీ క్రింది పాఠాల్లో వివరించడం జరిగింది. మార్షల్ ఉద్దేశ్యంలో విలువ సిద్ధాంతానికి పంపిణీ సిద్ధాంతానికి అన్యోన్య సంబంధం ఉంటుందనీ, సాధారణ విలువ సిద్ధాంతంలో ఒక భాగంగానే పంపిణీ సిద్ధాంతం ఉంటుందని భావించాడు. ఉత్పత్తి సాధనాలకు ప్రతిఫలం నిర్ణయించుట అనునది వస్తువు ధర నిర్ణయం వలే జరుగుననీ, ఉత్పత్తి సాధనాలకు ధరలను నిర్ణయించి ప్రతి ఫలమును చెల్లించుట ద్వారా జాతీయోత్పత్తి ఉత్పత్తి సాధనాలకు పంపిణీ చేయబడుతుంది. ప్రతి ఉత్పత్తి సాధనం యొక్క ప్రతిఫలం దాని సప్లయి మరియు డిమాండ్‌లచే నిర్ణయించబడతాయని అంటాడు. ఉత్పత్తి సాధనం యొక్క డిమాండ్ ధర దాని ఉపాంత ఉత్పాదకత పైన ఉత్పత్తి సాధనం, సప్లయి ధర దాని ఉపాంత వ్యయం పైన ఆధారపడి ఉంటాయి. ఉత్పత్తి సాధనపు ఉపాంత ఉత్పత్తి విలువ దాని వ్యయంనకు సమానమయ్యే వరకు ఉత్పత్తిదారుడు ఆ ఉత్పత్తి సాధనమును ఉపయోగించుకుంటాడు. అయితే ఉత్పత్తి కారకాల సమిష్టి కృషి ఫలితమని అంటారు మార్షల్. అందులో భాగంగా ఉపాంత ఉత్పాదక సిద్ధాంతాన్ని వివరించారు.

**9.7.1 ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతం:** జాతీయాదాయాన్ని ఉత్పత్తి కారకాలైన భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపనం మధ్య భాటకం, వేతనం, వడ్డీ మరియు లాభాలుగా పంపిణీ జరుగుతుంది. ఇలా పంపిణీ జరుగుతుంది. ఇలా పంపిణీ చేయబడిన ఆదాయం వాటికి చెల్లించే ధర లేదా ఉత్పత్తి కారకానికిచ్చే ప్రతి ఫలముగా పేర్కొంటారు. ఇవి ఎలా నిర్ణయింపబడతాయో మార్షల్ వివరించాడు. ఇదే అంశాన్ని జె.బి. క్లార్క్, జీవన్సు మొదలగు వారు కూడా వివరించారు. ఈ సిద్ధాంతంలో క్రింది అంశాలు ఇమిడి ఉన్నాయి. ఒక ఉత్పత్తి కారకానికి చెల్లించే ప్రతిఫలం సాధారణంగా దాని ఉపాంత ఉత్పాదకతకు సమానంగా ఉంటుంది. ప్రతి ఉత్పత్తికారకం ఎంత సంపదను ఉత్పత్తి చేస్తుందో అంత ప్రతిఫలం లభిస్తుంది. అయితే ఒక సాధనం ఉపాంత ఉత్పాదకత కొంత పరిమితిని దాటిన తర్వాత క్షీణించటం ప్రారంభిస్తుంది. అందువల్ల చివరి కారకం నుంటి వచ్చే ఉపాంత ఉత్పత్తి ఆధారంగా చేసుకొని శ్రామికులందరు సామర్థ్యమున్న వారుగా భావించి వారందరికి ఒకే రకంగా వేతనం ఇవ్వబడుతుంది.

ఈ విషయం క్రింది పట్టిక వివరిస్తుంది.

| శ్రామికుల సంఖ్య | ద్రవ్య ఉత్పత్తి యూనిట్లు | ఉపాంత ఉత్పత్తి యూనిట్లు | ధర 2 రూ॥ దగ్గర ఉపాంతోత్పత్తి రాబడి |
|---|---|---|---|
| 1 | 10 | 10 | 20 (10 × 2) |
| 2 | 25 | 15 | 30 (15 × 2) |
| 3 | 35 | 10 | 20 (10 × 2) |
| 4 | 40 | 5 | 10 (5 × 2) |
| 5 | 42 | 2 | 4 ( 2 × 2) |

పై పట్టికలో 3వ శ్రామికుని దగ్గర నుండి ఉపాంత ఉత్పత్తి క్షీణిస్తుంది. 5వ శ్రామికుని ఉపాంత రాబడి రూ॥ **4.00** అందువల్ల శ్రామికుని వేతనము రూ॥ **4.00** మాత్రమే ఉంటుంది. శ్రామికులు అందరూ సమాన స్వార్థమున్న వారైతే అందరికి ఇదే ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ఈ విధంగానే అన్ని ఉత్పత్తి కారకాలకు ఉపాంత ఉత్పత్తికి సమానంగా వేతనం ప్రతిఫలం ఇవ్వబడుతుంది. దీర్ఘ కాలంలో ఉత్పత్తి కారకానికి ఇచ్చే ప్రతిఫలం దాని ఉపాంత ఉత్పాదకతకే కాక సగటు ఉత్పాదకతకు కూడా సమానంగా ఉంటుంది. పరిపూర్ణ పోటీ పరిస్థితులు దీనికి కారణమవుతాయి. ఉత్పత్తి కారకానికి వచ్చే ధర దాని సగటు ఉత్పాదకత కన్నా తక్కువగా ఉంటే యజమానికి లాభాలు వస్తాయి. అందువల్ల ధర సగటు ఉత్పాదకతకు, ఉపాంత ఉత్పాదకతకు సమానం అయ్యే వరకూ శ్రామికుల నియామకం కొనసాగుతుంది. పరిపూర్ణ పోటీ ఉండి కారకాలకు పూర్తి గమన శీలత ఉంటే ఉపాంత ఉత్పాదకత, ఆ ఉత్పత్తి కారకం ఉపయోగపడే అన్ని రంగాల్లో సమానంగా ఉంటుంది.

ఉత్పత్తి సాధనాలను వినియోగించేటపుడు ఉత్పత్తిదారుడు కారకాలను ప్రతిస్థాపన చేస్తూ అన్ని ఉత్పత్తి కారకాల ఉపాంత ఉత్పాదకత సమానంగా ఉండే వరకు ప్రతిస్థాపన చేస్తాడు. ఉదాహరణకు శ్రమ వల్ల వచ్చే ఉపాంత ఉత్పాదకత కన్నా యంత్రాల ఉపాంత ఉత్పాదకత ఎక్కువగా ఉంటే శ్రమ బదులు యంత్రాలను ఉపయోగిస్తారు. అన్ని కారకాల ఉపాంత ఉత్పాదకత సమానం అయ్యేలా ప్రయత్నిస్తారు. ఈ కారకాల ధర, ఆ కారకం ద్వారా వచ్చే నికర ఉత్పాదకతకు సమానంగా ఉంటుంది. ఈ సిద్ధాంతం వాస్తవ రూపం దాల్చాలంటే క్రింది ప్రమేయాలు నిజం కావలసి ఉంటుంది. ఉత్పత్తి కారకాలన్నీ సమాన సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. మిగతా కారకాలు స్థిరంగా ఉంచి, ఒక కారకాన్ని మార్చినపుడే ఇది సాధ్యమవుతుంది. అన్ని ఉత్పత్తి కారకాలు పెంచడానికి లేదా తగ్గించడానికి వీలుంటుంది. ఉత్పత్తి కారకాల కలయిక నిష్పత్తులు మార్చవచ్చు. ఉత్పత్తి పద్ధతులు మారవు. ఉత్పత్తి కారకాలకు గమన శీలత మరియు ఉత్పత్తి కారకాల మధ్య ప్రతిస్థాపన ఉంటుంది. ఉత్పత్తిదారుని ప్రధాన ధ్యేయం గరిష్ట లాభార్జన. ఇది దీర్ఘ కాలానికి వర్తిస్తుంది.

ఈ సిద్ధాంతానికి ఎంత ఖ్యాతి ఉందో అలాగే విమర్శలు కూడా ఉన్నాయి. ఉత్పత్తి అనేది అన్ని కారకాల వల్ల వస్తుంది. అందువల్ల చర కారకాల వల్ల వచ్చే ఉత్పత్తిగా చెప్పలేం. ఉత్పత్తి కారకాలను నియమించే అనుపాత మార్పును సాంకేతిక పరిస్థితులు నిర్ణయిస్తాయి. ఉత్పత్తి యూనిట్లన్నీ ఒకే సామర్థ్యాన్ని కలిగి ఉండవు. గమనశీలత కారకాలకు ఉండకపోవచ్చు. ఉపాంత ఉత్పాదకత తగ్గుతుంది. కాబట్టి ఎక్కువ శ్రామికులకు ఉద్యోగం కల్పించాలంటే వేతనాలు తగ్గించాలి అని ఈ సిద్ధాంతం వివరిస్తుంది. కీన్స్ దీనిని వ్యతిరేకిస్తాడు. వేతనాలు తగ్గిస్తే సమిష్టి డిమాండు తగ్గుతుంది. తద్వారా ఉద్యోగితా స్థాయి తగ్గిపోతుంది. అంతేకాక నిర్ణయ్పబడిన మార్కెటు ధరకు ఉపాంత ఉత్పాదకత సమానమయ్యే వరకు ఉత్పత్తి కారకాలను వినియోగిస్తారని సిద్ధాంతం వివరిస్తుందే కాని ఉత్పత్తి కారకాల ధర ఎలా నిర్ణయింపబడేది వివరించే సిద్ధాంతం కాదని ఉంది. ఆధునిక ఆర్థికవేత్తలు ఉత్పత్తి కారకాల ధరను వాటి డిమాండు సప్లయిలు వాటి ఉపాంత ఉత్పాదకతతో సంబంధం లేకుండా పొందడాన్ని గమనించవచ్చు.

**9.7.2 కృత్రిమ భాటకం:** భాటక సిద్ధాంతం ప్రకారం ప్రకృతి పరంగా లభించిన భూమి మొదలైన వస్తువులకు భాటకం ఉంటుంది. ఆధునిక ఆర్థికవేత్త మార్షల్ భూమికే కాక, ఇతర కారకాలకు వర్తిస్తుందని అంటారు. ఈయన కృత్రిమ భాటకం అనే భావనను అభివృద్ధిపరిచాడు. ఈయన ఉద్దేశ్యంలో కృత్రిమ భాటకం మానవ నిర్మితాలైన యంత్ర సామాగ్రి, భవనాలు, మొదలైన వాటి నుండి వచ్చే ఆదాయాన్ని కృత్రిమ భాటకంగా పేర్కొన్నారు. మానవ నిర్మిత పరికరాలకు కొన్ని సమయాలలో కొరత ఏర్పడుతుంది. దానిని ఉత్పత్తి చేయడానికి కొంత సమయం పడుతుంది. అంత వరకు వాటి సప్లయిని పెంచే అవకాశం ఉండదు. ఇటువంటి స్వల్ప కాల పరిస్థితుల్లో ఉన్న పరికరాలకు అదనపు ప్రతిఫలం ఇచ్చి తీసుకోవలసి ఉంటుంది. అనగా ఆ పరికరాలకు అదనపు రాబడి వస్తుంది. ఈ విధంగా వచ్చే అదనపు రాబడిని కృత్రిమ భాటకమని అంటారు. దీర్ఘ కాలంలో యంత్రాలు గాని ఇతర పరికరాలు గాని తయారు చేసుకోవడానికి లేదా పొందటానికి సమయం ఉంటుంది. కాబట్టి ఈ కాలంలో కృత్రిమ భాటకం ఉండదు. ఈయన కృత్రిమ భాటకం భావనను ఉత్పత్తి వ్యయం దృష్ట్యా కూడా వివరించడం జరిగింది. వస్తువు ఉత్పత్తి చేయడానికి అయ్యే వ్యయాలను స్థిర మరియు చర వ్యయాలుగా విభజించాడు. దీర్ఘ కాలంలో వస్తువు ధరను నిర్ణయించినపుడు ఈ స్థిర మరియు చర వ్యయాలు రాబట్టే విధంగా ఉంటాయి. స్వల్ప కాలంలో మాత్రం వస్తువుకు నిర్ణయించే ధర కనీసం చర వ్యయాలైనా రాబట్టే విధంగా జాగ్రత్తపడాలి. కనీసం చర వ్యయాలైనా రాకపోతే సంస్థను మూసి వేయడం జరుగుతుంది. అంటే సంస్థ ఉత్పత్తి కొనసాగించాలంటే ధర చర వ్యయానికైనా సమానంగా ఉండాలి. స్వల్ప కాలంలో ధర సగటు చర వ్యయం కన్నా ఎక్కువగా ఉంటే కృత్రిమ భాటకం వస్తుంది. అంటే ధరకు సగటు వ్యయానికి మధ్య గల తేడా కృత్రిమ భాటకంగా మార్షల్ వివరించాడు. అర్థ శాస్త్రంలో ఈ విశ్లేషణకు ప్రాముఖ్యత ఉంది.

**9.7.3 లాభాల స్వభావం:** సంస్థగాని, పరిశ్రమ గాని ఉత్పత్తి కొనసాగించడానికి లాభాలు పొందాలి. లాభాలనేవి ఆ సంస్థ పొందే లాభాలు మరియు వ్యయాల పై ఆధారపడి ఉంటాయి. రాబడుల స్వభావం ఆ సంస్థ ఉపయోగించే కారకాల వ్యయం పైనే ఉత్పత్తి స్థాయి మీద ఆధారపడి ఉంటాయి. సంస్థ పరిశ్రమ పొందే లాభాలు నష్టాలు రాబడి ద్వారా వివరించబడతాయి. ఈ లాభాలు మార్కెట్లను బట్టి మారుతాయి. సంపూర్ణ పటీలో ఒకలా అసంపూర్ణ పోటీలో ఇంకోలా ఉంటాయి. మొత్తం రాబడి నుండి మొత్తం వ్యయాన్ని తీసివేస్తే లాభాలు వస్తాయి. మొత్తం రాబడి అనునది ఒక సంస్థ మొత్తం ఉత్పత్తిని విక్రయించిన ధరచే గుణించగా వస్తుంది. మార్కెట్‌లో ఒక వస్తువుకు గల ధర, డిమాండు మరియు సప్లయి బట్టి మారుతుంది. వస్తువు ధర తగ్గితే డిమాండు పెరుగుతుంది, అమ్మకాలు పెరుగుతాయి. తద్వారా అదనపు వస్తువు నుండి వచ్చే రాబడి తగ్గుతుంది. అయితే ఈ రాబడి స్వభావాలు పరిపూర్ణ మార్కెటులో కన్నా అసంపూర్ణ పోటీలో వేరుగా ఉంటుంది. సంపూర్ణ పోటీలో అన్ని సంస్థలు ఒకే ధరను కొనసాగిస్తాయి. ప్రతి సంస్థ నిర్ణీత ధర వద్ద వస్తురాశిని అమ్ముతాయి. ఎంత వస్తు రాశినైనా అదే ధర వద్ద అమ్ముతాడు. అంతే కాకుండా వస్తువు ధర ఆ వస్తువు ఉపాంత రాబడికి సగటు రాబడికి సమానంగా ఉంటాయి. (మొత్తం రాబడి మాత్రం పెరుగుతుంది) అందువల్ల ఈ మూడు అంశాలను (ధర MR, AR) ఒకే రేఖ పై చూపడం జరుగుతుంది. ఈ రేఖ X అక్షానికి సమాంతర రేఖగా ఉంటుంది. వస్తువు ఉత్పత్తి పెరిగి, ధర తగ్గితే లాభాలు తగ్గిపోతాయి. వ్యయాలను మించి రాబడులు రాకపోతే లాభాలు లేకపోవడంతో సంస్థ నష్టాలను ఎదుర్కొనవలసి ఉంటుంది. పరిపూర్ణ మార్కెటులో ఉత్పత్తిదారుడు వస్తువు పై గాని, ధర పై గాని యాజమాన్యం చెలాయిస్తాడి. ఉత్పత్తిదారుని వస్తువులకు పోటీ లేకపోవడం వల్ల ఎక్కువ ధరను నిర్ణయించి లాభాలను పొందాలని చూస్తాడు. ఏకస్వామ్యంలో ఉపాంత రాబడి సగటు రాబడి కన్నా తక్కువగా ఉండవచ్చు. ఈ రేఖలు ఋణాత్మకత వాలును కలిగి ఎడమ నుండి కుడికి క్రిందికి వాలి ఉంటాయి. ఏకస్వామ్యంలో మొత్తం రాబడి వస్తు డిమాండు (అమ్మిన వస్తువులు)ను సగటు రాబడితో గుణిస్తే వస్తుంది. అలాగే మొత్తం వ్యయం AC ని అమ్మిన యూనిట్లతో గుణిస్తే వస్తుంది. ఈ రెండింటి తేడాయే ఏకస్వామ్యదారుని లాభాలు/నష్టాలు ఏకస్వామ్యంతో నష్టాలు రావడం అనేది

అసాధారణ విషయం. ఎందుకంటే లాభార్జన ఉత్పత్తిదారుని ముఖ్యోద్దేశము. లాభాలు వచ్చేలా ధరను గాని, సప్లయిని గాని (ఏదో ఒకటి మాత్రం) నిర్ణయిస్తాడు. అందువల్ల సగటు రాబడి రేఖ సగటు వ్యయ రేఖ కంటే ఎంత తక్కువగా ఉంటే అంత ధరను నిర్ణయిస్తాడు. లాభాలు కూడా అలాగే ఉంటాయి. ఈ విధంగా ఈ రెండు మార్కెట్లలో లాభ స్వభావం వేరువేరుగా ఉంటుంది.

## 9.8. సారాంశము:

మార్షల్ ప్రతిపాదించిన అర్థ శాస్త్ర పునః నిర్మాణ కార్యక్రమం అర్థ శాస్త్రాన్ని మరింత వృద్ధి చేసింది. వివిధ ఆర్థికవాదులు సిద్ధాంతాల విషయంలో ఆయన చేసిన అనుసంధానం, సమన్వయం చాలా ప్రశంసింపదగినదిగా పేర్కొన్నారు. పైన విశ్లేషించిన మార్షల్ భావనలను బట్టి అర్థ శాస్త్ర అభివృద్ధి పై ఈయన ప్రభావం గణనీయంగా ఉందని చెప్పవచ్చు. దాదాపు ఒక తరం కాలం మార్షల్ చేసిన కృషి ఆర్థిక వాఙ్మయమునకు మార్గదర్శకంగా ఉన్నది. పిగూ, ఎడ్జ్‌వర్త్, రాబర్ట్సన్, శ్రీమతి జోన్ రాబర్ట్ సన్, జె. ఎమ్. కీన్స్, మారిస్ బాబ్ వంటి వారి రచనలే ఇందుకు తార్కాణం. ఆధునిక అర్థ శాస్త్ర ఆవిర్భావానికి మార్షల్ ప్రభావం సహజత్వము ఎంతగానో తోడ్పడినదని చెప్పవచ్చు. అయితే మార్షల్ ప్రభావం ఇంగ్లాండ్ మరియు అమెరికా ప్రాంతాలలో విస్తృతంగా ఉన్నది. ఆయన నవ్య సంప్రదాయ ఆర్థిక వాదము ఐరోపా ఖండంలో అంతగా వేళ్ళూనికోలేకపోయినప్పటికీ అర్థ శాస్త్రమును పూర్తి స్థాయిలో ఒక సమగ్ర శాస్త్రంగా అభివృద్ధి చేయుటకు మార్షల్ ఆర్థిక భావనలు ఎంతగానో తోడ్పడినవని చెప్పవచ్చును.

## 9.9. స్వయం సమీక్షా ప్రశ్నలు:

1. నవ్య సంప్రదాయ ఆర్థికవాద వృద్ధికి మార్షల్ చేసిన సమన్వయాత్మక కృషి వివరించుము.
2. మార్షల్ ప్రతిపాదించిన ఉత్పత్తి సిద్ధాంతానికి సంబంధించిన వివిధ భావనలు విశ్లేషించుము.
3. వినియోగదారుని మిగులు సిద్ధాంతం మరియు ప్రాముఖ్యతను తెల్పుము.
4. నవ్య సాంప్రదాయ ఆర్థికవాద పంపిణీ సిద్ధాంత ముఖ్యాంశాలను విశదీకరించుము.
5. మార్షల్ ప్రతిపాదించిన విలువ సిద్ధాంత విశిష్టతను విమర్శనాత్మకంగా వ్రాయుము.

## 9.10. చదువవలసిన గ్రంథాలు:


1. Marshall : Principles of Economics, Macmillan and Co., Ltd., St. Martens Street London, 1947.
2. Mark Blag : Economic Theory in Retrasepect
3. L.H. Honey : History of Economic Thought
4. Eric Roll : History of Economic Thought, Oxford University Press, 1973.
5. T. Gude, C - Rist : History of Economic Doctrines,Oxford University Press, 1973.
6. Newman : The Development of Economic Thought, Surseate Publications, 1986.
7. Shumpeter : The great Economics, Oxford University Press, 1987.

పాఠం - 10

# పిగూ భావనలు

## పాఠ్య నిర్మాణ క్రమం:


10.1. ఉద్దేశ్యము
10.2. ఉపోద్ఘాతము
10.3. A.C. పిగూ సంక్షేమ భావనలు
10.3.1 ప్రాథమిక ప్రమేయాలు
10.3.2 ఉపాంత సాంఘీక నికర ఉత్పత్తి మరియు ఉపాంచ ప్రైవేటు నికర ఉత్పత్తికి మధ్య గల విభేదాలు
10.3.3 పిగూ సంక్షేమ భావనల వైశిష్ట్యం
10.3.4 పిగూ ఉద్యోగితా మరియు వేతన విధానాలు
10.4. వెబ్లన్ వ్యవస్థాపూర్వక వాదము
10.5. ఉన్నత ధనిక వర్గా సిద్ధాంతం
10.6. షుంపీటర్ నవకల్పన లాభాల సిద్ధాంతం
10.6.1. పద్ధతుల విశ్లేషణ
10.6.2. మూలధనము మరియు పెట్టుబడి వృద్ధి - వ్యాపార చక్రాలు
10.6.3. ద్రవ్య సిద్ధాంతం
10.7. సారాంశము
10.8. ముఖ్య పదాలు
10.9. నమూనా ప్రశ్నలు
10.10. అనుబంధ గ్రంథాలు


## 10.1 ఉద్దేశ్యము:

ఈ పాఠ్య భాగము చదివిన తరువాత మీరు ఈ క్రింది ప్రశ్నలు తెలుసుకోగలరు.

సంక్షేమ అర్థ శాస్త్రానికి పిగూ చేసిన కృషి

## 10.2 ఉపోద్ఘాతము:

మార్షల్ ప్రవచించిన నవ్య సాంప్రదాయ వాదము, కీన్స్ రూపొందించిన ఆధునిక అర్థశాస్త్ర భావనలతోపాటు అనేక మంది ఆర్థికవేత్తలు వివిధ దేశాలలో 20వ శతాబ్దంలో ఎన్నో అమూల్యమైన సిద్ధాంతాలను ఆర్థిక భావనలను ప్రపంచ వ్యాప్తంగా రూపొందించడం జరిగింది. వానిలో ప్రధానమైన ఆర్థిక భావనలను ఈ ఖండములో వివరించుటకు ప్రయత్నం జరిగింది. మార్షల్ ఆర్థిక భావనలను ఆధారంగా చేసుకొని పిగూ మహాశయుడు సంక్షేమ అర్థ శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశారు. అదే విధంగా J.B. క్లార్క్ మహాశయుడు ఉపాంతవాదులు వృద్ధి చేసిన ఉపాంత పంపిణీ సిద్ధాంతాలకు మెరుగులు దిద్ది ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతాన్ని ప్రవచించారు. అటులనే విక్సెల్ మహాశయుడు నవ్య సాంప్రదాయ ద్రవ్య

వడ్డీరేటు సిద్ధాంతాలను మరింత అర్థవంతంగా రూపొందించారు. అంతేకాక విక్సెల్, స్వీడిష్ మరియు స్టాక్‌హోమ్ స్కూలు రూపొందించుటకు కారణభూతులైనారు. అదే విధంగా ఎబ్లన్ ఆర్థికవేత్త సామ్యవాద భావనలను ఆధారంగా చేసుకొని వ్యవస్థాపూర్వక వాదాన్ని అర్థశాస్త్రంలో ప్రవేశపెట్టారు. ఫిషర్ నవ్య సాంప్రదాయ బాణిలో ద్రవ్యరాశి మరియు సిద్ధాంతానికి మరింత మెరుగులు దిద్దారు. షుంపీటర్ మహాశయుడు పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థకు క్రొత్త రూపాన్ని ఇస్తూ ఆ ఆర్థిక వ్యవస్థలో క్రొత్త తరం పెట్టుబడిదారి యాజమాన్య పాత్రను వివరించే నవకల్పనల లాభాల సిద్ధాంతాన్ని రూపొందించి ప్రఖ్యాత గాంచారు. ఈ ఆర్థిక వేత్తలు రూపొందించిన వివిధ సిద్ధాంతాలు ఆధునిక అర్థ శాస్త్రాలు వృద్ధి చెందడానికి ఎంతో దోహదపడ్డాయి. కావున ఈ ఆర్థికవేత్తల భావనల గూర్చి క్లుప్తంగా తెలుసుకుందాం.

## 10.3 A.C. పిగూ సంక్షేమ భావనలు:

ఆర్థర్ సిసిల్ పిగూ మార్షల్ మహాశయుని శిష్యులలో ప్రముఖులు. మార్షల్ అనంతరం కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో అర్థరాత్రి ఆచార్యులుగా ఆయన పని చేసి మార్షల్ వారసునిగా అర్థ శాస్త్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆయన ప్రధాన గ్రంథాలుగా Economic Welfare The Theory of Unemployment లను చెప్పవచ్చు. సంక్షేమ అర్థ శాస్త్రాభివృద్ధికి పిగూ తన జీవితాంతం విశేష కృషి చేసి, సంక్షేమ అర్థ శాస్త్రానికి క్రొత్త దృక్పథాన్ని ఇచ్చాడు. అందువల్ల పిగూను సంక్షేమ అర్థ శాస్త్ర పితామహుడుగా పేర్కొనవచ్చు. డా॥ లిటిల్ అనుసారం సంక్షేమ అర్థ శాస్త్రం అను భావనను మొదట ప్రారంభించినది పిగూ మహాశయుడే! ఆర్థిక సంక్షేమ భావనను ఈ విధంగా నిర్వచించాడు. ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ద్రవ్యమును కొలబద్దలోకి తేగలిగిన సాధారణ లేక సాంఘీక సంక్షేమంలోని భాగం అనగా ఆర్థిక వస్తువులు మరియు సేవలు వినియోగించుట వల్ల వ్యక్తి పొందే తృప్తి లేదా ప్రయోజనం ఆర్థిక సంక్షేమమని పిగూ అభిప్రాయం.

నవ్య సాంప్రదాయవేత్తల అభిప్రాయాలను ఈ అంశాల విషయాలలో ప్రాథమికంగా తీసుకొనిన పిగూ సంతోషం అనే భావనను, సంక్షేమంగా రూపాంతరం చేశారు. సంక్షేమ భావనల విషయంలో పిగూ మార్షల్ భావనలతో ఎక్కువగా ప్రభావితం మారినట్లు చెప్పవచ్చు. అయినప్పటికీ తాను వృద్ధి చేసిన సంక్షేమ సిద్ధాంతాల విషయంలో పిగూ మార్షల్ సంప్రదాయాలను పెద్దగా అనుసరించలేదని చెప్పవచ్చు. ఉదాహరణకు మార్షల్ ప్రధానంగా మిగులు విశ్లేషణ పై దృష్టిపెట్టగా పిగూ ఉపాంత విశ్లేషణ ప్రాతిపదికగా తీసుకొని, పరిశ్రమలో వచ్చే ఉత్పత్తి చిన్నచిన్న మార్పుల వల్ల లాభనష్టాలను పరిగణనలోకి తీసుకొని వాటిని సర్దుబాటు చేయడం వల్ల ఆర్థిక వ్యవస్థలో సమతౌల్యం ఏ విధంగా నిర్వహణ చేసుకోవచ్చునో పిగూ వివరించారు.

సంక్షేమానికి ఇచ్చిన నిర్వచననుసారం సంక్షేమమును ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ద్రవ్య కొలమానంలోకి తీసుకొని రావచ్చు. ఈయన ప్రకారం ఆర్థిక సంక్షేమ సామాజిక సంక్షేమంలో ఒక భాగం అంతేకాక సామాజిక సంక్షేమం వ్యక్తులందరి సామూహిక సంక్షేమమును సూచించును. అనగా వ్యక్తి సంక్షేమము ఒక కాలమందు ఆ వ్యక్తి పొందిన మొత్తం తృప్తిని తెలియజేయును. అదే విధంగా ఆర్థిక సంక్షేమమును, జాతీయ డివిడెంట్ రెండు పరస్పర సంబంధం కలిగి ఉన్నాయని, ఒకదానినొకటి ప్రభావం చేసుకొనుననని పిగూ భావించెను. పిగూ తన ఆర్థిక సంక్షేమ భావనలను రూపొందించుటలో అనేక ప్రమేయాలను తీసుకొనెను. వానిలో ముఖ్యమైనవి దిగువ ఉదహరించుట జరిగింది. సంక్షేమం అనునది పిగూ ప్రకారం ఒకే వ్యక్తి కోర్కెలను తృప్తిపరచడం పై ఆధారపడి ఉంటుంది. కావున అది చాలా విస్తృతమైనది. సంక్షేమం ఆర్థిక మరియు ఆర్థికేతర అంశాల పై ఆధారపడి ఉంటుంది. అందుచేత పిగూ తన విశ్లేషణను మనకు వినిమయముగు వస్తు సేవల వినియోగం వల్ల వ్యక్తి పొందే తృప్తి లేదా ప్రయోజనం ఇదే ఆర్థిక సంక్షేమానికి సూచికగా పిగూ భావించారు.

**10.3.1 ప్రాథమిక ప్రమేయాలు:** ప్రతి వ్యక్తి తనకు తాను వీలైనంత గరిష్ట సంతృప్తిని లేదా ప్రయోజనాన్ని పొందడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండటం, ప్రయోజనం విషయంలో వివిధ వ్యక్తులు పొందిన ప్రయోజనాన్ని పోల్చి చెప్పవచ్చు. ధనిక వర్గ ప్రజలు నుండి పేదలకు సంపద మార్పిడి జరిగినప్పుడు సామాజిక సంక్షేమం పెంపొందును. సంక్షేమ

విశ్లేషణ నిర్ణయాత్మక స్వభావం కలది. వివిధ రకాల వ్యక్తులు సంతృప్తిని పొందే సామర్థ్యం సమానంగా ఉంటుంది. వాస్తవ ఆదాయం ఎక్కువగా ఉన్నవారు అవి తక్కువగా ఉన్న వారి కన్నా ఎక్కువ సంతృప్తిని పొంద గలుగుతారు.

సమాజ శ్రేయస్సు అత్యధికం కాబడుటకు పిగూ కొన్ని ముఖ్య నిబంధనలను పేర్కొన్నారు. ప్రజల అభిరుచులు ఆదాయ పంపిణీ ఎప్పటి వల్లనే ఇది వరకటి వల్లనే నిలకడగా ఉన్నప్పుడు జాతీయాదాయం పెరిగినచో సమాజ శ్రేయస్సు కూడా పెరుగును. అదే విధంగా సమాజ శ్రేయస్సు అత్యధికం చేయుటకు ఆదాయ పంపిణీ కూడా ముఖ్యమైన అంశం. జాతీయాదాయం నిలకడగా ఉన్నప్పటికీ ధనికుల నుండి పేదలకు ఆదాయం పంపిణీ/మార్పులు జరిగిన యెడల సమాజ శ్రేయస్సు పెరుగుతుంది. కాని పేదల అత్యవసర కోర్కెలు తృప్తిపరచబడతాయి. తద్వారా సమాజ శ్రేయస్సు పెరుగుతుంది. ఈ ప్రతిపాదన ఉపాంత ప్రయోజనం క్షీణించును అను సూత్రం మరియు తృప్తికి సమాన సామర్థ్యం అనే ప్రమేయాల పై చేయబడినవి ఆర్థిక సమానత్వం ఆర్థిక సంక్షేమాన్ని పెంచుతుందని పిగూ అభిప్రాయపడినారు.

పిగూ ప్రకారం ఆర్థిక సంక్షేమ భావనకు అత్యాశ్రయ మరియు పరాశ్రయ లేదా భౌతిక రూపమైన కారణాలు కలవు. ఆయన భావనలో జాతీయాదాయం ద్రవ్య రూపంలో కొలవబడి మూలధన నిర్వహణ పోనూ సాలుసరిని జరిగే ఉత్పత్తి అయిన వస్తు సేవల ప్రవాహంగా తెలుపవచ్చు. ఈ విషయంలో గరిష్ట ఉత్పత్తికి లేదా ఆదర్శమైన ఉత్పత్తి స్థాపించుట కొరకై పిగూ సూచించినదేమనగా అన్ని పరిశ్రమలలోనూ వచ్చిన ఉపాంత సాంఘీక వస్తు ఉత్పత్తి ఆర్థిక వ్యవస్థలో పెరిగిన జాతీయ డివిడెంట్‌కు సమానం కావాలని పిగూ అంటాడు. ఈ అంశమును ఈ దిగువ సమీకరణం ద్వారా వివరించవచ్చు.

$msp_x = msp_y \ldots\ldots\ldots\ldots = msp_n$ పై సమీకరణంలో x, y, nలు పరిశ్రమలు. ఈయన ప్రకారం అందరి వ్యక్తులకు ద్రవ్య ఉపాంత యూనిట్ ఒకే రకమైన సంతృప్తిని కలుగజేయును. ఒక ఆర్థికవ్యవస్థలో జాతీయ ఉత్పత్తి గరిష్టం కావాలంటే ఆర్థిక వనరులను అభిలషణీయంగా వినియోగించవలసి ఉంటుంది. అప్పుడు ఉపాంత సాంఘీక నికర ఉత్పత్తి విలువ (MSNP) ఉపాంత ప్రైవేటు నికర ఉత్పత్తికి (MSNP) కి సమానం కావాలి. అనగా పిగూ ప్రకారం సాంఘీక నికర ఉత్పత్తి జాతీయ డివిడెంటు కొరకు చేయు స్థూల పెట్టుబడులకు ఇతర త్యాగాలకు సమానం కావాలి. ఈ సందర్భంలోపేర్కొనవలసిన మరో అంశం ఏమనగా ఉపాంత సాంఘీక నికర ఉత్పత్తికి మరియు ఉపాంత ప్రయివేటు నికర ఉత్పత్తికి మధ్య విభేదాలున్నమాట వాస్తవం. వాటిని క్రింద పేర్కొనబడినవి:

### 10.3.2 ఉపాంత సంఘీక నికర ఉత్పత్తి మరియు ఉపాంత ప్రైవేటు నికర ఉత్పత్తికి మధ్య గల విభేదాలు:

1. కొన్ని ఉత్పత్తి వనరుల పై అధికారం కలిగి ఉండుట లేదా వాటిని అద్దెకు తెచ్చుకొనుట వలన ఉత్పత్తిని ఉత్పత్తిదారులు కాక అద్దెకు తీసుకొన్నవారు పెట్టుబడులు మధ్య విభేదం కల్గును. ఈ రెండు అంశాలు మధ్య గల తేడా ఆ ఆర్థిక వ్యవస్థలో గల కౌలు లేదా అద్దెపరమైన చట్టాలను బట్టి ఉంటుంది.

2. కొన్ని రకాలైన పరిశ్రమలో ఉత్పత్తి ప్రక్రియ వలన ఆర్థిక వ్యవస్థకు కలుగు పరోక్ష నష్టాలు కూడా ఉపాంత సాంఘీక నికర ఉత్పత్తికి ఉపాంత ప్రైవేటు నికర ఉత్పత్తికి తేడాను కలుగజేస్తాయి. అనగా సామాజిక వ్యవస్థకు ఈ పరిశ్రమలు కలుగజేయు కాలుష్య పర్యావరణ సమస్యలు ఆ చుట్టుప్రక్కల నివాసులకు సమస్యలు కలుగజేస్తాయి. అందువల్ల ఉపాంత సాంఘీక నికర ఉత్పత్తి ఈ పరిశ్రమలు కారణంగా తగ్గుటకు అవకాశం కలదు.

3. ఉత్పత్తి వనరులు తక్కువ సప్లయి ధరతో కూడి ఉండి ఉన్నచో వాని గరిష్ట సాంఘీక ఉత్పత్తి నరులు ఉక్కుల

సప్లయి ధరతో కూడి ఉండి ఉన్నచో వాని గరిష్ట సాంఘీక ఉత్పత్తి ఉపాంత ఉత్పాదకత కన్నా ఎక్కువగా ఉన్నచో ఆ వనరులు వినియోగింపబడిన పరిశ్రమలో ఉత్పత్తి గరిష్టము కన్నా తక్కువ ఉండును. ఆ పరిసిఅథతులలో కూడా సామాజిక నికర ఉత్పత్తి తగ్గును.

ఒక వస్తువు సప్లయి ధర సాధారణంగా ఒక పరిశ్రమకు మొత్తం ఆర్థిక వ్యవస్థకు ఏ విధంగా ఉండును. అదే విధంగా ఒక వస్తు సప్లయి ధర ఒక పరిశ్రమను ఒక సమతౌల్య సంస్థకు వేరువేరుగా ఉండును. ముఖ్యంగా ఉత్పత్తిలో వృద్ధి పరిశ్రమలకు వస్తు సప్లయి ధర సమతౌల్య సంస్థ ధర కన్నా తక్కువ ఉన్నచో గరిష్ట సాంఘీక ఉత్పత్తి ఎక్కువగా ఉండును. ఆ పరిస్థితులలో ఆర్థిక సంక్షేమం పెరిగి వృద్ధి ప్రతిఫలాలున్న పరిశ్రమలకు అది రాయితీగా అందుతుంది. ఈ విషయంలో పిగూ ఇలా అంటాడు. "సంపూర్ణ పోటీ మార్కెటులో ఉపాంత ప్రైవేటు నికర ఉత్పత్తి ఉపాంత సామాజిక నికర ఉత్పత్తి సమానంగా ఉండుటకు అవకాశం ఉంది. ఈ విధమైన సామానతను సాధించుటకు పన్నులు విధించుట ద్వారా గాని లేదా రాయితి ఇచ్చుట ద్వారా గాని చేయవచ్చు ఇలాంటి విషయాల్లో ప్రభుత్వ విధానాల అమలు తప్పనిసరిగా కావలసి వస్తుందని పిగూ అభిప్రాయపడ్డారు.

ఒక ఆర్థిక వ్యవస్థలో జాతీయ డివిడెంటు మదింపు చేయుట ద్వారా ఆర్థిక సంక్షేమాన్ని కొలవవచ్చని పిగూ తెలిపాడు. ఈ సందర్భంగా ఆర్థిక వ్యవస్థలో సంభవించే పరిణామాలు సంక్షేమాన్ని పెంపొందిస్తాయో లేదో తెలుసుకొనుటకు క్రింది అంశాలు పరిగణనలోకి తేవాలని వివరిస్తాడు. అవి ప్రధానంగా ఆర్థిక సంక్షేమం జాతీయ ఉత్పత్తి పెరుగుదలను అధిక ఉత్పత్తి కారకాల సరఫరా లేకుండా తీసుకురాగలిగితే సంక్షేమం పెరుగును. అదే విధంగా సంపన్న వర్గాల నుండి పేద వర్గాలకు ఆదాయ తరలింపు జరిపితే ఆర్థిక సంక్షేమం పెరుగును. ఈ సందర్భంలో పిగూ తెలిపినదేమనగా ప్రైవేటు వ్యక్తుల ఆశయాలకు సమాజ ఆశయాలకు చాలా తేడా ఉండవచ్చు. వాని మధ్య సమన్వయం కొరవడుతుంది. ఆధునిక విశ్లేషణకు సంబంధించిన బహిర్గత ప్రభావాలు గరిష్ట ఉత్పత్తి పోటీ ఈ అన్ని విషయాలలోనూ ఉపాంత ప్రయివేటు ఉతాప్దకతలు పెరగవలసి ఉంది. అలా జరిగినప్పుడు ఉపాంత ప్రవేటు నికర ఉత్పత్తి ఉపాంత సామాజిక నికర ఉత్పత్తికి దానంతట అది సమానమవుతుంది.

**10.3.3 పిగూ సంక్షేమ భావనల వైశిష్ట్యం:** పిగూ ఆర్థిక సంక్షేమ భావనలకు పారిటో భావనలకు మధ్య ఎంతో వ్యత్యాసం కలదు. ఎందుకంటే పారిటో సంక్షేమ భావన ఆదర్శవంతమైనదే కాని ఆచరణలో సాధ్యం కాదు. పిగూ సంక్షేమ వాస్తవ పరిస్థితుల అన్వయింపబడుతుంది. అదే విధంగా పిగూ ఆర్థిక సంక్షేమమునకు సాధారణ సంక్షేమమును తేడా తెలిపెను. ఈ తేడాలను ఉపాంత ప్రయివేటు నికర ఉత్పత్తి, ఉపాంత సామాజిక ఉత్పత్తి భావనలతో పిగు విశ్లేషణ చేశాడు. ఈ విశ్లేషణ కొన్ని ఆచరణాత్మక సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగించబడతాయి. పారిటో సంక్షేమ భావనలో విధానపరమైన సమస్యలను తీసుకురాగా పిగూ తన ఆచరణాత్మక సంక్షేమ అర్థ శాస్త్రాన్ని వివరించాడు. అంతేకాక మంచి ఫలితాలిచ్చేలా అర్థ శాస్త్రాన్ని మలిటారు. అదే విధంగా మార్షల్, పిగూల సంక్షేమ భావనలతో కూడా చాలా వ్యత్యాసం కలదు. పిగూ మార్షల్ నవ్య సాంప్రదాయ వాదాన్ని అనుసరించినప్పటికీ ఉపాంత సాంఘీక నికర ఉత్పత్తి, ఉపాంత ప్రయివేటు నికర ఉత్పత్తి భావనలు ఆధారంగా తీసుకొని సిద్ధాంతపరమైన సంక్షేమ అర్థ శాస్త్రాన్ని వివరించెను. ఈ విషయాలలో మార్షల్ కన్నా పిగూ విశ్లేషణ మరింత అర్థవంతంగా ఉందని చెప్పవచ్చు.

ఒక ఆర్థిక వ్యవస్థల గరిష్ట ఉత్పత్తి నిర్వహణకై ఉండవలసిన పరిస్థితుల గూర్చి పిగూ తెలిపాడు. వానిలో ముఖ్యమైనవి ఉత్పత్తి ప్రక్రియలో తగినన్ని మొత్తం ఉత్పాదక వనరులను వినియోగించబడాలి. వివిధ వృత్తుల మధ్య కదలికల విషయంలో ఎటువంటి వ్యత్యాసం ఉండరాదు, ఒకే విధమైన వనరుల కేటాయింపు జాతీయ డివిడెంటును గరిష్టం కావిస్తుంది.

**10.3.4 పిగూ ఉద్యోగితా మరియు వేతన విధానాలు:** పిగూ నవ్య సంప్రదాయ ఆర్థికవేత్త అయినప్పటికీ, ఉద్యోగితకు సంబంధించిన అతని భావనలు సంప్రదాయ కోవకు చెందినవి. నిరుద్యోగం ఉన్నప్పుడు, ధర లేదా మార్కెటు యంత్రాంగం సంపూర్ణంగా పని చేస్తే వేతనాలు తగ్గుతాయి. నిరుద్యోగం ఉన్నదంటే శ్రామిక సప్లయి శ్రామిక డిమాండు కన్నా అధికంగా ఉండటమే. డిమాండ్ సూత్రం ప్రకారం, శ్రామికుల ధర అంటే వేతనం రేటు తగ్గుతుంది. ఒక వేళ వేతనం రేటు తగ్గితే వేతనాన్ని ఉద్దేశపూర్వకంగా తగ్గించి, సంపూర్ణ ఉద్యోగితను సాధించవచ్చని పిగూ అభిప్రాయపడ్డాడు. దీనినే "పిగూ ఫలితం" అంటారు. నిరుద్యోగితకు అధిక ద్రవ్య వేతనం రేట్లు ముఖ్య కారణమనే సంప్రదాయ ప్రమేయాన్ని పిగూ అంగీకరిస్తాడు. స్వేచ్ఛా మార్కెట్టు ఆర్థిక వ్యవస్థలో తక్కువ ద్రవ్య వేతనాల వల్ల ఉత్పత్తి వ్యయాలు తక్కువగా ఉంటాయి. ఫలితంగా ధరలు తక్కువగా ఉంటాయి. కాబట్టి అమ్మకాలు ఎక్కువ అవుతాయి. ఎక్కువ అమ్మకాలుండటం వల్ల వస్తు సేవల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతుంది. ఉద్యోగితా స్థాయి, ఉత్పత్తి స్థాయి మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఉద్యోగిత స్థాయి పెరుగుతుంది. ఈ విధంగా ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ ఉద్యోగిత కంటే తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు ద్రవ్య వేతనాలను తగ్గించడం ద్వారా ఆదాయ ఉత్పత్తులను సంపూర్ణ ఉద్యోగిత స్థాయికి పెంచవచ్చునని అంటారు.

# వెబ్లన్

## 10.4. వెబ్లన్ వ్యవస్థాపూర్వక వాదము:

తర్సన్ బి. వెబ్లన్ (1851 - 1929) నార్వే దేశ ఆర్థికవేత్త. ఈయన ప్రముఖ ముఖ్య అమెరికా ఆర్థికవేత్త.

J.B. క్లార్క్ శిష్యుడుగా ఉండి సిద్ధాంతాలను అవగాహన చేశాడు. జాన్ హబ్కిన్స్ విశ్వ విద్యాలయములో అర్థ శాస్త్రాన్ని అభ్యసించాడు. స్థానిపొట్టి మిస్సోరి మున్నగు విశ్వ విద్యాలయాల్లో అర్థ శాస్త్ర ఆచార్యునిగా పని చేశాడు. ఆయన ప్రముఖ గ్రంథాలుగా The Theory of the Leisure Class (1899), the theory of Business Enterpize (1904), The instant of work man ship, the state of industrial arts (1914) మొదలగు పేర్కొనవచ్చు. వెబ్లన్ వ్యవస్థావాదములను రూపొందించిన ఆర్థిక వేత్తలలో ప్రముఖులు. ఈ వాదానికి ఇతనినే పితామహుడుగా పేర్కొంటారు.

వెబ్లిన్ దృష్టిలో ఆర్థిక సంస్థలు, వ్యవస్థాపూర్వక అంశాలు, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, మతపరమైన అంశాలు ప్రభావితం చేస్తాయని ఆర్థికేతర అంశాలు మానవుని ఆర్థిక వేత్తలు వ్యక్తుల ఆశయాలు ఆకాంక్షలు మొత్తం సమాజం ఆసయాలు, ఆకాంక్షల మధ్య ఎటువంటి విభేదాలు ఉండవని వ్యక్తి స్థాయిలో తన అభివృద్ధి మొత్తం సమాజాభివృద్ధికి దారి తీస్తుందని భావించారు. కాని వెబ్లిన్ అభిప్రాయంలో పెట్టుబడిదారుల ఆకాంక్షలు, మిగిలిన సమాజం ఆకాంక్షలలో విభేదిస్తాయని ఏకీకృతం కావని వెబ్లిన్ అంటాడు. మార్క్స్ వలెనే వెబ్లిన్ కూడా పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న వివిధ లోపాలను ప్రపంచానికి చాటాడు. మార్క్స్ వర్గ పోరాటం, విప్లవ భావాలను అనుసరించగా వెబ్లిన్ మానవ ఆకాంక్షలు మానవతా భావాలను ప్రాతిపదకిగా తీసుకొని ఒక ఆదర్శవాద తత్వాన్ని మలిచి దాని అనుసారం వ్యవస్థాపూర్వక వాదాన్ని రూపొందించెను.

మార్క్స్ వలే వెబ్లిన్ కూడా ఆర్థిక వ్యవస్థలో వివిధ వర్గాలుంటాయని పేర్కొన్నాడు. ముఖ్యంగా విశ్రాంతిని, ఆనందాన్ని, విలాసవంత జీవితాన్ని కోరుకునే పెట్టుబడీదారీ తరగతి ఎల్లప్పుడు సమాజంలోని ఇతర వర్గాల కన్నా తన ఆధికత్యను ప్రదర్శించడానికి ఉబలాటపడుతుందని వెబ్లన్ తలిపాడు. వెబ్లిన్ అపారం ఈ ధనిక వర్గము ఆడంబరమయిన వినియోగపు అలవాట్లు కలిగి ఉండి కావలసిన దాని కన్నా ఎక్కువ వస్తువులను నిల్వ చేసుకొని వృధా చేస్తారని, అలాగే ఆడంబరమైన, విలాసవంతమైన విశ్రాంతిని కోరతారని తెలిపెను. ఒక సామాజిక ఆర్థికవేత్తగా వెబ్లిన్ ధనిక వర్గపు ఈ విలాసవంతమైన ఆడంబరమైన వినియోగ ప్రవృత్తిని ఖండించుటకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు.

అదే విధంగా Theory of Business Interprize అనే గ్రంథంలో వెబ్లన్ అధిక లాభాలు చేసుకునే పెట్టుబడిదారీ వర్గానికి వస్తు సేవలు అందించే శ్రామిక వర్గానికి మధ్య గల వివిధ భేదాలను వివరంగా తెలిపెను. ఉత్పత్తిదారులు మరియు వ్యాపారస్తులు వారి వస్తు అమ్మకాల ద్వారా అన్ని రకాలుగా వీలైనంత లాభాలను ఆర్జించడానికి కృషి చేస్తారు. ఈ కారణంగా సాంకేతిక ప్రగతి వల్ల వస్తు సేవల ధరలు తగ్గినప్పటికీ అమ్మకందారుల అక్రమాల వల్ల సాంకేతిక ప్రగతి వల్ల వచ్చే సత్ఫలితాలను సాధారణ ప్రజలు పొందలేకపోతారని భావించెను. అక్రమ వ్యాపారం వల్ల ఆర్జించిన ధనం కొంత కాలం తర్వాత మూలధన వేత్తలకు సమస్యలు తెచ్చి పెడుతుందని ముఖ్యంగా వస్తు నిల్వల పెరుగుట డిమాండ్‌లో తరుగుదల మరియు వ్యాపార చక్రాల వంటి సమస్యలను భవిష్యత్‌లో ఉత్పత్తిదారులు ఎదుర్కొనవలసి ఉంటుందని తెలిపాడు. వెబ్లన్ ఆర్థిక భావాలు చాలా ఉత్సాహవంతంగాను, సహజంగాను ఉండి అతని వ్యక్తిత్వాన్ని సహజత్వాన్ని ప్రతిబింబిస్తాయి అంటాడు. సాంప్రదాయ అర్థ శాస్త్రం పూర్తిగా అవాస్తవికమైనదని, అది ఒక సమస్యల నిలయమని వెబ్లన్ భావించాడు. సంప్రదాయవాదులు నిశ్చల పరిస్థితులను ప్రమేయంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను రూపొందించారు. కాని కాల పరిణామక్రమంలో సంభవించే వివిధ వ్యవస్థాపూర్వక మార్పులను మార్క్స్ పరిగణనలోకి తీసుకొనలేదని వెబ్లన్ తెలిపాడు. ఈయన దృష్టిలో ఆర్థిక సామాజిక వ్యవస్థలలో ఎల్లవేళలా పరిస్థితులు మారుతూనే ఉంటాయి. కావున అవి నిశ్చలం కాదని, కాల పరిణామక్రమంలో ఒక్క దశలో కొన్ని సంస్థలు, వ్యవస్థలు మధ్య వివాదం రాక తప్పదని అంటాడు. అనగా వెబ్లన్ దృష్టిలో ఆర్థికాభివృద్ధి చలనాత్మకదైనది. సమాజంలో వచ్చే మార్పులు సహజంగా వచ్చేవి కాని, విప్లవం వల్ల కాదని అభిప్రాయపడతాడు. సమాజంలో వివిధ వస్తువులు, సంస్థలు ఎలా ఆవిర్భవించి పరిణామం చెందుతూ ఏ అక్రమాన్ని ఈయన వివరించెను. ఈ విషయంలో వెబ్లన్ డార్విన్ ప్రవచించిన పరిణామ క్రమ సిద్ధాంతాన్ని అనుసరించెను. వెబ్లన్ కూడా సామాజిక ఆర్థిక వ్యవస్థలలో జరిగే మార్పులు నిరంతరం జరిగే ప్రక్రియగా పేర్కొన్నాడు. ఆర్థిక వ్యవస్థలో కలిగే ఎక్కువ మార్పులు సాంకేతిక ప్రగతి ద్వారా చేబడతాయని వెబ్లన్ భావించాడు.

## 10.5. ఉన్నత ధనిక వర్గాల సిద్ధాంతం:

The Theory of Besure Class అనే గ్రంథంలో ఈయన సమాజంలో నివసించే అత్యంత ధనిక వర్గం అనుసరించే జీవన అంశాలను విస్తృతంగా ప్రతిపాదించారు. వారి ప్రవర్తనా రీతులు, అభిరుచులు, విద్య, వస్త్రధారణ, అలవాట్లు, వారి సంస్కృతికి ప్రామాణిక అంశాలుగా తీసుకుని వివరణ ఇచ్చారు. ఈ దశలను ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఒక సమోన్నత స్థానంలో నిలచి ఉంటుందని ఈయన అభిప్రాయపడెను.

ఉన్నత వర్గ వ్యవస్థను వెబ్లన్ ఉన్నత దశలోకి తేబడిన బార్బరియన్ సంస్కృతిగా భావించెను. అనగా ఒక క్రమ శిక్షణకు, నీతి నియమాలకు కట్టుబడని వికృత ప్రవృత్తి కలిగి ఉంటారని ఈయన అభిప్రాయం. ఈ ధనిక ఉన్నతి తరగతి వారు కొంత గౌరవప్రదమైన ఉద్యోగాలు కలిగి ఉంటారు. వీరిని వెబ్లన్ 'నోబుల్ ఫ్రీ స్టిలి' తరగతులుగా భావించెను. వెబ్లిన్ ప్రకారం చరిత్ర గతి తెలిపేదేమనగా ఈ ధనిక వర్గం ప్రాకృతిక వ్యవస్థ నుండి బార్టేరియన్ దశలకు వచ్చే సంధి కాలంలో ఈ వర్గం ప్రాకృతిక వ్యవస్థ నుండి బార్బేరియన్ దశలకు వచ్చే సంధి కాలంలో ఈ వర్గం అవతరించిందని వెబ్లన్ వాదన. ఆ తొలిదశలలో కేవలం ఈ వర్గం వారు ఉన్నత శ్రేణికి చెందిన కొన్ని ఎంచుకోబడిన ఉద్యోగాలను మరియు గౌరవప్రదమైన మార్గదర్శకమైన మత ప్రబోధిక ఆచార్యత్వం వంటి వాటిని మరియు సమాజంలో ఎక్కువ గుర్తింపు కలిగిన వానినే ఎంచుకొని వారి ఆధిపత్యాన్ని సమాజం పై, ఆర్థిక వ్యవస్థ పై కొనసాగిస్తున్నారని వెబ్లన్ అభిప్రాయం.

కాల పరిణామక్రమంలో ఈ ఉన్నతి వర్గం అవతరణ యాజమాన్య హక్కులు మరియు వ్యక్తిపరమైన ఆస్తి హక్కులు కలిగిన వ్యవస్థ ఆరంభానికి దారి తీసింది. ఈ వ్యవస్థలో ఈ ధనిక వర్గం సంపదను, అధికారాలను వారి సొంతం చేసుకుంటుంది. అందువల్ల వీరు ఆడంబరంగా వినియోగం చేసి తద్వారా వారి సంస్కృతిని ఉన్నతంగా రూపొందించుకొని సమాజంలో ప్రత్యేక స్థానాన్ని పొందగలుగుతారు.

ఈ ధనిక వర్గాన్ని విశ్రాంతి కోరే వర్గంగా వెబ్లన్ అభివర్ణించారు. ఎందువలననగా వీరు విశ్రాంచి తీసుకుంటారని ఆ కాలాన్ని ఎంతో విలాసవంతంగా వారు వారి వద్దనున్న సంపదతో అత్యంత ఖరీదైన వస్తువులను వినియోగిస్తూ వారి సంపదను ప్రదర్శిస్తారు. ఖరీదైన భోజనం అలవాట్లు, జీవన అలవాట్లు వీరు కలిగి ఉంటారు. వీరి ప్రభావం వల్ల క్రింది (వర్గాలు) తరగతుల వారు ఈ తరగతి వారి వినియోగపు అలవాట్లను అనుసరించడానికి ప్రయత్నిస్తారు. ఈ ధనిక వర్గం వారు పని కన్నా విశ్రాంతికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. దీనిని గౌరవప్రదంగా భావిస్తారు. వీరి జీవన అలవాట్లు, వినియోగపు తీరు అత్యంత ఖరీదైనవి కావడం వల్ల ఎక్కువ మంది పిల్లలు కనడానికి ఇష్టపడరు. ఆడంబర వినియోగం వృధా, అతి విలాసవంతమైన జీవితం వీరి జీవితాన్ని ఎక్కువ ఖరీదు చేస్తుంది. వీరు ప్రయోజనంతో సంబంధం లేకుండా కేవలం ధరకే ప్రాధాన్యతనిచ్చే గౌరవప్రదమైన విలాస వస్తువు ధరలను కొని ప్రదర్శించుటకు, ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. అవి కలిగి ఉండుటను గర్వంగా భావిస్తారు.

అదే విధంగా ఈ ఉన్నత వర్గం వారు వారి వారి గృహాలలో కొన్ని జంతువులను పెంచుతూ ఉంటారు. ఈ జంతువులు వారి వారి ఇష్టాఇష్టాలను తెలుసుకొని స్వామి భక్తిని చూపుటను గౌరవంగా భావిస్తారు. ఈ పెంపుడు జంతువుల పోషణకై అనవసర వ్యయాలు చేస్తారు. అదే విధంగా ఎక్కువ మంది సేవకులను, నౌకరులను వారి సేవలకై ఉపయోగించుకుంటారు. వారి స్థాయిని లేదా గొప్పతనాన్ని ప్రదర్శించుకోడానికి పని లేకుండా సేవకులను నియమించి అనుత్పాదక వ్యయం చేస్తారు. అంతేకాక భార్యను తన విశ్రాంతి సమయంలో ఉపయోగపడే విలాస వస్తువుగా భావిస్తారు. స్త్రీ సేవకులను ఎక్కువ మందిని నియమించి వారి గొప్పతనాన్ని ప్రదర్శిస్తారు. అంతేగాక ఈ ఉన్నత వర్గం చేతిలో చేయబడే విలువైన హస్తకళా నైపుణ్యం ఎక్కువగా ప్రదర్శించబడే అతి విలువైన వస్తువులను వినియోగించి సామాన్య ప్రజలు వినియోగించే యంత్రాలు తయారీ వస్తువులు తక్కువగా వినియోగిస్తారు. వస్త్రధారణ కూడా తనదైన శైలిని ప్రత్యేకతను ప్రదర్శిస్తారు. స్త్రీలు విలువైన దుస్తులను వేసుకోవడం ద్వారా వారి ఔన్నత్యాన్ని ప్రదర్శించడానికి ఉబలాడపడతారు. స్త్రీలలో దుస్తుల పై వ్యామోహం మరీ ఎక్కువగా కనిపిస్తుంది. ఎప్పటికప్పుడు కొత్త రకమైన క్రొత్త క్రొత్త పద్ధతుల దుస్తులను వాడతారు.

వీరి ఆలోచనా విధానం, పద్ధతులు అభిప్రాయాలు స్థిరంగా సంప్రదాయబద్ధంగా ఉంటాయి. ఎక్కువ చాంధ స్వభావాలతో ఉంటారు. ఈ భావాలతో సాంఘీకాభివృద్ధికి అడ్డుపడతారు. అదే విధంగా బార్జేరియన్ తరహా అలవాట్లు వీరికి ఉండి ఆ పంధాలో వీరు వేట, కుస్తీలు, మల్లియార్ధము మున్నగు అంశాలను చూచి విస్రాంతి సమయంలో ఆనందిస్తుంటారు. వీరి అదృష్టం పై నమ్మకం ఎక్కువ. అవసరాన్ని బట్టి అన్ని రకాల యాంత్రిక, తాంత్రిక విద్యల పై కూడా నమ్మకం ఎక్కువ. విద్య విషయంలో కూడా ఈ వర్గం వారు ఉన్నత విద్యను ఆదరిస్తారు. ఎక్కువ సాంప్రదాయ పద్ధతుల పైనే మక్కువ శాస్త్రీయ సాంకేతిక విద్యల పై అంత ఆదరణ ఉండదు. పర భాషల పై మోజు, వ్యామోహం మాట్లాడే విధానం పై మక్కువ ఎక్కువ. దుర అలవాట్లు అనుసరిస్తారు. ఈ రకంగా ఈ ధనిక వర్గం వారు తమదైన ప్రత్యేక సంస్కృతిని నెలకొల్పుకోవటం ద్వారా సామాజిక వ్యవస్థలో ఒక ప్రత్యేక వర్గంగా గుర్తింపుపడటానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. దీనికి పైన తెలిపిన అంశాలు పై ఎక్కువగా ఆధారపడుతూ ఉంటారు.

**ముగింపు:**

పైన చెప్పబడిన అంశాలను వెబ్లన్ అమెరికన్ల జీవన రీతులు ఆధారంగా సాంప్రదాయ జీవన సాంఘీకంగా పరివర్తన చెందుతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఈ ఉన్నత శ్రేణి వారి ఉనికిని చాటుకుంటున్నారు. సంపద మానవ ప్రవర్తన తీరును ఏ విధంగా మారుస్తుందో ఈయన వివరించారు. సమాజంలో వివిధ ప్రజలు, వర్గాల జీవన రీతులలో గల తేడాలను వెబ్లన్ వివరించారు. వర్గ విభేదాలు జీవన రీతిలో ఎలా విస్తరిస్తాయో వెబ్లన్ తెలిపారు ఉన్నత వర్గాల వారు ఏ విధంగా సంపదకు ప్రభావితులౌతారో వివరించారు. మొత్తం మీద ఆధునిక ఆర్థిక సామాజిక వ్యవస్థ పరిణామక్రమాన్ని, వృద్ధిని వెబ్లన్ తన వ్యవస్థాపూర్వక వాదంలో తెలిపారు. సిద్ధాంతాల రూపకల్పన ఆచరణాత్మక అంశాలకు అర్థ శాస్త్రంలో ఎక్కువ అవకాశం ఇచ్చారు.

# షుంపీటర్

## 10.6 షుంపీటర్ నవకల్పన లాభాల సిద్ధాంతం:

జోషెఫ్ అలియస్ షుంపీటరు (1883 - 1950) అమెరికాకు చెందిన ఆర్థికవేత్త అయినప్పటికీ ఎక్కువ కాలం ఆస్ట్రియాలోగడిపెను. 1906లో వియన్న విశ్వ విద్యాలయము నుండి Ph.D. పొందెను. న్యాయవాదిగా చాలా సంవత్సరములు గడిపెను. అర్థ శాస్త్రము పై ఆయనకున్న ఉత్సాహము వైజర్, బోమ్‌బవర్క్ వంటి వారు నిర్వహించిన సెమినార్లకు హాజరవుట ద్వారా ప్రభావితుడయినాడు. ఈయన ప్రవచనాలు చూచి ముగ్ధుడైన బామ్‌బవర్క్ వియన్నా విశ్వ విద్యాలయంలో ఉపన్యాసకునిగా నియమించెను. అనంతరం రష్యాలోని ఎర్నోవిజ్ విశ్వ విద్యాలయము నందు ఆచార్యులుగా పని చేసినారు. ఈయనకు రాజకీయాలలో కూడా ప్రవేశముంది. 1919లో ఆస్ట్రియన్ పరిధిలో ఆర్థిక మంత్రిగా పనిచేసి, అక్కడ అంతగా రాణించలేక తిరిగి ఆచరత్వమునకు వచ్చెను. 1925లో జర్మనీలో జాన్ విశ్వ విద్యాలయంలో ఆచరత్వము పొంది ఆస్ట్రియా నుండి జర్మనీకి వెళ్ళేను. 1927 - 28లో హార్వర్డ్ విశ్వ విద్యాలయములో చేరి మరణానంతరం వరకు అక్కడే పని చేసెను. ఎకనామేట్రిక్ సొసైటికీ మూల స్థంబము వంటి వాడుగా పేరు గాంచారు. 1937 నుండి 1941 వరకూ దానికి అధ్యక్షునిగా ఉండెను. 1949లో అమెరికన్ ఎకనామిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఉండెను. ఈయన చాలా గ్రంథాలు వ్రాసెను. 1908 సంవత్సరంలో The esence and main content of intail ecanamics in 1932 Business Cycles ను 1934 సంవత్సరంలో Theory of Economic Development అనే గ్రంధాన్ని వ్రాశారు.

ఈయన ఏదో లక ఆర్థికవాదానికి చెందిన వారు కాదు, చాలా సిద్ధాంతాలను ఈయన వివరించారు. అర్థ శాస్త్రంలోని వివిధ కోణాలను ఈయన సృష్టించి, విశిష్టతను పొందారు. ఈయన నిగమన, ఆగమన పద్ధతులను వాడుచూ వాస్తవాన్ని ప్రతి బింబించేలా సిద్ధాంతాలు రూపొందించారు. పెట్టుబడిదారి విధాన పని తీరును కూడా వివరించారు. ఆర్థిక కార్యకలాపాలలో మానవులు అంచనాలు ఆర్థికేతర అంశాలు, గణితము, చరిత్ర, సాంఘీకతత్వము మరియు సంస్థలు గూర్చి వివరంగా తెలిపారు. మూలధనాభివృద్ధి, వ్యాపార చక్రీయ ద్రవ్యము మున్నగు పరస్పర సంబంధాలు గల సిద్ధాంతాలను రూపొందించెను.

**10.6.1 పద్ధతుల విశ్లేషణ:** సిద్ధాంతాల రచనకు ఎంతో ప్రాముఖ్యతనిచ్చి ఆస్ట్రియన్ మరియు లాసెన్ ఆర్థికవేత్తలు ప్రతిపాదించిన భావనలను సంధానపరిచెను. ఆస్ట్రియన్లు వ్యాపార చక్రాల సిద్ధాంతాలు ఆర్థిక పరిణామాలను, వివరించలేదు. షుంపీటరు సమగ్ర సమతౌల్య పరిస్థితులను వాల్రస్ పెరోటోల బాటలో తీసుకొని, చారిత్రకవాదులు ప్రతిపాదించిన నిశ్చయాత్మక మరియు నిర్ణయాత్మక అంశాలను తీసుకుని సూక్ష్మస్థాయిలో ఎక్కువ అర్థవంతంగా సిద్ధాంతమును వివరించెను నిశ్చల విశ్లేషణను అనుసరించినప్పటికీ సూక్ష్మ స్థాయిలో దీర్ఘకాలంలో చలన విశ్లేషణకు ఆచారణీయత ఉంటుందని వివరించెను.

**10.6.2 మూలధనమును మరియు పెట్టుబడి వృద్ధి - వ్యాపార చక్రాలు:** ఒక వ్యూహాత్మకమైన నవ్య పెట్టుబడిదారీ వ్యవస్థను ఈయన రూపొందించెను అందులో ఒక ప్రక్క వస్తు సేవలు మరో ప్రక్క ద్రవ్యం చక్రీయంగా ప్రవహిస్తుందని వివరించెను. నిశ్చల వ్యవస్థ అయినప్పటికీ ఆర్థిక వ్యవస్థల జరగబోయే ప్రతి మార్పు ముందే తెలియజేస్తూ ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి అంతగా ఉండదు. లాభాలనేవి ఉత్పత్తి వ్యయాలకు, ధరలకు మధ్య తేడాలు అని షుంపీటరు అంటారు. ఆర్థిక వ్యవస్థలో సాధారణ లాభాలు ఉంటాయి. నిశ్చల ఆర్థిక వ్యవస్థలో లాభాలు అంతగా ఉండవు. నిశ్చల ఆర్థిక వ్యవస్థలోనే ఉత్పత్తిదారుడు ఒక క్రొత్త ఉత్పత్తి విధానాన్ని ప్రవేశపెట్టి ఆ మార్పును వ్యవస్థ స్వీకరించిన తర్వాత మరలా నూతన సమతౌల్య స్థితిని ఎలా రూపొందుతుందో ఈయన వివరించారు. దీనినే నవ కల్పనలు అంటారు. ఈ నవ కల్పనలు వివిధ రకాలుగా ఉంటాయి. ఒక క్రొత్త వ్యవస్థలు ప్రవేశపెట్టవచ్చును. క్రొత్త ఉత్పత్తి

పద్ధతిలో ప్రవేశపెట్టవచ్చు. ఒక క్రొత్త మార్కెటును ఆవిష్కరింపవచ్చు. ముడి పదార్థాలు సరఫరాకు ఇది క్రొత్త మార్గమునకు కనుగొనవచ్చు క్రొత్త వ్యవస్థ ఏకత్వము తీసుకు వచ్చుట ద్వారా మార్కెట్ పరిస్థితిని మార్చవచ్చునని భావించెను. నవ కల్పనల వల్ల ఉద్యమదారుడు లాభాలు పొందుతాడు. నవ కల్పనలు చేయుట ఉద్యమదారుని విధి. నవ కల్పనలు అమలుపర్చడం వల్ల ఉద్యమదారుడు మిగతా దారిని విధి, నవకల్పనయి అమలు పర్చడం వల్ల ఒక సంస్థ ఉద్యమదారుడు మిగతా సంస్థల కన్నా మెరుగైనా పరిస్థితిలో ఉండి లాభాలను పొందుతాడు. అయితే ఈ అధిక లాభాలు శాశ్వతంగా ఉండవు. ఎందువల్లననగా ఒక ఉద్యమదారుడు నవకల్పనలు చేసి అధిక లాభాన్ని పొందటం గమనించి మిగతా సంస్థలు కూడా వీటిని అనుకరిస్తాయి. దాని వల్ల మొదట్లో నవ కల్పనలను ప్రవేశపెట్టిన సంస్థ లాభాలు తగ్గవచ్చు. ఈ లాభాలు తగ్గే లోపున ఇంకా కొన్ని నవకల్పనలు చేసి ఉద్యమదారుడు లాభాలను నిలుపుకొనుటకు ప్రయత్నిస్తారు. ఈ విధంగా ఉద్యమదారుడు అధిక లాభాలను గడించడానికి వాటిని నిలుపుకొనుటకు నిర్విరామకృషి చేస్తూనే ఉంటాడు అని షుంపీటర్ వివరిస్తారు.

నవ కల్పనలు ఆర్థిక వ్యవస్థ చలన స్వరూపానికి దారి తీస్తుంది. అయితే ఉద్యమదారులందరూ వీటిని ప్రవేశ పెట్టలేదు. నాయకత్వ లక్షణాలు, అనిశ్చితి, నష్ట భయాన్ని ఎదుర్కోగల వారే వీటిని ప్రవేశపెట్టగలరు. ఒకసారి నవ కల్పనలు ప్రవేశపెట్టినప్పుడు శ్రామికులకు ఇతర ఉత్పత్తి కారకాలకు డిమాండ్ పెరుగుతుంది. నవ కల్పనలు సామూహికంగా ప్రవేశపెట్టుట వల్ల చక్రీయ ప్రవాహంలో ఒడిదుడుకులు కలిగి దీర్ఘ కాలంలో వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. నవ కల్పనలు ఒకసారి మొదలగుట వల్ల శ్రామికులకు మరియు పరపతికి డిమాండు పెరుగును పరపతి మార్కెట్ వృద్ధి చెందును. అధిక లాభాలు వచ్చి ఆర్థిక వ్యవస్థలో అధిక ఉత్పత్తి తక్కువ వినియోగం జరిగి వ్యాపార చక్రాలు పరిస్థితి ఏర్పడును. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఈ వ్యాపార చక్రాలు వ్యాపారంలో ఏ విధంగా ఏర్పడతాయి. ఇందులో ఒకే రకంగా ఇంగ్లండులో 1780 నుండి 1840 వరకు మాంద్యంను తెలుపవచ్చు. ఈ రకమైన పరిస్థితులు మరో సమతౌల్యమునకు చిహ్నము వంటివి, ఇవి సాధారణముగా ఎక్కువ కాలం ఉండవు. షుంపీటరు 1912లో రచించిన Theory of Capitclist Development అనే గ్రంథం 1934లో Business Cycles గా రూపాంతరం చెందినది.

దీర్ఘ కాలంలో పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో మూలధనం కొన్ని సంస్థలలో కేంద్రీకరణ జరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదే విధంగా ఈ వ్యవస్థలో వచ్చే మార్పులు దీర్ఘ కాలంలో వ్యవస్థ పతనానికి కూడా దారి తీస్తాయని అభిప్రాయపడినారు. ముఖ్యంగా పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆవిర్భవింపబడే కార్పోరేటీకరణ, ఉద్యోగ స్వామ్య వ్యవస్థ, క్రమంగా విధాన నిర్ణయంలో ఉద్యోగదారుని పాత్ర ప్రాధాన్యత తగ్గుతూ చిన్న, చిన్న పెట్టుబడిదారులు ఉత్పత్తి ప్రక్రియ నుండి ఉపసంహరింపబడుట, పెరుగుచున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దానిని పరిరక్షించే సామాజిక వర్గాలను దూరం చేసుకొనుట వల్ల అంతేకాక పెరుగుచున్న పెట్టుబడీదారీ వ్యవస్థలో ఉత్పాదకత పెరుగుచూ, ఉత్పాదకత పెరుగుచున్న కొద్దీ విశ్రాంతిని కోరే ధనిక వర్గం రూపొందుట మొదలగు అంశాలన్నీ దీర్ఘ కాలంలో పెట్టుబడిదారి వ్యవస్థను విషమ సమస్యలను దృష్టి స్థాయిని పేర్కొన్నప్పుడు అనగా ఆధునిక పెట్టుబడిదారి వ్యవస్థలో వ్యాపార చక్రాలతోపాటు ఈ పైన చెప్పబడిన అంశాలు కూడా దీర్ఘ కాలంలో, ఆ వ్యవస్థలో సమస్యలుగా పరిణమిస్తాయని అభిప్రాయపడినారు.

**10.6.3 ద్రవ్య సిద్ధాంతం:** ఈయన ద్రవ్య సిద్ధాంతాలలో ప్రధానంగా ఆదాయ పెరుగుదలకు ప్రాధాన్యతనిచ్చి నిర్గాంత పొదుపు, ద్రవ్య అధిక పెట్టుబడి ద్వారా వచ్చు వ్యాపార చక్రాలు వివిధ రకాలైన ద్రవ్యోల్బణము మరియు సహజ మరియు మార్కెటు వడ్డీరేట్లు మధ్య అవసరమైన సమానతను మొదలైన అంశాలను వివరించారు. షుంపీటరు తన నమూనాలో వస్తు సేవలు ఒక దశ నుండి మరో దశలో ద్రవ్య సరఫరా ఏ విధంగా చక్రీయంగా ప్రవహించుచుండునో

తెలిపెను ఈ చక్రీయ ప్రవాహానుసారం వ్యక్తులు వస్తు సేవలను ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేయుదురు దీనిని అనుసరించి ఉత్పత్తిదారులు ఉత్పత్తి ప్రక్రియను కావలసిన ఉత్పత్తి కారకాలకు చెల్లింపు చేయుదురు. ఈ విధంగా జరుగుట వల్ల అన్ని రకాల వినియోగ వస్తు ధరలు అలాగే అన్ని ఉత్పత్తి కారకాల ఆదాయాలు సమానమగుటకు అవకాశం కలదు. ద్రవ్య ఉపాంత ప్రయోజనం ఇవి విరుద్ధంగా చెప్పలేనప్పటికీ షుంపీటరు ఆదాయ ఆధారిత ద్రవ్య సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అందులో ఆర్థిక వ్యవస్థలోని మొత్తం అన్ని రకాల ద్రవ్య ఆదాయం వారి మొత్తం ద్రవ్య చెల్లింపులకు సమానం కావాలి. మరలా ఆ మొత్తం సమాజంలో ఉత్పత్తి కాబడిన వస్తు సేవల విలువలకు సమానం కాబడుతుందని భావించెను. ఈ అంశాన్ని సమీకరణ రూపంలో క్రింది విధంగా వివరించారు.

$$E = MV = P_1Q_1 + P_2A_2 + P_3A_3 + ..........+ P_nA_n$$

ఈ సమీకరణలో E అనగా మొత్తం ద్రవ్య ఆదాయాలు అనగా మొత్తం ద్రవ్య చెల్లింపులు, అలాగే అనునది ద్రవ్య సరఫరా అనునది సగటు ద్రవ్య చలామణి వేగం $P_1$ , $P_2$ అనునవి వస్తు సేవల యూనిట్ ధర మరియు $a_1$, $a_2$ వస్తు సేవల పరిమాణాన్ని తెలుపుతాయి. ఈ సమీకరణం ద్వారా షుంపీటరు ద్రవ్యరాశి సిద్ధాంతమును మరో కోణంలో వివరించినప్పటికీ కీన్స్ ప్రవచించిన ద్రవ్య ఆదాయాలు కూడా తీసుకొనుట ద్వారా ఎక్కువ వాస్తవికతకు ప్రయత్నించెను.

అదే విధంగా షుంపీటరు వ్యాపార చక్రాలను వివరించే విషయంలో వ్యాపార చక్రాల పురోగమన దశలో బ్యాంకుల పరపతి పెరిగి ధరలు పెరుగుతాయి. అంటాడు తద్వారా ద్రవ్య కొనుగోలు శక్తి తగ్గును. కావున వ్యవస్థపరంగా నిర్బంధ పొదుపులు ఆవశ్యకమగును ఈ అంశాలన్నీ సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కనిపించును ఎందువల్లననగా ఈ దేశాలు మూలధన ఏర్పాటును వనరులను తప్పనిసరిగా తరలించవలసి ఉండును. ఈ దశలో ఈ దేశాల ప్రభుత్వాలు లోటు విత్త విధానాలు అనుసరిస్తాయి. షుంపీటరు ప్రణాళికలో బ్యాంకు పరపతి ఈ లోటు విత్తము మరియు నూతన ద్రవ్య సృష్టి అంశాలు ప్రాధాన్యత వహిస్తాయని తెలిపెను అంతేకాక ఈయన సహజ మరియు నూతన ద్రవ్య సృష్టి అంశాలు ప్రాధాన్యత వహిస్తాయని తెలిపెను. అంతేకాక ఈయన సహజ మరియు మార్కెటు వడ్డీ రేట్ల మధ్య గల వ్యత్యాసాన్ని తెలిపెను. దీనిలో సహజ వడ్డీ రేటు పెట్టుబడి పై వచ్చే లాభాలు కొలమానం కాబడుతుందని అంటాడు. సౌభాగ్య దశలో (Boom Period) సహజ వడ్డీ రేటు మార్కెట్ రేటును అధిగమిస్తుంది. మార్కెట్, సహజ వడ్డీరేట్లు సమానమైతే బ్యాంకు పరపతి విస్తరణ నిలుపుదల చేయబడి సౌభాగ్య దశ తగ్గు ముఖం పడుతుంది.

ఈ పైన పేర్కొన్న విధంగా షుంపీటరు ఆధునిక వ్యవస్థలకు వాస్తవకతనూ ప్రతిబింబించే ఒక నవ్య పెట్టుబడిదారి పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను రూపకల్పన చేసి అందు నవ కల్పనలు, వ్యాపార చక్రాలు, ద్రవ్య సరఫరా, లోటు విత్తం, వివిధ రకాల వడ్డీ రేట్లు ఏ విధంగా ఆ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో దీర్ఘ కాలంలో ప్రభావితం చేస్తాయో వివరించెను.

## 10.7. సారాంశము:

పిగూ సంక్షేమ అర్థ శాస్త్రానికి ఇచ్చిన ప్రతిపాదనలు విమర్శలకు గురయినాయి. సంక్షేమాన్ని అత్యధికం చేయడం అను భావనకు నిర్దిష్టమైన వివరణ ఇవ్వలేదు. వ్యక్తులు పొందిన ప్రయోజనాలను కలపగా వచ్చినది సమాజ సంక్షేమం అంటాడు. అనగా ప్రయోజనాన్ని కొలవవచ్చుననే ప్రమేయం పై ఈ ప్రతిపాదన ఆధారపడి ఉంది. కాని ఈ కార్డినల్ ప్రయోజన భావన వీలుకాదు. ప్రయోజనాన్ని కొలుచుటకు వీలుకాదు. సంక్షేమాన్ని మదింపు చేయుటకు జాతీయాదాయం సరైన సూచిక కాదు. జాతీయాదాయ మదింపు చేయుటలో చాలా సమస్యలున్నాయి. పైగా జాతీయాదాయం పెరిగినంత మాత్రాన సంక్షేమం

పెరిగినదని చెప్పలేము. వాస్తవ ఉత్పత్తి పెరగకపోయినా, ధరల పెరుగుదల వలన జాతీయాదాయం పెరగవచ్చు. పేదలు ఇంకా పేదలు కావచ్చు. తృప్తి పరుచుకొనే శక్తి ప్రతి వ్యక్తిని సమానంగా ఉంటుందనే ప్రమేయం శాస్త్రీయంగా ధృడపరచబడలేదు. సంక్షేమానికి నైతిక సూత్రాలకు ఉన్న సంబంధాన్ని పిగూ నిర్దిష్టంగా వివరించలేదు.

పిగూ సంక్షేమ వివరణ కొలవదగు ప్రయోజనం అను భావనను తొలగించి పోల్చదగు ప్రయోజనం అనే ప్రాతిపదిక పై ఆర్థిక సంక్షేమాన్ని వివరించారు. పారిటో ప్రతిపాదన ప్రకారం ఏ ఒక్క వ్యక్తి ఆర్థిక సంక్షేమం తగ్గకుండా సంఘ ఆర్థిక సంక్షేమం పెరిగినప్పుడు ఆర్థిక సంక్షేమం పెరిగినదని చెప్పాలి. హిక్స్, కాల్డర్ మొదలగు ఆర్థికవేత్తలు ప్రతిపాదించిన నష్టపరిహార సూత్రం ప్రకారం కొందరు వ్యక్తులు అధికంగా లాభం పొందినప్పటికీ వారు నష్టపోయిన వారికి పూర్తి పరిహారం చెల్లించిన యెడల సంఘ ఆర్థికశ్రేయస్సు పెరిగినట్లు భావించాలి. బెర్గసన్ అను ఆర్థికవేత్త ఆదాయ పంపిణీ మెరుగుపడిన యెడల సంఘ సంక్షేమం పెరిగినదని చెప్పవలెనని భావిస్తాడు. కాని పైన ప్రతిపాదించిన అన్ని వివరణలలోనూ మంచి చెడులు లేదా గుణ దోషాలు లేదా విలువ తీర్పులు ఇమిడియున్నవి. అందుచేత సంక్షేమ అర్థ శాస్త్రంలో మంచి చెడుల తీర్పులు లేకుండా అర్థవంతమైన ప్రతిపాదనలు చేయుట సాధ్యం కాదు. కాబట్టి సంక్షేమ శాస్త్రం నిర్ణయాత్మక శాస్త్రమవుతుంది.

అయితే రాబిన్స్ మొదలు ఆర్థికవేత్తలు ఈ అభిప్రాయాలలో అంగీకరించక అర్థ శాస్త్రం శాస్తంగా ఉండాలంటే అర్థశాస్త్రవేత్తలు ఎటువంటి మంచి చెడులతో సంబంధం ఉండక తటస్థంగా ఉండాలంటాడు. సిద్ధాంతం మరియు ఆచరణ కలిపితే గందరగోళ పరిస్థితి ఏర్పడి అర్థ శాస్త్రాభివృద్ధికి ఆటంకమేర్పడుతుంది. గుణ దోషాలను గురించి భిన్నాభిప్రాయాలకు దారి తీస్తుంది. ఆచార్య కీన్స్ కూడా సత్వర ఆచరణకు ఉపయుక్తమైన సూత్రాలను అర్థ శాస్త్రం ఇవ్వజాలదని అంటాడు. అయితే ఆధునిక ఆర్థికవేత్తలు కొందరు దీనితో విభేదించారు. ఆధునిక రాజ్యాలు సంక్షేమ భావనతో విద్య, వైద్య, శ్రామిక సంక్షేమ మొదలగు వాటి పై చట్టాలు చేస్తున్నాయి. వీటన్నింటిలో గుణదోషాలు ఉంటాయి. అర్థ శాస్త్రవేత్తలు పట్టించుకోవాలని అంటారు. సిటోవిస్కి చెప్పినట్లు బాగోగుల తీర్పులు చెప్పడం సాంఘీక శాస్త్రం పని సంక్షేమ విధానాల గురించి సలహాలిచ్చుట. బాగోగుల నిర్ణయాలను చేయుట సాంఘీక శాస్త్ర విధి. అర్థ శాస్త్రవేత్త సాంఘీక శాస్త్రవేత్త అగుటయేకాక సంక్షేమం పై అభిప్రాయాలను వెలిబుచ్చుటకు సాంఘీక శాస్త్రవేత్తలలో అర్థ శాస్త్రవేత్త మిన్న ఆర్థిక సంక్షేమం ఇప్పుడు అర్థ శాస్త్రంలో ప్రధాన భాగంగా ఉంది. పై వివరణను బట్టి సంక్షేమ అర్థ శాస్త్రంలో మంచి చెడుల తీర్పులు అనగా విలువ తీర్పులు అనువాదమవుతాయి. కాని ఈ కారణం వలన సంక్షేమ అర్థ శాస్త్రంకాదని నిర్ణయించరాదు. పిగూ తన సిద్ధాంత విషయాల్లో నిశ్చయాత్మక మరియు నిర్ణయాత్మక అంశాలను జత కలిపి సిద్ధాంతపరమైన అంశాలలో శాస్త్రీయ ఆర్థిక విధానాల రూపకల్పనకు పునాది వేసి సంక్షేమ అర్థ శాస్త్రానికి పితామహుడుగా గుర్తింపు పొందాడు.

ఆధునిక అర్థ శాస్త్ర సిద్ధాంతాల పరివృత్తికి ఈ పైన పేర్కొనబడిన పిగూ మరియు ఇతర ఆర్థికవేత్తల భావనలు ఎంతో తోడ్పడ్డాయని తెల్పవచ్చు. ఈ సిద్ధాంతాలలో పేర్కొన్న ఆర్థిక భావనలలో ఎక్కువ భావనలు సంక్షేమ అర్థ శాస్త్ర ద్రవ్య సిద్ధాంతాలకి వడ్డీ రేటు సిద్ధాంతాలకి మరియు ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతం ఆధారంగా చేసిన ఉత్పత్తి పంపిణీ సిద్ధాంతాలు ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థకు సంబంధించిన సమతౌల్య విశ్లేషణ దీనితోపాటు పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థ పై తిరుగుబాటుగా పేర్కొనబడిన వ్యవస్థాపూర్వక వాదాల ప్రధానంగా ప్రస్థావించబడినవి.

సంక్షేమ అర్థ శాస్త్రం ద్రవ్య వడ్డీరేటు సిద్ధాంతాలు ద్రవ్యరాశి మరియు ద్రవ్య విధానాలు, ఉపాంత ఉత్పాదకతా ఉత్పత్తి పంపిణీ సిద్ధాంతాలు క్రొత్త పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలకు సంబంధించిన సమతౌల్య విశ్లేషణ, వ్యాపార చక్రాల ప్రభావాలు, దీనితో పాటు సంప్రదాయ ఆర్థిక వ్యవస్థకు తిరుగుబాటుగా పేర్కొనబడిన ఇతర వ్యవస్థాపూర్వక వాదాలు ప్రధానంగా చోటు చేసుకున్నాయి. నవ్య సాంప్రదాయవాదుల ఫలితం ఆర్థిక శాస్త్రవేత్తలలో ప్రధానుడైన పిగూ సంక్షేమ భావనలు, సంక్షేమ అర్థ శాస్త్ర అభివృద్ధికి పిగూ రూపొందించిన సంక్షేమ సిద్ధాంతాలు విశిష్టత వివరించబడింది. అదే విధంగా అమెరికాలో అర్థశాస్త్ర ఆలోచనా సరళి ప్రభావితం చేసిన J.B. క్లార్క్ ఉపాంత ఉత్పాదకతా సిద్ధాంతాలు, ఇర్వింగ్ ఫిషర్ ద్రవ్యరాశి సిద్ధాంతాలు

షుంపీటరు రచించిన నవ కల్పనలు లాభాల సిద్ధాంతాలు వివరంగా తెల్పబడ్డాయి. అదే విధంగా స్టాక్‌హోమ్ స్కూలు మరియు స్వీడిష్ స్కూలుకు ప్రాతినిధ్యం వహించిన విక్సెల్ ప్రతిపాదించిన ద్రవ్య వడ్డీ రేటు సిద్ధాంతాలు, వడ్డీ రేటు సిద్ధాంతాల ప్రాధాన్యతను వివరించబడినది. అంతేకాక నవ్య సంప్రదాయ వాదానికి వ్యతిరేకంగా నార్వే దేశస్థుడైన వెబ్లిన్ రూపొందించిన వ్యవస్థాపూర్వక వాద ముఖ్య లక్షణాలు కూడా ఈ ఖండములో వివరించబడ్డాయి. ఈ ఆర్థికవేత్తల ప్రధానమైన సిద్ధాంతాలు ఆధునిక అర్థశాస్త్రంలో ద్రవ్య సిద్ధాంతాలు, విధానాలు వ్యాపార చక్రాల సిద్ధాంతాలు పంపిణీకి చెందిన వివిధ అంశాలు సంక్షేమ అర్థశాస్త్ర అభివృద్ధికి తర్వాత తరం వారికి మార్గదర్శకం అయ్యాయి. ఈ సిద్ధాంతాలు అర్థ శాస్త్రంలో విశిష్టమైన పేరును పొందాయి.

## 10.8. ముఖ్య పదాలు:

సంక్షేమ అర్థ శాస్త్రం : ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ద్రవ్యంతో సంబంధం కలిగి ఉండి అనగా ఆర్థిక వస్తువులు మరియు సేవలు వినియోగించుట వల్ల వ్యక్తి పొందే తృప్తి లేదా ప్రయోజనాన్ని వివరించే శాస్త్రం.

నిశ్చల ఆర్థిక వ్యవస్థ : జనాభాస వినియోగదారుల కోరికలు, మూలధన సంచయనము సాంకేతిక ప్రగతి, పారిశ్రామిక సంస్థల స్వరూపము ఇవన్నీ మారకుండా ఉంటే దానిని నిశ్చల ఆర్థిక వ్యవస్థ అంటారు.

ద్రవ్యరాశి సిద్ధాంతం : ద్రవ్యయ సప్లయిలో మార్పులు వల్ల ధరల్లో కలిగే మార్పులు మరియు ధరల మార్పు వల్ల ద్రవ్య విలువలో మార్పులను ద్రవ్యరాశి సిద్ధాంతం వివరిస్తుంది.

ఫిషర్ సమీకరణ : PT = MV, P = MV/P ఇందులో PT ద్రవ్యయం కోసం డిమాండు (T వ్యాపార వ్యవహారు) MV ద్రవ్య సప్లయి లేదా వస్తు డిమాండ్.

సహజ వడ్డీ రేటు : చట్టబద్ధమైన వడ్డీ రేటుగా చెప్పవచ్చు. ఎటువంటి శక్తులు వల్లనైనా సరే ఈ రేటులో మార్పు ఉండకపోవచ్చు. మార్కెట్ వడ్డీ రేటు అనునది ద్రవ్య డిమాండు సప్లయి ఆధారంగా మారుతుంది.

నవ కల్పనలు : ఉత్పత్తి ప్రక్రియలో నూతన విధానాలు ప్రవేశపెట్టుట, క్రొత్త ఉత్పత్తి పద్ధతి, క్రొత్త మార్కెట్ ఆవిష్కరణ, వినియోగదారులను ఆకర్షింపజేయుట మొదలగు ప్రధానంగా చెప్పవచ్చు.

విక్సెల్ ప్రభావం : మూలధనంలోని పెరుగుదల వేతనాలను, వడ్డీలలో మార్పులు తెస్తుంది. తద్వారా కొనుగోలు శక్తిలో మార్పులు వస్తాయి. సూక్ష్మ మరియు స్థూల దృష్టిలో దీనిని విక్సెల్ వివరించాడు. దీనినే విక్సెల్ ప్రభావం అంటారు.

లేజర్ గ్రూపు : పని చేయడానికి ఇష్టపడని వారిని విశ్రాంతిని కోరే వర్గంగా షుంపీటరు (Leisure Group)గా పేర్కొన్నాడు.

## 10.9. స్వయం సమీక్షా ప్రశ్నలు:

1. సంక్షేమ అర్థ శాస్త్రానికి పిగూ చేసిన కృషిని వివరించండి.

2. ఫిషర్ ద్రవ్యరాశి సిద్ధాంతం వ్రాయండి.

3. షుంపీటరు ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థలో లాభాల పాత్ర గురించి ఏ విధంగా వివరించాడో తెలియజేయండి.

4. వెబ్లన్ వ్యవస్థాపూర్వక వాదాన్ని విమర్శనాత్మకంగా తెలుపుము.

## 10.10. చదవవలసిన గ్రంథాలు:


Mark Blaug : Economic Theory in Rerospect

Leo Rogin : The meaning & Validity of Economic Theory

I.H. Rima : Development of Economic Analysis

L.H. Haney : History of Economic Thought

Eric Roll : History of Economic Thought

C. Guide & C. Rist : A History of Economic Doctrines

J. Shampeta : Then great Econimists.

పాఠం - 11

# జె.యం. కీన్స్ - ఆధునిక అర్థ శాస్త్ర భావనలు

పాఠ్య నిర్మాణక్రమం:


11.1. ఉద్దేశాలు

11.2. ఉపోద్ఘాతం

11.3. కీన్స్ విప్లవము

11.4. కీన్స్ ఆర్థిక సాంఘీకతత్త్వము

11.5. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతము

11.6. పెట్టుబడి సిద్ధాంతము

11.7. ఆర్థిక మాంధ్య భావనలు - కోశ విధానాలు

11.8. సారాంశము

11.9. స్వయం సమీక్షా ప్రశ్నలు

11.10. చదువవలసిన పుస్తకాలు


## 11.1. ఉద్దేశ్యాలు:

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

1. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతము
2. కీన్స్ వినియోగ ఫలము
3. కీన్స్ పెట్టుబడి సిద్ధాంతము

## 11.2. ఉపోద్ఘాతం:

20వ శతాబ్దపు అత్యంత ప్రముఖ అర్థశాస్త్రవేత్తగా జె.ఎమ్. కీన్స్‌ను చెప్పవచ్చు. అర్థశాస్త్ర సిద్ధాంతాల అభివృద్ధికి కీన్స్ చేసిన కృషి చిరస్మరణీయం. ఒక క్రొత్త ఆర్థికవాదమును అత్యంత వాస్తవ ప్రయోజనం కలిగిన స్థూల ఆర్థిక విశ్లేషణను కీన్స్ ప్రవేశపెట్టాడు. సిద్ధాంతాలు విధానాలను రూపుదిద్ది అవి అమలు కావడాన్ని దోహదం చెయ్యాలని కీన్స్ భావించాడు. ఈ క్రొత్త ధోరణిని ప్రవేశపెట్టిన కీన్స్ అధునాతన అర్థ శాస్త్రానికి బాట వేయడం గొప్ప విషయం. ఆయన ప్రచురించిన నూతన సిద్ధాంతాలు విప్లవాత్మక, ఆలోచనాత్మకంగా ఉండి అర్థ శాస్త్ర సిద్ధాంతాభివృద్ధిలో ఒక నూతన శకాన్ని ఆవిర్భవింపచేసినవి కనుక వర్తమాన శకాన్ని కీన్స్ శకంగా పరిగణిస్తున్నారు.

కీన్స్ 1893వ సంవత్సరంలో జన్మించెను. కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో ఆధ్యాపకునిగా పని చేసాడు. ఈయన మార్షల్ మరియు ఏ.సి. పిగూల శిష్యుడు. మొదట కీన్స్ 1905లో ఇండియన్ ఆఫీసులో రెండు సంవత్సరాలు పని చేసి ఆ తర్వాత 1913 - 1914 సంవత్సరంలో భారతదేశ కరెన్సీ మరియు విత్తము పై నియమించిన రాయల్ కమీషన్‌లో సభ్యుడిగా పని చేశాడు. కొంత కాలంపాటు అర్థ శాస్త్ర అధ్యాపకునిగా పని చేసి తర్వాత ఇంగ్లాండ్ రాజు అనుచరునిగా జీవితాంతము పని చేశాడు. ఈయన రచనలలో (The General Theory of Emplyment, Interest and Money) అను సార్వత్రిక గ్రంథాన్ని 1936లో ప్రచురించబడి ఎంతో ప్రసిద్ధి పొందింది. అంత వరకు (1935 సంవత్సరం వరకు) కీన్స్ సంప్రదాయ సిద్ధాంతాలనే బోధిస్తూ సాంప్రదాయవాదిగా పేరు పొందాడు. తర్వాత సాంప్రదాయవాదులతో తెగతెంపులు చేసుకున్నాడు. దీనికి బలమైన కారణం సాంప్రదాయవాదుల సిద్ధాంతం లోపాలు. 1929 - 32 సంవత్సరములో వచ్చిన ఆర్థిక మాంద్యం నివారణలో వారి సిద్ధాంతం ఉపయోగపడకపోగా నిరాశను మిగిల్చింది. 'ఆర్థిక వ్యవస్థను మాంద్య పరిస్థితుల నుండి తప్పించుటకు' అన్నట్లు కీన్స్ సిద్ధాంతం రూపు దిద్దుకుంది. సాంప్రదాయవాదుల ద్రవ్య సిద్ధాంతాల పై కీన్స్‌కు గల మక్కువ కాస్త కనుమరుగైనది. సాంప్రదాయ ఉద్యోగితా సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సిద్ధాంత అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థకు అందించాడు. ఉద్యోగిత వడ్డీ, ద్రవ్య సిద్ధాంతాలకు నూతనత్వాన్ని సహజత్వాన్ని మేళవించి ఆధునిక ప్రపంచానికి బాటలు వేశాడు. విధానముల సహాయంతో ఎన్నో దేశాల ప్రభుత్వాలు తమ ఆర్థిక వ్యవస్థ విషమ పరిస్థితులను, వ్యాపార చక్రాల దుష్ఫలితాన్ని రూపుమాపుటలో ఈ సిద్ధాంతం ఎంతో దోహదం చేసింది.

సంప్రదాయ వాదానికి భిన్నంగా స్థూల ఆర్థికాంశాలకు వినియోగానికి, మానసిక అంశాలకు ఆర్థిక విధానాల అమలులో ప్రభుత్వ జోక్యాన్ని మరియు ద్రవ్య విధానాలకు బదులుగా కోశ విధానాలను కీన్స్ తన గ్రంథంలో ప్రతిపాదించి, నూతన అర్థ శాస్త్రానికి నాంది పలికెను. సంప్రదాయవాదుల సంపూర్ణ ఉద్యోగిత భావనను ఖండించి, కీన్స్ అల్ప ఉద్యోగితా సమతౌల్యాన్ని, ఆర్థిక వ్యవస్థ తనంతట తానుగా సమతౌల్యానికి చేరలేదని దానికి ప్రభుత్వ కోశ విధానాల ఆవశ్యకత స్వల్ప మధ్య కాలాలలో కావలసి ఉంటుందని కీన్స్ ప్రతిపాదించెను. అదే విధంగా సంప్రదాయ ద్రవ్య విధానాలు వాస్తవంగా పనికి రావాలని తెలిపిన కీన్స్ ద్రవ్యరాశి సిద్ధాంతాల్ని ఖండించి ద్రవ్యరాశికి ధరలకు పరోక్ష సంబంధం మాత్రమే కాకూడదని తెలిపి పొదుపు పెట్టుబడుల మధ్య సమానతను వడ్డీ రేటు తీసుకొనిరాదని ఆదాయ స్థాయి ఇతర అంశాలు తీసుకువస్తాయని ద్రవ్యత్వాభిరుచి అనే నూతన భావనలో ద్రవ్య అంశాలలో విప్లవాత్మక పరిణామాలకు కారణ భూతుడయ్యెను.

కీన్స్ మహాశయుని రచనలన్నింటినీ ఆయన అనుచరుడు హరిన్ సంకలనము చేశాను. కీన్స్ మహాశయుడు మొత్తం మీద 10 ముఖ్య గ్రంథాలను, 5 పాంప్లెట్లు (కర పత్రాలు), 17 అధికారిక రిపోర్టుల పై సమీక్షలు, 22 ఇతర ఆర్థిక అంశాల పై సమీక్షలు, 300 పరిశోధనా పత్రాలను రచించెనని హారిన్ తెలిపెను. అంతేకాక 2 ప్రముఖ ఆర్థిక పత్రాలకు ఎడిటర్‌గా కీన్స్ పని చేసెను. కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయానికి ప్రతిష్ట తెచ్చిన కీన్స్ బ్రిటీష్ ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారుడిగా పని చేసి గొప్ప పేరు సంపాదించాడు. ప్రపంచ యుద్ధాల అనంతరం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను క్రమబద్ధీకరించుకు గాను అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ఏర్పాటుకు కృషి చేసెను. ముఖ్యంగా ప్రపంచ బ్యాంక్ ఏర్పాటులో కీన్స్ చేసిన కృషి చిరస్మరణీయము.

## 11.3. కీన్స్ విప్లవం:

20వ సతాబ్దపు ఆర్థికవేత్తలలో ప్రముఖుడు, గొప్పవాడు జాన్ మేనార్డ్ కీన్స్ 18వ శతాబ్దిలో ఆడంస్మిత్ రచించిన దేశాల సంపద, స్వభావం మరియు కారణాల పరిశీలన అను గ్రంథం ద్వారా అర్థశాస్త్రం ఒక విప్లవాన్ని తీసుకురాగా 19వ శతాబ్దంలో 'Das Capital' రచనతో మార్క్స్ మరో విప్లవాన్ని సృష్టించారు. కీన్స్ రచించిన The General Theory of Employment Interest and money - 1936 అనే గ్రంథం ద్వారా ఆర్థిక వ్యవస్థలో ఉద్యోగితా సిద్ధాంతాలను త్రోసి నూతన విప్లవాల్ని తెచ్చిన మహావేత్త. 1929 - 32లో వచ్చిన గొప్ప ఆర్థిక మాంద్యం ప్రభావం నుండి ఆర్థిక వ్యవస్థను తన సిద్ధాంతం ద్వారా కాపాడిన

మహా మేధావిగా కొనియాడబడిన ఆర్థికవేత్త కీన్స్. సంప్రదాయ ఆర్థిక వేత్తల ఉద్యోగితా సిద్ధాంతాలు లోపభూయిష్టత ఆర్థిక వ్యవస్థ మాంధ్యం ద్వారా పతనానికి దారి తీసిందని వాదిస్తూ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ ప్రాధాన్యతను చాటి చెప్పి మాంద్యం నుండి ఆర్థిక వ్యవస్థను కాపాడినారు. ఈయన సృష్టించిన సాధారణ ఉద్యోగితా సిద్ధాంతంలోని ముఖ్య అంశాలను క్లుప్తంగా పేర్కొందాము.

ఉద్యోగిత గురించి ప్రధానంగా కీన్స్ ప్రస్తావించడం జరిగింది. ఆర్థిక వ్యవస్థనందు సంపూర్ణ ఉద్యోగిత ఉండుటను ఒక సాధారణ విషయంగా సాంప్రదాయ ఆర్థిక వేత్తలు భావించారు. మార్కెట్టులో సప్లయికి కావలసిన డిమాండును తనే సృష్టించుకొంటుందని, అందువల్ల అధికోత్పత్తి గాని, ద్రవ్యోల్బణం గాని ఉండదని సంపూర్ణ ఉద్యోగిత ఉంటుందని భావించారు. అయితే ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణ ఉద్యోగిత సాధ్యం కాదని అల్ప ఉద్యోగిత సమతౌల్యం ఉంటుందని కీన్స్ పేర్కొన్నారు. కీన్స్ సిద్ధాంత సారాంశమే ఈ అల్ప ఉద్యోగితా సమతౌల్యము. ఈ విశ్లేషణ ప్రస్తుత కాలంలో కూడా ఉపయోగంలో ఉండటం ఆ సిద్ధాంతం సజీవమైనదిగా మార్చి వేశాయి. స్వల్పకాలిక ఆర్థిక సూత్రాలు సంపూర్ణ ఉద్యోగిత అర్థ శాస్త్రం మొదలైనవి కీన్స్‌కు ఎంతగానో ఋణపడి ఉన్నాయి. ఈయన విశ్లేషణలో ఆర్థిక విశ్లేషణకు అవసరమైన అనేక సాధనాలను రూపొందించారు. వీటిలో ముఖ్యమైనవి ఉపాంత వినియోగ ప్రవృత్తి, ఉపాంత మూలధన సామర్థ్యం, ద్రవ్యాభిరుచి మొదలైనవి. వీరి సహాయంతో ఆర్థిక వేత్తలు తమ కార్యసాధనకు సులభమైన పరికరాలు పొందినట్లుగా భావిస్తున్నారు. స్థూల ఆర్థిక విశ్లేషణ అభివృద్ధికి కీన్స్ భావాలు ఎంతగానో తోడ్పడినాయి. అందువల్లనే ఈయనను స్థూల అర్థశాస్త్ర పితామహుడుగా పిలుస్తారు. ఈయన సిద్ధాంతంలో భవిష్యత్ అంచనాలు, ఊహలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చారు. ఆర్థిక సిద్ధాంతాల రూప కల్పనలో ముఖ్యంగా ద్రవ్యరాశి సిద్ధాంతము, ఉపాంత మూలధన సామర్థ్యము మొదలైనవి. ఊహల సమన్వయత, ఈ ఊహలు వాస్తవానికి సన్నిహితమైనవి. కీన్స్ స్వర్ణ ప్రమాణాలను వ్యతిరేకించారు. దీని వలన ద్రవ్య అధికారులు, ద్రవ్యమును ముద్రించుటలోను, తద్వారా నిరుద్యోగితను పరిష్కరించుటలోనూ పరిమితులు ఏర్పడతాయని కీన్స్ ఉద్దేశ్యం.

కీన్స్ సిద్ధాంతంలో మరొక ముఖ్య విషయం - ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలలో జోక్యం, పెట్టుబడిదారులు ప్రభుత్వ జోక్యాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. జోక్యం వల్ల ఉద్యోగిత తగ్గిపోతుందని భావించారు. అయితే కీన్స్ ఈ విషయమై విభేదించి, ఆర్థిక వ్యవస్థలోని నిరుద్యోగితను నిర్మూలించి, సంపూర్ణ ఉద్యోగితను సాధించుటకు ప్రభుత్వ జోక్యం అవసరమని వాదించారు. స్వేచ్ఛా వ్యాపార విధానంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ ఉద్యోగితను సాధించుటకు అవసరమైన సమిష్టి డిమాండును సృష్టించుకోలేదు. అటువంటి సమయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రజాపనులు చేపట్టి, వడ్డీ రేటును తగ్గించుట ద్వారా సమిష్టి డిమాండులో ఏర్పడిన లోటును భర్తీ చేసి సంపూర్ణ ఉద్యోగితను పొందవచ్చని అంటాడు కీన్స్. వనరుల సమీకరణకు నిరంతరం వివిధ పరిమాణాలలో లోటు విత్త విధానమును అనుసరించవచ్చునని, ఆర్థిక వ్యవస్థ జీవిఇచి ఉండాలంటే ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని భావించారు. ఆర్థిక మాంద్య కాలంలో ప్రభుత్వం పన్నులు తగ్గించుట ద్వారా ప్రజల వద్ద ఎక్కువ ద్రవ్యం ఉండేలా చూసి, వినియోగాన్ని పెంచగలగాలి. అంతేకాక ప్రభుత్వం నేరుగా పెట్టుబడి కార్యకలాపాలలో పాలుపంచుకోవాలి. కోశ విధానము, ప్రభుత్వ వ్యయానికి అవసరమైన వనరులను సమీకరించే విధంగా ఉండాలి. ఈ విషయాన్ని అనేక ప్రభుత్వాలు ఆధారంగా తీసుకొని, సులభ ద్రవ్య విధానాల్ని ప్రవేశపెట్టినవి. అందువల్లనే ఈయన సూత్రాలను ఆర్థిక మాంద్య సూత్రాలుగా పలువురు పేర్కొన్నారు. అయితే కీన్స్ ద్రవ్యోల్బణ నివారణా చర్యలు కూడా వివరించాడు. స్వల్పకాలంలో గల ఉద్యోగిత పై దృష్టి సారించి, త్వరితగతిలో అభివృద్ధి పై దృష్టిని ఉంచాడు. ఈయన ఉద్దేశం ప్రకారం దీర్ఘ కాలంలో ఏది శాశ్వతం కాదు. అందువల్ల దీర్ఘ కాలానికి ఈయన సిద్ధాంతం పై స్థానం లేదు.

ఆర్థిక వ్యవస్థ మొత్తం ప్రవర్తనను కీన్స్ విశ్లేషణ చేశాడుయ మొత్తం వినియోగం, జాతీయాదాయం, సమిష్టి డిమాండ్, సమిష్టి సప్లయి మొదలైన సమిష్టి అంశాలను ఈయన వివరించాడు. అంతేకాక ద్రవ్య విశ్లేషణలో ద్రవ్యం విలువల నిధిగా

పనిచేయడం వల్ల ప్రజలు కొంత భాగాన్ని ప్రవర్తన రూపంలో నిల్వ చేయడానికి వీలవుతుందని దానిపై వీరు ఆసక్తి చూపుతారని, ద్రవ్యం నిల్వ చేసినందు వల్ల వడ్డీ కోల్పోయినప్పటికీ ద్రవ్యం నిల్వగా ఉండటం వల్ల రక్షణ సముదాయంగా భావిస్తారని ఈయన ఉద్దేశ్యం. ద్రవ్య రూపంలో ఉన్న నగదును అప్పుగా ఇచ్చుట వల్ల వడ్డీ అనే ప్రతిఫలాన్ని పొందుతారని కీన్స్ ద్రవ్యత్వాభిరుచి సిద్ధాంతంలో వివరించారు. పెట్టుబడిని నిర్ణయించే అంశాలలో వడ్డీ రేటు ముఖ్యమైనది. వడ్డీ రేటు తగ్గితే పెట్టుబడికి ఆస్కారముంటుంది. పెట్టుబడి ద్వారా ఉద్యోగితను సాధించవచ్చు. కీన్స్‌కు పూర్వం ఉన్న ఆర్థిక వేత్తలు ద్రవ్య సిద్ధాంతాన్ని ఆదాయం, పంపిణీ, వస్తు విలువ సిద్ధాంతాన్ని వేర్వేరుగా వివరించారు. ద్రవ్యరాశి మరియు ధరల స్థాయితో సంబంధం లేకుండా వస్తు ధర ఆ వస్తువులకున్న సప్లయి డీమాండ్‌లను నిర్ణయిస్తాయని వారు ద్రవ్యరాశి సిద్ధాంతంలో వివరించారు. కీన్స్ దీనిని ఏకీభవించకుండా అన్ని వస్తువుల ధర మొత్తమే సాధారణ ధరల స్థాయి అని విలువ సిద్ధాంతాన్ని ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని కీన్స్ సమైఖ్యంగా చూపారు. ద్రవ్యరాశి అంశాల వస్తురాశిని, వస్తురాశిలోని మార్పులు ద్రవ్య మార్పులను తెస్తాయని పేర్కొన్నారు. ద్రవ్యమును ఉపయోగించే ఆర్థిక వ్యవస్థలో ఆదాయం, వినియోగం, పొదుపు, పెట్టుబడి మొదలైనవన్ని ద్రవ్యంతో ముడిపడి ఉన్న చలాంకాలేనని ఆదాయ నిర్ణయంతో ద్రవ్య పాత్రను విశదీకరించారు. నిరుద్యోగిత ద్రవ్యోల్బణము మొదలైన ఆర్థిక వస్తువులను విశ్లేషించి, ఆ సమస్యలు ఉత్పత్తి కావడానికి గల కారణాలను వివరించి, నివారణకు అవసరమైన సూచనలు కూడా ఆర్థిక వేత్త యొక్క బాధ్యతగా భావించడం జరుగుతుంది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొన్న వ్యక్తి కీన్స్. ప్రతి అడుగులోనూ (సిద్ధాంతంలో) కీన్స్ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చాడు. ఈ విషయంలో సాంప్రదాయ వాదులను కీన్స్ తీవ్రంగా విమర్శించారు. కీన్స్ మార్కెట్ శక్తులు ఆర్థిక వ్యవస్థను సరైన రీతిలో పని చేసి సంపూర్ణ ఉద్యోగితను సాధించి పెడుతుందన్న అత్యాశను వీడి, ప్రభుత్వ జోక్యం చేసుకొని సంపూర్ణ ఉద్యోగిత సాధనకు కృషి చేయాలని వాదించారు. అనగా ప్రభుత్వ వ్యయం ఉద్యోగ కల్పనకు అవసరమని సూచించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రవేటు పెట్టుబడి ఉండదు. 1926లో ఆర్థిక మాంద్యం పరిస్థితుల్లో ఇదే అంశాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని కోరాడు. కీన్స్ ఆ రోజుల్లో పుట్టి ఉండకపోతే ఈనాడు దేశాల ఆర్థిక పరిస్థితులు ఇంకోలా ఉండేవని తరువాత వచ్చిన ఆర్థికవేత్తలు కొనియాడారంటే కీన్స్ యొక్క గొప్పతనాన్ని అంచనా వేయవచ్చు.

కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతం విశ్లేషణ ప్రధానంగా సాంప్రదాయవాదుల సంపూర్ణ ఉద్యోగితా సిద్ధాంతం పై విమర్శలు మరియు మార్పులు పైనే దృష్టి ఉంచినట్లుగా కనబడుతుంది. కాని ఆర్థిక సమస్యల విశ్లేషణ నివారణా చర్యల పై కీన్స్ దృష్టి సారించారని చెప్పక తప్పదు. సాంప్రదాయ ఆర్థికవేత్తలు మార్కెట్ శక్తులు మరియు వేతన తగ్గింపు అంశాల ద్వారా అదనపు ఉద్యోగితను కల్పించవచ్చుననని వివరింతగా వేతన తగ్గింపు వల్ల వినియోగశక్తి తగ్గిపోయి సమిష్టి డిమాండు పడిపోతుందని తద్వారా పెట్టుబడులు లేక ఉద్యోగిత ఉండదని సవివరంగా తెలియజేశారు కీన్స్. పెట్టుబడికి అవసరమైన వనరులు పొదుపు ద్వారా కూడా సంపాదించవచ్చునని పొదుపు పెట్టుబడులు సమానం చేసేది వడ్డీ రేటని సాంప్రదాయవాదులు వివరించగా, ఈ రెండింటి మధ్య ఆదాయం ద్వారా సమతౌల్యాన్ని సాధించవచ్చునని కీన్స్ భావించారు. ఈ విధంగా కీన్స్ సిద్ధాంతం అన్ని సందర్భాలలోను వర్తించే సార్వత్రిక సిద్ధాంతంగా అంగీకరించక తప్పదు. కీన్స్ ఆర్థికపరమైన, విప్లవాత్మక భావాలు ఆర్థిక సిద్ధాంతాల రూపకల్పనలోనే కాకుండా విధానాలకు కూడా వర్తించబడుతున్నాయి. విధానాల సమన్వయం కీన్స్ లక్ష్యము కూడా.

## 11.4 కీన్స్ ఆర్థిక, సాంఘీక తత్వము:

కీన్స్ సిద్ధాంతంలో కీన్స్ ప్రతిపాదనలు, భావాలు పరిశీలిస్తే కొన్నింటిలో సోషలిస్టు భావాలను గమనించవచ్చు. కారల్‌మార్క్స్ సోషలిస్టు భావాల వలే ఇవి ఉన్నాయి. వీరిద్దరూ (మార్క్ మరియు కీన్స్) సాంప్రదాయ ఆర్థికవేత్తల సిద్ధాంతాలను నిశితంగా విమర్శించిన వారే. పెట్టుబడిదారీ విధానము యొక్క పని తీరును వివరిస్తూ నియంత్రణ లేని పెట్టుబడిదారీ వ్యవస్థ ఎంతోకాలం మనలేదని వీరు అన్నారు. జె.బి. సే ప్రతిపాదించిన మార్కెట్ సూత్రాన్ని ప్రధానంగా వీరు విమర్శించారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందిన కొలదీ సమిష్టి డిమాండు సరిపడినంతగా ఉండదని దాని వల్ల నిరుద్యోగిత, ఆర్థిక మాంద్యం ఏర్పడతాయని అన్నారు. పెట్టుబడి వ్యయం కావలసినంత లేకపోవడం వల్ల ఆర్థిక సమస్యలు ఏర్పడతాయని వాదించారు. పెట్టుబడిదారి వ్యవస్థ అభివృద్ధి చెందే కొలది లాభాల రేటు క్షీణించునని వ్యక్తపరిచారు. మార్క్స్ మరో విషయాన్ని కూడా చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థ పతనం అనేది పెట్టుబడి వర్గం వల్లనే జరుగుతుందని భావించారు. వీరు ఉపయోగించిన పదజాలము, వర్ణనా క్రమము వేరువేరుగా ఉన్నప్పటికీ సిద్ధాంతరీత్యా ఒక అభిప్రాయాలను వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థ సక్రమంగా పని చేయాలంటే ప్రభుత్వ జోక్యం నియంత్రణ అవసరమని కీన్స్ గట్టిగా అభిప్రాయపడ్డాకు. ఉద్యోగితా స్థాయి నిర్ణయంలో ప్రభుత్వ వ్యయానికి గల విశేషప్తాను వివరించారు. ఉపాంతముల ధన విశ్లేషణలో ఉపాంత మూలధనం అస్థిరంగా ఉంటుందని, పెట్టుబడి స్థాయి నిర్ణయాన్ని ప్రయివేటు వ్యాపార సంస్థలకు వదలివేయడం ఆర్థికవ్యవస్థకు శ్రేయస్సుకరం కాదని వివరించడం జరిగింది. నూతన ఉత్పాదక వస్తువులను నిరంతరం ఉత్పత్తి చేయడం వల్ల ఉపాంతముల ధన సామర్థ్యం దీర్ఘ కాలంలో క్షీణించును. లాభాపేక్షతో తమ కార్యకలాపాలను సాగించే ఉత్పాదక సంస్థలు సంఘ శ్రేయస్సు దృష్ట్యా దీర్ఘ కాల అవసరాలను గుర్తించవు. అందువల్ల పెట్టుబడి వ్యయాన్ని ప్రభుత్వము తన అదుపులో ఉంచుకోవాలని కీన్స్ భావించారు. అందుకుగాను పెట్టుబడిని సమాజపరం చేయాలని సూచించారు. ఆర్థిక మాంద్యం నివారణకు పబ్లిక్ వర్క్‌ను ప్రతిపాదించారు. ద్రవ్య సప్లయి పెంచడం ద్వారా వడ్డీ రేటు తగ్గించుట మంచిదని అన్నారు. కీన్స్ సిద్ధాంతంలో ఇటువంటి సోషలిస్టు భావాలు కనిపించినప్పటికీ పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకిఇచాడని కాదు, పెట్టుబడిదారీ విధానం పతనం కాకుండా జీవించుటకు అవసరమైన వాటిని మాత్రమే కీన్స్ బలపరిచాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో వ్యక్తి స్వాతంత్ర్యములో కీన్స్‌కు గట్టి నమ్మకం ఉంది. ఆదాయ పంపిణీలో వ్యత్యాసాలను తగ్గించవలసిన అవసరాన్ని గుర్తి చేశారు. వినియోగ ప్రవృత్తి అధికంగా ఉంటే ఉద్యోగిత స్థాయి పెరుగుతుంది. ఎక్కువ ఆదాయం గల వారికి తక్కువ వినియోగ ప్రవృత్తి ఉంటుంది. అందువల్ల తక్కువ ఆదాయాలు గల వారికి ఆదాయాలు బదిలీ చేస్తే సగటు వినియోగ ప్రవృత్తి ఉంటుంది. అందువల్ల తక్కువ ఆదాయాలు గల వారికి ఆదాయాలు బదిలీ చేస్తే సగటు వినియోగ ప్రవృత్తి పెరిగి ఉద్యోగిత పెరుగుతుంది. నిరుద్యోగిత ఉన్న కాలంలో ఈ విధంగా చేసినట్లయితే ఫలితాలుంటాయని వివరించారు.

పెట్టుబడి వర్గం సంపన్నమయ్యే కొలదీ తీవ్రకరమైన ఉద్యోగస్థాయిని కాపాడుకోవడం కష్టమని అంటారు. పేద వర్గం యొక్క ఆదాయానికి, వినియోగానికి మధ్య తేడా ఎక్కువగా ఉంటుంది. తక్కువ పెట్టుబడితో వనరులకు పని కల్పించవచ్చు. ఉత్పత్తి/పెట్టుబడిదారీ వర్గంలో ఉత్పాదక వస్తువుల సంఖ్య అధికంగా ఉండును. ప్రతి నూతన ఉత్పాదక వస్తువు అది వరకు ఉన్న ఉత్పాదక వస్తువుతో పోటీపడవలసి ఉండటం వల్ల కొత్త పెట్టుబడిని ప్రోత్సహించే వాతావరణం క్రమేపీ అదృశ్యమవుతుంది. తద్వారా వినియోగ వస్తువులకు డిమాండ్ తగ్గి, కర్మాగారాలను నిర్మించలేక పాత కర్మాగారాలను కూడా మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. యుద్ధ కాలంలో ఆదాయానికి, వినియోగానికి గల తేడా మేరకు పెట్టుబడి పెట్టుట సంపన్న దేశాల్లో కష్టమవుతుంది. యుద్ధ కాలంలో ఉత్పత్తి అయ్యే యుద్ధ సామాగ్రి ఉపయోగించబడి నశించిపోవుట వల్ల అవి ఉన్న వస్తువులతో పోటీపడుట అనే సమస్య ఉండదు. ప్రపంచంలో యుద్ధము, యుద్ధ పద్ధతిని కాకుండా చేయగలిగినట్లయితే పెట్టుబడిదారీ వ్యవస్థ వినియోగ వస్తు రంగంలో పని దొరకని వారికి పని కల్పించడానికి తగినంత ఉత్పాదక వస్తువులను తయారు చేయుట కష్టమౌతుంది. సమ వృద్ధి స్థితిలో పేదరికముఉంటుందనే కీన్స్ చరిత్రాత్మక వర్ణన, అభివృద్ధిలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఉత్పత్తి చేయగల వస్తురాశికి వినియోగం చేయగల శక్తికి గల తేడా అధికమై అత్యుత్పత్తి పరిస్థితి ఏర్పడి ఆర్థిక మాంద్యం, యుద్ధాలు సంభవించి, చివరకు పెట్టుబడిదారీ వ్యవస్థ పతనం చెందుతుందనే మార్క్స్ ఊహను పోలి ఉంది. అయితే కీన్స్, మార్క్స్‌ల వర్ణనలకు కొంత వరకు పోలిక ఉన్నా వారి ఆదర్శాలు, అభిప్రాయాలు వేరు. నిరుద్యోగిత ఏర్పడటానికి గల కారణము, పెట్టుబడిదారీ వ్యవస్థ కాదని, స్వేచ్ఛా వ్యాపార విధానమని కీన్స్ ఉద్దేశ్యం పెట్టుబడిదారీ వ్యవస్థ పతనాన్ని కీన్స్ కోరుకోలేదు. వ్యక్తి స్వాతంత్ర్యాన్ని అణచివేసే విధానాలను ప్రతిపాదించలేదు. ఉత్పత్తి కారకాల పై వ్యక్తుల యాజకుల్ని కీన్స్ ఖండించనూ

లేదు. స్వేచ్ఛా వ్యాపార విధానాన్ని మాత్రమే వ్యతిరేకించాడు. పెట్టుబడిదారి వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది ఆ వ్యవస్థ అత్యంత సామర్థ్యంతో పని చేసినట్లుగా చేయవలెనని అతడు అభిలషించాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలోని లోపాలను విస్తరించి, వాటిని సరిదిద్దటానికి చేసే ప్రతిపాదనలను వ్యతిరేకించే వారిని ఆ వ్యవస్థకు నిజమైన శత్రువులుగా పేర్కొన్నాడు. అంతేకాక కమ్యూనిజాన్ని కీన్స్ వ్యతిరేకించాడు. ఆర్థిక కార్యకలాపాలలో ప్రభుత్వ జోక్యాన్ని ఆదాయ పంపిణీలోని వ్యత్యాసాలను తగ్గించే విధానాలను సమర్థించినప్పటికీ, కమ్యూనిజం సమర్థవంతమైన ఆర్థికవ్యవస్థ కాదని, స్వాతంత్ర్యాన్ని, సామర్థ్యాన్ని త్యజించి నిరుద్యోగితను తగ్గిస్తుందని 'దాస్ కాపిటల్' గ్రంథాన్ని కూడా విమర్శించాడు. ఈ గ్రంథం ఆధునిక ప్రపంచానికి ఉపయోగపడనిదిగా వర్ణించాడు. ఇలా కీన్స్ ఆర్థిక భఆవనలను సాంఘీకతత్వాన్ని మిళితం చేసి సిద్ధాంతాన్ని వివరించాడు.

## 11.5 కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతము:

ఉద్యోగితా సిద్ధాంతాన్ని క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్ధతిలో ప్రప్రథమంగా ప్రతిపాదించిన ఆర్థికవేత్త జె.ఎం. కీన్స్‌కు పూర్వము కూడా కొన్ని ఉద్యోగితా సిద్ధాంతాలున్నప్పటికీ అవి లోపభూయిష్టమైనవిగా తేలాయి. సంపూర్ణ ఉద్యోగిత అనునది ఆర్థిక వ్యవస్థలో ఒక సాధారణ లక్షణమని, నిరుద్యోగిత తాత్కాలికమైనది భావించారు. అయితే ఆ సిద్ధాంతాలు ఆచరణ యోగ్యం కావలని తేలింది. 1929 సంవత్సరములో వచ్చిన ఆర్థిక మాంద్యమే దానికి ఒక ఉదాహరణ. దాంతో కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతం వాస్తవానికి సన్నిహితంగా ఉండటంతో ఎంతో ప్రాధాన్యతను పొందింది. ఈ సిద్ధాంతం డిమాండు కొరత సిద్ధాంతంగా, ఆదాయ ఉద్యోగితా సిద్ధాంతంగా పేరు గాంచినది. ఈయన వివరించిన ఆదాయ ఉద్యోగితా సిద్ధాంతము ప్రకారము ఉద్యోగిత అనునది సమిష్టి డిమాండు మరియు సమిష్టి సప్లయి కలసి నిర్ణయిస్తాయి. అది సార్థక డిమాండ్, కీన్స్ వివరణ ప్రకారం సమిష్టి డిమాండ్ అనునది ఉద్యోగిత నిర్ణయంలో చాలా అవసరమైనది. ఉత్పత్తి చేసినపుడు శ్రామికులకు ఉద్యోగిత లభిస్తుంది. కాబట్టి ఉద్యోగితా స్థాయి ఉత్పత్తి స్థాయి పై ఆధారపడి ఉంటుంది. ఉత్పత్తి పెరిగినపుడు ఉద్యోగిత స్థాయి కూడా పెరుగుతుంది. ఉత్పత్తి తగ్గినపుడు ఉద్యోగితా స్థాయి తగ్గుతుంది. ఈ విధంగా సిద్ధాంతంలో ఉత్పత్తి, ఆదాయాల మరియు ఉద్యోగిత అను పదాలు ఒకటిగా వివరించడం జరిగింది. ఉత్పత్తిని నిర్ణయించేది ఆర్థికవ్యవస్థల ఉత్పాదక సంస్థలు, వీరు నిర్ణయించిన ఉత్పత్తి పరిమాణాన్ని బట్టి, ఉద్యోగుల సంఖ్య ఉంటుంది. ఉత్పత్తికయ్యే వ్యయం, దాన్ని అమ్మినందు వల్ల వచ్చే ఆదాయాన్ని బట్టి ఉత్పత్తి పరిమాణం నిర్ణయించబడుతుంది. ఈ వివరణలో ఉపయోగించిన పదజాలం ఉత్పత్తికయ్యే వ్యయం మరియు ఉద్యోగిత అనుపదాలు ఒకటిగా వివరించడం జరిగింది. ఉత్పత్తిని నిర్ణయించేది ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదక సంస్థలు, వీరు నిర్ణయించిన ఉత్పత్తి పరిమాణాన్ని బట్టి ఉద్యోగుల సంఖ్య ఉంటుంది. ఉత్పత్తికయ్యే వ్యయం, దాన్ని అమ్మినందువల్ల వచ్చే ఆదాయాన్ని బట్టి ఉత్పత్తి పరిమాణం నిర్ణయించబడుతుంది. ఈ వివరణలో ఉపయోగించిన పదజాలం ఉత్పత్తికయ్యే వ్యయం మరియు అమ్మినందు వల్ల వచ్చే ఆదాయం అనునవి కీన్స్ సమిష్టి సప్లయి మరియు సమిష్టి డిమాండ్‌గా వివరించాడు. వీటి గురించి క్లుప్తంగా కీన్స్ విశ్లేషణను అనుసరించి చదువుదాం.

**సమిష్టి సప్లయి:**

సమిష్టి సప్లయి ధర అనునది ఉత్పత్తికి అయిన వ్యయాన్ని తెలుపుతుందని అంటారు. ఉత్పత్తి ప్రక్రియలో ఒక్కొక్క ఉత్పత్తి స్థాయికి ఒక్కొక్క వ్యవస్థ స్థాయి ఉంటుంది. ఉత్పత్తి పెంచినట్లయితే ఈ వ్యయాలు కూడా పెరుగుతాయి. ఉత్పత్తిని కొనసాగించాలంటే కనీసం వ్యయమైనా రావాలి. అందువల్ల సమిష్టి సప్లయి ధరను వివిధ ఉద్యోగితా స్థాయిల వద్ద చేసిన ఉత్పత్తికి, ఉత్పత్తిదారులు పొంది తీరవలసిన కనీస ఆదాయంగా కీన్స్ పేర్కొన్నాడు.

కీన్స్ ఉద్యోగిత నిర్ణయ సిద్ధాంతంలో మరో ముఖ్యమైన అంశం సమిష్టి డిమాండ్, సమిష్టి డిమాండ్ అనే భావన ఉత్పత్తిదారులకు రాబోయే భావి ఆదాయాన్ని తెలుపుతుంది. వస్తువులు సాధారణంగా రెండు రకాలు. వినియోగ మరియు పెట్టుబడి వస్తువులు వీటి పై వ్యక్తులు ఖర్చు పెడతారు. ఆ ఖర్చు ఉత్పత్తిదారులకు ఆదాయాలుగా వస్తాయని భావిస్తాడు.

ఈ రెండింటి పై పెట్టిన మొత్తం వ్యయాన్ని సమిష్టి డిమాండుగా పేర్కొన్నాడు. ఉత్పత్తి పెరిగే కొలది, ప్రజల ఆదాయం పెరుగుతుంది. మొత్తం డిమాండు పెరుగుతుంది. ప్రతి ఉద్యోగితా స్థాయి వద్ద ఒక్కో రకమైన సమిష్టి డిమాండ్ ఉంటుంది. వివిధ ఉద్యోగితా స్థాయిల వద్ద చేసిన ఉత్పత్తిని అమ్మినందు వల్ల రాగలదని ఉత్పత్తిదారులు ఊహించే ఆదాయమే సమిష్టి డిమాండ్ అంటాడు కీన్స్. సమిష్టి డిమాండు అనునది వినియోగదారుని ఆదాయ స్థాయి మరియు వినియోగ ప్రవృత్తి మీద ఆధారపడి ఉంటుంది అంటాడు. సప్లయి అనునది స్వల్పకాలంలో మార్చలేము. అది స్థిరంగా ఉంటుంది. అందువల్ల స్వల్పకాలంలో ఉద్యోగితను పెంచాలంటే సమిష్టి డిమాండును పెంచాలని కీన్స్ అభిప్రాయం అంతే కాకుండా సమిష్టి డిమాండు సమిష్టి సప్లయిలు సమానమైన (సమతౌల్యం) చోట ఉద్యోగిత స్థాయి నిర్ణయించబడుతుంది. అనగా పొందగలమని ఆశించిన ఆదాయం (సమిష్టి డిమాండు) మరియు కనీసం పొంది తీరవలసిన ఆదాయం (సమిష్టి సప్లయి ధర) సమానమైన చోట ఉద్యోగిత నిర్ణయించబడుతుంది. అయితే కీన్స్ వీటి మధ్య అసమతౌల్య ఫలితాలను కూడా వివరించాడు. పొందగలమని ఆశించిన ఆదాయం, పొంది తీరవలసిన కనీస ఆదాయం కన్నా ఎక్కువగా ఉన్నంత వరకూ ఉత్పత్తిదారులు ఉత్పత్తిని పెంచుతారు. తద్వారా ఉద్యోగిత పెరుగుతుంది. మరోలా చెప్పాలంటే సమిష్టి డిమాండు, సమిష్టి సప్లయి కన్నా ఎక్కువగా ఉన్నంత వరకు ఉత్పత్తి ఉద్యోగిత స్థాయి పెరుగుతుంది. మరోలా చెప్పాలంటే సమిష్టి డిమాండు సమిష్టి సప్లయి కన్నా ఎక్కువగా ఉన్నంత వరకు ఉత్పత్తి ఉద్యోగిత స్థాయి పెరుగుతుంది. ఈ రెండు సమానమైన చోట ఉద్యోగిత సమతౌల్య స్థాయిలో ఉంటుందని కీన్స్ వివరిస్తాడు. ఇదే 'సార్థక డిమాండ్' అంటాడు.

అయితే కీన్స్ ఉద్యోగితా స్థాయి నిర్ణయంలో సమిష్టి సప్లయి మరియు సమిష్టి డిమాండులు సంపూర్ణ ఉద్యోగిత చేరక ముందే సమానం కావచ్చని అంటాడు. దీనిని అల్ప ఉద్యోగితా సమతౌల్యమని వివరిస్తాడు. సమిష్టి డిమాండుకు గల కొరత దీనికి కారణంగా పేర్కొన్నాడు. ఈ కొరతకు గల ప్రధాన కారణమేమనగా ఉత్పత్తి విలువ ఉత్పత్తి కారకాలకు ఆదాయంగా వస్తుంది. వచ్చిన ఆదాయమంతా ఖర్చు పెడితే సమిష్టి డిమాండు సమిష్టి సప్లయికి సమానంగా ఉంటుంది. కాని వచ్చిన ఆదాయంలో కొంత వినియోగ వస్తువుల పై ఖర్చు పెడతారు. కొంత పొదుపు చేస్తారు. పొదుపు చేసిన ఆదాయం మళ్ళీ వ్యయంగా రావాలి. లేకుంటే కారకాలు పొందిన ఆదాయం ఖర్చుగా మారదు. తద్వారా పొదుపుగా ఉన్న ఆదాయం పెట్టుబడిగా రాకపోతే ఉత్పత్తి తగ్గి ఉద్యోగిత కూడా తగ్గడానికి దారి తీస్తుంది. అనగా ఆదాయ ప్రవాహంలో తిరిగి రాకుండా ఉండిపోయిన పొదుపు నిల్వల మేరకు నష్టాలు వస్తాయి. ఉత్పత్తి తగ్గిస్తారు. తద్వారా నిరుద్యోగిత ఏర్పడుతుంది. అందువల్ల ఉద్యోగిత నిర్ణయంలో అల్ప ఉద్యోగితా సమతౌల్యం ఏర్పడుతుందని కీన్స్ వాదన. దీనిని క్రింది రేఖా పటంలో గమనించవచ్చు.




పై పటంలో AS రేఖ సమిష్టి సప్లయి రేఖ AD సమిష్టి డిమాండు రేఖ, ఉత్పత్తి పెరిగే కొలదీ వ్యయం పెరుగుతుంది. అందువల్ల AS రేఖ ఎడమ నుండి కుడికి పైకి పోతుంది. ఆదాయం పెరిగితే డిమాండు కూడా పెరుగుతుంది. దీనిని సూచించే AD రేఖ కూడా AS రేఖ వలె వాలు ఉంటుంది. AD మరియు AS లు E బిందువు వద్ద ఖండించుకొన్నాయి. ఈ స్థాయిలో OM ఉత్పత్తి మరియు సంపూర్ణ ఉద్యోగితను సూచిస్తుంది. అయితే సంపూర్ణ ఉద్యోగితను సూచించే బిందువు $E_1$ మరియు $OM_1$ ఉత్పత్తి స్థాయి. ఈ స్థాయిని చేరకముందే ఆర్థిక వ్యవస్థలో వాస్తవిక సమిష్టి డిమాండు (AD) మాత్రమే ఉంది. (E బిందువు వద్ద). కాబట్టి OM అల్ప ఉద్యోగితా సమతౌల్యం మరియు $NN_1$ ఆర్థిక వ్యవస్థలో ఉన్న నిరుద్యోగులు ఇలా కీన్స్ అల్ప సమతౌల్యం ఆర్థిక వ్యవస్థలో ఉంటుందని దీనికి కారణం పొదుపు, పెట్టుబడిగా రాకపోవడమని అంటాడు. ఎంతమేర ఈ పొదుపు వ్యయంగా రాలేదో అంత మేర ప్రభుత్వం పెట్టుబడి పెట్టాలి/వ్యయం చేయాలని సూచించాడు.

కీన్స్ సిద్ధాంతం స్వల్ప కాలానికి సంబంధించినది. సమిష్టి సప్లయిలో స్వల్పకాలంలో మార్పులుండవు. అందువల్ల AD కొరత వల్లనే నిరుద్యోగం ఏర్పడుతుంది. అందువల్ల ఉద్యోగిత పెంచడానికి ADని పెంచవలసి ఉంటుంది. AD తక్కువగా ఉండటానికి గల కారణం పొదుపు వ్యయంగా రాకపోవడమే కాక ప్రజలు కొంత వినియోగానికి అలవాటుపడతారు. అందువల్లను మరియు ద్రవ్యత్వాభిరుచి వల్లనూ తన ఆదాయాలను పూర్తిగా ఖర్చు చేయదు. పొదుపు ప్రవృత్తి పెరిగితే పెట్టుబడి తగ్గే అవకాశాలు తక్కువ. పెట్టుబడి అనిశ్చితమైనది అది ఉత్పత్తిదారులు ఊహించే లాభఆలు మీద మరియు వడ్డీ రేటు మీద ఆధారపడి ఉంటుంది. వడ్డీ రేటు ద్రవ్య సప్లయి మరియు ద్రవ్య డిమాండు మీద ఆధారపడి ఉంటుంది. ప్రజలకు ద్రవ్యతాభిరుచి పెరిగితే ద్రవ్య సప్లయి తగ్గుతుంది. తద్వారా ద్రవ్య డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేటు పెరిగితే ఉత్పత్తి పై ప్రభావం ఉంటుంది. ఉత్పత్తి పెరిగే కొలదీ ఊహించే లాభాలు తగ్గుతాయి. పొదుపు పెట్టుబడిగా రానంతవరకు నష్టాలు వస్తాయి. తద్వారా ఉత్పత్తి తగ్గి నిరుద్యోగితకు దారి తీస్తుంది. అందువల్ల ఉద్యోగిత పెంచడానికి పెట్టుబడిని పెంచాలని కీన్స్ సూచించాడు. పెట్టుబడిలో వృద్ధిరేటు కన్నా ఆదాయంలో వృద్ధి గుణకం పని చేయడం వల్ల కొన్ని రెట్లు అధికంగా ఉంటుందని వివరించాడు. అందువల్ల పెట్టుబడి పెట్టవలసిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నాడు.

అన్ని సిద్ధాంతాల వలే కీన్స్ సిద్ధాంతం కూడా కొన్ని ప్రమేయాల ఆధారంగా వివరించబడింది. పరిపూర్ణ పోటీ పరిస్థితులు ఆర్థిక వ్యవస్థలో ఉంటాయని ఊహించాడు. అలాగే ఉత్పత్తిలో క్షీణ ప్రతిఫలాలు వస్తాయని విదేశీ వ్యాపార ప్రభావం పరిగణనలోకి తీసుకోలేదని సిద్ధాంతం చూస్తే తెలుస్తుంది అన్నింటి కంటే ముఖ్యముగా స్వల్పకాలానికి మాత్రమే తన దృష్టిని కేంద్రీకరించాడు. ఈ సిద్ధాంతం ఎంత ఖ్యాతిని పొందినప్పటికీ కొన్ని విషయాల యందు విమర్శలను ఎదుర్కొన్నదని చెప్పవచ్చు. విమర్శించిన వారిలో హజ్‌లిట్, డేవిడ్ మెకార్డురైట్, జాన్ ఊటన్, హరిస్ మొదలగు కొందరు ఆర్థికవేత్తలు ముఖ్యులు. వీరి విమర్శలు ప్రధానంగా క్రింది అంశాల పై ఉంది.

కీన్స్ లక్షణమైన సంపూర్ణ ఉద్యోగితా సాధింపు వీలైనది కాదు. దానిని నిర్వహించనూలేము, కోరదగినది కూడా కాదు. అని హజ్‌లిట్ అంటాడు. అత్యధిక ఉత్పత్తి ప్రధాన లక్ష్యం, అయితే సంపూర్ణ ఉద్యోగిత వల్లనే అది సాధించగలమని చెప్పలేము. సంపూర్ణ ఉద్యోగిత లేకుండానే అత్యధిక ఉత్పత్తి సాధించవచ్చు అంటాజు హజ్‌లిట్. ఈయనే కీన్స్ విశ్లేషణను నిరుద్యోగితకు సంబంధించిన సంపూర్ణ సిద్ధాంతము కాదు అని అంటాడు. సమిష్టి డిమాండ్ కొరత వల్ల వచ్చే ఆర్థిక మాంద్యం నిరుద్యోగితను గూర్చి కీన్స్ సిద్ధాంతం వివరిస్తుందే కాని ఆర్థిక వ్యవస్థలో గల సంఘృష్టి నిరుద్యోగిత, సాంకేతిక నిరుద్యోగిత మొదలగు వాటి గురించి కీన్స్ పట్టించుకోలేదు. సార్థకమైన డిమాండ్ మార్పుల వల్లనే ఉద్యోగితా స్థాయి మారుతుందని చెప్పుటలకు వీలులేదని హజ్‌లిట్ విమర్శ. ధరలు వేతనాలలో సరళత్వమున్నట్లయితే సార్థక డిమాండ్ తక్కువయినా సంపూర్ణ ఉద్యోగిత ఉండవచ్చునని ఈయన ఉద్దేశం. అంతటితో ఆగక వినియోగ ఫల భావము పై కూడా విమర్శించాడు. వినియోగ ఫలము స్థిరముగా ఉంటుందని కీన్స్ భావించగా అది వాస్తవిక అనుభవం మరియు గణాంక సమాచారము దీనిని ఋజువు చేయజావదని ఇది వివాదగ్రస్తమైనదని అంటాడు. అంతేకాక ఇది సార్వత్రిక సిద్ధాంతము కాదు అంటాడు. ప్రొ. జాన్ ఈటన్ మరో కోణంలో ఈ సార్వత్రిక సూత్రాన్ని విమర్శించాడు. స్థూల చలాంకాల మీదనే కీన్స్ దృష్టి కేంద్రీకరించినాడని, మొత్తం ఆదాయం, మొత్తం పొదుపు మొదలైన స్థూల భావనలు వైయుక్తిక యూనిట్లు ప్రవర్తనను వదిలివేసాడు. కీన్స్ పెట్టుబడిదారి వ్యవస్థలో ఈ వైయుక్తిక యూనిట్ల ప్రవర్త ఎక్కువగా ఉంటాయని స్థూల నమూనాల సహాయంతో చేసిన భవిష్యత్ అంచనాలు చాలా వరకు తప్పు అయినాయని అంటాడు. ఇదే భావనను డేవిడ్ మెకార్డు రైట్ కలిగి ఉంటాడు. కీన్స్ ప్రధానంగా పెట్టుబడి మీదనే దృష్టిని కేంద్రీకరించాడు. అయితే ఉద్యోగితా స్థాయిని నిర్ణయించే కారణాలన్నీ పరస్పర సంబంధం గలవిగా ఉంటాయి. అందువల్ల ఒక్క పెట్టుబడిని మాత్రమే ప్రధానంగా కారణంగా చెప్పడం సమంజసం కాదు మరియు సమర్థనీయము కాదు.

కీన్స్ సిద్ధాంతం సార్వత్రికమైనది కాదని, మరో ఆర్థికవేత్త ప్రొ. ఎస్. సి. హరీష్ పేర్కొన్నాడు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు, సంపన్న దేశాలకు మాత్రమే కీన్స్ సిద్ధాంతం వర్తిస్తుందేమో కాని వెనుకబడిన దేశాలకు వర్తించదని అలాగే కమ్యూనిస్టు దేశాలకు కూడా వర్తించదని విమర్శిస్తాడు. సార్వత్రిక నిజాల కోసం చూసేవారు, ఆశించేవారు కీన్స్ సిద్ధాంతంలో వాటిని వెదకటం వృధా అని కాలయాపన అని, ఇది అభివృద్ధి చెందిన దేశాలకు కూడా ఎల్లకాలం వర్తిస్తుందని కాని చెప్పలేము. అలాగే వేతనాలు అమితంగా ఉండటం నిరుద్యోగితకు కారణం కాదని కీన్స్ అభిప్రాయం. ఈ అభిప్రాయం సమ్మతించినది కాదు. ఉపాంత ఉత్పాదకనకు మించి వేతనాలు ఉన్నట్లయితే నిరుద్యోగిత వస్తుందని మరో అభిప్రాయం పొదుపు పై కీన్స్‌కు సదాభిప్రాయం లేదని అనిపిస్తుంది. ఎందుకంటే కీన్స్ పొదుపు సమిష్టి డిమాండును తగ్గిస్తుందని అందుచేత పొదుపు ప్రత్సోహించదగినది కాదని అంటాడు. అయితే మూలధన పెరుగుదలకు పొదుపు అత్యవసరము. ఈ విమర్శలో వాస్తవం ఎంత ఆలోచించాలి. వ్యక్తిగత పొదుపు ఆ వ్యక్తి అభివృద్ధికి తోడ్పడుతుంది. కాని ఆర్థిక వ్యవస్థ మొత్తం పొదుపు వ్యవస్థ మొత్తానికి శ్రేయస్సుగా ఉండాలంటే పొదుపు పెట్టుబడిగా రావాలి. అలా కాకపోతే కీన్స్ వాదనే నిజమనిపిస్తుంది.

కీన్స్ సార్వత్రిక సిద్ధాంతం స్వలకాలం పైనే దృష్టిని సారించింది. దీర్ఘ కాలాన్ని విస్మరించింది. కీన్స్ ది స్వల్ప కాల విశ్లేషణ అయినందున స్వల్పకాలంలో ఉత్పత్తి విధానాలు, శ్రామిక సంఖ్య మరియు సామర్థ్యం మొదలైనవి నిలకడగా

ఉంటాయని ఊహించడం జరిగింది. అయితే ఈ సిద్ధాంతం పరిమిత కాలం పరిగణనలోకి దీర్ఘకాలిక పోకడలను సూచించడం ఆర్థికవేత్త ప్రధాన కర్తవ్యంగా భావించలేదు. దీర్ఘకాలంలో ఆర్థికవ్యవస్థ స్థిరమైన విధానాన్ని సూచించేదిగా ఉండాలి. అంతేకాని దాహం వేస్తే ఏదోలా గ్లాసు మంచి నీరు సంపాదిస్తే సరిపోదు. ఆ నీరు అవసర నిమిత్తం కావలసినపుడు దొరికేలా ఉండాలి. అలాగే సిద్ధాంతం కూడా ఆర్థిక సమస్యలు దీర్ఘ కాలానికి సంబంధించినవే ఎక్కువ. అయితే కీన్స్ స్వల్ప కాలాన్నే ఎన్నుకోవడానికి కారణం కూడా వివరించాడు. దీర్ఘ కాలంలో మనం ఉంటామో లేదో అలాగే దీర్ఘ కాలంలో ఏం జరుగుతుందో ఊహించడమూ అత్యాశ మరియు అంత కోరదగినది కాదని అంటాడు. కాలానుగుణంగా సిద్ధాంతాలు మారవచ్చు. కీన్స్ సిద్ధాంతం అప్పటి పరిసిఅథతుల్లో నూరు శాతం సమంజసం అని సమర్థించిన హన్సన్ లాంటి వారు ఉన్నారు. కీన్స్ సిద్ధాంతం నిశ్చల విశ్లేషణుఎిక సంబంధించినది. వ్యాపార చక్రాల విశ్లేషణకు గాని ఆర్థికాభివృద్ధి విశ్లేషణకు గాని కీన్స్ నమూనా ఉపయోగపడదు. వ్యాపార చక్రాల గురించి ప్రత్యక్షంగా వివరించకపోయినప్పటికీ పరోక్షంగా ద్రవ్యోల్బణ మరియు ఆర్థిక మాంద్య పరిసిఅథతులు వాటి నివారణ చర్యలు ద్వారా తిరోగమన పురోగమన స్థితులను (సౌభాగ్య దశ) వివరించాడు.

సాంప్రదాయ సిద్ధాంతం పై చేసిన విమర్శలు పై కూడా కీన్స్‌ను వదిలి పెట్టలేదు. సాంప్రదాయ ఆర్థిక వేత్త జె.బి. సే వివరించిన మార్కెట్ సూత్రం పై కీన్స్ చేసిన ఖండన సమర్థనీయం కాదని కొందరు ఆర్థికవేత్తలు అంటారు. ఆ సిద్ధాంతాన్ని ఆర్థిక మాంద్యానికి మరియు ద్రవ్యోల్బణ, నిరుద్యోగితలకు దారి తీస్తుందని కీన్స్ విమర్శించాడు. అయితే సే సిద్ధాంతం సార్వత్రిక అత్యుత్పత్తి జరగదని మాత్రమే వివరించింది. కాని కీన్స్ వాదనే నిజమయింది. ఆర్థిక మాంద్యం 1929 సంవత్సరంలో రావడం ఆర్థికవేత్తలు ఎరిగినదే. కీన్స్ సిద్ధాంతంలో ఉన్న సంపూర్ణ పోటీ క్షీణ ప్రతిఫల సిద్ధాంతం మొదలైన కొన్ని ప్రమేయాలు వాస్తవాలు కావని కొందరి వాదన కీన్స్ గుణక పని తీరునే వివరించాడు కాని వేగ త్వరణ ప్రభావాన్ని గుర్తించలేదు. జె.ఎం. క్లార్క్ ఈ భావనను 1917వ సంవత్సరం అర్థ శాస్త్రంలో ప్రవేశ పెట్టాడు. కీన్స్ గుణకం ప్రకారం స్వయం ప్రేరిత పెట్టుబడి వ్యయం వలన ఆదాయం పెరుగుతుందని, తత్ఫలితంగా వినియోగ వ్యయం పెరుగుతుందని ఈ వినియోగ వ్యయం పునర్వ్యయ ప్రభావం వలన ఆదాయం ప్రధమ పెట్టుబడి కన్నా కొన్ని రెట్లు అధికంగా పెరుగుతుందని తెలియజేస్తుంది. వినియోగ వ్యయం పెరిగినందు వల్ల వస్తుత్పత్తి పెంచవలెను. వస్తూత్పత్తికి యంత్రాలు మొదలైన ఉత్పాదక వస్తువులు కావలసినందున వాటిలో పెట్టుబడి పెరుగుతుంది. ఈ విధంగా వినియోగం పెరుగుదల వలన ఉత్పాదక వస్తు పరిశ్రమలో పెట్టుబడి పెరుగుదలను కొలుచునది వేగ త్వరణం దీనిని కీన్స్ విస్మరించాడు. ఇవే కాకుండా సంపూర్ణ ఉద్యోగిత సాధించుటకు కీన్స్ ప్రతిపాదనలు మరికొన్ని లోపభూయిష్టంగా ఉన్నవని విమర్శలు కలవు. అందులో ప్రధానంగా లోటు బడ్జెట్, బడ్జెట్ విధానం ఉద్యోగితను పెంచుతుందని కీన్స్ భావించాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఈ విధానం ఎటువంటి ఫలితాలు ఇవ్వలేదని ఋజువయింది. వడ్డీరేటు తగ్గించుటకు ద్రవ్యాన్ని పెంచినట్లయితే ద్రవ్యోల్బణం రావచ్చు. వినియోగ ప్రవృత్తిని పెంచుటకు పురోగామి పన్నులు పెంచినట్లయితే వినియోగ ఫలితాలు కన్నా పెట్టుబడి, మూలధనం పెరుగుదల పై వ్యతిరేక ప్రభావం రావచ్చు. పాక్షిక అసమతౌల్యాన్ని ప్రాంతీయ ఆర్థిక మాంద్యాలను నివారించుటకు కీన్స్ ప్రతిపాదనలు పనికిరావు. ఎందుకంటే కీన్స్ సిద్ధాంతం ఆర్థిక వ్యవస్థ అంతకూ వర్తిస్తుంది. అంతేగాని అందులో భాగాలకు కాదు. కీన్స్ ప్రతిపాదించిన సులభ ద్రవ్యం ఉపాంత మూలధనం సామర్థ్యం తక్కువగా ఉన్నట్లయితే వ్యాపార కార్యకలాపాలను పెంపొందించదు. వ్యక్తి స్వాతంత్ర్యం తగ్గించే ప్రభుత్వ ప్రాధాన్యతను పెంచేదిగా ఉంది. కీన్స్ నిర్మించిన సిద్ధాంతాలలోనూ ఆయన ఆచరణకు ప్రతిపాదించిన విధానాలలోను కొన్ని లోపాలున్నప్పటికీ స్థూల ఆర్థిక విశ్లేషణకు కీన్స్ పునాది వేశాడు.

## 11.5.1. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతం - వెనుకబడిన దేశాలు:

కీన్స్‌కు వెనుకబడిన దేశాల పై మంచి అవగాహన ఉంది. భారతదేశం (వంటి వెనుకబడి ఉన్న ఆర్థిక వ్యవస్థల) పై ఆయనకు అన్ని విషయాలు తెలుసు. 1993 - 1994 సంవత్సరాలలో కీన్స్ భారతదేశ కరెన్సీ మరియు విత్తము పై నియమించిన

రాయల్ కమీషన్‌లో సభ్యుడిగా పని చేశాడు. అటువంటి వ్యక్తి సిద్ధాంత రూప కల్పనలో వెనుకబడిన దేశాలను విస్మరిస్తాడా అనే సందేహం వస్తుంది. ఎందుకంటే వెనుకబడిన దేశమైన భారతదేశంలో కూడా నిరుద్యోగిత ఉంటుంది. అయితే తన సిద్ధాంతాన్ని రూపొందించేటప్పుడు ఆయన ఇంగ్లాండు, అమెరికా వంటి పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలనే దృష్టిలో ఉంచుకున్నాడు. అందువల్ల ఈ దేశాల లక్షణాలు వెనుకబడిన దేశాల సమస్యలు వేరు వేరుగా ఉంటాయి. ఈ సిద్ధాంతం కూడా సరికాకపోవచ్చు. మంచి మందు గదా అని ఏదో ఒక దానిని వాడితే రోగి మరణించే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే ఈ రెండు దేశాల మధ్య (అభివృద్ధి చెందిన వెనుకబడిన) ఉన్న నిరుద్యోగితలోనూ తేడాలున్నాయి. అందువల్ల ఆ దేశాల సమస్యలను పరిష్కరించే ఉపాయాలు వేరు వేరుగా ఉంటాయి. అందువల్ల కీన్స్ సిద్ధాంతం వెనుకబడిన దేశాలకు వర్తించదు. సిద్ధాంతరీత్యా ఆలోచిస్తే వెనుకబడిన దేశాలలో వ్యవసాయం ముఖ్య పరిశ్రమ, పారిశ్రామికంగా వెనుకబడి సొంత వ్యవసాయ ఉత్పాదక కార్యక్రమాల్లో పాల్గొంటారు. బయట ఉద్యోగిత తక్కువగా ఉంటుంది. అంతేకాక వెనుకబడిన దేశాల్లో జనాభా ఒత్తిడి తీవ్రంగా ఉంటుంది. మూలధనం కొరతగా ఉంటుంది. తలసరి ఆదాయం తక్కువ. పొదుపు చేసే శక్తి తక్కువగా ఉంటుంది. ఈ దేశాల్లో వినియోగ ప్రవృత్తి హెచ్చుగా ఉంటుంది. ఈ విధంగా పొదుపు చేసే శక్తి లోపించుట వల్ల మూలధనం కొరతగా ఉంటుంది. వెనుకబడిన దేశాలలో ఉంటే నిరుద్యోగితను ఒక దీర్ఘకాలిక వ్యాధిగా వర్ణించవచ్చు. ఈ నిరుద్యోగిత సమిష్టి డిమాండులోని కొరత వలనకాక అధిక జనాభా వలన మూలధనపు కొరత వలన ఏర్పడును. ఈ దేశాల ప్రజలు ఎక్కువగా కుటీర పరిశ్రమల పై ఆధారపడి ఉంటారు. ఈ కార్యకలాపాలలో వారికి తగినంత పని ఉండదు. ఈ విధంగా ప్రతి విషయంలోనూ అవసరమైన దాని కంటే ఎక్కువ శ్రామికులు పని చేస్తారు. ఈ విధంగా శ్రామికులకు నిరుద్యోగిత ఉంటుంది. దీనినే ప్రచ్ఛన్న నిరుద్యోగిత అంటారు. ఈ నిరుద్యోగిత సమిష్టి డిమాండ్‌లోని కొరత వల్ల కాక మూలధనం కొరత వలన ఏర్పడును. ఈ ప్రచ్ఛన్న నిరుద్యోగులకు తాము నిరుద్యోగులుగా ఉన్నామని తెలియక పోవుట వలన వారు వేరే పనిని కోరుకోరు. దాని కోసం ప్రయత్నం చేయరు. అందువల్ల వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలో ఎల్లప్పుడూ సంపూర్ణ ఉద్యోగితా స్థితిగా ఉన్నట్లుగా పైకి కనిపించును. అయితే వారు పేదరికంలో మునిగి తేలుతూ ఉంటారు. విద్యావంతులలో కూడా నిరుద్యోగిత ఉంటుంది.

పారిశ్రామిక దేశాల్లో చక్రీయ నిరుద్యోగిత లేదా అనైచ్ఛిక ఉంటుంది. వస్తువులకు గల డిమాండ్ వృద్ధి చెందగానే వాటి సప్లయిని పెంచేందుకు అవకాశం ఉండాలి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో వస్తువుల సప్లయి రేఖ కుడి వైపుకు పైకి పోయేదిగా ఉంటుంది. వినియోగ వస్తువులను తయారీ చేసే పరిశ్రమలలో ఆ వినియోగ ఉత్పాదక శక్తి ఉంటుంది. ఉత్పత్తిని పెంచుటకు అవసరమైన చర మూలధనము పుష్కలంగా లభిస్తుంది. ఇవన్నీ ఉండటం వల్ల పెట్టుబడిని పెంచితే ఆదాయాలు గుణకం వల్ల కొన్ని రెట్లు పెరుగుతుంది. కాని ఇవేవీ వెనుకబడిన దేశాల్లో కనిపించవు. అంతేకాక కీన్స్ సిద్ధాంతం స్వల్పకాలానికి సంబంధించినది ఈ కాలంలో మూలధన సామాగ్రి, సాంకేతిక పరిజ్ఞానం, మొదలగు స్థిరంగా ఉంటాయని నిబంధన, వెనుకబడిన దేశాల్లో ఇవి స్థిరంగా ఉంటే వనరులను సద్వినియోగ పర్చుకోవడం వీలుపడదు. అందువల్ల వెనుకబడిన దేశాల్లో కీన్స్ సిద్ధాంతం ఉపయోగపడదు. ఒక వేళ ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఉండుట వలన పెట్టుబడి స్థాయిని పెంచినపుడు కలిగే గౌణ ఫలితాలు ఉండవు. అందువల్ల పెట్టుబడి వ్యయాన్ని పెంచినపుడు ఉత్పత్తిలో గానీ, నిరుద్యోగితా స్థాయిలో గాని మార్పు సంభవించదు. వెనుకబడిన దేశాలలో సమిష్టి డిమాండు పెరిగినపుడు వస్తువుల సప్లయి వృద్ధి చెందే పరిస్థితులుండవు. మూలధన పెట్టుబడి పెట్టి అవకాశం ఉండకకోవడం వల్ల అదనపు ఉద్యోగిత ఉండదు. వినియోగ వస్తువులు ఈ దేశాల్లో ఎక్కువ డిమాండును కలిగి ఉంటుంది. ఈ వస్తువుల సప్లయి తక్కువగా ఉండటం వల్ల వాటి ధరలు పెరుగుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. సమిష్టి డిమాండ్ ఉన్నప్పటికీ ఉత్పాదక సామర్థ్యం లేకపోవడం వల్ల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం వస్తుంది. ఈ కారణాలు వల్ల వెనుకబడిన దేశాలలో గుణక ప్రక్రియ పని చేయదు. సాంప్రదాయ ఆర్థికవేత్తలు సూచించినట్లు ఎక్కువ కష్టపడి పొదుపును పెంచడం ద్వారా మాత్రమే వెనుకబడిన దేశాలు తమ ఆర్థిక సమస్యలను పెంచుకోగలుగుతాయి. ఏ దేశంలోనైనా పెట్టుబడి ప్రాధాన్యతనే ప్రధానమైనదిగా కనిపిస్తుంది. కీన్స్ విశ్లేషణలో ఇదీ ఒక భాగమే.

## 11.5.2. కీన్స్ వినియోగ అర్థ శాస్త్రము:

కీన్స్ సార్వత్రిక సిద్ధాంతంలో ఉద్యోగితను పెంచడానికి ప్రధానమైనది, సమిష్టి డిమాండ్. సమిష్టి డిమాండ్‌లో వినియోగ డిమాండ్ మరియు ప్రభుత్వ డిమాండ్ కలయిక. ప్రభుత్వ వ్యయ డిమాండ్ సిద్ధాంతరీత్యా విస్మరించబడినది. మిగిలిన భాగం వినియోగ డిమాండ్. దీనిని గురించి క్లుప్తంగా తెలుసుకుందాం. భౌతిక శ్రేయస్సును కాంక్షించే ప్రతి ఆధునిక దేశం, సంపూర్ణ ఉద్యోగితను, వినియోగ స్థాయిని వృద్ధి చేయడానికి ప్రయత్నిస్తుంది. వినియోగ స్థాయిని అంటే సుఖ సంతోషాలను విస్తృతపరచడమే అంతిమ లక్ష్యం. కీన్స్‌పరమైన సమిష్టి నమూనాలో పైన తెలిపిన వినియోగ భాగంలో ప్రభుత్వ వ్యయం ఉండదు కాబట్టి, ప్రయివేటు వ్యయం వివరించబడింది. కీన్స్ వినియోగానికి సంబంధించిన వివిధ అంశాలను సైద్ధాంతికంగా వ్యవహారికంగా చర్చించడం జరిగింది. వినియోగ వ్యయం లేదా వినియోగాల్ని ప్రభావితం చేసే వివిధ అంశాలను, ముఖ్యంగా ఆదాయ కారకాన్ని డిమాండును - శాస్త్రీయంగా విశ్లేషించడాన్ని వినియోగ ప్రమేయంగా నామకరణం చేయడం జరిగింది. వినియోగ వ్యయం బట్టి గుణక ప్రభావం వల్ల ఆదాయాల పెరుగుదలలో మార్పులు వస్తాయి. కీన్స్ స్థిర వినియోగ సంబంధం ఆధారంగా సంపూర్ణ ఉద్యోగితా స్థాయి పెట్టుబడిని అంచనావేసి, ఇంకా వినియోగంలోని పోకడల ఆధారంగా కోశ ద్రవ్య విధానాలను సవరించి ఆర్థిక వ్యవస్థ స్థిరత్వ సాధనకు ప్రయత్నించవచ్చని కీన్స్ ఆలోచన, వాస్తవ ఆదాయం లేదా ఖచ్చితంగా చెప్పాలంటే వాస్తవ వ్యయర్థాం ఆదాయం వినియోగ వ్యయాన్ని నిర్ణయించే ప్రధాన కారకం తరచుగా వాస్తవ వినియోగం, ఆదాయానికి మధ్య గల సంబంధాన్ని వినియోగ ప్రమేయం అంటారని కీన్స్ అంటాడు. వాస్తవ వినియోగం వాస్తవ ఆదాయం పై ఆధారపడి ఉంటుంది. ఒక వర్గపు వినియోగపు ఖర్చు, ఆ వర్గ వ్యయార్హ ఆదాయ స్థాయిని బట్టి నిశ్చయింపబడుతుంది. వినియోగం, వ్యయార్హ ఆదాయానికి గల సంబంధాన్ని వినియోగ ప్రవృత్తి లేక వినియోగ ఫలంగా వివరిస్తాడు. దీనిని ఇంకోలా చెప్పవచ్చు. ప్రజల ఆదాయం పెరిగినపుడు వారి వినియోగం కూడా పెరుగుతుంది. అయితే వినియోగ వ్యయంలోని పెరుగుదల ఆదాయంలో పెరుగుదల కన్నా తక్కువగా ఉంటుంది. అనగా ఉపాంత వినియోగ ప్రవృత్తి విలువ ధనాత్మకంగా మరియు ఒకటి కన్నా తక్కువగా ఉంటుంది. ఈ సూత్రం కీన్స్ ప్రతిపాదించిన ప్రాథమిక వినియోగ సూత్రంగా పేరు గాంచినది.

వినియోగ వ్యయం పెరుగుదల ఆదాయం పెరుగుదల కన్నా తక్కువగా ఉండటానికి కొన్ని కారణాలను వివరించాడు. ప్రజలు ఒక వినియోగానికి అలవాటుపడి ఉంటారు. స్వల్పకాలంలో దీనిలో మార్పులు రావు. ఆదాయం పెరిగే కొలదీ కోరికలలో ఎక్కువ భాగం సంతృప్తిపరచబడుతూ ఉంటాయి. కాబట్టి పెరిగిన ఆదాయాన్నంతా వినియోగం చేయరు. కీన్స్ సిద్ధాంతంలో వినియోగం గురించి మరో ప్రతిపాదన ఉంది. ప్రజలు తమ పెరిగిన ఆదాయాన్ని వినియోగము మరియు పొదుపుల మధ్య కేటాయిస్తారు. వినియోగ ఫలం నిర్ణయించుటకు చాలా కారకములున్నప్పటికీ స్వల్ప కాలంలో వినియోగ ఫలమును నిర్ణయించేది ఆదాయం మాత్రమేనని కీన్స్ ప్రతిపాదించాడు. అయితే ఆదాయం ఏమీ లేనప్పటికీ వినియోగ వ్యయం కొంత ఉంటుంది. దీనిని స్వయం చాలక వినియోగ వ్యయంగా పేర్కొన్నాడు. ఇది ఆదాయంతో సంబంధ లేకుండా ఉంటుంది. ఆ తరువాత ఆదాయం పెరిగే కొలదీ వినియోగ వ్యయం పెరుగుతుంది. ఈ వినియోగం ఆదాయస్థాయి వల్ల నిర్ణయించబడుతుంది. ప్రేరిత వినియోగ వ్యయంగా దీనిని పేర్కొంటారు. ఇలా వినియోగం రెండు రకాల ఆదాయాల ద్వారా స్వయం చాలక మరియు ప్రేరిత వినియోగాల కలయికగా కీన్స్ భావించాడు.

వినియోగ ఫలం అనునది ఆదాయంలో పెరుగుదలకు మరియు వినియోగంలో పెరుగుదలకు గల సంబంధంగా పైన చెప్పడమైనది. వినియోగానికి లేదా వినియోగఫలానికి సంబంధించి కీన్స్ సాంకేతిక లక్షణాలను వివరించాడు. అవి ఉపాంత వినియోగ ప్రవృత్తి మరియు సగటు వినియోగ ప్రవృత్తి.

**ఉపాంత వినియోగ ప్రవృత్తి:**

ఆదాయంలో కలిగే మార్పును బట్టి వినియోగంలో మార్పు కలుగుతుంది. ఈ రెండింటి నిష్పత్తిని ఉపాంత వినియోగ ప్రవృత్తి అంటారు. దీనినే Δc/Δy (వినియోగంలో మార్పు + ఆదాయంలో మార్పు)గా వివరించవచ్చు. ఉపాంత వినియోగ ప్రవృత్తిని పొదుపు ప్రవృత్తి కూడా తెలుసుకోవచ్చు. మొత్తం ఆదాయం నుండి మొత్తం పొదుపును తీసివేస్తే మిగిలినది వినియోగ వ్యయం. దీనిని 1 - MPS గా సూచిస్తారు. ఉపాంత ప్రవృత్తి సంఖ్యాత్మకంగా లకటి కంటే తక్కువగా ఉంటుంది. సున్నా కన్నా ఎక్కువగా ఉంటుంది. కారణమేమంటే అసలు ఖర్చు వ్యయం లేకుండా ఉండరు. అలాగే వచ్చిన ఆదాయాన్ని మొత్తంగా వ్యయం చేయరు. వినియోగం స్థిర పరిమాణంలో పెరుగుచున్నప్పుడు ఉపాంత వినియోగ ప్రవృత్తి విలువ నిలకడగా ఉంటుంది.

**సగటు వినియోగ ప్రవృత్తి:**

కీన్స్ పేర్కొన్న మరో సాంకేతిక అంశం సగటు వినియోగ ప్రవృత్తి. వినియోగానికి ఖర్చు పెట్టే మొత్తం ఆదాయాలలో సగటు వినియోగ ప్రవృత్తి ఒక భాగంగా కనిపిస్తుంది. ఇది వినియోగ ఆదాయ ప్రమాణంగా విశదీకరించబడినది. మొత్తం ఆదాయానికి, మొత్తం వినియోగానికి మధ్య గల నిష్పత్తినే సగటు వినియోగ ప్రవృత్తి అంటారు. ఈ విశయాన్ని C/y మొత్తం వినియోగం + మత్తం ఆదాయంగా తెల్పవచ్చు. ఆదాయం పెరిగే కొలదీ సగటు వినియోగ ప్రవృత్తి తగ్గుతుంది. ఎందుచేతననగా ఆదాయంలో ఖర్చు చేయబడు శాతం తగ్గుతుంది. సగటు పొదుపు ప్రవృత్తి సగటు వినియోగ ప్రవృత్తి నుండి తెలుసుకోవచ్చు. సగటు వినియోగ ప్రవృత్తిని s/y గా లేదా 1-APC గా చెప్పవచ్చు. ఒకటిని మొత్తం ఆదాయంగాను APC (s/y)ని సగటు వినియోగ ప్రవృత్తి విలువ తగ్గుతుంది. ఈ పరిస్థితుల్లో ఉపాంత వినియోగ ప్రవృత్తి మాత్రం నిలకడగా ఉంటుంది. ఆదాయం ఒకే పరిమాణంలో పెరుగుచున్నపటికీవినియోగం పెరుగు పరిమాణం క్రమేపీ తగ్గుతుండవచ్చు. వినియోగ వ్యయం పెరుగుదల పరిమాణం స్థిరంగా లేకపోవచ్చు. దీనిని వక్రరూప వినియోగ ఫలం (Curued Consumption Funcion)గా కీన్స్ వివరిస్తాడు. ఈ భఆవనలు స్థూల విశ్లేషణకు అనువైనవిగా ఉంటాయి. టవన్నీ కూడా వినియోగ ప్రవృత్తిని ఆదాయంతో ముడిపెట్టి వివరించబడినాయి. అనగా ఆదాయంలో మార్పు వల్లే వినియోగ వ్యయంలో లేదా వినియోగ ప్రవృత్తిలో మార్పు వస్తుందని వివరిస్తున్నాయి. అయితే వినియోగ ఫలాన్ని ఆదాయం ఒక్కటి నిర్ణయించజాలదు. అనేక ఇతర విషయాలు కూడా వినియోగ ఫలాన్ని నిర్ణయిస్తాయి. ప్రధానమైన కొన్ని అంశాలు క్రింద ప్రస్తావించబడినాయి. ఇవి కూడా కీన్స్ మహాశయునిచే చెలియజేయబడినాయి. వినియోగ ఆదాయ సంబంధాన్ని విశ్లేషించే కాలం తక్కువగా ఉంటే ఆదాయం కంటే ఇతర కారకాల ప్రభావమే ఎక్కువగా ఉంటుందని క్రింది అంశాల ద్వారా తెలుసుకోవచ్చు. కీన్స్ ప్రకారం వినియోగం ఆదాయం స్థాయి పై ఆధారపడి సామాజికపరమైన ప్రోత్సాహం పై ఆధారపడి ఉంటుంది. ఆదాయం ఒక్కటి పూర్తిగా ప్రభావితం చేయకపోవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధం, కొరియన్ యుద్ధ కాలం తర్వాత ప్రపంచ దేశాలలో వార్షికంగా ఆదాయంలో వచ్చిన మార్పు, వినియోగంలోని మార్పు ఒకే దశలో ఉన్నాయి. అయితే ఇక్కడ ఆదాయంలో వచ్చిన మార్పును ఆదాయపరమైన కారకాల ప్రభావం ఎక్కువగా ఉండి, వినియోగాన్ని వ్యతిరేక దశలో నడిపించింది. ఆదాయంలో వచ్చే మార్పు కాలాన్ని తక్కువగా తీసుకొన్నప్పుడు ఇతర సాధనాల ప్రభావాన్ని గమనించవచ్చు. కీన్స్ ఈ విధంగానే వినియోగ ఫలదాయాన్ని ప్రభావితం చేసే ఇతర కారకాలు రెండు భాగాలలో విభజించడం జరిగింది. అవి ఆత్మాస్రయాంశాలు మరియు పరాశ్రయాంశాలు (Subjective and Objective Factors).

**ఆత్మాశ్రయాంశాలు:**

ఆత్మాశ్రయాంశాలు కీన్స్ ప్రకారం వినియోగం ఆదాయ స్థాయి పై ఆధారపడి, సామాజికపరమైన ప్రోత్సాహం పై ఆధారపడి ఉంటుంది. అంటే ప్రతి వ్యక్తి సమాజంలో తన ఆదాయాన్ని వ్యయం చేసినప్పటికీ ఉద్దేశపూర్వకమైన పొదుపు మరియు క్రింద ఇవ్వబడిన ముఖ్య ఉద్దేశాలు ఈ వ్యయాన్ని ప్రోత్సహించడం గాని, తగ్గించడం గాని చేస్తాయి. ముందు

జాగ్రత్త కోసం ద్రవ్యానికి డిమాండు ఏర్పడినట్లయితే అనగా ముందుగా ఊహించలేని పరిస్థితుల నెదుర్కొనుటకు కొంత ద్రవ్యం అట్టి పెట్టుకుంటే వినియోగ వ్యయం తగ్గుతుంది. అంతేకాక భవిష్యత్తులో రాగల అవసరాల కోసం ముఖ్యంగా వృద్ధాప్యంలో ఖర్చు చేసే నిమిత్తం కొంత ఆదాయాన్ని నిల్వ చేస్తారు. అలాగే వారసులకు ఆస్థిని ముట్టచెప్పాలనే కోరిక, సంఘంలో ధనవంతుడుగా పేరు పొందాలనుకోవడం, ప్రస్తుత వినియోగం కన్నా భవిష్యత్ వినియోగం పెంచుకోవాలనుకోవడం వంటివి ప్రస్తుత వినియోగాన్ని తగ్గించి వేస్తాయి. క్రమేణా ఖర్చు పెంచుకోవడం అంటే జీవన ప్రమాణాన్ని క్రమేణా పెంచుకోవడం వలన ఎక్కువ సంతృప్తిని పొందటం, మరింత స్వయం ప్రతిపత్తిని సంపాదించుకోవడం కోసం ఆతృత మరియు చట్టానుసారంగా వచ్చే మార్పులను ఉపయోగించుకునే నిమిత్తం మొదలైన మానసిక లక్షణాలు వ్యక్తుల పొదుపును నిర్ణయించి, వినియోగ ప్రవృత్తి పై ప్రభావితం చూపుతాయి. ఇవి వ్యక్తిపరమైన అంశాలు, అలాగే వ్యాపార సంస్థలలో వినియోగ ప్రవృత్తి లేక పొదుపు ప్రవృత్తిని నిర్ణయించే అంశాలు కూడా కీన్స్ వివరించాడు. వ్యాపారాన్ని అభివృద్ధి చేయుటకు కొంత ద్రవ్యాన్ని నిల్వ చేయడం, వ్యాపార అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి మరియు వ్యాపార సమర్థతను తెలపడానికి, తరుగుదల నెదుర్కొనుటకు నిధులనేర్పరచుకోవాలనే కోరిక కూడా వినియోగాన్ని తగ్గించి పొదుపును ప్రోత్సహిస్తాయి. పై అంశాలన్నీ ఆత్మాశ్రయాంశాలు మరియు వ్యక్తి యొక్క ప్రవృత్తిని ప్రభావితం చేసేవినా అయితే స్వల్ప కాలంలో ఆత్మాశ్రయాంశ కారకాల్లో మార్పు చాలా వ్యవధి తీసుకొంటుంది. లేదా మార్పు మెల్లగా వస్తుంది. ఎందుకంటే ఇవి మానసికమైన మార్పులు అతి త్వరలో వస్తాయి. ఇవి స్వల్పకాలంలో అంతగా మారకపోవచ్చు.

వినియోగ ప్రవృత్తి యొక్క స్వభావాన్ని, దాని ఆకారాన్ని మార్పు చేసే మరో అంశం పరాశ్రయాంశాలు. ఈ విధమైన మార్పులు, ఆర్థిక స్వభావం కలిగి ఉంటాయి. కొన్ని ముఖ్యమైన పరాశ్రయాంశాలను కింద ఇవ్వబడినాయి.

వడ్డీరేటులో మార్పు వస్తే ఆదాయ విభజన, వినియోగం పొదుపుల పై ప్రభావం కలిగిస్తుంది. వడ్డీ రేటు ఎక్కువగా ఉంటే వ్యయాలను తగ్గించి పొదుపు చేస్తాడు అని కీన్స్ అంటాడు. ఈ పొదుపు కూడా వడ్డీ పొందడానికే కాకుండా భవిష్యత్‌లో ఎక్కువ వినియోగం సాధ్యమవుతుందని భావించి పొదుపు ద్వారా ఆదాయాన్ని పఎంచుకోగలరని భావిస్తారు. అంటే వడ్డీ రేటు పై పొదుపు ఆధారపడి ఉంటుంది. అలాగే లక వ్యక్తి ముఖ్య ఉద్దేశం ఆదాయాల్ని పోగు చేయడం ఒకటి అయితే వడ్డీ రేటు పెరిగినా తగ్గినా పొదుపు చేస్తాడు. ఈ విధంగా వడ్డీ రేటు ప్రభావం పొదుపు, వినియోగం పై ప్రభావం కలిగిస్తుంది. అంతే కీన్స్ వడ్డీ రేటు కంటే ఆదాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. సాంప్రదాయ ఆర్థిక సిద్ధాంతంలో వడ్డీ రేటుకు ప్రాధాన్యత నివ్వడం గమనించవచ్చు. వినియోగాన్ని ప్రభావితం చేసి మరో పరాశ్రమాంశం ఆదాయ పంపిణీ వినియోగం ఆదాయం పై ఆధారపడి ఉంటుంది. ఈ పంపిణీ వివిధ వర్గాల మధ్య జరుగుతుంది. పేద వర్గాలకు అనుకూలంగా పంపిణీ జరిగినపుడు వారి ఆదాయాన్నుండి ఎక్కువ భాగం వినియోగ వస్తువుల పై వ్యయం చేస్తారు. ధనికులు తమ అవసరాలకు కావలసిన వస్తువులు ముందే కొనుక్కొని ఉంటారు. అందువల్ల వారి ఆదాయాల్లో పెరుగుదల ఉన్నప్పటికీ వినియోగంలో మార్పు అంతగా ఉండకపోవచ్చు. అందువల్ల ధనికుల పై ప్రత్యక్ష పన్నులు విధించి, పేదవారికి ఆదాయ బదిలీ జరిగితే పేద వర్గాల వినియోగాన్ని పెంచి, అసమానతలను కొంత వరకు తగ్గించవచ్చు అని కీన్స్ సూచించాడు. అయితే స్వల్ప కాలంలో ఆదాయ పంపిణీ ఎంత వరకు మారుతుందనేది కీన్స్ సూచించలేదు. స్వల్ప కాలంలో ఆశించిన రీతిలో ఫలితాలు రాకపోవచ్చు. ఏది ఏమైనప్పటికీ ఆదాయ అసమానతలు నివారిస్తే వినియోగం పెరిగే అవకాశం ఉంది అని చెప్పవచ్చు.

వినియోగ ఫల భావంలో మార్పు కలిగించే మరో అంశం వస్తువుల ధరల స్థాయి ఒక వస్తువు ధర పెరిగితే దానికి ప్రత్యామ్నాయ వస్తువుల పై ఖర్చు చేయడం జరుగుతుంది. అదే విధంగా ఒక వస్తువు ధర తగ్గితే దానిపై ఖర్చు పెంచుతారు. ధర పెరిగనపుడు లేదా తగ్గినపుడు ప్రత్యామ్నాయ వస్తువులయితే ఒక దాని నుండి ఇంకొకటి మారుతుంది. అది ప్రత్యామ్నాయ వస్తువులయితే ఒక దాని నుండి ఇంకొకటి మారుతుంది. అది ప్రత్యామ్నాయ వస్తువులు కాకపోతే వినియోగం చేయడం లేదా

పొదుపు చేయడం చేయాలి. కీన్స్ ప్రకారం వాస్తవ వినియోగం వాస్తవ ఆదాయం పైనే ఆధారపడి ఉంటుంది. వాస్తవ ఆదాయంలో మార్పులేనప్పటికీ వాస్తవ వినియోగంలో మార్పు రావచ్చు. దీనినే ద్రవ భ్రమగా కీన్స్ తెలిపాడు. అనగా ఒక నిమిలిత కాలంలో వినియోగ స్థాయితో పాటు ఆదాయ స్థాయి ఒక శాతంలో పెరిగినప్పటికీ ద్రవ్య ఆదాయంలో మార్పు లేదని గ్రహిస్తే వారి నిజరూపం ద్రవ్య భ్రమ ఇతర విషయాలు మారలేదు అనుకుంటే వారి వినియోగం, పొదుపులో మార్పు లేదు. అపుడు ఆదాయం పెరిగిన ధరల స్థాయి సమానంగా ఉంటాయి. ధరలో మార్పు కన్నా ద్రవ్య ఆదాయాలు తక్కువైనప్పటికీ ద్రవ్య భ్రమలో ఉండి వినియోగాన్ని పెంచుతారు. భవిష్యత్తులో వస్తు ధరలు పెరుగవచ్చునని ఊహించుకుంటే కొంత వరకు వినియోగం పెరగవచ్చని కీన్స్ ఊహిస్తాడు. వినియోగదారునికి గాలిపాటుగా వచ్చే లాభాలు లేదా నష్టాలు వినియోగం పై ప్రభావాన్ని కలిగిస్తాయి. ఇవి స్వల్పకాలంలో వినియోగం పైనే ఎక్కువ ప్రభావాన్ని కలిగిస్తాయి. అలాగే వ్యక్తి యొక్క విత్త ఆస్తులు ద్రవ్యం, డిపాజిట్లు, పొదుపు డిపాజిట్లు, బాండ్లు మొదలైనవి ఎక్కువగా ఉన్నట్లయితే ఏ విధమైన విత్త ఆస్తులు లేని వారి కంటే ఎక్కువ ఖర్చు చేస్తారు. వ్యక్తి ఆస్తులు పెరిగితే ఇంకా ఎక్కువ చేయవలె అనే ప్రవృత్తి తగ్గుతుంది. ఈ విధంగా విత్త ఆస్తుల మొత్తం, వినియోగాన్ని ప్రభావితం చేస్తుందని కీన్స్ మహాశయుడు వివరించాడు.

వీటితోపాటుగా ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటు, జనాభా వృద్ధి రేటు వినియోగం పైన అతి ముఖ్యమైన ప్రభావాన్ని కలిగిస్తుంది. ఒక దేశం జనాభా పెరుగుదల రేటు ఆదాయం పెరుగుదల రేటు కంటే ఎక్కువగా పెరిగితే వినియోగం తగ్గుతుంది. దీనికి గల కారణం తలసరి ఆదాయం తక్కువ కావడం, జనాభాలో వయస్సు మీరిన వారి కంటే యుక్త వయస్సు కలవారు ఎక్కువగా ఉంటే ఆదాయం ఎక్కువ భాగం వినియోగానికి ఖర్చు చేస్తారు. సంస్థాపరమైన మార్పుల ద్వారా కూడా వినియోగం మారుతుంది. సామాజిక రక్షణ, వ్యక్తిగతమైన రక్షణ కోసం కొన్ని విధానాలు అమలు జరిపితే పొదుపు ప్రవృత్తి పెరుగుతుంది. ఇవన్నీ వినియోగం పై ప్రభావం చూపుతాయి. ఇవే కాక ఇతర అంశాలు కూడా వినియోగం పై ప్రభావం చూపినప్పటికీ కీన్స్ పేర్కొన్న అత్యాశ్రయ మరియు పరాశ్రయాంశాలు వినియోగాన్ని మార్పు చేస్తాయనడంలో సందేహం లేదు. కీన్స్ వినియోగ అర్థశాస్త్రంలో వినియోగాన్ని ప్రభావితం చేసే కారకాలతోపాటు వినియోగానికి లేదా వినియోగ ప్రవృత్తికి కూడా కొన్ని పరిమితులకు లోబడినట్లు సిద్ధాంతం వివరించబడింది. ఈ పరిమితులు మరియు ప్రమేయాలే కాకుండా వినియోగ ప్రవృత్తి/వినియోగం యొక్క ప్రాముఖ్యతను కూడా కీన్స్ వివరించండ జరిగింది. వీటిలో ముందుగా వినియోగ ప్రవృత్తి సూత్రం పై ప్రమేయాలను కీన్స్ తెలిపిన విధానాన్ని తెలుసుకుందాం. వినియోగ వ్యయం ఆదాయం మీదనే ఆధారపడి ఉంటుంది. ఆదాయ పంపకం, సాధారణ ధరల స్థాయి, జనాభా పెరుగుదల రేటు, ప్రజల అలవాట్లు - అభిరుచులు, సాంఘీక వ్యవస్థ నిర్మాణము మొదలైనవి స్థిరంగా ఉంటాయని భావించడం జరిగింది. యుద్ధాలు, విప్లవాలు, అతి ద్రవ్యోల్బణం మొదలైన అసాధారణ పరిస్థితులు ఆర్థిక వ్యవస్థలో ఉండవు. అతి ముఖ్యంగా ప్రభుత్వ జోక్యం లేని స్వేచ్ఛాయుత భాగ్యవంతమైన పెట్టుబడిదారి విధానం గల ఆర్థిక వ్యవస్థను తీసుకోవడం జరిగింది. ఎందుకంటే అతి పేద దేశాలతో ఈ సూత్రం పూర్తిగా గాని, అసలు గాని వర్తించకపోవచ్చు. ఎందుకంటే పేద దేశాల్లో ప్రజలకు సంతృప్తి చెందవలసిన ఎన్నో కోరికలుంటాయి. ఆదాయం పెరిగితే వినియోగం పై ఖర్చు మొత్తం ఆదాయాన్ని చేయగలరు. ఈ సిదాఅథంతం స్వల్ప కాలానికి సంబంధించినది. దీర్ఘ కాలంలో మార్పులను పరిగణనలోకి తీసుకోలేదు. ఈ ప్రమేయాల ఆధారంగా కీన్స్ తన వినియోగ ఫల సిద్ధాంతాన్ని వివరించాడు.

వినియోగ ఫలం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉంది. స్థూల ఆర్థిక విశ్లేషణకు వినియోగ ఫల భావన లక ముఖ్యమైన సాధనం. ఆదాయం పెరిగినంతగా వినియోగం పెరగదు. కాబట్టి ఉద్యోగితా స్థాయిని పెంచాలంటే సమిష్టి డిమాండ్‌లో భాగమైన పెట్టుబడి వ్యయాన్ని పెంచాలని సిద్ధాంతం వివరిస్తుంది. వినియోగ ప్రవృత్తి క్షీణిస్తుంది. కాబట్టి ఆదాయమంతా వినియోగ వ్యయంగా రాదు. కాబట్టి సమిష్టి డిమాండుకు, సమిష్టి సప్లయికి మధ్య అసమతౌల్యం వస్తుందని అందువల్ల సమిష్టి డిమాండు సమిష్టి సప్లయికి ఎల్లప్పుడు సమానంగా ఉంటుందనే జె.బి. సే సూత్రం తప్పని దీని ద్వారా ఋజువు చేయబడింది. వినియోగంలో కొరత సమిష్టి డిమాండు కొరతకు దారి తీస్తుంది. తద్వారా ఉత్పత్తి ఉద్యోగిత తగ్గుతుంది.

దీని నివారణకు ప్రభుత్వ జోక్యం అవసరముంటుంది. ప్రభుత్వం వ్యయం పెంచుట ద్వారా ప్రైవేటు పెట్టుబడిని ప్రోత్సహించుట ద్వారా సమిష్టి డిమాండు కొరతను నివారించవచ్చని కీన్స్ సూచించాడుయ అల్ప ఉద్యోగితా సమతౌల్యాన్ని నివారించుటకు ప్రభుత్వ పెట్టుబడి అవసరము గురించి నొక్కి చెప్పాడు. ప్రజలు భాగ్యవంతులయ్యే కొలదీ ఆదాయం - వినియోగం మధ్య అంతరం కూడా పెరుగుతుంది. పొదుపుకు ఇది దారి తీస్తుంది. పెట్టుబడి తగ్గి దీర్ఘకాలంలో ఆర్థిక స్తబ్ధత ఏర్పడుతుందని వివరించాడు. పొదుపు పెరిగితే ఉపాంత మూలధనం తగ్గుతుంది. తద్వారా ఊహించే లాభాలు తగ్గుతాయి. వ్యాపార చక్రాల్లో సౌభాగ్య దశ, కొంత కాలం తర్వాత ఆర్థిక తిరోగమనం ప్రారంభమవుతుంది. వినియోగ ప్రవృత్తి క్షీణిస్తుంది. కాబట్టి ద్రవ్య సప్లయి పెరిగిన శాతంలోనే ఆదాయం పెరగదు. ఇలా ద్రవ్య సప్లయికి ఆదాయానికి సంబంధం వినియోగ ఫలం తెలియజేస్తుంది. ఉపాంత వినియోగ ప్రవృత్తి నుండి గుణకం తెలుసుకోవచ్చు. పెట్టుబడి వల్ల ఆదాయం ఎన్ని రెట్లు పెరుగుతుందనే గుణకం విలువ ఉపాంత వినియోగ ప్రవృత్తి నుండి తెలుస్తుంది. ఈ విధంగా స్థూల ఆర్థిక విశ్లేషణలో వినియోగ ఫలమా ఎనలేని ప్రాముఖ్యమున్నదని ఇది కీన్స్ అందించిన ఒక ముఖ్య సాధనమని చెప్పవచ్చు.

వినియోగ ప్రవృత్తి గురించి కీన్స్ ప్రతిపాదించిన సూత్రం కొన్ని పరిమితుల పై ఆధారపడి ఉన్నది. వినియోగ ప్రవృత్తి ప్రస్తుత ఆదాయం వల్లనేగాక గతంలో వచ్చిన ఆదాయం, రాగల ఆదాయం మీద కూడా ఆధారపడి ఉంటుంది. వినియోగ ప్రవృత్తి ఆదాయం మీదనే కాక అనేక ఇతర మానసిక మరియు పరాశ్రయ అంశాల పై ఆధాపడి ఉంటుంది. వినియోగ ఫలం దీర్ఘ కాలంలో స్థిరంగా ఉంటుందని కొందరూ, ఉండదని మరికొందరూ అంటారు. ఆదాయానికి, వినియోగానికి మధ్య కాల విలంబన ఉంటుంది. ఈ కాల విలంబన వల్ల వినియోగ ప్రవృత్తికి ఒక క్రమరీతి ఉండకపోవచ్చు.

ఆదాయానికీ, వినియోగానికీ ఉండే సంబంధం కీన్స్ ఊహించినంత సులభమైనది కాకపోవచ్చు. వినియోగ ప్రవృత్తి ప్రవర్తన చాలా క్లిష్ట సమస్యలతో కూడి ఉంటుంది. దీనిని గురించి పరిశోధనలు జరుగుతూ ఉన్నాయి. కీన్స్ ప్రతిపాదించిన వినియోగ ప్రవృత్తి నిశ్చలమైనదని కొందరి అభిప్రాయం. ఎందుకంటే వినియోగ ప్రవృత్తిని ప్రభావితం చేసే కొన్ని అంశాలు మారకుండా ఉంటాయని ఊహిస్తాడు. అయినప్పటికీ కీన్స్ ప్రతిపాదించిన ఈ సూత్రం స్థూల ఆర్థిక విశ్లేషణలో ఒక మైలు రాయి లాంటిదిగా చెప్పవచ్చు.

## 6. పెట్టుబడి సిద్ధాంతం:

కీన్స్ సిద్ధాంతం ప్రకారం ఆదాయం పెరిగిన రీతిలో వినియోగం పెరగదు. వినియోగ ఫలంలో గల ఈ లోపం వల్ల సమిష్టి డిమాండ్ తగ్గుతుంది. తద్వారా సార్థక డిమాండ్ లేదా ఉద్యోగిత అల్ప సమతౌల్యంలో ఉంటుంది. అందువల్ల వినియోగం ఎంత మేర ఆదాయంతో పోల్చినపుడు అంతమేర పెట్టుబడి పెట్టాలి. పెట్టుబడి స్వతంత్రత చాలా కాలమైన ప్రభుత్వ వ్యయం పైనా, ప్రేరిత కారకాల పైనా ఆధారపడి ఉంటుంది. వినియోగ ఫలం స్థిరంగా ఉంటే పెట్టుబడిలోని పెరుగుదల సార్థక డిమాండును అధికం చేసి ఆదాయ, ఉద్యోగితా స్థాయిలను పెంచుతుంది. ఈ పెట్టుబడి ప్రభుత్వం తరపున సిద్ధాంత విశ్లేషణలో ప్రేరిత కారకాల పైనే ఎక్కువగా ఆధారపడినట్లు కీన్స్ వెల్లడిస్తాడు. పెట్టుబడి పెరిగితే సమిష్టి డిమాండ్ పెరుగుతూ పెట్టుబడిలో మార్పు వల్ల ఆదాయాలు పెరుగుతాయి. దీనిని కీన్స్ గుణకం పనిచేయడం వల్ల పెట్టుబడి కన్నా కొన్ని రెట్లు ఆదాయాలు పెరుగుతాయని వివరించాడు. ఈ గుణకం అదనపు ఆదాయం, అదనపు పెట్టుబడి మధ్య సంబంధాన్ని తెలియజేస్తుంది. దీనిని ఋణకంగా వ్యవహరిస్తాడు.

$$\text{గుణకాలు} = \frac{\text{ఆదాయంలో వచ్చిన మార్పు}}{\text{పెట్టుబడిలో వచ్చిన మార్పు}} \text{ గా పేర్కొన్నాడు.}$$

దీనినే మరో విధంగా వివరించాడు.

$$K_0 = \frac{1}{1-MPC}$$

ఈ వివరణలో MPC అనునది ఉపాంత వినియోగ ప్రవృత్తి. 1 అనునది ఆదాయ స్థాయిని తెలుపుతుంది. ఈ సూత్రం ద్వారా వచ్చిన విలువలు అనగా గుణకం విలువ కనిష్ట పరిమితి ఒకటి (1) అని గరిష్ట పరిమితి అనంతంగా గమనించాలి అని తెలుపుతాడు. ఈ విలువలు ఆదాయానికి, పెట్టుబడికి గల మార్పులను వివరిస్తాయి. వినియోగం పెరిగితే గుణకం విలువ మారుతుంది. ఉపాంత వినియోగ ప్రవృత్తి, వస్తు సేవల లభ్యత ఆదాయ వ్యయాల మధ్య తేడా, పెట్టుబడి స్వభావం మొదలైన కారకాల పై గుణక పరిమాణం ఆధారపడి ఉంటుంది. ఉపాంత వినియోగ ప్రవృత్తిలో గుణాత్మక సంబంధాన్ని గుణకం కలిగి ఉంటుంది. అంటే ఉపాంత వినియోగ ప్రవృత్తి అధికంగా ఉంటే గుణకం కూడా అధికంగా ఉంటుంది. అలాగే ఉపాంత వినియోగ ప్రవృత్తి తక్కువగా ఉంటే గుణకం కూడా తక్కువగానే ఉంటుంది. మొదట పెట్టిన పెట్టుబడి దానికి సమానంగా ఆదాయాన్ని సృష్టిస్తుంది. ఆ తర్వాత దశలో పెరిగిన ఆదాయంలో వినియోగ స్థాయిపై ఆదాయ సృష్టి ఆధారపడి ఉంటుంది అని కీన్స్ తన సిద్ధాంతంలో వివరించాడు. కీన్స్ వివరించిన గుణకం ఉద్యోగిత పెంచుటలో విశేషమైన పాత్ర ఉన్నప్పటికీ ఈ గుణకం స్వల్ప కాలానికి సంబంధించిన వివరణ.

కీన్స్ విశ్లేషణలో పెట్టుబడిని నిర్ణయించే కారకాలు ప్రధానంగా ఉపాంత మూలధన సామర్థ్యము మరియు వడ్డీ రేటు. వడ్డీ రేటు అనునది కీన్స్ ఉద్దేశ్యం ప్రకారం ద్రవ్యత్వాభిరుచి (ద్రవ్య డిమాండు) మరియు ద్రవ్య సప్లయిల పై ఆధారపడి ఉంటుంది. ద్రవ్యానికి డిమాండు సాధారణంగా వ్యాపార వ్యవహారాలు ఉద్దేశ్యము, ముందు జాగ్రత్తల ఉద్దేస్యము మరియు అంచనా వ్యాపార ఉద్దేశ్యము వల్ల ఏర్పడుతుంది. ఇవి ద్రవ్యత్వాభిరుచిని తెలియజేస్తాయి. ద్రవ్యత్వాభిరుచి అనగా నగదు రూపంలో ద్రవ్యాన్ని వ్యక్తులు ఉంచుకోవడం ద్రవ్యత్వాభిరుచి ఎక్కువగా ఉంటే వడ్డీ రేటు తక్కువగా ఉందని భావించవచ్చు. ఎందుకంటే వడ్డీ రేటు ఎక్కువగా ఉంటే ద్రవ్యాన్ని పొదుపు చేయడానికి ఇష్టపడతారు. వడ్డీ రేటు కనిష్ట స్థాయి లేదా స్థిరవడ్డీ రేటు వద్ద ఆర్థిక వ్యవస్థలో ఆదాయం పెరిగితే ద్రవ్యత్వాభిరుచి పెరగవచ్చు. మార్కెట్టు వడ్డీ రేటు తక్కువగా ఉంటే ప్రజలు తమ మిగులును నగదుగానే పెట్టుకోడానికి ఇష్టపడతారు. ఎందుకంటే నగదుగా ద్రవ్యాన్ని పెట్టుకోవడం వల్ల వారు కోల్పోయే వడ్డీ చాలా అల్పంగా ఉంటుంది. ఒక్క వడ్డీ రేటు అధికంగా ఉంటే స్పెక్యులేటివ్ ఉద్దేశం కొరకు నగదును పెట్టుకోవడానికి వెనుకాడతారు. అందువల్ల స్పెక్యులేటివ్ ద్రవ్య డిమాండు వడ్డీ రేటులో విలోమ సంబంధాన్ని కలిగి ఉంటుంది. ఈ విధంగా ద్రవ్య డిమాండ్ ద్రవ్యత్వాభిరుచి పై ఆధారపడి ఉంటుంది. ద్రవ్య డిమాండు ద్రవ్య సప్లయి ఎక్కడైతే సమానంగా ఉంటాయో, ఆ బిందువు వద్ద వడ్డీ రేటు సమతౌల్యంలో ఉంటుంది. అయితే పెట్టుబడిని నిర్ణయించడంలో వడ్డీ రేటు పాత్ర ఎంతో తెలుసుకోవాలి. మూలధనాన్ని వాడినందుకు గాను పొందే ప్రతిఫలాన్ని వడ్డీ రేటు అంటారు. సంప్రదాయవాదుల ఉద్దేశంలో వడ్డీ రేటు తగ్గితే పెట్టుబడి పెంచవచ్చు. అయితే కీన్స్ దానికి అంగీకరించక ఉపాంత మూలధన సామర్థ్యం కన్నా వడ్డీ రేటు తక్కువగా ఉన్నంత వరకు వడ్డీ రేటు తగ్గినప్పటికీ పెట్టుబడి పెరగదని అంటాడు. వడ్డీ రేటును ద్రవ్య విధానం ద్వారా తగ్గించడం సాధ్యం కాదు. ఇలా చేయడం దాహం కాని గుఱ్ఱం ముందు నీటితో నిండిన తొట్టిని ఉంచడమే అవుతుంది. కీన్స్ ఆదాయంలోని మార్పులు ద్వారానే పెట్టుబడి, పొదుపుల మధ్య సమతౌల్యాన్ని లేదా సమానతను సాధించవచ్చునని అంటాడు. అంతేకాని వడ్డీ రేటులో మార్పుల ద్వారా ఈ సమానతను సాధించలేమని అంటాడు. పెట్టుబడిని నిర్ణయించడంలో వడ్డీకి కీన్స్ అంతగా ప్రాధాన్యత ఇవ్వలేదు. కాని ఉపాంత మూలధన సామర్థ్యంలో మార్పు లేనపుడు పెట్టుబడిని ప్రభావితం చేసి ద్రవ్య సాధనాలలో వడ్డీ రేటు కూడా ఒకటని కీన్స్ అంగీకరించాడు.

పెట్టుబడిని నిర్ణయించే ప్రధాన కారకంగా ఉపాంత మూలధన సామర్థ్యాన్ని కీన్స్ పేర్కొన్నాడు. ఇది అదనపు మూలధనం సామర్థ్యాన్ని తెలుపుతుంది. ఉపాంత మూలధనమనేది పెట్టుబడి స్థాయిని తెలుపుతుంది. అది పొందే ప్రతిఫలం దాని

సామర్థ్యాన్ని తెలుపుతుంది. అదనపు మూలధనం పై లేదా పెట్టుబడిని ఆశించే వడ్డీ రేటును ఉపాంత మూలధన సామర్థ్యంగా కీన్స్ పేర్కొన్నాడు. పెట్టుబడి లేదా మూలధన వ్యయాన్ని దాని పెట్టుబడి పై ఆశించే రాబడుల ప్రవాహాన్ని సమానం చేసే డిస్కాంట్ రేటును ఉపాంత మూలధన సామర్థ్యం అని కీన్స్ నిర్వచించాడు. ధరలో మార్పులు లేనపుడు మాత్రమే ఈ నిర్వచనం వర్తిస్తుంది. దీనిని క్రింది సూత్రం ద్వారా వివరించాడు.

$$A = P\left(1+\frac{r}{100}\right)^n$$

పై సూత్రంలో A = మొత్తం ఆదాయం, P = ఆరంభ పెట్టుబడి, R = ఆశించే లాభం రేటు లేదా డిస్కాంట్ రేటు. ఈ సూత్రం ద్వారా మూలధన సామర్థ్యాన్ని అంచనా వేయవచ్చు. ఆశించిన లాభాలు ఎక్కువగా ఉంటే లేదా ఆశించినంతగా ఉంటే పెట్టుబడిని పెడతారు. లేదంటే పెట్టుబడి పెట్టరు. మార్కెట్ వడ్డీ రేటు కన్నా ఆశించే ప్రతిఫలం రేటు అధికంగా ఉంటే ఉత్తమదారులు పెట్టుబడిని పెంచుతారు. కాబట్టి వడ్డీ రేటు కన్నా మూలధన సామర్థ్యం అధికంగా ఉన్నంత వరకు నూతన పెట్టుబడి లేదా అదనపు పెట్టుబడిని పెడతారు. ఉపాంత మూలధనం ఉత్పాదక వస్తువుల సప్లయి ధర మరియు పైన తెలిపిన సంభావ్య ఆదాయము, వ్యాపార భవిష్యత్తు అంచనాలు పై ఆధారపడి ఉంటుంది. పెట్టుబడి వల్ల సంవత్సరంలో వచ్చిన ఆదాయం పరిగణనలోకి తీసుకుంటారు. ఇలా పరిగణించినపుడు ఉపాంత మూలధన సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి డిస్కాంట్ సూత్రాన్ని ఉపయోగించాడు. ఇందులో మార్కెట్ వడ్డీ రేటులో భవిష్యత్ ఆదాయాన్ని ప్రస్తుత విలువలోకి డిస్కాంట్ చేయాలంటాడు. ఈ ఆదాయ విలువలను మూలధన వస్తువుల వ్యయంతో పోల్చడం ద్వారా కూడా ఉపాంత మూలధన సామర్థ్యాన్ని లెక్క కట్టవచ్చు. ఈ సూత్రాన్ని క్రింది విధంగా వ్రాయవచ్చు.

ఇందులో V = మార్కెటు వడ్డీ రేటుతో భవిష్యత్ ఆదాయాన్ని డిస్కాంట్ చేయడం ద్వారా పొందిన ప్రస్తుత ఆదాయ విలువ, i = మార్కెట్ వడ్డీ రేటు, $R_1$ , $R_2$ ............ ఆయా సంవత్సరాలలో ఆశించే భవిష్యత్ రాబడులు, ఈ పద్ధతిని ఉపయోగించినపుడు అనుకున్న కాల వ్యవధిలో వడ్డీ రేటు మారదని మరియు ధరలలో మార్పులు ఉండవని ప్రమేయాలు చేయబడినాయి.

ఉపాంత మూలధన సామర్థ్యం పెట్టుబడి, మూలధన వ్యయం పై ఆశించే ప్రతిఫల వడ్డీ రేటు పై ఆధారపడుతుందని పైన తెలిపాం. అలాగే భవిష్యత్ రాబడి పై అంచనాలు గల అనుభవాల పై ప్రస్తుత పరిస్థితుల పై కూడా ఆధారపడుతుందని కూడా వివరించడమైనది. ఆపేక్షిత డిమాండ్ ఆధారంగా ఉద్యమదారులు వస్తువులను ఉత్పత్తి చేస్తారు. కనుక పెట్టుబడి అంచనాలను నిర్ణయించడంలో అంచనాలు నిర్ణాయ కారకాలుగా ఉంటాయి. సాంస్కృతిక, వ్యవస్థాపూర్వక శక్తులు, భవిష్యత్ రాబడుల అంచనాలు, సాంకేతిక మార్పులు నవకల్పనలు, జనాభా పెరుగుదల, పన్ను విధానాలు వేతనాలు, ఇతర కారకాలు ఉపాంత మూలధన సామర్థ్యాన్ని మారుస్తాయి. మూలధనం పై అయ్యే ఖర్చు పెరిగినపుడు లేదా వడ్డీ రేటు పెరిగినపుడు లేదా ఆపేక్షిత ఉత్పత్తి స్థాయి తగ్గినపుడు లేదా వీటన్నింటిలో మార్పు పాక్షికంగా గాని, ఒకేసారి గాని జరిగినపుడు ఉపాంత మూలధన సామర్థ్యం ద్వారా తగ్గుతుంది. అంటే మూలధనం పై వ్యయంతో విలోమ సంబంధాన్ని భవిష్యత్ రాబడి అంచనాలతో ధనాత్మక సంబంధాన్ని కలిగి ఉంటుంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో సంభవించుచున్న చలనైక సాంకేతిక మార్పుల వలన ప్రస్తుతం స్థాపించిన యంత్రాలు త్వరలోనే పురాతన పద్ధతులయిపోవచ్చు. అందుచేత ఉద్యమదారులు ఉపాంత మూలధనం సామర్థ్యాన్ని నిర్ణయించుటలో యంత్ర జీవిత కాలం కాకుండా 'నవకల్పన' కాలము అనగా నూతన ఉత్పత్తి పద్ధతి ప్రవేశపెట్టవలసిన కాలమును తీసుకోవాలని కీన్స్ భావించాడు. నవ కల్పనల భయం ఎక్కువ అయ్యే కొలదీ ఈ కాల వ్యవధి

తగ్గుతుంది. ఆర్థిక వ్యవస్థలో మొత్తం మూలధన రాశి పెరిగితే క్షీణఓపాంత సూత్రం వలన ఉత్పత్తి తగ్గవచ్చు. అపుడు ఉపాంత మూలధన సామర్థ్యం తగ్గుతుంది. మొత్తం మూలధన రాశి తగ్గిన యెడల MEC పెరగవచ్చు. భవిష్యత్తులో వస్తువులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని ఊహించినట్లయితే MEC ఎక్కువగా ఉంటుంది. క్రొత్త ప్రాంతాలు అభివృద్ధి ఒక దేశంలో జరిగితే పెట్టుబడి కూడా పెరిగే అవకాశాలుంటాయి. ప్రస్తుతముండే ఉత్పాదక సక్తి పూర్తిగా ఉపయోగింపబడి మిగులు ఉత్పాదక శక్తి లేకుంటే, డిమాండ్ పెరిగితే పెట్టుబడి పెంచవలసిన అవసరముంటుంది. తద్వారా ఉపాంత మూలధన సామర్థ్యం పెరుగుతుంది. మూలధన వస్తువుల స్టాకు ఆర్థిక వ్యవస్థలో ఎక్కువగా ఉన్నప్పుడు కూడా MEC తగ్గే అవకాశాలుంటాయి.

అయితే ఉపాంత మూలధనం సామర్థ్యం యొక్క ప్రధాన లక్షణం 'అస్థిరత్వం' దీనికి ప్రధాన కారణం. MEC వ్యాపారస్థుల ఊహల పై ఆధారపడి ఉంటుంది. స్వల్ప కాలంలో ఈ ఊహలు కొంత వరకు స్థిరంగా ఉండవచ్చు. కాని దీర్ఘ కాలంలో అస్థిరత్వాన్ని ఎక్కువగా కలిగి ఉంటుంది. ఈ అనిశ్చిత వలన పెట్టుబడి నిర్ణయాలలో హఠాత్ మార్పులు వస్తుంటాయి. ఇలా స్థిరత్వం లేకపోవడం వల్ల ఈ సూత్రం కొంత విమర్శకు లోనైంది. కీన్స్ మూలధన ఉపాంత సామర్థ్యం అనే భావనను ఒక నిర్దిష్టమైన అర్థంలో వాడలేదు. మూలధన ఉపాంత ఉత్పత్తి రాగల ఆదాయం వంటి వివిధ అర్థాలలో వాడారు. MEC అనునది వ్యాపారస్తులు ఊహించే లాభాలు పై ఆధారపడుతుందని కీన్స్ అన్నాడు. అయితే వడ్డీ రేటు ద్రవ్య సప్లయి డిమాండ్‌చే నిర్ణయింపబడుతుందని అది నిశ్చలమైనది, నిర్ణయాత్మకమైనదని అంటాడు. ఈ అభిప్రాయం తప్పని ఆధునిక అభిప్రాయం. వడ్డీ రేటు కూడా కొంత వరకు ఊహల పై ఆధారపడి ఉంటుంది. స్వల్ప కాలంలో ఈ ఊహలు కొంత వరకు స్థిరంగా ఉండవచ్చు. కాని దీర్ఘకాలంలో అస్థిరత్వాన్ని ఎక్కువగా కలిగి ఉంటుంది. ఈ అనిశ్చిత వలన పెట్టుబడి నిర్ణయాలలో హఠాత్ మార్పులు వస్తుంటాయి. ఇలా స్థిరత్వం లేకపోవడం వల్ల ఈ సూత్రం కొంత విమర్శకు లోనైంది. కీన్స్ మూలధన ఉపాంత సామర్థ్యం అనే భావనను ఒక నిర్దిష్టమైన అర్థంలో వాడలేదు. మూలధన ఉపాంత ఉత్పత్తి రాగల ఆదాయం వంటి వివిధ అర్థాలలో వాడాడు. MEC అనునది వ్యాపారస్తులు ఊహించి లాభాల పై ఆధారపడుతుందని కీన్స్ అన్నాడు. అయితే వడ్డీ రేటు ద్రవ్య సప్లయి డిమాండ్‌లచే నిర్ణయింపబడుతుందని అది నిస్చలమైనది, నిర్ణయాత్మకమైనదని అంటాడు. ఈ అభిప్రాయం తప్పు అని ఆధునిక ఆర్థికవేత్తల అభిప్రాయం. వడ్డీ రేటు కూడా కొంత వరకు ఊహల పై ఆధారపడి ఉంటుంది. ఈ విషయం కీన్స్ విస్మరించాడు. MEC ని చలన విశ్లేషణగాను, వడ్డీ రేటును నిశ్చల విశ్లేషణగాను కీన్స్ పరిగణించడం సమర్థనీయం కాదు. ఏది ఏమైనా ఈ సిద్ధాంతంలో కొన్ని లోపాలున్నప్పటికీ ఆర్థిక విశ్లేషణకు MEC భావన ఒక ముఖ్య సాధనాన్ని సమకూర్చుటయే కాక చలన పోకడలను ప్రవేశపెట్టిన ఘనత కీన్స్‌ది. ప్రైవేటు రంగంలో పెట్టుబడి అనేక ఆర్థికేతర విషయాల పై ఆధారపడి ఉంటుంది. అనేక మానసిక అంశాలు పని చేస్తుంటాయి. అందుచేత ఇది శాస్త్రబద్ధంగాను, క్రమబద్ధంగాను ఉండవు. హఠాత్ మార్పులొస్తుంటాయి. అందుచేత పెట్టుబడిని జాతీయం చేస్తే ప్రభుత్వం శాస్త్రబద్ధంగా పెట్టుబడిని నిర్ణయించుట సాధ్యమవుతుంది. పెట్టుబడిలో హఠాత్ మార్పులుండవు. పూర్తిగా జాతీయం చేయమని కీన్స్ సలహా కాదు. ప్రభుత్వ పెట్టుబడి ప్రధాన పాత్ర వహించి, ప్రైవేటు రంగ పెట్టుబడికి దోహదం చేసేదిగా ఉండవలెనని కీన్స్ అభిప్రాయం.

## 11.7. ఆర్థిక మాంద్య భావనలు - కోశ విధానాలు:

కీన్స్ వినియోగానికి ప్రముఖ స్థానాన్ని ఇచ్చాడు. కొనుగోలు శక్తి లేకపోతే వస్తు ఉత్పత్తి అమ్మకం లేక వస్తువులు ఉండిపోతాయి. అందువల్ల ఉత్పత్తి చేయడాన్ని ఉత్పత్తిదారులు ముందుకురారు. ఇది నిరుద్యోగితకు దారి తీస్తుంది. అందువల్ల వినియోగం పెంచడం ద్వారా సమిష్టి డిమాండ్‌ను పెంచాలని కీన్స్ భావించాడు. కీన్స్ మార్కెట్ యంత్రాంగాన్ని పూర్తిగా తిరస్కరించలేదు. అయితే మార్కెట్ శక్తులు సప్లయికు కావలసిన డిమాండ్‌ను సప్లయే సృష్టించుకొంటుందని పేర్కొన్న సంప్రదాయ ఆర్థికవేత్తలను కీన్స్ గట్టిగా విమర్శించాడు. వస్తువులకు డిమాండ్ రావాలంటే కారకాలు పొందిన ఆదాయమంతా వినియోగానికి రావాలి. కాని ద్రవ్యత్వాభిరుచి వినియోగాన్ని తగ్గిస్తుంది. తగ్గిన వినియోగం మేరకు పెట్టుబడి

తగ్గుతుంది. పెట్టుబడి తగ్గితే ఉద్యోగిత తగ్గుతుంది. ఉద్యోగిత తగ్గడం వల్ల నిరుద్యోగిత మరియు కొనుగోలు శక్తి తగ్గడం ఏర్పడుతుంది. అంతేకాక పెట్టుబడి తగ్గడం వల్ల గుణకం తిరోగమనంలో పని చేసి పెట్టుబడి తగ్గిన స్థాయి కన్నా తగ్గుదల కొన్ని రెట్లు ఉంటుంది. పెట్టుబడిదారులు ఊహించే ఆదాయాలు లేదా ఉపాంత మూలధన సామర్థ్యం క్షీణించడం వల్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకు రారు. అందువల్ల ఆర్థిక మాంద్య పరిస్థితుల్లో కొనుగోలు శక్తి పడిపోవడం వల్ల ధరలు తగ్గిపోవడం జరుగుతుంది. ధరలు తగ్గడం వల్ల MEC లేకపోవడం వల్ల పెట్టుబడులు ఇంకా క్షీణించి అమ్మకం కాని ఉత్పత్తితోపాటు నిరుద్యోగిత కూడా పెరుగుతుంది. మూలధన సామర్థ్యం అకస్మాత్తుగా తగ్గడం జరుగుతుంది. అందువల్ల ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఏర్పడతాయి.

ఆర్థిక మాంద్యాన్ని నివారించుటకు కీన్స్ కొన్ని నివారణా చర్యలను సూచించాడు. ఆర్థిక మాంద్యంలో నిరుద్యోగితకు మొదటి కారణం అధికోత్పత్తి. దీనికి కారణం కొనుగోలు లేకపోవడం. కొనుగోలు కొరతకు కారణం ఉద్యోగిత లేకపోవడం. పెట్టుబడి లేనందున నిరుద్యోగిత ఏర్పడుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆర్థిక కార్యకలాపాల యందు ప్రభుత్వం జోక్యం చేసుకొని పెట్టుబడులు పెట్టి ఉద్యోగితను కల్పించాలి. ప్రభుత్వం నిర్ణయ కార్యక్రమాల విధానాన్ని అనగా రోడ్లు, పార్కులు, హాస్పిటల్స్, విద్యా భవనాలు, ఆనకట్టలు మొదలగు కార్యక్రమాలకు సంబంధించిన ఒక పథకాన్ని ప్రభుత్వం తయారు చేసుకొని సిద్ధంగా ఉండాలి. ఆర్థిక మాంద్యం ప్రారంభం కాగానే ఈ కార్యక్రమాలను అమలు చేయాలి. ఏ పని లేకుంటే గోతులు త్రవ్వించి మళ్ళీ వాటిని పూరించి, ఆదాయాలు కల్పించే కార్యక్రమాలు చేపట్టి, నిరుద్యోగులకు ఉద్యోగితను కల్పించవచ్చు. తద్వారా ఆదాయం పెరుగుతుంది. గుణకం ప్రభావం వల్ల ప్రభుత్వం వీటిలో చేసిన పెట్టుబడి కన్నా కొన్ని రెట్లు అధికంగా ఆదాయాలు పెరుగుతాయి. ఆర్థిక మాంద్యం నుండి పునరుజ్జీవం ప్రారంభమవుతుంది. 1929వ సంవత్సరంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం పై పూర్తి అవగాహన కలిగిన కీన్స్ ఇటువంటి సూచనలు చేయడం సమంజసమే.

**ఆర్థిక మాంద్యం - కోశ విధానాలు:**

కోశ విధానాన్ని సమర్థించిన వారిలో కీన్స్ ముఖ్యుడు. ప్రభుత్వ వ్యయం, పన్నుల విధానం ద్వారా వ్యాపార చక్రాలు లేదా ఆర్థిక మాంద్యం నివారించవచ్చునని కీన్స్ అభిప్రాయం. సార్థక డిమాండ్ తక్కువగా ఉండుట వలన ఆర్థిక మాంద్యానికిది కారణం. కాబట్టి ప్రభుత్వ వ్యయం పెంచాలి. ప్రైవేటు రంగంలో తగ్గిన పెట్టుబడి మేరకు ప్రభుత్వాలు పెట్టుబడి పెట్టాలి. అయితే ప్రజల మీద ఎక్కువ పన్నులను విధించి, ప్రభుత్వ వ్యయాన్ని పెంచకూడదు. దాని వలన విస్తరణ ఫలితాలు ఉండవు. ప్రజల నుండి ఋణాలు తీసుకొని ప్రభుత్వ వ్యయాన్ని పెంచితే వారి దగ్గర నగదు తగ్గుతుంది. సార్థక డిమాండ్ పెరగదు. కాబట్టి ప్రభుత్వ వ్యయాన్ని లోటు బడ్జెట్ విధానం ద్వారా పెంచాలని కీన్స్ సూచించాడు. కరెన్సీని పెంచి ప్రభుత్వ వ్యయం పెంచినపుడు ప్రైవేటు రంగంలో పెట్టుబడులు తగ్గకుండా చూడాలి. ఆర్థిక మాంద్యం పరిస్థితులలో ప్రభుత్వ పన్నులను తగ్గించాలి. ముఖ్యంగా వినియోగ వస్తువుల మీద పన్నులను తగ్గించి, డిమాండును పెంచాలి. పన్నుల తగ్గింపు వలన ప్రజల దగ్గర ఉండే ద్రవ్యం పెరుగుతుంది. తత్ఫలితంగా సార్థక డిమాండు పెరుగుతుంది. డిమాండు పెరిగినందున ఆర్థిక మాంద్యం కొంత వరకు నివారించబడుతుంది. ముఖ్యంగా పేద వర్గాల మీద పన్నులను తగ్గించాలి. ఎందుకంటే వినియోగ ప్రవృత్తి వారిలో ఎక్కువ. ఈ లక్ష్యాన్ని సాధించుటకు పన్నుల వ్యవస్థ సరళత్వము కలిగి ఉండవలెను. పన్నుల రేటు త్వరగా మార్చుటకు వీలుండాలి. ఆర్థిక మాంద్యం నివారించుటకు ధరల మద్దతు విధానాన్ని ప్రవేశపెట్టాలి. ధరలు ఒక కనీస స్థాయి కన్నా తగ్గినపుడు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు ఆ వస్తువులను కొంటారు. ఈ విధంగా ధరలు ఒక కనీస స్థాయి కన్నా తగ్గకుండా చూస్తుంది. ఆర్థిక మాంద్య పరిస్థితుల్లో నిరుద్యోగ భృతి, వృద్ధులకు సహాయ చెల్లింపులు మొదలగు సాంఘీక భీమా చెల్లింపులను పెంచినట్లయితే వ్యయాలు పెరిగి సమిష్టి డిమాండ్ పెరిగి ఆర్థిక మాంద్యాన్ని నివారించవచ్చు. ఈ విధానంలో కొన్ని లోపాలున్నప్పటికీ ప్రభుత్వ విధానం మరియు ప్రభుత్వ కోశ విధానం ఆర్థిక మాంద్యాన్ని

నివారించుటలో ప్రధాన పాత్ర వహించవలసి ఉంటుందని కీన్స్ పేర్కొనడం ఆర్థిక వ్యవస్థకు పట్టిన రోగాన్ని బాగు చేసే వైద్యుడుగా కీన్స్ పేర్కొనడంలో అతిశయోక్తి లేదు.

## 11.8 సారాంశము:

ఆధునిక దేశాల ఆర్థిక సమస్యలకు కీన్స్ ప్రతిపాదించిన నూతన సిద్ధాంతాలు, విధానాలను ప్రాథమికంగా తీసుకొని అనుచరులు మరిన్ని నూతన సిద్ధాంతాలను రూపకల్పన చేశారు. కీన్స్ స్థూల ఆర్థిక విశ్లేషణను ప్రాతిపదికగా తీసుకొని హారడ్ మరియు డోమర్‌లు దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థలకు కావలసిన అభివృద్ధి నమూనాను రూపొందించారు. అదే విధంగా హరీస్, క్లైన్, సామ్యూల్‌సన్, ఖాన్, మేయర్, డిల్లార్ట్ మొదలగువారు కీన్స్ ప్రతిపాదించిన ప్రాథమిక సిద్ధాంతాల ఆధారంగా ఆచరణీయమగు ఎన్నో అధునాతన ఆర్థిక సిద్ధాంతాలను రూపొందించారు. అందువల్ల కీన్స్ సాధారణ ఉద్యోగితా సిద్ధాంతం సిద్ధాంతపరంగాను, వాస్తవ పరిశోధనలలోనూ ఉపయోగపడిందని చెప్పవచ్చును. అందువలన కీన్స్ ఆర్థిక విశ్లేషణను 'నూతన అర్థ శాస్త్రముగా' అభివర్ణించుచున్నారు. ఆయన మరియు అతని అనుచరులు ఆర్థిక సిద్ధాంతములలో కీన్స్‌చే ఆవిష్కరింపబడిన ఈ క్రొత్త కోణము అర్థశాస్త్ర గతినే మార్చివేసినదని చెప్పవచ్చు. కీన్స్ అర్థ శాస్త్రము ఆధునిక ప్రభుత్వాలకు మార్గదర్శకం అయి సామాన్య ప్రజల పై కూడా కీన్స్ సిద్ధాంతాలు ప్రభావాన్ని చూపాయని చెప్పవచ్చు. అందువల్లనే ఈయన 20వ శతాబ్దంలో ఆర్థిక విశ్లేషణలో ఒక విప్లవకర్తగా పేర్కొన్నారు.

## 11.9. స్వయం సమీక్షా ప్రశ్నలు:

1. కీన్స్ ప్రతిపాదించిన, ఉద్యోగితా సిద్ధాంతానికి సాంప్రదాయ ఉద్యోగితా సిద్ధాంతానికి మధ్య గల తేడాలను విశ్లేషించండి.
2. కీన్స్ వినియోగ ఫల భావనాంశాలను విశదీకరించుము.
3. ఆధునిక అర్థశాస్త్ర అభివృద్ధికి కీన్స్ చేసిన కృషిని పరిశీలించుము.
4. కీన్స్ పెట్టుబడి సిద్ధాంతానికి ప్రాముఖ్యతనిచ్చాడు. చర్చించండి.
5. కీన్స్ ప్రవేశ పెట్టిన అర్థశాస్త్ర విధానాలను మదింపు చేయుము.

## 11.10. చదువవలసిన పుస్తకాలు:


1. J.M. Keynes : General Theory of Employment, Interest and Money Macmillon Cambridge University Press, 1978.
2. Mark Blarg : Economic Theory in Retrespect
3. L. Haney : History of Economic Thought, Surjeet Publications.
4. Guide & Rost : History of Economics Doctriness
5. Eric Roll : History of Economic Thought
6. Spiegal : The Growth of Economic Thought
7. A Gray : Development of Economic Doctriness
8. Taylor O. H. : A History of Economic Thought Mc Grow Hill Book Company
9. Neff, Frank Amandus : Economic Doctrines 2nd Edition, New Yark, M.C. Graw Hill, 1950.

పాఠం - 12

# ప్రాచీన భారతీయ ఆర్థిక ఆలోచన - కౌటిల్యుడు, తిరువళ్ళువర్

**పాఠ్య నిర్మాణ క్రమం**

12.0 ఉద్దేశం

12.1 ఉపోద్ఘాతం

12.2 కౌటిల్య (350 బిసి - 275 బిసి)

12.3 కౌటిల్యుని ఆర్థిక ఆలోచన

12.4 సంపద యొక్క స్వభావం మరియు ప్రయోజనం

12.5 వార్త

12.6 శ్రమ

12.7 జనాభా

12.8 వ్యక్తి ఆస్తి

12.9 వ్యవసాయం పశుపోషణ

12.10 వాణిజ్యం

12.11 ప్రభుత్వ విత్తం

12.12 సంక్షేమ రాజ్యం

12.13 ఆర్థిక సంఘం అనే భావన

12.14 ఆర్థిక ఆలోచనలు

12.15 ఉత్పాదక కారకాలు

12.16 వ్యవసాయం

12.17 పేదరికం, యాచించడం

12.18 ప్రభుత్వ విత్తము

12.19 సంక్షేమ రాజ్యం

12.20 సంపద

12.21 నీతి

12.22 సారాంశం

12.23 ముఖ్య పదాలు

12.24 స్వయం సమీక్ష ప్రశ్నలు

12.25 చదువవలసిన పుస్తకాలు

## 12.0. ఉద్దేశం :

1) ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలు తెలుసుకోగలరు

2) ప్రాచీన భారతీయ ఆర్థిక ఆలోచన

3) కౌటల్యుని ఆర్థిక ఆలోచన

4) వల్లువార్ ఆర్థిక ఆలోచన

## 12.1 ఉపోద్ఘాతం

ప్రాచీన భారత దేశంలో తత్వశాస్త్రంలోను, రాజనీతి శాస్త్రంలోను, అర్థశాస్త్రంల''ను ప్రముఖులున్నారు. ఆ కాలంలో అర్ధ శాస్త్రం, రాజనీతి శాస్తం విడిగా కాకుండా కలిసి వుండుట గమనించ దగిన విషయం,

ప్రాచీన ఆర్థిక ఆలోచన వేదాలలో, ఉపనిషత్తులలో, పురాణాలలో, ధర్మ మరియు నీతి శాస్త్రాలలో వున్నది. వేదాలలో వ్యక్తులు చేసే పనులను బట్టి సంఘం నాలుగు తరగతులుగా విభజించబడినది. ఇవి : బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మరియు శూద్రులు.

వేదాలు, ఉపనిషత్తుల ప్రకారం వ్యక్తి ఆర్థిక, సామాజిక సమస్యలను పరిష్కరించు కొనుటకు మ ఏన, నీతికి సంబంధించి దృక్పథం అలవరచుకోవాలి. అయితే, ఆ కాలంలో కూడా ప్రైవేటు అస్తి ప్రభుత్వం, మరియు మార్పులేని, కఠినమైన (rigid) కుల వ్యవస్థ వున్నాయి. వివిధ తరగతులకు చెందినవారు, వివిధ వృత్తులు చేపట్టుట వలన ప్రజలకు కావలసిన వస్తువులు, సేవలు సమకూర్చుట జరిగింది.

ప్రతి వ్యక్తికి సంపాదించుటకు, ఆస్తికూడ బెట్టుటకు స్వేచ్ఛ వుంది. అయితే, వ్యక్తి సంపాదన తన కోరికలు, తన కుటుంబ కోరికలు తీర్చుకొనుటకే ఉపయోగించాలి. న్యాయమైన పద్ధతులలోనే సంపాదన పొందాలని కౌటిల్యుని అభిప్రాయం.

ప్రాచీన భారత దేశంలో జాతీయ అర్థిక వ్యవస్థను "వార్త' అనేవారు. ఇందులో మూడు వుండేవి. 1) వ్యవసాయం, 2) పశు పోషణ మరియు 3) వాణిజ్యం, తరువాత కాలంలో అప్పులిచ్చుట, పని నైపుణ్యం కూడా 'వార్తలోకి వచ్చాయి. రాజు పండితుల దగ్గర జాతీయ ఆర్థిక వ్యవస్థ గురించి పూర్తిగా తెలుసుకోవాలి.

ఉపాధికి, సంపదకు వ్యవసాయమే మూలమని మన పూర్వీకుల అభిప్రాయం. అయితే, పశుపోషణ లేనిదే వ్యవసాయం లేదని వారి అభిప్రాయం. వ్యవసాయం వైశ్యులు కొంత వరకు శూద్రులు చేపట్టవచ్చు. ఆ రోజుల్లోనే వ్యవసాయంలో వివిధ పద్ధతులు ప్రచారంలో వున్నాయి.

వ్యవసాయాభివృద్ధి ప్రభుత్వ బాధ్యత ఉపయోగించని భూములను సాగుచేయుటకు ప్రయత్నాలు జరిగాయి. భూస్వాములు వారి భూములను నిర్లక్ష్యం చేస్తే వాటిని భూమి లేని వారికి ఇవ్వవచ్చు. వ్యవసాయ వస్తువులకు తగిన ధరలను ప్రభుత్వం నిర్ణయించేది.

ఆకాలంలో మూలధనం తక్కువ అయితే, ఉత్పత్తి వాణిజ్యం మామూలుగానే జరిగేవి, వాణిజ్యాభివృద్ధికి రవాణా సౌకర్యాలు పెంచే బాధ్యత ప్రభుత్వానిది. అయితే, స్వంత అవసరాలు తీర్చుకొన్న తర్వాతే వాణిజ్యం గురించి ఆలోచించాలి. అందువల్ల విదేశీ వాణిజ్యానికి ప్రాధాన్యత లేదు. ఆర్థిక కార్యకలాపాలలో మహిళలు కూడా పాల్గొనాలని కౌటిల్యుడు, శుక్ర అభిప్రాయపడ్డారు.

ప్రాచీన అర్థిక మేధావులు ప్రైవేటు ఆస్తిని సమర్ధించిరి. భూమి మీద వ్యక్తికి పూర్తి హక్కులున్నాయి. అయిత్తే, ప్రభుత్వ ఆదేశాలను వ్యవసాయ ధారులు శిరసావహించాలి.

యజమాని కార్మికుడికి ఉపాధి చూపించక పోయినా, కార్మికుడు యజమాని ఇచ్చిన పనిని చేయకపోయినా శిక్షారు. శైలు వ్యక్తి కష్టపడే డబ్బు సంపాదించాలని శుక్ర చెప్పారు. ప్రైవేటు మూలధనం తక్కువగుటచే, వడ్డీ రేట్లు ఎక్కువ, అందువలన ప్రభుత్వం, వ్యవసాయానికి పరిశ్రమకు తగు ఆర్థిక సహాయం చేయాలి. మను, (manu) కౌటిల్యుడు వేతనాలను ఏ విధంగా క్రమ పరచాలో, యజమాని, కార్మికుల మధ్య తగాదాలను ఎలా' పరిష్కరించాలో చెప్పారు.

పన్నుల ద్వారా ప్రభుత్వం తగు ఆదాయం సంపాదించుకోవాలి. తగు ఆదాయం లేనిదే 'ప్రభుత్వం తన విధులను సక్రమంగా నిర్వహించలేదని కౌటిల్యుని అభిప్రాయం. అవసరమైతే ప్రభుత్వం తప్పులు చేయవచ్చని అతని అభిప్రాయం అయితే శుక్ర మాత్రం ప్రభుత్వం తన ఆదాయానికి మించి ఖర్చు చేయరాదన్నారు.. మహా భారతం గ్రంథం ప్రకారం, అంతరంగిక భద్రత కల్పించినందుకు ప్రభుత్వానికి ప్రజలు పన్నులు కట్టాలి. అయితే, పన్నులు ప్రజలపై అతిగా భారం వేయరాదు.

## 12.2. కౌటిల్య (350 BC - 275 BC)

ప్రాచీన భారతదేశంలోని తక్షశిల విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర ఆచార్యుడు. క్రీ.పూ. 4వ శతాబ్దంలో శక్తివంమతైన భారత సామ్రాజ్యన్ని పరిపాలించిన చక్రవర్త చంద్రగుప్త మౌర్యుని ముఖ్యమంత్రి నంద వంశాన్ని కూలద్రోసిన ఘనత ఈయనకు దక్కుతుంది. కౌటిల్యునికి చాణుక్యుడని, విష్ణుగుప్తుడని పేర్లున్నాయి.

## 12.3. కౌటిల్యుని ఆర్థిక ఆలోచన

కౌటిల్యుని అర్థశాస్త్రం (మెటీరియల్ గెయిన్ యొక్క శాస్త్రం లేదా రాజకీ, ఆర్థిక, వ్యవస్థ యొక్క శాస్త్రం) సంస్కృతంలో వ్రాసాడు. అర్థశాస్త్రం, ఆనాటి ఆర్థిక, రాజకీయ ఆలోచనల యొక్క ప్రామాణికమైన అంశాలను అందిస్తుంది. ఆ సమయంలో అమలులలో వున్న చట్టం, వ్యవసాయం మొదలైన వాటికి సంబంధించిన సమచారం కూడా ఇందులో వుంది.

కౌటిల్య ప్రకారం రాజు యొక్క ఆనందం, అతని పౌరుల ఆనందంలో వుంటుంది. మరియు అతని సంక్షేమం, అతని పౌరుల సంక్షేమంలో వుంది. తన అర్థశాస్త్ర గ్రంథంలో పరిపాలన విధానాలు, రాజులు, మంత్రులు, ప్రభుత్వ అధికారుల విధుల గురించి స్పష్టమైన వివరణ ఇచ్చాడు.

ఆయన పుస్తకంలో సంక్షేమ రాజ్యంపై పుష్కలమైన ఆలోనలు వున్నాయి. భౌతికసంపద యొక్క స్వభావం, ప్రయోజనం, వార్త, వ్యవసాయం మరియు పశుపోషణ, కార్మిక గౌరవం, వాణిజ్యం, పబ్లిక్ ఫైనాన్స్, జనాభా, బానిసత్వం, సంక్షేమ రాష్ట్రం, సామాజిక భద్రత, వడ్డీ, ధరల నియంత్రణ, సామాజిక - ఆర్థిక సంస్థలు మరియు పట్టణ ప్రణాళిక గూర్చి వివరించారు. కౌటిల్యుడు వివరించిన ప్రాచీన భారతదేశంలో ఉన్న ఆర్థిక ఆలోచనలను మనం క్లుప్తంగా సంగ్రహించవచ్చు.

## 12.4. సంపద యొక్క స్వభావం మరియు ప్రయోజనం :

వేదకాలంలో ఆర్థిక ఆలోచన విధానంలో పురుషార్థాలలో ఒకటిగా అర్ధ (సంపద) అనే పదం ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించింది. సాంఘిక నిర్మాణం, సంస్థ యొక్క స్థిరతం మరియు నిర్వహణకు అర్థ లేదా భౌతిక సంపద లేదా శ్రేయస్సు అవసరం. ఇది మంచి జీవనానికి మార్గాలు మరియు అవకాశాలు అందిస్తుంది.

ఒక రాజు (ఉత్పాదక) ఆర్థిక కార్యకలాపాలను చేపడ్డం ద్వారా కోరుకున్న లక్ష్యాలను, సంపదను సమృద్ధిని సాధించగలడు. సంపద యొక్క మూలం ఆర్థిక కార్యకలాపం. అది లేకపోతే భౌతిక దుఃఖానికి దారి తీస్తుంది. సంపదను కష్టపడి దశల వారీగా పొందాలని కౌటిల్యుని అభిప్రాయం. ధనార్జన పరమార్ధం కారాదు. సంపదను కుటుంబ పోషణ, దాన ధర్మాలు చేయడానికి వినియోగించాలి. దేశ సంపదను పెంచుకొనుటలో తప్పులేదు. అది కష్టకాలంలో ఉపయోగపడుతుంది.

## 12.5. వార్తా :

ఆ కాలంలో 'వార్తా' అనేది అత్యంత సాధారణ పదం. వార్తా అంటే జాతీయ ఆర్థిక వ్యవస్థ అని అర్థం. వ్యవసాయం, పశు పోషణ, వాణిజ్యంలు జాతీయ ఆర్థిక వ్యవస్థలో వున్నాయి. రాజుకు వార్తా లేదా ఆర్థిక శాస్త్రంపై మంచి పట్టు వుంటుందని భావించారు. ఆర్థిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం మరియు న్యాయ శాస్త్రాల కలయికగా వార్త వుంది. వార్తా (జాతీయ ఆర్తిక వ్యవస్థ) లేకపోతే ప్రపంచం జీవచ్ఛయం అవుతుందని కామాందిక (Kamandika) అభిప్రాయపడ్డారు.

## 12.6. శ్రమ :

ప్రాచీన భారతదేశంలోని ఆర్థిక ఆలోచనపరులు శ్రమను ఉత్పాదకత లేనిదిగా భావించారు. ఇతర రంగాల కూలీల కంటే వ్యవసాయం రంగంలోని కార్మికులు ఎక్కువ ఉత్పాదకత కలిగిస్తుందని వారు ఎప్పుడూ చెప్పలేదు. వ్యవసాయం మరియు వాణిజ్యంలో ఉత్పాదక కార్యకలాపాలలో స్త్రీలు, పురుషులకు సహాయం చేయాలని కౌటిల్యుడు స్పష్టంగా పేర్కొన్నాడు.

## 12.7. జనాభా :

ప్రాచీన భారతదేశంలో జనాభా పెరుగుదలపై ఎటువంటి ఆందోళన లేదు. ఎందుకంటే చిన్న రాష్ట్రాల మధ్య నిరంతరం యుద్ధాలు జరిగేవి. వైద్య సదుపాయాల కొరత, యుద్ధాల కారణంగా ప్రాణనష్టం జరగడంతో జనాభా పెరుగుదల సమస్య తలెత్తలేదు.

## 12.8. వ్యక్తి ఆస్తి :

ప్రాచీన భారత ఆర్థిక ఆలోచన పరులు వ్యక్తి ఆస్తి (ప్రైవేటు ఆస్తి) విధానానికి మద్దతు ఇచ్చారు. వ్యక్తి మరియు కుటుంబం భూమిని స్వంతం చేసుకోవచ్చు. భూమి హక్కును బదిలీ మరియు విక్రయించే వెసులుబాటువుంది.

## 12.9. వ్యవసాయం, పశుపోషణ :

కౌటిల్యుని దృష్టిలో ఆర్థిక వ్యవస్థలో ముఖ్యపాత్ర పోషించేవి వ్యవసాయము, పవుపోషణ సంపదకు మూలాధారంగా పరిగణించపడ్డాయి. అప్పటల్లోనే వ్యవసాయ పద్ధతులు చాలా ఆధునికంగా వున్నట్లు శుక్ర నీతి స్మృతులు వల్ల తెలుస్తుంది. సాంద్ర వ్యవసాయం నీటి పారుదల, ఎరువుల వాడకం మొదలగు వాటి గురించి ఈ గ్రంథంలలో వివరించబడింది. భూమి శిస్తు ప్రభుత్వానికి ప్రధాన ఆధాయం అని తెలుపబడింది. నిరుపయోగంగా వుండే భూములను సాగుచేసే భాధ్యత ప్రభుత్వానిది. భూసారాన్ని బట్టి భూమి విలువ కట్టడం జరిగింది.

## 12.10. వాణిజ్యం

కౌటిల్యుని అర్థశాస్త్రంలో వ్యవసాయం గురించి వివరించబడింది. భూమిని సాగుచేయని వారి దగ్గర నుండి భూమిని తీసుకొని సాగుచేసే వారికి ఇవ్వబడుతుంది. ప్రభుత్వ ఖజానాకు ఉపయోగపడే ప్రోత్సకాలు రైతులకు అందజేయాలి. రాజుగారి భూములు వ్యవసాయ నిపుణుల పర్యవేక్షణలో వుంటాయి. వ్యవసాయ వస్తువులకు సరైన ధర నిర్ణయించబడుతుంది.

కౌటిల్యుని 'అర్ధశాస్త్ర' లో వాణిజ్యాభివృద్ధి, వాణిజ్యాన్ని క్రమ పరచుట గురించి ప్రన దారుల కొరకు విశ్రాంతి గృహాలు వస్తువులు బద్రసరచు గదులు నిర్మించాలి. ఆకాలంలో స్వేచ్ఛా వ్యాపారం బాగా అమలులో వుంది. వాణిజ్యానికి వుపయోగించే వస్తువులపై ప్రభుత్వం పన్నులు వేసేది వ్యాపార వాణిజ్య క్రమబద్దీకరణ బాధ్యత ప్రభుత్వానిది. వినియోగ దారులను మోసం చేసే వ్యాపారస్థులు, వాణిజ్య దారులు శిక్షార్హులు. మధ్య వర్తులకు చెల్లించేది, వాణిజ్య దారుల లాభాలు ప్రభుత్వం వాణిజ్య నిర్ణయించాలి.

## 12.11 ప్రభుత్వ విత్తము (Public Finance)

కౌటిల్యుడు ప్రభుత్వ విత్తానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాడు. పరిపాలనా, ఇతర కార్యక్రమాలు ప్రభుత్వ విత్తంపైనే ఆధారపడి వున్నాయి. వ్యవసాయము, పరిశ్రమలు, గనులు, అడవుల విషయాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. పొదుపు ప్రాధాన్యత కూడా గుర్తించబడిన

పన్ను ఆదాయం మూడు రకాలుగా వుంటుందని కౌటిల్యుడు తెలిపెను. 1) దేశంలో వుత్పత్తయ్యే వస్తువులపై పన్ను, 2) దేశ రాజధానిలో ఉత్పత్తయ్యే వస్తువులపై పన్నుబీ మరియు 3) ఎగుమతి, దిగుమతులపై సుంకాలు. .

దిగుమతి వస్తువులపై పన్ను వస్తు విలువలో ఐదవ వంతు వుండవచ్చని కౌటిల్యుని అభిప్రాయం. ఈ సూత్రం విలువైన లోహములు, ఖరీదైన వస్తువులకు వర్తించదు. విలాస వస్తువులపై పన్నులు అధికంగా. వుండాలి.

కౌటిల్యుని దృష్టిలో ప్రభుత్వం ప్రధానంగా ఈ క్రింది వాటిపై ఖర్చు చేయాలి. ప్రభుత్వ పరిపాలన, ప్రభుత్వ శాఖలుబీ ప్రభుత్వ నిల్వ గృహాలు (Store Houses), సైనికులు, ఖరీదైన వజ్రాలు, ఆభరణాలు. కొన్ని పరిస్థితులలో ప్రభుత్వం ఋణాలు తీసుకోవచ్చునని కౌటిల్యుని అభిప్రాయం.

భూమి శిస్తు ఎలా వుండాలో కౌటిల్యుడు వివరంగా తెలిపాడు. ప్రభుత్వానికి ఈ భూమిశిస్తే ప్రధాన ఆదాయం, ప్రైవేటు భూములపై శిస్తు ఉత్పత్తిలో 12 వ వంతు నుండి 3వ వంతు వరకు వుండవచ్చు. ఇంకా ఇండ్ల పన్ను చెట్టు పండ్లపై పన్ను, వస్తువులపై పన్ను వుండవచ్చు. ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధిలో శ్రద్ధచూపి ఆదాయం పొందవచ్చని కౌటిల్యుని అభిప్రాయం. ఈ విధంగా శ్రామికులకు ఉపాధికూడా కల్పించవచ్చు. ప్రభుత్వ బడ్జెట్‌లను తయారు చేయు నిబంధనలను కూడా కౌటిల్యుడు వివరించుట జరిగింది.

### 12.12. సంక్షేమ రాజ్యము (Welfare State)

సమానత్వము, న్యాయ సూత్రాలపై ఆధారపడి శ్రామిక వేతనాలు నిర్ణయించాలి. కౌటిల్యుని దృష్టిలో తమ ప్రత్యేక విధులకై చురుకైన పెట్టుబడి దారులు లాభాలు సాందుతారు. కౌటిల్యుడు అధిక వడ్డీరేటుకి వ్యతిరేకం.

ప్రభుత్వం పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వాలి. బంగారం, వెండి, వజ్రాలు మొదలైనవి ప్రభుత్వ అధిపత్యంలో వుండాలి, వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలు, చేనేత, పశుపోషణ మొదలైనవి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో వుండవచ్చు. అయితే ఉత్పత్తి, వినియోగం మరియు పంపిణీ ప్రభుత్వం నిర్ణయించిన సూత్రాలకు అనుగుణంగా జరగాలి.

ప్రభుత్వం ఉచిత గృహాలను (Charitable Houses) నిర్మించి పేదల సంక్షేమానికి తోడ్పడాలి. ఉపాధి కల్పన కూడా ప్రభుత్వ బాధ్యతే. ప్రభుత్వం సమాజ భద్రత (Social Security) కు ప్రాధాన్యత ఇవ్వాలి. వడ్డీ రేటులను కూడా ప్రభుత్వం క్రమపరచాలి. సామాన్యంగా వడ్డీరేటు 15 శాతం మించరాదు. ధరలను నిర్ణయించుటలో వినియోగదారుల సంక్షేమం దృష్టిలో వుంచుకోవాలి. అధిక్త లాభాలు ప్రజలకు హానికరమైతే వాటిని ప్రభుత్వం వదలుకోవాలి. ప్రజలు విరివిగా వాడే వస్తువుల ధరలు తక్కువ స్థాయిలో ఉండాలి. కౌటిల్యుడు వెట్టి చాకిరిని సమర్ధించలేదు. అయితే, శ్రామికులు వేతనం తీసుకొని పనిచేయకపోతే శిక్షార్హులు. కొన్ని సమయాలలో శ్రామికులకు సెలవు మంజూరు చేయవచ్చు. యజమాని, శ్రామికులు ఒక ఒప్పందానికి రావచ్చు.

# తిరువళ్ళువర్

తిరువల్లువర్ ప్రముఖ తమిళ కవి మరియు తత్వవేత్త, తిరువల్లువర్ క్రీ.పూ. 2వ శతాబ్ధం మరియు క్రీ.శ. 8వ శతాబ్ది మధ్య కాలంలో జీవించినట్లు భావిస్తున్నారు. తిరుక్కురల్ అనేది తిరు అంటే (గౌరవించబడినది) మరియు కురల్ (ఇంగ్లీషు పద్యాలలో బల్లాడ్ లాగా పద్యాల రచన శైలి యొక్క ఒక రూపం) రెండు పదాలను కలపడం ద్వారా ఏర్పడిన పదం. వల్లువర్ రచించిన తిరుక్కురాల్ గ్రంధం చాలా గొప్పది.

తిరువళ్ళువర్ ప్రకారం : సంపన్న సమాజానికి నాలుగు సూత్రాలు 1) దేవునిపై విశ్వాసం 2) ఆర్థిక వనరులు, 3) ఆధ్యాత్మిక నాయకత్వం, 4) నైతిక చట్టాన్ని పాటించడం. తిరువల్లువార్ యొక్క ఆర్థిక ఆలోచనలు కురల్ రెండవ భాగంలో పోరుట్పాల్ (సంపదలో వ్యవహరించడం) అను పేరు పెట్టారు.

వల్లువర్ ఆధ్యాత్మిక నాయకత్వంకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆర్థికాభివృద్ధి సరియైన ఆధ్యాత్మిక నాయకత్వం అవసరం అని వల్లువర్ అభిప్రాయం. ప్రతి వ్యక్తి మానవ ధర్మాలను పాటించాలని అభిప్రాయం వ్యక్త పరిచారు. ఆధ్యాత్మిక నాయకులు తమ భౌతిక సుఖాలను వదలుకొని సంఘ సౌభాగ్యానికి కృషి చేసారు.

'తిరుక్కురాల్' గ్రంధంలో 129 అధ్యాయాలు వున్నాయి. తిరుక్కురల్‌లో మూడు ముఖ్యమైన భాగాలు అరమ్ (ధర్మం), పోరుల్ (సంపద), ఇన్‌బాం (ప్రేమ)లు ఉన్నాయి. అంతిమ మోక్షానికి అవసరమైనది ధర్మం (మతం), అర్థ (రాజకీయం), కామ (ప్రేమ) మోక్షం (మోక్షం) లుగా వల్లువర్ వివరించారు.

## 12.13. అర్థిక సంఘం అనే భావన (Concept of Economic Society)

వల్లువర్ ఆర్థిక వనరులకి, వస్తువులకి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి వ్యక్తికి తన విధానాలను నిర్వహించుటకు వస్తువులు కావాలి. సంఘం కూడా స్వయం సమృద్ధి సాధించాలి. ఆర్థిక వ్యవస్థ చైతన్యవంతంగా వుండాలి.'సంఘంలో అక్షలి, అనారోగ్యం ఉండరాదు. దేశ విదేశ దురాక్రమణ నుండి ప్రజలు రక్షింపబడాలి.

వల్లువర్ దృష్టిలో ఆర్థిక వ్యవస్థకు కావలసినవి మూడు : 1) పుష్కలమైన పంట, 2) సమర్థవంతులైన శ్రామిక శక్తి మరియు 3) మూలధనం సమృద్ధిగా గల వ్యక్తులు. పరోక్షంగా వల్లువర్ దేశానికి కావలసినవి, సాగుచేసే భూమి, శ్రామిక శక్తి మూలధనం అని చెప్పారు.

వల్లువర్ దేశానికి సంపద చాలా ముఖ్యమని చెప్పారు. అయితే సంపదను పొందుటలో నియమాలను పాటించాలని వల్లువర్ అభిప్రాయం. అంతేకాదు, ధనాన్ని దొచుకొనుటవలన ప్రయోజనం లేదు. దానిని ఉత్పత్తికి సంఘ సంక్షేమానికి వినియోగించాలి. ప్రణాచైతన్యమే అభివృద్ధికి మూలకారణం అని వల్లువర్ అభిప్రాయం. కష్టపడితే సంపద లభించును. సోమరిపోతుకు దారిద్ర్యమే మిగులును. శ్రమ సంపదకు మూలం. సోమరితనం సంఘాన్ని కృశింపచేస్తుంది. ఇబ్బందులున్నప్పటికి వ్యక్తి ముందుకు పోవాలి.

## 12.14. ఆర్థిక ఆలోచనలు

వళ్ళువర్ యొక్క ఆర్థిక ఆలోచనలు అతని అంతులేని సహకారం, తిరుక్కురల్, సూత్రాల పుస్తకంలో కనిపిస్తాయి. వల్లువర్ యొక్క అగ్ర ఏడు ఆర్థిక ఆలోచనలు: ఉత్పత్తి కారకాలు, వ్యవసాయం, ప్రభుత్వ ఆర్థిక, పేదరికం మరియు యాచించడం, సంపద, నీతి మరియు సంక్షేమ రాజ్యం.

## 12.15 ఉత్పాదక కారకాలు:

భూమి, శ్రమ, మూలధనం, సంస్థ, సమయం, సాంకేతికత మొదలైన ఉత్పత్తి కారకాల గురించి తిరువల్లువర్ అనేక సూచనలు చేశారు. ఉదాహరణకు, అతను ఇలా అన్నాడు  అపజయమైన పంట, సమర్థులైన మనుషులు, సమూహం సంపద తగ్గని వ్యక్తులు ఆర్థిక వ్యవస్థ యొక్క భాగాలు, (కురల్ 61). అతని ప్రకారం, పనిని సరైన సమయంలో, తగిన సాంకేతికతతో నిర్వహించడం ప్రపంచాన్ని జయించటానికి కీలకం. అతను పొదుపు ఆవశ్యకతను కూడా నొక్కి చెప్పాడు. మూలధనం లేకుండా లాభం పొందలేము.

## 12.16 వ్యవసాయ ప్రాధాన్యత

'వళ్ళువర్ వ్యవసాయాన్ని అత్యంత ప్రాథమిక ఆర్థిక కార్యకలాపంగా భావించారు. అతని ప్రకారం, వ్యవసాయదారులు నిజమైన 'మేధావులు' మరియు 'పెట్టుబడిదారులు '-ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్యమైన పదార్థాలు

పబ్లిక్ రెవెన్యూ, ఫైనాన్షియల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పబ్లిక్ ఎక్స్‌పెండిచర్ అనే క్యాప్షన్‌ల క్రింద పబ్లిక్ ఫైనాన్స్ గురించి వల్లూవర్ వివరించాడు. అతను వీటిని ఇలా పేర్కొన్నాడు: 0 సంపద సృష్టి లేదా ఆదాయ సేకరణ లేదా రాబడి నిర్వహణ లేదా ప్రజా వ్యయం

ప్రజలపై పన్ను విధించడాన్ని వల్లువర్ సమర్థించలేదు. మూడు ప్రధాన ఆదాయ వనరులు: (1) స్వయంగా వచ్చే సంపదబీ (2) కస్టమ్స్ సుంకాలు (3) ఓడిపోయిన రాజులు చెల్లించే నివాళులు, అంటే 'పరిహారం'. ప్రజా వ్యయం విషయంలో,

రక్షణ, సామాజిక సేవ మరియు ప్రజా పనులపై దృష్టి సారించి, బడ్జెట్ పట్ల సమతుల్య విధానాన్ని వల్లువర్ ఆమోదించారు. బాహ్య మద్దతు తీసుకోవడానికి వల్లువర్ కూడా వ్యతిరేకం. అతని ప్రకారం ఒక దేశం స్వయం సమృద్ధిగా ఉండాలి, లేకుంటే అది స్వతంత్ర దేశంగా పరిగణించబడదు.

వల్లువర్ ఆర్థిక వ్యవస్థపై సాధారణ. అభిప్రాయాలను మాత్రమే వెలిబుచ్చారు. అయితే, వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చుట జరిగింది. వ్యవసాయ రంగం శ్రేయస్సుపైనే మిగతా రంగాల శ్రేయస్సు ఆధారపడునని వల్లువర్ నమ్మకం, వ్యవసాయమే ప్రధాన వృత్తిగా భావించబడింది.

వ్యవసాయ రంగంలో పెట్టుబడి దారీ వ్యవస్థ వుండాలని వల్లువర్ అభిప్రాయం. వ్యవసాయ శ్రేయస్సుకు కొన్ని ఉత్పత్తి పద్ధతులను కూడా వల్లువర్ సూచించెను. వీటిలో ముఖ్యమైనవి. భూమిని పంటకు సంసిద్ధం చేయుట, ఎరువుల వాడకం, నీటి పారుదల పంటకు తగు రక్షణ కల్పించుట వరదలు, తెగులు లాంటి ఉపద్రవాల నుండి పంటలను కాపాడాలి. వ్యవసాయం స్వంత భూమిపై చేయుట శ్రేయస్కరమని వల్లువర్ అభిప్రాయం. వ్యవసాయ రంగంపై మిగతా రంగాలు అధారపడి వున్నాయి. అయితే వ్యవసాయేతర రంగాలకు ప్రాధాన్యత లేదని కాదు.

## 12.17 పేదరికం మరియు యాచించడం :

అతని అభిప్రాయం ప్రకారం, అన్ని బాధలకు పేదరికం ప్రధాన కారణం. భిక్షాటన సమాజానికి అతి పెద్ద శాపంగా భావించాడు. పేదరికం తిరువల్లువర్ పేదరికం యొక్క ప్రమాదాల గురించి తెలుసు మరియు అందుకే పేదరికాన్ని శపించాడు మరియు అతను భిక్షాటనకు వ్యతిరేకంగా ఉన్నాడు. అందువల్ల అతనికి పేదరికం మరియు భిక్షాటన అనేది గొప్ప సామాజిక శాపాలు.

వల్లువర్ దృష్టిలో దారిద్ర్యం, యాచించటం సంఘానికి శాపాలు. దారిద్ర్యం యొక్క. తీవ్ర పరిణామాలను వల్లువర్ పేర్కొన్నారు. దారిద్ర్యం వలన మనిషి తన వ్యక్తిత్వాన్ని కోల్పోతాడు. అయితే దారిద్ర్యం నుండి బయట పడటానికి యాచించుట మహా పాపం. సంపద వున్నవారు దారిద్ర్యంతో బాధపడేవారికి సహాయపడాలని వల్లువర్. అభిప్రాయం. అలా సహాయం చేయని వారికి సంఘంలో స్థానం లేదు వాళ్ళు ఏమిలేనివారితో సమానం.

## 12.18 ప్రభుత్వ విత్తము (Public Finance)

వల్లువర్ ప్రభుత్వ కోశ విధాన ప్రాధాన్యతను గుర్తించారు. ఆదాయాలను సృష్టించుట, ఆదాయాలను సేకరించుట, ఆదాయ నిర్వహణ మరియు ప్రభుత్వ వ్యయం ముఖ్యమైనవి. బలవంతపు పన్నులు మంచివి కావు. ఎగుమతి దిగుమతి సుంకాలు కూడా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతాయి. ఓడిపోయిన రాజుల వద్ద నుండి కూడా కొంత ఆదాయం లభిస్తుంది.

ప్రభుత్వం ఆదాయాలను సృష్టించాలి. అంటే అర్థం ఆర్థిక కార్యక్రమాలను విస్తృత పరచి, పన్నుల రూపంలో ప్రభుత్వం ఎక్కువ ఆదాయాన్ని తెచ్చుకొనుట ప్రజలు పన్నులు చెల్లించు శక్తిని పెంచాలి. వల్లువర్ లోటు బడ్జెట్ విధానం మంచిది కాదని చెప్పెను. సమతౌల్య బడ్జెట్‌లు లేక మిగులు బడ్జెట్‌లు మంచిని. ప్రభుత్వ వ్యయం మాత్రం ప్రజలకి ఉపయోగపడే కార్యక్రమాలకే వినియోగించాలి.

## 12.19. సంక్షేమ రాజ్యం (Welfare State)

పేదరికం, నిరక్షరాస్యత మరియు వ్యాధులు లేని సంక్షేమ రాజ్యం కోసం ఆయన వాదించారు. అటువంటి సంక్షేమ రాజ్యం యొక్క లక్షణాలు: 0 వ్యాధి లేదు ల్లేదా సమృద్ధిగా సంపద లేదా మంచి పంటలు, ప్రజలకు సంతోషం ఓ భద్రత అయితే, వల్లూవర్ ప్రకారం, శాంతియుత రాష్ట్రానికి అత్యంత ముఖ్యమైన లక్షణం ఏమిటంటే 'అనేక పార్టీలు లేని చోట, అంతర్గత విభేదాలు లేవు, అంతర్గత శత్రువులు ఉండరు.

రాజు పరిపాలనా దక్షుడుగా వుండాలని సంక్షేమ రాజ్య స్థాపన ఆయన ఆశయంగా వుండాలని వల్లువర్. అభిప్రాయం విద్య అభివృద్ధికి ఉపయోగపడును, విద్య తరువాత ముఖ్యమైనది ఆరోగ్యం. అందరికి వైద్య వసతులు కల్పించుట ప్రభుత్వ విధి. వ్యాధులు రాకుండా అరికట్టుటకు ప్రాధాన్యత ఇవ్వాలి. మధ్యము సేవించుట, జూదము మరియు వ్యభిచారం సంఘ ప్రతిష్టను దెబ్బతీస్తాయి.

దేశానికి విదేశీ దురాక్రమణల నుండి తగు రక్షణ కల్పించుట ప్రభుత్వ బాధ్యత. అయితే సంక్షేమ రాజ్య స్థాపనలో ప్రభుత్వం కంటే ప్రజలకే ఎక్కువ పాత్ర వుందని వల్లువర్ అభిప్రాయం

## 12.20. సంపద :

అతని ప్రకారం, సంపద అంటే అంతం కాదు. అతను గొప్ప మరియు గౌరవప్రదమైన మార్గాల ద్వారా సంపదను సంపాదించడానికి మద్దతు ఇచ్చాడు. అతను సంపదను కూడబెట్టడాన్ని వ్యతిరేకించాడు మరియు దానినీ లాభరహిత సంపదగా అభివర్ణించాడు. అతను ఉత్పత్తిని నిజమైన సంపదగా మరియు శ్రమను గొప్ప వనరుగా భావించాడు.

పొరుత్పల్ అంటే వస్తువులు, సంపద మొదలైనవి అని అర్థం మరియు అందువల్ల మనిషి తన కుటుంబాన్ని నిర్వహించడం కోసం రోజువారీ జీవితంలో పొందగలిగే వాటి కంటే అన్ని భౌతిక వస్తువులను కలిగి ఉంటుంది. వళ్ళువర్ ప్రకారం, సంపద అనేది ఒక సాధనం మాత్రమే మరియు అంతం కాదు. అతను సంపదను పోగు చేయడాన్ని వ్యతిరేకించాడు మరియు అతనికి హోర్డర్ భూమికి భారం. అందువలన, పోరుట్పాల్ అన్ని వినియోగదారు మరియు ఉత్పత్తి వస్తువులను కవర్ చేస్తుంది. వల్లువర్ ప్రకారం, సమాజానికి ఆకలి నుండి స్వేచ్ఛ, వ్యాధి నుండి స్వేచ్ఛ మరియు బాహ్య మరియు అంతర్గత దురాక్రమణ భయం నుండి స్వేచ్ఛ ఉండాలి.

## 12.21 నీతి

అతని బోధలన్నీ నైతికతపై ఆధారపడి ఉన్నాయి. అతను లక్ష్యాలను సాధించడానికి చట్టవిరుద్ధమైన పద్ధతులను వ్యతిరేకించాడు. అతను మద్యపానం, జూదం మరియు వ్యభిచారాన్ని సమాజం యొక్క సామాజిక-ఆర్థిక జీవితానికి హాని కలిగించే చెడులుగా పరిగణించాడు.

## 12.22. సారాంశము

కౌటిల్యుడు తన కాలంలో దేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా పటిష్టం చేయుటకు తన 'అర్ధ శాస్త్ర గ్రంథంలో అనేక సూచనలు, ఇచ్చుట జరిగింది. ముఖ్యంగా గమనించదగినది. ఆర్థిక రంగంలో ప్రభుత్వానికి ప్రత్యేక పాత్ర నిచ్చుట ప్రభుత్వం అన్ని ఆర్థిక కార్యక్రమాలను క్రమపరచాలని కౌటిల్యుని అభిప్రాయం. కౌటిల్యుని ఆర్థిక ఆలోచనలు అధునిక ఆర్థిక ఆలోచనలకు దగ్గరగా వున్నాయి. జాతీయాభివృద్ధికి ప్రభుత్వం ఏం చేయాలో కౌటిల్యుడు వివరంగా చెప్పారు. వ్యవసాయం, పశుపోషణ విషయంలో

ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అన్ని రకాల భూములను సక్రమంగా ఉపయోగించుకోవాలి. రాజు వాణిజ్యాన్ని క్రమపరచాలి. ప్రభుత్వ పన్నుల విధానం న్యాయ బద్ధంగా వుండాలి. ఎవరిపైన అత్యంత-భారం మోపరాదు. సంక్షేను రాజ్య స్థాపన ప్రభుత్వ లక్ష్యం.

వల్లువర్ ఆర్థిక ఆలోచనలకు ప్రాధాన్యత వుంది. వలులనర్ వ్యవసాయ ప్రాధాన్యతను గుర్తించెను. ప్రజలపై పన్నుల భారం తగు మాత్రంగా వుండాలని చెప్పెను. నీతి సూత్రాలను, ప్రజలు విడనాడకూడదని తెలిపెను. ఆర్థిక సూత్రాలు రాజనీతి, సూత్రాలు, నీతి సూత్రాలు ఇవన్ని కలసి వుండాలని, వీటిని విడదీయరాదని వల్లువర్ అభిప్రాయం. దేశ శాంతికి సౌభాగ్యానికి ప్రభుత్వం ఏమి చేయాలో వల్లువర్ బోధించెను. ఆర్థికాభివృద్ధిలో నీటి ప్రాధాన్యత వుందని, మూలదనం, సమర్ధవంతులైన శ్రామిక శక్తి అవసరాన్ని వివరించారు. అయితే, దారిద్ర్యం, యాచించుట మంచివి కావు. వ్యవసాయానికి తగు ప్రాధాన్యత నిచ్చి ప్రభుత్వం తన ఆదాయాన్ని పెంచుకోవాలని, సంక్షేమ "రాజ్యం స్థాపనే ప్రభుత్వ ధ్యేయమని వివరించాడు.

## 12.23. ముఖ్యపదాలు

"తిరుక్కురాల్" గ్రంథం

ఆధ్యాత్మిక నాయకత్వం

ఆర్థిక సంఘం అనే భావన

సంక్షేమ రాజ్యం

స్మతీలు (51109)

ప్రభుత్వ విత్తము

ప్రభుత్వ నిల్వ గృహాలు

ఉచిత గృహాలు

సంక్షేమ రాజ్యం

అర్ధశాస్త్ర గ్రంథము

సంపద

"వార్త" (జాతీయ ఆర్థిక వ్యవస్థ)

## 12.24. స్వయం సమీక్ష ప్రశ్నలు

1) కౌటిల్యుని ఆర్థిక ఆలోచనలో వేటికి ప్రాధాన్యత ఇవ్వబడెనో వివరించుము

2) కౌటిల్యుని దృష్టిలో దేశ అరికాభివృద్దిలో ప్రభుత్వం రాజు యొక్క పాత్రను నివరించుము.

3) వల్లువార్ ఆర్థిక ఆలోచనలను పరిశీలింపుము.

## 12.25. చదవవలసిన పుస్తకాలు


1. Desgupta, Ajit : A llictoryoof Indian
   Rconouic the thought
   T.R. Publicatione, Pvt. Ltd. Chennai - 600017

2. Bhatie, 11.L : Hictory of Dconomic Thoucht.
   Vikes PUbliching House
   New Delhi.

3. Hsjels. T.N : History of Sconoic Thought
   Konsrk Publichere, Pvt. Ltd.
   Delhi - 92

4. Pavi, R.S : History of Economic thought
   Kelysni Publishere, Ludhieone.

5. Shame, S. Prebhe : Gendhien Holictic Scononice,
   concept publiching company
   New Delhi.

పాఠం - 13

# ఆధునిక భారతీయ ఆర్థిక ఆలోచన

# దాదాబాయి నౌరోజి

పాఠ్య నిర్మాణ క్రమం


13.0 ఉద్దేశం

13.1 ఉపోద్ఘాతం

13.2 నౌరోజీ యొక్క ఆర్థిక ఆలోచనలు

13.3 పేదరికం

13.4 జాతీయ ఆదాయం

13.5 డ్రెయిన్ సిద్ధాంతం

13.6 ధరలు మరియు వేతనాలు

13.7 పన్నుల విధానం

13.8 బ్రిటీషు ప్రభుత్వంపై విమర్శలు

13.9. ఎం.ఎన్. రాయ్ ఆర్థిక వ్యవస్థ

13.10 సహకార రంగం

13.11 కార్మిక వర్గాలు

13.12 మార్క్సిజం

13.13 అర్థశాస్త్ర పద్ధతులు

13.14 పేదరికం

13.15 రైల్వే పెట్టుబడి

13.16 ఆర్థిక విద్య

13.17 ప్రభుత్వ పాత్ర

13.18 పారిశ్రామికీకరణ, ప్రభుత్వ సహాయం

13.19 కరువులు

13.20 పేదరికం

13.21 సారాంశం

13.22 ముఖ్య పదాలు

13.23 స్వయం సమీక్ష ప్రశ్నలు

13.24 చదవవలసిన పుస్తకాలు

## 13.0 ఉద్దేశ్యం

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మారు ఈ క్రింది విషయాలు తెలుసుకోగలరు.

(1) దాదాభాయ్ నౌరోజి ఆలోచనా విధానం

(2) మహదేవ గోవిందరనడే ఆర్థిక ఆలోచనా విధానం

(3) రమేష్ చంద్రదత్ అర్థిక ఆలోచనవిధానం

(4) ఎమ్.ఎన్‌రాయ్ అర్థిక ఆలోచనా విధానం

## 13.1. ఉపోద్ఘాతం

భారతదేశ ఆర్థిక చరిత్రలో 19వ శతాబ్దానికి ప్రత్యేక స్థానం వుంది. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఆరిక ఆలోచనలలో క్రొత్త ధోరణులు వెలుగు చూసాయి. ఇందుకు ముఖ్యకారణం ఆంగ్రేయుల పరిపాలన. ముఖ్యంగా గ్రామ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. విధ్యావిధానం కూడా పరిపాలనకు పనికి వచ్చే వారిని తయారుచేయుటకే ఉపయోగపడింది. ఉన్నత విధ్యనభ్యసించిన భారతీయులకు పరిపాలనలో ఉన్నత స్దానం లేదు. అభివృద్ధి విధానం దేశ అవసరాలు తీర్చుటకు ఉపయోగపడలేదు. దేశ ఆదాయంలో నాల్గవవంతు. ఇంగ్లాండుకు హోంచార్జీలు (0268 012843) రూపంలో తరలిపోయేది. ఇతర రూపాలలో కూడా మన డబ్బు ఇంగ్లాండును చేరుకొనేది. పేదరికం, కరువులు సర్వసామాన్యమైపోయినాయి. స్వేచ్చా వ్యాపారం వల్ల దిగుమతులు బాగా పెరిగాయి. మన పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు.

జాతీయభావం అకాశాన్నంటింది. జాతీయ కాంగ్రెస్ (24091 605(భాఆ9) ఏర్పడింది. పశ్చిమదేశాలతో సంబంధాల వల్ల కూడా భారతదేశంలో స్వాతంత్ర్య ఉద్యమం బలపడింది. స్వాతంత్ర్యం లేనిదే అభివృద్ధి లేదనే భావన ఏర్పడినది. అత్యవసర సమస్యల పరిష్కారాలకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

భారతదేశ రాజకీయాలలో కురువృద్ధుడు (8126 014 122) గా ప్రసిద్ది చెందిన దాదాభాయి నౌరోజి 1825 సెప్టెంబర్ 4న బొంబాయిలో ఒక పార్శి (175) కుటుంబములో జన్మించెను. ప్రాచీన ఆర్టిక వేత్తలలో ముఖ్యుడు. ఆంగ్లేయుల పాలన భారతీయ ఆర్దిక వ్యవస్థను ఎలా కృంగ దీసింది విశదీకరించెను, పరిష్కార మార్గాలను సూచించెను. నౌరోజి వ్రాసిన "పేదరికం, భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాన గ్రంథం ప్రముఖమైనది.

నౌరోజి వ్యాపారవేత్తగా 1885 లో ఇంగ్లాండు వెళ్ళారు. మరుసటి సంవత్సరమే యూనివర్శిటీ కాలేజి లండన్‌లో ఆచార్యులుగా నియమించబడ్డారు. అ పదవిలో 10 సంవత్సరాలు గడిపారు. డబ్బు.సి.బెనర్జీతో కలిసి లండన్ ఇండియన్ సొసైటీ స్థాపించారు. డిశంబరు1, 1886న బ్రిటీష్ అధికారులతో కలిసి ఈస్ట్ ఇండియా అసోసియేషన్ స్థాపించారు. 1847 లో బరోడా స్టేటుకు ప్రధాన మంత్రిగా నియమింపబడ్డారు. 1892లో బ్రిటీష్ పార్లమెంటు (హౌస్ ఆఫ్ కామన్స్) సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. 1886 మరియు 1906 లో జాతీయ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడ్డారు.

నౌరోజి ఆర్థిక ఆలోచనలు వాస్తవానికి దగ్గరలో వుంటాయి. దీనికి కారణం ఆయనకున్న అపారమైన అనుభవం. ఆచార్యునిగా, వ్యాపారవేత్తగా పరిపాలకునిగా, బ్రిటిష్ పార్లమెంటు సభ్యునిగా మూడు: పర్యాయములు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా నౌరోజీకి భారతీయ సమస్యలపైచర్కని అవగాహన వుంది. ఈయన రచనలలో జాతీయభావం స్పష్టంగా లో కన్పముతుదని.

## 13.2. దాదాభాయ్ నౌరోజీ యొక్క ఆర్థిక ఆలోచనలు

ఆధునిక భారతదేశంలో ఆర్థిక ఆలోచన భారతదేశంలోని బ్రిటిష్ పాలన ద్వారా ఎక్కువగా ప్రభావితమైంది. బ్రిటిష్ పాలన దేశాన్ని పేదరికంలోకి నెట్టింది మరియు భారతీయ ఆలోచనాపరుల ప్రకారం భారతీయుల దుర్భర పేదరికానికి ఇది ప్రధాన కారణం. అందువల్ల, భారతీయ జాతీయవాదం మరియు భారతదేశంలోని ప్రజల విస్తృత పేదరికం ఆధునిక భారతదేశ ఆర్థిక ఆలోచనను ప్రభావితం చేశాయి. భారతీయ ఆర్థికవేత్తల ఆర్థిక ఆలోచనలను ఈ క్రింది పేరాగ్రాఫ్‌లలో క్లుప్తంగా వివరించవచ్చు. భారతీయ రచయితల ఆర్థిక ఆలోచనలు నైతికత మరియు రాజకీయాలతో మిళితమై ఉన్నాయని చెప్పాలి.

దాదాభాయ్ నౌరోజీ, గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా, భారత జాతీయవాదానికి పితామహుడు. అతను బొంబాయిలోని ధనిక పార్సీ కుటుంబానికి చెందినవాడు మరియు మేధావి, విద్యావేత్త మరియు రాజకీయ మరియు సామాజిక నాయకుడి అతను యునైటెడ్ కింగ్‌డమ్‌లో పార్లమెంటు సభ్యుడు (141) (1892 మరియు 1895 మధ్య హౌస్ ఆఫ్ కామన్స్), మరియు బ్రిటిష్ 141 అయిన మొదటి ఆసియా వ్యక్తిగంతో పాటు భారత జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించిన ఘనత నౌరోజీకి కూడా ఉంది. హ్యూమ్. అతను కౌట్స్కీ మరియు ప్లెఖనోవ్‌లతో పాటు రెండవ అంతర్జాతీయ సభ్యుడు కూడా. 25 సంవత్సరాల వయస్సులో, అతను 1850లో ఎల్ఫిన్‌స్టోన్ ఇన్‌స్టిట్యూషన్‌లో ప్రముఖ ప్రొఫెసర్‌గా ముంబైలో గణితం మరియు సహజ తత్వశాస్త్రం యొక్క ప్రొఫెసర్. తరువాత, అతను యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లో గుజరాతీ ప్రొఫెసర్ అయ్యాడు. 1874లో అతను బరోడా ప్రధానమంత్రి అయ్యాడు మరియు ముంబై లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు (1885-88). నౌరోజీ 1886లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అతను 91 సంవత్సరాల వయస్సులో 30 జూన్ 1917న బొంబాయిలో మరణించాడు. భారతదేశ జాతీయాదాయాన్ని అంచనా వేసిన మొదటి భారతీయుడు. నౌరోజీ 1901లో భారతదేశంలో పేదరికం మరియు అన్-బ్రిటిష్ పాలనను ప్రచురించారు. అతని పుస్తకం భారతదేశ సంపదను బ్రిటన్‌లోకి హరించడంపై దృష్టి సారించింది

### 13.3. పేదరికం

నారోజి దృష్టిలో భారతదేశంలో పేదరికం ప్రధాన సమస్య జాతీయ ఆదాయం, ఎగుమతి దిగుమతులు, జీవన ప్రమాణం, ఆదాయం మొ॥ తక్కువ స్థాయిలో వున్నాయి. మరణాల రేటు ఎక్కువ. పైగా కరవు పరిస్థితులు తరుచు వస్తున్నాయి.

నౌరోజి యొక్క ఆర్థిక ఆలోవనలు అతని ప్రసిద్ధ రచన: భారతదేశంలో పేదరిక మరియు అన్-బ్రిటీష్ రూల్. అతను భారతదేశం యొక్క ప్రధాన సమస్యగా పేదరికాన్ని పరిగణించాడు మరియు భారతదేశం యొక్క సామూహిక పేదరికానికి బ్రిటిష్ పాలన కారణమని చెప్పాడు. అతని ప్రకారం, బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశాన్ని నిరంతరం దోపిడీ చేయడం మరియు దాని ఫలితుగ భారతీయ సంపద బ్రిటన్‌కు హరించబడటం భారతీయుల పేదరికానికి కారణమైంది. అతను 1867-70 సంవత్సరాలలో బొంబాయి ప్రెసిడెన్సీలో తలసరి ఆదాయాన్ని అంచనా వేసాడు. రూ. 20 అని గుర్తించి, కనీస జీవన అవసరాలు తీర్చుకోవడానికి కనీసం రూ.34 అవసరమని గుర్తించి ప్రజల పేదరికాన్ని ప్రతిబింబించాడు.

ప్రాచీన భారతీయ ఆర్థిక ఆలోచన భారతీయ ఆర్థిక ఆలోచన చరిత్ర ఆర్థిక సమస్యలు మరియు భారతీయ ఆలోచనాపరుల పనితీరు రెండింటిలోనూ గొప్ప అంతర్దృష్టులను అందిస్తుంది. భారతీయ ఆర్థిక ఆలోచన చరిత్ర యొక్క అధ్యయనం ఉపఖండంలో ఆర్థిక ఆలోచన యొక్క మొదటి అవలోకనాన్ని అందిస్తుంది. ప్రాచీన భారతీయ ఆర్థిక ఆలోచనల అధ్యయనానికి అందుబాటులో ఉన్న సమాచార మూలాలు వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు - రామాయణం మరియు మహాభారతం, స్మృతులు మరియు నీతి శాస్త్రాలు ముఖ్యంగా మను మరియు శక్తుడివి. వీటిలో, రెండు అత్యంత ప్రసిద్ధ ప్రాచీన భారతీయ రచనలు అర్థశాస్త్రం మరియు మనుస్మృతి. కౌటిల్యుడు ముఖ్యమైన ఆలోచనాపరుడు, అతని 'అర్ధశాస్త్ర' పురాతన భారతీయ ఆర్థిక ఆలోచనపై అత్యంత విశ్వసనీయమైన రచనగా పరిగణించబడుతుంది. ప్రాచీన భారతీయ ఆలోచనాపరులకు ఆర్థిక శాస్త్రం గురించి స్పష్టమైన భావన లేదనీ మరియు పూర ఆలోచనలు రాజకీయాలు, నైతికత మరియు ఆర్థిక శాస్త్రంతో మిళితమై ఉన్నాయని పేర్కొనాలి.

భారతీయ ఆర్థిక ఆలోదన చరిత్ర ఆర్థిక సమస్యలు మరియు భారతీయ ఆలోవనాపరుల పనితీరు రెండింటిలోనూ గొప్ప అంతర్జష్టులను అంధిస్తుంది. భారతీయ ఆర్థిక ఆలోచన చరిత్ర యొక్క అధ్యయనం ఉప-ఖండంలో ఆర్థిక ఆలోచన యొక్క మొదటి అవలోకనాన్నీ అందిస్తుంది. ప్రాచీన భారతీయ ఆర్థిక ఆలోచనల అధ్యయనానికి అందుబాటులో ఉన్న సమాచార మూలాలు వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు రామాయణం మరియు మహాభారతం, స్మృతులు మరియు నీతి ఛాస్త్రాలు ముఖ్యంగా మను మరియు శుక్రుడివి. వీటిలో, రెండు అత్యంత ప్రసిద్ధ ప్రాచీన భారతీయ రచనలు అర్ధశాస్త్రం మరీయు మనుస్మృతి. కౌటిల్యుడు ముఖ్యమైన ఆలోచనాపరుడు, అతని 'అర్థశాస్త్రం' పురాతన భారతీయ ఆర్థిక ఆలోచనపై అత్యంత విశ్వసనీయమైన రచనగా పరిగణించబడుతుంది. ప్రాచీన భారతీయ ఆలోచనాపరులకు ఆర్థిక శాస్త్రం గురించి స్పష్టమైన భావన లేదని మరియు వారి ఆలోచనలు రాజకీయాలు, నైతికత మరియు ఆర్థిక శాస్త్రంతో మిళితమై ఉన్నాయని పేర్కొనాలి.

బ్రిటీష్ పరిపాలన వలనే భారతదేశంలో పేదరికం ఎక్కువగా వుందని నౌరోజి వాదన. 1867-70 మధ్యకాలంలో బొంబాయి సగటు వ్యక్తికి బీవించటానికి సంవత్సరానికి 34 రూపాయలు కావాలని, కాని వచ్చేది. 20 రూపాయలుగా నౌరోజీ అంచనా వేశారు. ప్రజలు కనీస అవసరాలను తీర్చుకోలేని పరిస్థితులలో వున్నారు.

అయితే, పేదరికానికి కారణాలేమిటి? ఇంతకుముందు సంపాదించిన సంపద అదృశ్యమగుట, ఐరోపా సర్వీసుల నిమిత్తం అనవసరపు ఖర్చులు మరియు ప్రభుత్వ ఋణ భారం ప్రధాన కారణాలుగా నౌరోజి చెప్పారు. భారతదేశంలో బ్రిటీష్ సైన్యాన్ని పోషించే ఖర్చు అదేశనే భరించాలని నౌరోజి వాదించారు.

ఇంగ్లాండులో రైల్వేలు స్థాపించినప్పుడు ఆదాయం అంతా బ్రిటీష్ ప్రభుత్వానికే వెళ్ళింది. అయితే, భారతదేశంలో రైల్వేలు స్థాపించినపుడు లాభాలన్నీ బ్రిటీష్ అధికారులే పొందారు. భారతీయులు తక్కువ స్థాయి ఉద్యోగాలలో వుండుటచే వీరు పొందిన లాభాలు చాలా తక్కువ.  కానీ, విదేశీ ఋణభారం మాత్రం పెరుగుతూ వచ్చింది.

బ్రిటీష్ పరిపాలన మద్దత్తు గలవారు మాత్రం ఆర్థికంగా బాగున్నారు, మిగతావారు ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నారని నౌరోజి అభిప్రాయం.-ఈ విధంగా ఆదాయ వ్యత్యాసాలు పెరిగాయని, దేశంలో ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ ఏర్పడిందని నౌరోజి చెప్పారు.

పేదరికి నిర్మూలనకు నౌరోజి కొన్ని సూచనలు ఇచ్చారు. జీతాల విషయంలో బ్రిటీష్ వారికి భారతీయులకు తేడా చూపరాదు. కేవలం పనిని బట్టే జీతం వుండాలి. బ్రిటీష్ వారికి అధిక జీతంతో పాటు పెన్షన్ ఇవ్వటం అన్యాయం. అలాగే బ్రిటీష్ ప్రభుత్వం చేసే అనవసరపు ఖర్చులు భారతదేవం భరించరాదు. ఉదాహరణకు, నౌకాదళంపై అయ్యే ఇర్చువలన భారతదేశానికి ఏమి లాభం లేదు. అఖర్చు బ్రిటీష్ ప్రభుత్వం భరించాలి.

## 13.4. జాతీయ ఆదాయం

భారతదేశంలో మొట్టమొదటి సారిగా నౌరోజీ 1868 లో జాతీయ ఆదాయ అంచనాలను రూపొందించారు. ఇది వ్యక్తిగత హోదాలో అంచనా వేయబడినది. జాతీయ ఆదాయం, తలసరి ఆదాయం ప్రతి సంవత్సరం అంచనా వేయాలని వ్యక్తి కనీస అవసరాలు తీర్చుకోవటానికి ఖర్చు కూడా సరిగా నిర్ణయించాలిని నౌరోజి వాదించెను. ఇటువంటి అంచనా లేనప్పుడు భారతదేశం అభివృద్ధి చెందుతుదన్నది అనుటలో అర్థం లేదని చెప్పారు.

అయితే, జాతీయ ఆదాయాన్ని అంచనా వేయుటలో నౌరోజి సేవారంగాన్ని దృష్టిలో పెట్టుకోలేదు. నౌరోజి ఉత్పత్తి సాధనాల ఉత్పాదక శక్తికి ప్రాధాన్యత నిచ్చారు. వస్తు రూపంలో ఉత్పత్తి విలువ, ప్రజల కనీస అవసరాలు వీటి గురించి సరియైన లెక్కలు వేస్తుండాలని నౌరోజి అభిప్రాయం.

## 13.5 డ్రెయిన్ సిద్ధాంతం

బ్రిటీష్ విధానాలు భారతీయ ఆర్థిక వ్యవస్థకు దెబ్బకొట్టేవిగా వున్నాయని నౌరోజి అభిప్రాయం. బ్రిటీష్ పాలన భారతీయ సంపద, ఆదాయాలు బ్రిటన్ కు తరలించుటకు తోడ్పడిందని నౌరోజి వాదించారు. ఇదే డ్రెయిన్ సిద్ధాంతం.

బ్రిటన్ ప్రభుత్వం పన్నుల రేట్లు పెంచింది. అయితే పన్నుల ఆదాయం "భారతదేశ అభివృద్ధికి ఖర్చు చేయలేదు. ఈ ఆదాయం బ్రిటన్ కు తరలించుటచే భారతదేశానికి చేకూరే లాభం ఏమిలేదు. పరిశ్రమకు, వాణిజ్యానికి ఎటువంటి ప్రోత్సాహం కల్పించబడలేదు.

1900 సం॥ నాటికి 20 మిలియన్ పౌండ్లులు బ్రిటన్‌కు తరలించబడిందని నౌరోబి అభిప్రాయం. ఇది జరగటానికి రెండు మార్గాలున్నాయి. మనదేశంలో పని చేసే బ్రిటీష్ సిబ్బంది తమ పొదుపు మొత్తాలను వారి దేశానికి పంపుట ద్వారా ఇంగ్లాండులో సిబ్బంది జీత, పెన్షన్ ఖర్చులకి భారతదేశం. యొక్క ఇంగ్లండులో ప్రభుత్వ ఖర్చు. అంతేకాదు. సిబ్బందేతర ఆంగ్లేయులు ఆదాయాలను ఇంగ్లాండుకు పంపుట ద్వారా ఈ విధంగా మనదేశంలో మూలధన పెరుగుదల వుండదు.

అంతేకాదు, ఆంగ్లేయులు తాము భారతదేశం నుండి పొందిన మూలధనాన్ని మరల భారతదేశంలోని పెట్టుబడి పెట్ట, వాణిజ్యం పరిశ్రమలపై గుత్తాధిపత్యం సంపాదించారు.

భారతదేశంలో ఉత్పన్నమైన సంపద భారతదేశ అభివృద్ధికే ఉపయోగ పడాలని నారోజి వాదన. నౌరోజి విదేశీ ఋణాలకు వ్యతిరేకి అయితే, బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశ విషయంలో ఋణాలను సమకూర్చలేదు. సంపదను కొల్లకొట్టడం జరిగింది.

భారతదేశంలో పెట్టుబడుల తీరుదేశ అభివృద్ధికి ఉపయోగపడలేదు. వ్యవసాయి ప్రాధాన్యతగల భారతదేశంలో నీటి పారుదలకు ప్రాముఖ్యత ఇవ్వాలి. కానీ రైల్వేలకు, టెలిఫోన్ సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

భారతదేశం ముడిసరకులు సప్లయి చేసే దేశంగా తయారయింది. ఇంగ్లాండులో వున్న పరిశ్రమలు మన ముడి సరకులు వాడి తయారైన వస్తువులను మనకే అమ్ముట జరిగింది. అందువలన ఇంగ్లాండులో పారిశ్రామికాభివృద్ధి జరుగుతుంది. మనదేశంలో కాదు. పన్నులు లేని దిగుమతుల వల్ల మన కుటీర పరిశ్రమలు మూలబడ్డాయి.

అంతేకాదు, అధిక జనాభాగల భారతదేశం అభివృద్ధి చెందితే, అది ఇంగ్లాండుకి లాభం (విదేశీ వాణిజ్యం ద్వారా) అని నౌరోజి చెప్పారు.

## 13.6 ధరలు మరియు వేతనాలు :

రైతులు తమ వస్తువులను అమ్మే ధరల గురించి నౌరోజీ ప్రస్తావించారు. వ్యవసాయ కార్మికులు పొందే వేతనాలను కూడా పరిశీలించారు. వ్యవయసాయ వస్తువుల ఎగుమతులు పెరిగినా రైతులకు ఏ.మాత్రం లాభం లేదని నౌరోజీ అభిప్రాయం. సమాచార సౌకర్యాలు సరిగాలేనందున ఓడరేవుల నుండి వస్తువులను కొరత ప్రాంతాలకి తరలించే అవకాశం లేదు.-ఈ కారణంగా, వస్తువులను విదేశాలకు ఎగుమతి చేయటం జరిగింది. ఆహార కొరత వలన ధరలు పెరిగినట్టు నౌరోజీ అభిప్రాయపడ్డారు.

వేతనాల విషయంలో కూడా పరిస్థితి ఏమి బాగుండలేదు. వస్తురూపంలో వేతనంలో మార్పులేదు. విత్తరూపంలో వేతనాలు చెల్లించినా ధరల పెరుగుదల వల్ల వాస్తవిక వేతనాలు తగ్గటం జరిగింది.

## 13.7 పన్నుల విధానం :

ఆంగ్లేయుట అనుసరించిన పన్నుల విధానం వివక్షణాత్మకంగా వుండేది. బ్రిటీష్ వారిపై కంటే భారతీయులపై పన్నుల భారం 21/ 2 రెట్లు ఎక్కువగా వుండేది. ఇంగ్లాండులో పన్ను ఆదాయం జాతీయ ఆదాయంలో 22 శాతం. అంతేకాదు, ఇంగ్లాండులో పన్ను ఆదాయం అక్కడి ప్రజల సంక్షేమానికి ఉపయోగపడటం జరిగింది. భారతదేశంలో అటువంటిది జరుగలేదు. పన్నుల ఆదాయం మనదేశంలో వున్నా ఇతరుల కొరకు ఉపయోగించబడేది.

## 13.8 బ్రిటీష్ ప్రభుత్వంపై విమర్శలు :

నౌరోజీ బ్రిటీష్ పరిపాలనను పూర్తిగా వ్యతిరేకించెను. ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో వాణిజ్యాన్ని నాశనం చేసిందని చెప్పెను. మనకి శ్రామిక శక్తి వున్నా బ్రిటన్ నుండి వీరిని దిగుమతి చేసుకొనుట జరిగింది. భారతీయులకు పరిపాలనలో తగు స్థానం ఇవ్వాలని నౌరోజీ వాదించారు. ఆంగ్లేయులు సమర్ధవంతంగా. పరిపాలించుటకు భారతీయుల సహాయం కావాలని నౌరోజీ తెలిపారు. వారు భారతదేశాన్ని అభివది చేయకపోతే వారికి ఈ దేశంలో వుండటానికి అర్హత లేదని అభిప్రాయం.

# ఎమ్.ఎన్. రాయ్ (1887-1954) ఆర్థిక ఆలోచన

**రాయ్ అనేక రచనలు చేసెను. వీటిలో ముఖ్యమైనవి.**

1. India in Tranisiton (1922)
2. Indian Problem and its solution (1923)
3. One Year Non - Cooperation (1923)
4. The Future of Indian Politics (1926)
5. Revolution and counter Revolution in China (1930)
6. Materialism (1940)
7. Beyond Communism to Humanism
8. New Humanism
9. Politics, Power and Parties (1959)

రాయ్ ప్రధాన ఆర్థిక ఆలోచనలను పరిశీలిద్దాం. రాయ్ వాస్తవికతను దృష్టిలో వుంచుకొని తన ఆలోచనలను రూపొందిచనట్లు తెలుస్తుంది.

## 13.9. ఎం.ఎన్. రాయ్ ఆర్థిక వ్యవస్థ (Economic System)

రాయ్ ఆర్థిక వ్యవస్థపై విలువైన అభిప్రాయాలను తెలిపాడు. గుత్త పెట్టుబడి దారీ విధానాన్ని (Monopoly Capitalism) ను పూర్తిగా వ్యతిరేకించాడు. ధర విధులను (Trusts) కూడా రాయ్ వ్యతిరేకించుట గమనార్హం. అవి అ(శను పోటీకి దారితీస్తాయనిరాయ్ అభిప్రాయం.

పెట్టుబడి దారీ వ్యవస్థ సాంఘిక అర్థిక అసమానతలను పెంచి ప్రజాస్వామ్యాన్ని పా రాయ్ తెలిపెను. స్వేచ్ఛా వ్యాపారం నలన ప్రజలకు వచ్చే ప్రయోజనం లేదు.

అయితే సోవియట్. రష్యాలో ఏర్పడిన ప్రభుత్వ పెట్టుబడి. విధానం (State Capitalism) ప్రభుత్వ సామ్యవాదాన్ని (State Socialism) రాయ్ అంగీకరించలేదు, దీనికి ముఖ్యకారణం, రెండు విధానాలు వ్యక్తి స్వాతంత్ర్యంను, స్వయం ప్రతిపత్తిని కృంగదీస్తాయి.

అటుపెట్టుబడీదారి వ్యవస్థకు, ఇటు కము గ్యానిజానికి ప్రత్యామ్నాయంగా రాయ్ కొన్ని విలువైన సూచనలు చేసారు. అధికార వికేంద్రీకరణ, సహకార సిద్ధాంతాలకు ప్రాధాన్యత నిచ్చాడు. అర్థిక వ్యవస్థలో స్వప్రయోజనాలకు, అవినీతికి అవకాశం ఉండరాదని రాయ్ అభిప్రాయం. అందువలన సహకార ఆర్దిక వ్యవస్థ (Cooperative Economy) అన్నిటి కంటే ఉన్నతమైనదని రాయ్ అభిప్రాయం.

పెట్టబడీదారీ వ్యవస్థవలనే వ్యవసాయి ఉత్పత్తి అంతా కొంతమంది నియంత్రణలోకి వెళ్ళింది. భారతీయ పెట్టుబడి దారుల దోపిడీ మధ్య నలిగిపోయారని రాయ్ అభిప్రాయం. పారిశ్రామిక రంగంలో కూడా పెట్టుబడి కొరదరి చేతుల్లోనే వుంది. పట్టణ కార్మికవర్గం అంతగా అబివృద్ధి చెందలేదు.

పరిశ్రమలను జాతీయం చేయుట ద్వారా పరిస్థితులను చక్కబరచలేము. దీనివలన ఉత్పత్తి పెరుగుతుందనిగాని, లేక పంపిణీ సక్రమంగా జరుగుతుందనిగాని తగిన హమీలేదు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వహణ సామాన్యంగా సరిగా వుండదు.

## 13.10. సహకార రంగం :

సహకార రంగ ద్వారా చాలా ఆర్థిక సమస్యలను, పరిష్కరించుకోవచ్చని రాయ్ అభిప్రాయం. ఈ విధానంలో లాబదృష్టితో కాకుండా ప్రజల: అవసరాల కొరకు ఉత్పత్తి చేయబడును. సహకార రంగం (Cooperative Sector) వున్నా ప్రైవేటు ఆస్తులు వుంటాయి. అయితే వనరులను ఉమ్మడిగా నిర్వహించవచ్చు. లాభాలను ఉమ్మడిగా పంచుకోవచ్చు.

ఉదాహరణకు ఒక ఫ్యాక్టరీలో 100 మంది పనిచేస్తున్నారను కొందాము. ఈ వందమంది యజమానులు, కార్మికులు కూడా యజమానులుగుటచే ప్యాక్టరీ నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. లాభాలను ఉమ్మడిగా పంచుకొంటారు. ఇటువంటి వ్యవస్థలో ఉత్పత్తి పెరుగుత. ఎవరికీ అన్యాయం జరుగదు. ఆందరూ బాధ్యతతో ప్రవర్తిస్తారు. ఈ కారణాల వల్ల రాయ్ సహకార వ్యవస్థను సమక్షించటం జరిగింది.

పోటాలో నిలబడగల ప్రైవేటు పరిశ్రమలు మాత్రమే కొనసాగ గలవు. పోటీకి తట్టుకోలేని సంస్థలు మూతబడతాయి. అయితే, అవి నిజంగా అభివృద్దిని ఆంకాంక్షిస్తే సహకార రంగంలో చేరవచ్చు. ఈ కారణాల వల్ల పరిశ్రమలను బలవంతంగా నియంత్రణ చేయవలసిన అవసరంగాని, జాతీయం చేయవలసిన అవసరంగాని లేదని రాయ్ అబిప్రాయం.

సహాకార ఆక్టిక విధానం వలన వ్యక్తి ఆధునిక విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో ఎక్కువ లోభం పొందే అవకాశం వుంది. పెట్టుబడిదారి, కమ్యూనిష్టు విధానాల వలన వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని కోల్పోతున్నాడు ఆర్థిక ప్రణాలికలు మానవ స్వేచ్చకు, నూనసిక అభివృద్దికి సాంస్కృతిక వికాసానికి అవరోధం కాకూడదు. ప్రజాస్వామ్యం ఒడుదుడుకులు లేకుండా వర్ధిల్లటానికి సహకార రంగం మంచి అవకాశాన్ని ఇస్తుంది.

## 13.11. కార్మిక వర్గాలు :

ఏలో పనిచేసి కేవలం వేతనాలపై ఆధారపడే వార్నిరాయ్ కార్మిక వర్గంగా భావించెను. భారతదేశంలో సాంఘిక, ఆర్ధిక పరిస్థితులను విడదీయలేము. కుటీర పరిశ్రమలు, చేతి వృత్తులు క్షీశేంచుటచే చాలామంది భూమిపై ఆధారపడవలసి పకిందె పట్టణాలలో మాత్రం పారిశ్రామిక వేతన కార్మిక వర్గం ఒకటి తలెత్తుచున్నది. ఇటువంటి పరిస్థితులలో వర్గదోపిడి అనివా ర్యమని రాయ్ అభిప్రాయం. భారతదేశంలో జాతీయ పోరాటంతో పాటు వర్గపోరాటం కూడా చెలరేగుతున్నదని రాయ్ అభిప్రాయం.

## 13.12. మార్క్సిజం :

మార్క్స్ సామాజిక న్యాయం కోసం పోరాడిన మేధావి అని రాయ్‌కు తెలుసు, మార్క్‌ను గొప్ప మానవతా వాదిగా రాయ్ పేర్కొనెను. మార్క్స్ ఉదారవాద, నైతికవాద సిద్దాంతాలను రాయ్ సమర్ధించెను, ఆదరించెను.

అయితే, 1940 నుండి రాయ్ మార్క్సిజంపై తీవ్ర విమర్శలు కురిపించెను. మార్క్సిజంలో అనుభవవాదం సంశయాత్మక మైనదని, అది మానవుని కల్పనాశక్తిని నిర్లక్ష్యం చేసిందని రాయ్: అభిప్రాయం. మార్క్స్ మానవతా వాద భౌతికవాదాన్ని వ్యతిరేకించెను. మానవుని స్వయం ప్రతిపత్తిని తూలనాడెను. అనుభవజ్ఞుడైన మానవుని యోగ్యతను, ప్రత్యేకతను మార్క్స్ నిర్లక్ష్యం చేసెను.

సాంఘిక పోరాటాన్ని మహోత్తరంగా చిత్రించెను. రెండువర్గాల మధ్య, పదార్థాల మధ్య జరిగే పోరాటం వలన చారిత్రిక పరిణామాలు సంభవించునని మార్క్స్ అభిప్రాయం. రెండు విరుద్ధమైన శక్తులు వున్నంతనరకు ఆ వ్యవస్థ స్థిరం కాదు అని మార్క్స్ చెప్పెను. ఈ గత తార్కిక భౌతికవాదం (Dialectical Materialism) తో రాయ్ ఏకీభవించలేదు. అది ఒకరమైన ఆదర్శవాద తర్కపద్ధతి. ఈ ఊహసంబధమైన 'ఆదర్శవాద తర్కాన్ని సంపూర్ణ వస్తుసంబంధిత వాస్తవిక గమన చర్యతో కలుపుట తప్పు అని రాయ్ అభిప్రాయం. మార్క్ ఊహించినట్లు పరస్పర విరుద్ధమైన రెండు వర్గాలుండుటను మనం చూడమని రాయ్ వివరించెను. రెండు వ్యతిరేక శక్తులునా వాటిని కలిపే ఒక శక్తివంతమైన బంధంకూడా వుంటుందని రాయ్ పేర్కొన్నారు.

చరిత్ర ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి వుంటుందని (Historical Materialism) మార్క్స్ అభిప్రాయం. ఈ వాదనతో రాయ్ ఏకీభవించలేదు. సాంఘిక ప్రక్రియలో మానవుని మానసిక చర్యలకు ప్రాధన్యత ఇవ్వాలని రాయ్ వాదన. కేవలం వస్తుపర భౌతికవాద సంబంధం రాగానే చరిత్రను వాఖ్యానించుట తప్పని రాయ్ అభిప్రాయం.

భావాలు సృజనాత్మక పాత్రను మార్క్స్ నిర్లక్ష్యం చేసాడని రాయ్ ఆరోపణ, రాయ్ దృష్టిలో చరిత్రలో సాంఘిక పరిణామ భౌతిక ప్రక్రియ, భానపరిణామ జీవశాస్త్ర ప్రక్రియ సమాంతరంగా జరుగుతాయి. ఈ రెండు ప్రక్రియలను కలిగి వుండేదే చరిత్ర. చరిత్ర ఈ విధంగా విడతీయరాని ప్రక్రియ (Orqanic Process) అని రాయ్ అభిప్రాయం. మానవుని కార్యకలాపాలన్ని జీవనాధార సంబంధమైనవే.

మార్క్స్ వ్యక్తి శ్రేయోవాదాన్ని వ్యతిరేకించాడు. ఈవిధంగా మార్క్స్ తన మూల సిద్ధాంతమైన మానవతా వాదాన్ని వమ్ము చేసాడని రాయ్ అభిప్రాయం.

మార్క్స్ వర్గసమాజంలో మధ్యతరగతి వర్గానికి (Middle Class) స్థానంలేదు నిజానికి ఆర్థికాబివృద్ధితో పాటు మధ్యతరగతి పాత్ర కూడా పెరుగుతుంది. ప్రపంచ చరిత్ర పరిశీలించినచో సాంస్కృతిక, రాజకీయరంగాలలో నాయకత్యం ఈ మధ్యతరగతి నుండి వచ్చినట్లు తెలియుచున్నది.

# మహదేవ గోవింద రనడే (1842-1901) ఆర్థిక ఆలోచన

## మహదేవ గోవింద రనడే (1842-1901) జీవిత చరిత్ర వివరాలు

మహాదేవ్ గోవింద్ రోనాడే జనవరి 18, 1842న నాసిక్‌లో జన్మించారు. అతను 1864లో బొంబాయి విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రంలో లెక్చరర్‌గా తన వృత్తిని ప్రారంభించాడు. తరువాత, అతను కొన్ని సంవత్సరాలు న్యాయవాద వృత్తిని అభ్యసించాడు. తర్వాత అతను న్యాయ సేవలో చేరాడు మరియు 1893లో బాంబే హైకోర్టు న్యాయమూర్తి అయ్యాడు. 1901లో మరణించే వరకు ఆ పదవిలో ఉన్నాడు. రనడే గొప్ప భారతీయ పండితుడు, జాతీయవాది మరియు సంఘ సంస్కర్త. ఆర్థికవేత్తగా, అతను భారత రాజకీయ ఆర్థిక వ్యవస్థలో ఛాంపియన్. 1899 సంవత్సరంలో, అతను భారతీయ ఆర్థిక వ్యవస్థలపై తన గొప్ప రచన ఎస్సస్‌ను ప్రచురించాడు మరియు 'భారత ఆర్థిక శాస్త్ర పితామహుడు'గా పేర్కొనడం ద్వారా గౌరవం పొందాడు.

మహదేవ గోవింద రనడే 1842 వ సంవత్సరం జనవరి 18న, నాసిక్‌లో జన్మించెను. 1865లో ఎమ్.ఎ. డిగ్రీ బొంబాయి విశ్వవిద్యాలయం నుండి పొందెను, ఆ తర్వాత 'లా' డిగ్రీ సంపాదించి, న్యాయవాదిగా పనిచేసెను. 1893 లో బొంబాయి హైకోర్టు జడ్జిగా నియమింపబడెను.

సమకాలీన పరిస్థితులను దృష్టిలో వుంచుకొని రనడే ఆర్థిక పరిస్థితులను పరిశీలించెను. రనడే (ప్రముఖ న్యాయశాస్త్ర కోవిదుడు, ఆర్థిక శాస్త్ర నిపుణుడు, సంఘ సంస్కర్త, చరిత్రకారుడు, విద్యావేత్త. అతని మేధాశక్తి అవగాహన శక్తి అపారమైనది,

1878లో రనడే (The Quarterly journal) అనే పత్రికను ప్రారంభించెను. తన ఆధ్వర్యంలో 1884లో (The Daccan Education Society) స్థాపించబడెను. జాతీయతత్వంను పెంపొందించుట ఈ సంస్థ ముఖ్య ఆశయం.

రనడే రచనలలో ముఖ్యమైనవి : (Essays on Indian political Economy (1898) (The Rise of Maratha Power) (1900) రనడే ముఖ్య ఆర్థిక ఆలోచనలను పరిశీలిద్దాం.

## 13.13. అర్థశాస్త్ర పద్ధతులు (Methods of Economics)

రనడే ఐరోపా ఆరిక వ్యవస్థలను జాగ్రత్తగా పరిశలించెను. ఒక సమస్యను అర్థం చేసుకొనుటకు ఆగమన పద్ధతి (Inductive Method) 'సరియైనదని రనడే- అభిప్రాయం. నిగమణ పద్ధతి (Deductive Method) వలన అంతగా ప్రయోజనం లేదనిబీ తెలిపెను. గతాన్ని సరిగా అర్థం చేసుకొనుటకు, భవిష్యత్తును అంచనా వేయుటకు ఆగమన సద్ధతి బాగా సహాయపడునని రనడే అభిప్రాయం.

అర్ధశాస్త్రం ప్రమేయాలపై ఆధారపడి వుంది. అర్థశాస్త్ర సూత్రాలు అన్ని పరిస్థితులలోను, అన్నిచోట్ల నిజంకావు. సిద్ధాంతాన్ని (Theory) అనుభవాన్ని (Practice) రెండింటిని అధ్యయనం చేయవలసిన అవసరం వుందని రనడే అభిప్రాయం.

## 13.14. పేదరికం

పేదరికానికి సంబంధించి రనడే విస్తృత మరియు ప్రగతిశీల దృక్పథాన్ని కవర్ చేశారు. అతని ఆర్థిక ఆలోచనలు ఆర్థిక జాతీయవాదంగా ప్రసిద్ధి చెందాయి. ఆర్థిక జాతీయవాదం అనే అతని భావన ఆధారంగా, భారతదేశ పేదరికానికి ఆర్థిక కారకాలు మాత్రమే కాకుండా సామాజిక మతపరమైన మరియు రాజకీయ కారకాలు కూడా కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశ పేదరికానికి అతను ఈ క్రింది ఆర్థిక కారణాలను చెప్పాడు.

వ్యవసాయంపై ఎక్కువ ఆధారపడటం, పారిశ్రామిక వెనుకబాటుతనం, బ్యాంకింగ్ మరియు క్రెడిట్ వ్యవస్థలు చాలా అసంఘటితమైనవి మరియు సరిపోనివి, లోపభూయిష్ట భూవిధానం. భారత పరిశ్రమలకు రక్షణ విధానాన్ని రనడే ప్రతిపాదించారు. అందువలన, అతను స్వేచ్ఛా వాణిజ్యం లేదా బహిరంగ మార్కెట్ ఆర్థిక వ్యవస్థ విధానాన్ని వ్యతిరేకించాడు.

అతని ప్రకారం, భారతదేశంలో ఆర్థిక వృద్ధి పారిశ్రామికీకరణ మరియు క్రియాశీల రాష్ట్ర భాగస్వామ్యం ద్వారా మాత్రమే సాధ్యమైంది. కాబట్టి, భారతదేశంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సానుకూల విధానాన్ని అనుసరించాలని ఆయన కోరారు. ఇంకా, పట్టణీకరణ మరియు పారిశ్రామికీకరణ ద్వారా వ్యవసాయంపై జనాభా ఒత్తిడిని విడుదల చేయవచ్చని ఆయన వాదించారు.

